UNIVERSAL LIBRARY
OU_206018
UNIVERSAL LIBRARY

**Osmania University Library**

Call No. T 610 Accession No. T 878

Author W12B

Title

This book should be returned on or before the date last marked below.

శ్రీరస్తు.

# అష్టాంగ హృదయమను
# బాహటము
## ఉత్తరస్థానము

వాగ్భటాచార్యకృతము.

రెండవకూర్పు.

పిడుగు. వేంకటకృష్ణారావు పంతులు
వారిచే ప్రకటితము.
హిందూరత్నాకరముద్రాక్షరశాలయందు
ముద్రితము.
చెన్నపురి.

1926.

All Rights Reserved. Rs. 6-0-0.

శ్రీ రస్తు.

# అష్టాంగహృదయము.

---

1. ఈ గ్రంథమును రచించినవారెవరు ?

శ్రీమద్ధన్వంతర్యవరావతారుండును సింధుదేశసముద్భూతుండును
సకలాయుర్వేదతంత్రగంభీర పారావారపారీణుండును
చికిత్సాసంప్రదాయానుభవవిచక్షణవైద్యోత్తముండునునగు :—

వాగ్భటాచార్యుండు.

2. ఆంధ్రతర్జుమాకారులెవరు ?

మ-రా-రా-శ్రీ పువ్వాడ-రామచంద్రరావు పంతులు.

3. గ్రంథశోధకులెవరు ?

కాంచీనగరస్థిత సంస్కృతప్రాకృతాద్యనేకభాషానిపుణులగు
విద్వాన్ ఈచ్చంబాడి శ్రీనివాసాచార్యులు.

4. ఈ గ్రంథ ముద్రణకారులెవరు ?

హిందూరత్నాకర ముద్రాక్షరశాలాధికారియగు
పిడుగు - సుబ్బరామయ్యగారి పౌత్రుండును
పిడుగు - వేంకటరావు పంతులవారి పుత్రుండునునగు

పిడుగు - వేంకటకృష్ణారావు పంతులు.

5. గ్రంథప్రకాశకులెవరు ?

పిడుగు - వేంకటకృష్ణారావు పంతులు,

---

# ప్రకటన.

అస్మద్దేశీయులారా! నేనీక్రింద పొందుపరచిన యంశంబులను సావధానంబుగ జదువఁగోరెద.

ఇచ్చెన్నపురంబున మత్పితామహుండగు, పిడుగు - సుబ్బరామయ్యగారు "హిందూరత్నాకరం" అను ముద్రాక్షరశాలనుస్థాపించి పెక్కువైద్యగ్రంథములను ముద్రింపించి, పెక్కు సంవత్సరములనుండి, తచ్ఛాలాకార్యంబులను నిరభ్యంతరముగాను, జాగరూకతతోడను జరిపించుచువచ్చికీర్తిశేషులైరి. పదంపడి సుబ్బరామయ్యగారికి పుత్రుండును మజ్జనకుండునైన పిడుగు - వేంకట్రావు పంతులుగారున్ను నేనున్నుకలసి సదరు ముద్రాక్షర శాలాకార్యంబులను జరిపించుచువచ్చితిమి. అయితే యిప్పుడు మాతండ్రిగారు నన్నువిడనాడి మాకుగల పిత్రార్జితపుసొత్తులను విభజించుకొనియెను. ఈ విభజనలో సదరు ముద్రాక్షరశాలనాయధీనంబయ్యె.

చదువరులారా! ఇక మీదట నేనే సదరు ముద్రాక్షరశాలను జరిపించుచుందును. ఇదివరలో అచ్చైన గ్రంథములుగాక యితరసంస్కృతాంధ్ర గ్రంథములనుకూడా బాగుగా గ్లేసుకాగితములమీద ముద్రింపించి మంచిబైండ్లుతో సులభమైన ధరలకే స్వల్పలాభమునకు విక్రయించ నిశ్చయించి యున్నాడను. కనుక నాయందు కరుణవహించి వారివారికి వలయు గ్రంథములకును అచ్చుపనులు మొదలైనవాటికిని ఆర్డర్లను పంపుదురని తమఘనతను మిగుల ప్రార్థించుచున్నాడను.

ఇట్లు,

పిడుగు - వేంకటకృష్ణారావు పంతులు,

సోల్ ప్రొప్రైటర్,

"హిందూరత్నాకర" ముద్రాక్షరశాల,

2/40, పెద్దునాయని వీధి, చెన్నపురి.

శ్రీరస్తు.

# విషయసూచిక.


| విషయము. | సంఖ్య. |
| --- | --- |
| **ప్రథమాధ్యాయము.** | |
| బాలోపచరణీయాధ్యాయ ప్రారంభం | 2 |
| శిశువు జనించినతోడనే చేయవలసిన యుపచారక్రమము | ,, |
| శిశువునకు నాభినాళచ్ఛేదస్నానక్రమం | ,, |
| శిశువునకు బ్రాహ్మ్యాదికల్కపానము | 3 |
| శిశువునకు స్వర్ణచూర్ణాదిలేహము | ,, |
| శిశువునకు గర్భోదకవమనము | ,, |
| జాతకర్మము | 4 |
| శిశువునకు 1, 2, 3 దినములయందు ఘృతాదిపానము | ,, |
| స్తన్యపానక్రమము | ,, |
| స్తన్యక్షయవృద్ధి కారణములు | 5 |
| రోగకర స్తన్యములు | ,, |
| స్తన్యాభావమునందు మేకపాలు మొదలగునవి | ,, |
| ఆఱవరాత్రియందు బలిరక్షణాదులు | 6 |
| నామకరణాదులు | ,, |
| శిశువుయొక్క ఆయుస్సును పరీక్షించు క్రమము | ,, |
| రక్షోహరధూపము | 7 |
| శిశువునకు మణ్యౌషధాదిధారణము | ,, |
| శిశువునకు అన్నప్రాశనము | ,, |
| శిశువునకు కర్ణవేధము | 7 |
| కర్ణవేధనక్రమము | ,, |
| కర్ణసిరావేధమువలన జనించునుపద్రవములు | 8 |
| స్థానవేధ గుణము | ,, |
| కర్ణవేధానంతరకర్తవ్యము | 9 |
| శిశువునకు అన్నప్రయోగక్రమము | ,, |
| శిశువునకు దీపనాది మోదకములు | ,, |
| శిశువులకు సౌమ్యౌషధప్రయోగము | 10 |
| త్రాసన నిషేధము | ,, |
| శిశురక్షణక్రమము | ,, |
| బాలురకు బ్రాహ్మ్యాదిఘృతము | ,, |
| అష్టాంగఘృతము | ,, |
| సారస్వతఘృతము | 11 |
| శిశువునకు వచాదిఘృతము | ,, |
| హేమచూర్ణాదియోగ చతుష్టయము | ,, |
| వాక్శుద్ధికరవచాదిచూర్ణము | 12 |
| **ద్వితీయాధ్యాయము.** | |
| బాలామయ ప్రతిషేధాధ్యాయ ప్రారంభము | 13 |
| త్రివిధబాలురు | ,, |
| శుద్ధక్షీరలక్షణము | ,, |
| వాతదుష్టక్షీరలక్షణము | 14 |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| పిత్తదుష్టక్షీరలక్షణము | 14 |
| కఫదుష్టక్షీరలక్షణము | ,, |
| సంసర్గసన్నిపాత దుష్టక్షీరలక్షణము | ,, |
| దుష్టక్షీరజరోగములు | ,, |
| తీక్ష్ణాతీక్ష్ణరోగజ్ఞానము | ,, |
| ఉపద్రవయుక్తశరీరచిహ్నము | 15 |
| శిశువుయొక్క శిరోవ్యాద్రోగాదిచిహ్నం | ,, |
| బాలరోగచికిత్సాక్రమము | ,, |
| వాతదుష్టస్తన్యదోషచికిత్స | 16 |
| వాతదుష్టస్తన్యమునందు ఘృతపానాద్లు | ,, |
| వాతదుష్టస్తన్యమునందు శిశువునకు రాస్నాదిచూర్ణము | ,, |
| పిత్తదుష్టస్తన్యజనితరోగచికిత్స | ,, |
| పిత్తదుష్టస్తన్యరోగమునందు ఘృతపానాదులు | 17 |
| కఫదుష్టస్తన్యజనితరోగచికిత్స | ,, |
| కఫదుష్టస్తన్య జనితరోగమున తక్లికి వమనాదులు | ,, |
| బాలురకు క్షీరాలసకరోగలక్షణము | 18 |
| క్షీరాలసకరోగచికిత్స | ,, |
| స్తన్యదోషహరద్రవ్యములు | 19 |
| దంతోత్పత్తిజనితరోగములు | ,, |
| దంతోత్పత్తిరోగచికిత్స | ,, |
| బాలురకౌషధములు | 20 |
| బాలురకువమనము | ,, |
| స్తన్యపానముచేయు బాలురకువమనము | ,, |
| అన్నమునుభుజించువట్టి బాలురకు వమనక్రమము | ,, |
| బాలురకు వస్త్యాదిప్రయోగక్రమము | 21 |
| స్తన్యదోషహరమూర్వాదిచూర్ణము | ,, |
| దంతోత్పత్తియందు పిప్పల్యాదిచూర్ణప్రతిసారణము | ,, |
| దంతోత్పత్తికిలావకాదిమాంసచూర్ణము | ,, |
| దంతోత్పత్తికివచాదఘృతము | ,, |
| బాలరోగహర రజన్యాదిచూర్ణము | 22 |
| దంతోత్పత్తివలనజనించురోగములకు సముంగాదిఘృతము | ,, |
| దంతోత్పత్తివలన జనించురోగములయందౌషధనిషేధము | ,, |
| బాలురకు దివాస్వాపాదులచే జనించు రోగములు | 23 |
| దివాస్వాపాదులవలనజనించురోగములకు సైంధవాదిచూర్ణము | ,, |
| బాలురకు స్రోతశ్శుద్ధికరౌషధము | ,, |
| బాలురకుశోషరోగహరఘృతము | 24 |
| బాలురకు పుష్టికర శృంగ్యాదిఘృతము | ,, |
| బాలురకభ్యంజనతైలము | ,, |
| లాక్షాదికతైలము | 25 |
| కాసజ్వరాదులకు అతివసాదిచూర్ణము | ,, |
| బాలురకు వమనహర ఖదిరాదిఘృతము | 26 |
| దంతములతోడజనించు శిశువునకు శాంతికర్మ | ,, |
| తాలుకంటకరోగోపద్రవములు | ,, |
| తాలుకంటకరోగచికిత్స | 27 |
| తాలుకంటకరోగమునందు శృంగబేరాది లేపనము | ,, |
| తాలుకంటకరోగమునందు హరీతక్యాదికల్కము | ,, |
| శిశువునకు గుదమునజనించు వ్రణము | 28 |
| శిశువుకు గుదవ్రణచికిత్స | ,, |
| గుదకుట్టకవ్రణచికిత్స | ,, |
| బాలురకు మృద్భక్షణజనితరోగచికిత్స | 29 |
| శిశువునకు ఔషధప్రయోగక్రమము | ,, |


## తృతీయాధ్యాయము.


| | |
|---|---|
| బాలగ్రహ ప్రతిషేధాధ్యాయప్రారంభము | 30 |
| బాలగ్రహభేదము | ,, |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| బాలగ్రహగ్రహణపూర్వరూపములు | 30 |
| బాలగ్రహగృహీతసామాన్యలక్షణము | 31 |
| స్కందగ్రహగృహీతశిశులక్షణము | ,, |
| విశాఖగ్రహగృహీత బాలలక్షణము | 32 |
| మేషగ్రహగృహీతబాలలక్షణము | ,, |
| శ్వగ్రహగృహీతబాలలక్షణము | 33 |
| పితృగ్రహగృహీతబాలలక్షణము | ,, |
| శకునిగ్రహగృహీతబాలలక్షణము | ,, |
| పూతనాగ్రహగృహీతబాలలక్షణము | 34 |
| శీతపూతనాగ్రహగృహీతబాలలక్షణ | ,, |
| అంధపూతనాగ్రహగృహీతబాల లక్షణము | ,, |
| ముఖమండలికాగ్రహగృహీతశిశు లక్షణము | 35 |
| రేవతీగ్రహగృహీతబాలలక్షణము | ,, |
| శుష్కరేవతీగ్రహగ్రస్తబాలలక్షణము | ,, |
| బాలగ్రహాసాధ్యలక్షణము | ,, |
| అసాధ్యశుష్కరేవతీగ్రహలక్షణము | 36 |
| బాలగ్రహగ్రహణకారణము | ,, |
| హింసాత్మకగ్రహగృహీతలక్షణము | ,, |
| రతికామగ్రహగృహీతలక్షణము | 37 |
| బలికామగ్రహగృహీతలక్షణము | ,, |
| హింసాత్మకాదిగ్రహదోషచికిత్స | 38 |
| సాధ్యబాలగ్రహదోషచికిత్స | ,, |
| సర్వగ్రహపీడాహరంధూపము | 39 |
| దశాంగధూపము | ,, |
| సర్వగ్రహదోషహరసర్షపాదిధూపము | ,, |
| బాలగ్రహదోషమునకు అనంతాది ఘృతము | ,, |
| బాలగ్రహదోషమునకు రాస్నాది ఘృతము | 40 |
| గ్రహదోషమునకు సారిబాదిఘృతము | ,, |
| భూతగ్రహదోషములకు గోశృంగాది ధూపము | 41 |
| గ్రహదోషములకు బలిహోమాదులు | 4, |
| గ్రహదోషహరస్నానము | |
| గ్రహదోషానుబంధచికిత్స | 42 |


## చతుర్థాధ్యాయము.


| విషయము. | సంఖ్య. |
|---|---|
| భూతవిజ్ఞానీయాధ్యాయప్రారంభము | 43 |
| భూతగృహీతపురుషలక్షణము | ,, |
| దేవాదిభూతములు సోకిన పురుష లక్షణము | ,, |
| దేవాదిభూతములు సోకుటకు కారణము | 44 |
| భూతగ్రహణకాలము | ,, |
| దేవగ్రహగృహీతలక్షణము | 45 |
| అసురగ్రహగృహీతలక్షణము | 46 |
| గంధర్వగ్రహగృహీతలక్షణము | ,, |
| ఉరగగ్రహగృహీతలక్షణము | ,, |
| యక్షగ్రహగృహీత లక్షణము | 47 |
| బ్రహ్మరాక్షసగ్రహగృహీత లక్షణము | ,, |
| రాక్షసగ్రహగృహీత లక్షణము | 48 |
| పిశాచగ్రహగృహీత లక్షణము | ,, |
| ప్రేతగ్రహగృహీత లక్షణము | 49 |
| కూశ్మాండగ్రహగృహీత లక్షణము | ,, |
| నిషాదగ్రహగృహీత లక్షణము | ,, |
| ఔకిరణగ్రహగృహీత లక్షణము | 50 |
| వేతాళగ్రహగృహీత లక్షణము | ,, |
| పితృగ్రహగృహీతలక్షణము | ,, |
| గురువృద్ధాదిగ్రహగృహీత లక్షణము | 51 |
| అసాధ్యభూత లక్షణము | ,, |


## పంచమాధ్యాయము.


| విషయము. | సంఖ్య. |
|---|---|
| భూతప్రతిషేధాధ్యాయప్రారంభము | 52 |
| అహింసాత్మకభూతచికిత్స | ,, |
| భూతపీడాహరయోగము | ,, |
| భూతోపద్రవమునకు నస్యాదులు | 53 |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| సిద్ధార్థకఘృతము | 53 |
| భూతోపద్రవమునకు సిద్ధార్థకాది ఘుటికలు | 54 |
| భూతబాధాహరధూపము | 55 |
| భూతరావఘృతము | ,, |
| మహాభూతరావఘృతము | 56 |
| భూతములకు బలిపూజాదికాలము | ,, |
| భూతములకు సామాన్యబలిద్రవ్యములు | 57 |
| దేవాదిభూతములకుబలిస్థానములు | ,, |
| దేవగ్రహబలిద్రవ్యములు | 58 |
| దేవగ్రహపీడాహర ఘృతము | ,, |
| దేవగ్రహపీడాహర నస్యాంజనములు | ,, |
| దైత్యగ్రహబలిద్రవ్యములు | ,, |
| సర్పగ్రహబలిద్రవ్యములు | ,, |
| సర్పగ్రహబాధాహర నస్యాంజనములు | 59 |
| యక్షగ్రహ బలిద్రవ్యములు | ,, |
| యక్షబాధాహర నస్యములు | ,, |
| బ్రహ్మరాక్షసబలిద్రవ్యములు | ,, |
| బ్రహ్మరాక్షసపీడాహరనస్యాదులు | 60 |
| రాక్షసబలిద్రవ్యములు | ,, |
| రాక్షసగ్రహబాధాహర నస్యాదులు | ,, |
| పిశాచబలిద్రవ్యములు | 61 |
| పిశాచపీడాహరనస్యాదులు | ,, |
| దేవాదిగ్రహములకు తీక్ష్ణనస్యాది నిషేధము | ,, |
| సర్వగ్రహపీడలకు మంత్రజపము | 62 |
| భూతగ్రహములకు అపస్మారచికిత్స | ,, |


## షష్ఠాధ్యాయము.


| | |
|---|---|
| ఉన్మాదప్రతిషేధాధ్యాయ ప్రారంభము | 63 |
| షడ్విధోన్మాదములు | ,, |
| ఉన్మాదస్వరూపము | ,, |
| షడ్విధోన్మాదసామాన్య లక్షణము | 63 |
| వాతజోన్మాద లక్షణము | 64 |
| పిత్తజోన్మాదలక్షణము | 65 |
| కఫజోన్మాదలక్షణము | ,, |
| సన్నిపాతజోన్మాదలక్షణము | ,, |
| మనోవ్యాధివలనజనించిన ఉన్మాద లక్షణము | 66 |
| విషజోన్మాదలక్షణము | ,, |
| వాతజోన్మాదచికిత్స | ,, |
| కఫజపిత్తజోన్మాదచికిత్స | ,, |
| ఉన్మాదరోగమున నస్యాంజనములు | 67 |
| ఉన్మాదరోగమునకు హింగ్వాది ఘృతము | ,, |
| బ్రాహ్మీఘృతము | ,, |
| కల్యాణకఘృతము | 68 |
| మహాకల్యాణకఘృతము | 69 |
| మహాపైశాచకఘృతము | ,, |
| ఉన్మాదహరవర్తి | 70 |
| ఉన్మాదహరస్వేదాభ్యంగాదులు | ,, |
| ఉన్మాదరోగహరధూపాదులు | 71 |
| వాతశ్లేష్మోన్మాదమునకుధూపము | ,, |
| పిత్తోన్మాదచికిత్స | ,, |
| ఉన్మాదశమనోపాయము | 72 |
| ఆధిజోన్మాదశమనోపాయము | 73 |
| కామాదిజోన్మాద శమనోపాయము | ,, |
| భూతజోన్మాదచికిత్స | ,, |
| భూతజోన్మాదమున బలిదానము | ,, |
| ఉన్మాదానుత్పత్తికారణము | 74 |
| ఉన్మాదనివృత్తిలక్షణము | ,, |


## సప్తమాధ్యాయము.


| | |
|---|---|
| అపస్మారప్రతిషేధాధ్యాయప్రారంభము | 75 |
| అపస్మారసామాన్య లక్షణము | ,, |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| చతుర్విధాపస్మారములు | 76 |
| అపస్మారపూర్వరూపము | ,, |
| వాతజాపస్మార లక్షణము | ,, |
| పిత్తజాపస్మార లక్షణము | 77 |
| కఫజాపస్మార లక్షణము | ,, |
| సన్నిపాతాపస్మార లక్షణము | 78 |
| అపస్మార సామాన్యచికిత్స | ,, |
| వాతాద్యపస్మారచికిత్స | ,, |
| అపస్మారమునకుసంశమనయోగములు | ,, |
| పంచగవ్యఘృతము | ,, |
| మహాపంచగవ్యఘృతము | 79 |
| అపస్మారరోగమునకు బ్రాహ్మ్యాది ఘృతము | ,, |
| అపస్మారమునకు జీవనీయఘృతము | 80 |
| అపస్మారమునకు కాశ్మర్యఘృతము | ,, |
| అపస్మారహరక్షీరము | ,, |
| అపస్మారమునకు కూశ్మాండఘృతము | ,, |
| అపస్మారమునకు నస్యము | 81 |
| అపస్మారమునకు నస్యాభ్యంగతైలం | ,, |
| అపస్మారమునకు త్రిఫలాదితైలము | ,, |
| అపస్మారహరధూమము | ,, |
| అపస్మారహర లశునాది ప్రయోగము | 82 |
| అపస్మారరోగమునందు రసాయన ప్రయోగము | ,, |
| అపస్మారరోగవిముక్తుని కుత్సాహ పరికల్పనము | ,, |


## అష్టమాధ్యాయము.


| | |
|---|---|
| వర్త్మరోగవిజ్ఞానీయాధ్యాయ ప్రారంభము | 83 |
| రెప్పలయందుజనించురోగములవిథము | ,, |
| కృచ్ఛోన్మీలరోగము | 84 |
| నిమేషరోగము | ,, |
| వాతహతరోగము | ,, |
| కుంభీరోగము | 85 |
| పిత్తోత్క్లిష్టరోగము | ,, |
| పక్ష్మశాతరోగము | ,, |
| పోథకీరోగము | ,, |
| కఫోత్క్లిష్టరోగము | ,, |
| లగణరోగము | 86 |
| ఉత్సంగరోగము | ,, |
| ఉత్క్లిష్టరోగము | ,, |
| వర్త్మార్శోరోగము | ,, |
| అంజనరోగము | ,, |
| బిసవర్త్మరోగము | 87 |
| ఉత్క్లిష్టవర్త్మరోగము | ,, |
| శ్యావవర్త్మరోగము | ,, |
| క్లిష్టవర్త్మరోగము | ,, |
| సికతావర్త్మరోగము | ,, |
| కర్దమవర్త్మరోగము | ,, |
| బహళరోగము | 88 |
| కుకూణకరోగము | ,, |
| పక్ష్మోపరోధరోగము | ,, |
| అలజీరోగము | ,, |
| అర్బుదరోగము | 89 |
| రెప్పలయందుజనించురోగసంఖ్య | ,, |
| వర్త్మరోగసాధ్యాసాధ్యములు | ,, |
| వర్త్మరోగములయందు శస్త్రచికిత్సాక్రమము | ,, |


## నవమాధ్యాయము.


| | |
|---|---|
| వర్త్మరోగప్రతిషేధాధ్యాయ ప్రారంభము | 91 |
| కృచ్ఛోన్మీలనేత్రరోగచికిత్స | ,, |
| కుంభీకావర్త్మరోగచికిత్స | ,, |
| వర్త్మరోగమునకు శస్త్రలేఖనక్రమం | 92 |
| సులిఖితవర్త్మ లక్షణము | 92 |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| అతిలేఖనోపద్రవచికిత్సలు | 93 |
| వర్త్మరోగమున నేత్రసేచనము | ,, |
| అతిలేఖనోపద్రవమునకు సేచనము | ,, |
| వర్త్మపిటకాభేదనము | 94 |
| పిత్తోత్క్లిష్టరక్తోత్క్లిష్టవర్త్మరోగచికిత్స | ,, |
| పక్ష్మశాతనవర్త్మరోగచికిత్స | ,, |
| పక్ష్మశాతరోగమునకంజనము | 95 |
| పోథకీరోగచికిత్స | ,, |
| కఫోత్క్లిష్టవర్త్మరోగచికిత్స | ,, |
| లగణవర్త్మరోగచికిత్స | 96 |
| కుకూణకరోగచికిత్స | ,, |
| కుకూణకరోగమునందు ధాత్రీస్తనాలేపము | ,, |
| కుకూణకరోగమునందు దాదికి ముస్తాది కషాయపానము | ,, |
| కుకూణకరోగమునందు శిశువునేత్రమునకు లేఖనకర్మ | ,, |
| శిశువులకు వమనావశ్యకత్వము | 97 |
| కుకూణకరోగమునందు బాలునకు వమనౌషధము | ,, |
| కుకూణకరోగమునందు వర్తి | ,, |
| కుకూణపోథకీరోగములకు వర్తి | 98 |
| పక్ష్మోపరోధవర్త్మరోగచికిత్స | ,, |
| బాహ్యాలజ్యాదివర్త్మరోగచికిత్స | 99 |


## దశమాధ్యాయము.


| విషయము. | సంఖ్య. |
|---|---|
| సంధిసితాసితరోగవిజ్ఞానీయాధ్యాయప్రారంభము | 100 |
| జలస్రావరోగలక్షణము | ,, |
| కఫజలస్రావరోగము | ,, |
| ఉపనాహరోగము | 101 |
| రక్తస్రావరోగము | ,, |
| పర్వణీరోగము | ,, |
| పూయస్రావరోగము | ,, |
| పూయాలసరోగము | 101 |
| అలజీరోగము | 102 |
| క్రిమిగ్రంథిరోగము. | ,, |
| [illegible]సంధిగతరోగసాధ్యాసాధ్యములు | ,, |
| శుక్తికారోగము | ,, |
| శుక్లార్మరోగము | 103 |
| బలాసగ్రథితరోగము | ,, |
| పిష్టకార్మరోగము | ,, |
| సిరోత్పాతరోగము | ,, |
| సిరాహర్షరోగము | ,, |
| సిరాజాలరోగము | 104 |
| శోణితార్మరోగము | ,, |
| అర్జునరోగము | ,, |
| ప్రస్తార్యర్మరోగము | ,, |
| స్నాయ్వర్మరోగము | ,, |
| అధిమాంసార్మరోగము | ,, |
| సిరారోగము | 105 |
| శుక్తిహర్షాదిరోగచికిత్సాక్రమము | ,, |
| అర్మరోగచికిత్స | ,, |
| క్షతశుక్రకరోగలక్షణము | ,, |
| శుద్ధశుక్రకరోగలక్షణము | 106 |
| అజకారోగలక్షణము | ,, |
| సిరాశుక్లరోగలక్షణము | ,, |
| అసాధ్యశుక్రరోగము | 107 |
| నల్లగుడ్డునందుజనించురోగసంఖ్య | ,, |


## ఏకాదశాధ్యాయము.


| విషయము. | సంఖ్య. |
|---|---|
| సంధిసితాసితరోగ ప్రతిషేధాధ్యాయప్రారంభము | 108 |
| ఉపనాహరోగచికిత్స | ,, |
| పర్వణీరోగచికిత్స | 109 |
| పూయాలసరోగచికిత్స | ,, |
| పూయాలసరోగమునకు చూర్ణాంజనం | ,, |
| క్రిమిగ్రంథిరోగచికిత్స | ,, |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| నేత్రరక్షణోపాయములు | 148 |

**చతుర్దశాధ్యాయము.**

| విషయము. | సంఖ్య. |
|---|---|
| లింగనాశప్రతిషేధాధ్యాయ ప్రారంభము | 149 |
| లింగనాశరోగచికిత్స | ,, |
| శ్లేష్మజలింగనాశరోగస్వరూపము | ,, |
| ఆవర్తకీదృష్టిలక్షణము | 150 |
| శర్కరా రాజీమతీదృష్టిలక్షణములు | ,, |
| ఛిన్నాంశుకదృష్టిలక్షణము | ,, |
| చంద్రకీదృష్టిలక్షణము | ,, |
| ఛత్రకీలక్షణము | 151 |
| అవేద్యలింగనాశరోగములు | ,, |
| లింగనాశరోగమున శస్త్రచికిత్సా క్రమము | ,, |
| సువిద్ధనేత్రలక్షణము | 152 |
| లింగనాశరోగచికిత్సయందు వర్జింపదగినవి | 153 |
| లింగనాశరోగమునందు వేదనానంతర కర్తవ్యము | ,, |
| లింగనాశరోగికి సూక్ష్మాదిరూపదర్శననిషేధము | ,, |
| లింగనాశరోగికి అహితాహారాది జనితరోగము | 154 |
| లింగనాశరోగికి దూర్వాదిముఖాలేపము | ,, |
| లింగనాశరోగికి ఆశ్చ్యోతనము | ,, |
| లింగనాశరోగమున సిరామోక్షణము | 155 |
| లింగనాశరోగమునందు వర్తి | ,, |
| లింగనాశరోగమున పిండాంజనము | ,, |

**పంచదశాధ్యాయము.**

| విషయము. | సంఖ్య. |
|---|---|
| సర్వాక్షిరోగవిజ్ఞానీయాధ్యాయ ప్రారంభము | 157 |
| వాతాభిష్యందలక్షణము | 157 |
| అధిమంథరోగలక్షణము | 158 |
| వాతాధిమంథలక్షణము | ,, |
| అన్యతోవాతరోగలక్షణము | ,, |
| వాతవిపర్యయరోగలక్షణము | ,, |
| పిత్తాభిష్యందలక్షణము | ,, |
| పిత్తాధిమంథరోగలక్షణము | 159 |
| కఫాభిష్యందలక్షణము | ,, |
| కఫాధిమంథ లక్షణము | ,, |
| రక్తాభిష్యందరోగలక్షణము | ,, |
| రక్తాధిమంథరోగలక్షణము | 160 |
| అధిమంథసామాన్యలక్షణము | ,, |
| శుష్కాక్షిపాకరోగలక్షణము | ,, |
| సశోఫరోగలక్షణము | 161 |
| అల్పశోఫరోగలక్షణము | ,, |
| అమ్లోషితరోగలక్షణము | ,, |
| సర్వాక్షిరోగసంఖ్య | 162 |
| అసాధ్యదృష్టిరోగములు | ,, |
| అధిమంథరోగకాలనియమము | ,, |

**షోడశాధ్యాయము.**

| విషయము. | సంఖ్య. |
|---|---|
| సర్వాక్షిరోగప్రతిషేధాధ్యాయ ప్రారంభము | 163 |
| అభిష్యందరోగసామాన్యచికిత్స | ,, |
| వాతజాభిష్యందరోగమునకు బిడాలక ప్రయోగము | ,, |
| అభిష్యందరోగమునకు అవగుంఠనము | 164 |
| అభిష్యందరోగమునకు కుకుద్ధమార్జ్ఞవ యోగము | ,, |
| నేత్రరోగములకుఘోషాదిచూర్ణ ధారణము | 165 |
| అభిష్యందరోగమునకు సేకము | ,, |
| నేత్రరోగమునకు శిగ్రురసోప యోగము | ,, |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| వాతాభిష్యందమునకు ఏరండమూల క్షీరోపయోగము | 165 |
| వాతాభిష్యందరోగమునకాశ్చ్యోతనము | 166 |
| రక్తపిత్తాభిష్యందరోగమునకు కశేర్వాదిప్రయోగము | ,, |
| రక్తపిత్తజాభిష్యందమునకు పుండ్రాది ధారణము | ,, |
| పిత్తరక్తజాభిష్యందమునకు రోధ్రాది ప్రయోగము | 167 |
| కఫజాభిష్యందమునకాశ్చ్యోతనము | ,, |
| సన్నిపాతాభిష్యందమున కాశ్చ్యోతనము | ,, |
| వాతజాద్యభిష్యందములకు రక్తస్రావం | ,, |
| అభిష్యందశూలహర లేపనము | ,, |
| అధిమంథరోగచికిత్స | 168 |
| మంథరోగమునందు దాహకర్మ | ,, |
| వాతనేత్రరోగహరవర్తి | ,, |
| పిత్తరక్తనేత్రరోగహరవర్తి | ,, |
| శ్లేష్మనేత్రరోగహరవర్తి | ,, |
| అభిష్యందరోగములకు పాశుపత యోగము | 169 |
| శుష్కాక్షిపాకరోగచికిత్స | ,, |
| శుష్కాక్షిపాకరోగ హరాంజనము | ,, |
| సశోఫాల్పశోఫచికిత్స | 170 |
| సశోఫాదిరోగశూలహర సేకము | ,, |
| నేత్రరోగములకుసంధానయోగములు | 171 |
| శంఖసంధానము | ,, |
| ఉదుంబరఫలసంధానము | ,, |
| శిగ్రుపల్లవసంధానము | ,, |
| మృత్కపాలాదిసంధానము | 172 |
| సంధానప్రయోగానంతరకర్తవ్యము | ,, |
| నేత్రరోగమునకు తాళీసాదిగుటికలు | ,, |
| నేత్రరోగమునకు వ్యాఘ్రాదికల్కము | ,, |
| అమ్లోషితరోగచికిత్స | 173 |
| పిల్లరోగచికిత్స | ,, |
| పిల్లరోగసామాన్యచికిత్స | ,, |
| పిల్లరోగమునకు తుత్థకాదిలేపనము | ,, |
| పిల్లరోగహరాంజనము | 174 |
| పిల్లరోగమునకు రసాంజనాద్యంజనము | ,, |
| పిల్లరోగహరవర్తి | 175 |
| పిల్లరోగమునకు పుష్పకాసీసచూర్ణోపయోగము | ,, |
| పిల్లరోగమునకు హరితాళాదిచూర్ణము | ,, |
| పిల్లరోగహరమషి | ,, |
| పిల్లరోగమునకు రక్తమోక్షణాదులు | 176 |
| నేత్రరోగసంఖ్య | ,, |
| నేత్రహితకరాహారాదులు | ,, |
| నేత్రరోగికి వర్జనీయములు | 177 |
| పాదాభ్యంజనాద్యావశ్యకత్వము | ,, |
| **సప్తదశాధ్యాయము.** | |
| కర్ణరోగవిజ్ఞానీయాధ్యాయప్రారంభము | 178 |
| వాతజకర్ణరోగలక్షణము | ,, |
| పిత్తజకర్ణ ,, | 179 |
| కఫజకర్ణ ,, | ,, |
| రక్తజకర్ణ ,, | ,, |
| సన్నిపాతజకర్ణ ,, | ,, |
| కర్ణనాదరోగములు | 180 |
| బధిరలక్షణము | ,, |
| ప్రతీనాహ ,, | ,, |
| కండూశోఫ ,, | ,, |
| పూతికర్ణ ,, | ,, |
| క్రిమికర్ణ ,, | 181 |
| కర్ణవిద్రధి ,, | ,, |
| కర్ణశోఫ ,, | ,, |
| కుచికర్ణ ,, | 182 |
| కర్ణపిప్పలీ ,, | ,, |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| కర్ణవిదారికారోగలక్షణము | 182 |
| పాళీశోష ,, | ,, |
| తంత్రికా ,, | 183 |
| పరిపోట ,, | ,, |
| ఉత్పాతకర్ణ ,, | ,, |
| ఉన్మంథకర్ణ ,, | ,, |
| దుఃఖవర్ధనకర్ణ ,, | 184 |
| లేహ్యాఖ్యకర్ణ ,, | ,, |
| సాధ్యాసాధ్యకర్ణ,, | ,, |


## అష్టాదశాధ్యాయము.


| | |
|---|---|
| కర్ణరోగప్రతిషేధాధ్యాయ ప్రారంభము | 185 |
| వాతజకర్ణరోగచికిత్స | ,, |
| కర్ణరోగమునకు మహాస్నేహము | ,, |
| వాతజకర్ణశూలలకు పంచమూల స్నేహము | 186 |
| వాతజకర్ణరోగికివర్జ్యంబులు | ,, |
| పిత్తజకర్ణరోగచికిత్స | ,, |
| పిత్తజకర్ణరోగమునకుయష్టిమధుకాది తైలము | ,, |
| పిత్తజకర్ణశూలకు యష్ట్యాదిలేపము | 187 |
| కఫజకర్ణరోగచికిత్స | ,, |
| కఫజకర్ణరోగమునకు లశునాది పూరణము | ,, |
| కఫజకర్ణరోగమునకు స్నుహీస్నుకాండ రసము | 188 |
| కఫజకర్ణశూలలకు బీజపూరాదిరసము | ,, |
| కఫజకర్ణశూలకు సర్షపాదితైలము | ,, |
| రక్తజకర్ణరోగచికిత్స | ,, |
| పూయవహ కర్ణరోగచికిత్స | ,, |
| పూయస్రావకర్ణరోగచికిత్స | 189 |
| పూయస్రావమునకు ప్రియంగ్వాది తైలము | ,, |
| కర్ణనాదబాధిర్యచికిత్స | 189 |
| కర్ణనాదహరతైలము | ,, |
| కర్ణనాదమునకు వచాదితైలము | 190 |
| కర్ణనాదమునకు సర్షపతైలము | ,, |
| క్షారతైలము | ,, |
| కర్ణరోగమునకు రక్తమోక్షణము | 191 |
| కర్ణరోగమున వమనము | ,, |
| వర్జనీయబాధిర్యము | ,, |
| ప్రతినాహరోగచికిత్స | ,, |
| మలపూర్ణకర్ణాదిచికిత్స | 192 |
| పూతికర్ణ క్రిమికర్ణ కర్ణవిద్రధిచికిత్స | ,, |
| క్షతవిద్రధిచికిత్స | ,, |
| కర్ణార్శశ్చికిత్స | ,, |
| కర్ణవిదారికాచికిత్స | ,, |
| పాళీశోషచికిత్స | 193 |
| కర్ణశోషమునకు పుష్టికరతైలము. | ,, |
| కర్ణపాళీవృద్ధికరతైలము | ,, |
| క్షీణకర్ణపాళీచ్ఛేదము | ,, |
| యాప్యకర్ణరోగములు | 194 |
| కర్ణోత్పాతచికిత్స | ,, |
| ఉత్పాతకర్ణరోగమునకుజంబ్వాదితైలం | ,, |
| ఉన్మంథరోగచికిత్స | ,, |
| దుర్వ్యధకర్ణ ,, | ,, |
| పరిలేహికకర్ణ ,, | 195 |
| సద్యశ్ఛిన్నకర్ణచికిత్స | ,, |
| కర్ణరోగశస్త్రచికిత్స | ,, |
| కర్ణవర్ధనతైలము | 196 |
| నాసికాభేదచికిత్స | 197 |
| సద్యశ్ఛిన్ననాసికాచికిత్స | 198 |
| ఛిన్నోష్ఠచికిత్స | ,, |


## ఏకోనవింశాధ్యాయము.


| | |
|---|---|
| నాసారోగవిజ్ఞానీయాధ్యాయ ప్రారంభము | 199 |

| విషయము. | సంఖ్య |
|---|---|
| పీనసరోగోత్పత్తి | 199 |
| వాతజపీనసరోగలక్షణము | 200 |
| పిత్తజపీనస ,, | ,, |
| కఫజపీనస ,, | ,, |
| సన్నిపాతజపీనసలక్షణము | ,, |
| రక్తజపీనసలక్షణము | ,, |
| దుష్టపీనసరోగలక్షణము | 201 |
| పక్వపీనస ,, | ,, |
| భృశంక్షవరోగలక్షణము | 202 |
| నాసికాశోష ,, | ,, |
| నాసానాహ ,, | ,, |
| ఘ్రాణపాక ,, | ,, |
| ఘ్రాణస్రావరోగలక్షణము | 203 |
| ప్రవృద్ధపీనసలక్షణము | ,, |
| దీప్తిరోగలక్షణము | ,, |
| పూతినాస ,, | ,, |
| పూయరక్త ,, | 204 |
| పుటక ,, | ,, |
| నాసికార్శాదిలక్షణము | ,, |
| యాప్యపీనసము | ,, |
| **వింశాధ్యాయము.** | |
| నాసారోగప్రతిషేధాధ్యాయ ప్రారంభము | 205 |
| పీనసరోగసామాన్యచికిత్స | ,, |
| పీనసరోగమునకు వ్యోషాదిగుటికలు | 206 |
| పీనసరోగమునందు ధూమపానము | ,, |
| పీనసరోగమునందు వర్జనీయములు | 207 |
| వాతపీనసచికిత్స | ,, |
| పిత్తజరక్తజపీనసరోగచికిత్స | ,, |
| పిత్తజాదిపీనసములకు నావనతైలము | ,, |
| కఫజపీనసచికిత్స | 208 |
| సన్నిపాతపీనసచికిత్స | ,, |
| దుష్టపీనసశమనోపాయము | ,, |
| దుష్టపీనసవారవర్తి | ,, |

| విషయము. | సంఖ్య |
|---|---|
| క్షవథురోగచికిత్స | 209 |
| క్షవథురోగమునకు నస్యము | ,, |
| నాసాశోషరోగచికిత్స | ,, |
| నాసాపాకాదిరోగచికిత్స | ,, |
| పూతినాసాదిరోగచికిత్స | ,, |
| పూతినాసాదిరోగములకు నస్యము | ,, |
| పూతినాసాదిరోగములకు శిగ్రుబీజాదినస్యతైలము | 210 |
| పూయరోగచికిత్సరక్త | ,, |
| నాసార్శోర్బుదచికిత్స | ,, |
| **ఏకవింశాధ్యాయము.** | |
| ముఖరోగవిజ్ఞానీయాధ్యాయ ప్రారంభము | 211 |
| ముఖరోగోత్పత్తికారణము | ,, |
| ఖండోష్ఠరోగలక్షణము | ,, |
| వాతజోష్ఠరోగలక్షణము | 212 |
| పిత్తజోష్ఠరోగలక్షణము | ,, |
| కఫజోష్ఠ ,, | ,, |
| సన్నిపాతజోష్ఠ ,, | ,, |
| రక్తజోష్ఠ ,, | ,, |
| మాంసజోష్ఠ ,, | 213 |
| మేదోజోష్ఠ ,, | ,, |
| క్షతజోష్ఠ ,, | ,, |
| జలార్బుద ,, | ,, |
| గండాలజీ ,, | ,, |
| శీతదంత ,, | 214 |
| దంతహర్ష ,, | ,, |
| దంతభేద ,, | ,, |
| దంతచాలన ,, | ,, |
| కరాల ,, | ,, |
| అధిదంత ,, | ,, |
| దంతశర్కరా ,, | 215 |
| కపాలికా ,, | ,, |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| శ్యావరోగలక్షణము | 215 |
| క్రిమిదంత ,, | ,, |
| శీతాద ,, | 216 |
| ఉపకుశ ,, | ,, |
| దంతపుప్పుట ,, | ,, |
| దంతవిద్రధి ,, | ,, |
| సుషిర ,, | 217 |
| మహాసుషిర ,, | ,, |
| అధిమాంస ,, | ,, |
| విదర్భ ,, | ,, |
| గతి ,, | 218 |
| వాతజజిహ్వా ,, | ,, |
| పిత్తజజిహ్వా ,, | ,, |
| కఫజజిహ్వా ,, | ,, |
| అలస ,, | ,, |
| అధిజిహ్వా ,, | 219 |
| ఉపజిహ్వా ,, | ,, |
| తాలుపిటకా ,, | ,, |
| గళశుండికా ,, | ,, |
| తాలుసంహతి ,, | 220 |
| తాల్వర్బుద ,, | ,, |
| కచ్ఛపతాలుపుప్పుటరోగలక్షణము | ,, |
| తాలుపాక ,, | ,, |
| తాలుశోష ,, | ,, |
| రోహిణీ ,, | 221 |
| వాతజరోహిణీ ,, | ,, |
| పిత్తజరోహిణీ ,, | ,, |
| కఫజరోహిణీ ,, | ,, |
| రక్తజరోహిణీలక్షణము | ,, |
| సన్నిపాతజరోహిణీరోగలక్షణము | 222 |
| కంఠశాలూకలక్షణము | ,, |
| బృందరోగలక్షణము | ,, |
| తుండికేరికాలక్షణము | ,, |
| గళౌఘరోగలక్షణము | ,, |
| వలయరోగలక్షణము | 222 |
| గళాయుక ,, | 223 |
| శతఘ్నీ ,, | ,, |
| కంఠవిద్రధి ,, | ,, |
| గళార్బుద ,, | ,, |
| గళగండ ,, | 224 |
| వాతజగళగండ ,, | ,, |
| కఫజగళగండ ,, | ,, |
| మేదోగళగండలక్షణము | ,, |
| వాతజస్వరఘ్నరోగలక్షణము | ,, |
| ముఖపాక ,, | 225 |
| ఊర్ధ్వగద ,, | ,, |
| పిత్తజముఖపాక ,, | ,, |
| రక్తజముఖపాక ,, | ,, |
| కఫజముఖపాక ,, | 226 |
| ముఖార్బుదరోగ ,, | ,, |
| సన్నిపాతముఖపాకరోగలక్షణము | ,, |
| పూతివక్త్ర ,, | ,, |
| ముఖరోగసంఖ్య | ,, |
| అసాధ్యముఖరోగములు | 227 |


## ద్వావింశాధ్యాయము.


| విషయము. | సంఖ్య. |
|---|---|
| ముఖరోగప్రతిషేధాధ్యాయ ప్రారంభము | 228 |
| ఖండోష్ఠరోగచికిత్స | ,, |
| ఖండోష్ఠరోగమున యష్టిమధుకాది తైలము | ,, |
| ఖండోష్ఠరోగమునకు వస్త్యతైలము | ,, |
| వాతోష్ఠరోగమునకు మహాస్నేహము | 229 |
| వాతోష్ఠరోగప్రతిసారణము | ,, |
| వాతోష్ఠరోగమునకు స్వేదనస్యములు | ,, |
| పిత్తాభిఘాతోష్ఠచికిత్స | ,, |
| రక్తజోష్ఠచికిత్స | 230 |
| కఫజోష్ఠచికిత్స | ,, |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| మేదోజోష్ఠచికిత్స | 230 |
| జలార్బుదరోగచికిత్స | ,, |
| గండాలజీచికిత్స. | 231 |
| శీతదంతచికిత్స | ,, |
| దంతహర్ష భేదచికిత్స | ,, |
| దంతచాలరోగచికిత్స | ,, |
| అధిదంత ,, | 232 |
| దంతశర్కరా ,, | ,, |
| కపాలికా ,, | ,, |
| కృమిదంత ,, | ,, |
| కృమిదంతశూలహరచికిత్స | 233 |
| కృమిదంతమునకు గండూషము | ,, |
| శూలయుక్తదంతోత్పాటనము | ,, |
| దంతశూలహరనస్యము | ,, |
| దంతోత్పాటననిషేధము | 234 |
| శీతాదరోగచికిత్స | ,, |
| ఉపకుశరోగచికిత్స | ,, |
| దంతపుప్పుటచికిత్స | 235 |
| దంతవిద్రధిచికిత్స | ,, |
| సుషిరరోగచికిత్స | ,, |
| అధిమాంసకరోగచికిత్స | 236 |
| విదర్భరోగచికిత్స | ,, |
| నాడీరోగచికిత్స | ,, |
| వాతజజిహ్వాకంటకరోగచికిత్స | 237 |
| పిత్తజజిహ్వాకంటకరోగచికిత్స | ,, |
| కఫజజిహ్వాకంటకరోగకిత్స | ,, |
| జిహ్వాలసరోగచికిత్స | ,, |
| అధిజిహ్వాకారోగచికిత్స | 238 |
| ఉపజిహ్వాచికిత్స | ,, |
| గళశుండికాచికిత్స | ,, |
| గళశుండికయందు శస్త్రచికిత్స | ,, |
| గళశుండికయందు మరిచాదిఘర్షణము | ,, |
| తాలుసంహాత్యాదిచికిత్స | 239 |
| అపక్వతాలుపాకచికిత్స | ,, |
| పక్వతాలుపాకచికిత్స | 239 |
| తాలుశోషచికిత్స | ,, |
| కంఠరోగచికిత్స | 240 |
| కంఠరోగమునందు కబళాదిధారణము | ,, |
| కంఠశూలహరలేపము | ,, |
| వాతరోహిణీచికిత్స | 241 |
| పిత్తరోహిణీచికిత్స | ,, |
| రక్తజరోహిణీచికిత్స | ,, |
| కఫజరోహిణీచికిత్స | ,, |
| బృందశాలూకాదిచికిత్స | 242 |
| కంఠవిద్రధిచికిత్స | ,, |
| వాతజగళగండచికిత్స | ,, |
| వాతజగళగండమునకు గుడూచ్యాది తైలము | 243 |
| కఫజగళగండచికిత్స | ,, |
| కఫజగళగండహరలేపము | ,, |
| కఫజగళగండమునకు తైలపానము | ,, |
| మేదోజగళగండచికిత్స | 244 |
| ముఖపాకరోగచికిత్స | ,, |
| ముఖపాకమునందు ప్రతిసారణాదులు | ,, |
| పిత్తగరక్తచికిత్స | ,, |
| పిత్తగరక్తపిటకాచికిత్స | 245 |
| సన్నిపాతముఖపాకచికిత్స | ,, |
| అర్బుదరోగచికిత్స | ,, |
| పూతివదనరోగచికిత్స | ,, |
| ముఖదోషహరత్రిఫలాదిగుటికలు | 246 |
| ఖదిరాదితైలము | ,, |
| ముఖరోగమునకు సహచరఘృతము | 247 |
| ముఖరోగహరఖదిరసారాదిగుటికలు | ,, |
| అరిమేదోఘృతము | 248 |
| ఖదిరగుటికాదిఫలము | 249 |
| ముఖరోగహారకభళధారణము | ,, |
| దంతశూలాదిహరపాఠాదిచూర్ణము | ,, |
| ముఖరోగాదులకు కాలకచూర్ణము | ,, |

| విషయము. | సంఖ్య. |
| --- | --- |
| దంతాదిరోగములకుపీతకచూర్ణము | 250 |
| కంఠరోగహరగుటికలు | ,, |
| ముఖరోగహరహరీతకీ | ,, |
| ముఖపాకహరకషాయము | ,, |
| ముఖరోగహరపటోలాదికషాయము | 251 |
| ముఖపాకమునకుదార్వీస్వరసము | ,, |
| ముఖపాకమునకుపటోలాదిస్వరసము | ,, |
| దంతరోగమునకుఖదిరాదికషాయము | ,, |
| ముఖరోగాదులయందురక్తమోక్షణం | 252 |
| ముఖరోగాదులయందు విరేచనాద్యావశ్యకత్వము | ,, |
| ముఖదంతరోగులకుపథ్యాహారములు | ,, |
| కంఠాదిరోగములకుచికిత్సావశ్యకత్వం | ,, |


## త్రయోవింశాధ్యాయము.


| విషయము. | సంఖ్య. |
| --- | --- |
| శిరోరోగవిజ్ఞానీయాధ్యాయప్రారంభము | 253 |
| శిరోరోగకారణము | ,, |
| వాతజశిరోభితాపలక్షణము | 254 |
| అర్ధావభేదకశిరోరోగలక్షణము | ,, |
| పిత్తజశిరోభితాపలక్షణము | 255 |
| కఫజశిరోభితాపలక్షణము | ,, |
| రక్తజశిరోభితాపలక్షణము | ,, |
| సన్నిపాతజశిరోభితాపలక్షణము | ,, |
| క్రిమిజశిరోభితాపలక్షణము | 256 |
| శిరఃకంపరోగలక్షణము | ,, |
| శంఖకశిరోరోగలక్షణము | ,, |
| సూర్యావర్తశిరోరోగలక్షణము | 257 |
| కపాలరోగములు | ,, |
| ఉపశీర్షకరోగలక్షణము | ,, |
| కపాలపిటకాదిరోగలక్షణము | ,, |
| అరూంషికారోగలక్షణము | 258 |
| దారుణకరోగలక్షణము | ,, |
| ఇంద్రలుప్తరోగలక్షణము | ,, |
| ఖలతిరోగలక్షణము | 258 |
| వాతాదిఖలతిరోగలక్షణము | 259 |
| పలితరోగలక్షణము | ,, |
| వాతాదిపలితరోగలక్షణము | ,, |
| శిరశ్శూలజపలితలక్షణము | 260 |
| అసాధ్యశిరోరోగలక్షణము | ,, |


## చతుర్వింశాధ్యాయము.


| విషయము. | సంఖ్య. |
| --- | --- |
| శిరోరోగప్రతిషేధాధ్యాయప్రారంభం | 261 |
| వాతజశిరోభితాపచికిత్స | ,, |
| వాతజశిరోభితాపమునకునస్యము | 262 |
| ఊర్ధ్వగరోగహరనస్యము | ,, |
| పిత్తరక్తజశిరోభితాపచికిత్స | ,, |
| అర్ధావభేదకరోగచికిత్స | 263 |
| అర్ధావభేదకరోగమునకునస్యములు | ,, |
| సూర్యావర్తరోగచికిత్స | ,, |
| పిత్తజశిరోభితాపచికిత్స | ,, |
| రక్తజశిరోభితాపచికిత్స | ,, |
| శ్లేష్మజశిరోభితాపచికిత్స | 264 |
| క్రిమిజశిరోభితాపచికిత్స | ,, |
| క్రిమిజశిరోభితాపమునకునస్యము | ,, |
| క్రిమిజశిరోరోగమునధూమపానము | ,, |
| క్రిమిజశిరోరోగమునరక్తమోక్షణనిషేధము | 265 |
| శిరఃకంపరోగచికిత్స | ,, |
| ఉపశీర్షకరోగచికిత్స | ,, |
| శిరోవిద్రధ్యాదిచికిత్స | ,, |
| అరూంషికారోగచికిత్స | ,, |
| అరూంషికారోగహరాభ్యంజనము | 266 |
| అరూంషికారోగమునశిరశ్శోధనము | ,, |
| దారుణకరోగచికిత్స | ,, |
| ఇంద్రలుప్తరోగచికిత్స | 267 |
| శుక్లరోమోత్పత్తిచికిత్స | ,, |

| విషయము. | సంఖ్య. |
| --- | --- |
| ఇంద్రలుప్తరోగికి స్నాననిషేధము | 267 |
| ఖలత్యాదిరోగచికిత్స | ,, |
| ఖలత్యాదిరోగములయందు నస్యము | 268 |
| పలితరోగచికిత్స | ,, |
| పలితరోగమునకు నస్యము | ,, |
| పలితరోగహరలేపము | 269 |
| పలితరోగమునకు ప్రియాళ్వాదిలేపము | ,, |
| కేశవృద్ధికరలేపము | ,, |
| కేశవృద్ధికి జటామాంస్యాదిలేపము | ,, |
| పలితరోగమునకు ఆయశ్చూర్ణాదిలేపము | ,, |
| పలితమునకు మాషాదిలేపము | 270 |
| శిరోరోగహర ప్రపౌండరీకాదితైలము | ,, |
| జత్రూర్ధ్వరోగహరనస్యము | ,, |
| మాయూరఘృతము | 271 |
| మహామాయూరఘృతము | ,, |
| జత్రూర్ధ్వరోగసంఖ్య | 272 |
| జత్రూర్ధ్వరోగచికిత్సావశ్యకత్వము | ,, |
| శిరోరక్షణావశ్యకత్వము | 273 |


## పంచవింశాధ్యాయము.


| విషయము. | సంఖ్య. |
| --- | --- |
| వ్రణవిజ్ఞానీయ ప్రతిషేధాధ్యాయ ప్రారంభము | 274 |
| వ్రణద్వైవిధ్యము | ,, |
| దుష్టవ్రణలక్షణములు | ,, |
| పంచదశవ్రణభేదములు | 275 |
| వాతజవ్రణలక్షణము | ,, |
| పిత్తజవ్రణలక్షణము | ,, |
| కఫజవ్రణలక్షణము | 276 |
| రక్తజవ్రణలక్షణము | ,, |
| సంసర్గసన్నిపాతజవ్రణలక్షణము | ,, |
| శుద్ధవ్రణలక్షణము | ,, |
| వ్రణస్థానములు | 277 |
| సుఖసాధ్యవ్రణలక్షణము | ,, |
| కష్టసాధ్యవ్రణలక్షణము | ,, |
| అసాధ్యవ్రణలక్షణములు | 278 |
| శీఘ్రసాధ్యవ్రణలక్షణము | ,, |
| వ్రణమునందు వమనవిరేచనోపయో- | 279 |
| వ్రణమునకు శీతోపచారము [గం | ,, |
| శోఫవ్రణములకు రక్తమోక్షణము | ,, |
| శోఫవ్రణమునకు సేకాభ్యంగాదులు | ,, |
| వ్రణశోఫహరలేపము | 280 |
| శోఫవ్రణములకు స్వేదకర్మ | ,, |
| స్థిరశోఫకు లేపము | ,, |
| స్థిరశోఫమునకు ఉపనాహస్వేదము | 281 |
| వ్రణమునకు ఉపనాహస్వేదము | ,, |
| శోఫహర శస్త్రకర్మ | ,, |
| శోఫవిదారణద్రవ్యములు | ,, |
| పూయగర్భవ్రణమునకు పీడనము | ,, |
| ఔషధలేపనక్రమము | 282 |
| వ్రణపీడనద్రవ్యములు | ,, |
| వ్రణక్షాళనాదికృత్యములయందు ఆరగ్వధాదియోగము | ,, |
| శుద్ధాశుద్ధవ్రణక్షాళనక్రమము | ,, |
| వ్రణశోధనలేపనము | 283 |
| సూక్ష్మద్వార వ్రణశోధనక్రమము | ,, |
| వాతాధికవ్రణమునకు ధూపము | ,, |
| పిత్తరక్తవ్రణచికిత్స | ,, |
| వ్రణమునకు ఉత్సాదనకర్మ | ,, |
| ఉత్సన్నాదివ్రణహరలేపనము | 284 |
| ఉత్సన్నాదివ్రణములకు క్షారకర్మ | ,, |
| అగ్నికర్మార్హవ్రణములు | ,, |
| వ్రణరోపణద్రవ్యములు | 285 |
| మాంసాశ్రితవ్రణహరలేపము | ,, |
| వ్రణశుద్ధ్యాదులకు తిలకల్కము | ,, |
| రక్తపిత్తాదివ్రణచికిత్స | ,, |
| వ్రణములకు సౌరాష్ట్ర్యాదిలేపనము | 286 |
| చర్మాశ్రితవ్రణములకు చూర్ణోపయోగం | ,, |
| చర్మవ్రణములకు కకుభాదిచూర్ణము | ,, |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| చర్మకృద్ధికరలాక్షాదిలేపము | 286 |
| సవర్ణకరలేపము | ,, |
| రోమోత్పత్తికరలేపము | 287 |
| వ్రణరోగమునందు పథ్యాహారాదులు | ,, |
| వాతాదివ్రణములకు ప్రక్షాళనాది ద్రవ్యములు | ,, |
| గంభీరాదివ్రణహారఘృతము | 288 |
| **షడ్వింశాధ్యాయము.** | |
| సద్యోవ్రణప్రతిషేధాధ్యాయ ప్రారంభము | 289 |
| అష్టవిధసద్యోవ్రణములు | ,, |
| అష్టవిధసద్యోవ్రణలక్షణము | ,, |
| సద్యోవ్రణచికిత్స | 290 |
| సద్యోవ్రణమునందు లేపాదులు | ,, |
| ఆయతసద్యోవ్రణచికిత్స | ,, |
| ససంరంభవ్రణచికిత్స | 291 |
| ఘృష్టవిదళితవ్రణచికిత్స | ,, |
| అధికరక్తస్రావవ్రణచికిత్స | ,, |
| ఘృష్టవ్రణచికిత్స | 292 |
| అవకృత్తాదివ్రణచికిత్స | ,, |
| స్ఫుటితనేత్రచికిత్స | ,, |
| స్ఫుటితనేత్రమునకు సేచనాదులు | ,, |
| స్థానచ్యుతకర్ణచికిత్స | 293 |
| ఛిన్నకృకాటికాచికిత్స | ,, |
| శాఖాఘాతచికిత్స | ,, |
| ఛిన్నవృషణచికిత్స | 294 |
| ఛిన్నవృషణరోపణతైలము | ,, |
| ఛిన్నహస్తపాదచికిత్స | ,, |
| శిరోభంగచికిత్స | ,, |
| ఆమాశయగతరక్తోపద్రవములు | 295 |
| పక్వాశయగతరుధిరోపద్రవములు | ,, |
| ఆమపక్వాశయరక్తప్రవేశక్రమము | ,, |
| అసాధ్యరక్తరోగము | ,, |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| అంగచ్ఛేదమున స్నేహవర్తి | 296 |
| సూక్ష్మముఖవ్రణచికిత్స | ,, |
| కోష్ఠభేదోపద్రవములు | ,, |
| ఆమాశయాదిగతరక్తచికిత్స | 297 |
| కోష్ఠవ్రణితునికి పథ్యాహారము | ,, |
| అధికరక్తస్రావమునందు రక్తపానము | ,, |
| క్లిన్నభిన్నాంత్రవ్రణాసాధ్యత్వము | ,, |
| సాధ్యకోష్ఠభేదలక్షణము | 298 |
| అభిన్నాంత్రచికిత్స | ,, |
| భిన్నాంత్రప్రవేశనక్రమము | ,, |
| శుష్కాంత్రప్రవేశనక్రమము | ,, |
| అనేకాంత్రప్రవేశనక్రమము | 299 |
| బహిర్నిర్గతమేదోవర్తిచికిత్స | ,, |
| సద్యోవ్రణరోపణతైలము | 300 |
| గూఢప్రహారాదిచికిత్స | ,, |
| విశ్లిష్టదేహాదిచికిత్స | 301 |
| **సప్తవింశాధ్యాయము.** | |
| భంగప్రతిషేధాధ్యాయప్రారంభము | 302 |
| భంగలక్షణము | ,, |
| అసాధ్యాస్థిభంగములు | 303 |
| అసాధ్యతయనాస్థ్యాదిభంగలక్షణము | 304 |
| అస్థిభంగచికిత్స | ,, |
| భగ్నాస్థిబంధనక్రమము | 305 |
| బంధమోక్షణకాలనియమము | ,, |
| భగ్నాస్థిసేచనము | ,, |
| అస్థిభంగమునకు చక్రతైలోపయోగము | ,, |
| అస్థిభంగమునందు సేకలేపములు | ,, |
| అస్థిభంగమునందు గృష్టిక్షీరపానము | 306 |
| సవ్రణభంగచికిత్స | ,, |
| లంబవ్రణచికిత్స | ,, |
| లంబవ్రణమునకు అవచూర్ణప్రయోగము | ,, |
| సుఖసాధ్యవ్రణము | 307 |
| భగ్నసంధిస్థైర్యకాలనియమము | ,, |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| కటిభంగాదులయందుశయనక్రమము | 307 |
| సంధిభంగచికిత్స | ,, |
| చిరవిముక్తసంధిచికిత్స | 308 |
| అసంధిభంగచికిత్స | ,, |
| అస్థిభంగపాకనిషేధము | ,, |
| భంగమునందుస్నేహవస్తికర్మలు | ,, |
| అస్థిభంగమునందాహారము | 309 |
| భగ్నునికివర్జనీయములు | ,, |
| గంధతైలము | ,, |


## అష్టావింశాధ్యాయము.


| విషయము. | సంఖ్య. |
|---|---|
| భగందరప్రతిషేధాధ్యాయ ప్రారంభము | 311 |
| భగందరనిదానలక్షణము | ,, |
| భగందరోపద్రవములు | 312 |
| భగందరభేదములు | ,, |
| భగందరపిటకా | ,, |
| భగందరకారణపిటకలు | ,, |
| వాతజభగందరపిటకాలక్షణము | ,, |
| పిత్తజభగందరపిటకాలక్షణము | 313 |
| కఫజభగందరపిటకాలక్షణము | ,, |
| వాతపిత్తజభగందరపిటకాలక్షణము | ,, |
| కఫవాతజభగందరపిటకాలక్షణము | ,, |
| సన్నిపాతజభగందరపిటకాలక్షణము | ,, |
| భగందరవ్రణము | ,, |
| శతపోనకభగందరము | 314 |
| ఉష్ట్రగ్రీవభగందరము | ,, |
| పరిస్రావిభగందరము | ,, |
| పరిక్షేపిభగందరము | ,, |
| ఋజాభగందరము | ,, |
| అర్శోభగందరము | ,, |
| శంబూకావర్తభగందరము | 315 |
| ఉన్మార్గిభగందరము | ,, |
| భగందరవ్రణశూలాదిజ్ఞానము | ,, |
| సాధ్యాసాధ్యభగందరములు | 316 |
| భగందరచికిత్సాక్రమము | ,, |
| భగందరమునకుస్నేహకర్మాదులు | ,, |
| అంతర్ముఖాదిభగందరచికిత్స | ,, |
| శతపోనకచికిత్స | 317 |
| పరిక్షేపిచికిత్స | ,, |
| అర్శోభగందరచికిత్స | ,, |
| బహుచ్ఛిద్రభగందరచికిత్స | ,, |
| గోతీర్థాదిచ్ఛేదలక్షణము | 318 |
| భగందరమునకుఅగ్నికర్మ | ,, |
| భగందరరోగికికోష్ఠశుద్ధి | ,, |
| భగందరవ్రణలేపము | ,, |
| భగందరములకుజ్యోతిష్మత్యాదితైలము | ,, |
| భగందరమునకుయష్టిమధుకతైలము | 319 |
| భగందరములకువిడంగసారాదిచూర్ణము | ,, |
| భగందరమునకుఅమృతాదిచూర్ణము | ,, |
| స్వాయంభువగుగ్గులు | 320 |
| భగందరమునకుశృంగిబేరాదిచూర్ణము | ,, |
| భగందరమునకుత్రిఫలాదిచూర్ణము | ,, |
| భగందరరోగికివర్జనీయములు | 321 |


## ఏకోనత్రింశాధ్యాయము.


| విషయము. | సంఖ్య. |
|---|---|
| గ్రంథ్యర్బుదశ్లీపదాపచీనాడీవిజ్ఞానాధ్యాయ ప్రారంభము | 322 |
| గ్రంథిలక్షణము | ,, |
| గ్రంథిభేదములు | ,, |
| వాతజగ్రంథిలక్షణము | ,, |
| పిత్తజగ్రంథిలక్షణము | 323 |
| కఫజగ్రంథిలక్షణము | ,, |
| రక్తజగ్రంథిలక్షణము | ,, |
| మాంసజగ్రంథిలక్షణము | ,, |
| మేదోగ్రంథిలక్షణము | 324 |
| అస్థిగ్రంథిలక్షణము | ,, |
| సిరాగ్రంథిలక్షణము | ,, |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| వ్రణగ్రంథిలక్షణము | 324 |
| సాధ్యాసాధ్యగ్రంథిలక్షణము | 325 |
| అర్బుదరోగభేదములు | ,, |
| శోణితార్బుదలక్షణము | ,, |
| సాధ్యాసాధ్యార్బుదరోగములు | 326 |
| శ్లీపదరోగలక్షణము | ,, |
| వాతజశ్లీపద ,, | ,, |
| పిత్తజశ్లీపద ,, | ,, |
| కఫజశ్లీపద ,, | ,, |
| అసాధ్యశ్లీపద ,, | 327 |
| శ్లీపదభేదములు | ,, |
| గండమాలాపచీలక్షణము | ,, |
| అసాధ్యగండమాల | ,, |
| నాడీగతిలక్షణము | 328 |
| పంచవిధనాడీవ్రణములు | ,, |
| వాతజనాడీలక్షణము | ,, |
| పిత్తజనాడీ ,, | ,, |
| కఫజనాడీలక్షణము | 329 |
| సన్నిపాతజనాడీలక్షణము | ,, |
| శల్యజనాడీలక్షణము | ,, |


## త్రింశాధ్యాయము.


| విషయము. | సంఖ్య. |
|---|---|
| గ్రంథ్యర్బుదశ్లీపదాపచీ నాడీప్రతిషేధాధ్యాయప్రారంభము | 330 |
| గ్రంథిచికిత్స | ,, |
| గ్రంథిరోగమునకుస్నేహలేపనములు | ,, |
| గ్రంథులకు స్వేదకర్మ | ,, |
| వాతజాదిగ్రంథిచికిత్స | 331 |
| వాతజాదిగ్రంథులకుదాహకర్మ | ,, |
| మాంసవ్రణగ్రంథిచికిత్స | ,, |
| మేదోభవగ్రంథిచికిత్స | ,, |
| సిరాగ్రంథిచికిత్స | 332 |
| అర్బుదచికిత్స | ,, |
| శ్లీపదరోగచికిత్స | ,, |
| పిత్తజశ్లీపదచికిత్స | 332 |
| కఫజశ్లీపదచికిత్స | 333 |
| అపచీరోగచికిత్స | ,, |
| అపక్వగ్రంథిచికిత్స | ,, |
| గ్రంథులకుశమ్యాదిలేపనము | 334 |
| పాకోన్ముఖగ్రంథిచికిత్స | ,, |
| గండమాలలకుకాకాదన్యాదితైలము | ,, |
| అపచీరోగమునకులాంగల్యాది తైలం | 335 |
| గండమాలకుచందనాదితైలము | ,, |
| అపచీరోగమునకువచాదితైలము | ,, |
| అపచీరోగమునకు శరపుంఖామూల లేపము | 336 |
| అపచీరోగమునకుపీలుపర్ణ్యాదిలేపము | ,, |
| గండమాలాపచీహరలేపము | ,, |
| అపచీగండమాలలకు అగ్నికర్మ | ,, |
| గ్రంథిరోగమునకశస్త్రచికిత్స | 337 |
| గ్రంథిరోగమునకుశ్రుతమతశస్త్ర చికిత్స | ,, |
| గ్రంథిరోగమునమతాంతరశస్త్రచికిత్స | ,, |
| వాతజనాడీచికిత్స | ,, |
| పిత్తజనాడీచికిత్స | 338 |
| కఫజనాడీచికిత్స | ,, |
| శల్యజనాడీచికిత్స | ,, |
| శస్త్రకర్మానర్హనాడీచికిత్స | ,, |
| నాడీవ్రణమునందువర్తి | ,, |
| నాడీవ్రణహరలేపము | 339 |
| నాడీవ్రణహరవర్తి | ,, |
| నాడీవ్రణహరకల్కాదులు | ,, |


## ఏకత్రింశాధ్యాయము.


| విషయము. | సంఖ్య. |
|---|---|
| క్షుద్రరోగవిజ్ఞానీయాధ్యాయ ప్రారంభము | 340 |
| అజగల్లికారోగలక్షణము | ,, |

| విషయము. | | సంఖ్య. |
|---|---|---|
| యవప్రఖ్యాలక్షణము | | 340 |
| కచ్ఛపీలక్షణము | | ,, |
| పనసికాలక్షణము | | 341 |
| పాషాణగర్దభలక్షణము | | ,, |
| ముఖదూషికా | ,, | ,, |
| పద్మకంటక | ,, | ,, |
| వివృతా | ,, | ,, |
| మసూరికాపిటకాలక్షణము | | 342 |
| విస్ఫోటాలక్షణము | | ,, |
| విద్ధా | ,, | ,, |
| గర్దభీ | ,, | ,, |
| కక్ష్యాలక్షణము | | 343 |
| గంధనామరాజికాలక్షణము | | ,, |
| జాలగర్దభరోగ | ,, | ,, |
| అగ్నిరోహిణీ | ,, | ,, |
| ఇరివెల్లికా | ,, | 344 |
| విదారీ | ,, | ,, |
| శర్కరార్బుద | ,, | ,, |
| వల్మీక | ,, | ,, |
| కదరలక్షణము | | 345 |
| రుద్ధగుదలక్షణము | | ,, |
| ఉపనఖరోగలక్షణము | | ,, |
| కునఖలక్షణము | | ,, |
| అలసలక్షణము | | 346 |
| తిలకాలకలక్షణము | | ,, |
| మాష | ,, | ,, |
| చర్మకీల | ,, | ,, |
| జతుమణి | ,, | ,, |
| లాంఛన | ,, | ,, |
| వ్యంగనీలికాలక్షణము | | 347 |
| వాతాదివ్యంగ | ,, | ,, |
| ప్రసుప్తిరోగలక్షణము | | ,, |
| ఉత్కోఠలక్షణము | | ,, |
| క్షుద్రరోగసంఖ్య | | 348 |


## ద్వాత్రింశాధ్యాయము.


| విషయము. | సంఖ్య. |
|---|---|
| క్షుద్రరోగప్రతిషేధాధ్యాయ ప్రారంభము | 349 |
| అజగల్లికాచికిత్స | ,, |
| యవప్రఖ్యాచికిత్స | ,, |
| పాషాణగర్దభాదిచికిత్స | ,, |
| ముఖదూషికచికిత్స | 350 |
| పద్మకంటకచికిత్స | ,, |
| వివృతాదిచికిత్స | ,, |
| జాలగర్దభచికిత్స | ,, |
| విదారికాచికిత్స | 351 |
| శర్కరార్బుదచికిత్స | ,, |
| అసాధ్యవల్మీకము | ,, |
| సాధ్యవల్మీకచికిత్స | ,, |
| నాడీవ్రణచికిత్స | ,, |
| కదరచికిత్స | 352 |
| చిప్యచికిత్స | ,, |
| కునఖచికిత్స | ,, |
| అలసచికిత్స | ,, |
| తిలకాలకచికిత్స | ,, |
| చర్మకీలజతుమణిచికిత్స | ,, |
| లాంఛనవ్యంగనీలికాచికిత్స | 353 |
| వ్యంగిహరలేపనములు | ,, |
| సవర్ణకరలేపము | 354 |
| వ్యంగమునకుద్వర్తనయోగము | ,, |
| వ్యంగహరతైలములు | ,, |
| నీలికావ్యంగహరలేపనము | 355 |
| నీలికాదులకు కుంకుమాదితైలము | ,, |
| వ్యంగనీల్యాదులకు మంజిష్ఠాది తైలము | 356 |
| వ్యంగాదులకు నస్యము | ,, |
| ప్రసుప్తిచికిత్స | 357 |
| ఉత్కోఠచికిత్స | ,, |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| **త్రయస్త్రింశాధ్యాయము.** | |
| గుహ్యరోగవిజ్ఞానీయాధ్యాయ ప్రారంభము | 358 |
| ఉపదంశాదిగుహ్యరోగములు | ,, |
| పంచవిధోపదంశరోగములు | 359 |
| వాతజోపదంశరోగలక్షణములు | ,, |
| పిత్తజోపదంశలక్షణములు | ,, |
| కఫజోపదంశలక్షణము | ,, |
| రక్తజోపదంశలక్షణము | ,, |
| సన్నిపాతోపదంశలక్షణము | 360 |
| అసాధ్యోపదంశ ,, | ,, |
| యోన్యర్శో ,, | ,, |
| సర్షపికా ,, | ,, |
| అవమంథలక్షణము | 361 |
| కుంభికా ,, | ,, |
| యోన్యలజీ ,, | ,, |
| ఉత్తమా ,, | ,, |
| పుష్కరికా ,, | ,, |
| పిటకా ,, | ,, |
| మృదిత ,, | 362 |
| అష్ఠీలికా ,, | ,, |
| నివృత్త ,, | ,, |
| అవపాటికాలక్షణము | ,, |
| నిరుద్ధమణిలక్షణము | ,, |
| గ్రథిత ,, | 363 |
| స్పర్శహాని ,, | ,, |
| గుహ్యశతపోనకలక్షణము | ,, |
| త్వక్పాక ,, | ,, |
| మాంసపాక ,, | ,, |
| రక్తార్బుద ,, | 364 |
| మాంసార్బుద ,, | ,, |
| తిలకాలక ,, | ,, |
| అసాధ్యగుహ్యరోగములు | ,, |
| యోనిరోగసంఖ్య | ,, |
| వాతకీలక్షణము | 365 |
| అతిచరణాలక్షణము | ,, |
| ప్రాక్చరణా ,, | ,, |
| ఉదావృత్తా ,, | ,, |
| జాతఘ్నీ ,, | 366 |
| అంతర్ముఖీ ,, | ,, |
| సూచీముఖీ ,, | ,, |
| శుష్కాఖ్యా ,, | ,, |
| వామినీ ,, | 367 |
| షండ ,, | ,, |
| మహాయోని ,, | ,, |
| పైత్తికీ ,, | ,, |
| రక్తయోని ,, | 368 |
| శ్లైష్మికీ ,, | ,, |
| లోహితక్షయాలక్షణము | ,, |
| పరిప్లుతాలక్షణము | ,, |
| ఉపప్లుతాలక్షణము | 369 |
| విప్లుతా ,, | ,, |
| కర్ణినీ ,, | ,, |
| సాన్నిపాతికీ ,, | ,, |
| **చతుస్త్రింశాధ్యాయము.** | |
| గుహ్యరోగప్రతిషేధాధ్యాయ ప్రారంభము | 371 |
| ఉపదంశరోగచికిత్స | ,, |
| ఉపదంశరోగమునకు కషాయతైలములు | ,, |
| ఉపదంశవ్రణహారలేపము | 372 |
| వాతజాద్యుపదంశచికిత్స | ,, |
| ఉపదంశపాకనిషేధము | ,, |
| మేఢ్రార్శశ్చికిత్స | 373 |
| సర్షపికాచికిత్స | ,, |
| అవమంథచికిత్స | ,, |
| కుంభికాచికిత్స | ,, |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| అలజీచికిత్స | 373 |
| ఉత్తమాచికిత్స | 374 |
| పుష్కరివ్యాధచికిత్స | ,, |
| త్వక్పాకచికిత్స | ,, |
| మృదితచికిత్స | ,, |
| అష్ఠీలికాచికిత్స | ,, |
| నివృత్తచికిత్స | ,, |
| అవపాటీచికిత్స | 375 |
| నిరుద్ధమణిచికిత్స | ,, |
| గ్రంథితచికిత్స | 376 |
| శతపోనకచికిత్స | ,, |
| రక్తార్బుదచికిత్స | ,, |
| అంగరోగోపచారము | ,, |
| యోనివ్యాపచికిత్స | ,, |
| యోనిరోగమునందు బలాతైలాద్యుపయోగము | 377 |
| యోనిరోగమునందు వమనాదికర్మలు | ,, |
| యోనిరోగమునకు కాశ్మర్యాదిఘృతం | ,, |
| యోనిరోగమునకువచాద్యుపయోగం | 378 |
| యోనిరోగమునకువృషకాదికల్కపానం | ,, |
| యోనిరోగమునకు రాస్నాదిక్షీరము | ,, |
| యోనిరోగమునందు పరిషేచనము | 379 |
| యోనిశూలహరపిచువు | ,, |
| పిత్తలయోనిచికిత్స | ,, |
| యోనిరోగమునకు శతావరీఘృతము | ,, |
| యోనిరోగమునకు జీవనీయక్షీరపానము | 380 |
| యోనిరోగమునకు బలాదితైలము | ,, |
| రక్తయోనిచికిత్స | 381 |
| పుష్యానుగచూర్ణము | ,, |
| శ్లేష్మదుష్టయోనిచికిత్స | 382 |
| యోనిరోగమునకు ధతక్యాదితైలము | ,, |
| యోనిరోగమునకుయవాన్నాద్యుపయోగము | ,, |
| యోనిరోగమునకు కాసీసాదిచూర్ణం | 383 |
| యోనిరోగమునకుపలాశాదిచూర్ణము | ,, |
| దుర్గంధయోనిచికిత్స | ,, |
| వాతదుష్టయోనిచికిత్స | ,, |
| సన్నిపాతయోనిచికిత్స | 384 |
| శుద్ధయోనియందు గర్భధారణము | ,, |
| శుక్రదోషచికిత్స | ,, |
| ఫలసర్పి | ,, |


## పంచత్రింశాధ్యాయము.


| విషయము. | సంఖ్య. |
|---|---|
| విషప్రతిషేధాధ్యాయప్రారంభము | 386 |
| విషోత్పత్తి | ,, |
| స్థావరవిషలక్షణము | 387 |
| జంగమవిష ,, | ,, |
| కృత్రిమాకృత్రిమవిషలక్షణము | ,, |
| విషస్వరూపము | 388 |
| విషోపద్రవము | ,, |
| స్థావరవిషప్రథమవేగోపద్రవములు | ,, |
| ద్వితీయవేగోపద్రవములు | 389 |
| తృతీయవేగోపద్రవములు | ,, |
| చతుర్థవేగోపద్రవములు | ,, |
| పంచమవేగోపద్రవములు | ,, |
| షష్ఠసప్తమవేగోపద్రవములు | ,, |
| ప్రథమవిషవేగచికిత్స | 390 |
| ద్వితీయవిషవేగచికిత్స | ,, |
| తృతీయవిషవేగచికిత్స | ,, |
| చతుర్థపంచమషష్ఠసప్తమవిషవేగచికిత్స | ,, |
| విషవేగమునందుయవాగూపానము | 391 |
| విషమునకుచంద్రోదయశాంతి | ,, |
| దూషీవిషలక్షణము | 392 |
| దూషీవిషనామకారణము | 393 |
| దూషీవిషచికిత్స | ,, |
| దూషీవిషహరద్రవ్యములు | ,, |
| విషదిగ్ధవిద్ధచికిత్స | 394 |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| దుర్గంధవ్రణచికిత్స | 395 |
| గరప్రయోగము | ,, |
| గరలక్షణము | ,, |
| గరోపద్రవములు | ,, |
| గరార్తచికిత్స | 396 |
| గరోపద్రవహరలేపము | 397 |
| గరోపద్రవహరచూర్ణము | ,, |
| గరోపద్రవహరకషాయము | ,, |
| విషసంకటలక్షణము | ,, |
| విషవృద్ధికరద్రవ్యములు | ,, |
| వర్షాదికాలవిషస్వరూపము | 398 |
| విషప్రకృత్యాదిజ్ఞానావశ్యకత్వము | ,, |
| శ్లైష్మికవిషచికిత్స | ,, |
| పైత్తికవిషచికిత్స | 399 |
| వాతికవిషచికిత్స | ,, |
| విషమునందుఘృతమునకు శ్రేష్ఠత్వము | ,, |
| సాధ్యాసాధ్యవిషములు | ,, |


## షట్త్రింశాధ్యాయము.


| విషయము. | సంఖ్య. |
|---|---|
| సర్వవిషప్రతిషేధాధ్యాయప్రారంభం | 400 |
| దర్వీకరాదిసర్పభేదములు | ,, |
| దర్వీకరాదివిషలక్షణము | ,, |
| దర్వీకరాదివిషవృద్ధికాలము | 401 |
| దర్వీకరలక్షణము | ,, |
| మండలిలక్షణము | ,, |
| రాజీమల్లక్షణము | ,, |
| గోధాసుతలక్షణము | 402 |
| సంకరజాతివ్యంతరసర్పలక్షణము | ,, |
| సర్పదంశకారణము | ,, |
| వ్యంతరస్వరూపము | ,, |
| తుండాహతాదిసర్పదంశలక్షణము | 403 |
| సర్పవిషలక్షణము | ,, |
| సర్పాంగాభిహతలక్షణము | ,, |
| శంకావిషలక్షణము | 404 |
| సవిషనిర్విషలక్షణము | 404 |
| దర్వీకరాదిప్రథమవిషవేగాద్యుపద్రవములు | ,, |
| మండలివిషప్రథమవేగాద్యుపద్రవములు | 405 |
| రాజిలసర్పవిషవేగాద్యుపద్రవము | ,, |
| మండలివిషచికిత్సాకాలము | ,, |
| అల్పవిషసర్పములు | 406 |
| అసాధ్యవిషలక్షణము | 407 |
| సాధ్యవిషచికిత్స | 408 |
| విషవ్యాప్తిక్రమము | ,, |
| సర్పదష్టచికిత్స | 409 |
| సర్పదంశబంధనము | ,, |
| సర్పవిషహరణము | ,, |
| సర్పదంశమునకుదాహకర్మ | 410 |
| సర్పవిషాచూషణము | ,, |
| విషోపద్రవమునసిరావేధము | ,, |
| సవిషనిర్విషరక్తలక్షణము | 411 |
| విషమునందు జలౌకాప్రయోగము | ,, |
| విషోపద్రవమునరక్తస్తంభనము | ,, |
| విషమూర్ఛాహరోపచారములు | ,, |
| విషోపద్రవమునకుఘృతపానము | ,, |
| విషవేగమునవమనావశ్యకత్వము | 412 |
| దర్వీకరాదిప్రకృత్యనుగుణచికిత్స | ,, |
| దర్వీకరవిషమునపానవస్యములు | ,, |
| కృష్ణసర్పదష్టచికిత్స | ,, |
| రాజీమద్దష్టచికిత్స | 413 |
| మండలివిషచికిత్స | ,, |
| మండలివిషహరలేపము | ,, |
| మండలివిషమునకాశ్మర్యాదిపానము | 414 |
| గోనసవిషచికిత్స | ,, |
| రాజీమద్విషచికిత్స | ,, |
| కాండచిత్రావిషహరచికిత్స | ,, |
| వ్యంతరవిషహరచికిత్స | 415 |

| విషయము. | సంఖ్య. |
| --- | --- |
| సర్పదష్టపానవస్యాదులు | 415 |
| సర్పవిషహరపానము | ,, |
| దర్వీకరవిషవేగచికిత్స | ,, |
| మండలివిషవేగచికిత్స | 416 |
| రాజీమద్విషవేగచికిత్స | ,, |
| అనుక్తవిషవేగచికిత్స | 417 |
| గర్భిణ్యాదులకుసిరావేధనిషేధము | ,, |
| సర్వవిషహరత్వగాదిపానము | ,, |
| భుజంగాదివిషహరపానవస్యాదులు | ,, |
| నిశ్శేషవిషహరణపశ్చాత్కృత్యము | 418 |
| విషాక్తవిషోపచారము | ,, |
| సర్పాంగాభిహతచికిత్స | ,, |
| విషహరరత్నాదిధారణము | 419 |


### సప్తత్రింశోధ్యాయము.


| విషయము. | సంఖ్య. |
| --- | --- |
| కీటలూతాదిప్రతిషేధాధ్యాయప్రారంభము | 420 |
| చతుర్విధకీటములు | ,, |
| వాయవ్యకీటదంశలక్షణము | ,, |
| ఆగ్నేయకీటదంశలక్షణము | ,, |
| శ్లైష్మికకీటదంశలక్షణము | 421 |
| సాన్నిపాతికకీటదంశలక్షణము | ,, |
| కీటవిషవేగలక్షణము | ,, |
| వృశ్చికవిషలక్షణము | ,, |
| వృశ్చికోత్పత్తిక్రమము | 422 |
| మందవిషవృశ్చికలక్షణము | ,, |
| మధ్యవిషవృశ్చికలక్షణము | ,, |
| మహావిషవృశ్చికలక్షణము | ,, |
| మహావిషదష్టలక్షణము | 423 |
| ఉచ్చటింగవృశ్చికదష్టలక్షణము | ,, |
| కీటాదిస్వరూపము | ,, |
| వాతికవిషలక్షణము | 424 |
| పైత్తికవిషలక్షణము | ,, |
| శ్లైష్మికవిషలక్షణము | 424 |
| వాతికవిషచికిత్స | ,, |
| పైత్తికవిషచికిత్స | 425 |
| శ్లైష్మికవిషచికిత్స | ,, |
| త్రివిధకీటదష్టచికిత్స | ,, |
| విషదంశమునకు వృకేశాదిధూపము | ,, |
| కీటవృశ్చికదష్టచికిత్స | 426 |
| కీటవిషమునకు తండులీయాదిపానము | ,, |
| కీటవిషమునకు క్షీరివృక్షత్వగాలేపము | ,, |
| కీటవిషమునకశోఫాదిహరలేపము | ,, |
| కీటవిషమునకుదశాంగౌషధము | ,, |
| వృశ్చికవిషమునకుసేకము | 427 |
| వృశ్చికదంశమునకుఉపనాహము | ,, |
| వృశ్చికదంశమునకుప్రతిసారణము | ,, |
| వృశ్చికవిషమునమాతులుంగాదిలేపము | ,, |
| వృశ్చికవిషమున పారావతశకృదాది లేపము | 428 |
| వృశ్చికదంశమునకు హింగ్వాది లేపనాంజనము | ,, |
| వృశ్చికదంశమునకు కరంజాదిలేపనము | ,, |
| వృశ్చికదంశమునకుపథ్యాదిలేపనము | 429 |
| వృశ్చికదంశమునసిరావేధాదులు | ,, |
| వృశ్చికవిషమునకు నాగరాదిలేపనము | ,, |
| వృశ్చికవిషహరగుటికలు | ,, |
| కీటాదులకు విషహరౌషధము | 430 |
| వృశ్చికవిషసంక్రాంతికరౌషధము | ,, |
| లూతాదంశభేదతల్లక్షణములు | ,, |
| సాధ్యాసాధ్యలూతావిషము | 431 |
| పైత్తికలూతాదంశలక్షణము | ,, |
| శ్లైష్మికలూతాదంశలక్షణము | ,, |
| వాతికలూతాదంశలక్షణము | ,, |
| అసాధ్యలూతాలక్షణము | 432 |
| పైత్తికాదివ్యపదేశకారణము | ,, |

| విషయము. | సంఖ్య. |
| --- | --- |
| తీక్ష్ణాదిలూతాలక్షణము | 432 |
| లూతాదంశలక్షణము | ,, |
| లూతాదివిషస్థానములు | 433 |
| లూతాకీటదంశస్థానములు | ,, |
| లూతావిషప్రథమవేగలక్షణము | ,, |
| లూతావిషద్వితీయాదివేగలక్షణమ్ము | 434 |
| లూతావిషకాలప్రమాణము | ,, |
| లూతాదష్టచికిత్స | ,, |
| లూతాదంశమునదాహకర్మనిషేధము | 435 |
| లూతాదంశమునకు సేచనము | ,, |
| లూతాదంశమునకురక్తమోక్షణాదులు | ,, |
| లూతాదంశమునకుపద్మకలేపము | ,, |
| లూతాదంశమునకుచంపకౌషధము | 436 |
| లూతాదంశమునకు మందరగంధమాదనౌషధములు | ,, |
| లూతాదంశమునకు వమనము | ,, |
| లూతాదంశమున వమనవిరేచనౌషధము | 437 |
| లూతాదంశమున కర్ణికాపాతనము | ,, |
| లూతాదంశమున కర్ణికాపాతనౌషధము | ,, |
| కర్ణికాపాతమున బృంహణచికిత్స | 438 |
| లూతాదంశమున ఘృతపానము | ,, |
| పిత్తాదిలూతాదంశములకు హ్రీబేరాదియోగములు | ,, |
| సర్వలూతాదంశహరనస్యాదులు | 439 |

## అష్టత్రింశాధ్యాయము.

| విషయము. | సంఖ్య. |
| --- | --- |
| మూషికాలర్కవిషప్రతిషేధాధ్యాయప్రారంభము | 440 |
| మూషికభేదములు | ,, |
| మూషికవిషదుష్టలక్షణము | ,, |
| ఆఖువిషలక్షణము | 441 |
| అసాధ్యమూషికావిషలక్షణము | ,, |
| వర్జనీయమూషికదష్టలక్షణము | ,, |
| దుష్టశునకలక్షణము | 442 |
| శునకదష్టమనుజలక్షణము | ,, |
| దుష్టజంతుదష్టలక్షణము | ,, |
| సవిషనిర్విషలక్షణము | ,, |
| శునకాదిదష్టలక్షణము | 443 |
| జలసంత్రాసలక్షణము | ,, |
| ఆఖుదష్టచికిత్స | ,, |
| మూషికదష్టమునరక్తస్రావాదులు | ,, |
| మూషికదంశమునకు లేపము | ,, |
| మూషికదంశమున లేపాదులు | 444 |
| మూషికాదష్టమునవమనము | ,, |
| మూషికావిషహరపానము | ,, |
| మూషికవిషమునందు విరేచనము | 445 |
| మూషికవిషమునకంజనము | ,, |
| మూషికవిషమున కవలేహము | ,, |
| ఆఖువిషహరఘృతము | ,, |
| మూషికవిషమునకు సిందువారాదికషాయము | ,, |
| మూషికవిషమునకు అంకోలమూలకల్కము | 446 |
| మూషికవిషహరకల్కాదులు | ,, |
| మూషికవిషమునకు నస్యాదులు | ,, |
| సశేషమూషికవిషచికిత్స | ,, |
| అలర్కదంశచికిత్స | 447 |
| మూషికవిషహరపానము | ,, |
| అలర్కవిషమునకుతిలచూర్ణాదిపానము | ,, |
| అలర్కవిషమునకు మంత్రాదులు | ,, |
| చతుష్పాద్ద్విపము | 448 |
| నఖదంతవిషహారౌషధములు | ,, |

## ఏకోనచత్వారింశాధ్యాయము.

| విషయము. | సంఖ్య. |
| --- | --- |
| రసాయనాధ్యాయప్రారంభము | 449 |
| రసాయనస్వరూపము | ,, |
| రసాయనసేవనకాలము | ,, |

| విషయము. | సంఖ్య |
|---|---|
| అశుద్ధశరీరునికిరసాయననిషేధము | 450 |
| ద్వివిధరసాయనప్రయోగము | ,, |
| కుటీనిర్మాణక్రమము | ,, |
| రసాయనప్రాంభము | 451 |
| రసాయనోపయోగపూర్వకర్తవ్యము | ,, |
| శుద్ధశరీరునికియవాన్నోపయోగము | ,, |
| శుద్ధకోష్ఠునికిరసాయనసేవనవిధి | 452 |
| బ్రాహ్మ్యరసాయనము | ,, |
| అభయామలకరసాయనము | 453 |
| ఆమలకరసాయనము | 454 |
| చ్యవనప్రాశనమనురసాయనము | 455 |
| త్రిఫలారసాయనము | 456 |
| మండూకపర్ణ్యాదిరసాయనము | 457 |
| శంఖపుష్పీరసాయనము | ,, |
| పంచారవిందఘృతము | ,, |
| చతుష్కువలయఘృతము | 458 |
| బ్రాహ్మీరసాయనము | ,, |
| నాగబలారసాయనము | 459 |
| గోక్షురకరసాయనము | ,, |
| వారాహికందరసాయనము | 460 |
| విదార్యాదిరసాయనయోగము | ,, |
| చిత్రమూలరసాయనయోగము | ,, |
| భల్లాతకరసాయనవిధి | 461 |
| భల్లాతకస్వరసము | 462 |
| భల్లాతకలేహము | 463 |
| భల్లాతకతైలము | 464 |
| భల్లాతకోపయోగక్రమము | ,, |
| భల్లాతకలక్షణము | ,, |
| భల్లాతకగుణము | ,, |
| వాతాతపికమున వర్జనీయములు | 465 |
| తువరకతైలసేవనక్రమము | ,, |
| పిప్పలీరసాయనవిధానము | 467 |
| వర్ధమానపిప్పలీరసాయనము | ,, |
| పిప్పలీరసాయనఫలము | 468 |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| పిప్పల్యాయసలేహనము | 468 |
| శుంఠ్యాద్యాయసలేహనము | ,, |
| సోమరాజీరసాయనము | 469 |
| కుష్ఠమునందు సోమరాజీసేవనము | ,, |
| కుష్ఠమున సోమరాజీసారసేవనము | ,, |
| లశునరసాయనవిధి | 470 |
| లశునోత్పత్తిక్రమము | ,, |
| లశునసేవనకాలము | 471 |
| లశునసేవనక్రమము | ,, |
| లశునసేవనయందు సేకాదులు | 472 |
| లశునసేవనయందు శీతానులేపనము | ,, |
| లశునరసప్రమాణము | ,, |
| లశునసేవనయందు పథ్యాహారము | ,, |
| లశునసేవనయందుపానము | 473 |
| లశునవిమర్దకాద్యుపయోగము | ,, |
| వాతమునందు లశునావశ్యకత్వము | ,, |
| లశుననిషేధము | 474 |
| లశునసేవనయందు విరేచనము | ,, |
| శిలాజతూత్పత్తిక్రమము | ,, |
| శిలాజతుగుణము | 475 |
| శ్వేతశిలాజతులక్షణము. | ,, |
| శిలాజతుభావనాక్రమము | ,, |
| శిలాజతుభావనాకషాయము | ,, |
| శిలాజతుప్రయోగక్రమము | 476 |
| శిలాజతుసేవనకాలప్రమాణము | ,, |
| శిలాజతుసేవనవిధి | 477 |
| శిలాజతువునకు సర్వరోగహరత్వము | ,, |
| కుటీప్రవేశవాతాతపరసాయన యోగ్యులు | 488 |
| వాతాతపరసాయనయోగము | ,, |
| వాతాతపహరీతకీవిధానము | ,, |
| హరీతకీఘృతము | 489 |
| ధాత్రీరసాయనము | ,, |
| ధాత్ర్యాదిచూర్ణము | ,, |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| లోహాదిచూర్ణము | 489 |
| విడంగాదిచూర్ణము | 490 |
| త్రిఫలవాతాతపవిధానము | ,, |
| పునర్నవారసాయనము | ,, |
| మూర్వాదిరసాయనము | 491 |
| శతావరీఘృతరసాయనము | ,, |
| అశ్వగంధారసాయనము | ,, |
| కృష్ణతిలరసాయనయోగము | ,, |
| శ్వదంష్ట్రాదిరసాయనయోగము | 492 |
| హరీతక్యామలకరసాయనయోగము | ,, |
| శిలాజత్వాదిరసాయనయోగము | ,, |
| భృంగరసాయనయోగము | ,, |
| పచారరసాయనవిధి | 493 |
| మండూకపర్ణీరసాయనవిధి | ,, |
| లాంగల్యాదిరసాయనగుటికలు | ,, |
| నారసింహఘృతము | 494 |
| భృంగప్రవాళరసాయనము | 495 |
| భృంగతైలకల్పము | 496 |
| యుగానురూపరసాయనము | ,, |
| రసాయనవిధిభ్రంశచికిత్స | ,, |
| నిత్యరసాయనలక్షణము | ,, |
| రసాయనసేవనగుణము | 497 |
| పరిపూర్ణరసాయనఫలము | ,, |
| **చత్వారింశాధ్యాయము.** | |
| వాజీకరణాధ్యాయప్రారంభము | 498 |
| వాజీకరణౌషధగుణము | ,, |
| వాజీకరణలక్షణము | ,, |
| బ్రహ్మచర్యప్రాశస్త్యము | 499 |
| వాజీకరణప్రయోజనము | ,, |
| వాజీకరణసేవనక్రమము | ,, |
| సంతానరహితపురుషనింద | 500 |
| సంతానప్రశంస | ,, |
| శుద్ధశరీరమునవాజీకరణౌషధప్రయోగం | ,, |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| వృష్యలేహము | 501 |
| విదార్యాదిచూర్ణము | 502 |
| ఆత్మగుప్తాదియోగము | ,, |
| భావితతిలయోగము | ,, |
| విదారీచూర్ణయోగము | 503 |
| పిప్పల్యాదిచూర్ణయోగము | ,, |
| యష్టిమధుకచూర్ణయోగము | ,, |
| కర్కటకశృంగియోగము | ,, |
| క్షీరకాకోళియోగము | 504 |
| స్వయంగుప్తాదిచూర్ణయోగము | ,, |
| దధిసరాదివృష్యయోగము | ,, |
| శ్వదంష్ట్రాదియోగము | ,, |
| శుక్రవృద్ధికరవస్తువులు | 505 |
| శబ్దాదివిషయానుభవము | ,, |
| శబ్దాదివిషయములకు కామోద్దీపకత్వము | ,, |
| కాంతాజనములకు కామోద్దీపకత్వము | ,, |
| వైద్యతంత్రానుగుణసురతావశ్యకత్వం | 506 |
| మనోవాజీకరణౌషధవస్తువులు | ,, |
| కామోద్దీపకరవస్తువులు | 507 |
| జ్వరాదిరోగములకు ముఖ్యౌషధసంగ్రహము | ,, |
| అగ్నివేశకృతాయుర్వేదవిషయప్రశ్నము | 509 |
| ఆత్రేయమహర్షికృతోత్తరము | 510 |
| ఆయుర్వేదజ్ఞానశూన్యవైద్యనింద | 513 |
| ఆయుర్వేదసంప్రదాయానుభవజ్ఞవైద్యప్రశంస | ,, |
| అష్టాంగహృదయగ్రంథనిర్మాణఫలము | ,, |
| వాహటచికిత్సితాశంకానిషేధము | 514 |
| అష్టాంగహృదయగ్రంథపఠనఫలము | ,, |
| అష్టాంగహృదయపఠనావశ్యకత్వము | 515 |
| అష్టాంగహృదయగ్రాహ్యత్వము | ,, |
| అష్టాంగహృదయగ్రంథసంపూర్తి | 517. |


విషయసూచిక - సంపూర్ణము.

శ్రీరస్తు.

# అష్టాంగహృదయము.

శారీర - నిదానస్థానములకు

దరఖాస్తులను పంపుడు.

---

ఇతరసంస్కృతాంధ్ర గ్రంథములకును,

అచ్చుపనులకును వ్రాయుడు.

పిడుగు - వేంకటకృష్ణారావు పంతులు.

2/40, పెద్దినాయునివీధి.

శ్రీరస్తు.

# శుద్ధాశుద్ధపత్రిక.

| తప్పు. | ఒప్పు. | పుట. | పఙ్క్తి. |
|---|---|---|---|
| వెలుపటికి | వెలుపలికి | 2 | 27 |
| ఉసిరికె | ఉసిరిక | 3 | 23 |
| పలయాము | పఁయాను | 4 | 19 |
| నోబధులు | నోషధులు | 5 | 11 |
| దధవః | దధతః | 6 | 3 |
| జ్ఞానవాఁ | జ్ఞానవాన్ | ,, | 19 |
| ధాలో | ధాతో | ,, | 20 |
| శిశువునకు | శిశువునకు | 7 | 15 |
| హీనత | రహిత | ,, | 24 |
| తలంబొన | తలంబున | ,, | 25 |
| కుట్టవంయాను | కుట్టవలయాను | 9 | 8 |
| అన్నమును | అన్నము | ,, | 16 |
| పరి | వరి | ,, | 25 |
| తనముగ | తనము | 10 | 9 |
| ప్రకారము | విధిప్రకారము | ,, | 21 |
| కుష్తమురక్త | కుష్ఠమురక్త | 11 | 23 |
| వాఖాలిక్లిడై | వాగ్ఘవిక్లిధై | 12 | 6 |
| అయా | ఆయా | 14 | 26 |
| మలనాత్ | మీలనాత్ | 15 | 12 |
| పచా | వచా | 16 | 8 |
| పిత్తై | పిత్తే | ,, | 24 |
| జద్మ | పద్మ | 17 | 6 |
| మునిప్పించి | ములనిప్పించి | ,, | 14 |
| ములు | మూల | 18 | 5 |
| కాలవిత్ | సకాలపిత్ | 19 | 12 |
| కాన | కాస | ,, | 18 |
| సత్వ | సత్త్వ | 20 | 2 |
| ఉసిరీకె | ఉసిరిక | 21 | 17 |
| శతాహ్వ | శతాహ్వా | 22 | 6 |
| తీపన | దీపన | ,, | 12 |
| మంజిష్టి | మంజిష్ట | ,, | 21 |
| పులగము | పులగము | ,, | 21 |

| తప్పు. | ఒప్పు. | పుట. | పంక్తి. |
|---|---|---|---|
| తుల్లగ | తెల్లగ | 23 | 12 |
| పాలురకు | బాలురకు | ,, | 24 |
| చందస్తైః | చందనైః | 24 | 8 |
| అందు | అందు | ,, | 21 |
| వృఢి | వృద్ధి | 25 | 15 |
| శేవాయే | శ్లేవాయే | ,, | 19 |
| కలివి | కలిపి | ,, | 23 |
| ఎలుగుమంటి | ఎలుగుబంటి | 26 | 3 |
| సందతో | సదంతో | ,, | 12 |
| శశువు | శిశువు | .. | 15 |
| సైగమే | నైగమే | ,, | 18 |
| శృఢ్గం | శృఙ్గం | ,, | 25 |
| అధిక పాఠము 63 వ శ్లోకమునకని తెలిసికొనవలయును | | 26 | |
| దవడ | దవ్వడ | 27 | 5 |
| చంగల్వ | చెంగల్వ | ,, | 25 |
| నామిక | అనామిక | 28 | 10 |
| ములసు | ములను | ,, | 13 |
| సుశ్లక్ణ్ణా | సుశ్లక్ష్ణ | ,, | 21 |
| చ్ఛుస్యతె | చ్ఛుస్యతే | ,, | 24 |
| స్పర్శ్వ | స్పృప్ప | 29 | 12 |
| ప్రతిషేథా | ప్రతిషేధా | 30 | 6 |
| గ్రహః | విగ్రహః | ,, | 16 |
| శిత | శీత | ,, | 18 |
| గ్రహిష్య | గ్రహీష్య | ,, | 25 |
| ముషిశ | ముష్టిశ్చ | 31 | 19 |
| యుండుఏ | యుండుట | ,, | 24 |
| పాణిసాద | పాణిపాద | 32 | 17 |
| బంథా | బంధా | ,, | 18 |
| ఛద్ధిః | ఛర్దిః | ,, | 19 |
| ద్మాత్రవం | ధ్మాత్రనం | 34 | 7 |
| ప్రష్ఠ | ప్రస్థ | ,, | 8 |
| గంథ | గంధ | ,, | 15 |
| దౌర్గంధా | దౌర్గంధ్య | ,, | 23 |
| హిథ్మోత్ర | హిధ్మోత్ర | ,, | 25 |
| వేపధు | వేపథు | ,, | 26 |

| తప్పు. | ఒప్పు. | పుట. | పఙ్క్తి. |
|---|---|---|---|
| గంధితొ | గంధితా | 34 | 26 |
| సోధకి | బోధకి | 35 | 1 |
| యదిచ్ఛ | యాందిచ్ఛ | 36 | 17 |
| పురిషం | పురీషం | ,, | 24 |
| తద్వచ | తద్వచ్చ | ,, | 26 |
| దన్యచ | దన్యచ్చ | ,, | 27 |
| జుగుస్స | జుగుప్స | 37 | 7 |
| ప్రైకత్రి | ప్రైకత్రి | ,, | 8 |
| గురుగుట | గురుకుట | ,, | 10 |
| రహా | రహః | ,, | 14 |
| ద్వక్తం | ద్వక్త్రం | ,, | 21 |
| చరమా | చరమో | 38 | 8 |
| ఎంగుమంటే | ఎంగుబంటే | 39 | 7 |
| జేడి | జీడి | ,, | 13 |
| సృగాల | శృగాల | 40 | 1 |
| గ్రంధి | గ్రంథి | ,, | 3 |
| ఫచే | పచే | ,, | 10 |
| సగ్రంధికై స్వేంద్రవై | సగ్రంథికై స్వేంద్రయావై | ,, | 12 |
| ద్గవాణ | ద్గ్రివాణ | ,, | 24 |
| గఢ్డ | గడ్డ | ,, | 26 |
| మానవుల | మానవుల | 43 | 1 |
| నిరూపలా | నిరూపణా | ,, | 9 |
| అట్టివాని | అట్టివాని | ,, | 15 |
| నవ్యతి | నవ్యతి | 44 | 4 |
| నిశ | నిశ | ,, | 8 |
| సేవ | సేవ | ,, | 9 |
| వర్గసు | వర్గసు | 45 | 5 |
| పుల్ల | ఫుల్ల | ,, | 18 |
| వ్యవ | వ్యవ | 46 | 6 |
| స్వసం | శ్వసం | ,, | 26 |
| తెలుసుకో | తెలిసికో | 47 | 6 |
| అగస్త్య | అకస్త్య | 48 | 14 |
| లజ్జాము | లజ్జాహీను | ,, | 17 |
| మద్యముపీవి | మద్యపానాంసమువీని | ,, | 18 |
| మాలవను | ,, | ,, | 19 |

| తప్పు. | ఒప్పు. | పుట. | పఙ్క్తి. |
|---|---|---|---|
| వపుస్వ | వపుస్స్వ | 48 | 26 |
| ఘూన్త్ర | ఘూస్య | ,, | 28 |
| ఆకారము | అకారణము | 49 | 6 |
| మతెరయొక | మతిరయొక | ,, | 9 |
| విద్వ్యవమ్ | విద్వ్యషమ్ | ,, | 17 |
| చలంవ | చలన్న | 50 | 26 |
| వృద్ధబుషి | వృద్ధర్షి | 51 | 7 |
| జత | జప | 52 | 11 |
| పచా | పచా | ,, | 17 |
| వజ్ర | వజ్ర | ,, | 19 |
| సక్త | వక్త | 54 | 1 |
| సిద్దార్థ | సిద్ధార్థ | ,, | 3 |
| గ్రహాణ | గ్రహోణ | ,, | 4 |
| ర్భస్త | ర్బస్త | ,, | 6 |
| మ్రాణి | మ్రాని | ,, | 9 |
| సగా | సహితము | ,, | 19 |
| ద్రవమూస | ప్రవమూవ | ,, | 20 |
| త్వత్తేన | తత్వత్తేన | ,, | 25 |
| నిశాందా | నిశాంధా | ,, | 27 |
| దిరిశని | దిరిశన | 55 | 2 |
| బద్దోదర | బద్ధోదర | ,, | 6 |
| మయిూర | మయూర | ,, | 8 |
| వృషదంశ | వృషదంశ | ,, | 9 |
| నాంగేంద్ర | నాగేంద్ర | ,, | 10 |
| తమాస | తమాల | ,, | 25 |
| మంజిష్టి | మంజిష్ట | ,, | 23 |
| గ్రంధితగర | గ్రంథితగర | ,, | ,, |
| ద్రాహ్వాయై | ద్రాహ్వాయైః | 56 | 9 |
| కుశ | కుష్ఠ | ,, | ,, |
| తరము | తగరము | ,, | 14 |
| దువరొా | దువయో | ,, | 23 |
| సాకాల | సాకాల | 57 | 8 |
| కలయు | కలియు | ,, | 24 |
| తెల్లి | తెల్ల | 58 | 7 |
| ఫళము | ఫలము | ,, | 22 |

| తప్పు. | ఒప్పు. | పుట. | పఙ్క్తి. |
|---|---|---|---|
| వాయస | పాయస | 59 | 2 |
| గోథ్రం | గోధ్రం | ,, | 2 |
| నాపనాంజన | నావసాంజన | ,, | 26 |
| ఆవక్వ | అవక్వ | 60 | 17 |
| వసువు | పసుపు | 61 | 9 |
| స్నర్వే | స్నర్వో | ,, | 27 |
| తీష్ణ | తీక్ష్ణ | 62 | 3 |
| సగా | సహితను | ,, | 5 |
| గ్రహాణ | గ్రహేణ | ,, | 12 |
| సత్వస్య | సత్త్వస్య | 64 | 1 |
| ,, | ,, | ,, | 4 |
| చించితా | చింతితా | ,, | 8 |
| రధ | రథ | ,, | 15 |
| వాపాదిత్ర | వాదిత్ర | ,, | 20 |
| క్షేవా | క్షేపా | ,, | ,, |
| ఉప్మాదం | ఉన్మాదం | 65 | 30 |
| దుస్పహం | దుస్సహం | 66 | 5 |
| బడి | బడిన | ,, | 13 |
| మృదువుఁగ | మృదువుగ | ,, | 26 |
| నోత్రాస | నోత్త్రాస | 67 | 12 |
| సర్పివః | సర్పిషః | ,, | 13 |
| సమ్యైతైః | సమ్మిశ్రైతైః | 68 | 1 |
| బ్రాహీ | బ్రాహ్మీ | ,, | 4 |
| సందతీ | సదంతీ | ,, | 19 |
| వ్రజసి | ప్రజసి | ,, | 22 |
| దేవచారు | దేవదారు | ,, | 26 |
| కాకోతి | కాకోలి | 69 | 14 |
| కాయస్థాన | కాయస్థా | ,, | 28 |
| వివిధాః | వివిధాః | 70 | 24 |
| యుతా | యుతాః | ,, | ,, |
| దాత్రమను | ధాత్రప | ,, | 25 |
| స్థాదోది | స్థానోది | ,, | 26 |
| మత్స్యైత్ర | మత్స్యైశ్య | 71 | 12 |
| స్నేహే | స్నేహా | ,, | 19 |
| విథ్యే | విధ్యే | ,, | 21 |

| తప్పు. | ఒప్పు. | పుట. | పఙ్క్తి. |
|---|---|---|---|
| యతం | యుతమ్ | 72 | 10 |
| తత్ప | తత్స | 73 | 3 |
| ప్రాప్తి | ప్రాప్తిః | ,, | ,, |
| మనుజానికి | మనుజుని | ,, | 4 |
| కామగుల | కామాగుల | ,, | 12 |
| బంధ | బంధ | ,, | 16 |
| చరస్య | చరస్య | ,, | 26 |
| సిగ్ధ | స్నిగ్ధ | 74 | 2 |
| స్నత్వ | స్నత్త్వ | ,, | 10 |
| ,, | ,, | ,, | 11 |
| వ్యానస్మా | వ్యాపస్మా | 75 | 10 |
| సత్వే | సత్త్వే | ,, | 13 |
| విక్షిపణ | విక్షిపణ | ,, | 15 |
| అని | అవి | 76 | 8 |
| 71 | 77 | 77 | ,, |
| అసస్మృ | అవస్మృ | ,, | 15 |
| విదంతి | విందతి | ,, | ,, |
| ఫేననాక్షి | ఫేనాక్షి | ,, | 16 |
| నేత్ర | నేత్ర | ,, | 19 |
| బోధస | బోధన | ,, | 23 |
| పిత్తల | పైత్తం | 78 | 13 |
| భాజీణ | భార్ఙ్గి | 79 | 10 |
| జ్యరా | జ్వరా | ,, | 14 |
| ర్సః | ర్శః | ,, | 15 |
| అప | అవ | 81 | 8 |
| భక్షి | భగ్న | ,, | 12 |
| ఉన్మాదవు | ఉన్మాదావ | ,, | 25 |
| వచాం | వచాం | 82 | 6 |
| క్రుధ్దే | క్రుద్ధై | ,, | 11 |
| దేశ్వవ | దేర్శ్వవ | ,, | 14 |
| మూర్ఘ్వాంగ | మూర్ధ్వాంగ | 83 | 7 |
| పిటికా | పిటకా | 85 | 3 |
| ,, | ,, | ,, | 4 |
| ట్టు | ప్ట | ,, | 8 |
| పుటికా | పిటకా | ,, | 19 |

| తప్పు. | ఒప్పు. | పుట. | పఙ్క్తి. |
|---|---|---|---|
| పిటికా | పిటకా | 85 | 22 |
| ప్రౌధ | ప్రౌఢ | ,, | 23 |
| పిటికా | పిటకా | 86 | 9 |
| ,, | ,, | ,, | 11 |
| ,, | ,, | ,, | 12 |
| ,, | ,, | ,, | 16 |
| స్త్రర్ధం | స్పర్ధం | ,, | 18 |
| వగ్ఘ | వగ్ధ | ,, | 19 |
| దంత | దంతః | 87 | 2 |
| మకసా | మకసాత్ర | ,, | 8 |
| సాన్త్రైశ్యాశ్యపంయుక్లైద | సాన్త్రైశ్శ్యాశ్యవంయుక్లైద | ,, | 13 |
| పిటికా-మా | పిటకా-మాః | ,, | 22 |
| ,, | ,, | ,, | 25 |
| బహాళ | బహుళ | 88 | 2 |
| స్నిస్ణిశ్చ | స్నవర్తిశ్చ | ,, | 3 |
| చానీలా | చానిల | ,, | 18 |
| దాత్రయతే | ధాత్రయతే | ,, | 27 |
| సాస్త్రైరి | సాస్త్రైరి | 89 | 7 |
| యందు | యంసు | ,, | 12 |
| ఆదోశ్య | ఆదోశ్య | ,, | 16 |
| దీత్రల | నీత్రల | ,, | 18 |
| క్రనుము | క్రమము | ,, | 23 |
| ఛిందాశ్య | భిందాశ్య | ,, | 25 |
| త్స్నంగాః | త్స్నంగాం | ,, | ,, |
| కగ్గ | కగ్గ | ,, | 27 |
| ప్రౌధ | ప్రౌఢ | 90 | 3 |
| చికిత్సలము | చికిత్సలను | 91 | 8 |
| వత్రాః | వత్రాః | ,, | 17 |
| పటోశే | పటోలీ | ,, | 19 |
| క్వాధేస | క్వాథేవ | ,, | ,, |
| ఫాలిజా | ఫాలికా | 92 | 7 |
| కుర్యాచ | కుర్యాచ్ఛ | ,, | 14 |
| పుటిపాకే | పుటపాకే | 93 | 16 |
| దభి | దధి | ,, | 25 |

| తప్పు. | ఒప్పు. | పుట. | పంక్తి. |
|---|---|---|---|
| పిటికా | పిటకా | 94 | 5 |
| ,, | ,, | ,, | 6 |
| సిరాని | సిరావి | ,, | 16 |
| వ్రతి | ప్రతి | 95 | 13 |
| వత్ర | వక్త్ర | 96 | 3 |
| మద్వీ | మృద్వీ | ,, | 22 |
| తస్మాత్త్వ | తస్మాద్వ | 97 | 6 |
| పీవి | పీని | ,, | 20 |
| ఘృతతో | ఘృతో | ,, | 28 |
| కమించు | శమించు | 98 | 4 |
| శ్చ | స్న | ,, | 7 |
| పెడ్డ | పెద్ద | ,, | 9 |
| స్లేప్ప | శ్లేప్ప | ,, | 15 |
| నస్యాంజ | నస్యాంజి | ,, | 22 |
| శూదిచే | సూదిచే | ,, | 27 |
| వలయులు | వలయును | 99 | 3 |
| ప్రావ్య | ప్రావ్య | 100 | 14 |
| స్రమించు | స్రవించు | 101 | 2 |
| బల | బలః | ,, | 5 |
| సువనాహా | సువనాహా | ,, | 8 |
| వర్త్మక | వర్త్మక | ,, | 15 |
| పిటికా | పిటకా | ,, | ,, |
| గుడ్డు | గ్రుడ్డు | ,, | 17 |
| పిటిక | పిటక | ,, | 19 |
| కిమ్రి | క్రిమి | 102 | 10 |
| రుత్పన్నైఃకే | రుత్పన్నైఃపి | 103 | 13 |
| గ్రుఢ్డ | గ్రుడ్డ | 104 | 16 |
| పిటికా | పిటకా | 105 | 3 |
| ,, | ,, | ,, | 5 |
| ,, | ,, | 106 | 18 |
| కొణంచె | కొంచె | ,, | 20 |
| ఘణాస్ర | ఘనాస్ర | ,, | 27 |
| దాహః | దాహా | 107 | 10 |
| శ్వాశ్యఖం | శ్వాశ్యపం | ,, | 12 |
| రస్యిధా | రస్యధా | 109 | 3 |
| మద్య | మధ్య | ,, | ,, |

| తప్పు. | ఒప్పు. | పుట. | పంక్తి. |
|---|---|---|---|
| స్మృ | న్మృ | 110 | 7 |
| వేద | వేధ | ,, | 9 |
| అను | ను | ,, | 20 |
| చెప్వె | చెప్పి | ,, | 21 |
| అయిగు | అయిగు | 111 | 11 |
| తోఽఉన్య | తోఽఉన్య్యి | ,, | 27 |
| పిటికా | పిటకా | 113 | 23 |
| నొన్పి | నొప్పి | 115 | 22 |
| యాజ్ఞ | యాష్ఠ | 117 | 2 |
| అంజన | అంజన | ,, | 11 |
| జసం | జవం | 118 | 2 |
| తద్విగ్ | తద్విగ్ః | ,, | 14 |
| ప్రాప్తి | ప్రక్షి | 119 | 8 |
| కియాం | క్రియాం | ,, | 12 |
| హీయతె | హీయతే | ,, | 23 |
| సతా | సితా | 120 | 1 |
| అఘ్రాణో | ఘ్రాణో | ,, | 5 |
| పశ్యతి | పశ్యతి | ,, | 16 |
| అసత్య | అసత్య | 121 | 1 |
| దోషా | దీపా | 122 | 4 |
| ద్వద్ర్యా | ద్వద్క్యా | 124 | 14 |
| ప్రాస్త్రై | పాస్తై | 125 | 19 |
| శగో | శగో | ,, | 25 |
| సత్వ | సత్త్వ | 126 | 4 |
| ఇత్యేవ | ఇత్యేవ | ,, | 8 |
| ల్గింగ | లింగ | ,, | 16 |
| పాద్గ్య | పాద్యాంధ్య | 127 | 18 |
| పిస్త్రైః | పిస్త్రైః | 128 | 27 |
| శితం | శీతం | 130 | 29 |
| రంజయోదు | రంజయేద్యు | 131 | 23 |
| చేష్టం | చేష్టం | 132 | 21 |
| సగా | సహితము | 133 | 7 |
| నిషిష్తం | నిషిక్తం | ,, | 20 |
| అంజన | అంజన | 134 | 17 |
| నూర్యని | సూర్యని | ,, | 18 |

| తప్పు. | ఒప్పు. | పుట. | పఙ్క్తి. |
|---|---|---|---|
| కృష్ణం | కృష్ణే | 134 | 23 |
| దంధాణాం | దంధానాం | 135 | 12 |
| త్యుత్థాత్ఫలం | తుత్థాత్ఫలం | ,, | 17 |
| ఘుటికాః | గుటికాః | ,, | 25 |
| కుంమపువ్వు | కుంకుమపువ్వు | 136 | 18 |
| అయాస | ఆయాస | ,, | 23 |
| శ్లైష్మ | శ్లేష్మ | 138 | 14 |
| రసాంజనే | వసాంజనే | ,, | 17 |
| స్రోతోజం | స్రోతోంజం | ,, | 23 |
| ద్రైణేయీ | ద్రైణేయా | 139 | 12 |
| పృథకృథ | పృథక్పృథ | ,, | 15 |
| వస్త్రాఘ్యులు | వస్త్రాగ్యులు | ,, | 23 |
| సథా | స్తథా | 140 | 17 |
| వేళు | వేళ్లు | 141 | 18 |
| అనగా | అనగా | 142 | 3 |
| హోష్ట | హోష్టి | ,, | 9 |
| లాలాటి | లాలాట | ,, | ,, |
| పేరు | వేరు | 143 | 1 |
| షోదయాంక్రియామ్ | షోదయాంక్రియా | ,, | 6 |
| ద్దత్యై | ద్ధత్యై | 144 | 9 |
| మంజసమ్ | మంజవమ్ | ,, | 27 |
| రాత్ర్యంధ్యా | రాత్ర్యంధ్యే | 145 | 11 |
| నూనె | నూనె | 146 | 6 |
| మంజిష్టి | మంజిష్ట | 147 | 4 |
| సిద్ధ | స్నిగ్ధ | 148 | 2 |
| స్తమః | స్తనః | 149 | 18 |
| కృష్ణోపి | కృష్ణోపి | ,, | 19 |
| స్విదః | స్వితః | 150 | 4 |
| తస్యోస | తస్యోవ | 151 | 14 |
| ప్లోత్పు | పోత్ప్లు | ,, | 15 |
| బధ్వా | బద్ధా | 152 | ,, |
| తను | తము | ,, | 16 |
| చేకటి | చేకట్టి | ,, | 25 |
| కాథై | క్వాథై | 153 | 12 |
| సర్వథై | సర్వాథై | ,, | 13 |

| తప్పు. | ఒప్పు. | పుట. | పఙ్క్తి. |
|---|---|---|---|
| గజిని | గంజిని | 153 | 18 |
| సోఫ | శోఫ | 154 | 2 |
| లక్షా | లాక్షా | ,, | 24 |
| చెందల్వ | చెంగల్వ | 155 | 3 |
| రపాంజన | రసాంజన | ,, | 20 |
| జెల్లము | బెల్లము | ,, | 21 |
| విషాణ | విషాణి | ,, | 24 |
| చుస్న | చున్న | 157 | 2 |
| మహాస్కృందూ | మహాన్కృందూ | 159 | 15 |
| మగ్నానిష్టా | మగ్నారిష్టా | 160 | 7 |
| కణతు | కణత | ,, | 16 |
| రుగ్ధాహా | రుగ్గాహా | 161 | 8 |
| అరణ్యా | ఆరణ్యా | 164 | 22 |
| రోద్రై | రోగ్రై | 165 | 2 |
| తద్రైక | తథ్రైక | ,, | 10 |
| విధా | విధా | ,, | 16 |
| రస | రసః | ,, | 18 |
| రజి | రజ | 166 | 17 |
| స్తత | స్తతః | 167 | 19 |
| ఉష్ణైస | ఉష్ణైన | ,, | 27 |
| జిత్ | నుత్ | 168 | 28 |
| సమించు | శమించు | 169 | 17 |
| సత్వోతా | సత్త్వోత్థా | 170 | 1 |
| వసపు | పసుపు | ,, | 22 |
| ల్వాఖ్యస్యంద | ల్వాఖ్యంస్యంద | 173 | 8 |
| రీతీ | రీతి | 174 | 16 |
| వసపు | వసుపు | 175 | 24 |
| కారైనెఇకి | కార్తేనెఇకి | 176 | 13 |
| పిథ్థ | పిత్త | ,, | 25 |
| ,, | ,, | ,, | 26 |
| జీర్ణ | ఆజీర్ణ | 177 | 7 |
| నలయూ | వలయు | ,, | 9 |
| ల్పశ్చప్ర | ల్పశఃప్ర | 178 | 16 |
| దవడ | దవుష | 179 | 14 |
| అడుచు | అడచు | 180 | 20 |

| తప్పు. | ఒప్పు. | పుట. | పంక్తి. |
|---|---|---|---|
| వృత్తి | వృత్తిః | 181 | 15 |
| నుయయుండు | నుండు | ,, | 17 |
| స్తబ్ద | స్తబ్ధ | 182 | 1 |
| శస్కులీ | శష్కులీ | ,, | 8 |
| తృచ్ఛేఛిణ | తృష్ణచ్ఛేఛిణ | ,, | 20 |
| స్తబ్ద | స్తబ్ధ | ,, | 23 |
| వరిధ | వగధ | 183 | 8 |
| పిటికా | పిటకా | ,, | 18 |
| ,, | ,, | ,, | 20 |
| స్తబ్ద | స్తబ్ధ | ,, | 26 |
| పిటికా | పిటకా | 184 | 9 |
| ,, | ,, | ,, | 11 |
| నుపేక్షించివ | నుపేక్షించిన | ,, | 12 |
| కుచి | కూచి | ,, | 15 |
| వాధ | సాధ | 186 | 29 |
| ప్రస్థ | ప్రస్ఫ | 187 | 4 |
| యాస్తౌవ్యే | యాప్తౌవ్యే | ,, | 13 |
| కర | కర్ణ | ,, | 15 |
| స్వేదా | స్వేదా | ,, | 19 |
| న్వితాః | వృతాః | 188 | 3 |
| యేత్ | యత్ | ,, | 26 |
| ధ్రూసయిత్వా | ధ్రూపయిత్వా | 189 | 3 |
| గన | గణ | ,, | 10 |
| తసము | రసము | ,, | 19 |
| మాపధ | మాషధ | ,, | 22 |
| కొని | కొనిన | 191 | 8 |
| శూ, క్రి | శూల, క్రి | ,, | 9 |
| మున | మును | ,, | 13 |
| స్వేదై | స్వేదై | ,, | 23 |
| చిత్సలు | చికిత్సలు | 192 | 7 |
| క్రిమిణ | క్రిమిక | ,, | 11 |
| కగో | కర్ణో | 194 | 6 |
| రూషి | రూపి | 196 | 17 |
| కలైః | కర్లైః | ,, | 20 |
| స్తస్త | స్తత్ర | 197 | 4 |

| తప్పు. | ఒప్పు. | పుట. | పఙ్క్తి. |
|---|---|---|---|
| విధి | విధిం | 197 | 12 |
| విజ్ఞ | విజ్ఞా | 199 | 5 |
| వ్యధాః | వ్యథాః | 200 | 3 |
| అపు | అప్పు | 201 | 16 |
| అకారణ | అకారణ | ,, | 18 |
| తజ్జాత్రంస | త్వజ్జాత్రంస | 202 | 26 |
| అచ్ఛో | అచ్ఛో | 203 | 5 |
| ఘుర్జ | ఘుర్ఘు | ,, | 11 |
| నఘ్నృతాఙ | సఘ్నృతాఙ | 206 | 24 |
| దానికీ | దానికి | 207 | 25 |
| క్షామ | క్షేమ | 208 | 24 |
| క్షువధు | క్షువథు | 209 | 1 |
| క్షువథా | క్షువథా | ,, | 2 |
| క్షువ | క్షువథు | ,, | 10 |
| దీప్తా | దీప్తౌ | ,, | 19 |
| ప్రవృత్ | ప్రవృద్ధే | 210 | 13 |
| భజేత్ | భజేత్ | ,, | 21 |
| సూక్తే | సుక్తే | 211 | 12 |
| మద్య | మధ్య | 212 | 1 |
| అధిక | అధిక | ,, | 8 |
| గురు | గురూ | ,, | 17 |
| పిటిక | పిటక | ,, | ,, |
| ముంస | మాంస | 213 | 5 |
| క్షుతజాహన | క్షుతజావవ | ,, | 14 |
| దాళ్య | దాల్య | 214 | 3 |
| ప్రవా | ప్రవా | ,, | 8 |
| మాస | మాంస | 216 | 19 |
| త్రీవ్రక్ష | త్రీవ్రరుక్ష | ,, | 23 |
| పాక్యంత | పాక్యంతః | ,, | 28 |
| దవడ | దవుడ | 217 | 20 |
| పేక్షితే | పేక్షతే | 218 | 2 |
| కాబై | కాఖై | ,, | 21 |
| సేఽధో | సేఽదో | 219 | 4 |
| తాల్ప | తాల్వ | 220 | 7 |
| బృంజో | బృందో | 222 | 12 |

| తప్పు. | ఒప్పు. | పుట. | పఙ్క్తి. |
|---|---|---|---|
| కో z థ | కో z థ | 228 | 5 |
| కంధా | కంతా | ,, | 25 |
| ర్భద | ర్బద | ,, | 29 |
| డాడి | డాష | 224 | 18 |
| గండ | గండః | 227 | 8 |
| యందుద | యంద | ,, | 16 |
| ఖండో | ఖండా | 228 | 10 |
| ,, | ,, | 229 | 16 |
| యిభ్యంజ | వభ్యంజ | 230 | 1 |
| నావస | నావన | ,, | 11 |
| సారము | సారణము | ,, | 13 |
| క్షిరిణాం | క్షీరిణాం | 231 | 10 |
| స్తైంధవ | సైంధవ | ,, | 13 |
| చాలరోగ | చాలవరోగ | ,, | 22 |
| కృమి | క్రిమి | 232 | 5 |
| ,, | ,, | ,, | 25 |
| ఘుండు | నుండు | ,, | 28 |
| కేద్ధంతం | కేద్దంతం | 233 | 19 |
| ఘూక్షుత | మోక్షుత | ,, | ,, |
| ద్ధలైతై | ద్ధలైతైః | 234 | 7 |
| త్వక్రి | త్వక్రి | ,, | 14 |
| త్సా్వథ | త్సా్వథ | ,, | 15 |
| సగ్త్రు | ఘర్జ | 235 | 14 |
| హిమై | హిమైః | ,, | 19 |
| మూప్తా | మూస్తా | ,, | 27 |
| విదర్బ | విదర్భ | 236 | 18 |
| ఛల్లేరు | వల్లేరు | 237 | 4 |
| త్రూపణ | త్రూశ్యషణ | ,, | 19 |
| కృణ్షా | కృష్టా | 238 | 2 |
| న్మృందలా | న్మృండలా | ,, | 3 |
| వాపథ | వాషథ | ,, | 6 |
| చిన్వా | ఛిన్వా | 239 | 1 |
| పువ్వాటే | పువ్వటే | ,, | 8 |
| రసాంకసైః | రసాంజనైః | 240 | 16 |
| గోముత్ర | గోమూత్ర | ,, | 21 |

| తప్పు. | ఒప్పు. | పుట. | పఙ్క్తి. |
|---|---|---|---|
| ప్రబ్చలి | ప్రబ్బలి | 241 | 1 |
| శిలయేత్ | శీలయేత్ | 245 | 22 |
| సవిజాయ | సంజాయ | 246 | 28 |
| త్రాయ | త్రోయ | 247 | 14 |
| పాకస్రావా | స్రావా | 249 | 17 |
| చెగల్వ | చెంగల్వ | ,, | 18 |
| యోషదు | యోషధు | ,, | 20 |
| తార్క్ష్యశీః | తార్క్ష్యైశీః | 250 | 11 |
| త్రాయంతిక్తా | త్రాయంతితిక్తా | 251 | 4 |
| హారం | హారం | 252 | 9 |
| చ్ఛేవత్ర | చ్ఛేవత్ల్ర | ,, | 15 |
| ద్వ్యధా | ద్వ్యధా | 254 | 10 |
| దవడ | దవృడ | ,, | 18 |
| వీరు | నీరు | ,, | 19 |
| సీతై | శీతై | 255 | 6 |
| జంటే | కంటి | ,, | 9 |
| మూర్చ | మూర్ఛ | ,, | ,, |
| పలవరితం | పలవరింత | 256 | 27 |
| జస్మ్రవం | జస్మ్రైవం | 258 | 28 |
| ఇం | ఇంద్ర | 259 | 1 |
| సుశుక్లరి | గశుక్లం | ,, | 26 |
| శ్యాంతా | శాంతా | 262 | 23 |
| విప్రధి | విద్రధి | 265 | 13 |
| ప్రక్షాళ | ప్రక్షాళ | 266 | 23 |
| జీవనీయద్రవ్య | జీవనీయాగణద్రవ్య | 268 | 9 |
| గలగశ | గలగర | ,, | 26 |
| పలీ | పలీ | 269 | 8 |
| చవిచా | చవికా | 271 | 18 |
| తుగా | తవ | ,, | 24 |
| ధన్వమాయా | ధన్వయా | ,, | ,, |
| ర్భల్య | ర్భల్య | 272 | 15 |
| సిద్ధ్యంతీ | సిద్ధ్యంతి | 278 | 2 |
| శీతై | శీతైః | 279 | 21 |
| గోట్టు | గొట్టు | 280 | 26 |

| తప్పు. | ఒప్పు. | పుట. | పఙ్క్తి. |
|---|---|---|---|
| విదగ్ద | విదగ్ధ | 281 | 8 |
| కుమార | కుమారు | ,, | 19 |
| గ్రోథా | గ్రోధా | 282 | 24 |
| శోధస | శోధన | 283 | 1 |
| ప్రణా | ప్రణ | 284 | 19 |
| ఆగంతుగ | ఆగంతుక | 285 | 27 |
| కాచ్ఛీ | కాక్షీ | 286 | 5 |
| రై ఽ | ర్ణై | ,, | 16 |
| ర్దామ | ర్ధామ | 287 | 5 |
| గ్రణ | గణ | ,, | 23 |
| నదనా | వదనా | 288 | 4 |
| శోవాంతి | శోహాంతి. | ,, | 5 |
| శేశేస్థిఽ | శేషేస్థిఽ | 89 | 22 |
| న్రవిల | స్రవిల | 292 | 11 |
| శ్రోణితాః | శోణితాః | 296 | 19 |
| తైలేస | తైలేన | ,, | 20 |
| అతిని | అతినిః | 297 | 15 |
| ద్వితియ్యే | ద్వితీయే | ,, | 20 |
| దన్యథా | దన్యథా | 300 | 1 |
| తత్ | తమ్ | 303 | 4 |
| నళకాని | నలకాని | 304 | 4 |
| స్థేగ్య | స్థైగ్య | 305 | 4 |
| యస్ధు | యస్థు | ,, | 9 |
| భగాఽస్ధి | భగాఽస్థి | ,, | 13 |
| అస్ధి | అస్థి | ,, | 19 |
| ప్రయోగ | ప్రయోగ | 306 | 19 |
| శ్విథాసై | శ్విధాసై | 308 | 8 |
| అన్ధుల | అన్థుల | ,, | 17 |
| అనువృల | అనువృల | 310 | 6 |
| అవక్య | అవక్య | 312 | 14 |
| శేశో | శేశో | 315 | 16 |
| పిటికా | పిటకా | 316 | 14 |
| శతపోన | శతపోనక | 317 | 6 |
| వివథ్యాత్ | విదధ్యాత్ | 321 | 2 |

| తప్పు. | ఒప్పు. | పుట. | పంక్తి. |
|---|---|---|---|
| సాడివిజ్ఞాన | నాడీవిజ్ఞాన | 323 | 5 |
| గ్రంథిగ్ఛ | గ్రంథిగ్భ | ,, | 17 |
| నితం | నీతం | 324 | 7 |
| స్థూల | స్థూల | 325 | 10 |
| ర_జ | రక్తజ | ,, | 12 |
| ద్వత్ప్రరా | ద్వత్సరా | 327 | 2 |
| బాక్ | భాక్ | ,, | 7 |
| త్యజేత్ | త్యజేత్ | 329 | 11 |
| పగినా | పగ్నినా | 332 | 16 |
| మేదా | మేదో | 333 | 16 |
| కారాగి | కారాగ్ని | 334 | 9 |
| వాడీ | నాడీ | 339 | 14 |
| అగతి | అగతి | ,, | 20 |
| కచ్ఛ | కచ్ఛపీ | 340 | 23 |
| చీములో | చీముతో | 341 | 1 |
| కతిఎ | కతిన | ,, | 2 |
| ల్బణౌ | ల్బణౌః | 343 | 25 |
| ధీయతె | ధీయతే | 348 | 1 |
| స్నవనీతా | స్నవనీతా | 353 | 10 |
| అపాధ్యోదంశ | అపాధ్యోపదంశ | 360 | 7 |
| ర_ | రక్త | ,, | 26 |
| సూడుపటుల | నూడుపటుల | 363 | 27 |
| వర్జయేదేశం అని పాఠాంతరము | | 364 | 20 |
| అంసువలన | అందువలన | 366 | 2 |
| నాభాధా | నాబాధా | 370 | 5 |
| తెన | తేన | 371 | 20 |
| ప్రణావహాః | ప్రణావహాః | 372 | 9 |
| రోదై | రోగాధై | 373 | 18 |
| శస్త్రేణ | శస్త్రేణ | 375 | 19 |
| లోసుంచి | లోనుంచి | ,, | 26 |
| సేవని | కేవని | ,, | 28 |
| అసస్మార | అపస్మార | 379 | 27 |
| దర్పుస్వతి | దర్భస్న్వతీ | 381 | 13 |
| తటకసింద | తీటకసింద | ,, | 20 |
| క్లేద | క్లేదే | 383 | 9 |

| తప్పు. | ఒప్పు. | పుట. | పఙ్క్తి. |
|---|---|---|---|
| హారితేక్ళో | హారితేక్ళో | 386 | 13 |
| దోవ | దోష | 389 | 21 |
| గాంథారి | గాంధారి | 392 | 1 |
| ధ్యాములక | ధ్యాముక | 394 | 2 |
| వాదుస్వాధ్యమసా ధ్యంసు | సుదుస్సాధ్యమసాం ధ్యంవా | 399 | 23 |
| ముంథలి | మండలి | 401 | 17 |
| సర్సవిష | సర్పవిష | 402 | 4 |
| పావశిల | పావశిల | ,, | 26 |
| దంష్ట్రావదం | దంష్ట్రావదం | 403 | 4 |
| వాళీఢా | వ్యాలీఢా | ,, | ,, |
| మ్లానిరోమ్రహాతి | గ్లానిరోమ్రహాతి | 404 | 4 |
| ద్రవములు | ద్రవములు | 405 | 5 |
| తావము | తాపము | ,, | 11 |
| శ్వాయాఘు | శ్వాయాఘు | 407 | 16 |
| జీవించఁదు | జీవింభఁడు | ,, | 26 |
| త్రుటి | త్రుటుల | 409 | 4 |
| భీజా | బీజా | 414 | 12 |
| రపసా | రస | 417 | 14 |
| ఖేతిలో | నేతిలో | 426 | 11 |
| లేపసమ్ | లేపనమ్ | 428 | 26 |
| తోనూ | తోనూతి | 430 | 5 |
| వర్యాయ | పర్యాయ | ,, | 10 |
| త్షౌద్ర | క్షౌద్ర | 452 | 24 |
| కణార్ద | కణార్ధ | 455 | 19 |
| వలయుము | పలయును | 462 | 18 |
| వలసమై | పలసమై | 464 | 8 |
| వపుషవ్రృంతం | వపుష్మృంతం | 466 | 23 |
| వ్వాధి | వ్యాధి | 471 | 20 |
| వయసాసవమ్ | వసయాసమమ్ | 473 | 9 |
| ధావ్య | భావ్య | 474 | 15 |
| యునఁబడును | వనఁబడును | ,, | 27 |
| యుందు | యుందు | 477 | 9 |
| గ్రంధ్య | గ్రంథ్య | 479 | 6 |
| నగ్షద్వయు | నగ్షద్వయు | ,, | 12 |

| తప్పు. | ఒప్పు. | పుట. | పఙ్క్తి. |
|---|---|---|---|
| ముష్టా | ముస్తా | 479 | 14 |
| యుక్త | యుక్త | ,, | 16 |
| తన్మాత్ర | తస్మాత్ | 482 | 2 |
| కుతి | కుంతి | ,, | 3 |
| తక్కువగఘుండు | తక్కువగనుండు | ,, | 28 |
| గలదియుపైన | •గలదియునైన | ,, | 30 |
| చేయువల | చేయవల | 483 | 32 |
| రోగాన్వితేషు | రోగాన్వితేషు | 484 | 7 |
| యుంజిత | యుంజీత | ,, | 9 |
| జిఘ్రా | జీర్ణా | ,, | ,, |
| అఘమము | అధమము | ,, | 23 |
| సదృసేన | సదృశేన | 486 | 11 |
| దాషపై | దాషధై | ,, | 14 |
| గుగి | గుగ్గి | 487 | 18 |
| గుగిల | గుగ్గిల | 488 | 4 |
| యేనోప | యేనోప | 438 | 18 |
| విశేషముగ | విశేషముగ | ,, | 22 |
| ప్రయోగిఠచ | ప్రయోగించ | 500 | 29 |
| భావవ | భావన | 503 | 1 |
| నబ్ధ | సబ్ధ | 508 | 11 |
| యిటుల | ఇటుల | 510 | 23 |
| మహాగ్నాతి | మగ్నాతి | ,, | 27 |
| యీాయర్థము | ఈయర్థము | 512 | 13 |
| కాలేనారభతే | కాలేనారభతే | ,, | 14 |
| సుభ్రఫణితే | సుఫణితే | 515 | 25 |
| సుభణితే యనియు పాఠాంతరము. | | ,, | ,, |

శ్రీరస్తు.

వాగ్భటాచార్యకృత

# అష్టాంగహృదయము.

ఆంధ్రతాత్పర్యము.

## ఉత్తరస్థానము.

### ప్రథమాధ్యాయము.

"క్రియతేఽష్టాంగహృదయంనాతిసంక్షేపవిస్తరమ్ ।
కాయబాలగ్రహోర్ధ్వాంగశల్యదంష్ట్రాజరావృషాః ।
అష్టావంగాని తస్యాహు శ్చికిత్సా యేషుసంశ్రితా ॥"

అనువచనములచే కాయచికిత్స, బాలచికిత్స, గ్రహచికిత్స, ఊర్ధ్వాంగచికిత్స, శల్యచికిత్స, విషచికిత్స, రసాయనచికిత్స, వాజీకరణచికిత్స అను (8) అంగములుగల అష్టాంగహృదయమను వైద్యగ్రంథమును చేయుచున్నానని గ్రంధకర్తయైన వాగ్భటాచార్యుఁడు తొలుత ప్రతిజ్ఞచేసి అటులనే సూత్ర శారీర నిదాన చికిత్స కల్పములనుపూర్వస్థానములచే కాయచికిత్సను నిరూపించి పదంపడి క్రమప్రాప్తంబైన బాలచికిత్సాదులను నిరూపించుటకై ఉత్తరస్థానమను నీ స్థానమునారంభించి యందు తొలుత బాలచికిత్సయనిపఱంగునంగమును నిరూపించుచున్నాడు.

## బాలోపచరణీయాధ్యాయ ప్రారంభము.

సూ॥ అథాతో బాలోపచరణీయ మధ్యాయం వ్యాఖ్యాస్యామః ।
ఇతిహస్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ కల్పస్థాన నిరూపణానంతరము బాలురకుచయుక్తమైన యౌషధ స్తన్య లక్షణాదులను బోధించునట్టి బాలోపచరణీయమను నీ యధ్యాయమును వివరించెదను.

### శిశువు జనించినతోడనే చేయవలసిన యుపచారక్రమము.

శ్లో॥ జాతమాత్రం విశోధ్యోల్బా ద్బాలం సైంధవసర్పిషా ।
ప్రసూతిక్లేశితం చాను బలాతైలేన సేచయేత్॥ 1.
అశ్మనో ర్వాదనం చాస్య కర్ణమూలే సమాచరేత్ ।
అథాస్యదక్షిణే కర్ణే మంత్ర ముచ్చారయే దిమమ్ ॥ 2.
అంగా దంగా త్సంభవసి హృదయా దభిజాయసే ।
ఆత్మా వై పుత్ర నామాసి సజీవ శరదాం శతమ్ ॥ 3.
శతాయు శ్శతవర్షోఽసి దీర్ఘమాయు రవాప్నుహి ।
నక్షత్రాణి దిశో రాత్రి రహ శ్చ త్వాఽభిరక్షతు ॥ 4.

తా॥ శిశువు జనించినతోడనే శిశువుయొక్క శరీరముపై సైంధవలవణముచేర్చిన నేతినిపూసి శరీరమునందంటికొనియుండు మావిని పరిహరింపఁజేసి ప్రసవ శ్రమను కెందియుండు నాశిశువునకు బలాతైలముచే సేచనము చేయించవలయును. పిదప ఆశిశువు యొక్క కర్ణరంధ్రముల సమీపమున రెండురాళ్లచే చప్పుడుచేయించి తర్వాతదక్షిణ కర్ణమునందు పైన చెప్పియుండు :— "అంగాదంగాత్సంభవసి" అనుమంత్రములను జపించవలయును.

### శిశువునకు నాభినాళచ్ఛేదస్నాన క్రమము.

శ్లో॥ స్వస్థీభూతస్య నాభిం చ సూత్రేణ చతురంగులాత్ ।
బద్ధ్వోర్ధ్వం వర్ధయిత్వా చ గ్రీవాయా మవసంజయేత్ ॥ 5.
నాభించ కుష్ఠతైలేన సేచయే త్స్నపయే దను ।
క్షీరివృక్షకషాయేణ సర్వగంధోదకేన వా ॥ 6.
కోష్ణేన తప్తరజతతపనీయనిమజ్జనైః । 6½.

తా॥ మాతృగర్భమునుండి వెలుపటికి వచ్చుటవలన కలిగిన శ్రమ శమించి సుఖముగనుండు శిశువుయొక్క నాభినాళమును (4) అంగుళములకుపై నూలునుచుట్టి

ఛేదించి యానూలును శిశువు మెడకు చుట్టవలయును. పిదప అనాభికి చెంగల్వకోష్టు వైచి కాఁచిన తైలమునుపూసి యాశిశువునకు క్షీరవృక్షకషాయముచేఁగాని, వెండి బంగారు వీనిని పలుమారు నిప్పులోకాల్చి చందనాద్యుదకములో పలుమారు ముంచి సుఖోష్ణముగనుండు నాయుదకముచేఁగాని, స్నానముచేయించవలయును :—

"అశ్వత్థోదుంబరప్లక్షవటపిప్పలసంజ్ఞితాః । పంచైతే క్షీరిణో వృక్షా స్సమాఖ్యాతా విచక్షణైః ॥"

రావి, మేడి, జువ్వి, మఱ్ఱి, కలుజువ్వి అనునవి క్షీరవృక్షము లనఁబడును. అని తంత్రాంతరమునందు చెప్పియున్నది.

## శిశువునకు బ్రాహ్మ్యాదికల్కపానము.

శ్లో॥ తతో దక్షిణతర్జన్యా తాలూన్నమ్యావకుంఠయేత్ ॥ 7.
శిరసి స్నేహపిచునా ప్రాశ్యం చాస్య ప్రయోజయేత్ ।
హరేణుమాత్రం మేధాయుర్బలార్థ మభిమంత్రితమ్ ॥ 8.
ఐంద్రీ బ్రాహ్మీ వచా శంఖపుష్పీకల్కం ఘృతం మధు । 8½.

తా॥ వైద్యుఁడు తనకుడిజుట్టన వ్రేలిచే శిశువుయొక్క లోదాడనుపైకెత్తి నువ్వులనూనెలో తడుపఁబడిన ప్రత్తిచే శిరమును మూయువలయును. పిదప ఆయుస్సు బలము బుద్ధియు వృద్ధిజెందుటకై పిన్నపావర మండూకబ్రహ్మి వస శంఖపుష్పి వీని కల్కములో ఆవునెయ్యి తేనెయుఁగలిపి పూర్వోక్తమంత్రముచే నభిమంత్రించి రేణుకంతప్రమాణము శిశువునకు నాకించవలయును.

## శిశువునకు స్వర్ణచూర్ణాదిలేహము.

శ్లో॥ చామీకరవచా బ్రాహ్మీతాప్యపథ్యారజీకృతాః ॥ 9.
లిహ్యన్మధుఘృతోపేతాః హేమధాత్రీరజోఽథవా । 9½.

తా॥ బంగారు వస మండూకబ్రహ్మి ధాతుమాక్షికము కరక్కాయ వీనిని చక్కగ చూర్ణముచేసి ఆవునెయ్యి తేనె వీనిలోకలిపిగాని లేక బంగారు ఉసిరికెవరుగు వీనిచూర్ణమును ఆవునెయ్యి తేనె వీనిలో కలిపిగాని శిశువునకు నాకించవలయును.

## శిశువునకు గర్భోదకవమనము.

శ్లో॥ గర్భాంభస్సైంధవవతాసర్పిషా వామయేత్తతః ॥ 10.

తా॥ పిదప ఆవునేతిలో సైంధవలవణముఁగలిపి యాశిశువునకు నాకించి కడుపులోనుండు గర్భోదకమును వమనముచేయించవలయును.

## జాతకర్మము.

శ్లో॥ ప్రాజాపత్యేన విధినా జాతకర్మాణి కారయేత్ । $10\frac{1}{2}$.

తా॥ తమతమ గృహ్యసూత్రములలోఁజెప్పియుండు విధిప్రకారము శిశువునకు జాతకర్మమును చేయించవలయును.

### శిశువునకు ఒకటి రెండు మూఁడుదినములయందు ఘృతాదిపానము.

శ్లో॥ సిరాణాం హృదయస్థానాం వివృతత్వా త్ప్రసూతితః ॥ 11.
తృతీయేఽహ్ని చతుర్థే వా స్త్రీణాం స్తన్యం ప్రవర్తతే ।
ప్రథమే దివసే తస్మా త్త్రికాలం మధుసర్పిషీ ॥ 12.
అనంతామిశ్రితే మంత్రపావితే ప్రాశయే చ్ఛిశుమ్ ।
ద్వితీయే లక్ష్మణాసిద్ధం తృతీయే చ ఘృతం తతః ॥ 13.
ప్రాజ్నిషిద్ధస్తనస్యాస్య తత్పాణితలసమ్మితమ్ ।
స్తన్యానుపానం ద్వౌ కాలౌ నవనీతం ప్రయోజయేత్ ॥ 14.

తా॥ హృదయమునందలి సిరలు ప్రసవశ్రమముచేత తెరవఁబడియుండుటవలన స్త్రీలకు ప్రసవించిన మూఁడవదినమునందుఁగాని నాలవదినమునందుఁగాని చనుబాలు జనించును. కావున శిశువునకు ప్రథమదినమునందు తేనె ఆవునెయ్యి కొంచెము దూల గోవిలరసము అనునీమూటిని ఒక్కటిగాఁకలిపి మంత్రముచేనభిమంత్రించి దినమునకు (3)మార్లు పానముచేయించవలయును. రెండవ మూఁడవ దివములయందు లక్ష్మణపంజీని నేతిలోవైచికాఁచి యాఘృతమును దినమునకు మూఁడుమార్లు పానము చేయించవలయును. పిదప ఆశిశువుయొక్క అరచేతిప్రమాణము వెన్నను రెండుకాలములయందు శిశువునకు భుజింపఁజేసి చనుపాలను త్రాగించవలయును.

## స్తన్యపానక్రమము.

శ్లో॥ మాతురేవ పిబే త్స్తన్యం తత్పరం దేహవృద్ధయే ।
స్తన్యధాత్ర్యా వుభే కార్యే తదసంపది వత్సలే ॥ 15.
అవ్యంగే బ్రహ్మచారిణ్యౌ వర్ణప్రకృతితః సమే ।
నీరుజే మధ్యవయసౌ జీవద్వత్సే నలోలుపే ॥ 16.
హితాహారవిహారేణ యత్నా దుపచరే చ్చ తే । $16\frac{1}{2}$.

తా॥ శిశువు తల్లిచనుబాలను పానముచేసినయెడల మిక్కుటముగ బలము పుష్టి కలుగును, తల్లికి చనుపాలులేకుండినచో శిశువునందు ప్రీతిగలవారును, అంగహీనత

లేనివారును, మైథునమును వర్జించినవారును, సమానవర్ణము సమానప్రకృతిగలవారును, రోగరహితులును, మధ్యమవయస్సు గలవారును, జీవించియుండు శిశువుగలవారును, చాపల్యరహితులు నైన దాదులనిద్దరి నేర్పఱచి వారిని హితాహార విహారాదులచే కడు ప్రయత్నముతో నుపచరించవలయును.

## స్తన్యక్షయవృద్ధి కారణములు.

శ్లో॥ శుకో్రధలంఘనాయాసా స్తన్యనాశస్య హేతవః ॥ 17.

స్తన్యస్య సీధువర్జ్యాని మద్యాన్యానూపజా రసాః ।
క్షీరం క్షీరిణ్య ఓషధ్య స్శోకాదే శ్చ విపర్యయః ॥ 18.

తా॥ శోకము కోపము లంఘనము శ్రమకరమైనపనులు నివి చనుపాలు నశించుటకు కారణములు. సీధువను మద్యముతప్పనితరములైన మద్యములు, అనూపదేశ జంతుమాంసరసములు, పాలు, పాలతోఁగూడియుండు జీవంతి మొదలగు నోషధులు, శోకము కోపము లంఘనము శ్రమకరములైన పనులు భయము నివి లేకుండుట, అనునవి చనుపాలవృద్ధికి కారణంబులు.

## రోగకర స్తన్యములు.

శ్లో॥ విరుద్ధాహారభుక్తాయాః క్షుధితాయా విచేతసః ।
ప్రదుష్టధాతో ర్గర్భిణ్యా స్తన్యం రోగకరం శిశోః ॥ 19.

తా॥ విరుద్ధాహారములను భుజించియుండు స్త్రీ, ఆఁకలితోఁగూడియుండు స్త్రీ, ఉన్మాదముగల స్త్రీ, రసరక్తాదిధాతువులు దుష్టమైయుండు స్త్రీ, గర్భిణీస్త్రీ వీరల చనుబాలు శిశువునకు రోగమును కలుగజేయును.

## స్తన్యాభావమునందు మేఁకపాలు మొదలగునవి.

శ్లో॥ స్తన్యాభావే పయ శ్ఛాగం గవ్యం వా తద్గుణం పిబేత్ ।
హ్రస్వేన పంచమూలేన స్థిరయా వా సితాయుతమ్ ॥ 20.

తా॥ తల్లికి చనుబాలులేకుండినయెడల మేఁకపాలను శిశువునకు పానము చేయించవలయును. లేక హ్రస్వపంచమూలములనుగాని, ముయ్యాకుపొన్నను గాని ఆవుపాలలోవైచి చక్కఁగ కాఁచి అందులో పంచదారకలిపి పానముచేయించిన మేఁకపాలవలెనే హితకరముగనుండును.

## ఆఱవరాత్రియందు బలిరక్షణాదులు.

శ్లో॥ షష్ఠీం నిశాం విశేషేణ కృతరక్షా బలిక్రియాః ।
జాగృయు ర్బాంధవా స్తస్య దధవః పరమాం ముదమ్ ॥ 21.

తా॥ బంధువులు శిశువుజనించిన (6) వ దినమునందు రాత్రి రక్ష బలి మొదలగుపూజలనుజేసి మిగులసంతోషముతో జాగరణము చేయవలయును.

## నామకరణాదులు.

శ్లో॥ దశమే దివసే పూర్ణే విధిభిః స్వకులోచితైః ।
కారయే త్సూతికోత్థానం నామ బాలస్య చార్చితమ్ ॥ 22.
బిభ్రతోంఽగై ర్మనోహ్వాలరోచనాగురుచందనమ్ ।
నక్షత్రదేవతాయుక్తం బాంధవం వా సమాక్షరమ్ ॥ 23

తా॥ పదియవదినము సంపూర్ణమైన పిదప స్వకులోచిత విధానంబులచే సూతికోత్థానమును (అనఁగా ప్రసవించినస్త్రీకి స్నానము మొదలగువానిని) చేయించవలయును. మఱియు నాశిశువుయొక్క శరీరమునకు మణిశిల హారిదళము గోరోచనము అగరు చందనము వీనిని లేపనముచేసి నక్షత్రదేవతాయుక్తముగను లేక పూర్వబంధువులసంబంధముగలదిగను సమాక్షరములుగలదిగను కులజాత్యాదులకు యుక్తంబుగను శుభకరముగను నుండు పేరును పెట్టవలయును.

## శిశువుయొక్కఆయుస్సును పరీక్షించుక్రమము.

శ్లో॥ తతః ప్రకృతిభేదోక్తరూపై రాయుఃపరీక్షణమ్ ।
ప్రాగుదక్శిరసః కుర్యా ద్బాలస్య జ్ఞానవా న్భిషక్ ॥ 24.
శుచిధౌతోపధానాని నిర్మలాని మృదూని చ ।
శయ్యాస్తరణవాసాంసి రక్షోఘ్నై ర్ధూపితాని చ ॥ 25.

తా॥ సమర్థుఁడగువైద్యుఁడు నామకరణానంతరము శిశువును తూర్పున శిరముండునటులగాని, ఉత్తరమున శిరముండునటులగాని పరుండబెట్టి వికృతి విజ్ఞానీయాధ్యాయమున చెప్పియుండు ప్రకృతిభేదలక్షణంబులచే ఆయుస్సును పరీక్షించి ఆ శిశువునకు పరిశుద్ధముగను తెల్లగనునుండు దిండ్లు, మురికిలేనిదిగ మెత్తగనుండు పరుపు వీనికిరక్షోహరములైన ధూపములుచేసి అందులో శిశువును పరుండబెట్టవలయును.

### రక్షోహరధూపము.

శ్లో॥ కాకో విశస్తశ్శస్తశ్చ ధూపనే త్రివృతాన్వితః । 25½.

తా॥ శిశువుయొక్క పరుపు వస్త్రములు వీనికి చంపఁబడినకాకి, తెల్లతెగడవీనిచే ధూపము వేయుట ప్రశస్తము.

### శిశువునకు మణ్యౌషధాదిధారణము.

శ్లో॥ జీవత్ఖడ్గాదిశృంగోత్థాన్ సదా బాలశ్శుభాన్ మణీన్ ॥ 26.
ధారయే దౌషధీశ్శ్రేష్ఠా బ్రాహ్మ్యైంద్రీజీవకాదికాః ।
హస్తాభ్యాం గ్రీవయా మూర్ధ్నా విశేషాత్సతతం వచామ్॥ 27.
ఆయుర్మేధాస్మృతిస్వాస్థ్యకరీం రక్షోభిరక్షణీమ్ । 27½.

తా॥ జీవించియుండు ఖడ్గమృగము మొదలైనవాని కొమ్ములలోజనించినవియు శుభకరములునైన రత్నములు మండూకబ్రహ్మి పిన్నపార జీవకము మొదలగు నోషధులు వీనిని శిశువుయొక్క హస్తాదులయందుధరింపఁజేయవలయును. మఱియు రాక్షసుల నివారించునదియు, ఆయుస్సు బుద్ధి స్మృతి సౌఖ్యము వీనిని గలుగఁజేయునదియు నైనవసను చేతులు మెడ శిరము వీనియందెల్లప్పుడు ధరించునటుల చేయవలయును.

### శిశువునకు అన్నప్రాశనము.

శ్లో॥ పంచమే మాసి పుణ్యేఽహ్ని ధరణ్యా ముపవేశయేత్ ॥ 28.
షష్ఠేఽన్నప్రాశనం మాసి క్రమాత్తత్ర ప్రయోజయేత్ ।

తా॥ (5) వ మాసమున శుభదినమునందు శిశువును భూమిపై పరుండబెట్టవలయును. (6) వ మాసమునందు విధిప్రకారము అన్నప్రాశనమును చేయించవలయును.

### శిశువుకు కర్ణవేధము.

శ్లో॥ షట్సప్తమాష్టమాసేషు నీరుజస్య శుభేఽహని ॥ 29.
కర్ణౌ హిమాగమే విధ్యే ద్ధాత్ర్యంకస్థస్య సాంత్వయన్ । 29½.

తా॥ (6) లేక (7) లేక (8) వ మాసమున రోగహీనతమైన శిశువును శుభముహూర్తమున చల్లనికాలమునందు తల్లియంకతలంబోననుంచుకొని శిశువునకు భయము కలుగకుండునటుల నోదార్చుచు చెవులను కుట్టవలయును.

### కర్ణవేధనక్రమము.

శ్లో॥ ప్రాగ్దక్షిణం కుమారస్య భిషగ్వామం తు యోషితః ॥ 30.
దక్షిణేన దధత్సూచీం పాళి మన్యేన పాణినా ।

మధ్యతః కర్ణపీఠస్య కించిద్గండాశ్రయం ప్రతి ॥ 31.
జరాయుమాత్రప్రచ్ఛన్నే రవిరశ్మ్యవభాసితే ।
ధృతస్య నిశ్చలం సమ్య గలక్తకరసాంకితే ॥ 32.
విధ్యే ద్దైవకృతే ఛిద్రే సకృదేవర్జులాఘువాత్ ।
నోర్ధ్వం న పార్శ్వతో నాధస్సిరా స్తత్ర హి సంశ్రితాః ॥ 33.
కాళికా మర్మరీ రక్తా । $33\frac{1}{2}$.

తా॥ బుద్ధిమంతుఁడగువైద్యుఁడు తల్లియంకతలంబున శిశువునుకదలకుండ పట్టుకొనునటులజేసి తనకుడిచేతితో సూదిని, ఎడమచేతితో శిశువుయొక్క చెవి కొనభాగమునుపట్టుకొని తమ్మెమధ్యభాగమున కొంచెముకణతప్రక్కన జరాయువుచే మూయఁబడియుండునదియు, సూర్యరశ్మిచే ప్రకాశించునదియు, తొలుత లత్తుకరసముచే గుర్తుబెట్టఁబడినదియునైన దైవకృతరంధ్రమును వంకరలేక ఒకేపర్యాయము కుట్టవలయును. పురుషశిశువునకు తొలుత కుడిచెవియును స్త్రీశిశువునకు తొలుత నెడమచెవియును కుట్టవలయును. చెవితమ్మెయొక్క మధ్యప్రదేశమున నూర్ధ్వాధఃపార్శ్వప్రదేశములయందు కాళికా, మర్మరీ, రక్తా అనునాడులకు గాయమూతగులును; కావున పైనచెప్పినస్థలమునకన్న నితరస్థలములయందు కర్ణవేధనముచేయుంజనదు.

## కర్ణసిరావేధమువలనజనించునుపద్రవములు.

శ్లో॥ తద్వ్యధా ద్రాగరుగ్జ్వరాః ।
సశోఫదాహసంరంభ మన్యాస్తంభాపతానకాః ।
తేషాం యథామయం కుర్యా ద్విభజ్యాశు చికిత్సితమ్ ॥ 34

తా॥ చెవులయందుండు కాళికాది సిరలకు గాయము తగిలిన యెఱుపువర్ణము, శూల, జ్వరము, వాపు, సర్వాంగతాపము, జ్వరవేగము, మన్యాస్తంభము, అపతానకము, ఈయుపద్రవములు జనించును. కావున చక్కఁగపర్యాలోచించి ఆయారోగములకు తగినట్టు చికిత్సలుచేయవలయును.

## స్థానవేధ గుణము.

శ్లో॥ స్థానే వ్యధా న్న రుధిరం న రు గ్రాగాదిసంభవః ॥ 35.

తా॥ చెవిని సరియైన స్థానమునందు కుట్టినయెడల రక్తము, శూలలు, ఎఱుపువర్ణము మొదలగునవి కలుగనేరవు.

### కర్ణవేధానంతరకర్తవ్యము.

శ్లో॥ స్నేహాక్తం సూచ్యనుస్యూతం సూత్రం చాను నిధాపయేత్ ।
ఆమే తైలేన సించేచ్చ బహళాం తద్వ దారయా ॥ 36.
విధ్యేత్పాళీం హితభుజ స్సంచార్యాథ స్థవీయసీ ।
వర్తి స్త్ర్యహా త్తతో రూఢం వర్ధయేత శనైశ్శనైః ॥ 37.

తా॥ చెవినికుట్టినపిదప సూదిలోగ్రుచ్చియుండు దారమును నూనెలోతడిపి యాద్వారమునందుకట్టి దాని నుంచవలయును. పలుమారు తైలముచే తడుపుచుండవలయును. శిశువు చెవితమ్మెలావుగనుండినయెడల చర్మమునుకుట్టునట్టి సూదిచేకుట్టవంయును, పిదప (3) దినములకుపైనలావుగనుండు వర్తులను కుట్టినద్వారములో ప్రవేశింపఁజేసి మెల్లమెల్లగ నాద్వారమును పెంచవలయును.

### శిశువునకు అన్నప్రయోగక్రమము.

శ్లో॥ అథైనం జాతదశనం క్రమేణాపనయే త్స్తనాత్ ।
పూర్వోక్తం యోజయే త్క్షీర మన్నం చ లఘు బృంహణమ్ ॥ 38.

తా॥ శిశువునకు దంతములుజనించిన పిదప క్రమక్రమముగ చనుబాలను నివర్తింపఁజేసి పూర్వము చెప్పియుండు మేఁకపాలు మొదలగునవియు లఘువుగను శరీరపుష్టికరముగను నుండు అన్నమునునిప్పించవలయును.

### శిశువునకు దీపనాది మోదకములు.

శ్లో॥ ప్రియాళమజ్జమధుకమధులాజాసితోపలైః ।
అపస్తనస్య సంయోజ్యః ప్రీణనో మోదకశ్శిశోః ॥ 39.
దీపనో బాలబిల్వైలాశర్కరాలాజసక్తుభిః ।
సంగ్రాహీ ధాతకీపుష్పశర్కరాలాజతర్పణైః ॥ 40

తా॥ చనుబాలనువిడిచి అన్నాదులనుభుజించునట్టిశిశువునకు ప్రేంకణపుగుజ్జు, యష్టిమధుకము, తేనె, వరిపేలాలు, ఖండశర్కర వీనితోచేయఁబడిన కుడుములనిప్పించవలయును. ఇదితృప్తినిగలుగఁజేయును; మఱియు లేఁతమారేడు, ఏలకులు, పంచదార, వరిపేలపిండి వీనితోచేయఁబడినవియు అగ్నిదీపనకరములునైన కుడుములను, ఆరెపువ్వు పంచదార వరిపేలపిండి వీనితోచేయఁబడినవియు మలమును గట్టిపరచునవియునైనను మోదకముల నిప్పించవలయును.

## శిశువులకు సౌమ్యౌషధప్రయోగము.

శ్లో॥ రోగాం శ్చాస్య జయే త్సౌమ్యై ర్భేషజై రవిషాదకైః ।
అన్యత్రాత్యయికా ద్వ్యాధే ర్విరేకం సుతరాం త్యజేత్ ॥ 41

తా॥ శిశువునకు రోగము జనించినయెడల దారుణము కాకుండునవియు కష్టము కలుగఁజేయకుండునవియునైన యౌషధములచే చికిత్స చేయవలయును. అసాధ్య వ్యాధియందు తప్ప నితరరోగములయందు విరేచనము నిప్పింపంజనదు.

## త్రాసన నిషేధము.

శ్లో॥ త్రాసయే న్నావిధేయం తం త్రస్తం గృహ్ణంతి హి గ్రహాః ॥

తా॥ చండితనముగగల శిశువును బెదరింపంజనదు. అటుల బెదరించిన వాసమయమున నా శిశువునకు బాలగ్రహములు సోకును.

## శిశురక్షణక్రమము.

శ్లో॥ వస్త్రవాతా త్పరస్పర్శా త్పాలయే ల్లంఘితా చ్చ తమ్ ॥ 42.

తా॥ శిశువునకు వస్త్రపుగాలి, ఇతరులు ఎత్తుకొనుట లంఘనము ఇవి లేకుండునటుల శిశువును రక్షించవలయును.

## బాలురకు బ్రాహ్మ్యాదిఘృతము.

శ్లో॥ బ్రాహ్మీసిద్ధార్థకవచానారిబాకుష్ఠసైంధవైః ।
సకణై స్సాధితం పీతం వాఙ్మేధాస్మృతికృ ద్ఘృతమ్ ॥ 43
ఆయుష్యం పాప్మరక్షోఘ్నం భూతోన్మాదనిబర్హణమ్ । 43½.

తా॥ మండూకబ్రహ్మి, తెల్లావాలు, వస, నల్లసుగంధిపాల, చెంగల్వకోష్టు సైంధవలవణము, పిప్పళ్లు, వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి ఆవునేతిలో ప్రకారము పక్వముచేయఁబడినఘృతమును శిశువునకు పానముచేయించిన వాక్పటుత్వము, బుద్ధి, స్మృతి, ఆయుర్వృద్ధి యివి కలుగును. మఱియు పాపము, రాక్షస బాధ, భూతపీడ, ఉన్మాదంబును హరించును.

## అష్టాంగిఘృతము.

శ్లో॥ పచేందులేఖా మండూకీ శంఖపుష్పీ శతావరీ ॥ 44.
బ్రహ్మసోమాఽమృతా బ్రాహ్మీః కల్కీకృత్య పలాంశికాః॥

అష్టాంగం విపచే త్సర్పిః ప్రస్థం క్షీరం చతుర్గుణమ్ ॥ 45.
తత్పీతంధన్య మాయుష్యం వాఙ్మేధాస్మృతిబుద్ధికృత్ । 45½.

తా॥ వస, అంగచష్ట, మండూకబ్రహ్మి, శంఖపుష్పి, పిప్పలీచర, బ్రహ్మీ చెట్టు, తిప్పతీగె, పొన్నగంటి వీనిని దినుసుకు (1) పలముచొప్పున గ్రహించి కల్కముచేసి (1) ప్రస్థమావునేతిలోకలిపి (4) ప్రస్థములావుపాలుబోసి ఘృతపాకవిధిగ పక్వముచేయవలయును. ఇది అష్టాంగఘృతమనఁబడును, దీనిని శిశువులకు పానము చేయించిన ఆయుర్వృద్ధి, వాక్పటుత్వము, ధారణాశక్తి, స్మృతి, బుద్ధి, ఇవి కలుగును.

సారస్వతఘృతము.

శ్లో॥ అజాక్షీరాభయావ్యోషపాఠోగ్రాశిగ్రుసైంధవైః ॥ 46.
సిద్ధం సారస్వతం సర్పి ర్వాఙ్మేధాస్మృతివహ్నికృత్ । 46½.

తా॥ కరక్కాయలు, త్రికటుకములు, చిరుబొద్ది, వస, మునగ, సైంధవలవణము వీనిని సమభాగములుగ గ్రహించి కల్కము చేసి ఆవునేతిలో కలిపి నేతికినాలుగింతలు మేఁకపాలుబోసి విధిప్రకారము పక్వముచేసిన నది సారస్వతఘృతమనఁబడును. ఇది బాలురకు వాక్పటుత్వము, ధారణాశక్తి, స్మృతి, అగ్నిదీపనము వీనిని కలుగఁజేయును.

శిశువునకు వచాదిఘృతము.

శ్లో॥ వచామృతాశఠీపథ్యా శంఖినీవేల్లనాగరైః ॥ 47.
అపామార్గేణ చ ఘృతం సాధితం పూర్వవద్గుణైః । 47½.

తా॥ వస, తిప్పతీగె, కచోరములు, కరక్కాయ, శంఖిని, వాయువిడంగములు శొంఠి, ఉత్తరేణు వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి ఆవునేతిలోకలిపి పక్వముచేసి యిప్పించిన శిశువునకు పైశ్లోకములోజెప్పియుండు బుద్ధి మొదలగు గుణములుకలుగును.

హేమచూర్ణాదియోగ చతుష్టయము.

శ్లో॥ హేమ శ్వేతవచా కుష్ఠమర్కపుష్పీ సకాంచనా॥ 48.
హేమమత్స్యక్షక శ్శంఖః కైడర్యః కనకం వచా ।
చత్వార ఏతే పాదోక్తాః ప్రాశ్యా మధుఘృతాప్లుతాః ॥ 49.
వర్షం లీఢా వ పుర్మేధాబలవర్ణకరాశ్శుభాః । 49½.

తా॥ బంగారు, తెల్లవస, చెంగల్వకోష్టు వీనిచూర్ణము (1) కోలపాల, బంగారు వీనిచూర్ణము (2) బంగారు, పొన్నగంటి, శంఖము వీనిచూర్ణము(3) సున్నారుచేపు,

బంగారు, వస వీనిచూర్ణము (4), ఈ (4) యోగములను తేనె, ఆవునెయ్యి వీనిలో కలిపి శిశువునకు (1) సంవత్సరమువరకు నాకించిన శరీరమునకువృద్ధి, బుద్ధి, బలము, మంచివర్ణంబును కలుగును. ఈ యోగములు కడుప్రశస్తంబులైనవి.

వాక్శుద్ధికరవచాదిచూర్ణము.

శ్లో॥ వచాయష్ట్యాహ్వసింధూత్థపథ్యానాగరదీప్యకైః ॥ 50.
శుద్ధ్యతేవాఖాలిర్లిడ్ఢై స్సకుష్ఠకణజీరకైః । 50½.

తా॥ వస, యష్టిమధుకము, సైంధవలవణము, కరక్కాయ, ఓమము, సొంటి, చెంగల్వకోష్టు, పిప్పళ్లు, జీలకఱ్ఱ వీనిని సమభాగములుగ చూర్ణముచేసి నేతిలోకలిపి బాలులకునాకించిన వాక్కుస్ఫుటముగ నగును.

ప్రథమాధ్యాయము - ముగిసెను.

శ్రీ ర స్తు.

# ద్వితీయాధ్యాయము.

---

పూర్వాధ్యాయమునందుఁ జెప్పిన ప్రకారము బాలురకుప చారములను జేసియు రోగములు కలిగినయెడల నారోగ్య ములకు చికిత్సలను తెలియపరచుటకై బాలోపచరణీ యాధ్యాయ నిరూపణానంతరము బాలామయ ప్రతిషేధా ధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## బాలామయ ప్రతిషేధాధ్యాయ ప్రారంభము.

సూ॥ అథాతో బాలామయప్రతిషేధం వ్యాఖ్యాస్యామః ।
ఇతిహస్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ బాలోపచరణీయాధ్యాయ నిరూపణానంతరము బాలురకు జనించు రోగములకు చికిత్సలను దెలియపరచునట్టి బాలామయ ప్రతిషేధమను నీ యధ్యాయ మును వివరించెదము.

## త్రివిధబాలురు.

శ్లో॥ త్రివిధః కథితో బాలః క్షీరాన్నోభయవర్తనః ।
స్వాస్థ్యం తాభ్యా మదుష్టాభ్యాం దుష్టాభ్యాం రోగసంభవః॥

తా॥ క్షీరవర్తనుఁడు అన్నవర్తనుడు ఉభయవర్తనుడు అని బాలురు (3) ప్రకారములుగనుందురని మహర్షులు వచింపుచున్నారు. పాలు అన్నము ఇవి దోష రహితంబులై యుండినయెడల బాలురకు రోగముజనింపదు. దుష్టంబులైయుండిన రోగములు జనించును.

## శుద్ధక్షీరలక్షణము.

శ్లో॥ యదద్భి రేకతాం యాతి న చ దోషై రధిష్ఠితమ్ । 1½.
తద్విశుద్ధం పయః

తా॥ ఉదకములోపోసిన నొకటిగకలియుండదిగను వాతాదిదోషములచే చెరచబడకయుండునదిగనుండుపాలు శుద్ధమయినదని తెలిసికొనవలయును.

## వాతదుష్టక్షీరలక్షణము.

శ్లో॥ వాతాద్దుష్టంతుప్లవతేంఒభసి ॥ 2.
కషాయం ఫేనిలం రూక్షం వర్చోమూత్రవిబంధకృత్ । 2½.

తా॥ ఉదకములోపోసిన పైకితేలునదిగను వగరుగను, నురుగుతోఁగూడినదిగను, రూక్షగనుండుపాలు వాతముచే దుష్టమయినదని తెలిసికొనవలయును. ఇదిమలమూత్రములను బంధించును.

## పిత్తదుష్టక్షీరలక్షణము.

శ్లో॥ పిత్తా దుష్టామ్లకటుకం పీతరాజ్యప్సు దాహకృత్ ॥ 3.

తా॥ పిత్తముచే దూషింపఁబడిన పాలు ఉష్ణముగను పుల్లగను కారముగనుండును; ఉదకములోఁబోసిన పసుపువర్ణముగలరేఖలుగలదిగనుండును; ఇది సర్వాంగతాపమును కలుగఁజేయును.

## కఫదుష్టక్షీరలక్షణము.

శ్లో॥ కఫాత్సలవణం సాంద్రం జలే మజ్జతి పిచ్ఛిలమ్ । 3½.

తా॥ కఫదుష్టమైన పాలు కొంచెముప్పగ దట్టముగనుండును. ఉదకములోపోసిన కలియక మునిగిపోవును. జిగటగనుండును.

## సంసర్గసన్నిపాత దుష్టక్షీరలక్షణము.

శ్లో॥ సంసృష్టలింగం సంసర్గా త్త్రిలింగం సాన్నిపాతికమ్ ॥ 4.

తా॥ ద్వంద్వదోషముచే దూషింపఁబడిన పాలు పైచెప్పియుండు కొన్నిదుష్టలక్షణములుమాత్రముండును. సన్నిపాతదుష్టమైనపాలకు వాతాదిదోషదుష్టలక్షణములన్నియుఁగలిగియుండును.

## దుష్టక్షీరజరోగములు.

శ్లో॥ యథా స్వలింగాం స్తద్వ్యాధీన్ జనయత్యుపయోజితమ్ । 4½.

తా॥ పైవాతాదిదోషములచే దుష్టమైన పాలను శిశువునకుపయోగించినచో ఆయాదోషలక్షణములుగల వ్యాధులు జనించును.

## తీక్ష్ణాతీక్ష్ణరోగజ్ఞానము.

శ్లో॥ శిశో స్తీక్ష్ణామతీక్ష్ణాం చ రోదనా ల్లక్షయే ద్రుజమ్ ॥ 5.

తా॥ శిశువునకు స్వల్పముగను లేక తీవ్రముగనుండు రోగమును ఆశిశువు యొక్క రోదనముచేతనే తెలిసికొనవలయును. (అనఁగా మిక్కుటముగనేడ్చిన దారుణవ్యాధియనియు, కొంచెముగనేడ్చిన స్వల్పవ్యాధియనియు) తెలిసికొనవలయును.

## ఉపద్రవయుక్తశరీరచిహ్నము.

శ్లో॥ సోఽయం స్పృశేద్భృశం దేశం యత్ర చ స్పర్శనాక్షమః। 5½.
తత్ర విద్యాద్రుజం

తా॥ శిశువు తనశరీరములో ఏప్రదేశమును పలుమారు చేతితో తాకుచుండునో ఎచటతాకిన సహించకుండునో ఆప్రదేశమునందు నొప్పికలిగియున్నదని తెలిసికొనవలయును.

## శిశువుయొక్క శిరోహృద్రోగాదిచిహ్నము.

శ్లో॥ మూర్ధ్ని రుజంచాక్షిని మలనాత్ ॥ 6.
హృది జిహ్వోష్ఠదశనశ్వాసముష్టినిపీడనైః। 6½.
కోష్ఠే విబంధ వమథు స్తనదంశాంత్రకూజనైః ॥ 7.
ఆధ్మానపృష్ఠనమన జఠరోన్నమనైరపి।
వస్తౌ గుహ్యే చ విణ్మూత్రసంగత్రాసదిగీక్షణైః ॥ 8.

తా॥ శిశువు ఎల్లపుడు కండ్లుమూసికొనియుండినచో శిరమునందునొప్పికలిగియున్నదనియు, నాలుక, పెదవులు వీనిని పలుమారుకరచుట, శ్వాసము, చేతులు మూసికొనుట, యివి కలిగియుండినచో ఱొమ్మునందునొప్పి గలిగియున్నదనియు, మలబంధము, వాంతి, తల్లిస్తనములనుకరచుట ప్రేఁగులరచుట, యివి కలిగియుండినచో కడుపునందునొప్పిగలిగియున్నదనియు, కడుపుబ్బరము, వీపునువంచుట కడుపును పైకెత్తుట యివికలిగియుండినచో పొత్తికడుపుననొప్పి గలిగియున్నదనియు, మలమూత్రప్రతిబంధము, ఉలికిపడుట, దిక్కులుచూచుట యివికలిగియుండినచో గుదమునందు నొప్పిగలిగియున్నదనియు తెలిసికొనవలయును.

## బాలరోగచికిత్సాక్రమము.

శ్లో॥ అథ ధాత్ర్యాః క్రియాం కుర్యాద్యథాదోషం యథామయమ్।

తా॥ శిశువులకు రోగముజనించినచో నారోగములకును దోషములకును అనుగుణములైన చికిత్సలను తల్లికిచేయవలయును.

### వాతదుష్టస్తన్యదోషచికిత్స.

శ్లో॥ తత్ర వాతాత్మకే స్తన్యే దశమూలం త్ర్యహం పిబేత్ ॥ 9.
అథవాఽగ్నివచా పాఠాకటుకాకుష్ఠదీప్యకమ్ ।
సభార్గీదారుసరళవృశ్చికాళీకణోషణమ్ ॥ 10.

తా॥ వాతదుష్టస్తన్యమువందు దశమూలకషాయమునుగాని, చిత్రమూలము, వస, చిరుబొద్ది, కటుకరోహిణి, చెంగల్వకోష్టు, ఓమము, గంటుభారంగి, దేవదారు, సరళదేవదారు, తేలుమణి, పిప్పళ్లు, మిరియాలు వీనికషాయమునుగాని మూడుదినములు తల్లికి పానము చేయించవలయును.

### వాతదుష్టస్తన్యమునందుఘృతపానాదులు.

శ్లో॥ తతః పిబే దన్యతమం వాతవ్యాధిహరం ఘృతమ్ ।
అనుచాచ్ఛసురా మేవం స్నిగ్ధం మృదు విరేచయేత్ ॥ 11.
వస్తికర్మ తతః కుర్యా త్స్వేదాదీం శ్చానిలాపహాన్ । 11½.

తా॥ పిదవ తల్లికి వాతవ్యాధి చికిత్సితాధ్యాయమున చెప్పియుండు వాతహర ఘృతమును పానము చేయించి తేటగనుండు సురయను మద్యమును పానము చేయించవలయును. తర్వాత స్నేహకర్మను చేయించి మృదువిరేచనము, వస్తికర్మ, వాతహరములైన స్వేదాభ్యంగములు వీనిని క్రమముగ చేయించవలయును.

### వాతదుష్టస్తన్యమునందు శిశువునకు రాస్నాదిచూర్ణము.

శ్లో॥ రాస్నాజమోదాసరళదేవదారురజోన్వితమ్ ॥ 12.
బాలో లిహ్యా ద్ఘృతం తైర్వా విపక్వం ససితోపలమ్ । 12½.

తా॥ సన్నరాస్నము, అజామోదము, సరళదేవదారుచెక్క వీనినిచక్కగ చూర్ణముచేసి నేతిలోకలిపి శిశువునకునాకించవలయును. లేక పైదుంపరాస్నము మొదలగుద్రవ్యములతో పక్వము చేయఁబడినఘృతములో ఖండశర్కరను కలిపి నాకించవలయును.

### పిత్తదుష్టస్తన్యజనితరోగచికిత్స.

శ్లో॥ పిత్తదుష్టేఽమృతాభీరుపటోలీనింబచందనమ్ ॥ 13.
ధాత్రీ కుమార శ్చ పిబే త్క్వథయిత్వా ససారిబమ్ ।
అథవా త్రిఫలాముస్తభూనింబకటురోహిణీః ॥ 14.

సారిబాదిం పటోలాదిం పద్మకాదిం తథా గణమ్ । 14½.

తా॥ పిత్తముచే దోషము నొందిన స్తన్యమునందు తల్లికిని బిడ్డకును తిప్పతీఁగె, పిల్లిపీఁచర, చేఁగుపొట్ల, వేము, చందనము, నల్లసుగంధిపాల వీని నుదకములో వైచి చక్కఁగ కాఁచి యాకషాయమునుగాని, త్రిఫలములు, తుంగముస్తలు, నేలవేము, కటుకరోహిణి వీని కషాయమునుగాని సారిబాదిగణద్రవ్యములకషాయమునుగాని, పటోలాదిగణద్రవ్యములకషాయమునుగాని, పద్మకాదిగణద్రవ్యములకషాయమునుగాని పానము చేయించవలయును.

పిత్తదుష్టస్తన్యరోగమునందు ఘృతపానాదులు.

శ్లో॥ ఘృతాన్యేభిశ్చ సిద్ధాని పిత్తఘ్నం చ విరేచనమ్ ॥ 15.
శీతాం శ్చాభ్యంగలేపాదీ న్యుంజ్యాత్ । 15½.

తా॥ పిత్తముచే దూషింపఁబడిన స్తన్యమునందు సారిబాదిగణద్రవ్యముల కల్కముతోడను పటోలాదిగణద్రవ్యములకల్కముతోడను పద్మకాదిగణద్రవ్యముల కల్కముతోడను విధ్యుక్తముగ పక్వము చేయఁబడిన ఘృతములను తల్లికిని బిడ్డకును పానము చేయించవలయును. పిత్తహరములగు విరేచనౌషధము నిప్పించి శీతములగునట్టి అభ్యంగలేపనాదులను చేయించవలయును.

కఫదుష్టస్తన్యజనితరోగచికిత్స.

శ్లో॥ శ్లేష్మాత్మకేపునః ॥ 16.
యష్ట్యాహ్వసైంధవయుతం కుమారం పాయయేద్ఘృతమ్ ।
సింధూత్థపిప్పలీమద్వా పిష్టైః క్షౌద్రయుతై రథ ॥ 17.
రాటపుష్పైః స్తనౌ లింపే చ్ఛిశో శ్చ దశనచ్ఛదౌ । 17½.
సుఖ మేవం వమే ద్బాలః

తా॥ శ్లేష్మదుష్టస్తన్యమునందు యష్టిమధుకము, సైంధవలవణము వీనిచూర్ణమును నేతిలోకలిపిగాని, సైంధవలవణము, పిప్పళ్లు వీనిచూర్ణమును నేతిలోకలిపిగాని శిశువునకు పానముచేయించవలయును. మ్రంగపువ్వునునూరి తేనెలోకలిపి తల్లిస్తనములకును శిశువుయొక్క పెదవులకును లేపనము చేసి యాస్తన్యమును శిశువు పానము చేయునటుల చేయవలయును. ఇటుల చేసిన శిశువునకు అనాయాసముగ వమనంబగును.

కఫదుష్టస్తన్యజనితరోగమున తల్లికి వమనాదులు.

శ్లో॥ తీక్ష్ణైర్ధాత్రీం తు వామయేత్ ॥ 18.

అథాచరితసంసర్గం ముస్తాదిం క్వథితం పిబేత్ ।
తద్వ త్తగరవృక్షీకాసురదారుకళింగకాః ॥ 19.
అథవాతివిషాముస్తషడ్గ్రంథాపంచకోలకమ్ । 19½.

తా॥ పిదప తీక్ష్ణమైనవమనౌషధములచే తల్లికి వమనము చేయించి పేయ మొదలగు వానినిప్పించి ముస్తాదిగణద్రవ్యములు కషాయమునుగాని, గ్రంథితగరము, పెద్దజీలకఱ్ఱ, దేవదారు, కొడిసెవిత్తులు వీనికషాయమునుగాని, అతివస, తుంగముస్తలు, వస, పంచకోలములు వీనికషాయమునుగాని పానము చేయించవలయును.

బాలురకు క్షీరాలసకరోగలక్షణము.

శ్లో॥ స్తన్యే త్రిదోషమలినే దుర్గంధ్యామం జలోపమమ్ ॥ 20.
విబద్ధ మచ్ఛం విచ్ఛిన్నం ఫేనిలం చోపవేశ్యతే ।
శకృన్నానావ్యథావర్ణం మూత్రం పీతం సితం ఘనమ్ ॥ 21.
జ్వరారోచకతృట్ఛర్ది శుష్కోద్గారవిజృంభికాః ।
అంగభంగోఽఙ్గవిక్షేపః కూజనం వేపథు ర్భ్రమః ॥ 22.
ఘ్రాణాక్షిముఖపాకాద్యా జాయంతేఽన్యేపి తం గదమ్ ।
క్షీరాలసక మిత్యాహు రత్యయం చాతిదారుణమ్ ॥ 23.

తా॥ చనుబాలు సన్నిపాతదుష్టంబైయుండినచో శిశువునకు దుర్గంధముగలదియు, అజీర్ణముతోఁగూడినదియు, ఒకపుడు జలముతో తుల్యమైనదియు, మలబంధముతోఁగూడినదియు, ఒకపుడు నిర్మలముగనుండునదియు, నురుగుతోఁగూడినదియు, నానావిధమైన పీడలు వర్ణములుగలదియు నగు మలము వెడలును, మూత్రము పసుపువర్ణముగను, కొంచెము తెల్లగను, చిక్కగను వెడలును. జ్వరము, అరోచకము, దప్పి, వాంతి, ఓకర, అవులింత, అవయవములను విరిచికొనుట, కదలించుట, కూఁతలు వేయుట, వణఁకు, భ్రమ, ముక్కు కండ్లు నోరు వీనియందు పాకము (అనఁగా వ్రణము) మొదలగుననేకోపద్రవములు జనించును. దీనిని క్షీరాలసకరోగమని వైద్యవరులు వచింపుచున్నారు. ఇది మరణమును కలుగజేయును; మిగులదారుణమైనది.

క్షీరాలసకరోగచికిత్స.

శ్లో॥ తత్రాశు ధాత్రీం బాలం చ వమనేనోపపాదయేత్ । 23½.
విహితాయాం చ సంసర్గ్యాం వచాదిం యోజయే ద్గణమ్ ॥
నిశాదిం వాథ వామూర్ద్రీపాఠాతిక్తాఘనామయాః । 24½.

తా॥ శ్రీరాలసకరోగమునందు శిశువునకు తల్లికిని వమనము చేయించి తల్లికి పేయమొదలగు ఆహారములనిప్పించి వచాదిగణద్రవ్యకషాయమునుగాని చూర్ణమును గాని, నిశాదిగణ ద్రవ్యకషాయమునుగాని చూర్ణమునుగాని. అతివస, చిరుబొద్ది, కటుక రోహిణి, తుంగముస్తలు, చెంగల్వకోష్టు వీని కషాయమునుగాని చూర్ణమునుగాని యిప్పించవలయును.

## స్తన్యదోషహర ద్రవ్యములు.

శ్లో॥ పాఠామృతాశుంఠ్యమృతాతిక్తతిక్తాదేవాహ్వసారిబాః ॥ 25.
సముస్తమూర్వేంద్రయవాః స్తన్యదోషహరాః పరమ్ । 25½.

తా॥ చిరుబొద్ది, సొంటి, తిప్పతీగె, నేలవేము, కటుకరోహిణి, దేవదారు, నల్లసుగంధిపాల, తుంగముస్తలు, చాగకొడిశెవిత్తులు ఇవి స్తన్యదోషములను పోగొట్టును.

శ్లో॥ అనుబంధే యథావ్యాధి ప్రతికుర్వీత కాలవిత్ ॥ 26.

తా॥ పైనచెప్పినప్రకారము చికిత్సజేసియు బాలురకు స్తన్యదోషమువలన జనించిన రోగము శమింపకయుండిన కాలము నెఱింగి వైద్యుఁడు రోగానుగుణముగ చికిత్సలను చేయవలయును.

## దంతోత్పత్తిజనితరోగములు.

శ్లో॥ దంతోద్భేద శ్చ రోగాణాం సర్వేషా మపి కారణమ్ । 26½.
విశేషా జ్జ్వరవిడ్భేద కాసచ్ఛర్దిశిరోరుజామ్ ॥ 27.
అతిస్పందస్య పోథక్యా విసర్పస్య చ జాయతే ।
పృష్ఠభంగే బిడాలానాం బర్హిణాం చ శిఖోద్గమే ॥ 28.
దంతోద్భవే చ బాలానాం న హి కించి న్న దూయతే ।28½.

తా॥ శిశువులకు దంతోత్పత్తి సర్వరోగములకుకారణము కావున దంతములు జనించునపుడు శిశువులకు జ్వరము, మలభేదము, కాసము, వాంతి, తలనొప్పి, అతిస్పందము, పోథకి, విసర్పము అనునీరోగములు విశేషముగ కలుగును. మఱియు పిల్లులకు పృష్ఠభంగము కలుగునపుడును, నెమళ్లకు జుట్టుజనించునపుడును, బాలురకు దంతములు జనించునపుడును సర్వాంగములయందవశ్యముగ మిక్కుటమైన యుపద్రవములు కలుగును.

## దంతోత్పత్తిరోగచికిత్స.

శ్లో॥ యథాదోషం యథారోగం యథోద్రేకం యథాశయమ్॥ 29.
విభజ్య దేశకాలాదీం స్తత్ర యోజ్యం భిషగ్జితమ్ । 29½.

తా॥ బాలురకు దంతములు జనించుటవలన కలుగురోగములయందు వాతాది దోషములు, జ్వరాదిరోగములు, ఆశయము దేశకాలసత్వసాత్మ్య ప్రకృతులు వీని నాలోచించి యౌషధములనొసంగవలయును.

## బాలురకౌషధములు.

శ్లో॥ తఏవ దోషా దూష్యా శ్చ జ్వరాద్యా వ్యాధయ శ్చ యత్ ॥
అత స్తదేవ భైషజ్యం మాత్రా త్వస్య కనీయసీ ।
సౌకుమార్యాల్పకాయత్వా త్సర్వాన్నానుపసేవనాత్ ॥ 31.

తా॥ సూత్రస్థానములో చెప్పియుండు వాతాదిదోషములు, రసాదిధాతువులు, జ్వరాదిరోగములు నివి బాలురకునుకలిగియుండును. కావున చికిత్సాస్థానములో చెప్పియుండునౌషధములనే బాలురకిప్పించవలయును. అయితే శిశువులు సుకుమారులుగను స్వల్పముగనుండు శరీరముగలవారునగుటవలనను, సమస్తవిధాన్నములను భుజింపకుండుటవలనను, వారికి ఔషధపరిమాణము మాత్రము మిక్కిలి స్వల్పముగనుండును.

## బాలురకువమనము.

శ్లో॥ స్నిగ్ధాఏవ సదా బాలా ఘృతక్షీరనిషేవణాత్ ।
సద్య స్తాన్ వమనం తస్మా త్పాయయే న్మతిమాన్ మృదు ॥

తా॥ శిశువులెల్లపుడు ఘృతక్షీరములను భుజింపుచుండుటవలన స్నిగ్ధులుగనుందురు, కావున వారికి జ్వరాదిరోగములు కనిపించినతోడనే మృదువైన వమనౌషధమును బుద్ధిమంతుఁడగువైద్యుఁడు పానము చేయించవలయును.

## స్తన్యపానముచేయుబాలురకు వమనము.

శ్లో॥ స్తన్యస్య తృప్తం వమయే త్క్షీరక్షీరాన్న సేవినమ్ । 32½.

తా॥ చనుబాలనుమాత్రము త్రాగునట్టి శిశువులకును పాలు, అన్నము నీ రెంటిని భుజించునట్టి శిశువులకును తొలుత చనుబాలను తృప్తిగ పానముచేయించి పిదప వమనము చేయించవలయును.

## అన్నమునుభుజించునట్టిబాలురకు వమనక్రమము.

శ్లో॥ పీతవంతం తనుం పేయా మన్నాదం ఘృతసంయుతామ్॥ 33.

తా॥ అన్నమునుమాత్రము భుజించునట్టిబాలురకు తేటగనుండు పేయయను గంజిలో అవునేతినికలిపి తృప్తిగ పానముచేయించి వమనౌషధము నిప్పించవలయును.

## బాలురకు వస్త్యాదిప్రయోగక్రమము.

శ్లో॥ వస్తిసాధ్యే విరేకేణ మర్శేన ప్రతిమర్శనమ్ ।
యుంజ్యా ద్విరేచనాదీం స్తు ధాత్ర్యా ఏవ యథోదితాన్ ॥ 34.

తా॥ శిశువులకు విరేచనము చేయించతగిన రోగములయందు వస్తికర్మము మర్శమను నస్యముచే చికిత్సింపదగినరోగములయందు ప్రతిమర్శమను నస్యమును ప్రయోగించ వలయును. రోగమునకుతగిన విరేచనాద్యౌషధములను తల్లికి మాత్రము ప్రయోగించవలయును.

## స్తన్యదోషహరమూర్వాదిచూర్ణము.

శ్లో॥ మూర్వావ్యోషవరాకోలజంబూత్వగ్దారుసర్షపాః ।
సపాఠా మధునా లీఢాః స్తన్యదోషహరాః పరమ్ ॥ 35.

తా॥ చాగ, త్రికటుకములు, త్రిఫలములు, రేగు, నేరేడుపట్ట, దేవదారు, ఆవాలు, చిరుబొద్ది వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి యాచూర్ణమును తేనెలోకలిపి నాకించిన శిశువులకు స్తన్యదోషము హరించును.

## దంతోత్పత్తియందు పిప్పల్యాదిచూర్ణప్రతిసారణము.

శ్లో॥ దంతపాళీం సమధునా చూర్ణేన ప్రతిసారయేత్ ।
పిప్పల్యా ధాతకీపుష్పధాత్రీఫలకృతేన వా ॥ 36.

తా॥ పిప్పలిచూర్ణమును తేనెలోకలిపిగాని, ఆరెపువ్వు, ఉసిరికెవరుగు వీని చూర్ణమునుగాని శిశువుయొక్క యిగుళ్లయందు మెల్లగ రాచవలయును.

## దంతోత్పత్తికి లావకాదిమాంసచూర్ణము.

శ్లో॥ లావతిత్తిరివల్లూరరజఃపుష్పరసప్లుతమ్ ।
ద్రుతం కరోతి బాలానాం దంతకేసరవన్ముఖమ్॥ 37.

తా॥ లావుకపిట్ట, తిత్తిరిపిట్ట వీని మాంసములను చక్కగయెండించి చూర్ణముచేసి తేనెలోకలిపి బాలురకు నిప్పించిన శీఘ్రముగ తామరరేకులవంటి దంతములు జనించును.

## దంతోత్పత్తికివచాదిఘృతము.

శ్లో॥ వచాద్విబృహతీపాఠాకటుకాతివిషాఘనైః ।
మధురైశ్చ ఘృతం సిద్ధం సిద్ధం దశనజన్మని ॥ 38.

తా॥ వస, చిన్నములక, పెద్దములక, చిరుబొద్ది, కటుకరోహిణి, అతివస, తుంగముస్తలు మధురగణద్రవ్యములు వీనిని కల్కముచేసి ఆవునేతిలోకలిపి ఘృతపాక విధిగ పక్వముచేసి యాఘృతమునిప్పించిన బాలురకు శీఘ్రముగ దంతములుజనించును.

బాలరోగహర రజన్యాదిచూర్ణము.

శ్లో॥ రజనీదారుసరళశ్రేయసీబృహతీద్వయమ్ ।
పృశ్నిపర్ణీ శతాహ్వా చ లీఢం మాక్షికసర్పిషా ॥ 39.
గ్రహణీదీపనం శ్రేష్ఠం మారుతస్యానులోమనమ్ ।
అతీసారజ్వరశ్వాసకామలాపాండుకాసనుత్ ॥ 40.
బాలస్య సర్వరోగేషు పూజితం బలవర్ణదమ్ । 40½.

తా॥ పసుపు, దేవదారు, సరళదేవదారు, కరక్కాయలు, పెద్దములక, చిన్నములక, కోలపొన్న, పదాప, వీనిచూర్ణమును తేనె నెయ్యి వీనిలోకలిపి శిశువులకు నాకించిన జాఠరాగ్నిదీపనము వాతమునకనులోమగతియు కలుగును. అతిసారము, జ్వరము, శ్వాసము, కామిల, పాండువు, కాసము నివి హరించును. ఇది బాలురకు సర్వరోగములయందు ప్రశస్తము. బలవర్ణములను గలుగజేయును.

దంతోత్పత్తివలనజనించురోగములకు సమంగాదిఘృతము.

శ్లో॥ సమంగాధాతకీలోధ్రకుటన్నటబలాహ్వయైః ॥ 41
మహాసహాక్షుద్రసహాక్షుద్రబిల్వశలాటుభిః ।
సకార్పాసీఫలైస్తోయే సాధితైస్సాధితం ఘృతమ్ ॥ 42.
క్షీరమస్తుయుతం హంతి శీఘ్రం దంతోద్భవోగ్భవాన్ ।
వివిధా నామయా నేత ద్వృద్ధకశ్యపనిర్మితమ్ ॥ 43.

తా॥ మంజిష్ఠి, ఆరెపువ్వు, లొద్దుగు, దుందిలము, ముత్తవపులగము, కాలుమినుములు, కాలుపెసలు, లేతమారేడుకాయలు, ప్రత్తికాయలు వీనివిసమభాగములుగ నుదకములోవైచి చక్కగ కషాయముకాచి వడియగట్టి అందులో ఆవునెయ్యి ఆవుపాలు పెరుగుమీగడ వీనినిచేర్చి ఘృతపాకవిధిగ పక్వముచేసి శిశువులకు పానముచేయించిన దంతములు జనించుటవలనగలుగు నానావిధరోగములు కడు శీఘ్రముగ నివర్తించును. ఇది వృద్ధకశ్యపునిచే నిర్మించబడిన ఘృతము.

దంతోత్పత్తివలనజనించురోగములయందౌషధనిషేధము.

శ్లో॥ దంతోద్భవేషు రోగేషు న బాలమతియంత్రయేత్ ।
స్వయమప్యుపశామ్యంతి జాతదంతస్య యద్గదాః ॥ 44.

తా॥ దంతములు జనించునపుడుకలుగు రోగములు ఆదంతములు చక్కగ జనించినపిదప స్వయముగనే శమించును. కావున నీ రోగములయందు బాలురకు పథ్యభోజనౌషధాదులకు మిక్కిలి నిర్బంధముచే విప్పించఁజనదు.

## బాలురకు దివాస్వాపాదులచే జనించురోగములు.

శ్లో॥ అత్యహస్వప్నశీతాంబుశ్లైష్మికస్తన్యసేవినః ।
శిశోః కఫేన రుద్ధేషు స్రోతస్సు రసవాహిషు ॥ 45.
అరోచకః ప్రతిశ్యాయో జ్వరః కాసశ్చజాయతే ।
కుమారశ్శుష్యతి తత స్స్నిగ్ధశుక్లముఖేక్షణః ॥ 46.

తా॥ పగటియందు మిక్కుటముగ నిద్రించుట, శీతోదకమును పానము చేయుట, శ్లేష్మదుష్టమైన చనుపాలను త్రాగుట వీనివలన శిశువుకు రసాదులను వహించునట్టి స్రోతస్సులు కఫముచేనడ్డగింపఁబడి అరోచకము, పీనసము, జ్వరము, కాసము, ఇవిజనించి శిశువులయొక్క ముఖము, కండ్లు ఇవి తెల్లగనై శరీరము శుష్కించును.

## దివాస్వాపాదులవలనజనించురోగములకు సైంధవాదిచూర్ణము.

శ్లో॥ సైంధవవ్యోషశార్ఙ్గేష్టాపాఠాగిరికదంబకాన్ ।
శుష్యతో మధుసర్పిర్భ్యామరుచ్యాదిషు యోజయేత్ ॥ 47.
అశోకరోహిణీయుక్తం పంచకోలం చ చూర్ణితమ్ ।
బదరీధాతకీధాత్రీచూర్ణం వా సర్పిషాప్లుతమ్ ॥ 48.

తా॥ పైనచెప్పిన అరుచి మొదలగురోగములయందు సైంధవలవణము, త్రికటుకములు, శార్ఙ్గేష్ట (అనగా కాకి దొండ) చిరుబొద్ది అడవికడిమి వీనిచూర్ణమును తేనె అవునెయ్యి వీనిలోకలిపి యుపయోగించవలయును. అశోకరోహిణి, పంచకోలములు వీని చూర్ణమునుగాని, రేఁగుపండ్లు, అరెపువ్వు, ఉసిరికెవరుగు, వీని చూర్ణమునుగాని నేతిలోకలిపి అరోచకాదిరోగములయందు శిశువులకు నాకించవలయును.

## బాలురకు స్రోతశ్శుద్ధికరౌషధము.

శ్లో॥ స్థిరావచాద్విబృహతీకాకోళీపిప్పలీనతైః ।
నిచులోత్పలవర్షాభూభార్ఙీముస్తైశ్చ కార్షికైః ॥ 49.
సిద్ధం ప్రస్థ మాజ్యస్య స్రోతసాం శోధనం పరమ్ ।
సింహ్యశ్వగంధాసురసాకణాగర్భం చ తద్గుణమ్ ॥ 50.

తా॥ మాయ్యాకుపొన్న, వస, పెద్దములక, చిన్నములక, కాకోలి, పిప్పళ్లు, గ్రంథితగరము, నీరుప్రబ్బలి, వల్లకలువ, గలిజేరు, గంటుభారంగి, తుంగముస్తలు వీనిని దినుసుకు కర్ష ప్రమాణముచొప్పున గ్రహించి కల్కముచేసి (4) ప్రస్థమావునేతి లోకలిపి ఘృతపాకవిధిగ పక్వముచేసి యిప్పించిన బాలురకు స్రోతస్సులు శుద్ధమగును. మఱియు, ములక, పెన్నేరుగడ్డ, తులసి, పిప్పళ్లు వీనికల్కమునుచేర్చి పక్వముచేయఁబడిన ఘృతమునిప్పించిన స్రోతస్సులు శుద్ధమగును.

## బాలురకుశోషరోగహరఘృతము.

శ్లో॥ యష్ట్యాహ్వాపిప్పలీలోధ్రపద్మకోత్పలచందనైః ।
తాళీససారిబాభ్యాం చ సాధితం శోషజిద్ఘృతమ్ ॥ 51.

తా॥ యష్టిమధుకము, పిప్పళ్లు, లొద్దుగు, పద్మకము, నల్లకలువ, చందనము, తాళిసపత్రి, సుగంధిపాల, వీనికల్కమునుచేర్చి పక్వముచేయఁబడిన ఘృతమునిప్పించిన బాలురకు శోషరోగము హరించును.

## బాలురకు పుష్టికర శృంగ్యాదిఘృతము.

శ్లో॥ శృంగీమధూలికాభార్గీపిప్పలీదేవదారుభిః ।
అశ్వగంధాద్వికాకోలీరాస్నర్షభకజీవకైః ॥ 52.
సూపపర్ణీవిడంగైశ్చ కల్కైస్సాధితం ఘృతమ్ ।
శశోత్తమాంగనిర్యూహే శుష్యతః పుష్టికృద్ఘృతమ్ ॥ 53.

తా॥ కుందేలుశిరము నుదకములోవైచి కషాయముకాచి అందులో కర్కాటకశృంగి, చాగ, గంటుభారంగి, పిప్పళ్లు, దేవదారు, పెన్నేరుగడ్డ, కాకోలి, క్షీరకాకోలి సన్నరాస్నము, ఋషభకము, జీవకము, కాలుపెసలు, వాయువిడంగములు వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసికలిపి అందులో (1) ప్రస్థము ఆవునేతినిబోసి ఘృతపాకవిధిగ పక్వముచేసి శుష్కించుచుండు బాలురకిప్పించిన మిక్కుటముగ శరీరమునకు పుష్టికలుగును.

## బాలురకభ్యంజనతైలము.

శ్లో॥ వచావయస్థాతగరకాయస్థాచోరకైః శృతమ్ ।
బస్తమూత్రసురాభ్యాం చ తైలమభ్యంజనే హితమ్ ॥ 54.

తా॥ వస, ఉసిరికవరుగు, గ్రంథితగరము, కరక్కాయలు, చండయను గ్రంథ్యము, వీనినినూరి నువ్వులనూనెలోకలిపి అందులో గొఱ్ఱెమూత్రము, సురయను

మద్యాను వీనినిబోసి విధిప్రకారము పక్వముచేసి బాలురకభ్యంజనము చేయించిన హితముకలుగును.

లాక్షాదికతైలము.

శ్లో॥ లాక్షారససమం తైలప్రస్థం మస్తు చతుర్గుణమ్ ।
అశ్వగంధానిశాదారుకౌంతీకుష్ఠాబ్దచందనైః ॥ 55.
సమూర్వారోహిణీరాస్నాశతాహ్వామధుకైస్సమైః ।
సిద్ధం లాక్షాదికం నామ తైల మభ్యంజనా దిదమ్ ॥ 56.
బల్యం జ్వరక్షయోన్మాదశ్వాసాపస్మారవాతనుత్ ।
యక్షరాక్షసభూతఘ్నం గర్భిణీనాం చ శస్యతే ॥ 57.

తా॥ లక్కరసము (1) ప్రస్థము, నువ్వులునూనె (1) ప్రస్థము, పెరుగు మీఁగడ (4) ప్రస్థములు వీనినొకటిగచేర్చి అందులో పెన్నేరుగడ్డ, పసుపు, దేవదారు, రేణుకలు, చెంగల్వకోష్టు, తుంగముస్తలు, చందనము, చాగ, కటుకరోహిణి, సన్నరాష్ట్రము, సదాప, యష్టిమధుకము వీనిని సమభాగములుగ గ్రహించి నూరి కలిపి తైలపాకవిధిగ పక్వముచేయవలయును. ఇది లాక్షాదికతైలమనఁబడును. దీని నభ్యంజనముచేసిన శరీరబలము వృద్ధియగును. జ్వరము, క్షయము, ఉన్మాదము, శ్వాసము, అపస్మారము, వాతరోగము, యక్షరాక్షసులబాధ యివి హరించును. ఇది గర్భిణులకు మిక్కిలి ప్రశస్తమైనది.

కాసజ్వరాదులకు అతివసాదిచూర్ణము.

శ్లో॥ మధునాఽతివిషా శృంగీ పిప్పలీ రేహయే చ్ఛిశుమ్ ।
ఏకాం వాఽతివిషాం కాసజ్వరచ్ఛర్దిరుపద్రుతమ్ ॥ 58.

తా॥ కాసము, జ్వరము, వాంతి వీనిచే పీడింపఁబడియుండు శిశువులకు అతివస, కర్కాటకశృంగి, పిప్పళ్లు వీనిచూర్ణమునుగాని, అతివసచూర్ణమును తేనెలో కలిపిగాని నాకించవలయును.

శ్లో॥ పీతం పీతం వమతి యః స్తన్యం తం మధుసర్పిషా ।
ద్వివార్తాకీఫలరసం పంచకోలం చ లేహయేత్ ॥ 59.
పిప్పలీపంచలవణ కృమిజిత్పారిభద్రకమ్ ।
తద్వల్లిహ్యా త్తథా వ్యోషం మషీం వా రోమచర్మణామ్ ॥ 60.
లాభత శ్శల్యకశ్వావిద్గోధర్క్షశిఖిజన్మనామ్ ।

తా॥ చనుబాలను పానముచేసినపుడెల్ల వమనముచేయుచుండు శిశువునకు తేనె, నేయి వీనిలో చిన్నములక పండురసము, పెద్దములక పండురసము, పంచకోలముల

చూర్ణంబునుకలిపి నాకించవలయును. మఱియు, పిప్పళ్లు, పంచలవణములు, వాయు విడంగములు, వేము, త్రికటుకములచూర్ణము, శల్యకమనుమృగము, ఏదుమృగము, ఉడుము, ఎలుగుమంటి, నెమలి వీనిరోమములను చర్మములను కాల్చి యామసిని గాని, తేనె, నెయ్యి వీనిలో కలిపి నాకించవలయును.

బాలురకు వమనహర ఖదిరాదిఘృతము.

శ్లో॥ ఖదిరార్జునతాళీస కుష్ఠచందనజే రసే ॥ 61.
సక్షీరం సాధితం సర్పి ర్వమథుం వినియచ్ఛతి ।

తా॥ చండ్ర, మద్ది, తాళీసపత్రి, చెంగల్వకోష్టు, చందనము వీనికషాయములో ఆవుపాలు నెయ్యి వీనిని సమభాగములుగ చేర్చి పక్వము చేయఁబడిన ఘృతమును బాలురకు నిప్పించిన వమనము శమించును.

దంతములతోడజనించుశిశువునకు శాంతికర్మ.

శ్లో॥ సందతో జాయతే యస్తు దంతాః ప్రాగ్యస్య చోత్తరాః ॥
కుర్వీత తస్మి న్మాతాపితే శాంతికం చ ద్విజాతయే ।
దద్యా త్సదక్షిణం బాలం నైగమేషం చ పూజయేత్ ॥ 63.

తా॥ శిశువు దంతములతోడ జనించినను లేక శిశువునకు తొలుత పైభాగమునందుండు నిగుళ్ళయందు దంతములు జనించినను అదియుత్పాతమనఁబడును, దీనియందు విధిప్రకారము శాంతికర్మనుచేయించి యాబాలుని దక్షిణతోడ బ్రాహ్మణునికి దానముచేసి నైగమేషమనుగ్రహమును పూజింపవలయును.

తాలుకంటకరోగోపద్రవములు.

శ్లో॥ తాలుమాంసే కఫః క్రుద్ధః కురుతే తాలుకంటకమ్ ।
తేన తాలుప్రదేశస్య న్నిమ్నతా మూర్ధ్ని జాయతే ॥ 64.

---

* శ్లో॥ హనుమూలగతో వాయు ర్దంతదేశాస్థిగోచరః ।
యదా శిశోః ప్రకుపితో నోత్తిష్ఠంతి తదా ద్విజాః ।
రూక్షాశినో వాతికస్య చాలయ త్యనిల స్సిరాః ।
హన్వాశ్రయాః ప్రసుప్తస్య దంతై శ్శబ్దం కరో త్యతః ॥

తా॥ శిశువునకు కణతలయందుండు వాతము ఇగుళ్ళ నాశ్రయించి ప్రకోపించినయెడల దంతములు శీఘ్రముగ నంకురింపకుండును, రూక్షగనుండు పదార్థములను భుజించువాఁడును వాతప్రకృతిగలవాఁడునైన మనుజునికి వాతము ప్రకోపించి యావాతము కణతల నాశ్రయించియుండుసిరలను నిద్రించునప్పుడు చలింపఁజేయును. అందువలన మనుజుఁడు దంతములచే కటకటయని శబ్దముచేయును. అనికొన్ని గ్రంథములయం దధికపాఠము గన్పట్టుచున్నది.

తాలుపాతః స్తనద్వేషః కృచ్ఛ్రాత్పానం శకృద్ద్రవమ్ ।
తృడాస్యకండ్వక్షిరుజాగ్రీవాదుర్ధరతా వమిః ॥ 65.

తా॥ కఫము ప్రకోపించినదై లోదౌడమాంసమునందు తాలుకంటకమనురోగము గలుగఁజేయును. అందువలన లోదౌడయందును శిరమునందును పల్లముగలుగుట, దవడలు జారిపోవుట, చనుపాలయందు ద్వేషము, కడుకష్టముచే స్తన్యమును పానము చేయుట, ద్రవరూపముగమలము వెడలుట, దప్పి, నోటియందు దురద, కండ్లనొప్పి, మెడసోలిపోవుట, వాంతియగుట, యీయుపద్రవములు గలుగును.

తాలుకంటకరోగచికిత్స.

శ్లో॥ తత్రోత్క్షిప్య యవక్షారక్షౌద్రాభ్యాం ప్రతిసారయేత్ ।
తాలు తద్వత్కణాశుంఠీగోశకృద్రససైంధవైః ॥ 66.

తా॥ తాలుకంటకరోగమునందు బాలురయొక్క లోదౌడను పైకెత్తి తేనెలో యవక్షారమునుకలిపిగాని, పిప్పళ్ళు, సొంటి, ఆవుపేఁడరసము, సైంధవలవణము వీని నొకటిగచేర్చిగాని రాచవలయును.

తాలుకంటకరోగమునందు శృంగబేరాదిలేపనము.

శ్లో॥ శృంగబేరనిశాభృంగం కల్కితం వటపల్లవైః ।
బధ్వా గోశకృతాలిప్తం కుకూలే స్వేదయేత్తతః ॥ 67.
రసేన లింపేత్తాల్వాస్యం నేత్రే చ పరిషేచయేత్ । 67½.

తా॥ అల్లము, పసుపు, గుంటగలగర వీనిని చక్కగనూరి ముద్దచేసి మఱ్ఱిచిగుళ్ళయందుంచి దానికిపైన మఱ్ఱిచిగుళ్ళనుమూసికట్టి పైనఆవుపేఁడనుపూసి కుంపటిలో కాల్చి, యీరసమునుపిండి దానిచే లోదౌడ నోరు వీనికి లేపనముచేసి నేత్రములకు సేచనము చేయవలయును.

తాలుకంటకరోగమునందు హరీతక్యాదికల్కము.

శ్లో॥ హరీతకీవచాకుష్ఠకల్కం మాక్షికసంయుతమ్ ॥ 68.
పీత్వా కుమారః స్తన్యేన ముచ్యతే తాలుకంటకాత్ ।

తా॥ కరక్కాయ, వస, చెంగల్వకోష్టు వీనిని కల్కముచేసి చనుపాలలోకలిపి అందులో కొంచెము తేనెచేర్చి శిశువునకు పానముచేయించిన తాలుకంటకరోగము వదలును.

శిశువునకు గుదమునజనించు వ్రణము.

శ్లో॥ మలోపలేపా త్స్వేదా ద్వా గుదే రక్తకఫోద్భవః ॥ 69.
తామ్రో వ్రణోఽన్తఃకండూమాన్ జాయతే భూర్యుపద్రవః।
కేచి త్తం మాతృకాదోషం వదంత్యన్యేపి పూతనమ్ ॥ 70.
పృష్ఠారు ర్గుదకుందం చ కేచి చ్చ త మనామికమ్ । 70½

తా॥ గుదమునందు మలము అంటుకొనియుండుటవలనగాని, చెమటగలుగుటవలనగాని యెఱుపువర్ణము దురదఅధికోపద్రవములు వీనితోఁగూడియుండు వ్రణము జనించును. ఇది రక్తకఫములవలన కలుగును. దీనిని కొందఱు మాతృదోషమనియు, కొందఱుపూతనమనియు, కొందఱు పృష్ఠారువనియు, కొందఱు గుదకుందమనియు, కొందఱు నామిక (పేరులేదని) మనియు వచింపుచున్నారు.

శిశువుకు గుదవ్రణచికిత్స.

శ్లో॥ తత్ర ధాత్ర్యాః పయ శ్శోధ్యం పిత్తశ్లేష్మహరౌషధైః ॥ 71.

తా॥ పైరోగమునందు స్తన్యములను పిత్తశ్లేష్మహరములగు నౌషధములచే శుద్ధిచేయవలయును.

గుదకుట్టకవ్రణచికిత్స.

శ్లో॥ శృతశీతం చ శీతాంబుయుక్త మంతరపానకమ్ ।
సక్షౌద్ర త్తార్క్ష్యశైలేన వ్రణం తేన ప్రలేపయేత్ ॥ 72.
త్రిఫలాబదరీప్లక్ష త్వక్క్వాథపరిషేచితమ్ ।
కాసీసరోచనాతుత్థ మనోహ్వాలరసాంజనైః ॥ 73.
లేపయే దమ్లపిష్టై ర్వా చూర్ణితై ర్వావచూర్ణయేత్ ।
సుశ్లక్ష్ణై రథవా యష్టీశంఖసౌవీరకాంజనైః ॥ 74.
సారిబాశంఖనాభిభ్యా మసనస్య త్వచాఽథవా ।
రాగకండూత్కటే కుర్యా ద్రక్తస్రావం జలౌకసా ॥ 75.
సర్వం చ పిత్తవ్రణజి చ్ఛస్యతే గుదకుట్టకే । 75½.

తా॥ గుదకిట్టకవ్రణముగల శిశువునకు కాగిచల్లారిన యుదకములో తేనె రసాంజనముకలిపిగాని ; పానకమునుగాని ; యిప్పించవలయును. త్రిఫలములు, రేఁగుపట్ట, జువ్విపట్ట వీనికషాయములచే సేచనముచేసి పైశీతోదకముచే వ్రణమును

కడుగవలయును. లేక కాసీసము, గోరోచనము, మయిలుతుత్తము, మణిశిల, హారిదళము, రసాంజనము వీనినిసమభాగములుగ గ్రహించి కలితోనూరి పైవ్రణమునకు లేపనముచేయవలయును. లేక పై కాసీసము మొదలగుద్రవ్యములను నున్నగచూర్ణము చేసి యాచూర్ణమునుగాని; యష్టిమధుకము, శంఖము, సౌవీరాంజనము, వీనిచూర్ణమునుగాని; సుగంధిపాల, శంఖనాభి (అనఁగా శంఖముయొక్క మధ్యప్రదేశము) వీని చూర్ణమునుగాని లేక వేగిసపట్టచూర్ణమునుగాని వ్రణమునకులేపనముచేయవలయును. పైవ్రణమునందు ఎఱుపువర్ణము దురద యివి అధికముగకలిగియుండినచో జలగలచే రక్తస్రావముచేయించి పిత్తవ్రణమునకు చెప్పియుండు చికిత్సల నన్నిటిని చేయవలయును.

## బాలురకు మృద్భక్షణజనితరోగచికిత్స.

శ్లో॥ పాఠావేల్లద్విరజనీ ముస్తభార్గీ పునర్నవైః ॥ 76.
సబిల్వత్ర్యూషణై స్సర్వైర్వృశ్చికాళీయుతై శ్శృతమ్ ।
లిహన్నో మాత్రయా రోగై ర్ముచ్యతే మృత్తికోద్భవైః ॥

తా॥ శిశువులు మట్టినిభక్షించుటవలన జనించినరోగములయందు చిరుబొద్ది, వాయువిడంగములు, పసుపు, మ్రానిపసుపు, తుంగముస్తలు, గంటుభారంగి, గలిజేరు, మారేడు, త్రికటుకములు, తేలుమణిచెట్టు వీనినిసమభాగములుగ గ్రహించి కల్కము చేసి ఆవునేతిలో కలిపి విధిప్రకారము పక్వముచేసి మాత్రగనాకించిన ఆరోగములు హరించును.

## శిశువునకు ఔషధప్రయోగక్రమము.

శ్లో॥ వ్యాధేర్యద్యస్య భైషజ్యం స్తన స్తేన ప్రలేపితః ।
స్థితో ముహూర్తం ధౌతోనుపీత స్తం తం జయే ద్గదమ్ ॥ 78.

తా॥ ఏరోగమునకేయౌషధముచెప్పఁబడియున్నదో యాయౌషధమును తల్లిస్తనములకులేపనముచేసి రెండుగడియలుంచి పిదప కడిగి యాస్తనములను శిశువులకు పానముచేయించిన రోగము నివర్తించును.

## ద్వితీయాధ్యాయము — ముగిసెను.

శ్రీ ర స్తు.

# తృతీయాధ్యాయము.

---

బాలురకు గ్రహములు సోఁకుటవలన పలుదెఱఁగుల రోగములు జనించును. కావుననట్టిరోగములకు చికిత్సలను తెలియపరచుటకై బాలగ్రహ ప్రతిషేధాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## బాలగ్రహ ప్రతిషేధాధ్యాయప్రారంభము.

సూ॥ అథాతో బాలగ్రహ ప్రతిషేధం వ్యాఖ్యాస్యామః ।
ఇతిహస్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ బాలామయప్రతిషేధాధ్యాయనిరూపణానంతరము బాలగ్రహములు సోఁకుటవలన జనించు నుపద్రవములను తచ్చికిత్సలను వివరించునట్టి బాలగ్రహప్రతిషేధమును నీ యధ్యాయమును వివరించెదము.

## బాలగ్రహభేదము.

శ్లో॥ పురా గుహస్య రక్షార్థం నిర్మితా శ్శూలపాణినా ।
మనుష్యగ్రహాః పంచ సప్తస్త్రీవిగ్రహా గ్రహాః ॥ 1.
స్కందో విశాఖో మేషాఖ్య శ్శ్వగ్రహః పితృసంజ్ఞితః ।
శకునిః పూతనా శీతపూతనా దృష్టిపూతనా ॥ 2.
ముఖమండలికా తద్వ ద్రేవతీ శుష్కరేవతీ ।  2½.

తా॥ తొల్లి మహాదేవునిచే సుబ్రహ్మణ్యరక్షణార్థమైన స్కంద, విశాఖ, మేషాఖ్య, శ్వగ్రహ, పితృసంజ్ఞిత అను (5) పురుషగ్రహంబులును, శకుని, పూతనా శీతపూతనా, దృష్టిపూతనా, ముఖమండలికా, రేవతి, శుష్కరేవతి, అను (7) స్త్రీగ్రహంబులును సృజింపఁబడినవి.

## బాలగ్రహగ్రహణపూర్వరూపములు.

శ్లో॥ తేషాం గ్రహీష్యతాం రూపం ప్రతతం రోదనం జ్వరః ॥ 3.

తా॥ పైస్కంధాదిగ్రహంబులు సోకుటకుమునుపు బాలురకు సదారోదనము జ్వరము గలుగును.

## బాలగ్రహగృహీత సామాన్యలక్షణము.

శ్లో॥ సామాన్యం రూప ముత్త్రాసజృంభా భ్రూక్షేపదీనతాః ।
ఫేనస్రావోర్ధ్వదృష్ట్యోష్ఠ దంతదంశ ప్రజాగరాః ॥ 4.
రోదనం కూజనం స్తన్యవిద్వేష స్స్వరవైకృతమ్ ।
నఖై రకస్మా త్పరిత స్స్వధాత్ర్యంగవిలేఖనమ్ ॥ 5.

తా॥ బాలురకు గ్రహములుసోకినచో ఉలికిపడుట, ఆవులింతలుకలుగుట, కనుబొమలు నిక్కబొడిచికొనియుండుట, దీనతనుజెందుట, నోటియందు నురుగు వెడలుట, పైచూపుగలుగుట, పెదవులుకొరుకుకొనుట, పండ్లుకొరుకుట, నిద్రపట్టకుండుట, ఏడ్చుట, వికారముగకూయుట, చనుపాలయందు ద్వేషముకలుగుట, కంఠస్వరము వికారముగనుండుట, తనశరీరమును తల్లిశరీరమును గోళ్లచేగీరుట యీలక్షణములు కలిగియుండును.

## స్కందగ్రహగృహీతశిశులక్షణము.

శ్లో॥ తత్రైకనయనస్స్రావీ శిరో విక్షిపతే ముహుః ।
హతైకపక్షః స్తబ్ధాంగ స్సస్వేదో నతకంధరః ॥ 6.
దంతఖాదీ స్తనద్వేషీ త్రస్యన్ రోదితి విస్వరః ।
వక్రవక్త్రో వమే ల్లాలాం భృశ మూర్ధ్వం నిరీక్షతే ॥ 7.
వసాసృగ్గంధి రుద్విగ్నో బద్ధముష్టిశకృ చ్ఛిశుః ।
చలితైకాక్షిగండభ్రూ స్సంరక్తోభయలోచనః ॥ 8.
స్కందార్త స్తేన వైకల్యం మరణం వా భవే ద్ధ్రువమ్ । 8½.

తా॥ పైగ్రహములలో స్కందగ్రహముసోకినచో శిశువునకు ఒకనేత్రమునందు నీరుకారుట, శిరమునుపలుమారు కదలించుట, ఒకపార్శ్వమునశక్తిలేకుండుట, అవయవములు స్తబ్ధముగనగుట, చెమటపట్టుట, మెడవంగియుండుట, పండ్లుకొరుకుట, చనుపాలయందు ద్వేషముకలుగుట, అకస్మాత్తుగనులికిపడి వికారస్వరముతో నేడ్చుట, నోరువంకరగుట, జొల్లుకారుట, మిక్కుటముగ నూర్ధ్వదృష్టిగలుగుట, శరీరమునందు క్రొవ్వు రక్తము వీనితోతుల్యమైన వాసనగలుగుట, వణకుట, పిడికిలిగట్టిగపట్టికొనుట, మలబంధముగలుగుట, ఒకపార్శ్వమునందలి నేత్రము కణత కనుబొమ యివిచలించుట,

కండ్లువిప్పిగనగుట యీలక్షణములుకలుగును. అట్టిశిశువునకు అంగవైకల్యము గాని మరణము గాని నిస్సంశయముగ గలుగును.

## విశాఖగ్రహగృహీత బాలలక్షణము.

శ్లో॥ సంజ్ఞానాశో ముహుః కేశలుంఛనం కంధరానతిః ॥ 9.
వినమ్య జృంభమాణస్య శకృన్మూత్రప్రవర్తనమ్ ।
ఫేనోద్వమన మూర్ధ్వేక్షా హస్తభ్రూపాదనర్తనమ్ ॥ 10.
స్తనస్వజిహ్వాసందంశ సంరంభజ్వరజాగరాః ।
పూయశోణితగంధ శ్చ స్కందాపస్మారలక్షణమ్ ॥ 11.

తా॥ శిశువునకు విశాఖగ్రహము సోఁకినచో ప్రజ్ఞలేకుండుట, పలుమారు వెంట్రుకలను పీకికొనుట, మెడవంచుకొనుట, శరీరమును వంచుకొనియావులింపునపుడు మలమూత్రములువెడలుట, నోటియందు నురుగువెడలుట, పైచూపుకలుగుట, హస్తములు పాదములు కనుబొమలు వీనిని పలుమారు కదలించుట, తల్లిస్తనమును తననాలుకను కొరుకుట, జ్వరవేగముగలుగుట, నిదురబట్టకుండుట, శరీరమునందు చీము రక్తము వీనితో తుల్యమయిన వాసనవేయుట యీలక్షణములు గలిగియుండును. విశాఖగ్రహమునకు స్కందాపస్మారమనియు నామాంతరముకలదు.

## మేషగ్రహగృహీతబాలలక్షణము.

శ్లో॥ ఆధ్మానం పాణిపాదస్య స్పందనం ఫేననిర్వమః ।
తృణ్ముష్టిబంధాతీసారస్వరదైన్యవివర్ణతాః ॥ 2.
కూజనం స్తననం ఛర్దిః కాసహిధ్మాప్రజాగరాః ।
ఓష్ఠదంశాంగసంకోచ స్తంభబస్తామగంధతాః ॥ 13.
ఊర్ధ్వం నిరీక్ష్య హసనం మధ్యే వినమనం జ్వరః ।
మూర్ఛైకనేత్రశోఫ శ్చ నైగమేషగ్రహాకృతిః ॥ 14.

తా॥ కడుపుబ్బరము, కాళ్లుచేతులుకదలించుట, నురుగుగాకక్కుట, దప్పికలుగుట, పిడికిలిగట్టిగాబట్టుకొనుట, అతిసారము, హీనస్వరము, వికారవర్ణము ఇవి కలుగుట, కూఁతవేయుట, వాంతి, కాసము, ఎక్కిళ్లు, ఇవికలుగుట, నిద్రపట్టకయుండుట, పెదవులనుకొరుకుకొనుట, అవయవములనుముడిచికొనుట, అవయవములు స్తబ్ధముగనగుట, గొఱ్ఱె అజీర్ణము వీనితోతుల్యమైన వాసనశరీరమునందుగలుగుట, పైనచూచినవ్వుట, నడుమువంగియుండుట, జ్వరము, మూర్ఛ, ఒకనేత్రమునందు వాపు

యీలక్షణములు మేషగ్రహముసోకిన శిశువునకు గలిగియుండును. ఈగ్రహములకు నైగమేషమని సహితము నామముగలదు.

శ్వగ్రహగృహీతబాలలక్షణము.

శ్లో॥ కంపో హృషితరోమత్వం స్వేద శ్చక్షుర్నిమీలనమ్ ।
బహిరాయామనం జిహ్వాదంశో౽న్తఃకంఠ కూజనమ్ ॥ 15.
ధావనం విట్సుగంధిత్వం క్రోశనం శ్వావచ్చధ్వని । 15½.

తా॥ బాలునకు శ్వగ్రహముసోకినచో వణఁకు గగుర్పాటు చెమట యివిగలుగుట, కండ్లుమూసికొనియుండుట, బాహ్యాయామవాతముకలుగుట, నాలుకనుకొరికికొనుట, కంఠములోపల నొకవిధమైనధ్వనికలుగుట, పరుగులిడుట, శరీరమునందు మలముతోతుల్యమైనవాసనకలుగుట, కుక్కవలెకూయుట, యీలక్షణములుకలుగును.

పితృగ్రహగృహీతబాలలక్షణము.

శ్లో॥ రోమహర్షో ముహు స్త్రాస స్సహసా రోదనం జ్వరః ॥ 16.
కాసాతిసారవమథు జృంభాతృట్ఛవగంధతాః ।
అంగే ష్వాక్షేపవిక్షేప శోష స్తంభవివర్ణతాః ॥ 17.
ముష్టిబంధ స్స్రుతి శ్చాక్ష్ణో బాలస్య స్యుః పితృగ్రహే । 17½.

తా॥ శిశువునకు పితృగ్రహము సోకినచో గగుర్పాటు కలుగుట పలుమారు భయపడుట, కారణములేకనే యేడ్చుట, జ్వరము కాసము అతిసారము వాంతి ఆవులింత దప్పి శరీరమున శవగంధము ఇవి కలుగుట, అవయవములను చాచుట, ముడుచుట, శోష, స్తంభము, వికారవర్ణము, పిడికిలిగట్టిగాపట్టుట, నేత్రములయందు నీరుకారుట ఈ లక్షణములు గలిగియుండును.

శకునిగ్రహగృహీతబాలలక్షణము.

శ్లో॥ స్రస్తాంగత్వ మతీసారో జిహ్వాతాలుగళే వ్రణాః ॥ 18.
స్ఫోటా స్సదాహరుక్పాకా స్సంధిషు స్యుః పునఃపునః ।
నిశ్యహ్ని ప్రవిలీయంతే పాకో వక్త్రే గుదే౽పివా ॥ 19.
భయం శకునిగంధత్వం జ్వర శ్చ శకునిగ్రహే । 19½.

తా॥ బాలునికి శకునిగ్రహము సోకినచో అంగములు జారుట, అతిసారము కలుగుట, నాలుక లోదాడ కంఠము వీనియందు వ్రణముగలుగుట, శరీరసంధులయందు

మంట, శూల, పాకము వీనితోఁగూడియుండు పిటికలు పలుమారుజనించుట, పిటికలు రాత్రులయందు కనుబడి పగటియందు మరిగిపోవుట, నోటియందును గుదమునందును వ్రణముజనించుట, భయపడుట, శరీరమునందు పక్షితోఁతుల్యమైనవాసనకలుగుట, జ్వరముకలుగుట యీలక్షణములు కలిగియుండును.

పూతనాగ్రహగృహీతబాలలక్షణము.

శ్లో॥ పూతనాయాం వమిః కంప స్తంద్రా రాత్రౌ ప్రజాగరః ॥ 20.
హిధ్మాధ్మానం శకృద్భేదః పిపాసా మూత్రనిగ్రహః ।
స్రస్తహృష్టాంగరోమత్వం కాకవత్పూతిగంధతా ॥ 21.

తా॥ బాలురకు పూతనాగ్రహము సోఁకినచో వాంతి వణఁకు రాత్రులయందు నిద్రాభంగము తంద్ర యెక్కిళ్లు కడుపుబ్బరము మలబంధము దప్పి మూత్రప్రతిబంధను అంగములుజారిపోవుట గగుర్పాటు శరీరమున కాకివాసనకలుగుట యీలక్షణములు గలిగియుండును.

శీతపూతనాగ్రహగృహీతబాలలక్షణము.

శ్లో॥ శీతపూతనయా కంపో రోదనం తిర్యగీక్షణమ్ ।
తృష్ణాంత్రకూజో ఽతీసారో వసావద్విస్రగంధతా ॥ 22.
పార్శ్వస్యైకస్య శీతత్వ ముష్ణత్వ మపరస్య చ । 22½.

తా॥ బాలురకు శీతపూతనాగ్రహముసోఁకినచో వణఁకుట ఏడ్చుట, అడ్డముగ చూచుట, దప్పిగలుగుట, ప్రేఁగులరచుట, విరేచనములగుట, అతిసారము, శరీరమునందు క్రొవ్వువంటి దుర్గంధము ఇవి కలుగుట, శరీరమున నొకపార్శ్వము చల్లగ మఱియొక పార్శ్వము వేడిగనుండుట ఈ లక్షణములుగలిగియుండుట.

అంధపూతనాగ్రహగృహీతబాలలక్షణము.

శ్లో॥ అంధపూతనయా ఛర్ది ర్జ్వరః కాసోఽల్పవహ్నితా॥ 23.
వర్చసోభేదవైవర్ణ్య దౌర్గంధ్యా న్యంగశోషణమ్ ।
దృష్టిసాదో ఽతిరుక్కండూపోథకీజన్మశూనతాః ॥ 24.
హిధ్మోద్వేగ స్తనద్వేషవైవర్ణ్యం స్వరతీక్ష్ణతా ।
వేపథు ర్మత్స్యగంధిత్వ మథవా సామ్లగంధితా॥ 25.

తా॥ దృష్టిపూతనాగ్రహము సోఁకిన శిశువునకు వాంతి జ్వరము కాసము అగ్నిమాంద్యంబునుకలుగును. మఱియు వికారవర్ణ దుర్గంధములతోడ భిన్నభిన్నముగ మలముపడలుట, శరీరముశుష్కించుట, దృష్టికి శక్తితగ్గుట, శరీరమునందు మిక్కుట

ముగ శూల దురద పోథకి యివి జనించుట, ప్రజ్వరించుట, ఎక్కిళ్లు భయము స్తన్యమునందు ద్వేషము వికారవర్ణము క్రూరస్వరము వణఁకు యివి కలుగుట, శరీరమునందు మత్స్యగంధముగాని అమ్లగంధముగాని గలిగియుండుట యీలక్షణములు గలిగియుండును. దీనికి అంధపూతనయని పేరుకలదు.

## ముఖమండలికాగ్రహగృహీతశిశులక్షణము.

శ్లో॥ ముఖమండితయా పాణిపాదస్య రమణీయతా ।
సిరాభి రసితాభాభి రాచితోదరతా జ్వరః ॥ 26.
అరోచకోఽంగగ్లపనం గోమూత్రసమగంధతా । 26½.

తా॥ శిశువునకు ముఖమండిలియను గ్రహముసోఁకినచో హస్తపాదములందముగనుండుట, కడుపు పైభాగమునందు నల్లనిసిరలు వ్యాపించియుండుట, జ్వరము అరోచకమునుకలుగుట, శరీరము కృశించుట, శరీరమున గోమూత్రముతో తుల్యమైన గంధముకలుగుట యీలక్షణములు కలిగియుండును. ఈ గ్రహమును ముఖమండితయనియు చెప్పుదురు.

## రేవతీగ్రహగృహీతబాలలక్షణము.

శ్లో॥ రేవత్యాం శ్యావనీలత్వం కర్ణనాసాక్షిమర్దనమ్ ॥ 27.
కాసహిధ్మాక్షివిక్షేప వక్రవక్త్రత్వరక్తతాః ।
బస్తగంధో జ్వరశ్శోషః పురీషం హరితం ద్రవమ్ ॥ 28.

తా॥ రేవతీగ్రహముసోఁకిన బాలునికి శరీరమునందు కొంచెము తెల్లగను నల్లగనునుండువర్ణము, చెవులు ముక్కు కండ్లు వీనియందు నొప్పి, కాసము, ఎక్కిళ్లు ఇవి జనించుట, కండ్లుతిరుగుట, నోరువంకరగనగుట, శరీరమునందు ఎఱుపువర్ణము, గొఱ్ఱెతో తుల్యమైనవాసనకలుగుట, జ్వరము శోషయుకలుగుట, మలము పచ్చవర్ణముగను ద్రవముగను వెడలుట యీలక్షణములుకలిగి యుండును.

## శుష్కరేవతీగ్రహగ్రస్తబాలలక్షణము.

శ్లో॥ జాయతే శుష్కరేవత్యాం క్రమాత్సర్వాంగసంక్షయః ।

తా॥ బాలునికి శుష్కరేవతియను గ్రహముసోఁకిన అన్నియంగములు క్రమక్రమముగ క్షయించుచుండును.

## బాలగ్రహాసాధ్యలక్షణము.

శ్లో॥ కేశశాతోఽన్నవిద్వేష స్స్వరదైన్యం వివర్ణతా ॥ 29.
రోదనం గృధ్రగంధిత్వం దీర్ఘకాలానువర్తనమ్ ।

ఉదరే గ్రంథయో వృత్తా యస్య నానావిధం శకృత్ ॥ 30.
జిహ్వాయా నిమ్నతా మధ్యే శ్యావం తాలు చ తం త్యజేత్ ।

తా॥ బాలగ్రహము సోఁకినబాలునికి తలవెంట్రుకలూడుట, అన్నద్వేషము, దీనస్వరము, వికారవర్ణంబునుకలుగుట, యొల్లపుడేడ్చుట, శరీరము నగ్రద్ధవాసన వీచుట, రోగము బహుకాలమనుసరించియుండుట, కడుపున గుండ్రనైన గ్రంథులు జనించుట, నానావిధములుగ మలము వెడలుట, నాలుకమధ్యప్రదేశమున పల్లమగుట, లోదౌడ నల్లగనగుట, ఈ లక్షణములు కలిగియుండును. ఇది అసాధ్యమగుటంజేసి చికిత్సయందు వర్జింపవలయును.

అసాధ్యశుష్కరేవతీగ్రహలక్షణము.

శ్లో॥ భుంజానోఽన్నం బహువిధం యో బాలః పరిహీయతే ॥ 31.
తృష్ణాగృహీతః క్షామాక్షో హంతి తం శుష్కరేవతీ । 31½.

తా॥ ఏబాలుఁడు అనేకవిధములైన అన్నములను భుజింపుచుండియు కృశించి మిక్కిలి దప్పితోఁగూడినవాఁడుగ దుర్బలమైన యింద్రియముగలవాఁడుగ నుండునో యట్టిబాలుని శుష్కరేవతియను గ్రహము చంపును.

బాలగ్రహగ్రహణకారణము.

శ్లో॥ హింసారత్యర్చనాకాంక్షా గ్రహగ్రహణకారణమ్ ॥ 32.

తా॥ జీవహింసయందిచ్ఛ, కామము పూజయందాసక్తి యివిగ్రహములు సోఁకుటకు కారణములు. (అనఁగా హింసించుటయం దిచ్ఛచేఁగాని, సురతమునందిచ్ఛచేఁగాని బలిమొదలగు పూజలగైకొనుటయందిచ్ఛ చేఁగాని మనుజులను గ్రహములుసోఁకును).

హింసాత్మకగ్రహగృహీతలక్షణము.

శ్లో॥ తత్ర హింసాత్మకే బాలో మహాన్ స్రుతనాసికః ।
క్షతజిహ్వః క్వణే ద్బాఢ మసుఖీ సాశ్రులోచనః ॥ 33.
దుర్వర్ణో హీనవచనః పూతిగంధి శ్చ జాయతే ।
క్షామో మూత్రపురీషం స్వం మృద్నాతి న జుగుప్సతే ॥ 34.
హస్తౌ చోద్యమ్య సంరబ్ధో హంత్యాత్మానం తథా పరమ్ ।
తద్వ చ శస్త్రకాష్ఠాద్యై రగ్నిం వా దీప్త మావిశేత్ ॥ 35.
అప్సు మజ్జే త్పతే త్కూపే కుర్యా దన్య చ తద్విధమ్ ।

తృడ్దాహమోహార్త పూయస్య ఛర్దనం చ ప్రవర్తయేత్ ॥ 36.
రక్తం చ సర్వమార్గేభ్యో రిష్టోత్పత్తి శ్చ తం త్యజేత్ । 36½.

తా॥ హింసించుటయందిచ్ఛగల గ్రహము బాలురకుగాని పెద్దవాండ్రకుగాని సోఁకినచో అట్టివారు చీమిడికారుచుండు ముక్కుగలవారును, నాలుకలోపలి కీడ్చి కొనబడినవారును కండ్లయందు నీరుకారుచుండువారును, మిక్కిలి యసౌఖ్యముగలవారును, వికారవర్ణము దీనవచనములు దుర్గంధంబునుగలవారునగుదురు. వికారముగ నరచుట తనమూత్రపురీషములను జూగన్సులేకనే చేతులతో బిసుకుట, మిక్కిలి యాగ్రహముతో హస్తములపైకెత్తి తన్నుకొనుట, యితరులనాయుధాదులచే ప్రహరించుట, జ్వలించుచుండు అగ్నియందు ప్రవేశించుట, ఉదకములో మునుగుట, బావియందురుగుట, మిక్కుటముగ సాహసకృత్యములనొనర్చుట, దప్పి, సర్వాంగతాపము, మూర్ఛకలుగుట, చీము, వాంతియగుట, స్రోతోమార్గములనుండి రక్తమువెడలుట యివి కలుగును. ఇట్టి అరిష్టసూచకములు కలిగియుండు వారికి చికిత్సజేయంజనదు.

## రతికామగ్రహగృహీతలక్షణము.

శ్లో॥ రహస్త్రీరతిసంలాప గంధస్రగ్భూషణప్రియః ॥ 37.
హృష్ట శ్శాంత శ్చ దుస్సాధ్యో రతికామేన పీడితః । 37½.

తా॥ రతియందాసక్తిగల గ్రహముసోఁకినయెడల మనుజుఁడు ఏకాంతముగ స్త్రీసంభోగము స్త్రీసంభాషణము మంచిగంధము పుష్పములు, భూషణములు వీనియందిచ్ఛగలవాఁడును సంతోషముగలవాఁడును, శాంతిగలవాఁడునై యుండును. ఇది కష్టసాధ్యము.

## బలికామగ్రహగృహీతలక్షణము.

శ్లో॥ దీనః పరిమృశే ద్వక్త్రం శుష్కోష్ఠగళతాలుకః ॥ 38.
శంకితం వీక్షతే రౌతి ధ్యాయ త్యాయాతి దీనతామ్ ।
అన్న మన్నాభిలాషేపి దత్తం నాతిబుభుక్షతే ॥ 39.
గృహీతం బలికామేన తం విద్యా త్సుఖసాధనమ్ । 39½.

తా॥ బలియందాసక్తిగల గ్రహముసోఁకినయెడల మనుజుఁడు దైన్యముగలవాఁడును, పెదవులు కంఠము లోదౌడ యివియెండిన వాఁడునై చేతితో నోటిని తుడుచుకొనును. సందేహముతో చూచును. కూఁతవేయును. చింతించును. దీనత్వమును బొందును. అన్నమునందిచ్ఛగలిగి యుండునపు డన్నమిడిన భుజింపకుండును. ఇది సుఖసాధ్యము.

## హింసాత్మకాద్గ్రహదోషచికిత్స.

శ్లో॥ హంతుకామం జయే ద్ధోమై స్సిద్ధమంత్రప్రవర్తితైః ॥ 40
ఇతరౌ తు యథాకామం రతిబల్యాదిదానతః । 40½.

తా॥ హింసించుటయందిచ్ఛగలగ్రహమును సిద్ధమంత్రములతోఁజేయఁబడిన హోమంబులచేతను రతికామగ్రహమును సంభోగముచేతను, బలికామగ్రహమును పూజాదులచేతను పరిహరింపవలయును. హింసించు గ్రహము మనుజులసోఁకిన నది చికిత్సయందసాధ్యంబని పూర్వము చెప్పియుండినను
" తస్మాదాచరమాచ్ఛ్వాసేచికిత్సేత్ "
చరమశ్వాసపర్యంతము చికిత్సచేయవలయునని తంత్రాంతరములయందు చెప్పియుండుటవలన నిచట దానికి చికిత్సచెప్పఁబడినది.

## సాధ్యబాలగ్రహదోషచికిత్స.

శ్లో॥ అథ సాధ్యగ్రహం బాలం వివిక్తే శరణే స్థితమ్ ॥ 41.
త్రిరహ్న స్సిక్తసంమృష్టే సదాసన్నిహితానలే ।
ప్రకీర్ణభూతికుసుమ పత్రబీజాన్నసర్షపే ॥ 42.
రక్షోఘ్నతైలజ్వలిత ప్రదీపహతపాప్మని ।
వ్యవాయమద్యపిశిత నివృత్తపరిచారకే । 43.
పురాణసర్పిషాభ్యక్తం పరిషిక్తం సుఖాంబునా ।
సాధితేన బలానింబవైజయంతీ నృపద్రుమైః ॥ 44.
పారిభద్రకకట్వంగ జంబూవరుణకత్తృణైః ।
కపోతవంకాపామార్గ పాటలామధుశిగ్రుభిః ॥ 45.
కాకజంఘా మహాశ్వేతా కపిత్థక్షీరపాదపైః ।
సకదంబకరంజైశ్చ ధూపం స్నాతస్య చాచరేత్ ॥ 46.
ద్వీపివ్యాఘ్రాహిసింహర్క్ష చర్మభి ర్ఘృతమిశ్రితైః । 46½.

తా॥ బాలునికి సుఖసాధ్యమైనగ్రహము సోఁకినయెడల వానికి ప్రాఁత నేతితో నభ్యంగముచేయించి, ముత్తవపులగము, వేము, తక్కిలి, రేల, బాడిదము, పెనుమ్రాను, నేరేడు, ఉలిమిడి, కామంచిగడ్డి, మండూకబ్రహ్మి, ఉత్తరేణు, కలిగొట్టు, ఎఱ్ఱమునగ, కాకిదొండ, పాలనేలగుమ్మడుగడ్డ, వెలగ, క్షీరవృక్షములు,

కడిమి, క్రాసుగు వీనినిచేర్చికాచి సుఖోష్ణముగనుండు నుదకముచే స్నానము చేయించి పిదప మూడుపర్యాయములు అలికి పూడ్చఁబడినదియు, పరిశుద్ధమైనదియు ఎల్లపుడు జ్వలింపుచుండు అగ్నిగలదియు, విభూతిపుష్పములు శస్త్రములు బీజములు అన్నము ఆవాలు ఇవి చల్లఁబడినదియు, రాక్షసులనుహరించునట్టితైలముచే ప్రకాశింపుచుండు దీపముగలదియు, మద్యమాంసమైథునదురాచారములను వర్జించియుండు పరిచారకులతోఁగూడినదియు నైనగృహమునందు ఆబాలుని కూర్చుండబెట్టి పెద్దపులి చిరుతపులి పాము సింహము ఎలుగుబంటి వీనిచర్మములను ఘృతములోతడిపి ధూపము చేయవలయును.

### సర్వగ్రహపీడాహరధూపము.

శ్లో॥ పూతీదశాంగీసిద్ధార్థ వచాభల్లాతదీప్యకైః ॥ 47.
సకుష్ఠై స్సఘృతై ర్ధూప స్సర్వగ్రహవిమోక్షణః । 47½.

తా॥ కలుక్రానగు, దశాంగీ, (అనఁగా క్రిందిశ్లోకములోఁ చెప్పియుండు వస మొదలగు (10) ద్రవ్యములు) తెల్లావాలు, వస, జీడిగింజలు, ఓమము, చెంగల్వకోష్టు వీనిని నేతిలోతడిపి ధూపము వేసిన సర్వగ్రహబాధలు నివర్తించును.

### దశాంగధూపము.

శ్లో॥ వచాహింగువిడంగాని సైంధవం గజపిప్పలీ ॥ 48.
పాఠాప్రతివిషావ్యోషం దశాంగః కశ్యపోదితః । 48½.

తా॥ వస, ఇంగువ, వాయువిడంగములు, సైంధవలవణము, ఏనుఁగుపిప్పళ్ళు, చిరుబొద్ది, అతివస, త్రికటుకములు, వీనిచేకముచేసి సర్వగ్రహములకు ధూపము వేయవలయును. ఇది కశ్యపునిచే చెప్పఁబడిన దశాంగధూపము. సర్వగ్రహబాధలను నశింపఁజేయును.

### సర్వగ్రహదోషహరసర్షపాదిధూపము.

శ్లో॥ సర్షపా నింబపత్రాణి మూలమశ్వఖురా వచా ॥ 49.
భూర్జపత్రంఘృతంధూప స్సర్వగ్రహనివారణః । 49½.

తా॥ ఆవాలు, వేఁపాకు, వేఁపవేళ్ళు, దింటెన, వస, భుజపత్రి, ఆవునెయ్యి, వీనినొకటిగచేర్చి ధూపమువేసిన సకలగ్రహబాధలు నివర్తించును.

### బాలగ్రహదోషమునకు అనంతాదిఘృతము.

శ్లో॥ అనంతామ్రాస్థితగరం మరీచం మధురో గణః ॥ 50.

సృగాలవిన్నా ముస్తా చ కల్కైస్తైః సర్పిర్ఘృతం పచేత్ ।
దశమూలరసక్షీరం యుక్తం తద్గ్రహజిత్పరమ్॥ 51.

తా॥ దూలగోవిల, మామిడిపప్పు, గ్రంధితగరము, మిరియాలు, మధురగణ ద్రవ్యములు, నక్కతోకపొన్న, తుంగముస్తలు వీనిని సమభాగములుగ గ్రహించి కల్కము చేసి దశమూలకషాయములో కలిపి అందులో ఆవుపాలు ఆవునెయ్యి చేర్చి ఘృతపాకవిధిగ పక్వము చేసి శిశువులకు పానము చేయించిన గ్రహబాధలు నిశ్శేషముగ నివర్తించును.

## బాలగ్రహదోషమునకు రాస్నాదిఘృతము.

శ్లో॥ రాస్నాద్వ్యంశుమతీవృద్ధపంచమూలవచాఘనాత్ ।
క్వాథే సర్పిః పచేత్పిష్టైః సారిబావ్యోషచిత్రకైః ॥ 52.
పాఠావిడంగమధుకపయస్యాహింగుదారుభిః ।
సగ్రంధికైః స్సేంద్రసైః శ్శిశో స్తత్సతతం హితమ్ ॥ 53.
సర్వరోగగ్రహహరం దీపనం బలవర్ణదమ్ । 53½.

తా॥ దుంపరాస్నము, ముయ్యాకుపొన్న, కోలపొన్న, మహాపంచమూలములు, వస, తుంగముస్తలు, వీనికషాయములో ఆవునేతినిపోసి అందులో సుగంధిపాల త్రికటుకములు, చిత్రమూలము, చిరుబొద్ది, వాయువిడంగములు, యష్టిమధుకము, పిన్నమనుబాల, ఇంగువ, దేవదారు, గ్రంధితగరము, కొడిసెవిత్తులు వీనిని సమభాగములుగ గ్రహించి కల్కము చేసి కలిపి విధిప్రకారము పక్వము చేసి శిశువులకిప్పించిన సమస్తరోగములు గ్రహబాధలు హరించును. అగ్నిదీపనము, బలము, శరీరవర్ణంబును కలుగును. సర్వకాలములయందు హితకరముగనుండును.

## గ్రహదోషమునకుసారిబాదిఘృతము.

శ్లో॥ సారిబానురభీబ్రాహ్మీ శంఖినీకృష్ణసర్షపైః ॥ 54.
వచాశ్వగంధా సురసాయుక్తైస్సర్పి ర్విపాచయేత్ ।
తన్నాశయేద్గ్రహాన్ సర్వాన్ పానేనాభ్యంజనేన చ ॥ 55.

తా॥ సుగంధిపాల, అందుగు, మండూకబ్రహ్మి, శంఖిని, నల్లఆవాలు, వస, పెన్నేరుగడ్డ, తులసి వీనిని సమభాగములుగ గ్రహించినూరి ఆవునేతిలోకలిపి పక్వముచేసి శిశువులకు పానాభ్యంజనములయందుపయోగించిన గ్రహబాధలన్నియు శమించును.

## భూతగ్రహదోషములకు గోశృంగాదిధూపము.

శ్లో॥ గోశృంగలోమవాలాహినిర్మోకవృషదంశవిట్ ।
నింబపత్రాజ్యకటుకా మదనం బృహతీద్వయమ్ ॥ 56.
కార్పాసాస్థియవచ్ఛాగరోమదేవాహ్వసర్షపమ్ ।
మయూరపత్రశ్రీవాసం తుషకేశం సరామఠమ్ ॥ 57.
మృద్భాండే బస్తమూత్రేణ భావితం శ్లక్ష్ణచూర్ణితమ్ ।
ధూపనార్థం హితం సర్వం భూతేషు విషమజ్వరే ॥ 58.

తా॥ ఆవుయొక్క కొమ్ము వెంట్రుకలు తోక, పాముకూసము, పిల్లిపియ్యము, వేపాకు, వేపనూనె, కటుకరోహిణి, మ్రంగ, పెద్దములక, చిన్నములక, పత్తి విత్తులు, యవలు, గొర్రెవెంట్రుకలు, దేవదారు, ఆవాలు, నెమలిరెక్కలు, శ్రీవేష్టకము, ఊముక, మనుజుని తలవెంట్రుకలు, ఇంగువ వీనిని మట్టికుండలోవైచి అందులో గొర్రెమూత్రముబోసి భావనచేసి యెండించి నున్నగచూర్ణముచేసి దానిని సకలభూతగ్రహబాధ, విషమజ్వరము వీనియందు ధూపము వేయవలయును.

## గ్రహదోషములకు బలిహోమాదులు.

శ్లో॥ ఘృతాని భూతావిద్యాయాం వక్ష్యంతే యానితాని చ ।
యుంజ్యాత్తథా బలిం హోమం స్నపనం మంత్రతంత్రవిత్ ॥

తా॥ మంత్రతంత్రములను చక్కగ గుర్తెఱిగిన వైద్యుఁడు భూతప్రతిషేధాధ్యాయంబున వచించిన ఘృత, బలి, హోమ, స్నానములను శిశువులకు ప్రయోగించవలయును.

## గ్రహదోషహరస్నానము.

శ్లో॥ పూతీకరంజత్వక్పత్రం క్షీరిభ్యో బర్బరాదపి ।
తుంబీవిశాలారలుకాశమీబిల్వకపిత్థకాః ॥ 60.
ఉష్ణాక్వథ్య తోయం తద్రాత్రౌ బాలానాం స్నపనం శివమ్ ।

తా॥ కాలుక్రానుగు, క్షీరివృక్షములు, కుక్కవాయింట వీనిపట్టలు ఆకులు; ఆనుగు, పిన్నపార, దుందిలము, జమ్మి, మారేడు, వెలగ వీనియాకులు; ఇటుల నీయోషధుల నుదకములోవైచి చక్కఁగకాచి సుఖోష్ణముగనుండునా యుదకముచే బాలగ్రహముసోఁకిన శిశువులకు రాత్రులయందు స్నానముచేయించిన హితకరంబుగ నుండును.

## గ్రహదోషానుబంధచికిత్స.

శ్లో॥ అనుబంధా న్యథాకృచ్ఛ్రం గ్రహా పాయే ప్యుపద్రవాః ॥61.

బాలామయనిషేధోక్తభేషజై స్సముపాచరేత్ । 61½.

తా॥ పైచికిత్సలచే గ్రహములుమాత్రమునివర్తించి వానిసంబంధమైన యుపద్రవములు అనుసరింపుచుండిన బాలామయప్రతిషేధాధ్యాయమునందు చెప్పఁబడిన యౌషధముల నాయారోగానుగుణముగ నిప్పింపవలయును.

తృతీయాధ్యాయము - ముగిసెను.

తా॥ సర్వగ్రహంబులకు పువ్వులు, వరిపేలాలు, బెల్లముతోఁ జేసిన భక్ష్యములు, బెల్లముచేర్చిన యన్నము, పాయసము, తేనె, పాలు, నల్లమట్టి, నాగకేసరములు, వస, పద్మకము, గుగ్గిలము, వట్టివేరు, ఎఱ్ఱకలువ వీనిలో బలి నిప్పించవలయును.

### సర్వగ్రహబాధాహార నస్యాంజనములు.

శ్లో॥ శ్వేతపత్రం చ రోధ్రం చ తగరం నాగసర్షపాః ॥ 33.

శీతేన వారిణా పిష్టం నావనాంజనయోర్హితమ్ । 33½.

తా॥ తెల్లతామరపువ్వు, లొద్దుగు, గ్రంథితగరము, ఆవాలు, వీనిని శీతోదకముతోనూరి సర్వగ్రహము సోఁకియుండువారికి నస్యాంజనములను చేయించిన హితముకలుగును.

### యక్షగ్రహ బలిద్రవ్యములు.

శ్లో॥ యక్షాణాం క్షీరదధ్యాజ్య మిశ్రకోదనగుగ్గులుః ॥ 34.

దేవదారూత్పలం పద్మ ముశీరం వస్త్రకాంచనమ్ । 34½.

హిరణ్యం చ బలి రోజ్యో

తా॥ యక్షగ్రహములకు పాలు, పెరుగు, నెయ్యి యివి కలిపిన యన్నము, గుగ్గిలము, దేవదారు, నల్లకలువ, తామరపువ్వు, వట్టివేరు, మంచివస్త్రములు, బంగారు, వెండి, వీనిని బలిగ నిప్పించవలయును.

### యక్షబాధాహర నస్యాదులు.

శ్లో॥ మూత్రాజ్యక్షీర మేకతః ॥ 35.

సిద్ధం సమోన్మితం పాననావనాభ్యంజనే హితమ్ ।

హరీతకీ హరిద్రే ద్వే లశునో మరిచం వచా ॥ 36.

నింబపత్రం చ బస్తాంబుకల్కితం నావనాంజనమ్ । 36½.

తా॥ ఆవుపాలు, ఆవునెయ్యి, గోమూత్రము వీనిని సమభాగములుగ నేకము జేసి చక్కఁగకాచి పాన, నస్య, అభ్యంగములయం దుపయోగించిన యక్షబాధ నివర్తించును. మఱియు కరక్కాయలు, పసుపు, మ్రానిపసుపు, వెల్లుల్లి, మిరియాలు, వస, వేఁపాకు, వీనిని గొఱ్ఱెమూత్రములోనూరి కల్కముజేసి నస్యాంజనములను చేయించిన యక్షగ్రహబాధ నివర్తించును.

### బ్రహ్మరాక్షసబలిద్రవ్యములు.

శ్లో॥ బ్రహ్మరక్షోబలి స్సిద్ధం యవానాం పూర్ణ మాఢకమ్॥ 37.

తోయస్య కుంభః పలలం ఛత్రం వస్త్రం విలేపనమ్ । 37½.

తా॥ బ్రహ్మరక్షస్సునకు యావాన్నముచే నిండింపఁబడినపాత్ర, నీళ్లునిండియుండుకుండ, మాంసము, గోదుగు, వస్త్రము, చందనము వీనినిబలిగనొసంగవలయును.

బ్రహ్మరాక్షసపీడాహరనస్యాదులు.

శ్లో॥ గాయత్రీవింశతిపలక్వాథేఽర్ధపలికైః పచేత్ ॥ 38.
త్ర్యూషణత్రిఫలాహింగుషడ్గ్రంథామిసిసర్షపైః ।
సనింబపత్రలశునైః కుడవాః సప్తసర్పిషః ॥ 39.
గోమూత్రే త్రిగుణే పాననస్యాభ్యంగేషు తద్ధితమ్ । 39½.

తా॥ త్రిఫలములు, త్రికటుకములు, ఇంగువ, వస జటామాంసి, లేక, సోఁపు, లేక, ఆవాలు, వేఁపాకు, వెల్లుల్లి, వీనిని (½) పలముచొప్పున గ్రహించి కల్కముచేసి (20) పలముల చంద్రకషాయములోకలిపి అందులో (7) కుడవములు, ఆవునెయ్యి, నేతికిమూడింతలు గోమూత్రంబునుర్చి ఘృతపాకవిధిగపక్వముజేసి పానాభ్యంగ నస్యములయందుపయోగించిన బ్రహ్మరాక్షసబాధ నివర్తించును.

రాక్షసబలిద్రవ్యములు.

శ్లో॥ రక్షసాం పలలం శుక్రం కుసుమం మిశ్రకౌదనమ్ ॥ 40.
బలిః పక్వామమాంసాని నిష్పావా రుధిరోక్షితాః । 40½.

తా॥ రాక్షసగ్రహమునకు మాంసము, తెల్లనిపువ్వులు, మాంసముతోకలిపిన యన్నము, పక్వముచేయఁబడిన మాంసము, అపక్వముగనుండుమాంసము రక్తములో తడిపిన అనుములు వీనిని బలిగ నొసంగవలయును.

రాక్షసగ్రహబాధాహార నస్యాదులు.

శ్లో॥ నక్తమాలశిరీషత్వక్ మూలపుష్పఫలాని చ ॥ 41.
తద్వచ్చ కృష్ణపాటల్యా బిల్వమూలం కటుత్రికమ్ ।
హింగ్వింద్రయవసిద్ధార్థలశునామలకీఫలమ్ ॥ 42.
నావనాంజనయో ర్యోజ్యో బస్తమూత్రహృతో గదః ।
ఏభిరేవ ఘృతం సిద్ధం గవాంమూత్రే చతుర్గుణే ॥ 43.
రక్షోగ్రహాః తారయతే పానాభ్యంజననావనైః । 43½.

తా॥ కానుగు, దిరిశనవృక్షము, నల్లకలిగొట్టుచెట్టు వీనియొక్క పట్టలు, వేళ్లు పుష్పములు, ఫలములు, మారేడువేళ్ళు, త్రికటుకములు, ఇంగువ, కొడిసెపిత్తులు, తెల్లఆవాలు, వెల్లుల్లి, ఉసిరికపండ్లు, వీనినిగొఱ్ఱెమూత్రముతోనూరి నస్యాంజనములు

చేయించిన రాక్షసగ్రహబాధ తొలఁగును. మఱియు పైనచెప్పిన క్రాముగు మొదలగు ద్రవ్యములను సమభాగములుగ గ్రహించి కల్కముచేసి ఆవునేతియందుగలిపి అందులో నేతికినాలుగింతలు గోమూత్రముచేర్చి ఘృతపాకవిధిగపక్వముజేసి పానవస్య అభ్యంజనములు జేయించిన రాక్షసగ్రహబాధ తొలఁగిపోవును.

పిశాచబలిద్రవ్యములు.

శ్లో॥ పిశాచానాం బలి శ్శీధు పిణ్యాకః పలలం దధి ॥ 44.
మూలకం లవణం సర్పి స్సభూతోదనయావకమ్ । 44½.

తా॥ పిశాచగ్రహమునకు మద్యము, తెలకపిండి, మాంసము, పెరుగు, కందమూలములు, ఉప్పు, నెయ్యి, యవాన్నము, భూతోదనము (అనఁగా పెరుగు, పసుపు, వరిపేలపిండి, నువ్వులు ఇవికలిపిన యన్నము) వీనిని బలిగనొసంగవలయును.

పిశాచపీడాహర నస్యాదులు.

శ్లో॥ హరిద్రాద్వయమంజిష్ఠామిసిసైంధవశాగరమ్ ॥ 45.
హింగుప్రియంగుత్రికటురసోనత్రిఫలావచా ।
పాటలాశ్వేతకటభీశిరీషకుసుమైర్ఘృతమ్ ॥ 46
గోమూత్రపాదికం సిద్ధం పానాభ్యంజనయోర్హితమ్ ।
బస్తాంబుపిష్టై స్తైరేవ యోజ్య మంజననావనమ్ ॥ 47.

తా॥ పసుపు, మ్రానిపసుపు, మంజిష్టె, జటామాంసి, లేక, పిన్నసదావ, సైంధవలవణము, సొంటి, యింగువ, ప్రేంకణము, త్రికటుకములు, వెల్లుల్లి, త్రిఫలములు, వస, కలిగొట్టు, తెల్లగురిగింజలు, దిరిసెనపువ్వులు, వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి నేతిలోకలిపి ¼భాగము గోమూత్రముచేర్చి విధిప్రకారముపక్వముజేసి పానాభ్యంగములయందుపయోగించిన పిశాచగ్రహము నివర్తించును. మఱియు పైన చెప్పిన పసుపు మొదలగు ద్రవ్యములను గొఱ్ఱెమూత్రముతోనూరి పిశాచగ్రహము సోఁకియుండువారికి అంజననస్యములను జేయించిన హితముకలుగును.

దేవాదిగ్రహములకు తీక్ష్ణనస్యాదినిషేధము.

శ్లో॥ దేవర్షిపితృగంధర్వే తీక్ష్ణం నస్యాది వర్జయేత్ ।
సర్పిఃపానాది మృద్వస్మిన్ భైషజ్య మవచారయేత్ ॥ 48.
ఋతే పిశాచా స్సర్వేషు ప్రతికూలం చ నాచరేత్ ।
స వైద్య మాతురం ఘ్నన్తి క్రుద్ధా స్తే హి మహౌజసః॥ 49.

తా॥ దేవ, ఋషి, పితృ, గంధర్వగ్రహములయందు తీక్ష్ణమైన నస్యాద్యౌషధములను వర్జించి మృదువైన ఘృతపానాద్యౌషధంబుల నిప్పించవలయును. మఱియు పైశాచగ్రహంబులుతప్ప తదితరగ్రహములయందు తీక్ష్ణమును, ఆగ్రహములకు విరుద్ధములునైన చికిత్సలను చేయంజనదు. చేసినచో విశేషశక్తియుక్తంబులైనయా దేవాది గ్రహములు కుపితంబులై రోగిని జంపుటయేగాక వైద్యునిసగాజంపును.

సర్వగ్రహపీడలకు మంత్రజపము.

శ్లో॥ ఈశ్వరం ద్వాదశభుజం నాథ మార్యావలోకితమ్ ।
సర్వవ్యాధిచికిత్సంతంజపన్ సర్వగ్రహాన్ జయేత్ ॥ 50.
తథోన్మాదా నపస్మారా నన్యం వా చిత్తవిప్లవమ్ ।
మహావిద్యాం చ మాయూరీం శుచిం తం శ్రావయే త్సదా॥
భూతేశం పూజయేత్ స్థాణుం ప్రమథాఖ్యాం శ్చ తద్గణాన్ ।
జపం సిద్ధాం శ్చ తన్మంత్రాన్ గ్రహాన్ సర్వా నపోహతి॥ 52.

తా॥ ‘‘ఈశ్వరంద్వాదశభుజమ్’’ అనుమంత్రమును జపముచేయుచుండిన సర్వగ్రహపీడలు, ఉన్మాదము, అపస్మారము, చిత్తభ్రమము, ఇవియన్నియుమానును. మఱియు గ్రహములు సోఁకియుండువానికి స్నానాదులను చేయించి శుచిగనుండువానికి మాయూరీమహావిద్యను ఎల్లపుడు వినిపించవలయును. సర్వభూతంబుల కధిపతియైన పరమేశ్వరుని, ప్రమథాఖ్యచేవెలయు నీశ్వరగణంబులను పూజించి సకలసిద్ధిప్రదంబులైన పరమేశ్వర మహామంత్రములను జపించుచుండిన సర్వగ్రహబాధలు నశించును.

భూతగ్రహములకు అపస్మారచికిత్స.

శ్లో॥ యచ్చానంతరయోః కించి ద్వక్ష్యతేఽధ్యాయయో ర్హితమ్ ।
యచ్చోక్త మిహ తత్సర్వం ప్రయుంజీత పరస్పరమ్ ॥ 53.

తా॥ ఈయధ్యాయమునందు దేవగ్రహాదులకు ప్రత్యేకముగ చెప్పియుండు చికిత్సలను, ఉన్మాద ప్రతిషేధాధ్యాయమునందును, అపస్మారప్రతిషేధాధ్యాయమునందును చెప్పఁబోవు చికిత్సలనును గ్రహములు సోఁకియుండువారికి చేయించవలయును.

పంచమాధ్యాయము - ముగిసెను.

శ్రీ ర స్తు.

# షష్ఠాధ్యాయము.

భూతప్రతిషేధాధ్యాయమున «యచ్చానంతరయోః కించిదవ్యక్తేఽధ్యాయయోర్హితమ్।» ఉన్మాదప్రతిషేధాధ్యాయములోను, అపస్మారప్రతిషేధాధ్యాయములోను చెప్పియుండు చికిత్సలను భూతగ్రహోపద్రవములను చేయవలయునని చెప్పియుండుటవలన భూతప్రతిషేధాధ్యాయనిరూపణానంతరము ఉన్మాదప్రతిషేధాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## ఉన్మాదప్రతిషేధాధ్యాయప్రారంభము.

సూ॥ అథాత ఉన్మాదప్రతిషేధం వ్యాఖ్యాస్యామః।
ఇతిహస్మాహ రాత్రేయాదయో మహర్షయః॥

తా॥ భూతప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము ఉన్మాదరోగచికిత్సలను తెలియఁపరచునట్టి ఉన్మాద ప్రతిషేధ మను నీ యధ్యాయమును వివరించెదము.

### షడ్విధోన్మాదములు.

శ్లో॥ ఉన్మాదా షట్ పృథగ్దోషనిచయాధివిషోద్భవాః।

తా॥ వాతజము, పిత్తజము, శ్లేష్మజము, సన్నిపాతజము, ఆధిజము, విషజము, అని ఉన్మాదరోగములు ఆఱువిధంబులు

### ఉన్మాదస్వరూపము.

శ్లో॥ ఉన్మాదో నామ మనసో దోషై రున్మార్గగై ర్మదః॥ 1.

తా॥ ప్రకోపమును జెంది విరుద్ధమార్గమున సంచరించునట్టి వాతపిత్తశ్లేష్మములచే మనస్సునందు జనించిన మదము ఉన్మాదరోగమని చెప్పఁబడును.

### షడ్విధోన్మాదసామాన్య లక్షణము.

శ్లో॥ శారీరమానసై ర్దుష్టై రహితా దన్నపానతః।
విక్పతాసాత్మ్యసమలా ద్విషమా దుపయోగతః॥ 2.

విషమస్యాల్పసత్వస్య వ్యాధివేగసముద్గమాత్ ।
క్షీణస్య చేష్టావైషమ్యా త్పూజ్యపూజావ్యతిక్రమాత్ ॥ 3.
ఆధిభి శ్చిత్తవిభ్రంశా ద్విషేణోపవిషేణ చ ।
ఏభిర్విహీనసత్వస్య హృది దోషాః ప్రదూషితాః ॥ 4.
ధియోవిధాయ కాలుష్యం హత్వా మార్గా న్మనోవహాన్ ।
ఉన్మాదం కుర్వతే తేన ధీవిజ్ఞానస్మృతిభ్రమాత్ ॥ 5.
దేహో దుఃఖసుఖభ్రష్టో భ్రష్టసారథివ ద్రథః । 5½.
భ్రమ త్యచింతితారంభః

తా॥ శారీరదోషము, మానసదోషము, అహితముగను విరుద్ధముగను అసాత్మ్యముగను విషమముగనునుండు నాహార పానములు; వ్యాధివేగము, విరుద్ధాచారము, సజ్జనావమానము, మనోవ్యాధి, విషోపవిషములు, అనువానిచే మనుజునికి వాతాది దోషములు హృదయమునందు దుష్టంబులై బుద్ధికిమాలిన్యమును కలుగంజేసి మనస్సును వహించునట్టిస్రోతోమార్గములను చెరచి ఉన్మాదరోగమును కలుగజేయును. దానిచే మనుజునికి బుద్ధి విజ్ఞానస్మృతులుచెడి శరీరము సుఖదుఃఖజ్ఞానరహితంబై సారథి విహీనంబైన రథముచందంబున విరుద్ధమార్గమున సంచరింపుచుండును. మ రియు నారోగి కృత్యాకృత్య వివేకశూన్యుండై కార్యములను చేయుటకుయత్నించుచును.

## వాతజోన్మాద లక్షణము.

శ్లో॥ తత్ర వాతా త్కృశాంగతా ॥ 6.
అస్థానే రోదనాక్రోశహసితస్మితనర్తనమ్ ।
గీతవాదిత్రవాగంగవిక్షేపాస్ఫోటనాని చ ॥ 7.
అసామ్నా వేణువీణాదిశబ్దానుకరణం ముహుః ।
ఆస్యాత్ఫేనాగమోఽజస్ర మటనం బహుభాషితా ॥ 8.
అలంకారోఽనలంకారై రయానై ర్గమనోద్యమః ।
గృద్ధి రభ్యవహార్యేషు తల్లాభే వా వమానతా ॥ 9.
ఉత్పిండితారుణాక్షిత్వం జీర్ణే చాన్నే గదోద్భవః । 9½.

తా॥ వాతదోషమువలన జనించిన ఉన్మాదరోగమునందు అంగములు, కృశించుట, అకారణముగ నేడ్చుట, కూతవేయుట, నవ్వుట, ఆడుట, పాడుట, వాద్యము వాయించుట, అవయవములు కదలించుట, అస్ఫోటనము, (అనఁగా

భుజలములనుకొట్టుట) గర్వముతో పలుమారు పిల్లనగ్రోవి వీణలవలె శబ్దముచేయుట, నోటియందు నురుగువెడలుట, ఎల్లపుడు తిరుగుచుండుట, అధికముగమాటలాడుట, అలంకారమునకు యోగ్యముకానివస్తువులచే నలంకారముజేసికొనుట, వాహనమునకు అర్హముకానికాష్ఠాదులనెక్కి సంచరించుటకుయత్నించుట, అన్నాదులయందు మిక్కుటమైన యిచ్ఛకలుగుట, అన్నముదొరకినచో దానిని తిరస్కరించుట, కండ్లు ఎఱ్ఱనై నిక్కబొడుచుకొనియుండుట, అన్నముజీర్ణమైనపిదప రోగముప్రకోపించుట ఈ లక్షణములు కలిగియుండును.

పిత్తజోన్మాదలక్షణము.

శ్లో॥ పిత్తా త్సంతర్జనం క్రోధో ముష్టిలోష్ఠాద్యభిద్రవః ॥ 10.
శీతచ్ఛాయోదకాకాంక్షా నగ్నత్వం పీతవర్ణతా ।
అసత్యజ్వలనజ్వాలా తారకాదీపదర్శనమ్ ॥ 11.

తా॥ పిత్తదోషమువలన జనించిన యున్మాదరోగమునందు బెదరించుట, కోపము, మట్టిగడ్డలు మొదలగువానినెత్తుకొని పరువిడుట, శీతలమైననీడ, ఉదకము వీనియందిచ్ఛగలుగుట, దిగంబరుఁడుగనుండుట, శరీరముపసుపువర్ణముగనగుట, అగ్నిజ్వాల నక్షత్రములు దీపములుఇవి లేకుండియు అవియుండునటులకంటికగుపడుట యీలక్షణములుకలిగియుండును.

కఫజోన్మాదలక్షణము.

శ్లో॥ కఫా దరోచకచ్ఛర్ది రల్పేహాహారవాక్యతా ।
స్త్రీకామతా రహఃప్రీతి ర్లాలాసింఘాణకస్రుతిః ॥ 12.
బైభత్స్యం శౌచవిద్వేషో నిద్రా శ్వయథు రాననే ।
ఉన్మాదో బలవా న్రాత్రౌ భుక్తమాత్రే చ జాయతే ॥ 13.

తా॥ కఫదోషమువలన జనించిన యున్మాదరోగమునందు అరోచకము వాంతియుగలుగుట, సంచార ఆహార సంభాషణములు స్వల్పముగనుండుట, స్త్రీల యందభిలాషజనించుట, ఏకాంతస్థలమునందుప్రీతిగలుగుట, జొల్లు, చీమిడికారుట, అసహ్యముగనుండుట, ఆచారమును ద్వేషించుట, విశేషముగనిద్రించుట, ముఖము నందువాపు కలుగుట, రాత్రిభుజించినతోడనే అధికముగ ఉన్మాదము ప్రకోపించుట యీలక్షణములు కలిగియుండును.

సన్నిపాతజోన్మాదలక్షణము.

శ్లో॥ సర్వాయతనసంస్థాన సన్నిపాతే తదాత్మకమ్ ।
ఉన్మాదం దారుణం విద్యా త్తం భిష క్పరివర్జయేత్ ॥ 14.

తా॥ సన్నిపాతమువలన జనించిన యున్మాదమునందు పైవాతాద్యున్మాద రోగములకు చెప్పియుండు లక్షణము లన్నియును కలిగియుండును. ఇది మిగుల దారుణమైనది యగుటంజేసి చికిత్సయందు వర్జింపవలయును.

## మనోవ్యాధివలనజనించిన ఉన్మాదలక్షణము.

శ్లో॥ ధనకాంతాదినాశేన దుస్సహేనాభిషంగవాన్ ।
పాండు ర్దీనో ముహుర్మూర్ఛన్ హాహేతిపరిదేవతే ॥ 15.
రోదితి త్యకస్మా న్మ్రియతే తద్గుణాన్ బహుమన్యతే ।
శోక క్లిష్టమనా ధ్యాయన్ జాగరూకో విచేష్టతే ॥ 16.

తా॥ ధనము ప్రియురాలు మొదలగు తనకిష్టవస్తువులు నాశనమగుటవలన జనించిన దుస్సహశోకముచే నున్మాదరోగము కలుగును. దానియందు మనుజుఁడు తెలుపువర్ణముగలవాఁడై దైన్యముతో పలుమారు మూర్ఛను జెందుచు హా యనియేడ్చుచునుండును. అకస్మాత్తుగ మరణమును జెందును. ఆయిష్టవస్తువులగుణంబులను పలుమారు స్తుతించును, శోకముచే పీడింపఁబడి మనస్సుగలవాఁడై చింతింపుచు నిద్రించకనే తిరుగుచుండును.

## విషజోన్మాదలక్షణము.

శ్లో॥ విషేణ శ్యావవదనో నష్టచ్ఛాయాబలేంద్రియః ॥ 16.
వేగాంతరేపి సంభ్రాంతో రక్తాక్ష స్తం వివర్జయేత్ । 16½.

తా॥ విషసంబంధమువలన జనించిన ఉన్మాదరోగము గలవానికి ముఖమునలుపుబారియుండును. శరీరకాంతి బలము ఇంద్రియములునునశించును. భ్రమకలుగును. నేత్రము లెఱ్ఱగనగును ఇట్టివానిని చికిత్సయందు వర్జింపవలయును.

## వాతజోన్మాదచికిత్స.

శ్లో॥ అథానిలజ ఉన్మాదే స్నేహపానం ప్రయోజయేత్ ॥ 17.
పూర్వ మావృతమార్గే తు సస్నేహం మృదు శోధనమ్। 17½.

తా॥ వాతమువలనజనించిన ఉన్మాదరోగికి తొలుతస్నేహపానమును చేయించవలయును. వాతమార్గమునడ్డగింపబడియుండినయెడల స్నేహముతో గూడినదిగను మృదువుఁగనునుండు విరేచనౌషధము నిప్పించవలయును.

## కఫజపిత్తజోన్మాదచికిత్స.

శ్లో॥ కఫపిత్తభవే ప్యాదౌ వమనం సవిరేచనమ్ ॥ 18.

స్నిగ్ధస్విన్నస్య వస్తిం చ శిరస స్సవిరేచనమ్ ।
తథాస్య శుద్ధదేహస్య ప్రసాదం లభతే మనః ॥ 19.

తా॥ కఫజోన్మాదము, పిత్తజోన్మాదము వీనియందు రోగికి స్నేహస్వేదకర్మలను చేయించి యథాక్రమముగ వమనవిరేచనంబుల గొనంగవలయును. వస్తికర్మ శిరోవిరేచనము వీనిని చేయించవలయును. ఇటుల చేయుటవలన శరీరముశుద్ధమై మనస్సు ప్రసన్నతనుజెందును.

“ ఉన్మాదం స్నేహపానేన సర్వం పూర్వ ముపాచరేత్ ”

ఉన్మాదరోగము లన్నిటియందును తొలుత స్నేహపానము చేయించవలయును. అని చరకమునందు చెప్పియున్నది.

ఉన్మాదరోగమున నస్యాంజనములు.

శ్లో॥ ఇత్థమ ప్యనువృత్తౌ తు తీక్ష్ణం నావన మంజనమ్ ॥ 20.
హర్షణాశ్వాసనోత్రాసభయతాడనతర్జనమ్ ।
అభ్యంగోద్వర్తనాలేపధూమాః పానం చ సర్పిషః ॥
యుంజ్యా త్తాని హి శుద్ధస్య నయంతి ప్రకృతిం మనః । 21½.

తా॥ పైచెప్పినప్రకారము చికిత్సచేసియు వాతజాద్యున్మాదరోగములు నివర్తించకయుండిన తీక్ష్ణమైన నస్యము అంజనము వీనిని ప్రయోగించవలయును. మఱియు సంతోషపఱచుట, సమాధానపఱచుట, ఉలికిపడునట్లుచేయుట, కొట్టుట, బెదరించుట, అభ్యంగము, నలుఁగు, లేపనములు, ధూమపానము, ఘృతపానము వీనిని చేయవలయును. ఇటులజేసిన యారోగి మనస్సు స్వస్థతనుజెందును.

ఉన్మాదరోగమునకు హింగ్వాదిఘృతము.

శ్లో॥ హింగుసౌవర్చలవ్యోషై ర్ద్విపలాంశై ర్ఘృతాఢకమ్ ॥ 22.
సిద్ధం సమూత్ర మున్మాదభూతాపస్మారను త్పరమ్ । 22½.

తా॥ ఇంగువ, సౌవర్చలవణము, త్రికటుకములు వీనిని దినుసుకు (2) పలములచొప్పునగ్రహించి నూరి (1) ఆఢకము ఆవునేతిలోకలిపి అందులో గోమూత్రము బోసి ఘృతపాకవిధిగ పక్వముచేసి దానినిప్పించిన ఉన్మాదము, భూతబాధ, అపస్మారము ఇవి హరించును.

బ్రాహ్మీఘృతము.

శ్లో॥ ద్వే ప్రస్థే స్వరసా ద్బ్రాహ్మ్యా ఘృతప్రస్థం చ సాధితమ్ ॥
వ్యోషశ్యామాత్రివృద్దంతీశంఖపుష్పీనృపద్రుమైః ।

సప్తలాకృమిహారైః కల్కైస్తై రక్షసమ్మితైః ॥ 24.
పలవృద్ధ్యా ప్రయుంజీత పరం మాత్రా చతుష్పలమ్ ।
ఉన్మాదకుష్ఠాపస్మారహరం వంధ్యాసుతప్రదమ్ ॥ 25.
వాక్స్వరస్మృతిమేధాకృ ద్ధన్యం బ్రాహ్మీఘృతం స్మృతమ్ ।

తా॥ మండూకబ్రహ్మి స్వరసము (2) ప్రస్థములు ఆవునెయ్యి (1) ప్రస్థము వీనిసేకముజేసి అందులో త్రికటుకములు, నల్లసుగంధిపాల, నల్లతెగడ, దంతివేళ్లు, శంఖపుష్పి, రేల, సంబరేణు, వాయువిడంగములువీనినిదినుసుకు కర్షప్రమాణము చొప్పునగ్రహించి కల్కముచేసి కలిపి పక్వముచేసిన నది బ్రాహ్మీఘృతమనఁబడును. దీనిని మొదటిదినమున (1) పలము (2) వదినమున (2) పలములు (3) వదినమున (3) పలములు (4) వదినమున (4) పలములు నిప్పించి (5) వదినము మొదలు (4) పలముల చొప్పున నిప్పించుచుండిన ఉన్మాదము, కుష్టువు, అపస్మారంబును హరించును. గొడ్రాలు గర్భముధరించును. వాక్పటుత్వము, స్వరము, స్మృతి, మేధ వీనిని వృద్ధిపరచును. మిగుల ప్రశస్తమైనది.

కల్యాణకఘృతము.

శ్లో॥ వరావిశాలాభద్రైలా దేవదార్వేలవాలుకైః ॥ 26.
ద్విసారిబాద్విరజనీద్విస్థిరాఫలినీనతైః ।
బృహతీకుష్ఠమంజిష్ఠానాగకేసరదాడిమైః ॥ 27.
వేల్లతాళీసపత్రైలామాలతీముకుళోత్పలైః ।
సంతీపద్మకహిమైః కర్షాంశై స్సర్పిషః పచేత్ ॥ 28.
ప్రస్థం భూతగ్రహోన్మాద కాసాపస్మారపాప్మసు ।
పాండుకండూవిషే శోఫే మోహే మేహే గరే జ్వరే ॥ 29.
అరేతస్య ప్రజసి వా దైవోపహతచేతసి ।
అమేధసి స్ఖలద్వాచి స్మృతికామేఽల్పపావకే ॥ 30.
బల్యం మాంగల్య మాయుష్యం కాంతిసౌభాగ్యపుష్టిదమ్ ।
కల్యాణక మిదం సర్పి శ్శ్రేష్ఠం పుంసవనేషుచ ॥ 31.

తా॥ త్రిఫలములు, పెద్దపాపర, పెద్దయేలకులు, దేవదారు, కూఁతురుబుడము, సుగంధిపాల, నల్లసుగంధిపాల, పసుపు, మ్రానిపసుపు, ముయ్యాకుపొన్న, నక్కతోఁకపొన్న, ప్రేంకణము, గ్రంథితగరము, వ్రాకుడు, చెంగల్వకోష్టు, మంజిష్టి, నాగ

కేసరములు, దానిమ్మ, వాయువిడంగములు, తాళిసపత్రి, పిన్నయేలకులు, జాజి మొగ్గలు, నల్లకలువ, దంతి, పద్మకము, చందనము వీనిని దినుసుకు కర్ష ప్రమాణము చొప్పున గ్రహించి నూరి (1) ప్రస్థ మావునెయ్యిలో చేర్చి ఘృతపాకవిధిగ పక్వము చేసి యది కల్యాణక ఘృతమనబడును. భూతబాధ, గ్రహబాధ, ఉన్మాదము, కాసము, అపస్మారము, క్షయము, పాండువు, గురద, విషము, శోఫ, మోహము, ప్రమేహము, స్థావరవిషము, జ్వరము వీనియందును, రేతస్సు క్షయించినవారు, సంతానములేనివారు, చిత్తభ్రమముగలవారు, బుద్ధిలేనివారు, మాటలు తడిబడియుండు వారు, స్మృతినికోరువారు, జాతరాగ్ని స్వల్పముగనుండువారు, వీరికిని మిగుల శ్రేష్ఠంబు. బలము, ఆయుర్వృద్ధి, కాంతి, పుష్టి వీనిని గలుగజేసును. గొడ్రాలికి సంతానమును గలుగజేసును.

## మహాకల్యాణకఘృతము.

శ్లో॥ ఏభ్యో ద్విసారిబాదీని జలే పక్త్వైకవింశతిః ।
రసే తస్మిన్ పచే త్సర్పి ర్గృష్టిక్షీరచతుర్గుణమ్ ॥ 32.
వీరాద్విమేదాకాకోలీకపికచ్ఛూవిషాణిభిః ।
శూర్పపర్ణీయుతై రేత న్మహాకల్యాణకం పరమ్ ॥ 33.
బృంహణం సన్నిపాతఘ్నం పూర్వస్మా దధికం గుణైః । 33½.

తా॥ పూర్వశ్లోకములో చెప్పియుండు త్రిఫలములు మొదలు నేడు ద్రవ్యములను వర్జించి సుగంధిపాల మొదలగు (21) ద్రవ్యములను సమభాగములుగ నుదకములో వైచి పాదావశేషముగ కషాయముకాచి యాకషాయము (4) భాగములు ఘృతము (1) భాగము తొలియీత ఆవుపాలు (4) భాగములు నిటులనేకముచేసి అందులో పిల్లిపీచర, మేద, మహామేద, కాకోళి, రేగటిదూలగోవిల, కర్కాటకశృంగి, పిల్లి పెసర వీనిని(1) పలముచొప్పున గ్రహించి కల్కముచేసికలిపి ఘృతపాకవిధిగపక్వము చేసిన నది మహాకల్యాణక ఘృతమనబడును. శరీరపుష్టిని గలుగజేసును. సన్నిపాతమును పోకడమును. కల్యాణఘృతమునకన్న విశేషగుణముగలది.

## మహాపైశాచకఘృతము.

శ్లో॥ జటిలా పూతనా కేశీ చారటీ మర్కటీ వచా ॥ 34.
త్రాయమాణా జయా వీరా చోరకః కటురోహిణీ ।
కాయస్థాన సూకరీ ఛత్రా అతిచ్ఛత్రా పలంకషా ॥ 35.
మహాపురుషదంతా చ వయస్థా నాకులీద్వయమ్ ।
కటంభరా వృశ్చికాళీ శాలిపర్ణీ చ తై ర్ఘృతమ్ ॥ 36.

సిద్ధం చాతుర్థికోన్మాదగ్రహాపస్మారనాశనమ్ ।
మహాపైశాచకం నామ ఘృత మేత ద్యథామృతమ్ ॥ 37.
బుద్ధిమేధాస్మృతికరం బాలానాం చాంగవర్ధనమ్ । 37½.

తా॥ జటామాంసి,కరక్కాయలు, గంధమాంసి, మునుగుదామర, దూలగోవిల, వస, కలుక్రాముగు, చిరుతక్కలి, కాకోళి, చండయనుగ్రంధ్యము, కటుకరోహిణి, ఉసిరికె, బొద్ది, ధనియాలు, సదాప, లక్క, పిల్లిపీచర, క్షీరకాకోళి, సర్పాక్షి, పెద్దసర్పాక్షి, గొంతెమగొమరు, తేలుమణిచెట్టు, ముయ్యాకుపొన్న వీనిని సమభాగములుగ గ్రహించినూరి అవుసేతిలోకలిపి ఘృతపాకవిధిగ పక్వముచేసినది మహాపైశాచకఘృతమనఁబడును. అమృతతుల్యమైనది. బుద్ధి, ధారణాశక్తి, స్మృతి వీనిని గలుగజేసును. బాలుర యంగములను వృద్ధిపరచును.

## ఉన్మాదహరవర్తి.

శ్లో॥ బ్రాహ్మీ మైంద్రీం విడంగాని వ్యోషం హింగు జటాంమురాం॥
రాస్నాం విశల్యాం లశునం విషఘ్నీం సురసాం వచామ్ ।
జ్యోతిష్మతీం నాగవిన్నా మనంతాం సహరీతకీమ్ ॥ 39.
కాచ్ఛీం చ హస్తిమూత్రేణ పిష్ట్వా చ్ఛాయావిశోషితా ।
వర్తి ర్నస్యాంజనాలేపధూపై రున్మాదసూదనీ ॥ 40.

తా॥ మండూకబ్రహ్మి, పిన్నపాపర, వాయువిడంగములు, త్రికటుకములు, ఇంగువ, జటామాంసి, మురయునుగ్రంధ్యము, దుంపరాస్నము, చెన్నచెర్లగడ్డ, వెల్లుల్లి, అతివస, తులసి, వస, వెక్కుడుతీఁగె, నాగదంతి, దూలగొండి, కరక్కాయలు, సౌరాష్ట్రికము, (అనఁగా తువరిమన్ను) వీనిని సమభాగములుగ గ్రహించి ఏనుఁగ మూత్రముతో నూరి వర్తిచేసి నీడనెండించి దానిచే నస్యము అంజనము లేపము ధూపము వీనిని చేయించిన ఉన్మాదము హరించును.

## ఉన్మాదహర స్వేదాభ్యంగాదులు.

శ్లో॥ అవపీడా శ్చ వివిధాః సర్షపాస్నేహసంయుతాః ।
కటుతైలేన చాభ్యంగో ధ్మాపయే చ్చాస్య తద్రజః ॥ 41.
సహింగు స్తీక్ష్ణధూమా శ్చ సూత్రస్థానోదితో హితః । 41½.

తా॥ నానావిధ అవపీడస్వేదములు, ఆవనూనెచే అభ్యంగము, ఆ పాల చూర్ణమును గొట్టములోపోసి ముక్కులోనునిచి నోటితో ఊదుట, సూత్రస్థానములో

చెప్పియుండు తీక్ష్ణధూమమును ఇంగువ సహితముగ ప్రయోగించుట వీనిని ఉన్మాద రోగమునందు చేయవలయును.

### ఉన్మాదరోగహరధూపాదులు.

శ్లో॥ సృగాలశల్యకోలూక జలూకావృషబస్తజైః ॥ 42.
మూత్రపిత్తశకృల్లోమనఖచర్మభి రాచరేత్ ।
ధూపధూమాంజనాభ్యంగ ప్రదేహపరిషేచనమ్ ॥ 43.

తా॥ నక్క, ఏదుపంది, గుడ్లగూబ, రాత్రులయందుసంచరించు నొకవిధమైన పక్షి, రొడ్డు, గొఱ్ఱె, వీనియొక్క మూత్రము పిత్తము మలము వెంట్రుకలు గోళ్ళు చర్మము వీనిచేధూపము, అంజనము, అభ్యంగము, పట్లు, పరిషేకము వీనిని ఉన్మాద రోగమునందు చేయించవలయును.

### వాతశ్లేష్మోన్మాదమునకుధూపము.

శ్లో॥ ధూపయే త్సతతం చైనం శ్వగోమత్స్యైస్సుపూతిభిః । 43½.
వాతశ్లేష్మాత్మకే ప్రాయః

తా॥ వాతశ్లేష్మమువలనజనించిన యున్మాదరోగమునందు దుర్గంధముతోఁ గూడియుండు కుక్కమాంసము గోమాంసము మత్స్యములు వీనిచేత ధూపము వేయవలయును.

### పిత్తోన్మాదచికిత్స.

శ్లో॥ పైత్తికే తు ప్రశస్యతే ॥ 44.
తిక్తకం జీవనీయం చ సర్పిఃస్నేహాశ్చ మిశ్రకః ।
శిశిరా ణ్యన్నపానాని మధురాణి లఘూని చ ॥ 45.
విధ్యే త్సిరాం యథోక్తాం వా తృప్తంమేద్యామిషస్య వా ।
నివాతే శాయయే దేవం ముచ్యతే మతివిభ్రమాత్ ॥ 46.

తా॥ పిత్తమువలనజనించిన యున్మాదమునందు తిక్తకఘృతము జీవనీయఘృతము యమకస్నేహము వీనినిప్పించవలయును. శీతముగను మధురరసము గలదిగను లఘువుగనునుండు నన్నపానాదుల నిప్పించవలయును. మఱియు సిరావిధ్యాధ్యాయములో చెప్పియుండు సిరను వేధించవలయును. మదకరమైన మాంసమును తృప్తిగ భుజింపఁజేసి యాయున్మాదరోగిని గాలిలేనిస్థలములో పరుండునటుల చేయవలయును. ఇటులచేసిన బుద్ధిభ్రమము నివర్తించును.

## ఉన్మాదశమనోపాయము.

శ్లో॥ ప్రక్షిప్యాసలిలే కూపే శోషయే ద్వా బుభుక్షయా ।
ఆశ్వాసయే త్సుహృ త్తంవా వాక్యై ర్ధర్మార్థసంహితైః ॥ 47.
బ్రూయా దిష్టవినాశం వా దర్శయే దద్భుతాని వా ।
బద్ధం సర్షపతైలా క్తం న్యస్తం చోత్తాన మాతపే ॥ 48.
కపికచ్ఛ్వాథవా తప్తై ర్లోహతైలజలైః స్పృశేత్ ।
కశాభి స్తాడయిత్వా వా బద్ధం శ్వభ్రే వినిక్షిపేత్ ॥ 49.
అథవా వీతశస్త్రాశ్మజనే సంతమసే గృహే ।
సర్పేణోద్ధృతదంష్ట్రేణ దాంతైః స్సింహై ర్గజై శ్చ తమ్ ॥ 50.
అథవా రాజపురుషా బహి ర్నీత్వా సుసంయతమ్ ।
భాయయేయు ర్వధేనైనం తర్జయంతో నృపాజ్ఞయా ॥ 51.
దేహదుఃఖభయేభ్యో హి పరం ప్రాణభయం మతమ్ ।
తేన యాతి శమం తస్య సర్వతో విప్లుతం మనః ।
సిద్ధా క్రియా ప్రయోజ్యేయం దేశకాలాద్యపేక్షయా॥ 52.

తా॥ ఉన్మాదరోగిని ఉదకములేనిబావిలో త్రోసి ఆఁకలిచేతశుష్కించునటుల చేయవలయును. లేక స్నేహితులు ధర్మార్థసహితముగనుండు వచనములచే సమాధాన పరచవలయును. లేక యిష్టద్రవ్యబంధు వినాశమును చెప్పవలయును. లేక ఆశ్చర్యములనుచూపించవలయును. లేక ఆవాలనూనెను శరీరమునకు లేపనముచేసి కదలకుండునటులకట్టి యెండలో వెల్లకిలపరుండునటుల చేయవలయును. లేక దురదగొండియాకును శరీరముపై రాచవలయును. లేక ఇనుము నెఱ్ఱగకాల్చి శరీరమునకు తాకించవలయును. నూనెనుగాని ఉదకమునుగాని చక్కఁగకాచి శరీరముపై పోసెదమని చెప్పవలయును. లేక కొరడాచే కొట్టికదలకుండాకట్టి పల్లములోత్రోయవలయును. లేక ఆయుధము, రాయి, జనము ఇవి లేకుండునదియు, చీఁకటిగనుండునదియు నైన గృహములోత్రోయ వలయును. లేక పల్లుతీసిన పాముచేతను, శిక్షచేస్వాధీనములుగనుండు సింహముచేతను ఏనుఁగుచేతను, బెదరించవలయును. లేక రాజభటులుబైటికితీసికొనిపోయి అవయవములను కదలకకట్టి రాజునిన్నుచంపునటుల ఉత్తరవుచేసెనని చెప్పి నిన్నుచంపెదమని భయపఱచవలయును. ఇటులచేసిన శరీరదుఃఖ భయములకన్న ప్రాణ భయము ప్రబలముగనుండుటవలన రోగిమనస్సు మిగులభయపడి స్వస్థతనుజెందును. పైచెప్పిన చికిత్సలను దేశకాల బలాదుల ననుసరించి చేయవలయును.

## ఆధిజోన్మాదశమనోపాయము.

శ్లో॥ ఇష్టద్రవ్యవినాశాత్తు మనో యస్యోపహన్యతే ।
తస్య తత్సదృశప్రాప్తిసాంత్వాశ్వాసై శ్శమం నయేత్ ॥ 53

తా॥ మనుజునికి కిష్టద్రవ్యములు నశించుటవలన మనస్సుచెడి ఉన్మాదరోగము కలుగును. అట్టివానికి మరలనాద్రవ్యాదులనుగాని వానికిసమమైన వస్తువులనుగాని లభింపఁజేయవలయును. ప్రియవచనములచే సమాధానము చెప్పవలయును. ఇటులజేసిన యాయున్మాదరోగము శమించును.

## కామాదిజోన్మాద శమనోపాయము.

శ్లో॥ కామశోకభయక్రోధ హర్షేర్ష్యాలోభసంభవాన్ ।
పరస్పరప్రతిద్వంద్వై రేభి రేవ శమం నయేత్ ॥ 54.

తా॥ కామము శోకము భయము క్రోధము సంతోషము అసూయ లోభము వీనివలనజనించిన యున్మాదమును పరస్పరవిరుద్ధములైన పైకామదులచే (అనఁగా కామముచే జనించిన యున్మాదమును శోకభయాదులచేతను, శోకభయాదులవలన జనించిన యున్మాదమును కామాదులచేతను) శమింపఁజేయవలయును.

## భూతజోన్మాదచికిత్స.

శ్లో॥ భూతానుబంధ మీక్షేత ప్రోక్తలింగాధికాకృతిమ్ ।
యదున్మాదే తతః కుర్యా ద్భూతనిర్దిష్ట మౌషధమ్ ॥ 55.

తా॥ నిదానోపద్రవాదులు వాతజాద్యున్మాదములకు చెప్పియుండులక్షణముల కంటె ఉన్మాదరోగమున నధికముగనుండినచో నది దేవాదిభూతసంబంధమువలన జనించినదని తెలిసికొని దానికి భూతప్రతిషేధాధ్యాయములో చెప్పియుండుచికిత్సలను చేయవలయును.

## భూతజోన్మాదమున బలిదానము.

శ్లో॥ బలిం చ దద్యా త్పలలం యావకం సక్తుపిండికామ్ ।
స్నిగ్ధం మధుర మాహారం తండులాన్ రుధిరోక్షితాన్ ॥ 56.
పక్వామకాని మాంసాని సురామైరేయమాసవమ్ ।
అతిముక్తస్య పుష్పాణి జాత్యా స్సహచరస్య చ ॥ 57.
చతుష్పథే గవాంతీర్థే నదీనాం సంగమేషు చ । 57½.

తా॥ దేవాదిభూతములవలనజనించిన యున్మాదమునందు మాంసము యావకాన్నము పరిపేలపిండియుంటలు, సిగ్ధముగను మధురముగనునుండువన్నము, రక్తములో తడుపఁబడిన బియ్యములు, పాకము చేయబడినవియు పచ్చివిగనుండునవియు నైన మాంసములు, సురామైరేయము ఆసవము అనుమద్యము, మల్లెపూలు జాజిపూలు గోరింటపూలు ఈ వస్తువులను నలుత్రోవలు కలయుస్థలమునందును ఆవులు సంచరించునట్టి మార్గమునందును రెండునదులుచేరు ప్రదేశమునందును బలి నొసంగవలయును.

## ఉన్మాదానుత్పత్తికారణము.

శ్లో॥ నివృత్తామిషమద్యో యో హితాశీ ప్రయత శ్శుచిః ॥ 58.
నిజాగంతుభి రున్మాదై స్సత్వవాన్న స యుజ్యతే । 58½.

తా॥ మద్యమాంసములను వర్జించినవాఁడును, హితాహారములను భుజించువాఁడును, జితేంద్రియుఁడును, పరిశుద్ధుఁడును, సత్వగుణముగలవాఁడు నైన మనుజునియందు పూర్వోక్తములైన యున్మాదరోగము లెపుడును జనింపనేరవు.

## ఉన్మాదనివృత్తిలక్షణము.

శ్లో॥ ప్రసాద ఇంద్రియార్థానాం బుద్ధ్యాత్మమనసాం తథా ॥ 59.
ధాతూనాం ప్రకృతిస్థత్వం విగతోన్మాదలక్షణమ్ ॥ 60.

తా॥ చక్షురాదీంద్రియములు బుద్ధి మనస్సు ఇవి ప్రసన్నముగనుండుట, వాతాదిధాతువులు స్వభావముగనుండుట, ఇవి యున్మాదరోగశమన లక్షణంబులు.

షష్ఠాధ్యాయము - ముగిసెను.

శ్రీ ర స్తు.

# సప్తమాధ్యాయము.

---

ఉన్మాదాపస్మారరోగములకు చికిత్సలు సమానముగ నుండుటంజేసి ఉన్మాదప్రతిషేధాధ్యాయ నిరూపణానంతర మపస్మారప్రతిషేధాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## అపస్మారప్రతిషేధాధ్యాయప్రారంభము.

సూ॥ అథాతో౽పస్మారప్రతిషేధం వ్యాఖ్యాస్యామః ఇతిహస్మాహ భగవానాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ ఉన్మాదప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము అపస్మారరోగ చికిత్సలను బోధించునట్టి అపస్మారప్రతిషేధమను నీయధ్యాయమును వివరించెదము.

## అపస్మారసామాన్య లక్షణము.

శ్లో॥ స్మృత్యపాయో హ్యపస్మారస్స హి సత్వాభిసంప్లవాత్ ।
జాయతే౽భిహతే చిత్తే చింతాశోకభయాదిభిః ॥ 1.
ఉన్మాదవత్ప్రకుపితై శ్చిత్తదేహగతై ర్మలైః ।
హతే సత్వే హృది వ్యాప్తే సంజ్ఞావాహిషు ఖేషు చ ॥ 2.
తమోవిశన్మూఢమతిః బీభత్సాః కురుతే క్రియాః ।
దంతాన్ ఖాదన్ వమన్ ఫేనం హస్తౌ పాదౌ చ విక్షిపన్ ॥
పశ్య న్సంతి రూపాణి ప్రస్ఖలన్ పతతి క్షితౌ ।
విజిహ్మాక్షిభ్రువో దోషవేగే౽తీతే విబుధ్యతే ॥ 4.
కాలాంతరేణ స పున శ్చైనమేవ విచేష్టతే । 4½.

తా॥ స్మృతినశించుట అపస్మారమనఁబడును. ఉన్మాదరోగమువలె శారీర మానసదోషంబులు ప్రకోపించి సత్వగుణమునుచెరచి హృదయమును, సంజ్ఞావాహి స్రోతస్సులను వ్యాపించినయెడల మనుజునికి చింత శోకము భయము మొదలగువానిచే చిత్తమువ్యాకులతనుబొంది బుద్ధి సత్వగుణంబును నశించును. అందువలన నపస్మార రోగముజనించును. అది జనించినతోడనే మనుజుఁడు మోహమునుబొంది జ్ఞాన

శూన్యుఁడై నిందితంబులగు కృత్యములను జేయుటయే గాక పండ్లను కటకట కొరుకుచు నురుగుమకక్కుచు హస్తపాదములను విదలించుచు అసత్యంబులైన రూపంబులను జూచుచు ముడిచికొనియుండు నేత్రములు కనుబొమలును గలవాఁడై భ్రమింబడును. దోష వేగము శమించినతోడనే పూర్వమువలె స్వభావమును జెందును. కొంత కాలము గడచినపిదప మరల నిటులనే మూర్ఛావికారములను జెందును.

## చతుర్విధాపస్మారములు.

శ్లో॥ అపస్మార శ్చతుర్భేదో వాతాద్యై ర్నిచయేన తు ॥ 5.

తా॥ అపస్మారము వాతజము పిత్తజము శ్లేష్మజము సన్నిపాతజము అని (4) విధములుగనుండును.

## అపస్మారపూర్వరూపము.

శ్లో॥ రూప ముత్పిత్సమానేఽస్మిన్ హృత్కంప శ్శూన్యతా భ్రమః ।
తమసోదర్శనం ధ్యానం భ్రూవ్యుదాసోఽక్షివైకృతమ్ ॥ 6.
అశబ్దశ్రవణం స్వేదో లాలాసింఘాణకస్రుతిః ।
అవిపాకోఽరుచి ర్మూర్ఛా కుక్ష్యాటోపో బలక్షయః ॥ 7.
నిద్రానాశోఽఙ్గమర్ద స్తృట్ స్వప్నే గానం సనర్తనమ్ ।
పానం మద్యస్య తైలస్య తయోరేవచ మేహనమ్ ॥ 8.

తా॥ హృత్కంపము, శూన్యత, భ్రమ, తమస్సు (చీకటి) కనుపించుట, చింతపడుట, కనుబొమలు నేత్రములు నివి వికారమును జెందుట, శబ్దము వినకుండుట, చెమటపట్టుట, జొల్లు, చీమిడియు కారుట, భుజించినయాహారము జీర్ణము కాకుండుట, అరుచికలుగుట, మూర్ఛవచ్చుట, కడుపునందుగడబుడయని శబ్దమగుట, బలముక్షయించుట, నిదుర లేకుండుట, సర్వాంగములయందు నొప్పికలుగుట, దప్పి జనించుట, స్వప్నమునందు సంగీత నర్తనములొనర్చుటయే గాక మద్యపాన తైలపానములను చేయుట, స్వప్నము నందు మద్యతైలము మూత్రముగ వెడలుట యివి అపస్మార రోగమునకు పూర్వ రూపంబులు.

## వాతజాపస్మార లక్షణము.

శ్లో॥ తత్ర వాతా త్స్ఫురత్సక్థి ప్రపతం శ్చ ముహుర్ముహుః ।
అపస్మారేతిసంజ్ఞాం చ లభతే విస్వరం రుదన్ ॥ 9.
ఉత్పిండితాక్ష శ్శ్వసితి ఫేనం వమతి కంపతే ।

ఆవిధ్యతి శిరోదంతాన్ దశ త్యాధ్మాతకంధరః ॥ 10.
పరితో విక్షిప త్యంగం విషమం వినతాంగుళిః ।
రూక్షశ్యావారుణాక్షిత్వఙ్నఖాస్యః కృష్ణ మీక్షతే ॥ 11.
చపలం పరుషం రూపం విరూపం వికృతాననమ్ । 11½.

తా॥ వాతజాపస్మారరోగమునందు తొడలు అదురుట, పలుమారు భూమిపైఁబడి మూర్ఛనుజెందుట, మరలవికారస్వరముతో నేడ్చుట, ప్రజ్ఞను జెందుట, నేత్రములు నిట్రబొడిచికొని యుండుట, నిట్టూర్పువిడుచుట, నోటియందు నురుగు కారుట, వణఁకుట ఈ లక్షణములు కలుగును. మఱియు నీరోగి శిరమును భూమిపై కొట్టికొనును. పండ్లుకొరుకును, మెడయుబ్బి యుండువాఁడై నలు ప్రక్కల యవయవములవిదిలించును. వంకరగనుండు వేళ్ళుగలవాఁడుగ నేత్రములు చర్మము నఖములు ముఖము నివి రూక్షగ నల్లగనుండువాఁడుగనగును. నల్లగ క్రూరముగ చంచలముగ వికారముఖముతోఁగూడినదిగ వికారరూపము గలదిగనుండు నాకారమతనికంటి కగపడును.

పిత్తజాపస్మార లక్షణము.

శ్లో॥ అపస్మరతి పిత్తేన ముహు స్సంజ్ఞాం చ విదంతి ॥ 12.
పీతఫేననాక్షివక్త్రిత్వగాస్ఫాలయతి మేదినీమ్ ।
భైరవాదీప్తరుషితరూపదర్శీ తృషాన్వితః ॥ 13.

తా॥ పిత్తమువలనజనించిన యపస్మారమునందు పలుమారు మూర్ఛనుజెంది మరల ప్రజ్ఞనుజెందుట, నురుగు నేత్రములు ముఖము చర్మము నివి పసుపువర్ణముగ నుండుట, భూమిని చేతులతో కొట్టుట, క్రూరముగ రూక్షగనుండు రూపము కంటికగుపడుట, మిక్కిలి దప్పి ఈ లక్షణములు కలిగి యుండును.

కఫజాపస్మార లక్షణము.

శ్లో॥ కఫా చ్చిరేణ గ్రహణం చిరేణైవ విబోధనమ్ ।
చేష్టాల్పా భూయసీ లాలా శుక్లనేత్రనఖాస్యతా ॥ 14.
శుక్లాభరూపదర్శిత్వం

తా॥ చిరకాలముమీఁద మూర్ఛగలుగుట, మరలయామూర్ఛ చిరకాలము మీఁదనివర్తించుట, హస్తపాదాదులను కొంచెముగకదలించుట, విశేషముగ జొల్లు కారుట, నేత్రములు గోళ్ళు ముఖము నివి తెల్లగయుండుట, తెలుపువర్ణముతోఁ గూడినరూపము కంటికగుపడుట ఈ లక్షణములు కఫజాపస్మారమునందు జనించును.

### సన్నిపాతాపస్మార లక్షణము.

శ్లో॥ సర్వలింగం తు వర్జయేత్ । 14½.

తా॥ సన్నిపాతమువలన జనించినయపస్మారమునందు వాతజాద్యపస్మారములకు చెప్పియుండు లక్షణములన్నియు కలిగియుండును. ఇది అసాధ్యమగుటవలన చికిత్సయందు వర్జింపఁదగినది

### అపస్మారసామాన్యచికిత్స.

శ్లో॥ అథావృతానాం ధీచిత్తహృత్ఖానాం ప్రాక్ప్రబోధనమ్ ॥ 15.
తీక్ష్ణైః కుర్యా దపస్మారే కర్మభి ర్వమనాదిభిః ।

తా॥ పైఁజెప్పిన దోషమువలన నపస్మారరోగ స్వరూపములను గుర్తెరిగి దోషములచే నావరింపఁబడియుండు బుద్ధి మనస్సు హృదయము స్రోతస్సులు వీనిని తీక్ష్ణములుగనుండు వమనవిరేచనాది కర్మలచే శుద్ధిపఱచవలయును.

### వాతాద్యపస్మారచికిత్స.

శ్లో॥ వాతికం వస్తిభూయిష్ఠైః పిత్తం ప్రాయో విరేచనైః ॥ 16.
శ్లైష్మికం వమనప్రాయై రపస్మార ముపాచరేత్ । 16½.

తా॥ వాతజాపస్మారమును వస్తికర్మలచేతను పిత్తజాపస్మారమును విరేచనములచేతను శ్లేష్మజాపస్మారమునువమనంబులచేతను ముఖ్యముగ చికిత్సింపవలయును.

### అపస్మారమునకుసంశమనయోగములు.

శ్లో॥ సర్వత స్తు విశుద్ధస్య సమ్యగాశ్వాసితస్య చ ॥ 17.
అపస్మారవిమోక్షార్థం యోగాన్ సంశమనాన్ శృణు । 17½.

తా॥ పైనచెప్పిన విధంబున వాతజాద్యపస్మారరోగముగలవానికి వస్తివిరేచనవమనాది కర్మలను ఆయారోగానుగుణముగను యథాక్రమముగను చేయించి పేయాదిగంజులనుభుజింపఁజేసి పిదప అపస్మారరోగము శమించుటకై ఉత్తరత్ర చెప్పంబడు ఘృతపానాదుల నొసంగవలయును.

### పంచగవ్యఘృతము.

శ్లో॥ గోమయస్వరసక్షీర దధిమూత్రై శ్శృతం హవిః ॥ 18.
అపస్మారజ్వరోన్మాద కామలాంతకరం పిబేత్ । 18½.

తా॥ ఆవుయొక్క పేడరసము పాలు పెరుగు మూత్రము నెయ్యి వీనిని సమభాగములుగ చేర్చి ఘృతపాక విధిప్రకారము పక్వముచేయవలయును. ఇది పంచగవ్యఘృతమనఁబడును. దీనిసేవనవలన అపస్మారము జ్వరము ఉన్మాదము కామిలయు హరించును.

మహాపంచగవ్యఘృతము.

శ్లో॥ ద్విపంచమూలీ త్రిఫలా ద్వినిశాకుటజత్వచః ॥ 19.
సప్తపర్ణ మపామార్గం నీలినీం కటురోహిణీమ్ ।
శ్యామాకపుష్కరజటా ఫల్గుమూలదురాలభాః ॥ 20.
ద్విపలా స్సలిలద్రోణే పక్త్వా పాదావశేషితే ।
భార్గీపాఠాఢకీకుంభనికుంభవ్యోషరోహిషైః ॥ 21.
మూర్వాభూతికభూనింబశ్రేయసీసారిబాద్వయైః ।
మదయంత్యగ్నిచిత్రైః రత్నాంశైః స్సర్పిషః పచేత్ ॥ 22.
ప్రస్థం తద్వ ద్దధిక్షీరైః పూతైర్వః పంచగవ్య మిదం మహత్ ।
జ్వరాపస్మారజఠర భగందరహరం పరమ్ ॥ 23.
శోఫార్శఃకామలాపాండు గుల్మకాసగ్రహాపహామ్ । 23½.

తా॥ దశమూలములు, త్రిఫలములు, పసుపు మ్రానిపసుపు, కొడిసెపట్ట, ఏడాకులపొన్న, ఉత్తరేణి, నీలిచెట్టు, కటుకరోహిణి, రేల, పుష్కరమూలము, జటామాంసి, బ్రహ్మమేడివేర్లు, రేఁగటిదూలగొవిల, వీనినిదినుసుకు (2) పలములచొప్పున గ్రహించి ద్రోణప్రమాణ ముదకములోవైచి (4) వ భాగము మిగులునటుల కషాయముకాచి అందులో గంటుభారంగి, చిరుబొద్ది, కందులు, తెగడ, నల్లతెగడ, త్రికటుకములు, కామంచిగడ్డి, చాగ, చిప్పగడ్డి, నేలవేము, కరక్కాయలు, సుగంధిపాల, నల్లసుగంధిపాల, చిత్రమూలము, మదయంతి, (అనఁగా మల్లె), నీరుప్రబ్బలి, వీనిని దినుసుకు కర్షప్రమాణముచొప్పునగ్రహించి కల్కముచేసి కలిపి ఆవునెయ్యి గోమయరసము, ఆవుపాలు, ఆవు పెరుగు, గోమూత్రము వీనిని దినుసుకు (1) ప్రస్థముచొప్పునచేర్చి ఘృతపాకవిధి ప్రకారముపక్వముచేసిన నది మహాపంచగవ్యఘృతమనఁబడును. జ్వరము, అపస్మారము, ఉదరరోగము, భగందరము, శోఫ, అర్శస్సు, కామిల, పాండురోగము, గుల్మము, కాసము, గ్రహబాధ వీనిని విశేషముగ పోకడుమను.

అపస్మారరోగమునకు బ్రాహ్మ్యాదిఘృతము.

శ్లో॥ బ్రాహ్మీరసవచాకుష్ఠ శంఖపుష్పీశృతం ఘృతమ్ ॥ 24.

పురాణం మేధ్య మున్మాదాలక్ష్మ్యపస్మారపాప్మజిత్ । 24½.

తా॥ ప్రాతదియైన ఆవునేతిలో మండూకబ్రహ్మిరసము, వస, చెంగల్వకోష్టు, శంఖపుష్పి వీనినిచేర్చి విధిప్రకారము పక్వముచేసి యిప్పించిన ఉన్మాదరోగము, అపస్మారరోగము, అలక్ష్మి, యివితొలఁగును, ధారణాశక్తిగలుగును.

అపస్మారమునకు జీవనీయఘృతము.

శ్లో॥ తైలప్రస్థం ఘృతప్రస్థం జీవనీయైః పలోన్మితైః ॥ 25.
క్షీరద్రోణే పచే త్సిద్ధ మపస్మారవిమోక్షణమ్ । 25½.

తా॥ నువ్వులమానె (1) ప్రస్థము, ఆవునెయ్యి (1) ప్రస్థము, జీవనీయగణ ద్రవ్య చూర్ణము దినుసుకు (1) పలము వీనిని ద్రోణప్రమాణముగల ఆవుపాలలో చేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసియిప్పించిన అపస్మారరోగముహరించును.

అపస్మారమునకు కాశ్మర్యఘృతము.

శ్లో॥ కంసేక్షీ రేక్షురసయోః కాశ్మర్యేఽష్టగుణే రసే ॥ 26.
కార్షికై ర్జీవనీయై శ్చ సర్పిః ప్రస్థం విపాచయేత్ ।
వాతపిత్తోద్భవం క్షిప్ర మపస్మారం నిహంతి తత్ ॥ 27.

తా॥ చెరుకురసము (1) ఆఢకము, ఆవుపాలు (1) ఆఢకము, నేలగుమ్మడు రసము (8) ప్రస్థములు, ఆవునెయ్యి (1) ప్రస్థము ఇటులనీద్రవ్యములనొకటిగచేర్చి అందులో జీవనీయగణద్రవ్యములను దినుసుకు కర్షప్రమాణముచొప్పున గ్రహించి కల్కముచేసికలిపి ఘృతపాకవిధిగ పక్వముచేసి పానముచేయించిన వాతపిత్తమువలన జనించిన అపస్మారరోగ మతిశీఘ్రముగ హరించును.

అపస్మారహరక్షీరము.

శ్లో॥ తద్వత్కాశవిదారీక్షుకుశక్వాథశృతం పయః । 27½.

తా॥ కాశగడ్డి, నేలగుమ్మడుగడ్డ, చెఱకు, కుశగడ్డి వీనిని సమభాగములుగ నుదకములోవైచి పాదావశేషముగ కాషాయముకాచి వడియగట్టి అందులో ఆవుపాలుచేర్చి చక్కఁగకాచి పానముచేయించిన అపస్మారరోగము హరించును.

అపస్మారమునకు కూశ్మాండఘృతము.

శ్లో॥ కూశ్మాండస్వరసే సర్పి రష్టాదశగుణే శృతమ్ ॥ 28.
యష్టికల్కం మపస్మారహరం ధీవాక్స్వరప్రదమ్ । 28½.

తా॥ గుమ్మడురసము (8) ప్రస్థములు, ఆవునెయ్యి (1) ప్రస్థము ఇటుల నీరెండుద్రవ్యముల నొకటిగచేర్చి అందులో యష్టిమధుక కల్కమునుకలిపి విధి ప్రకారము పక్వముచేసి యిప్పించిన అపస్మారరోగము శీఘ్రముగ హరించుటయే గాక ప్రశస్తమయిన బుద్ధి, వాక్కు, సర్వమును కలుగును.

అపస్మారమునకు నస్యము.

శ్లో॥ కపిలానాం గవాం పిత్తం నావనం పరమం హితమ్ ॥ 29.
శ్వసృగాలబిడాలానాం సింహాదీనాం చ పూజితమ్ । 29½.

తా॥ కపిలవర్ణముగల ఆవుయొక్క పిత్తమునస్యసముచేయించిన అపస్మార రోగికి మిగుల హితముకలుగును. మఱియు కుక్క నక్క పిల్లి సింహము వీనిపిత్తములు అపస్మారరోగులకు నస్యకర్మయందు కడుశ్రేష్ఠము.

అపస్మారమునకు నస్యాభ్యంగతైలము.

శ్లో॥ గోధానకులనాగానాం వృషభర్షిగవామపి ॥ 30.
పిత్తేషు సాధితం తైలం నస్యేఽభ్యంగే చ శస్యతే । 30½.

తా॥ అపస్మారరోగులకు ఉడుము, ముంగిస, సర్పము, యెద్దు, ఆవు, ఎలుగు మంటి, వీనిపిత్తములను నువ్వులనూనెలోవైచికాచి నస్యాభ్యంగములయందు ప్రయోగించవలయును.

అపస్మారమునకు త్రిఫలాదితైలము.

శ్లో॥ త్రిఫలావ్యోషపీతద్రుయవక్షారఫణిజ్జకైః ॥ 31.
శ్యామాపామార్గకారంజబీజైస్తైలం విపాచితమ్ ।
బస్తమూత్రే హితం నస్యం చూర్ణంవా ధ్మాపయేద్భిషక్ ॥

తా॥ నువ్వులనూనె (1) భాగము, గొఱ్ఱెమూత్రము (4) భాగములు వీనిని ఒకటిగాకలిపి అందులో వల్లసుగంధిపాల, ఉత్తరేణి, క్రానుగవిత్తులు, త్రిఫలములు, త్రికటుకములు, దేవదారు, యవక్షారము, మరువము వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి కలిపి తైలపాకవిధానంబున పక్వముచేసి అపస్మారరోగికి నస్యము చేయించినను లేక పై త్రిఫలాదిద్రవ్యచూర్ణమును గొట్టములోనుంచి ఉన్మాదపస్మార రోగులయొక్క నాసికాద్వారములయందు ప్రధమనముచేసినను హితముకలుగును.

అపస్మారహరధూమము.

శ్లో॥ నకులోలూకమార్జార గృధ్రకీటాహికాకజైః ।
తుండైః పక్షైః పురీషైశ్చ ధూమమస్య ప్రయోజయేత్ ॥

తా॥ ముంగిస, గుడ్లగూబ, పిల్లి వీనిమలములు, గుడ్లగూబ, గద్ద, కాకి వీని ముక్కులు, ప్రక్కలు, పాముకూసము వీనిని గ్రహించి అపస్మారరోగికి ధూపము వేసిన హితముకలుగును.

అపస్మారహర లశునాది ప్రయోగము.

శ్లో॥ శీలయే త్తైలలశునం పయసా వా శతావరీమ్ ।
బ్రాహ్మీరసం కుష్ఠరసం వచాం వా మధుసంయుతామ్ ॥ 34.

తా॥ నువ్వులనూనెగాని, వెల్లుల్లిగాని, ఆవుపాలతోడ పిల్లిపీచరనుగాని, తేనెతో మండూకబ్రహ్మీరసమునుగాని, చెంగల్వకోష్టురసమునుగాని, వసనుగాని ప్రతిదిన మపస్మారరోగికి ఇప్పించుచుండవలయును.

అపస్మారరోగమునందు రసాయనప్రయోగము.

శ్లో॥ సమం క్రుద్ధై రపస్మారో దోషై శ్శారీరమానసైః ।
య జ్జాయతే యత శ్చైష మహామర్మసమాశ్రయః ॥ 35.
తస్మా ద్రసాయనై రేనం దుశ్చికిత్స్య ముపాచరేత్ ।
తదార్తం చాగ్నితోయాదే శ్విషమా త్పాలయే త్సదా ॥ 36.

తా॥ అపస్మారరోగము ఏకకాలంబున ప్రకోపించిన శారీరమానసదోషంబులవలన జనించినదగుటంజేసియు గొప్పమర్మముగుహృదయము నాశ్రయించి యుండుటంజేసియు అది మిగుల కష్టసాధ్యమైనదిగనుండును; కావున నాయపస్మారరోగమును రసాయనములచేత చికిత్సింపవలయును. మఱియు నారోగముగలవానిని నిప్పు నీళ్ళు మొదలగువానివలన ముప్పుకలుగనీయక జాగరూకతతోడసదా రక్షింపుచుండవలయును.

అపస్మారరోగవిముక్తుని కుత్సాహపరికల్పనము.

శ్లో॥ ముక్తం మనోవికారేణ త్వ మిత్థం కృతవా నితి ।
న బ్రూయా ద్విషయై రిష్టైః క్లిష్టం చేతో ఽస్య బృంహయేత్ ॥

తా॥ పైనవచించిన చికిత్సాదులచే నపస్మారరోగముశమించి మనోవికార రహితుఁడుగనుండు నారోగితోడ నీవు పూర్వము నిందనీయకృత్యంబులను జేసినావని చెప్పక ప్రియముగను మనోహరంబుగనునుండు విషయంబులంజెప్పి వానిమనస్సున కుత్సాహమును కలుగజేయవలయును.

సప్తమాధ్యాయము - ముగిసెను.

శ్రీ ర స్తు.

# అష్టమాధ్యాయము.

---

హృదయమనెడి మహామర్మస్థానమును జేరి ప్రకోపించి యుండు వాతాదిదోషములచే అపస్మారరోగము కలిగెడివిధం బున శిరమనెడి మహామర్మస్థానమును జేరి ప్రకోపించియుండు వాతాదిదోషములచే ఊర్ధ్వాంగరోగములు (అనఁగా మెడ కొంకులకు పైభాగమున కలుగురోగములు) జనించుచున్న యవి. కావున అపస్మారప్రతిషేధాధ్యాయ నిరూపణానంతర మూర్ధ్వాంగరోగములకు చికిత్సాదులను వచింపుట కుపక్ర మించి వానిలో ప్రధానమైన నేత్రరోగములకు తొలుత చికిత్సలనుం జెప్పుటకై వర్త్మరోగవిజ్ఞానీయాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

వర్త్మరోగవిజ్ఞానీయాధ్యాయ ప్రారంభము.

సూ॥ అథాతో వర్త్మరోగవిజ్ఞానీయ మధ్యాయం వ్యాఖ్యాస్యామః।
ఇతిహస్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ అపస్మారప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము వర్త్మరోగములను దెలియుపరచునట్టి వర్త్మరోగవిజ్ఞానీయమను నీయధ్యాయమును వివరించెదము. (వర్త్మ రోగమనఁగా కంటిరెప్పలయందు జనించురోగములు.)

రెప్పలయందుజనించురోగములవిధము.

శ్లో॥ సర్వరోగనిదానోక్తై రహితైః కుపితా మలాః ।
అచక్షుష్యై ర్విశేషేణ ప్రాయః పిత్తానుసారిణః ॥ 1.
సిరాభి రూర్ధ్వం ప్రసృతాః నేత్రావయవ మాశ్రితాః ।
వర్త్మసంధిం సితం కృష్ణం దృష్టిం వా సర్వ మక్షివా ॥ 2.
రోగాన్ కుర్యుః

తా॥ సూత్రస్థానాంతర్గత సర్వరోగనిదానాధ్యాయంబున వివరింపఁబడినదియు నేత్రములకు మిక్కిలి అహితకరమైనదియునైన ఆహారవిహారాదులచే వాతాదిదోషములు ప్రకోపించి తఱచుగ పిత్తముతోఁగూడి సిరామార్గమూలంబున మనుజునిమెడ కొంకులకుపైభాగమునవ్యాపించి నేత్రములయొక్క అవయవములగువర్త్మను (అనఁగా రెప్పను) గాని, సంధినిగాని, తెల్లగుడ్డునుగాని, నల్లగుడ్డునుగాని, దృష్టినిగాని, లేక కండ్లంతటగాని, యాశ్రయించి రోగములను కలుగజేయును.

## కృచ్ఛ్రోన్మీలరోగము.

శ్లో॥ చల స్తత్ర ప్రాప్య వర్త్మాశ్రయాః స్సిరాః ।
సుప్తోత్థితస్య కురుతే వర్త్మ స్తంభం సవేదనమ్ ॥ 3.
పాంసుపూర్ణాభనేత్రత్వం కృచ్ఛ్రోన్మీలన మశ్రు చ ।
విమర్దనా త్సాచ్ఛ శమః కృచ్ఛ్రోన్మీలం వదంతి తమ్ ॥ 4.

తా॥ ప్రకోపించినవాతము కంటిరెప్పలకాధారముగనుండు సిరలనుజేరి నిద్రించిలేచిన వానికి శూల, వర్త్మస్తంభము, (అనఁగా రెప్పలు స్తబ్ధముగనగుట) నేత్రములయందు దుమ్ముకప్పియుండునటులుండుట, కండ్లను కడుకష్టముచే తెరచుట, నయనంబులయందు నీరుకారుట మొదలగునుపద్రవములను కలుగంజేయును. నేత్రములను నలుపుటవలన నొప్పిశమించును. దీని కృచ్ఛ్రోన్మీలన నేత్రరోగమని ఋషులు వచింపుదురు.

## నిమేషరోగము.

శ్లో॥ చాలయ న్వర్త్మనీ వాయు ర్నిమేషోన్మేషణం ముహుః । 4½.
కరో త్యరుఙ్నిమేషోఽసౌ

తా॥ వాతము ప్రకోపించి కంటిరెప్పలను కదలించుచు నొప్పిలేకనే తెరచుట మూయుట అనుకృత్యములను పలుమారుచేయుచుండును. దీనికి నిమేషరోగమని పేరు గలదు.

## వాతహతరోగము.

శ్లో॥ వర్త్మ య త్తు నిమీల్యతే ॥ 5.
విముక్తసంధి నిశ్చేష్టం హీనం వాతహతం హి తత్ । 5½.

తా॥ ప్రకోపించినవాతము రెప్పలను సంధిలోనుండి జారినదిగను చలనము లేకుండునదిగను జేసి మరల రెప్పలను మూయనటులంజేయును. దీనిని ఋషులు వాతహతరోగమని వచింపుచున్నారు.

### కుంభిరోగము.

శ్లో॥ కృష్ణాః పిత్తేన బహ్వ్యోఽంతర్వర్త్మ కుంభీకబీజవత్ ॥ 6.
ఆధ్మాయంతే పునర్భిన్నాః పిటికాః కుంభిసంజ్ఞితాః । 6½.

తా॥ పిత్తముచే నల్లగ కుంభీకవిత్తులతో (అనఁగా సురపొన్నవిత్తులతో) తుల్యముగనుండు అనేకపిటికలు రెప్పలోపలజనించును. వానిని భేదించిన మరలనవి యుబ్బుచుండును. దీనికి కుంభియని పేరుగలదు.

### పిత్తోత్క్లిష్టరోగము.

శ్లో॥ సదాహక్లేదనిస్తోదం రక్తాభం స్పర్శనాక్షమమ్ ॥ 7.
పిత్తేన జాయతే వర్త్మ పిత్తోత్క్లిష్ట ముశంతి తమ్ । 7½.

తా॥ పిత్తముచే కంటిరెప్ప మంట పోట్లు వీనితోఁగూడినదిగను, ఎఱ్ఱగను, తాఁకిన మిక్కిలి యుపద్రవముజేయునదిగనునుండును. దీనిని పిత్తోత్క్లిష్టమను నేత్రరోగమని వచించెదరు.

### పక్ష్మశాతరోగము.

శ్లో॥ కరోతి కండూం దాహం చ పిత్తం పక్ష్మాంత మాస్థితమ్ ॥ 8.
పక్ష్మణాం శాతనం చాను పక్ష్మశాతం వదంతి తమ్ । 8½.

తా॥ పిత్తముప్రకోపమునుజెంది రెప్పవెంట్రుకలమధ్యభాగమునంజేరి దురదను మంటను కలుగజేయుచు రెప్పవెంట్రుకల నూడునటులజేయును. దీనిని పక్ష్మశాతరోగమనియెదరు.

### పోథకీరోగము.

శ్లో॥ పోథక్యః పుటికాః శ్వేతా స్సర్షపాభా ఘనాః కఫాత్ ॥ 9.
శోఫోపదేహహృత్కండూపిచ్ఛిలాశ్రుసమన్వితాః । 9½.

తా॥ కఫమువలన రెప్పలలోపల తెల్లగ ఆవగింజంత పరిమాణముకలదిగ గట్టిగ వాపు శూల దురద జిగటగనుండు కంటినీరు వీనితోగూడినవిగనుండు పిటికలు జనించును. దీనిని పోథకీయనియెదరు.

### కఫోత్క్లిష్టరోగము.

శ్లో॥ కఫోత్క్లిష్టం భవేద్వర్త్మ స్తంభక్లేదోపదేహవత్ ॥ 10.

తా॥ కఫమువలన రెప్పలు స్తబ్ధముగ నీరుకారునవిగ నొప్పితోఁగూడినవిగ నగును. దీనికి కఫోత్క్లిష్టమని పేరు.

### లగణరోగము.

శ్లో॥ గ్రంథిః పాండురరుక్పాకః కండూమాన్ కఠినః కఫాత్ ।
కోలమాత్ర స్స లగణః కించిదల్ప స్తతోఽపివా ॥ 11.

తా॥ రెప్పలయందు తెలుపువర్ణముగలదియు, శూల పాకము ఇవి లేనిదియు, దురదతోఁగూడినదియు, కఠినస్పర్శముగలదియు, రేఁగుగింజంత లేక కొంచెము తక్కువగ ప్రమాణముగలదియునైన గ్రంథి కఫమువలన జనించును. ఇది లగణమని చెప్పఁబడును.

### ఉత్సంగరోగము.

శ్లో॥ రక్తా రక్తేన పిటికా స్తత్తుల్యపిటికాచితాః । 11½.
ఉత్సంగాఖ్యాః

తా॥ రక్తదోషముచే ఎఱుపువర్ణముగలదియు అనేకపిటికలతోఁగూడినదియు నైన పిటికలు రెప్పపైభాగమునందుజనించును. దీనికి ఉత్సంగమని పేరుగలది.

### ఉత్క్లిష్టరోగము.

శ్లో॥ తథోత్క్లిష్టం రాజిమ త్స్పర్శనాక్షమమ్ ॥ 12.

తా॥ రెప్పలయందు రక్తదోషముచే రేఖలతోఁగూడినదియు, తాఁకిన నొప్పిగలదియునైన పిటికలుజనించును. ఇది ఉత్క్లిష్టమనఁబడును.

### వర్త్మార్శోరోగము.

శ్లో॥ అర్శోధిమాంసం వర్త్మాంతః స్తబ్ధం స్నిగ్ధం సదాహరుక్ ।
రక్తం రక్తేన తత్స్రావి ఛిన్నం ఛిన్నం చ వర్ధతే ॥ 13.

తా॥ రక్తదోషముచే కంటిరెప్పలలోపల మధ్యభాగమున అధికమాంసము జనించును. ఇది యెఱ్ఱగను స్తబ్ధముగను మంట శూల వీనితోఁగూడినదిగను రక్తస్రావముకలదిగను నగును. దీనిని ఛేదించిన మరల వృద్ధిజెందుచుండును. దీనికి వర్త్మార్శస్సు అనిపేరు.

### అంజనరోగము.

శ్లో॥ మధ్యే వా వర్త్మనోఽంతే వా కండూషా రుగ్వతీ స్థిరా ।
ముద్గమాత్రాసృజాతామ్రా పిటికాంజననామికా ॥ 14.

తా॥ రక్తదోషముచే కంటిరెప్పలమధ్యలోఁగాని కొసలయందుఁగాని దురద, మంట, శూలయుగలదియు, కఠినస్పర్శముగలదియు, పెసలగింజంత ప్రమాణముగలదియు. ఎఱ్ఱగనుండునదియునైనపిటిక జనించును. దీనికి అంజనమని పేరుగలదు.

## బిసవర్త్మరోగము.

శ్లో॥ దోషైర్వర్త్మబహిశ్శూనం యదంతస్సూక్ష్మఖాచితమ్ ।
సస్రావ మంతరుదకం బిసాభం బిసవర్త్మతత్ ॥ 15.

తా॥ వాతాదిదోషములచే కంటిరెప్పలు పైభాగమున నుబ్బినదిగను సూక్ష్మమైనద్వారములతోఁగూడినదిగను రక్తస్రావముగలదిగను కంటియందునీరుకమ్ముకొనియుండునదిగను నగును. దీనికి బిసవర్త్మమను పేరుగలదు.

## ఉత్క్లిష్టవర్త్మరోగము.

శ్లో॥ యద్వర్త్మోత్క్లిష్ట ముత్క్లిష్ట మకసా న్మానతా మియాత్ ।
రక్తదోషత్రయోత్క్లేశా ద్వదం త్యుత్క్లిష్టవర్త్మ తత్ ॥ 16.

తా॥ రక్తదోషము వాతాదిప్రకోపము వీనివలన కంటిరెప్పలు దుష్టమైకారణము లేకనే యెండిపోవును. ఇది ఉత్క్లిష్టవర్త్మయనఁబడును.

## శ్యావవర్త్మరోగము.

శ్లో॥ శ్యావవర్త్మమలై స్సాస్రై శ్శ్యావం రుక్క్లేదశోఫవత్ । 16½.

తా॥ రక్తదోషము వాతాదిదోషత్రయము వీనివలనకంటిరెప్పలు నలుపువర్ణముగలదిగను, శూల ఉదక స్రావము వాపు వీనితోఁగూడినదిగనునగును, దీనికి శ్యావవర్త్మయని పేరుగలదు.

## క్లిష్టవర్త్మరోగము.

శ్లో॥ క్లిష్టాఖ్యవర్త్మని క్లిష్టే కండూశ్వయథురాగిణీ ॥ 17.

తా॥ కంటిరెప్పలు ఒకటితోనొకటి యంటుకొని దురద వాపు ఎరుపువర్ణము వీనితోఁగూడినదిగనగును. దీనికి క్లిష్టవర్త్మయని పేరుగలదు.

## సికతావర్త్మరోగము.

శ్లో॥ వర్త్మనోఽంతఃఖరా రూక్షాః పిటికా స్సికతోపమా । 17½.
సికతావర్త్మ

తా॥ కంటిరెప్పలలో మధ్యప్రదేశమున నిసుకంతప్రమాణముగలవియు, కఠినస్పర్శముతోఁగూడినవియు, రూక్షగనుండువవియునైన పిటికలు జనించును. ఇది సికతావర్త్మయనఁబడును.

## కర్దమవర్త్మరోగము.

శ్లో॥ కృష్ణం తు కర్దమం కర్దమోపమ్ ॥ 18.

తా॥ కంటిరెప్పబురదవలె నల్లగనుండిన కర్దమవర్త్మ మనఁబడును.

బహుళరోగము.

శ్లో॥ బహుళం బహుళై ర్మాంసై స్సవర్ణై శ్చీయతే సమైః । 18½.

తా॥ రెప్పలకుపైన రెప్పలతో సమానవర్ణముగల మాంసము మిక్కుటముగ వృద్ధిజెందుచుండును. దీనికి బహుళమని పేరుగలది.

కుకూణక రోగము.

శ్లో॥ కుకూణక శ్శిశోరేవ దంతోత్పత్తినిమిత్తజః । 19.
స్యాత్తేన శిశు రుచ్ఛూనతామ్రాక్షో వీక్షణాక్షమః ॥
సవర్త్మశూలపైచ్ఛిల్యకర్ణనాసాక్షిమర్దనః ॥ 20.

తా॥ కుకూణకమను వర్త్మరోగముగలదు. ఇది శిశువులకుమాత్రము దంతోత్పత్తికాలమున జనించును, ఈ రోగముచే శిశువునకు నేత్రములయందెలుపువర్ణము, వాపు, చూచుటకు శక్తిలేకుండుట, రెప్పలయందునొప్పి, చెవులు, ముక్కు, నేత్రములు వీనియందు పోట్లు నీయుపద్రవములు కలుగును.

పక్ష్మోపరోధరోగము.

శ్లో॥ పక్ష్మోపరోధే సంకోచో వర్త్మనాం జాయతే తథా ।
ఖరతాంతర్ముఖత్వం చ లోమ్నామన్యాని వా పునః ॥ 21.
కంటకైరివ తీక్ష్ణాగ్రై ర్ఘృష్టం తై రక్షిసూయతే ।
ఉష్యతే చానిలాదిద్విడల్పాహశ్శాంతి రుద్ధృతైః ॥ 22.

తా॥ పక్ష్మోపరోధమను వర్త్మరోగముగలదు. దీనియందు కంటిరెప్పలు సంకోచమునుజెంగును. రెప్పవెంట్రుకలు కఠినముగ గ్రుడ్డుకభిముఖముగ నుండును. లేక వేరే రెప్పవెంట్రుకలు జనించును. రోగస్వభావమువలన ముండ్లవలె వాడుములతోఁ గూడియుండు నావెంట్రుకలు కండ్లను పొడుచును. దానిచేత కంటియందు విశేషముగ మంట, గాలి, యొండ, నిప్పు, వీనినిసహించలేకుండుట యిట్టి యుపద్రవములు జనించును. ఆ వెంట్రుకలను పెరికివేసిన కొన్నిదినములలో నారోగము శమించును.

అలజీరోగము.

శ్లో॥ కనీనికేబహిర్వర్త్మ కఠినో గ్రంథి రున్నతః ।
తామ్రః పక్వోఽస్రపూయస్రుదళజ్యాధ్మాయతే ముహుః ॥

తా॥ కంటిరెప్పల వెలుపటిభాగమునందు కఠినముగను ఉన్నతముగను ఎఱ్ఱగను పాకమును జెందినదిగను రక్తము చీము వీనిని స్రవించునదిగనునుండు గ్రంథిజనించును. దీనికి అలజియని పేరుగలదు. ఈ గ్రంథియందు పలుమారు చీము రక్తము స్రవింపుచు మఱల ఉబ్బుచునుండును

## అర్బుదరోగము.

శ్లో॥ వర్త్మాన్తర్మాంసపిండాభ శ్శ్వయథు ర్గ్రథితోఽరుజః ।
సాపైత్రి స్స్యా దర్బుదో దోషై ర్విషమో బాహ్యత శ్చలః ॥

తా॥ రక్తదోషముతోఁగూడియుండు వాతాదిత్రిదోషములచే కంటిరెప్పలకు లోభాగముననుంటగను నొప్పిలేనిదిగను వెలుపల చలించునదిగను, మాంసపిండమువంటి యాకారముగలదిగను విషమముగనునుండు వాపు జనించును. దీనికి అర్బుదమను పేరుగలదు.

## రెప్పలయందు జనించు రోగసంఖ్య.

శ్లో॥ చతుర్వింశతి రిత్యేతే వ్యాధయో వర్త్మసంశ్రయాః ॥ 24½.

తా॥ ఇటుల (24) రోగములు కంటిరెప్పలయందు జనించును.

## వర్త్మరోగసాధ్యాసాధ్యములు.

శ్లో॥ అద్యోఽత్ర భైషజై స్సాధ్యో ద్వౌ తతోఽర్శశ్చ వర్జయేత్ ॥
పక్ష్మోపరోధో యాప్య స్స్యా చ్ఛేషాన్ శస్త్రేణ సాధయేత్ ।

తా॥ పైనచెప్పిన (24) వర్త్మరోగములలో కృచ్ఛ్రోన్మీలనమను పేరుగల మొదటిరోగమును ఔషధములచే చికిత్సింపవలయును. నిమేషము, వాతహతము, అర్శస్సు ఇవి అసాధ్యంబగుటవలన చికిత్సయందు వర్జించతగినవి. పక్ష్మోపరోధము రోగము యాప్యముగనుండును. తక్కిన (19) వర్త్మరోగములను శస్త్రముచేచికిత్సింపవలయును.

## వర్త్మరోగములయందు శస్త్రచికిత్సాక్రమము.

శ్లో॥ కుట్టయే త్పక్ష్మసదనం భింద్యా త్తేష్వపి చార్బుదమ్ ॥ 26.
బింద్యా ల్లగణకుంభీకాబిసోత్సంగాన్ జనాలజీః ।
పోథకీశ్యావసికతా శ్లిష్టోత్క్లిష్టచతుష్టయమ్ ॥ 27.
సకర్దమం సబహుళం విలిఖే త్సకుకూణకమ్ ॥ 27½.

తా॥ శస్త్రముచే చికిత్సింపతగిన (19) వర్త్మరోగములలో పక్ష్మసదనమను రోగమును సూచీకూర్చమును శస్త్రముచే పొడవవలయును. అర్బుదరోగమును వృద్ధి

పత్రాదిశస్త్రముచే ఛేదింపవలయును. లగణము కుంభీకము బిసము ఉత్సంగము అంజనము అలజి ఈ రోగములను వ్రీహిముఖమను శస్త్రముచే భేదింపవలయును. పోధకీ, శ్యావము, సికతా, క్లిష్టము, పిత్తోత్క్లిష్టము, కఫోత్క్లిష్టము, రక్తోత్క్లిష్టము, ఉత్క్లిష్టవర్త్మ, కర్దమము, బహుళము, కుకూణకము వీనిని శస్త్రముచే గీచవలయును.

అష్టమాధ్యాయము - ముగిసెను.

శ్రీ ర స్తు.

# నవమాధ్యాయము.

వర్త్మరోగవిజ్ఞానీయాధ్యాయ నిరూపణానంతరము పై
రోగములకు చికిత్సలను తెలియపరచుటకై వర్త్మరోగ
ప్రతిషేధాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## వర్త్మరోగప్రతిషేధాధ్యాయప్రారంభము.

సూ॥ అథాతో వర్త్మరోగప్రతిషేధం వ్యాఖ్యాస్యామః ।
ఇతిహాస్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ వర్త్మరోగ విజ్ఞానీయాధ్యాయ నిరూపణానంతరము కంటిరెప్పల యందుఁ బుట్టు రోగములకు చికిత్సలను వివరించునట్టి వర్త్మరోగ ప్రతిషేధమను నీయధ్యాయమును వివరించెదము.

### కృచ్ఛ్రోన్మీలనేత్రరోగచికిత్స.

శ్లో॥ కృచ్ఛ్రోన్మీలే పురాణాజ్యం ద్రాక్షకల్కాంబుసాధితమ్ ।
ససితం యోజయే త్స్నిగ్ధం నస్యధూమాంజనాది చ ॥ 1.

తా॥ కృచ్ఛ్రోన్మీలమను వర్త్మరోగమునందు ద్రాక్షపండు కల్కకషాయములలో ప్రాఁతనేతిని కలిపి ఘృతపాకవిధిగ పక్వము చేసి అందులో నేతికి సమభాగముగ పంచదారను చేర్చి ప్రయోగించుటయేగాక స్నిగ్ధమైన నస్యధూమ అంజనాదులను ప్రయోగించవలయును.

### కుంభీకావర్త్మరోగచికిత్స.

శ్లో॥ కుంభీకావర్త్మ లిఖితం సైంధవ ప్రతిసారితమ్ ।
యష్టీధాత్రీపటోలానాం క్వాథేన పరిషేచయేత్ ॥ 2.

తా॥ కుంభీకా వర్త్మరోగమును వృద్ధిపత్రమను శస్త్రముచే గీచవలయును. గీచినస్థలమునందు సైంధవలవణచూర్ణముచే ప్రతిసారణము చేసి యష్టిమధుకము, ఉసిరిక, పొట్ల వీనిని సమభాగములుగ చేర్చి కాచబడిన కషాయముచే సేచనము చేయించవలయును.

## వర్త్మరోగమునకు శస్త్రలేఖన క్రమము.

శ్లో॥ నివాతేఽధిష్ఠితస్యాప్తైః శుద్ధస్యోత్తానశాయినః ।
బహిః కోష్ణాంబుతప్తేన స్వేదితం వర్త్మ వాససా ॥ 3.
నిర్భుజ్య వస్త్రాంతరితం వామాంగుష్ఠాంగుళీధృతమ్ ।
న స్రంసతే చలతి వా వర్త్మైవం సర్వతస్తతః ॥ 4.
మండలాగ్రేణ తత్తిర్యక్ కృత్వా శస్త్రపదాంకితమ్ ।
లిఖేత్తేనైవ పత్రైర్వా శాకశేఫాలిజాదిభిః ॥ 5.
ఫేనేన తోయరాశేర్వా పిచునా ప్రమృజన్నసృక్ ।
స్థితే రక్తే సులిఖితం సక్షౌద్రైః ప్రతిసారయేత్ ॥ 6.
యథాస్వముక్తైరను చ ప్రక్షాళ్యోష్ణేన వారిణా ।
ఘృతేనాసిక్తమభ్యక్తం బధ్నీయాన్మధుసర్పిషా ॥ 7.
ఊర్ధ్వాధః కర్ణయోర్దత్వా పిండీం చ యవసక్తుభిః ।
ద్వితీయేఽహని ముక్తస్య పరిషేకం యథాయథమ్ ॥ 8.
కుర్యాచ్చతుర్థే నస్యాదీన్ ముంచేదేవాహ్ని పంచమే । $8\frac{1}{2}$.

తా॥ వర్త్మరోగముగలవానికి వమనవిరేచనాది కర్మలనుచేయించి గాలిలేని ప్రదేశములో వెల్లకిలపరుండబెట్టి ఆప్తులచే నిటు అటు కదలనియ్యక పట్టుకొను నటులొనరించి సుఖోష్ణమైనయుదకములో తడిపిన వస్త్రముచే కంటిరెప్పలకుపైన స్వేద కర్మముచేయించవలయును. పిదప కంటిరెప్పకదలక యెడమబొటనవ్రేలిచే పట్టుకొని మండలాగ్రమను శస్త్రముచేగాని శాకపత్రమను శస్త్రముచేగాని శేఫాలికపత్రమను శస్త్రముచేగాని సముద్రపునురుగుచేగాని అడ్డముగగీచి పత్తిచే రక్తమును తుడువ వలయును. గీచిన ప్రదేశములో రక్తము మరలస్రవింపకయుండిన లేఖనకర్మచక్కఁగ చేయఁబడినదని (అనఁగా గీయఁబడినదని) తెలిసికొని ఆయా రోగానుగుణముగ సైంధవాదిద్రవ్యములను తేనెలోకలిపి ప్రతిసారణముచేయించి పిదప సుఖోష్ణముగ నుండునుదకముచేకడిగి గీచినస్థలమునందు నేతినిపోసి, తేనె, నెయ్యి వీనినొకటిగచేర్చి పైనరాచి కర్ణములకు ఊర్ధ్వాధోభాగములయందు యవసక్తు పులయుంటలనునిచి వస్త్రముచేచక్కఁగకట్టవలయును. రెండవదినమున కట్టువిడిచి రెప్పలకుపైన నాయా రోగములకు చెప్పియుండు నౌషధములచే పరిషేకముచేయించి ముందువలె నాలవ దినమున నస్యాదులను ప్రయోగించవలయును. అయిదవదినమున కట్టును ఇప్పివేయ వలయును.

## సులిఖితవర్త్మ లక్షణము.

శ్లో॥ సమం నఖనిభం శోఫకండూఘర్షాద్యపీడితమ్ ॥ 9.
విద్యాత్సులిఖితం వర్త్మ లిఖే ద్భూయో విపర్యయే । 9½.

తా॥ రెప్పలు క్రిందపైవజారక సమముగను, గోళ్ళతోసదృశమైన యాకారములుకలవిగను, దురద, నొప్పి ఇవి లేకుండునవిగనునుండిన చక్కగ లేఖనకర్మ చేయఁబడినవని తెలిసికొనవలయును. పైనచెప్పినప్రకారము లేకుండినచో మఱల లేఖనకర్మను చేయవలయును.

## అతిలేఖనోపద్రవచికిత్సలు.

శ్లో॥ రుక్పక్ష్మవర్త్మ సదనం స్రంసనా దతిలేఖనాత్ ॥ 10.
స్నేహస్వేదాదిక స్తస్మి న్నిష్టో వాతహరః క్రమః । 10½.

తా॥ అతిలేఖనము (అనఁగా అధికముగగీచుట) వలన శూలగలుగుట, రెప్పవెంట్రుకలూడుట, రెప్పలు జారిపోవుట ఈ యుపద్రవములు కలుగును. దీనికి వాతహరములైన స్నేహస్వేదాది చికిత్సలను చేయవలయును.

## వర్త్మరోగమునవేత్రసేచనము.

శ్లో॥ అభ్యజ్య నవనీతేన శ్వేతరోధ్రం ప్రలేపయేత్ ॥ 11.
ఏరండమూలకల్కేన పుటపాకే పచే త్తతః ।
స్విన్నం ప్రక్షాళితం శుష్కం చూర్ణితం పోటలీకృతమ్ ॥ 12.
స్త్రీయాః క్షీరే ఛగల్యా వా మృదితం నేత్రసేచనమ్ । 12½.

తా॥ తెల్లలొద్దుగుపుష్పమునకు ఆవువెన్నను రాచి ఆముదపు వేళ్ళనునూరి పూసి పుటపాకమువేసి పక్వమైన పిదప దానినెత్తుకొని చక్కఁగకడిగి యెండించి చూర్ణముచేసి వస్త్రగాలితమొనర్చి యాచూర్ణమును శనుపాలలోఁగాని గొఱ్ఱెపాలలోఁగాని వైచి కలియఁబెట్టి నేత్రములకు సేచనము చేయవలయును.

## అతిలేఖనోపద్రవమునకు సేచనము.

శ్లో॥ శాలితండులకల్కేన లిప్తం తద్వ త్పరిష్కృతమ్ ॥ 13.
కుర్యా న్నేత్రేఽతిలిఖితే మృదితం దధిమస్తునా ।
కేవలేనాపి వా సేకం మస్తునా జాంగలాశినః ॥ 14.

తా॥ కంటిరెప్పలయందు లేఖనకర్మయధికముగ ప్రయోగించబడిన యెడల తెల్లలొద్దుగుపుష్పమునకు వెన్నచరిమి దానికి సంబాబియ్యమును చక్కఁగనూరిపూసి

పుటపాకముచేయించి పక్వమైన దానినెత్తి కడిగి యెండించి చూర్ణముచేసి వస్త్రగాలితమొనర్చి పెరుగుమీఁది మీఁగడలోకలిపి నేత్రములకు సేచనమును చేయవలయును లేక యానేత్రరోగికి జాంగలదేశజంతుమాంసమును భుజింపఁజేసి వానికంటికి పెరుగుమీఁది మీఁగడచే సేచనము చేయవలయును.

## వర్త్మపిటికాభేదనము.

శ్లో॥ పిటికాం వ్రీహివక్త్రేణ భిత్వా తు కఠినోన్నతామ్ ।
నిష్పీడయే దనువిధిః పరిశేష స్తు పూర్వవత్ ॥ 15.

తా॥ రెప్పలకుపైన కఠినముగనున్నతముగనునుండు పిటికను వ్రీహివక్త్రమను శస్త్రముచే భేదించి దానిలోనుండు కల్మషము వెలువెడలునట్లుపిసికి పూర్వము చెప్పియుండు ప్రకారము లేపనబంధప్రక్షాళన సేచనాదికర్మలను చేయించవలయును.

శ్లో॥ లేఖనే భేదనే చాయం క్రమ స్సర్వత్ర వర్త్మని । 15½.

తా॥ రెప్పలయందు లేఖన భేదనకర్మలం చేయునపుడు పైచెప్పిన క్రమముల ననుసరించవలయును.

## పిత్తోత్క్లిష్ట రక్తోత్క్లిష్ట వర్త్మరోగచికిత్స.

శ్లో॥ పిత్తాస్రోత్క్లిష్టయో స్స్వాదుస్కంధసిద్ధేన సర్పిషా ॥ 16.
సిరానిమాక్షు స్నిగ్ధస్య త్రివృచ్ఛ్రేష్ఠం విరేచనమ్ ।
లిఖితే స్రుతరక్తే చ వర్త్మనిక్షాళనం హితమ్ ॥ 17.
యష్టీకషాయ స్సేక స్తు క్షీరం చందనసాధితమ్ । 17½.

తా॥ పిత్తోత్క్లిష్టము, రక్తోత్క్లిష్టము అను వర్త్మరోగములయందు ఆరోగికి మధురగణద్రవ్యములతో పక్వము చేయఁబడిన ఘృతముచే స్నేహకర్మను చేయించి రెప్పలయందలి సిరను వేధించవలయును. తెగడ, త్రిఫలములు వీనిచే విరేచనమును చేయించవలయును. రెప్పలయందు లేఖనకర్మనుచేయించి రక్తముస్రవించినపిదప దానిని యష్టిమధుక కషాయముచే కడిగి చందనముతో చికాఁచఁబడిన యావుపాలచే సేచనమును చేయవలయును.

## పక్ష్మశాతనవర్త్మరోగచికిత్స.

శ్లో॥ పక్ష్మణాం సదనే సూచ్యా రోమకూపా న్వికుట్టయేత్ ॥ 18.
గ్రాహయే ద్వా జలౌకోభిః పయసేక్షురసేన వా ।
వమనం నావనం సర్పి శ్శృతం మధురశీతలైః ॥ 19.

తా॥ పక్ష్మశాతరోగమున రెప్పవెంట్రుకలూడిపడినచో రోమకూపములను నూదిచే పొడవవలయును లేక జలగలచే రక్తమునుపీల్చునటుల చేయవలయును లేక ఆవుపాలతోఁగాని చెఱకురసముతోఁగాని వమనము చేయించి మధురముగను శీతలముగనునుండు ద్రాక్షపండు మొదలగువానినిచేర్చి పక్వముచేయఁబడిన ఘృతముచే నస్యమునుప్రయోగించిన హితము కలుగును.

## పక్ష్మశాతరోగమునకంజనము.

శ్లో॥ సంచూర్ణ్య పుష్పకాసీసం భావయే త్సురసారసైః ।
తామ్రే దశాహం పరమం పక్ష్మపాతే తదంజనమ్ ॥ 20.

తా॥ పుష్పకాసీసమును చక్కఁగ చూర్ణముచేసి తామ్రపాత్రయందునిచి అందులో తులసిరసముబోసి (10) దినములు భావనచేసి దానిచే కంటికికాటుకవేసిన రెప్పవెంట్రుకలూడుట మానును. ఇది శ్రేష్ఠమైన అంజనము.

## పోథకీరోగచికిత్స.

శ్లో॥ పోథకీ ర్లిఖితా శ్శుంఠీసైంధవప్రతిసారితాః ।
ఉష్ణాంబుక్షాళితా స్సించే త్ఖదిరాఢకశిగ్రుభిః ॥ 21.
అప్సిద్ధై ర్ద్వినిశా శ్రేష్ఠా మధుకై ర్వా సమాక్షికైః ।

తా॥ పోథకియను వర్త్మరోగమును వృద్ధిపత్రము మొదలగు శస్త్రిములచే గీచి సొంటి, సైంధవలవణము వీనిని చూర్ణముచే ప్రతిసారణము చేయించి ఉష్ణోదకముచే కడిగి చండ్ర, కందులు, మునగ వీనిని ఉదకములోవైచి చక్కఁగ కాఁచి యాకషాయముచేఁగాని, పసుపు, మ్రానిపసుపు, త్రిఫలములు, యష్టిమధుకము వీనినుదకములోవైచి చక్కఁగ కాఁచి కొంచెము తేనెచేర్చి దానిచేఁగాని సేచనము చేయవలయును.

## కఫోత్క్లిష్టవర్త్మరోగచికిత్స.

శ్లో॥ కఫోత్క్లిష్టే విలిఖితే సక్షౌద్రైః ప్రతిసారణమ్ ॥ 22.
సూక్ష్మై స్సైంధవ కాసీసమనోహ్వాకణతార్క్ష్యజైః ।
వమనాంజననస్యాది సర్వం చ కఫజి ద్ధితమ్ ॥ 23.

తా॥ కఫోత్క్లిష్టమను వర్త్మరోగమును శస్త్రిముచే ఛేదించి సైంధవలవణము, కాసీసము, మణిశిల, పిప్పళ్లు, రసాంజనము వీనిని సన్నగ చూర్ణముచేసి అందుకొంచెము తేనెచేర్చి దానిచే ప్రతిసారణముచేసిన హితముకలుగును, కఫోత్క్లిష్టరోగమునకు కఫహరములైన వమనము, అంజనము, నస్యము మొదలగువానిని చేయవలయును.

లగణవర్త్మరోగచికిత్స.

శ్లో॥ కర్తవ్యం లగణేప్యేత దశాంతా వహ్నినా దహేత్ । 23½.

తా॥ కఫోత్క్లిష్టరోగమునకు చెప్పియుండునటుల లగణమను వర్త్మరోగమును చికిత్సింపవలయును. ఇటులచేసియు నారోగము శమింపక యుండిన దానిని అగ్నిచే కాల్చవలయును.

కుకూణకరోగచికిత్స.

శ్లో॥ కుకూణే ఖదిరశ్రేష్ఠా నింబపత్రైశ్శృతం ఘృతమ్ ॥ 24.
పీత్వా ధాత్రీవమేత్కృష్ణాయష్టీసర్షపసైంధవైః ।
అభయాపిప్పలీద్రాక్షాక్వాథేనైనాం విరేచయేత్ ॥ 25.

తా॥ శిశువులకు కుకూణకరోగముకలిగిన దాదికి చండ్ర, త్రిఫలములు, వేఁపాకు వీనిని ఆవునేతిలోవైచికాఁచి యిప్పించి పిదప పిప్పళ్ళు, యష్టిమధుకము, ఆవాలు, సైంధవలవణము వీనిచే వమనముచేయించి కరక్కాయలు, పిప్పళ్ళు, ద్రాక్ష వీనిని సమభాగములుగ వైచికాఁచిన కషాయముచే విరేచనము చేయించవలయును.

కుకూణకరోగమునందు ధాత్రీస్తనాలేపము.

శ్లో॥ ముస్తాద్విరజనీకృష్ణాకల్కేనాలేపయేత్ స్తనౌ ।
ధూపయేత్సర్షపైః సాజ్యైః

తా॥ కుకూణకరోగమునందు తుంగముస్తలు, పసుపు, మ్రానిపసుపు, పిప్పళ్ళు వీనిని నూరి దాదిస్తనములకు లేపనముచేయించి ఆవాలను నేతిలోతడిపి నిప్పులోవైచి స్తనములకు ధూపము వేయవలయును.

కుకూణకరోగమునందు దాదికి ముస్తాదికషాయపానము.

శ్లో॥ శుద్ధాం క్వాథం చ పాయయేత్ ॥ 26.
పటోలముస్తమద్వీకాగుడూచీత్రిఫలోద్భవమ్ । 26½.

తా॥ కుకూణకరోగమునందు వమనవిరేచనాదులచే శుద్ధముచేయఁబడిన శరీరము గల దాదికి పొట్ల, తుంగముస్తలు, ద్రాక్ష, తిప్పతీఁగె, త్రిఫలములు వీనికషాయమును పానముచేయించవలయును.

కుకూణకరోగమునందు శిశువునేత్రమునకు లేఖనకర్మ.

శ్లో॥ శిశోస్తు లిఖితం వర్త్మస్రుతాసృగ్వాంబుజన్మభిః ॥ 27.
ధాత్ర్యశ్మంతకజంబూత్థపత్రక్వాథేన సేచయేత్ । 27½.

తా॥ కుకూణకరోగమునందు శిశువుయొక్క రెప్పలను శస్త్రిముచే మెల్లగ గీరిగాని జలగలచే రక్తమోక్షణము చేయించిగాని, ఉసిరిక, అశ్మంతకవృక్షము, నేరేడు వీనియాకుల కషాయముచే సేచనముచేయవలయును.

శిశువులకు వమనావశ్యకత్వము.

శ్లో॥ ప్రాయః క్షీరఘృతాశిత్వా ద్బాలానాం శ్లేష్మజాగదాః ॥ 28.
తస్మాత్త్వమనమేవాగ్రే సర్వవ్యాధిషు పూజితమ్ । 28½.

తా॥ బాలురు పాలు నెయ్యి వీనిని విశేషముగ సదాభుజించుటవలన వారికి తఱచుగ కఫరోగములుకలుగును. కావున బాలురకుజనించు సర్వవ్యాధులయందును తొలుత వమనము చేయించుట మిక్కిలి ప్రశస్తము.

కుకూణకరోగమునందు బాలురకు వమనౌషధము.

శ్లో॥ సింధూత్థకృష్ణాపామార్గబీజాద్యస్తన్యమాక్షికమ్ ॥ 29.
చూర్ణో వచాయా స్పష్టో ద్రో మదనం మధుకాన్వితమ్ ।
క్షీరం క్షీరాన్న మన్నం చ భజతః క్రమశ శ్శిశోః ॥ 30.
వమనం సర్వరోగేషు విశేషేణ కుకూణకే ।
సప్తలారససిద్ధాద్యాం యోజ్యం చోభయశోధనమ్ ॥ 31.

తా॥ పాలుత్రాగుచుండు శిశువునకు సైంధవలవణము, పిప్పళ్ళు, ఉత్తరేణు విత్తులు వీనిచూర్ణములను నెయ్యి చనుబాలు తేనె వీనిలోకలిపి యిప్పించిన వమనమగును. పాలు, అన్నము వీనిని భుజింపుచుండు శిశువునకు వస చూర్ణమును తేనెలో కలిపి యిచ్చి వమనము చేయించవలయును. అన్నమునుమాత్రము భుజింపుచుండు శిశువునకు యష్టిమధుకము, మ్రంగవండు వీనిచూర్ణములచే వమనము నకొసంగ వలయును. బాలురకు సర్వరోగములయందును వమనము నేయించుట శ్రేష్ఠము. కుకూణకరోగమునందు శిశువులకు వమనము చేయించుట మిక్కిలి హితకరము. కుకూణకరోగముగల శిశునకు విరజాజిరసములో ఆవునేతినికలిపి కాచి పానము చేయించిన వమన విరేచనంబులగును.

కుకూణకరోగమునందు వర్తి.

శ్లో॥ ద్వినిశారోధ్రయష్ట్యాహ్వరోహిణీనింబపల్లవైః ।
కుకూణకే హితా వర్తిః పిష్టైస్తామ్రరజోన్వితైః ॥ 32.
క్షీరక్షౌద్రఘృతతోపేతం దగ్ధం వా లోహితం రజః । 32½.

తా॥ పసుపు, మ్రానిపసుపు, లొద్దుగు, యష్టిమధుకము, కటుకరోహిణి, వేఁపచిగుళ్ళు, రాగిరాపొడి వీనిని ఉదకముతో చక్కఁగనూరి వర్తిజేసి ప్రయోగించినను లేక ఇనుపరాపొడి చూర్ణమును పాలు, తేనె, నెయ్యి వీనిలో తడిపి నిప్పులోకాల్చి ప్రయోగించినను కుకూణకరోగము శమించును.

కుకూణపోథకీరోగములకు వర్తి.

శ్లో॥ ఏలారసోనకతకశంఖోషణఫణిజ్జకైః ॥ 33.
వర్తిః కుకూణపోథక్యో స్సురాపిష్టై శ్చ కట్ఫలైః । 33½.

తా॥ ఏలకులు, వెల్లుల్లి, చిల్లగింజలు, శంఖము, మిరియాలు, మరువము, పెద్దశేకు వీనిని సురయను మద్యముతోనూరి వర్తిజేసి కుకూణకము పోథకీ ఈ రోగములయందు ప్రయోగించిన హితములగును.

పక్ష్మోపరోధవర్త్మరోగచికిత్స.

శ్లో॥ పక్ష్మరోధే ప్రవృద్ధేషు శుద్ధదేహస్య రోమసు ॥ 34.
ఉత్సృజ్య ద్వౌ భ్రువోఽధస్తాద్భాగౌ భాగం చ పక్ష్మతః ।
యవమాత్రం యవాకారం తిర్యక్ఛిత్వా ద్వివాససా ॥ 35.
అపనేయ మసృ క్తస్మి న్నల్పీభవతి శోణితమ్ ।
సీవ్యే త్కుటిలయా సూచ్యా ముద్గమాత్రాంతరైః పదైః ॥
బధ్వా లలాటే పట్టంచ తత్ర సీవనసూత్రకమ్ ।
నాతిగాఢశ్లథం సూచ్యా నిక్షిపే దథ యోజయేత్ ॥ 37.
మధుసర్పిఃకబళికాం నచాస్మిన్ బంధ మాచరేత్ ।
న్యగ్రోధాదికషాయై శ్చ సక్షీరై స్సేచయే ద్రుజి ॥ 38.
పంచమే దివసే సూత్ర మపనీయావచూర్ణయేత్ ।
గైరికేణ వ్రణం యుంజ్యా త్తీక్ష్ణం నస్యాంజనాది చ ॥ 39.

తా॥ పక్ష్మరోధమను వర్త్మరోగమునందు రెప్పవెంట్రుకలు వృద్ధిజెంది యుండినచో ఆరోగికి వమనవిరేచనంబులను చేయించి కనుబొమలకుక్రింద (2) భాగములును రెప్పవెంట్రుకలకుపైన (1) భాగమును వదలి యవప్రమాణమురెప్పలను అడ్డముగ శస్త్రముచేఛేదించి తడిగుడ్డచే రక్తమును తుడవవలయును. రక్తమునిలిచిన పిదప వంకరగనుండు కూదిచే ఆరెప్పలనుకుట్టి దారముతోనుండు నాసూదిని నుదురు నందుకట్టి యుంచఁబడిన వస్త్రఖండమునందుపొడచి యుంచవలయును. పిదప తేనె

ఘృతము వీనిక బళములను ప్రయోగించవలయును. దీనియందు కట్టుగట్ట కూడదు. నొప్పిగలిగినచో న్యగ్రోధాదిగణద్రవ్య కషాయములో నావుపాలుకలిపి సేచనము చేయవలయులు. (5) వ దినమునందు అనూత్రమును తీసివైచి యావ్రణము వకు కావిఱాయి మూర్ణముచే అవచూర్ణముచేయించి తీక్ష్ణమైన నస్యము అంజనము మొదలగువానిని ప్రయోగించవలయును.

బాహ్యాలజ్యాదివర్త్మరోగచికిత్స.

శ్లో॥ దహేం దశాంతౌ నిర్భుజ్య వర్త్మదోషాశ్రయాం వలీమ్ ।
సందంశేనాధికం పక్ష్మ హృత్వా తస్యాశ్రయం దహేత్ ॥
సూచ్యగ్రేణాగ్నివర్ణేన దాహో బాహ్యాలజేః పునః ।
భిన్నస్య క్షారవహ్నిభ్యాం సుచ్ఛిన్నస్యార్బుదస్య చ॥ 41.

తా॥ పైనచెప్పిన విధమున చికిత్సచేసియు పక్ష్మోపరోధరోగము శమించక యుండినచో వర్త్మరోగమునకు స్థానముగనుండు ప్రదేశమును నిప్పుచే కాల్చ వలయును. రెప్పవెంట్రుక లధికముగ వృద్ధిజెందియుండినచో వానిని సందశమును శస్త్రముచే తీసివైచి వానిస్థానమును అగ్నితప్తమైన సూదికొనచే కాల్చవలయును. బాహ్యాలజీరోగమును శస్త్రముచేభేదించి అగ్నిచే కాల్చవలయును. అర్బుదరోగమును భేదించి క్షారాగ్నులచే కాల్చవలయును.

నవమాధ్యాయము - ముగిసెను.

శ్రీ రస్తు.

# దశమాధ్యాయము.

---

వర్త్మరోగములు సంధిసితాసితరోగములునివియన్నియు నేత్రముల నాశ్రయించిజనించుటవలన వర్త్మరోగప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము కంటిరెప్ప, కంటితెల్లగ్రుడ్డు వీనిసంధులలోను, నల్లగ్రుడ్డుమొదలగు వానిలోనుజనించురోగములను తెలియపఱచునట్టి సంధిసితాసితరోగవిజ్ఞానీయాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

సంధిసితాసితరోగవిజ్ఞానీయాధ్యాయప్రారంభము.

సూ॥ అథాత స్సంధిసితాసితరోగవిజ్ఞానీయ మధ్యాయమ్
వ్యాఖ్యాస్యామః। ఇతిహస్మాహ రాత్రేయాదయో మహర్షయః॥

తా॥ వర్త్మరోగ ప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము రెప్పలసంధి కంటితెల్లగ్రుడ్డు, నల్లగ్రుడ్డు వీనియందలి రోగములను తెలియపరచునట్టి సంధిసితాసిత విజ్ఞానమను నీయధ్యాయమును వివరించెదను.

జలస్రావరోగ లక్షణము.

శ్లో॥ వాయుః క్రుద్ధ స్సిరాః ప్రాప్య జలాభం జలవాహినీః ।
అశ్రుస్రావయతే వర్త్మ శుక్లసంధేః కనీనికాత్ ॥ 1.
తేన నేత్రం సరుగ్రాగశోఫం స్యాత్సజలస్రవః । 1½.

తా॥ వాతము ప్రకోపించి జలమునువహించునట్టి సిరనుజేరి రెప్పలు, తెల్లగ్రుడ్డు, వీనిసంధిస్థానమైన నల్లగ్రుడ్డు నందుండి ఉదకమువంటి నీరును స్రవింపఁ జేయును. దీనిచేనేత్రములయందు శూల ఎఱుపువర్ణము వాపు ఈ యుపద్రవములు జనించును.

కఫజజలస్రావరోగము.

శ్లో॥ కఫాత్కఫస్రవే శ్వేతం పిచ్ఛిలం బహళం స్రవేత్ ॥ 2.

తా॥ కఫదోషమువలన కంటియందు తెల్లగను జిగటగను అధికముగనుండు నీరు స్రవించును.

## ఉపనాహరోగము.

శ్లో॥ కఫేన శోఫ స్తీక్ష్ణాగ్రః క్షారబుద్బుదకోపమః ।
పృథు మూలబలస్నిగ్ధ స్సవర్ణమృదుపిచ్ఛిలః ॥ 3.
మహానపాకః కండూమా నుపనాహ స్స నీరుజః ।

తా॥ నేత్రమునందు శ్లేష్మదోషముచే తీక్ష్ణముగను నీరుబుగ్గవంటిదిగను పెద్దదిగను జిగటగను మృదువుగను దురదతో గూడినదిగను నొప్పిలేనిదిగనునుండు వాపు జనించును. ఇది యుపనాహరోగమనబడును.

## రక్తస్రావరోగము.

శ్లో॥ రక్తా ద్రక్తస్రవే తామ్రం బహూష్ణం చాశ్రు సంస్రవేత్ ॥

తా॥ కంటియందు రక్తదోషమువలన రక్తవర్ణముగలదియు ఉష్ణముగనుండునదియునైన నీరుకారును, ఇది రక్తస్రావరోగ మనఁబడును.

## పర్వణీరోగము.

శ్లో॥ వర్త్మసంధ్యాశ్రయా శుక్లే పిటికా దాహశూలినీ ।
తామ్రా ముద్గోపమా భిన్నా రక్తం స్రవతి పర్వణీ ॥ 5.

తా॥ రక్తదోషమువలన కంటితెల్లగుడ్డునందు రెప్పలసంధుల నాశ్రయించినదియు, మంట శూల వీనితోఁగూడినదియు, ఎఱుపువర్ణముగలదియు, పెసరగింజంత ప్రమాణముగలదియునైన పిటిక జనించును, దీనిని ఛేదించిన రక్తము స్రవించును, ఇది పర్వణీరోగ మనఁబడును.

## పూయస్రావరోగము.

శ్లో॥ పూయస్రావే మలా స్సాస్రవర్త్మసంధేః కనీనికాత్ ।
స్రావయంతి ముహుః పూయం సాస్రత్వఙ్మాంసపాకతః ॥ 6.

తా॥ వాతాదిదోషములు ప్రకోపించి రక్తముతోఁగూడి చర్మరక్తమాంసములను పాకముచేసి రెప్పసంధుల నాశ్రయించి నల్లగ్రుడ్డునుండి పలుమారు చీమును స్రవింపఁజేయును. దీనికి పూయస్రావమను పేరుగలదు.

## పూయాలసరోగము.

శ్లో॥ పూయాలసో వ్రణ స్సూక్ష్మ శ్శోఫసంరంభపూర్వకః ।
కనీనసంధా వాధ్మాయీ పూయాస్రావీ సవేదనః ॥ 7.

తా॥ నల్లగుడ్డు సంధియందుఁ ఉబ్బుగలదిగను, చీముసు స్రవింపఁజేయునదిగను, నొప్పితోఁగూడినదిగను, చిన్నదిగను వాపుగలదిగనునుండు వ్రణము జనించును. ఇది పూయాలస మనఁబడును.

అలజీరోగము.

శ్లో॥ కనీనస్యాంత రలజీ శోఫో రుక్తోదదాహవాన్ । 7½.

తా॥ నల్లగుడ్డు మధ్యమునందు నొప్పి పోట్లు మంట వీనితోఁగూడిన వాపు జనించును. ఇది అలజి అనిచెప్పఁబడును.

క్రిమిగ్రంథిరోగము.

శ్లో॥ అపాంగే వా కనీనే వా కండూషాపక్ష్మపోటవాన్ ॥ 8.
పూయస్రావీ క్రిమిగ్రంథి ర్గ్రంథికిమియుతోఽర్త్మగాన్ ।

తా॥ కడకంటియందుగాని నల్లగుడ్డుయందుగాని దురద, మంట, రెప్ప యందుపోట్లు, చీముకారుట, నొప్పి, క్రిములు వీనితోఁగూడియుండు గ్రంథి జనించును. ఇది క్రిమిగ్రంథి యని చెప్పఁబడును.

వర్త్మసంధిగత రోగ సాధ్యాసాధ్యములు.

శ్లో॥ ఉపనాహ క్రిమిగ్రంథిపూయాలసకపర్వణీః ॥ 9.
శస్త్రేణ సాధయే త్పంచసాలజీ నాస్రవాం స్త్యజేత్ ।

తా॥ ఉపనాహము క్రిమిగ్రంథి పూయాలసకము పర్వణి అనునాల్గుసంధి రోగములను శస్త్రిముచే చికిత్సింపవలయును. జలస్రావముకఫస్రావము రక్తస్రావము పూయస్రావము అలజి ఈ(5) రోగములను చికిత్సయందు వర్జింపవలయును. ఇటుల నేత్రసంధులయందుండు (9) రోగములు చెప్పఁబడినవి.

శుక్తికారోగము.

శ్లో॥ పిత్తం కుర్యా త్సితే బిందూ నసితశ్యావపీతకాన్ ॥ 10.
మలాక్తాదర్శతుల్యం వా సర్వం శుక్లం సదాహరుక్ ।
రోగోఽయం శుక్తికాసంజ్ఞ స్సశకృ త్భేదభేజ్జ్వరః ॥ 11.

తా॥ పిత్తము తెల్లగుడ్డునందు నల్లగను, శ్యావవర్ణముగలదిగను, పసుపు వర్ణముగలదిగను నుండు బిందువులను కలుగజేసును. లేక కంటిలో తెల్లగనుండు ప్రదేశ మంతయు మురికిఁదగిలిన అద్దమువలెజేసును. దీనికి శుక్తికారోగమని పేరుగలదు. మంట, నొప్పి, దప్పి, జ్వరము ఇవి కలిగియుండును. మలము పలువిధములుగ వెడలును.

## శుక్లార్మరోగము.

శ్లో॥ కఫా చ్ఛుక్లే సమం శ్వేతం చిరవృద్ధ్యధిమాంసకమ్ । శుక్లార్మ

తా॥ కఫదోషముచే తెల్లగ్రుడ్డునందు సమముగను, తెలుపువర్ణముగలదిగను, చిరకాలము వృద్ధిఁజెందునదిగనునుండు అధికమాంసము జనించును. ఇది శుక్లార్మ యనబడును.

## బలాసగ్రథితరోగము.

శ్లో॥ శోఫ స్త్వరుజ స్సవర్ణో బహాళో మృదుః ॥ 12.
గురు స్నిగ్ధోఽంబుబిందాభో బలాసగ్రథితం స్మృతమ్ । 12½.

తా॥ కఫమువలననొప్పిలేనిదిగను, సమానవర్ణముగలదిగను, పెద్దదిగను, మృదువుగను, గురువుగను, నున్నగను, జలబిందువుతో తుల్యముగ నుండు వాపు తెల్లగ్రుడ్డునందు జనించును. ఇది బలాసగ్రథితమని ఋషులచే చెప్పఁబడును.

## పిష్టకార్మరోగము.

శ్లో॥ బిందుభిః పిష్టధవళై రుత్సన్నైః పిష్టకం వదేత్ ॥ 13.

తా॥ కఫదోషమువలన తెల్లగ్రుడ్డునందు పిండివలెనుండు తెల్లనిబిందువులు జనించును. ఇది పిష్టకార్మయనఁబడును.

## సిరోత్పాతరోగము.

శ్లో॥ రక్తరాజీతతం శుక్ల ముష్యతే య త్సవేదనమ్ ।
అశోఫాశ్రూపలేపం చ శిరోత్పాత స్సశోణితాత్ ॥ 14.

తా॥ రక్తదోషమువలన తెల్లగ్రుడ్డు ఎఱ్ఱరేఖలతో వ్యాపించినదిగను, మంటనొప్పి గలదిగను, వాపు కంటినీరు ఇవి లేనిదిగనునుండును. ఇది శిరోత్పాతమని చెప్పఁబడును.

## సిరాహర్షరోగము.

శ్లో॥ ఉపేక్షిత స్సిరోత్పాతో రాజీ స్తాప వర్ధయేత్ ।
కుర్యాదస్రం సిరాహర్షం తేనాక్ష్యుద్వీక్షణాక్షమమ్ ॥ 15.

తా॥ పైనచెప్పిన సిరోత్పాతరోగమునకు చికిత్సచేయక యుపేక్షించినచో నారోగమువలన కంటిగ్రుడ్డునందు జనించియుండు నెఱ్ఱనిరేఖలు వృద్ధిఁజెంది కంటినుండి విశేషముగ నీరువెడలును. ఇదిసిరాహర్షమనిచెప్పబడును. ఈ రోగముచే నేత్రముల యందుగల దృష్టి శక్తియునశించును.

### సిరాజాల రోగము.

శ్లో॥ సిరాజాలే సిరాజాలం బృహద్రక్తంఘనోన్నతమ్ । 15½.

తా॥ కంటి తెల్లగుడ్డునందలి సిరలు ఎఱ్ఱగను కఠినముగను పైకెత్తఁబడినవిగను పెద్దవిగనునుండును. దీనికి సిరాజాలమను పేరుకలదు.

### శోణితార్మరోగము.

శ్లో॥ శోణితార్మ సమం శ్లక్ష్ణం పద్మాభ మధిమాంసకమ్ ॥ 16.

తా॥ సమముగను నున్నగను తామరపువ్వువంటిదిగనునుండు అధికమాంసము కంటితెల్లగుడ్డునందు జనించును. ఇది శోణితార్మయని చెప్పఁబడును.

### అర్జునరోగము.

శ్లో॥ నీరుక్శ్లక్ష్ణోఽర్జునం బిందు శ్శశలోహితలోహితః । 16½.

తా॥ కంటితెల్లగుడ్డునందు కుందేలురక్తమువలె ఎఱ్ఱగను నున్నగను నొప్పిలేనిదిగను నుండు బిందువు జనించును. దీనిని అర్జునమనియెదరు.

### ప్రస్తార్యర్మరోగము.

శ్లో॥ మృద్వాశువృద్ధ్యరుజ్మాంసం ప్రస్తారి శ్యావలోహితమ్ ॥ 17.
ప్రస్తార్యర్మ మలై స్సాస్రైః

తా॥ తెల్లగుడ్డంతయు వ్యాపించునదిగను, శీఘ్రముగ వృద్ధిబొందునదిగను, నలుపు ఎరుపు వర్ణములుగలదిగను, నొప్పిలేనిదిగను, నిర్మలమైననీరును విడలింపఁజేయునదిగనునుండు మాంసము రక్తముతోఁగూడిన త్రిదోషములచే జనించును. దీనిని ప్రస్తార్యర్మయని చెప్పుదురు.

### స్రావార్మరోగము.

శ్లో॥ స్రావార్మ స్రావసన్నిభమ్ । 17½.

తా॥ ఉదకస్రావమను వర్త్మరోగమునకు చెప్పియుండు లక్షణములు తెల్లగుడ్డునందు కలుగును. ఇది స్రావార్మరోగమనఁబడును.

### అధిమాంసార్మరోగము.

శ్లో॥ శుక్లాసృక్పిండవచ్ఛ్యావం యన్మాంసం బహళం పృథు ॥ 18.
అధిమాంసార్మ తత్

తా॥ తెల్లగుడ్డునందు తెల్లగను కొంచెము నలుపువర్ణముగలదిగను పెద్దదిగను గడ్డకట్టియుండు రక్తమువలెనునుండు మాంసపిండము జనించును. ఇది అధిమాంసార్మయనఁబడును.

## సిరారోగము.

శ్లో॥ దాహాఘ్న్య వంత్యస్సిరావృతాః ।
కృష్ణాసన్నా స్సిరాసంజ్ఞాః పిటికా స్సర్షపోపమాః ॥ 19.

తా॥ మంట నొప్పిగలవియు, సిరలచే కప్పఁబడినవియు, ఆవగింజంత ప్రమాణముగలవియు నైన పిటికలు నల్లగుడ్డుకు సమీపమున కలుగును. దీనికి సిరాపిటికలని పేరు.

## శుక్తిహర్షాదిరోగచికిత్సాక్రమము.

శ్లో॥ శుక్తిహర్షసిరోత్పాత పిష్టకగ్రథితార్జునమ్ ।
సాధయే దౌషధై ష్షట్కం శేషం శస్త్రేణ సప్తకమ్ ॥ 20.
సర్వో గతంతిదపిద్రవైర్యైః

తా॥ పైనచెప్పినప్రకారము కంటి తెల్లగుడ్డునందు (13) రోగములు కలుగును. వానిలో శుక్తిహర్షము సిరోత్పాతము పిష్టకము గ్రథితము అర్జునము అనునీ (6) రోగములను ఔషధములచేతను తక్కిన (7) రోగములను శస్త్రముచేతను చికిత్సించవలయును. మఱియు కడపటచెప్పిన (7) రోగములు నూతనముగ జనించినవిగనుండిన వానిని సయిత మౌషధములచేతనే చికిత్సింపవలయును.

## అర్మరోగచికిత్స.

శ్లో॥ అర్మోక్తం య చ్చ పంచధా ।
త చ్ఛేద్య మసితప్రాప్తం మాంసస్నావసిరావృతమ్ ॥ 21.
చర్మోద్దాలవదుచ్ఛ్రాయి దృష్టిప్రాప్తం చ వర్జయేత్ । 21½.

తా॥ పైనచెప్పియుండు శుక్లార్మ శోణితార్మ ప్రస్తార్యర్మ స్నాయ్వర్మ అధిమాంసార్మ అను (5) అర్మరోగములను శస్త్రముచే ఛేదించి చికిత్సచేయవలయును. మాంస స్నావ సిరలతో వ్యాప్తమై చర్మోద్దాళమువలె పొడవుగను నల్లగుడ్డునందుండు నదిగనుండు అర్మరోగము, దృష్టినిజేరియుండు అర్మరోగము, ఈరెండురోగములు అసాధ్యంబుగుటవలన చికిత్సయందు వర్జింపఁదగినవి. వీనిని శస్త్రముచే చికిత్సించఁజనదు.

## క్షతశుక్రరోగలక్షణము.

శ్లో॥ పిత్తం కృష్ణేఽథవా దృష్టౌ శుక్రం తోదాశ్రురాగవత్ ॥ 22.
ఛిత్వా త్వచం జనయతి తేన స్యా త్కృష్ణమండలమ్ ।
పక్వజంబూనిభం కించిన్నిమ్నం చ క్షతశుక్రకమ్ ॥ 23.

తత్కృచ్ఛ్రసాధ్యం యాప్యం తు ద్వితీయ పటలవ్యధాత్ ।
తత్ర తోదాదిబాహుళ్యం సూచీవిద్ధాభకృష్ణతా ॥ 24.
తృతీయపటలచ్ఛేదా దసాధ్యం నిచితం వ్రణైః । 24½.

తా॥ దుష్టమైనపిత్తము నేత్రములయందలి మొదటిపటలమును భేదించుకొని పోట్లు నీరుకారుట యెఱుపువర్ణము వీనితోఁగూడియుండు శుక్రమును నల్లగ్రుడ్డునందు గాని దృష్టియందుగాని కలుగజేయును. దీనిచేత నల్లగ్రుడ్డు పండిన నేరేడుపండుతో తుల్యముగను మధ్యలో పల్లముగను నగును. ఇది క్షతశుక్రమనఁబడును. ఇది కష్టసాధ్యము. పిత్తము రెండవపటలమును భేదించినచో నల్లగ్రుడ్డునందు పోట్లు మంట నొప్పి మొదలగు నుపద్రవములు విశేషముగ కలుగును. మధ్యలో సూదితో పొడిచినట్లుండు. ఇది యాప్యము (3) వ పటలమును భేదించినచో నల్లగ్రుడ్డునందు విశేషవ్రణము కలిగి యుండును. ఇది అసాధ్యము.

## శుద్ధశుక్రరోగ లక్షణము.

శ్లో॥ శంఖశుక్రం కఫా చ్ఛ్వేతం నాతిరు క్చుద్ధశుక్రకమ్ ॥ 25.

తా॥ తెల్లగ్రుడ్డుమధ్యమున కఫదోషముచే కొంచెము నల్లగను శంఖమువలె తెల్లగను స్వల్పయుపద్రవము కలదిగనుండు శుక్రము జనించును. ఇది శుద్ధశుక్ర మనఁబడును.

## అజకారోగ లక్షణము.

శ్లో॥ ఆతామ్రపిచ్ఛిలాస్రస్రుదాతామ్రపిటికాతిరుక్ ।
అజావిట్సన్నిభోచ్ఛ్రాయకార్ష్ణ్యావజ్యాస్రుజాజకా ॥ 26.

తా॥ నల్లగ్రుడ్డు రక్తదోషముచే కొంచెమెఱుపువర్ణముగను జిగటగనుండు రక్తమును స్రవింపఁజేయునదియు, ఎఱ్ఱని పిటికలతోఁగూడినదియు విశేషనొప్పి గలదియు మేఁకపెంటికలతో సమానమైన పొడవు నలుపువర్ణముగలదియునగును. ఇది అజకాయనఁబడును. ఇది చికిత్సయందసాధ్యము.

## సిరాశుక్లరోగ లక్షణము.

శ్లో॥ సిరాశుక్రం మలై స్సర్వై స్సజ్జుష్టం కృష్ణమండలమ్ ।
సతోదదాహతామ్రాభి స్సిరాభి రవతన్యతే ॥ 27.
అనిమిత్తోష్ణశీతాచ్ఛఘనాస్రస్రు క్చ తత్త్యజేత్ । 27½.

తా॥ వాతాదిత్రిదోషములు గష్టంబులై రక్తముతోఁగూడి నల్లగ్రుడ్డునందు సిరాశుక్రమను రోగమును కలుగజేయును. దీనిచే నల్లగ్రుడ్డు పోట్లు మంట యెఱుపు వర్ణము వీనితోఁగూడిన సిరలతో కప్పఁబడియుండును. కారణములేకనే యొకానొకపుడు చల్లగను ఒకపుడు వేడిగను ఒకపుడు తేటగను మఱియొకపుడు దట్టముగను నుండు నీరు పైనల్లగ్రుడ్డునుండి స్రవించును. ఇది యసాధ్యమగుటవలన చికిత్సయందు వర్జింపఁదగినది.

## అసాధ్యశుక్రరోగము.

శ్లో॥ దోషైస్సాస్రైస్సకృత్కృష్ణంనీయతే శుక్లరూపతామ్ ॥ 28.
ధవళాభ్రోపలిప్తాభం నిష్పావార్ధదళాకృతి ।
అతితీవ్రరుజారాగ దాహశ్వయథుపీడితమ్ ॥ 29.
పాకాత్యయేన తచ్ఛుక్రం వర్జయేత్తీవ్రవేదనమ్ ।
యస్య వా లిఙ్గనాశోఽన్తశ్శ్యావం యద్వా సలోహితమ్ ॥
అత్యుత్సేధావగాఢం వా సాస్రునాడీవ్రణావృతమ్ ।
పురాణం విషమం మధ్యే విచ్ఛిన్నం యచ్ఛ శుక్రకమ్ ॥

తా॥ రక్తముతోఁగూడియుండు వాతాది త్రిదోషములచే నల్లగ్రుడ్డు తెల్లగను, తెల్లమేఘముచే కప్పఁబడినటులుండినదిగను, అనపవప్పువంటి యాకారముకలదిగను, అధికనొప్పి యెఱుపువర్ణము మంట వాపు వీనితోఁగూడినదిగనునుండును. అధికపాకమువలన మిక్కిలి యుపద్రవమును కలుగజేయును. దీనిని చికిత్సయందు వర్జింపవలయును. మఱియు దృష్టినశించియుండు శుక్రరోగము, లోన నలుపు వర్ణము గలదియు లేక రక్తవర్ణముగలదియునగు శుక్రరోగము, మధ్యలో మిక్కిలి యున్నతముగాని పల్లముగాని నుండుశుక్రరోగము రక్తముతోఁ గూడియుండు నాడీవ్రణముగల శుక్రరోగము (1) సంవత్సరమునకు పైఁబడినదిగ వికారమైన యాకారముగలదిగ మధ్య విచ్ఛిన్నముగనుండు శుక్రరోగము ఈ శుక్రరోగములను చికిత్సయందు వర్జింపవలయును.

## నల్లగ్రుడ్డునందుజనించురోగసంఖ్య.

శ్లో॥ పంచేత్యుక్తా గదాః కృష్ణే సాధ్యాసాధ్యవిభాగతః । 31½.

తా॥ పైనచెప్పినప్రకారము నల్లగ్రుడ్డునందుజనించునట్టి (5) శుక్రరోగములు సాధ్యాసాధ్య విభాగములతోడ జెప్పఁబడినవి.

దశమాధ్యాయము - ముగిసెను.

శ్రీ ర స్తు.

# ఏకాదశాధ్యాయము.

---

సంధిసితాసితరోగవిజ్ఞానీయాధ్యాయ నిరూపణానంతరము తచ్చికిత్సలను తెలియపరచుటకై సంధిసితాసితరోగ ప్రతిషేధాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

సంధిసితాసితరోగ ప్రతిషేధాధ్యాయప్రారంభము.

సూ॥ అథాత స్సంధిసితాసితరోగప్రతిషేధం వ్యాఖ్యాస్యామః ।
ఇతిహస్మాహ భగవాన్ ధన్వన్తరిః ॥

ఇతిహస్మాహురాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ సంధిసితాసితరోగ విజ్ఞానీయాధ్యాయ నిరూపణానంతరము నేత్రముల యందుగల సంధి, తెల్లగ్రుడ్డు నల్లగ్రుడ్డు వీనియందు జనించెడు రోగములకు చికిత్సలను వివరించునట్టి సంధిసితాసితరోగ ప్రతిషేధమను నీ యధ్యాయమును వివరించెదము.

ఉపనాహరోగచికిత్స.

శ్లో॥ ఉపనాహం భిష క్స్విన్నం భిన్నం వ్రీహిముఖేన చ ।
లేఖయే న్మండలాగ్రేణ తత శ్చ ప్రతిసారయేత్ ॥ 1.
పిప్పలీక్షౌద్రసింధూత్థై ర్బధ్నీయా త్పూర్వవ త్తతః ।
పటోలపత్రామలకక్వాథేనాశ్చ్యోతయే చ్చ తమ్ ॥ 2.

తా॥ వైద్యుఁడు ఉపనాహమను సంధిరోగమునకు సుఖోష్ణోదకములో తడిపిన వస్త్రఖండముచే స్వేదకర్మము చేయించి పిదప దానిని వ్రీహిముఖమను శస్త్రముచే భేదించి మండలాగ్రమను శస్త్రముచే గీచవలయును. పిప్పళ్ళు, సైంధవలవణము వీనిచూర్ణములో తేనెను కలిపి దానిచే ప్రతిసారణము చేయించవలయును. పిదప వర్త్మరోగమునకు చెప్పియుండునటుల సుఖోష్ణోదకముచే కడిగి ఘృతమును తడిపి తేనె ఘృతము వీనిని చరిమి చెవులయొక్క ఊర్ధ్వాధో భాగములయందు యవలపిండి యుంటలనునిచి కట్టుకట్టి పొట్లాకు ఉసిరిక వీనిని చేర్చి కాచిన కషాయముచే ఆశ్చ్యోతనము చేయించవలయును. జలస్రావము కఫస్రావము అనుసంధిరోగము అసాధ్యమగుటవలన వానికి తంత్రకారుఁడు చికిత్సలను చెప్పలేదు.

## పర్వణీరోగచికిత్స

శ్లో॥ పర్వణీ బడిశేనాత్తాం బాహ్యసంధిత్రిభాగతః ।
వృద్ధిపత్రేణ వర్ధ్యాఽర్ధే స్యా దస్రుగతి రన్యథా ॥ 3.
చికిత్సాచార్మన క్షౌద్రసైంధవప్రతిసారితా । 3½.

తా॥ పర్వణియను సంధిరోగమును వెలుపలనుండు సంధికి పైన బడిశమను శస్త్రముచే పట్టుకొని వృద్ధిపత్రమను శస్త్రముతో మధ్యభాగమును ఛేదించవలయును. పైనగాని కిందగాని ఛేదించినచో విశేషముగ నెత్తురు స్రవించును. మఱియు తేనె, సైంధవలవణము వీనిచే ప్రతిసారణము చేయించి అర్మరోగమునకు చెప్పియుండు చికిత్సలను చేయవలయును.

## పూయాలసరోగచికిత్స.

శ్లో॥ పూయాలసే సిరాం విధ్యే త్తత స్త ముపనాహయేత్ ॥ 4.
కుర్వీత చాక్షిపాకోక్తం సర్వం కర్మ యథావిధి । 4½.

తా॥ పూయాలసరోగమునందు సిరను ఛేదించి ఉపనాహస్వేదమును చేయించి అక్షిపాకరోగమునకు చెప్పియుండు చికిత్సలన్నిటిని విధిప్రకారము చేయవలయును.

## పూయాలసకరోగమునకు చూర్ణాంజనము.

శ్లో॥ సైంధవార్ద్రకకాసీసలోహతామ్రైస్సుచూర్ణితైః ॥ 5.
చూర్ణాంజనం ప్రయుంజీత సక్షౌద్రై ర్వా రసక్రియామ్ ॥

తా॥ పూయాలసకరోగమునందు సైంధవలవణము, అల్లము, కాసీసము, ఉక్కు, రాగి వీనిని చక్కగ చూర్ణముచేసి చూర్ణాంజనమును ప్రయోగించవలయును. లేక పై సైంధవలవణము మొదలగు వానిచూర్ణములను తేనెలో కలిపి రసక్రియను ప్రయోగించవలయును.

## క్రిమిగ్రంథిరోగచికిత్స.

శ్లో॥ క్రిమిగ్రంథిం కరీషేణ స్విన్నం భిత్త్వా విలిఖ్య చ ॥ 6.
త్రిఫలాక్షౌద్రకాసీససైంధవైః ప్రతిసారయేత్ । 6½.

తా॥ క్రిమిగ్రంథిరోగమును ఛేదించి గోమయాదులచే స్వేదకర్మను చేయించి దానిని వ్రీహిముఖము మొదలగు శస్త్రములచే గీచి పిదప త్రిఫలములు, తేనె, కాసీసము, సైంధవలవణము వీనితోడ ప్రతిసారణమును చేయించవలయును.

### శుక్తిరోగచికిత్స.

శ్లో॥ పిత్తాభిష్యందవచ్ఛుక్తిం

తా॥ శుక్తియను రోగమునందు పిత్తాభిష్యందరోగమునకు చెప్పియుండు చికిత్సలనే చేయవలయును.

### బలాసగ్రధిత పిష్టరోగచికిత్స.

శ్లో॥ బలాసాహ్వయపిష్టకౌ ॥ 7.
కఫాభిష్యందవన్నుక్త్వా సిరావ్యధ ముపాచరేత్ ।
బీజపూరరసాక్తం చ వ్యోషకట్ఫల మంజనమ్ ॥ 8.

తా॥ బలాసగ్రథితము పిష్టకము ఈ రోగములయందు సిరావేదను వర్జించి కఫాభిష్యందరోగమునకు చెప్పిన చికిత్సలను చేయవలయును. త్రికటుకములు, పెద్ద చేకు వీనిని మాదీఫలరసముతో చాది అంజనము వేయవలయును.

### బలాసగ్రధితరోగములకంజనము.

శ్లో॥ జాతీముకుళసింధూత్థదేవదారుమహౌషధైః ।
పిష్టైః ప్రసన్నయా వర్తి శ్శోఫకండూఘ్న మంజనమ్ ॥ 9.

తా॥ జాజిమొగ్గలు, సైంధవలవణము, దేవదారు, సొంటి వీనిని ప్రసన్నయను మద్యముతో నూరి కణికలుచేసి చాది నేత్రములకంజనము వేసికొనిన శోఫ దురద హరించును.

### సిరోత్పాతాదిచికిత్స.

శ్లో॥ రక్తస్యందవదుత్పాతహర్ష జాలార్జునక్రియా । 9½.

తా॥ సిరోత్పాతము, సిరాహర్షము, సిరాజాలము, అర్జునము అను నేత్రరోగములయందు రక్తస్యందరోగమునకుచెప్పిన చికిత్సలను చేయవలయును.

### సిరోత్పాతాదిరోగములకంజనము.

శ్లో॥ సిరోత్పాతే విశేషేణ ఘృతమాక్షిక మంజనమ్ ॥ 10.
సిరాహర్షే తు మధునా శ్లక్ష్ణఘృష్టం రసాంజనమ్ ।
అర్జునే శర్కరామస్తు క్షౌద్రైః రాశ్చ్యోతనం హితమ్ ॥ 11.
స్ఫటికః కుంకుమం శంఖో మధుకో మధునాంజనమ్ ।
మధునా చాంజనం శంఖః ఫేనో వా సితయాసహ ॥ 12.

తా॥ సిరోత్పాతరోగమునందు ఘృతము, తేనె వీనినొకటిగచేర్చి నేత్రములకు అంజనము వేయవలయును. సిరాహర్షరోగమునందు రసాంజనమును తేనెతోచాది అంజనము వేయవలయును. అర్జునరోగమునందు పంచదార పెరుగు మీగడమీగడ తేనె వీనినొకటిగచేర్చి ఆశ్చోతనమును ప్రయోగించవలయును లేక స్ఫటికము, కుంకుమపువ్వు, శంఖము, యష్టిమధుకము వీనిని తేనెతోచాదిగాని లేక సౌవీరాంజనమును తేనెతోచాదిగాని శంఖమును లేక సముద్రపు నురుగునుచాది పంచదారలో కలిపిగాని నేత్రములకు అంజనము వేయవలయును.

## అర్మరోగచికిత్స.

శ్లో॥ అర్మోక్తం పంచధా తత్తు తనుధూమావిలం చ యత్ ।
రక్తం దధినిభం యచ్చ శుక్రవత్తస్య భేషజమ్ ॥ 13.

తా॥ అయిదువిధములగు అర్మరోగములలో కొంచెమగునుండునదియు, పొగవలె కలకబారియుండునదియు, కొంచెము రక్తవర్ణముగలదియు, పెరుగుతో సమానవర్ణముగలదియునైన అర్మరోగమునందు శుక్రరోగమునకు చెప్పియుండు చికిత్సలను చేయవలయును.

## అర్మరోగమునందు శస్త్రచికిత్స.

శ్లో॥ ఉత్తానస్యేతర త్స్విన్నం ససింధూత్థేనచాంజనమ్ ।
రసేన బీజపూరస్య నిమీల్యాక్షి విమర్దయేత్ ॥ 14.
ఇత్థం సంరోషితాక్షస్య ప్రచలేర్మాధిమాంసకే ।
ధృతస్య నిశ్చలం మూర్ధ్ని వర్త్మనో శ్చ విశేషతః ॥ 15.
అపాంగ మీక్షమాణస్య వృద్ధే ర్మణికనీనకాత్ ।
వలీస్స్యా ద్యత్ర తత్రార్మ బడిశేనావలంబితమ్ ॥ 16.
నాత్యాయతం ముచుండ్యా వా సూచ్యా సూత్రేణ వా తతః
సమంతా న్మండలాగ్రేణ మోచయే దథ మాక్షికమ్ ॥ 17.
కనీనక ముపానీయ చతుర్భాగావశేషితమ్ ।
ఛింద్యా త్కనీనకే రక్షే ద్వాహినీ శ్చాత్ర వాహినీః ॥ 18.
కనీనకవ్యధా దస్రు నాడీచాక్ష్ణి ప్రవర్తతే ।
వృద్ధేఽర్మణి తథాపాంగా త్పశ్యతోఽస్యకనీనకాత్ ॥ 19.

తా॥ అర్మమను నేత్రరోగముగలవానిని వెల్లకిలపరుండబెట్టి ఒకనేత్రమునకు స్వేదకర్మముచేయించి సైంధవలవణమును మాదీఫలరసముతోచాది అంజనము వేసి కంటిని మూయునటులచేసిచక్కగా నలపవలయును. ఇటులజేయుటచే కలకబారి

యుండు నేత్రమునందు అధిమాంసమను అర్మరోగముచలించును. పిదపఆరోగియొక్క శిరము కంటిరెప్పలు వీనిని పట్టుకొని కడకంటితో చూచునటులజేసిన వలి (అనఁగా ముడత) బడుస్థలమునందుండెడి యీ అర్మరోగమును బడిశమను శస్త్రముచే పట్టి కొంచెమీడ్చి యుచుండియును నాయుధముచేతగాని సూదిచేతగాని సూత్రముచేతగాని మండలాగ్రమను శస్త్రముచేతగాని నల్లగ్రుడ్డుకపాయముకలుగనియ్యక ఛేదించవలయును. కంటినీరునువహించునట్టి సిరలయందుగాయము తగలకకాపాడవలయును. అశ్రువాహినీసిరలకు గాయముతగిలిన కండ్లయందు నెల్లప్పుడు నీరుకారుచుండును. అర్మరోగము కడకంటియందు వృద్ధిజెందియుండిన నారోగిని నల్లగ్రుడ్డును చూచునటులజేసి ఆరోగమును ఛేదింపవలయును

## అర్మరోగమునందు సేకాదిక్రమము.

శ్లో॥ సమ్యక్ఛిన్నం మధువ్యోషసైంధవప్రతిసారితమ్ ।
ఉష్ణేన సర్పిషాసిక్త మభ్యక్తం మధుసర్పిషా ॥ 20.
బధ్నీయా త్సేచయే న్ముక్త్వా తృతీయాదిదినేషు చ ।
కరంజబీజసిద్ధేన క్షీరేణ క్వథితై స్తథా ॥ 21.
సక్షౌద్రై ర్ద్వినిశాలోధ్రపటోలీయష్టికింశుకైః ॥
కురంటముకుళోపేతై ర్ముంచే దేవాహ్ని సప్తమే ॥ 22.

తా॥ పైనచెప్పినప్రకారము అర్మరోగమును చక్కఁగఛేదించి తేనె త్రికటుకములు వీనిచే ప్రతిసారణమునుచేయించి ఉష్ణముగనుండు నేతిని లేపనముచేసి తేనె నెయ్యి వీనినొకటిగచేర్చి చరిమికట్టుగట్టవలయును. మూడవదినమునందు కట్టును విడిచి క్రానుగువిత్తులతో కాఁచఁబడిన యావుపాలచేతను, పసుపు, మ్రానిపసుపు, లొద్దుగు, పొట్ల, యష్టిమధుకము, మోదుగు, గోరింటమొగ్గలు వీనినుదకములోవైచి చక్కఁగకాఁచి చల్లార్చి అందులో కొంచెము తేనెకలిపి దానిచేతను సేకముచేయించవలయును. పిదప కట్టుగట్టి (7) వ దినమునందు కట్టును విడవవలయును.

## హీనాతిచ్ఛేదరోగచికిత్స.

శ్లో॥ సమ్యక్ఛిన్నే భవే త్స్వాస్థ్యం హీనాతిచ్ఛేదజాన్ గదాన్ ।
సేకాంజనప్రభృతిభి ర్జయే ల్లేఖనబృంహణైః ॥ 23.

తా॥ రోగికి అర్మరోగము చక్కఁగఛేదింపఁబడియుండినచో స్వస్థతకలుగును. హీనముగగాని అధికముగగాని ఛేదింపఁబడినచో రోగికి అనేకరోగములుఁకలుగును; కావున వానికి సేకము అంజనము లేఖనము బృంహణము మొదలగు చికిత్సలను చేయవలయును.

శుక్లార్మాదిరోగములకంజనము.

శ్లో॥ సితా * మనశ్శిలై లేయలవణోత్తమనాగరమ్ ।
అర్ధకర్షోన్మితం తార్క్ష్యం పలార్ధం చ మధుప్లుతమ్ ॥ 24.
అంజనం శ్లేష్మతిమిర పిల్లశుక్లార్మశోషజిత్ । 24½.

తా॥ పంచదార, మణిశిల, ఏలకులు, సైంధవలవణము, సొంటి యివి దినుసుకు (½) కర్షము, రసాంజనము (½) పలము, ఇటుల వీనిని గ్రహించి నూరి తేనెలో కలిపి కండ్లకు అంజనము వేసిన శ్లేష్మతిమిరము, పిల్లము, శుక్లార్మ ఈ రోగములు హరించును.

తిమిరరోగమునకు లేఖనాంజనము.

శ్లో॥ త్రిఫలైకతమద్రవ్యత్వచం పానీయకల్కితామ్ ॥ 25.
శరావపిహితాం దగ్ధ్వా కపాలే చూర్ణయే త్తతః ।
పృథక్స్యైషాపధరసైః పృథగేవ చ భావితా ॥ 26.
సా మషీ శోషితా పేష్యా భూయో ద్విలవణాన్వితా ।
త్రీణ్యేతా న్యంజనాన్యాహ లేఖనాని పరం నిమిః ॥ 27.

తా॥ కరకతాండ్రయుసిరికెలలో నేదైననొక ద్రవ్యముయొక్క బెరడును ఉదకముతోనూరి దానిని చిల్లపెంకులోనుంచి పైనమూకుడుమూసి చక్కగకాల్చి యామసినియెత్తి చూర్ణముచేసి తక్కిన (2) ద్రవ్యములయొక్క రసములచే ప్రత్యేక ప్రత్యేకముగ భావనచేసి యెండించి దానిని సైంధవలవణము కాచలవణము వీనితోడ చక్కగనూరవలయును. ఇటులనే తాడికాయ, ఉసిరిక వీనిని పైప్రకారముచేయవలయును. ఈ (3) లేఖనాంజనములు తిమిర రోగమును విశేషముగ పోగొట్టును. అని విదేహుండువచించెను.

సిరాజాలరోగచికిత్స.

శ్లో॥ సిరాజాలే సిరాయాస్తు కఠినా లేఖనౌషధైః ।
న సిధ్యం త్యర్మవ త్తాసాం పిటికానాం చ సాధనమ్ ॥ 28.

తా॥ సిరాజాలరోగమునందు కఠినమైనసిరలు లేఖనౌషధములచే శమింపక యుండిన వానికి అర్మరోగమునకు చెప్పియుండు చికిత్సలను చేయవలయును.

శుక్రరోగచికిత్స.

శ్లో॥ దోషానురోధా చ్ఛుక్రేషు స్నిగ్ధరూక్షం వరా ఘృతమ్ ।
తిక్తమూర్ధ్వ మసృక్స్రావో రేకసేకాదిచేష్యతే ॥ 29.

---

* మనశ్శిలాశైల - మనశ్శిలాశైలా.

తా॥ శుక్రరోగములయం దాయాదోషానుగుణముగ ఒకపుడు రూక్షగను మఱియొకపుడు స్నిగ్ధముగను త్రిఫలఘృతమును ప్రయోగించవలయును. మఱియు నారోగమువకు తిక్తకఘృతమునిప్పించుటయేగాక రక్తస్రావము విరేచనము నేకము మొదలగువానిని చేయవలయును.

క్షతశుక్రరోగచికిత్స.

శ్లో॥ త్రిస్త్రివృద్వారిణా పక్వం క్షతశుక్రే ఘృతం పిబేత్ ।
సిరయాను హరే ద్రక్తం జలౌకోభి శ్చ లోచనాత్ ॥ 30.
సిద్ధేనోత్పలకాకోళీ ద్రాక్షాయష్టివిదారిభిః ।
ససితేనాజపయసా సేచనం సలిలేన వా ॥ 31.
రాగాశ్రువేదనాశాంతౌ పరం లేఖన మంజనమ్ । $31\frac{1}{2}$.

తా॥ క్షతశుక్రరోగమునందు తెగడకషాయముతో (3) పర్యాయములు పక్వముచేయఁబడిన ఘృతమును పానము చేయించవలయును. సిరను వేధించిగాని జలగలచేగాని కంటియందుండి రక్తమును తీయవలయును. నల్లకలువ, కాకోళి, ద్రాక్ష, యష్టిమధుకము, నేలగుమ్మడు వీనితో పక్వముచేయఁబడినదియు పంచదారచేర్చబడినదియునైన మేకపాలచేగాని లేక నైనల్లకలువ మొదలగువానితో కాచఁబడినయుదకముతోఁగాని సేచనము చేయించవలయును. ఇటులచేసియు కండ్లయందు ఎఱుపువర్ణము నీరుకారుట నొప్పి యుపశమించకయుండినచో లేఖనకారిగనుండు నంజనమును ప్రయోగించవలయును.

క్షతశుక్రహరవర్తి.

శ్లో॥ వర్తయో జాతిముకుళలాక్షాగైరికచందనైః ॥ 32.
ప్రసాదయంతి పిత్తాస్రం ఘ్నంతి చ క్షతశుక్రకమ్ । $32\frac{1}{2}$.

తా॥ జాజిమొగ్గలు, లక్క, కావిరాయి, చందనము, వీనినినూరి కణికలుచేసి చాది అంజనమువేసిన పిత్తరక్తము క్షతశుక్రంబును హరించును.

క్షతశుక్రమునకు దంతవర్తి.

శ్లో॥ దంతై ర్దంతివరాహోష్ట్రగవాశ్వాజఖరోద్భవైః ॥ 33.
సశంఖమౌక్తికాంభోధిఫేనై ర్మరిచపాదికైః ।
క్షతశుక్రమపివ్యాపిదంతవర్తి ర్నివర్తయేత్ ॥ 34.

తా॥ ఏనుఁగు, పంది, ఒంటె, ఆవు, గుఱ్ఱము, మేఁక, గాడిద, వీనిదంతములు, శంఖము, ముత్యములు, సముద్రపు నురుగు వీనికి (4) వ భాగము మిరియాలు నిటుల

వీనినన్నిటినొకటిగచేర్చి నూరి కణికలుజేసిన నది దంతవర్తియనఁబడును. ఇది నేత్రములయందు వ్యాపించియుండు క్షతశుక్రము శుద్ధశుక్రము అనురోగములను పోగొట్టును.

శుక్రరోగమునకు తమాలపత్రాదవర్తి.

శ్లో॥ తమాలపత్రం గోదంతశంఖఫేనోఽస్థి గార్దభమ్ ।
తామ్రం చ వర్తిర్మాత్రేణ సర్వశుక్రకనాశినీ ॥ 35.

తా॥ తమాలపు చెట్టుఆకు ఆవుదంతములు శంఖము సముద్రపునురుగు గాడిద యెముకలు రాఁగి వీనినావు మూత్రముతో చక్కఁగనూరి కణికచేసి దానిని ప్రయోగించిన శుక్రరోగము లన్నియు హరించును.

సర్వశుక్రహరాంజనము.

శ్లో॥ రత్నాని దంతా శృంగాణి ధాతవ స్త్ర్యూషణం త్రుటిః ।
కరంజబీజం లశునో వ్రణసాది చ భేషజమ్ ॥ 36.
సవ్రణా వ్రణగంభీర త్వక్స్థశుక్రఘ్నమంజనమ్ । 36½.

తా॥ రత్నములు, ముత్తియములు, ఏనుఁగు మొదలగువాని దంతములు, మేఁక మొదలగు వానికొమ్ములు, కాఁకితాయి మొదలగు ధాతువులు, త్రికటుకములు ఏలకులు కానుగవిత్తులు వెల్లుల్లి స్వర్ణక్షీరి మొదలగు వ్రణహరౌషధులు, వీనినేకముచేసి నూరి అంజనము వేసిన వ్రణముతోఁగూడినదియు లేక వ్రణములేనిదియు లోఁతుగ నుండునదియు లేక చర్మములోనుండునదియునైన శుక్రములు హరించును.

గంభీరశుక్రరోగచికిత్స.

శ్లో॥ నిమ్న మున్నమయే త్స్నేహపానస్యరసాంజనైః ॥ 37.
సరుజం నీరుజం తృప్తిపుటపాకేన శుక్రకమ్ ।

తా॥ గంభీరమైన శుక్రరోగమును స్నేహపానస్య రసాంజనములచేతను, నొప్పికలదియు నొప్పిలేనిదియునైన శుక్రరోగమును తర్పణపుటపాకముల చేతను చికిత్సింపవలయును.

శుద్ధశుక్రరోగచికిత్స.

శ్లో॥ శుద్ధశుక్రే నిశాయష్టీసారిబాశాబరాంభసా ॥ 38.
సేచనం రోధ్రపోటల్యాకోష్ణాంభోమగ్నయాఽథవా । 38½.

తా॥ శుద్ధశుక్రరోగమునకు పసుపు, యష్టిమధుకము, నల్లసుగంధిపాల, తెల్లలొద్దుగు వీనినివైచికాఁచినకషాయముచే సేచనముచేయించినను లేక తెల్లలొద్దుగును,

వస్త్రఖండములోమూటగట్టి యామూటను ఉదకములోవైచి చక్కఁగ కాఁచిదానిచే ఒత్తడము వేయించినను హితముకలుగును.

## శుక్రరోగమునకు మహానీలఘుటికలు.

శ్లో॥ బృహతీమూలయష్ట్యాహ్వ తామ్రసైంధవనాగరైః॥ 39.
ధాత్రీఫలాంబునా పిష్టైర్లేపితం తామ్రభాజనమ్ ।
యవాజ్యామలకీపత్రైర్బహుశో ధూపయేత్తతః॥ 40.
తత్ర కుర్వీత గుటికాస్తా జలక్షౌద్రపేషితాః ।
మహానీలా ఇతి ఖ్యాతాః శ్శుద్ధశుక్రహరాః పరమ్ ॥ 41.

తా॥ పెద్దములకవేళ్ళు, యష్టిమధుకము, రాగి, సైంధవలవణము, సొంటి వీనిని చక్కఁగచూర్ణముచేసి ఉసిరికె కషాయముతోనూరి తామ్రపాత్రకు లేపనముచేసి దానికి యవలు నెయ్యి ఉసిరికెయాకు వీటిచే పలుమారు ధూపము వేయవలయును. పిదప దానినెత్తి ఉదకము తేనె వీనితోనూరి గుటికలు చేయవలయును. ఇవి మహానీలగుటిక లనఁబడును. శుద్ధ శుక్రరోగమును పోకడచును.

## కఠినశుక్రరోగచికిత్స.

శ్లో॥ స్థిరే శుక్రే ఘనేచాస్య బహుశోఽపహరే దసృక్ ।
శిరఃకాయవిరేకాంశ్చ పుటపాకాంశ్చ భూరిశః॥ 42.
కుర్యాన్మరిచవైదేహీశిరీషఫల సైంధవైః ।
ఘర్షణం త్రిఫలాక్వాథపీతేన లవణేన వా ॥ 43.

తా॥ కంటిశుక్రరోగము గట్టిగను స్థిరముగనుండిన నట్టిరోగికి పలుమారు రక్తమోక్షణము చేయించి శిరోవిరేచనము శరీరవిరేచనము పుటపాకములు వీనిని పలుమారు చేయించవలయును. మఱియు నాశుక్రరోగమును మిరియాలు, పిప్పళ్ళు, దిరిశనపువిత్తులు, సైంధవలవణము వీనిని చూర్ణముచేసి రుద్దవలయును. లేక త్రిఫల కషాయమును పానముచేయించి సైంధవలవణచూర్ణముచే రుద్దవలయును.

## కఠినశుక్రరోగమునకంజనయోగములు.

శ్లో॥ కుర్యాదంజనయోగాన్వా శ్లోకార్ధగదితాన్విమాన్ ।
శంఖకోలాస్థికతక ద్రాక్షామధుకమాక్షికైః॥ 44.
సురాదంతార్ణవమలై శ్శిరీషకుసుమాన్వితైః । 44½.

తా॥ పైనచెప్పియుండు కఠిన శుక్రరోగమునకు శంఖము, రేగువిత్తులు, చిల్లగింజలు, ద్రాక్షపండు, యష్టిమధుకము, తేనె వీనినినూరి రుద్దవలయును. మఱియు సురయనుమద్యము, ఏనుఁగుదంతము, సముద్రపునుఱుగు, దిరిశనపుష్ప వీనినినూరి రుద్దవలయును.

## శుక్రరోగహరాంజనము.

శ్లో॥ ధాత్రీఫలజ్జకరసే తామ్రోలాంగలికోద్భవః ॥ 45.
ఉషిత శ్శోషిత శ్చూర్ణ శ్శుక్రహర్షణ మంజనమ్ ।
ముద్గా వా నిస్తుషాః పిష్టా శ్శంఖక్షౌద్రసమాయుతాః । 46.
సారో మధూకా న్మధునా మజ్జా వాక్షాత్సమాక్షికా । 46½.

తా॥ చెన్నచెర్లగడ్డనుకాల్చి యాబూడిదను ఉసిరికెపండు, మరువను వీని రసములలో నానబెట్టి యెండించి చూర్ణముచేసి దానిని అంజనమువేసిన శుక్రరోగము హరించును. పొట్టుతీసిన పెసలు, శంఖము, తేనె వీనినొకటిగచేర్చినూరి శుక్రరోగమున కంజనము వేయవలయును. లేక యష్టిమధుకసారములో తేనెచేర్చి అంజనము వేయవలయును. తాడిగుజ్జును తేనెలోకలిపి అంజనము వేయవలయును.

## హృష్టశుక్రహరవర్తి.

శ్లో॥ గోఖరాశ్వోష్ట్రదశనా శ్శంఖః ఫేన స్సముద్రజః ॥ 47.
వర్తి రజ్జునతోయేన హృష్టశుక్రకనాశినీ । 47½.

తా॥ ఆవు, గాడిదె, గుఱ్ఱము, ఒంటె, వీనిదంతములు, శంఖము, సముద్రపునుఱుగు వీనినిమద్దికషాయముతో నూరికణికజేసి ప్రయోగించిన శుక్రరోగముహరించును.

## ఉత్సన్నశుక్రాదిచికిత్స.

శ్లో॥ ఉత్సన్నం వా సశల్యం వా శుక్రం వాలాదిభి ర్లిఖేత్ ॥ 48.

తా॥ పొడవుగగాని శల్యముతోఁగూడిగానియుండు శుక్రమును వాల శాక పత్త్రాదిశస్త్రములచే గీరవలయును.

## సిరాశుక్రరోగచికిత్స.

శ్లో॥ సిరాశుక్రే త్వదృష్టిఘ్నే చికిత్సా వ్రణశుక్రవత్ । 48½.

తా॥ దృష్టికి చెరుపుగలుగజేయకుండు సిరాశుక్రరోగమునకు వ్రణశుక్రమునకుచెప్పియుండు చికిత్సను చేయవలయును.

## శుక్రరోగమునకు పుండ్రాద్యంజనము.

శ్లో॥ పుండ్రయష్ట్యాహ్వకాకోలీ సింహీలోహనిశాంజనమ్ ॥ 49.
కల్కితం ఛాగదుగ్ధేన సఘృతైః ధూపితం యవైః ।
ధాత్రీపత్రైశ్చ పర్యాయా ద్వర్తి ర్నేత్రాంజనం పరమ్ ॥

తా॥ పుండ్రము (అనగా పువ్వులగురువెంద, యష్టిమధుకము, కాకోలి, వ్రాకుడు, ఉక్కు, శేక కృష్ణాగరు, పసుపు, రసాంజనము వీనిని మేకపాలతో నూరి దానికి నేతిలో తడుపబడిన యవలతోను ఉసిరికెయాకులతోను ధూపము వేయించి కణికలుజేసి నేత్రములకంజనము వేసిన మిక్కిలి హితముకలుగును.

## అజకారోగ చికిత్స.

శ్లో॥ అశాంతా వర్మనచ్ఛస్త్ర మజకాఖ్యే చ యోజయేత్ ॥ 50½.

తా॥ అజకమనునేత్రరోగము శమింపకయుండిన అర్మరోగమునకు చెప్పియుండు శస్త్రచికిత్సను ప్రయోగించవలయును.

## అసాధ్యాజకారోగశమనోపాయము.

శ్లో॥ అజకాయా మసాధ్యాయాం శుక్రేఽన్యత్ర చ తద్విధే ॥ 51.
వేదనోపశమం స్నేహపానాసృక్స్రవణాదిభిః ।
కుర్యా ద్బీభత్సతాం జేతుం శుక్రస్యోత్సేధసాధనమ్ ॥ 52.

తా॥ అసాధ్యమైన అజక నేత్రరోగములకును తదితరములైన యసాధ్య శుక్రరోగములకును స్నేహపాన రక్తమోక్షణాదులచే చికిత్సచేసి ఉపద్రవములను శమింపచేయవలయును. మఱియు నానేత్రరోగములోకలుగు వికారములను పోగొట్టుటకు తగినచికిత్సలను చేయవలయును.

## అసాధ్యశుక్రదోషహరాంజనము.

శ్లో॥ నారికేళాస్థిభల్లాత తాలవంశకరీరజమ్ ।
భస్మాద్భి స్స్రావయే త్తాభి ర్భావయే త్కరభాస్థిజమ్ ॥ 53.
చూర్ణం శుక్రే ష్వసాధ్యేషు తద్వై వర్ణ్యఘ్న మంజనమ్ ।
సాధ్యేషు సాధనాయాల మిదమేవ చ శీలితమ్ ॥ 54.

తా॥ టెంకాయచిప్పలు, జీడిగింజలు, తాటిచిగురు, వెదురుమెఱక వీనిని నిప్పులోఁ చక్కఁగ కాల్చి యాభస్మము నుదకములో వైచి చక్కఁగ కలియఁబెట్టి వడియగట్టి యాయుదకమునందు ఒంటెయెముకల చూర్ణమును భావనజేసి అసాధ్యశుక్రరోగములకంజనము చేసిన నేత్రమునందు వికారవర్ణము శమించును. సాధ్యముగనుండు దృష్టిరోగములయందు నీయంజనమును వేయుచుండిన వని నివర్తించును.

అజకారోగమునకుశస్త్రచికిత్స.

శ్లో॥ అజకాం పార్శ్వతో విద్ధ్వా సూచ్యా విస్రావ్య చోదకమ్ ।
సమం ప్రపీడ్యాంగుష్ఠేన వసార్ద్రేణానుపూరయేత్ ॥ 55.
వ్రణం గోమాంసచూర్ణేన బద్ధం బద్ధం విముచ్య చ ।
సప్తరాత్రా ద్వ్రణే రూఢే కృష్ణభాగే సమే స్థిరే ॥ 56.
స్నేహాంజనం చ కర్తవ్యం నస్యం చ క్షీరసర్పిషా ।
తథాపి పున రాధ్మానే భేదచ్ఛేదాదికాం క్రియామ్ ॥ 57.
యుక్త్యా కుర్యా ద్యథా నాతిచ్ఛేదేన స్యా న్నిమజ్జనమ్ ।

తా॥ అజకరోగమునకు చక్కనిసూదిచే పొడిచి చెడ్డనీరును వెళలింపఁజేసి చేతిబొటనవ్రేలికి కొవ్వును బూసికొని దానిని యాప్రేశిచేపిసికి యావ్రణములో గోమాంసచూర్ణమునునిండించి కట్టుగట్టవలయును. ఇటుల పలుమారుచేయుచుండవలయును. ఈప్రకారమేడుదినములుచేసిన వ్రణముశమించి నల్లగుడ్డుసమముగను స్థిరముగనునగును. అట్టిసమయమున స్నేహాంజనమును, పాలు నెయ్యివీనితో నస్యమును చేయుంచవలయును. ఇవ్విధముగ చికిత్సించియు నల్లగుడ్డు మరలయుబ్బియుండిన దృష్టికినాశము కలుగకుండునటుల ఛేదభేదాదిచికిత్సలను యుక్తిచేచేయవలయును.

శుక్రరోగమున ఘృతపానాద్యావశ్యకము.

శ్లో॥ నిత్యం చ శుక్రేషు ఘృతం యథా స్వం పానేచమర్శే చ
ఘృతం విదధ్యాత్ । న హీయతే లబ్ధబలా తథాంతస్తీక్ష్ణాం
జనై ర్దృక్సతతం ప్రయుక్తైః ॥ 58.

తా॥ శుక్రరోగములకు ఆయారోగమునకు తగినయౌషధులతో పక్వముచేయఁబడిన ఘృతమును పాన నస్యసేచనాదులయందు ప్రయోగించవలయును. ఇటులచేసిన ఘృతపానసేచనాదులచే దృష్టికిబలముకలిగి రోగనివృత్త్యర్థము ప్రయోగించఁబడిన తీక్ష్ణాంజనాదులచే దృష్టికిహానికలుగకుండును.

ఏకాదశాధ్యాయము – ముగిసెను.

శ్రీ ర స్తు.

# ద్వాదశాధ్యాయము.

---

సంధిసతాసితరోగ ప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము దృష్టిరోగములను నిరూపించుటకై దృష్టిరోగవిజ్ఞానీయాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## దృష్టిరోగవిజ్ఞానీయాధ్యాయ ప్రారంభము.

సూ॥ అథాతో దృష్టిరోగవిజ్ఞానీయ మధ్యాయం వ్యాఖ్యాస్యామః ।
ఇతిహస్మాహ భగవా నాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ సంధిసితాసితరోగ ప్రతిషేధాధ్యాయనిరూపణానంతరము దృష్టిలో జనించురోగములను తెలియపరచునట్టి దృష్టిరోగవిజ్ఞానీయమను నీయధ్యాయమును వివరించెదము.

### తిమిరరోగ లక్షణము.

శ్లో॥ సిరానుసారిణి మలే ప్రథమం పటలం శ్రితే ।
అవ్యక్త మీక్షతే రూపం వ్యక్తమ ప్యనిమిత్తతః ॥ 1.
ప్రాప్తే ద్వితీయం పటల మభూతమపి పశ్యతి ।
భూతం తు యత్నా దాసన్నం దూరే సూక్ష్మం చ నేక్షతే ॥
దూరాంతికస్థం రూపం చ విపర్యాసేన మన్యతే ।
దోషే మండలసంస్థానే మండలానీవ పశ్యతి ॥ 3.
ద్విధైకం దృష్టిమధ్యస్థే బహుధాబహుధా స్థితే ।
దృష్టేరభ్యంతరగతే హ్రస్వవృద్ధవిపర్యయమ్ ॥ 4.
నాంతికస్థ మధస్సంస్థే దూరగం నోపరిస్థితమ్ ।
పార్శ్వే పశ్యే న్నపార్శ్వస్థే తిమిరాఖ్యోఽయ మామయః ॥

తా॥ వాతపిత్తకఫములలో నేదైననొకదోషము సిరలనాశ్రయించి నేత్రము నందలి ప్రథమపటలమును జేరినచో అవ్యక్తముగ (సూక్ష్మముగ) నుండురూపము కంటికికనుపడును. స్పష్టముగనుండురూపమొకానొకపుడు కారణములేకనే కంటికగు

పడును. దోషము నేత్రమునందలి రెండవపటలము నాశ్రయించి యుండినచో అసత్యముగ (అనఁగా లేకుండునట్టి) వస్తువుకంటికగుపడును. వాస్తవముగనుండువస్తువు కడు ప్రయత్నము చేకనుపడును. సూక్ష్మమయినవస్తువు సమీపమునందుండినపుడుమాత్రమే కనుపడును. దూరమునందుండినకనుపడ నేరదు. మఱియు దూరములోనుండువస్తువు సమీపమునందుండునటులను, సమీపమునందుండునది దూరముగనుండునటులనుకనుపడును. దోషము గుండ్రముగ రెండవపటలము నాశ్రయించియుండినచో వస్తువులన్నియు గుండ్రముగకనుపడును. దోషము దృష్టిమధ్యము నాశ్రయించియుండినచో ఒకే వస్తువు రెండువస్తువులుగ కనుపడును. దోషము దృష్టియందుబహుప్రకారములుగ నుండినచో ఒకేవస్తువు అనేక వస్తువులవలెకనుబడును. దోషము దృష్టియొక్క లో భాగము నాశ్రయించియుండినచో చిన్నదిగనుండువస్తువు పెద్దదిగను పెద్దదిగనుండు వస్తువు చిన్నదిగను కనఁబడును. దోషము దృష్టియొక్క క్రిందిభాగము నాశ్రయించి యుండినచో సమీపములోనుండు వస్తువుకనుపడజాలదు. పైభాగము నాశ్రయించి యుండినచో దూరములోనుండు వస్తువుకనుపడకయుండును పార్శ్వములనాశ్రయించి యుండినచో పార్శ్వములోనుండువస్తువులగఁపడవు. ఇవియన్నియు తిమిరరోగము లనఁబడును.

## కాచరోగ లక్షణము.

శ్లో॥ ప్రాప్నోతి కాచతాం దోషే తృతీయపటలాశ్రితే ।
తేనోర్ధ్వ మీక్షతే నాధ స్తనుచేలావృతోపమమ్ ॥ 6.
యథావర్ణం చ రజ్యేత దృష్టి ర్హీయేత చ క్రమాత్ ।
తథాప్యుపేక్షమాణస్య చతుర్థం పటలం గతః ॥ 7.
లింగనాశం మలః కుర్వ న్ఛాదయే ద్దృష్టిమండలమ్ । $7\frac{1}{2}$.

తా॥ దోషము నేత్రమునందు (3) వ పటలము నాశ్రయించియుండినచో కాచరోగము జనించును. దీనిచేతనూర్ధ్వ భాగమునందలి వస్తువుకనుపడును. అధోభాగమునందలి వస్తువులు కనుపడవు. మఱియుదృష్టి సన్నగనుండువస్త్రముచే కప్పఁబడి యుండునటులనుండును. ఆయాదోషానుగుణమైనవర్ణము దృష్టికిగలుగును. క్రమక్రమముగ దృష్టికిక్షీణత గల్గును. మఱియు దోషము నేత్రములయందలి (3) వ పటలము నాశ్రయించి కాచరోగమును కలుగఁజేయునపుడును చికిత్స చేయక యుపేక్షించిన యాదోషము (3) వ పటలమునువదలి (4) వ పటలమునుజేరి దృష్టినినశింపఁజేయుచు దృష్టిమండలమును మూసివేయును.

## వాతజతిమిరరోగ లక్షణము.

శ్లో॥ తత్ర వాతేన తిమిరే వ్యావిద్ధమివ పశ్యతి ॥ 8.

చలావిలారుణాభాసం ప్రసన్నంచేక్షతే ముహుః ।
జాలాని కేశా న్మశకాన్ రశ్మీం శ్చోపేక్షితే్త్ర చ ॥ 9.
కాచీభూతే దృగరుణా పశ్యత్యాస్య మనాసికమ్ ।
చంద్రదోషాద్యనేకత్వం వక్ర మృజ్వపి మన్యతే॥ 10.
వృద్ధః కాచో దృశం కుర్యా ద్రజోధూమావృతామివ ।
స్పష్టారుణాభాం విస్తీర్ణాంసూక్ష్మాం వా హతదర్శనమ్ ॥ 11.
సలింగనాశో

తా॥ పైనచెప్పినతిమిరరోగములలో వాతమువలనజనించిన తిమిరరోగము నందు వస్తువులన్నియు వ్యావిద్ధముగను (అనగావంకరగను) చంచలముగను కలఁకఁ బారినదిగను ఎఱ్ఱగను ఒకప్పుడు నిర్మలముగను కనుపడును. జాలము వెంట్రుకలు దోమలు సూర్యరశ్మియివిపలుమారుకంటికగపడును. దీనిని చికిత్సింపక యుపేక్షించినచో కాచ రోగము జనించును. ఆకాచరోగమునందు దృష్టియెఱ్ఱగనగును. ముఖము నాసికా రహితముగ కనుపడును. చంద్రుఁడు దీపము మొదలగునవి అనేకములుగను, వంకరగ నుండునట్లు వంకరలేనట్లుగను కనుపడును. కాచము వృద్ధిజెందినయెడల దృష్టి దుమ్ము పొగ వీనిచే కప్పఁబడియుండు నటులను ఎఱ్ఱగను విస్తీర్ణముగను సూక్ష్మముగను దర్శన శక్తిరహితముగనునగును. ఇది వాతజలింగ నాశమనఁబడును.

గంభీరదృష్టి లక్షణము.

శ్లో॥ వాతే తు సంకోచయతి దృక్సిరాః ।
దృఙ్మండలం విశత్యంతర్గంభీరా దృగసౌ స్మృతా ॥ 12.

తా॥ ప్రకోపించిన వాతము సిరలనాశ్రయించి దృష్టిలోనుండు సిరలను సంకుచితంబులుగజేసును. దీనిచేత దృష్టిమండలము లోభాగమునుజెందును. ఇది గంభీరదృష్టి యని ఋషులచే చెప్పఁబడును.

పిత్తజతిమిరలింగనాశ లక్షణములు.

శ్లో॥ పిత్తజే తిమిరే విద్యుత్ఖద్యోతోద్యోతదీపితమ్ ।
శిఖితిత్తిరిపిచ్ఛాభం ప్రాయో నీలం చ పశ్యతి ॥ 13.
కాచే దృ క్కాచనీలాభా తాదృగేవ చ పశ్యతి ।
అర్కేందుపరివేషాగ్ని మరీచీంద్రధనూంషి చ ॥ 14.
భృంగనీలా నిరాలోకా దృక్స్నిగ్ధాలింగనాశతః । 14½.

తా॥ పిత్తమువలన జనించిన తిమిరరోగమునందు మెఱుము సూర్యుఁడు వీని ప్రకాశముచేత తఱచుగ వస్తువులు కప్పఁబడినటులను, నెమలితిత్తిరిపక్షి, వీనిరెక్కల వలెను, నల్లగను కనుపడును, దీనిని చికిత్సింపకయుండిన కాచరోగము కలుగును. కాచరోగమున దృష్టి నల్లపూసలవంటి కాంతిగలదిగనగును. ఇంద్రసూర్యచంద్రదీపములు అగ్నిజ్వాల, ఇంద్రధనుస్సు నివి యన్నియు నల్లపూసలవలె కనుపడును. కాచరోగము వృద్ధిజెందినచో దృష్టినశించును. దీనివలన దృష్టి తుమ్మెదవలె నల్లగను దృష్టి శక్తిలేని దిగను స్నిగ్ధముగనగును.

## హ్రస్వదృష్టిపిత్తవిదగ్ధదృష్టి లక్షణములు.

శ్లో॥ దృష్టిః పిత్తేన హ్రస్వాఖ్యా సా హ్రస్వా హ్రస్వదర్శనా ॥ 15.
భవేత్ పిత్తవిదగ్ధాఖ్యా పీతా పీతాభదర్శనా । 15½.

తా॥ పిత్తదోషముచే దృష్టి చిన్నదిగను స్వల్పచూపుగలదిగను, ఇది హ్రస్వదృష్టి యనఁబడును. మఱియు పిత్తముచే దృష్టి పసుపువర్ణముగలదియు వస్తువులను పసుపువంటి వర్ణముగ గ్రహించునదియునై యుండును. ఇది పిత్తవిదగ్ధయని చెప్పఁబడును.

## కఫజతిమిరలింగనాశ లక్షణములు.

శ్లో॥ కఫేన తిమిరే ప్రాయ స్స్నిగ్ధం శ్వేతం చ పశ్యతి ॥ 16.
శంఖేందుకుందకుసుమైః కుముదైరివచాచితమ్ ।
కాచే తు నిష్ప్రభేంద్వర్కప్రదీపాద్యైరివాచితమ్॥ 17.
సితాభా సా చ దృష్టి స్స్యా ల్లింగనాశే తు లక్ష్యతే ।
మూర్తః కఫో దృష్టిగత స్స్నిగ్ధో దర్శననాశనః ॥ 18.
బిందు ర్జలస్యేవ చలః పద్మినీపుటసంస్థితః ।
ఉష్ణే సంకోచ మాయాతి ఛాయాయాం పరిసర్పతి ॥ 19.
శంఖకుందేందుకుముదస్ఫటికోపమశుక్లిమా । 19½.

తా॥ కఫమువలన తిమిరరోగము జనించినచో రూపము స్నిగ్ధముగను, తెల్లగను, శంఖము చంద్రుఁడు మొల్లపువ్వు తెల్లకలువ వీనిచే కప్పఁబడియుండునటులను కనుపడును. దీనికి చికిత్సచేయకుండిన కాచరోగము జనించును. దానియందు వస్తువులు కాంతిరహితములైన చంద్రసూర్య దీపాదులచేకప్పఁబడినటులకనుపడును. కఫజలింగనాశమున దృష్టి తెల్లగనగును. కఫము గట్టిగయుంటగ పరిణమించి దృష్టిమధ్యమును జెంది దృష్టినినశింపజేసి తామరాకుమధ్యలోనుండు జలబిందువువలె చలించుచుండును

మఱియు వాకఫము ఎండయందు సంకోచమునుజెందుచు నీడయందు ప్రసరించుచూ శంఖము కుందపుష్పము చంద్రుఁడు తెల్లకలువ స్ఫటికము వీనివలె తెల్లగనుండును.

### రక్తజతిమిరలింగనాశ లక్షణములు.

శ్లో॥ రక్తేన తిమిరే రక్తం తమోభూతం చ పశ్యతి ॥ 20.
కాచేన రక్తా కృష్ణా వా దృష్టి స్తాదృ క్చ పశ్యతి ।
లింగనాశేఽపి తాదృగ్‌ జ్యోః ప్రభా హతదర్శనా ॥ 21.

తా॥ రక్తదోషమువలనజనించిన తిమిరరోగమునందు వస్తువులు ఎఱ్ఱగను చీఁకటికమ్మినటులను కనుపడును. దీనికి చికిత్సచేయకుండిన కాచముగపరిణమించును. దీనియందుదృష్టి యెఱ్ఱగాని నల్లగానియగును. వస్తువులుఎఱ్ఱగాని నల్లగానికనుపడును. రక్తజలింగనాశమున దృష్టియెఱ్ఱగాని నల్లగాని యేకాంతిరహితంబై దర్శనశక్తి లేనిదిగనగును.

### సంసర్గసన్నిపాతజతిమిరాదిరోగ లక్షణములు.

శ్లో॥ సంసర్గసన్నిపాతేషు విద్యా త్సంకీర్ణలక్షణాన్ ।
తిమిరాదీ నకస్మా చ్చ తై స్స్యా ద్వ్యక్తాకులేక్షణమ్ ॥ 22.
తిమిరే శేషయో ర్దృష్టౌ చిత్రో రాగః ప్రజాయతే । 22½.

తా॥ సంసర్గసన్నిపాతమువలన జనించిన తిమిర కాచ లింగనాశరోగముల యందు వాతాదితిమిరరోగములకుచెప్పియుండు లక్షణములన్నియుకలిసియుండును. వానిచే దృష్టి యొకానొకపుడు కలఁకఁబారినదియు మఱియొకపుడు నిర్మలముగనుండునదియునగును. సంసర్గసన్నిపాతమువలన జనించిన కాచలింగ నాశరోగములయందు దృష్టిలోవిచిత్రమైన యెఱుపువర్ణము కలిగియుండును.

### నకులాంధ్య లక్షణము.

శ్లో॥ ద్యోత్యతే నకులస్యేవ యస్య దృ క్చిచితా మలైః ॥ 23.
నకులాంధ స్స తత్రాహ్ని చిత్రం పశ్యతి నో నిశి । 23½.

తా॥ మనుజునియొక్క దృష్టి వాతాదిదోషములచే వ్యాపింపఁబడి ముంగిస నేత్రమువలె జ్వలింపుచుండును. అట్టిమనుజునినకులాంధుఁడని చెప్పుదురు. వానికి పగటియందు రూపములువిచిత్రములుగ కనుపడును. రాత్రులయందు రూపము లేకను పడవు.

### దోషాంధ లక్షణము.

శ్లో॥ అర్కేఽస్తమస్తకన్యస్తగభస్తౌ స్తంభతాం గతాః ॥ 24.

స్థగయంతి దృశం దోషా దోషాంధ స్సగదోఽపరః ।
దివాకరకరస్పృష్టా భ్రష్టా దృష్టిపథా న్మలాః ॥ 25.
విలీనలీనా యచ్ఛంతి వ్యక్త మత్రాహ్ని దర్శనమ్ । 25½.

తా॥ సూర్యుఁడస్తమించినతోడ దోషములు స్తబ్ధములై దృష్టినిగప్పును. అట్టి రోగము దోషాంధమనిచెప్పఁబడును ఆరోగముగల వానికి దృష్టినాశ్రయించియుండు దోషములు పగటియందు సూర్యకిరణసంబంధముచే కరిగి దృష్టిలోనుండి జారిపోవును. అందువలన మధ్యాహ్నమునందురూపములు ప్రకాశముగ కనుపడును.

ఉష్ణవిదగ్ధదృష్టి లక్షణము.

శ్లో॥ ఉష్ణతప్తస్య సహసా శీతవారినిమజ్జనాత్ ॥ 26.
త్రిదోషరక్తసంపృక్తో యాత్యూష్మోర్ధ్వం తతోఽక్షిణీ ।
దాహోష్ణేమలినం శుక్లం మహన్యావిలదర్శనమ్ ॥ 27.
రాత్రావాంధ్యం చ జాయేత విదగ్ధోష్ణేన సా స్మృతా । 27½.

తా॥ ఎండలోఁడస్సిన మనుజుఁడుతోడనే శీతోదకములో స్నానముచేయుట వలన ఉష్ణము త్రిదోషరక్తములతోఁజేరి కంటియందు ప్రవేశించును దానివలన నేత్రములయందు మంట, తాపమునుకలుగును. తెల్లగ్రుడ్డుకలఁకఁబారియుండును పగటియందువస్తువులు దుమ్ముచేకప్పఁబడినటుల కనుపడును. రాత్రులయందు గ్రుడ్డితనముకలుగును. దీనికి ఉష్ణవిదగ్ధదృష్టియని పేరు.

విదగ్ధామ్లదృష్టి లక్షణము.

శ్లో॥ భృశ మమ్లాశనా ద్దోషై స్సాస్రై ర్యా దృష్టి రాచితా ॥ 28.
సక్లేదకండూకలుషా విదగ్ధామ్లేన సా స్మృతా । 28½.

తా॥ మిక్కుటముగ పులుసును భుజించుటవలన వాతాదిదోషములు ప్రకోపించి రక్తముతోఁజేరి దృష్టినికప్పుకొనును. అందువలన దృష్టి నీరుకారుట దురద వీనితోఁ గూడినదియు కలఁకబారినదియునగును. దీనికి అమ్లవిదగ్ధయని పేరు.

ధూమరరోగ లక్షణము.

శ్లో॥ శోకజ్వరశిరోరోగసంతప్తస్యానిలాదయః ॥ 29.
ధూమావిలాం ధూమదర్శాం దృశం కుర్యు స్సధూమరః ।

తా॥ శోకము జ్వరము తలనొప్పి వీనిచే పీడింపఁబడియుండు మనుజునికి వాతాదిదోషములు ప్రకోపించి దృష్టిని పొగవలె కలఁకఁబారినదిగజేసి దృష్టిశక్తిని

వశింపజేసును. దీనిచేత వస్తువులు పొగకప్పినట్లుల కనుపడును. ఇది ధూమరరోగ మనఁబడును.

### ఔపసర్గికలింగనాశ లక్షణము.

శ్లో॥ సహసైవాల్పసత్వస్య పశ్యతో రూప మద్భుతమ్ ॥ 30.
భాస్వరం భాస్కరాదిం వా వాతాద్యా నయనాశ్రితాః ।
కుర్వంతి తేజ స్సంశోష్య దృష్టిం ముషితదర్శనామ్ ॥ 31.
వైడూర్యవర్ణాం స్తిమితాం ప్రకృతిస్థామివాన్యథామ్ । 31½.
ఔపసర్గికఇత్యేష లింగనాశో

తా॥ దుర్బలుఁడుగనుండు మనుజుఁడు బలాత్కారముగ ఆశ్చర్యకరమైన రూపమును లేక మిగులప్రకాశముగలరూపమును లేక చంద్రసూర్యాది తేజస్సులను చూచినచో వానికి వాతాదిదోషములు ప్రకోపించి నేత్రములనాశ్రయించి తేజస్సును మాన్పి దృష్టినిచెరచుటయేగాక వైడూర్యముతో సమానవర్ణముగలదిగను స్తబ్ధముగను పీడారహితముగను జేసును. దీనికి ఔపసర్గిక లింగనాశమని పేరు.

### సాధ్యాసాధ్యయాప్యదృష్టిరోగములు.

శ్లో॥ ఉత్రవర్జయేత్ ॥ 32.
వినా కఫా ల్లింగనాశా ద్గంభీరాం హ్రస్వజామపి ।
పట్కాచా నకులాంధ శ్చ యాప్యా శ్శేషాం స్తు సాధయేత్ ॥
ద్వాదశేతి గదా దృష్టౌ నిర్దిష్టా స్సప్తవింశతిః । 33½.

తా॥ పైనచెప్పిననేత్రరోగములలో వాత, పిత్త, సంసర్గ, సన్నిపాత, రక్త జనితలింగనాశరోగములు ; ఔపసర్గికలింగనాశరోగము ; హ్రస్వదృష్టి ; గంభీర దృష్టి యివి అసాధ్యంబగుటవలన వానిని చికిత్సయందు వర్జింపవలయును. వాతజ, కఫజ, రక్తజ, సంసర్గజ, సన్నిపాతజ, కాచరోగములు, నకులాంధరోగము నీరేదు రోగములు యాప్యంబులు. వాతజ, పిత్తజ, కఫజ, రక్తజ, సంసర్గజ, సన్నిపాతజ తిమిరరోగములు, కఫజలింగనాశము, పిత్తవిదగ్ధరోగము, దోషాంధము, ఉష్ణవిదగ్ధము, విదగ్ధామ్లము, ధూమరము అను (12) నేత్రరోగములు సుఖసాధ్యంబులు. ఇటుల దృష్టిమండలము నాశ్రయించియుండు (27) రోగములు చెప్పఁబడినవి.

ద్వాదశాధ్యాయము - ముగిసెను.

శ్రీ ర స్తు.

# త్ర యో ద శా ధ్యా య ము.

---

దృష్టిరోగవిజ్ఞానీయాధ్యాయ నిరూపణానంతరము తిమిర రోగములకు చికిత్సలను తెలియపరచుటకై తిమిరరోగ ప్రతిషేధాధ్యాయము చెప్పఁబడుచున్నయది. దృష్టిరోగ విజ్ఞానీయాధ్యాయానంతరము దృష్టిరోగ ప్రతిషేధాధ్యాయము చెప్పుటయుక్తముగనుండినను ఆదృష్టిరోగములకు చికిత్సలు విశేషముగ చెప్పవలసియుండుటవలన ఆచికిత్స లను ప్రత్యేకమొక యధ్యాయముచే నిరూపించవలయునని నిశ్చయించి తంత్రకారుఁడు తిమిరరోగచికిత్సలను చెప్పుట కారంభించెను. కాచాదిరోగములకు చికిత్సలుస్వల్పముగ నుండుటవలన ఈ యధ్యాయములోనే వానిని చెప్పు చున్నాడు.

తిమిరరోగ ప్రతిషేధాధ్యాయ ప్రారంభము.

సూ॥ అథాత స్తిమిరరోగ ప్రతిషేధం వ్యాఖ్యాస్యామః ।
ఇతిహస్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ దృష్టిరోగ విజ్ఞానీయాధ్యాయ నిరూపణానంతరము తిమిరరోగచికిత్సలను తెలియపరచునట్టి తిమిరరోగ ప్రతిషేధమను నీయధ్యాయమును వివరించెదము.

తిమిరరోగచికిత్సావశ్యకత్వము.

శ్లో॥ తిమిరం కాచతాం యాతి కాచోప్యాధ్య ముపేక్షయా ।
నేత్రరోగే ష్వతో ఘోరం తిమిరం సాధయే ద్ద్రుతమ్ ॥ 1.

తా॥ తిమిరరోగమునకు చికిత్సచేయక యుపేక్షించిన యది కాచరోగముగ పరిణమించును. దానికి చికిత్సచేయకుండిన గ్రుడ్డితనము కలుగును. కావున నేత్ర రోగములయందు మిగులదారుణమైన తిమిరరోగమును శీఘ్రముగ చికిత్సించవలయును.

## తిమిరరోగమునకుజీవంత్యాదిఘృతము.

శ్లో॥ తులాం పచేత జీవంత్యా ద్రోణేఽపాం పాదశేషితే ।
తత్క్వాథే ద్విగుణం క్షీరం ఘృతప్రస్థం విపాచయేత్ ॥ 2.
ప్రపౌండరీకకాకోలీ పిప్పలీలోధ్రసైంధవైః ।
శతాహ్వామధుకద్రాక్షా సితాదారుఫలత్రయైః॥ 3.
కార్షికైః శ్నిశి తత్పీతం తిమిరాపహరం పరమ్ ।
ద్రాక్షాచందనమంజిష్ఠా కాకోలీద్వయజీవకైః ॥ 4.
సితాశతావరీమేదా పుండ్రాహ్వామధుకోత్పలైః ।
పచేజ్జీర్ణఘృతప్రస్థం సమక్షీరం పిచూన్మితైః ॥ 5.
హంతి తత్కాచతిమిరరక్తరాజీశిరోరుజః । 5½.

తా॥ పిన్నమనుబాల (100) పలములను ద్రోణప్రమాణముదకములోవైచి పాదావశేషముగ కషాయముకాచి అందులో ఘృతము (1) ప్రస్థము ఆవుపాలు 2 ప్రస్థములు కలిపి ప్రపౌండరీకము, కాకోళి, పిప్పళ్ళు, లొద్దుగు, సైంధవలవణము, సదాప, యష్టిమధుకము, ద్రాక్ష, పంచదార, దేవదారుచెక్క, త్రిఫలములు, వీనిని దినుసుకు కర్షప్రమాణముచొప్పున గ్రహించి నూరి కలిపి ఘృతపాకవిధిగ పక్వముచేసి దానినిరాత్రులయందు పానముచేయించిన తిమిరరోగములు నిశ్శేషముగ హరించును. మఱియు ద్రాక్ష, చందనము, మంజిష్టి, కాకోళి, క్షీరకాకోళి, జీవకము, సితా, (అనగా పంచదార) పిల్లిపీచర, మేద, పుండ్రాహ్వము (అనగా పుష్పల గురివింద) యష్టిమధుకము, నల్లకలువ, వీనినిదినుసుకు కర్షప్రమాణముచొప్పున గ్రహించినూరి (1) ప్రస్థము ప్రాత ఆవునేతిలో కలిపి అంగులో (1) ప్రస్థము ఆవుపాలుచేర్చి ఘృతపాకవిధిగ పక్వముచేసి పానముచేయించిన కాచము, తిమిరరోగము, రక్తరాజి, (రొప్పివిరేఖలు) తలనొప్పి యీరోగములు హరించును.

## పటోలాద్యఘృతము.

శ్లో॥ పటోలనింబకటుకాదార్వీ సేవ్యవరావృషమ్ ॥ 6.
సధనవ్యాసత్రాయంతీపర్పటం పాలికం పృథక్ ।
ప్రస్థమామలకానాం చ క్వాథయే న్నల్వణేఽంభసి ॥ 7.
తదాఢకేఽర్ధసలిలైః పిష్టైః ప్రస్థం ఘృతాత్పచేత్ ।
ముస్తభూనింబయష్ట్యాహ్వ కుటజోదీచ్యచందనైః ॥ 8.

సపిప్పలీకై స్తత్సర్పి ర్ఘ్రాణకర్ణాస్యరోగజిత్ ।
విద్రధిజ్వరదుష్టారుర్విసర్పాపచికుష్ఠనుత్ ॥ 9.
విశేషా చ్ఛుక్రతిమిరనక్తాంధ్యోష్ణాస్లదాహనుత్ । 9½.

తా॥ చేతిపొట్ల, వేము, కటుకరోహిణి, మ్రానిపసుపు. వట్టివేరు, త్రిఫలములు, అడ్డసరము, రేఁగటిదూలగోవిల, కలుక్రానుగు, పర్పాటకము ఇవిదినుసుకు (1) పలము, ఉసిరికెవరుగు (1) ప్రస్థము, ఇటుల వీనిని గ్రహించి ద్రోణప్రమాణ ముదకములోవైచి చక్కఁగకాఁచి అష్టకప్రమాణ మాకషాయమునెత్తుకొని అందులో తుంగముస్తలు, నేలవేము, యష్టిమధుకము, కొడిసె, కురువేరు, చందనము, పిప్పళ్ళు ఇవిదినుసుకు ½ పలముచొప్పున గ్రహించినూరికలిపి దానిలో (1) ప్రస్థమావునేతిని చేర్చి విధిప్రకారముపక్వముచేసి పానము చేయించిన విద్రధి, జ్వరము, దుష్టవ్రణములు, విసర్పము, అపచి, కుష్టువు, ముఖరోగములు, నాసికారోగములు, కర్ణరోగములు, ఇవినివర్తించును. ఇది పటోలాద్య ఘృతమనఁబడును. ఈఘృతము శుక్రము, తిమిరము, రేచీఁకటి ఉష్ణామ్లము అనునేత్రరోగములను నిశ్శేషముగ పోకడచును.

## త్రిఫలాఘృతము.

శ్లో॥ త్రిఫలాష్టపలం క్వాథ్యం పాదశేషం జలాఢకే ॥ 10.
తేన తుల్యపయస్కేన త్రిఫలాపలకల్కవాన్ ।
అర్ధప్రస్థో ఘృతా త్సిద్ధ స్సితయా మాక్షికేణ వా ॥ 11.
యుక్తం పిబే త్తిమిరీ తద్యుక్తం వా వరారసమ్ । 11½.

తా॥ త్రిఫలములు, (8) పలములను అఢకప్రమాణ ముదకములోవైచి పాదావశేషముగ కషాయముకాచి దానికి సమముగ ఆవుపాలనుచేర్చి అందులో త్రిఫలకల్కము (1) పలము ఆవునెయ్యి ½ ప్రస్థముకలిపి విధిప్రకారముపక్వముచేసి అందులోపంచదారచేర్చిగాని, తేనె చేర్చిగాని తిమిరరోగికి పానము చేయించవలయును. ఇది త్రిఫలాఘృతమనఁబడును. ఈఘృతమును త్రిఫలకషాయములోకలిపి దోషదూష్యాదులననుసరించి తిమిరరోగికిపానము చేయించవలయును.

## మహాత్రైఫలఘృతము.

శ్లో॥ యష్టిమధుద్వికాకోళీవ్యాఘ్రీకృష్ణామృతోత్పలైః ॥ 12.
పాలికై స్ససితా ద్రాక్షై ర్ఘృతప్రస్థం పచే త్సమైః ।
అజాక్షీరవరావాసా మార్కవస్వరసైః పృథక్ ॥ 13.
మహాత్రైఫలమి త్యేత త్పరం దృష్టివికారజిత్ । 13½.

తా॥ మేఁకపాలు (1) ప్రస్థము, త్రిఫలరసము (1) ప్రస్థము, అడ్డసరస్వరసము (1) ప్రస్థము, గుంటగలగరస్వరసము (1) ప్రస్థము ఆవునెయ్యి (1) ప్రస్థము ఇటుల వీని నేకముచేసి అందులో యష్టిమధుకము, కాకోళి, క్షీరకాకోళి, వ్రాకుడు, పిప్పళ్ళు, తిప్పతీఁగె, నల్లకలువ, పంచదార, ద్రాక్ష వీనిని దినుసుకు (1) పలము చొప్పున గ్రహించినూరి కలిపి ఘృతపాకవిధిగ పక్వముచేయవలయును. ఇది మహాత్రైఫల ఘృతమనఁబడును. దృష్టిరోగమును నిశ్శేషముగ పోకడచును.

## తిమిరరోగమున త్రిఫలోపయోగము.

శ్లో॥ త్రైఫలేనాథ హవిషా లిహాన స్త్రిఫలాం నిశి ॥ 14.
యష్టీమధుకసంయుక్తాం మధునా చ పరిప్లుతామ్ ।
మాస మేకం హితాహారః పిబన్నామలకోదకమ్ ॥ 15.
సౌవర్ణం లభతే చక్షు రిత్యాహ భగవాన్నిమిః । $15\frac{1}{2}$.

తా॥ త్రిఫలాఘృతములో త్రిఫలములు, యష్టిమధుకము వీనిని చూర్ణముచేసి కలిపి అందులో తేనెబోసి దానిని (1) మాసమువరకు రాత్రులయందు సేవింపుచు హితాహారములను భుజింపుచు ఉసిరికకషాయమును పానము చేయుచు నుండిన గరుడుని వంటి దూరదృష్టి నేత్రములకుకలుగునని త్రికాలజ్ఞానసంపన్నుఁడైన నిమిచక్రవర్తి వంచిచియున్నాడు.

శ్లో॥ తాప్యాయో హేమయష్ట్యాహ్వ సితాజీర్ణాజ్యమాక్షికైః॥ 16.
సంయోజితా యథాకామం తిమిరఘ్నీ వరావరా । $16\frac{1}{2}$.

తా॥ ధాతుమాక్షికము, ఉక్కు, బంగారు, యష్టిమధుకము, పంచదార, ప్రాఁతనెయ్యి, తేనె వీనితోడ త్రిఫలములు నాయాదోషానుగుణముగ సేవించిన తిమిరరోగము హరించును.

## తిమిరరోగికి త్రిఫలకషాయపానము.

శ్లో॥ సఘృతం వా వరాక్వాథం శీలయే త్తిమిరామయీ ॥ 17.
అపూపసూపసక్తూన్ వా త్రిఫలాచూర్ణసంయుతాన్ । $17\frac{1}{2}$.

తా॥ తిమిరరోగముగలవాఁడు త్రిఫలకషాయములో నెయ్యినికలిపి పానము చేయవలయును; లేక భక్ష్యము పప్పుసక్తువులు వీనిలో త్రిఫలముల చూర్ణమును కలిపి భక్షింపవలయును.

## తిమిరరోగికి త్రిఫలపాయసాద్యుపయోగము.

శ్లో॥ పాయసం వా వరాయుక్తం శీతం సమధుశర్కరమ్ ॥ 18.

ప్రాత ర్భక్తస్య వా పూర్వ మద్యాత్పథ్యాం పృథక్పృథక్ ।
మృద్వీకాం శర్కరాక్షౌద్రై స్సతతం తిమిరాతురః ॥ 19.

తా॥ తిమిరరోగముగలవాఁడు ప్రాతఃకాలమునందు పాయసములో త్రిఫలములు తేనె, శర్కర వీనినిచేర్చి పాయసముచల్లారినపిదప భుజింపవలయును; లేక యాహారమునకుముందు కరక్కాయనుగాని ద్రాక్షనుగాని శర్కర తేనె వీనితోడ విశ్వేరుగ ప్రతిదినము భుజింపుచుండవలయును.

## తిమిరరోగహరచూర్ణాంజనము.

శ్లో॥ స్రోతోజాంశాం శ్చతుష్షష్టిం తామ్రారూప్యకాంచనైః ।
యుక్తాన్ ప్రత్యేక మేకాంశై రంధమూషోదరస్థితాన్ ॥ 20.
ధ్మాపయిత్వా సమావృత్తం తత స్తచ్చ నిషేచనేత్ ।
రసస్కంధకషాయేషు సప్తకృత్వః పృథక్పృథక్ ॥ 21.
వైడూర్యముక్తాశంఖానాం త్రిభి ర్భాగై ర్యుతం తతః ।
చూర్ణాంజనం ప్రయుంజీత తత్సర్వతిమిరాపహమ్ ॥ 22.

తా॥ సౌవీరాంజనము (64) భాగములు, రాగి, ఉక్కు, వెండి, బంగారు, ఇవిప్రత్యేక మొక్కొకభాగము ఇటుల వీనినిమూసలోనుంచి కరిగించి మధురాదిగణ ద్రవ్యకషాయములోముంచవలయును. ఇటుల (7) పర్యాయములు చేయవలయును. పిదపదానిలో వైడూర్యము, ముత్యములు, శంఖము వీనినిదినుసుకొకభాగముచొప్పున చేర్చి చక్కఁగ చూర్ణము చేయవలయును. ఇది చూర్ణాంజనమనఁబడును. దీనిని ప్రయోగించిన తిమిరరోగములన్నియు నివర్తించును.

## తిమిరార్మాదినేత్రరోగహరాంజనము.

శ్లో॥ మాంసీత్రిజాతకాయః కుంకుమనీలోత్పలాభయాతుత్థైః ।
సితకాచ శంఖఫేనక మరిచాంజన పిప్పలీమధుకైః ॥ 23.
చంద్రేఽశ్వినీసనాథే సుచూర్ణితై రంజయేదుగళ మక్ష్ణోః ।
తిమిరార్మరక్తరాజీకండూకాచాదిశమ మిచ్ఛన్ ॥ 24.

తా॥ తిమిరము, అర్మము, రక్తరాజి, దురద, కాచము మొదలగు నేత్రరోగములను తొలఁగించుకొనుటకిచ్ఛగలవారు, జటామాంసి, త్రిజాతకములు, ఉక్కు, కుంకుమపువ్వు, నల్లకలువ, కరక్కాయలు, మైలుతుత్తము, సితకాచము, (అనఁగా తెల్లగాజు) శంఖము, సముద్రఫేనుఁము, మిరియాలు, సౌవీరాంజనము, పిప్పళ్ళు, యష్టిమధుకము వీనిని సమభాగములుగ గ్రహించి చక్కఁగచూర్ణము చేసియుంచు

కొని చంద్రుఁడు అశ్వినీ నక్షత్రములో ప్రవేశించియుండు కాలమునందు నేత్రముల కంజనము వేయించుకొనవలయును.

కఫజతిమిరరోగహరాంజనము.

శ్లో॥ మరిచవరలవణభాగౌ భాగౌ ద్వౌ కణ సముద్రఫేనాభ్యామ్ ।
సౌవీరభాగనవకం చిత్రాయాం చూర్ణితం కఫామయజిత్ ॥ 25.

తా॥ మిరియాలు, సైంధవలవణము ఇవి (2) భాగములు; పిప్పళ్ళు, సముద్రపునురుగు ఇవి (2) భాగములు; సౌవీరాంజనము (9) భాగములు నిటులవీనిని నొకటిగాజేర్చి చక్కఁగ చూర్ణము చేసి చిత్రానక్షత్రమున అంజనము వేసికొనిన కఫజతిమిరరోగము హరించును.

దృష్టిప్రసాదనాంజనము.

శ్లో॥ ద్రాక్షామృణాళీస్వరసే క్షీరమద్యవసాసు చ ।
పృథగ్దివ్యాప్సు స్రోతోజం సప్తకృత్వో నిషేచయేత్ ॥ 26.
తచ్చూర్ణితం స్థితం శంఖే దృక్ప్రసాదన మంజనమ్ ।
శస్తం సర్వాక్షిరోగేషు విదేహపతినిర్మితమ్ ॥ 27.

తా॥ ద్రాక్షస్వరసము, తామరతూండ్లస్వరసము, ఆవుపాలు, మద్యము, కొవ్వు, దివ్యోదకము వీనిలో సౌవీరాంజనమును ప్రత్యేకప్రత్యేకముగ నేడుమార్లు భావనచేసి చక్కఁగచూర్ణించి శంఖములో నుంచుకొనవలయును. ఈయంజనము నేత్రములకు విశేషశక్తిని నైర్మల్యమును కలుగజేయును. నేత్రరోగములయం దన్నిటియందును మిగులశ్రేష్ఠము. ఇది నిమిచక్రవర్తినిర్మితము.

భాస్కరచూర్ణము.

శ్లో॥ నిర్దగ్ధం బాదరాంగారై స్తుత్థం చేత్తం నిషేచితమ్ ।
క్రమాత్ దజాపయస్సర్పిః క్షౌద్రే తస్మా త్పలద్వయమ్ ॥ 28.
కార్షికై స్తాప్యమరిచ స్రోతోజకటుకానతైః ।
పటురోధ్రశిలాపథ్యా కిణ్వై లాంజనఫేనికైః ॥ 29.
యుక్తం పలేన యష్ట్యాశ్చ మూషాంతర్ధ్మాతచూర్ణితమ్ ।
హంతికాచార్మనక్తాంధ్య రక్తరాజీ స్సుశీలితః ॥ 30.
చూర్ణో విశేషా త్తిమిరం భాస్కరో భాస్కరో యథా ।30½.

తా॥ రేఁగుకట్టెలనిప్పులో మైలుతుత్తమును కాల్చి మేఁకపాలు, ఆవునెయ్యి, తేనెవీనిలో క్రమముగ ముంచవలయును. ఇటుల నేడుపర్యాయములుశుద్ధి

చేసిన మైలుతుత్తము (2) పలములు, స్వర్ణమాక్షీకము, మిరియాలు, సౌవీరాంజనము, కటుకరోహిణి, గ్రంథితగరము, సైంధవలవణము, లొద్దుగు, మణిశిల, కరక్కాయలు, పిప్పళ్ళు, ఏలకులు, సౌవీరాంజనము, సముద్రపునురుగు ఇవిదినుసులొకకర్షము యష్టి మధుకము (1) పలము ఇటులవీనినన్నిటిని మూసలోనిడి కరిగించి గ్రహించి చక్కగ చూర్ణము చేయవలయును. దీనిని భాస్కర చూర్ణమనిచెప్పుదురు ఇదిసూర్యుడంధ కారమును నశింపజేయుభంగి తిమిరరోగమును నశింపజేయును. మఱియు కాచము, అర్మము, కచీకటి, రక్తరేఖలు అను నేత్రరోగములు సగాహరించును.

## తిమిరాంతకాంజనము.

శ్లో॥ త్రింశద్భాగా భుజంగస్య గంధపాషాణపంచకమ్ ॥ 31.
శుల్బతాలకయో ర్ద్వౌద్వౌ వంగస్సైకో౽ంజనాత్త్రయమ్ ।
అంధమూషీకృతం ధ్మాతం పక్వం విమల మంజనమ్ ॥ 32.
తిమిరాంతకరం లోకే ద్వితీయ ఇవ భాస్కరః । 32½.

తా॥ సీసము (30) భాగములు, గంధపాషాణము (5) భాగములు, రాగి (2) భాగములు, తాళకము (2) భాగములు, వంగము (1) భాగము, సౌవీరాంజనము (3) భాగములు వీనినొకటిగచేర్చి మూసలోనిడి కరిగించి చూర్ణముచేసి అంజనము వేయవల యును. ఇది సూర్యుడంధకారమును పోకడచు చందంబున తిమిరరోగమును పోకడచును.

## తుత్థాంజనము.

శ్లో॥ గోమూత్రేచ్ఛగణరసే౽మ్లకాంజికే చ స్త్రీస్తన్యే హవిషి
విషే చ మాక్షికే చ। యత్తుత్థం జ్వలిత మనేకశో నిషిక్తం
త త్కుర్యా ద్గరుడసమం నరస్య చక్షుః ॥ 33.

తా॥ మైలుతుత్తమును నిప్పులోచక్కగకాల్చి గోమూత్రము, ఆవుపేడ రసము, పులికడుగు, చనుబాలు, ఆవునెయ్యి, వసనాభి, తేనె వీనియందు క్రమముగ ముంచవలయును. ఇటుల (7) పర్యాయములు ముంచి శుద్ధిచేయబడిన మైలుతుత్తమును అంజనము వేసిన మనుజునికి గరుడునితోసమమైన దృష్టిశక్తిగలుగును.

## అంజనశలాకా.

శ్లో॥ త్రైఫ్లాజలం భృంగరసం సవిషాజ్య మజాపయః ।
యష్టీరసం చ యత్సీసం సప్తకృత్వః పృథక్పృథక్ ॥ 34.
తప్తం తప్తం పాయితం త చ్ఛలాకా నేత్రే యుక్తా సాంజ

నాసంజనా వా । తైమిర్యార్మస్రావపైచ్ఛిల్యపైల్లం కండూం
జాడ్యం రక్తరాజీం చ హంతి ॥ 35.

తా॥ సీసమును కరిగించి త్రిఫలకషాయము, గుంటగలగరాకుస్వరసము, వస నాభి, ఆవునెయ్యి, మేకపాలు, యష్టిమధుకస్వరసము వీనిలో ప్రతిదానియందు ముంచవలయును. ఇటుల (7) పర్యాయములుచేసి యాసీసముచే శలాకనుచేయవల యును. దానిని అంజనసహితముగాని అంజనరహితముగాని నేత్రములలో ప్రయో గించిన తిమిరము, అర్మము, స్రావము, పైచ్ఛిల్యము, పిల్లరోగము, దురద, జాడ్యము (అనఁగాదృష్టికిశక్తితగ్గియుండుట) రక్తరేఖలు అనురోగములు హరించును.

దృష్టిశక్తికరాంజనము.

శ్లో॥ రసేంద్రభుజగౌ తుల్యౌ తయో స్తుల్య మథాంజనమ్ ।
ఈషత్కర్పూరసంయుక్త మంజనం నయనామృతమ్ ॥ 36.
యో గృధ్ర స్తరుణరవిప్రకాశగల్ల స్తస్యాస్యం సమయ
మృతస్యగోశకృద్భిః । నిర్దగ్ధం సమఘృత మంజనం చ పేష్యం
యోగోఽయం నయనబలం కరోతి గార్ధ్రిమ్ ॥ 37.

తా॥ శుద్ధిచేసినరసము, శుద్ధిచేసినసీసము ఇవిసమభాగములు; వీనికిసమము సౌవీరాంజనము, ఇటులవీనినేకముచేసి అందులో (16) వ భాగము పచ్చకర్పూర మునుచేర్చి నూరి కంటికిఅంజనము వేసినమిగుల హితముకలుగును. తిమిరరోగము హరిం చును. మఱియు బాలసూర్యునితో సమమైనకాంతిగల చెక్కిళ్లతోఁగూడియుండు నదియు, యుక్తకాలములో మృతిజెందినదియునైన గద్దముఖమును గ్రహించి గోమయ పిడకలలోనునిచికాల్చి యాభస్మములో నెయ్యి, సౌవీరాంజనము వీనిని సమభాగ ములుగచేర్చి చక్కఁగ చూర్ణముచేసి కంటికంజనమువేసిన గద్దతోసమమైన దృష్టి శక్తికలుగును.

శ్లో॥ కృష్ణం సర్పవదనే సహవిష్కం దగ్ధ మంజన మనిస్సృత
ధూమమ్ । చూర్ణితం నళదపత్రవిమిశ్రం భిన్నతామర
మపి రక్షతి చక్షుః ॥ 38.

తా॥ నేతిలో సౌవీరాంజనమునుకలిపి కృష్ణసర్పముయొక్క నోటియందిడి పొగబైలువెడలకుండునటుల నేరుపిడకలతోకాల్చి దానితోడ జటామాంసి యాకును చేర్చి చూర్ణముచేసి నేత్రములకంజనమువేసిన నేత్రమందలి నల్లగ్రుడ్డునకుభిన్నము కలిగియుండినను అది చక్కఁబడును.

## కుక్కుటవిష్ఠాంజనము.

శ్లో॥ కృష్ణం సర్పం మృతం న్యస్య చతురశ్చాపి వృశ్చికాన్ ।
క్షీరకుంభే త్రిసప్తాహం క్లేదయిత్వాథ మంథయేత్ ॥ 39.
తత్ర యన్నవనీతం స్యాత్ తద్భక్షయిత్వా తేన కుక్కుటమ్ ।
అంధ స్తస్య పురీషేణ ప్రేక్షతే ద్రుత మంజనాత్ ॥ 40.

తా॥ మట్టికుండలో ఆవుపాలనుబోసి యందులో స్వయముగ చచ్చిన కృష్ణసర్పము (1) తేళ్ళు (4) వైచి చక్కఁగమూసి (21) దినములవరకుంచి పిదప దానిని చక్కఁగ చిలికి వెన్నదీసి ఆవెన్నను కోడికితినిపించి యాకోడియొక్క విష్ఠముచే నేత్రములకంజనము వేసిన గుడ్డివానికిసయితము నిస్సంశయముగ దృష్టిశక్తికలుగును.

## దృష్టిశక్తికరరసక్రియ.

శ్లో॥ కృష్ణసర్పవసాశంఖః కతకాత్ఫల మంజనమ్ ।
రసక్రియేయ మచిరా దంధానాం దర్శనప్రదా ॥ 41.

తా॥ కృష్ణసర్పముయొక్క క్రొవ్వు, శంఖము, చిల్లగింజలు, సౌవీరాంజనము వీనినొకటిగచేర్చి నూరి చేసిన రసక్రియ గ్రుడ్డివారికిసయితము అతిశీఘ్రముగ దృష్టిని కలుగఁజేయును.

## అప్రతిసారాంజనము.

శ్లో॥ మరిచాని దశార్ధపిచు స్తాప్యా త్తుత్థా త్ఫలం పిచు ర్యష్ట్యాః ।
క్షీరార్ద్రపిష్ట మంజన మప్రతిసారాఖ్య ముత్తమం తిమిరే॥ 42.

తా॥ మిరియాలు (10) స్వర్ణమాక్షికము (½) కర్షము, మైలుతుత్తము (1) పలము, యష్టిమధుకము (1) కర్షము వీనిని అవుపాలలో తడిపి చక్కఁగకాల్చి అంజనము వేయవలయును. ఇది అప్రతి సారాంజనమనఁబడును. తిమిరరోగమునందు మిగుల ప్రశస్తమైనది.

## తిమిరరోగమునకు అక్షబీజాదిఘుటికలు.

శ్లో॥ అక్షబీజమరిచామలకత్వక్తుత్థయష్టిమధుకై * ర్జలపిష్టైః ।
ఛాయయైవ ఘుటికాః పరిశుష్కా నాశయంతి తిమిరా ణ్యచిరేణ॥

---

* స్తనపిష్టైః.

తా॥ తాడివిత్తులు, మిరియాలు, ఉసిరికెవరుగు, మైలుతుత్తము, యష్టి మధుకము వీనిని సమభాగములుగ గ్రహించి యుదకముతో చక్కఁగనూరి గుటికలు జేసి నీడనెండించి దాని నంజనము వేసిన తిమిరరోగమతిశీఘ్రముగ నివర్తించును.

## షణ్మాక్షికయోగము.

శ్లో॥ మరిచామలకజలోద్భవతుత్థాంజనతాప్యధాతుభిః క్రమవృద్ధైః।
షణ్మాక్షికఇతి యోగ స్తిమిరార్మక్లేదకాచకండూ ర్ఘ్నాంతా ॥

తా॥ మిరియాలు (1) భాగము, ఉసిరికెవరుగు (2) భాగములు, జలోద్భవము (అనగా మండూకబ్రహ్మి లేక తెల్లతామర) (3) భాగములు, మైలుతుత్తము (4) భాగములు, సౌవీరాంజనము (5) భాగములు, స్వర్ణమాక్షికము (6) భాగములు, నిటుఁనీద్రవ్యములను గ్రహించి నూరిఅంజనము వేయవలయును. ఇదిషణ్మాక్షిక యోగమనఁబడును. తిమిరరోగము, అర్మము, జలస్రావము, కాచము, దురద వీనిని పోగొట్టును.

## రత్నాదిచూర్ణాంజనము.

శ్లో॥ రత్నాని రూప్యం స్ఫటికం సువర్ణం స్రోతోంజనం తామ్ర
మయ స్సశంఖమ్ । కుచందనం లోహితగైరికం చ చూర్ణాం
జనం సర్వదృగామయఘ్నమ్ ॥ 45.

తా॥ వజ్రాదిరత్నములు, వెండి, స్ఫటికము, బంగారు, సౌవీరాంజనము, రాగి, ఉక్కు, శంఖము, కుచందనము, కుంకుమపువ్వు, జేగురుతాయి వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణము చేయవలయును. దీనిని చూర్ణాంజనమనియెదరు. ఇది నేత్రరోగములన్నిటిని పోగొట్టును.

## దృష్టిబలకరనస్యము.

శ్లో॥ తిలతైల మక్షతైలం భృంగస్వరసోఽసనా చ్చ నిర్యూహః ।
అయసపాత్రవిపక్వం కరోతి దృష్టే ర్బలం నస్యమ్ ॥ 46.

తా॥ నువ్వులనూనె, తాడినూనె, గుంటగలగరాకు స్వరసము, వేగిసకషాయము వీనిని సమభాగములుగ గ్రహించి యినుపపాత్రలోబోసి చక్కఁగ పాకముచేసి దానిచే నస్యముచేయించిన దృష్టికి విశేషబలము కలుగును.

## తిమిరరోగమున స్నేహపానరక్తమోక్షణాదులు.

శ్లో॥ దోషానురోధేన చ నైకశ స్తం స్నేహాస్రవిస్రావణరేకనస్యైః।
ఉపాచరే దంజనమూర్ధ్నవస్తివస్తిక్రియాతర్పణలేపసేకైః ॥ 47.

తా॥ తిమిరరోగమును ఆయాదోషానుగుణముగ స్నేహపానము, రక్తమోక్షణము, విరేచనము, నస్యము, సూత్రస్థానములో గండూషాదివిధ్యధ్యాయములో చెప్పియుండు మూర్ధవస్తి, వస్తివిధ్యధ్యాయములో చెప్పియుండు నిరూహాదివస్తులు, లేపము, సేకము వీనిచే ప్రయత్నముతో చికిత్సింపవలయును.

శ్లో॥ సామాన్యం సాధన మిదం ప్రతిదోష మత శ్శృణు। 47½.

తా॥ ఇటుల తిమిరరోగములకన్నిటికి సాధారణముగ చికిత్సలు చెప్పఁబడినవి. వాతాదిదోషములచే జనించిన తిమిరాది నేత్రరోగములకు నాయాదోషానుగుణముగ విశేషచికిత్సలిఁక చెప్పఁబడును.

## వాతజతిమిరరోగచికిత్స.

శ్లో॥ వాతజే తిమిరే తత్ర దశమూలాంభసా ఘృతమ్॥ 48.
క్షీరే చతుర్గుణే శ్రేష్ఠాకల్కపక్వం పిబే త్తతః।
త్రిఫలాపంచమూలానాం కషాయం క్షీరసంయుతమ్॥ 49.
ఏరండతైలసంయుక్తం యోజయే చ్చ విరేచనమ్। 49½.

తా॥ వాతజ తిమిరరోగమునందు దశమూలముల కషాయములో (1) ప్రస్థము ఆవునెయ్యి (4) ప్రస్థములు ఆవుపాలు త్రిఫలముల కల్కము వీనినిచేర్చి విధిప్రకారము పక్వముచేసి పానము చేయించవలయును. పిదప త్రిఫలములు పంచమూలములు వీని కషాయములో ఆవుపాలు, ఆముదముచేర్చి విరేచనమున కిప్పించవలయును.

## జీవంతీతైలము.

శ్లో॥ సమూల * జాలజీవంతీతులాం ద్రోణేఽంభసః పచేత్॥ 50.
అష్టభాగస్థితే తస్మిం స్తైలప్రస్థం పచే స్సమే।
బలాత్రితయజీవంతీవరీమూలైః పలోన్మితైః॥ 51.
యష్టీపలై శ్చతుర్భి శ్చ లోహపాత్రే విపాచయేత్।
లోహఏవ స్థితం మాసం నావనా దూర్ధ్వజత్రుజాన్॥ 52.
వాతపిత్తామయాన్ హంతి త ద్విశేషా ద్దృగామయాన్।
కేశాస్యకంధరాస్కంధ పుష్టిలావణ్య కాంతిదమ్॥ 53.

తా॥ మనుబాలచెట్టును సమూలముగ (100) పలములుగ్రహించి ద్రోణప్రమాణముదకములోవైచి (8) వ భాగము మిగులునటుల కషాయముకాచి అందులో (1) ప్రస్థము నువ్వులనూనె, (1) ప్రస్థము ఆవుపాలుపోసి, ముత్తవపులగము, పెద్దముత్తవ

---

* జాతీ.

పులగము, బలుసు, మనుబాల, పిల్లిపీచరవేళ్ళు ఇవి దినుసుకొక్కొక్కపలము యష్టి మధుకము (4) పలములు వీనిని నూరి కలిపి యినుపపాత్రలో విధిప్రకారము పక్వముచేసి యినుపపాత్రలో (1) మాసము వరకుంచి పిదప నస్యము చేయించిన మెడ కొంకులకు పైభాగమునందు జనించునట్టి రోగములన్నియు హరించును. వాతపిత్తాదుల వలనజనించు నేత్రరోగములన్నిటిని విశేషముగఁబోఁగొట్టును. తలవెంట్రుకలు వృద్ధి పొంది నల్లగనగును. మెడ, భుజశిరము వీనికి పుష్టికలుగును. శరీరమునకు కాంతి లావణ్యము కలుగును.

## జత్రూర్ధ్వరోగములకు ఏరాండాదితైలము.

శ్లో॥ సితైరండజటాసింహీ ఫలదారువచానతైః ।
ఘోషయా బిల్వమూలైశ్చ తైలం పక్వం పయోన్వితమ్ ॥
నస్యం సర్వోర్ధ్వజత్రూత్థ వాతశ్లేష్మామయాంత్రిజిత్ । 54½.

తా॥ తెల్లాముదపువేళ్ళు, వాకుడుపండ్లు, దేవదారుచెక్క, వస, గ్రంథితగరము, గొబ్బిచెట్టు, మారేడువేళ్ళు వీనిని నూరి నువ్వులనూనెలో చేర్చి నూనెకుసమము ఆవుపాలను కలిపి విధిప్రకారము పక్వముచేసి నస్యము చేయించిన వాతశ్లేష్మముల వలన మెడకొంకులకు పైభాగమునందు జనించిన రోగములన్నియు నశించును.

## తిమిరరోగమునకు వ్యాఘ్రవసాద్యంజనము.

శ్లో॥ రసాంజనేచ నైయాఘ్రీ వారాహీ వా ప్రశస్యతే ॥ 55.
గృధ్రాహికుక్కుటోత్థా వా మధుకేనాన్వితా పృథక్ । 55½.

తా॥ తిమిరరోగమునందు కండ్లకు పెద్దపులికొవ్వునుగాని పందికొవ్వునుగాని అంజనము వేయవలయును లేక గ్రద్ద, పాము, కోడి వీనికొవ్వులను యష్టిమధుకముతో చేర్చి ప్రత్యేక ప్రత్యేకముగ నేత్రములకంజనము వేసిన హితముకలుగును.

## సౌవీరాంజనోపయోగక్రమము.

శ్లో॥ ప్రత్యంజనే చ స్రోతోజం రసక్షీరఘృతే క్రమాత్ ॥ 56.
నిషిక్తం పూర్వవద్యోజ్యం తిమిరఘ్న మనుత్తమమ్ । 56½.

తా॥ సౌవీరాంజనమును మాంసరసము క్షీరము ఘృతము వీనిలో క్రమముగ ముంచి అంజనయోగము లన్నిటియందును చేర్చవలయును. ఇటులచేసిన తిమిరరోగము హరించును.

## తిమిరరోగమునతర్పణచికిత్స.

శ్లో॥ న చే దేవం శమం యాతి తత స్తర్పణ మాచరేత్ ॥ 57.

తా॥ పైనచెప్పిన ప్రకారము చికిత్సలనుచేసియు వాతజతిమిరరోగము శమించకయుండిన తర్పణ చికిత్సలను చేయవలయును.

వాతజతిమిరరోగమునకు తర్పణౌషధము.

శ్లో॥ శతాహ్వా కుష్ఠనలద కాకోళీద్వయయష్టిభిః।
ప్రపౌండరీక సరళపిప్పలీ దేవదారుభిః॥ 58.
సర్పిరష్టగుణక్షీరం పక్వం తర్పణ ముత్తమమ్। 58½.

తా॥ సదాప, చెంగల్వకోష్టు, వట్టివేరు, కాకోళి, క్షీరకాకోళి, యష్టిమధుకము, ప్రపౌండరీకము, సరళదేవదారు, పిప్పళ్లు, దేవదారు, వీనిని సమభాగములుగ గ్రహించినూరి ఆవునెయ్యిలోకలిపి నేతి కెనిమిదింతలావుపాలుపోసి విధి ప్రకారముపక్వము చేసిన నది శ్రేష్ఠమైన తర్పణౌషధమనఁబడును.

ప్రకారాంతరతర్పణౌషధము.

శ్లో॥ మేదస స్తర్పణద్రవ్యైః సహా దుగ్ధసిద్ధాత్తజాహతాత్॥ 59.
ఉద్ధృతం సాధితం తేజో మధుకోశీరచందనైః।
శ్వావిచ్ఛల్యకగోధానాం దక్షతిత్తిరిబర్హిణామ్॥ 60.
పృథక్పృథ గనేనైవ విధినా కల్పయే ద్వసామ్। 60½.

తా॥ ఆవుపాలలో జింకకొవ్వును కలిపి చక్కఁగ కాఁచి యాపాలలోనుండి నెయ్యి తీసి ఆనేతిలో యష్టిమధుకము, వట్టివేరు, చందనము వీనిని సమభాగములుగ నూరిచేర్చి విధిప్రకారము పక్వముచేసిన నది తర్పణౌషధములలో మిగులశ్రేష్ఠముగ నుండును. అడవిపంది, శల్యకమనుమృగము, ఉడుము, కోడి, తిత్తిరిపక్షి, నెమలి వీనికొవ్వులను ప్రత్యేక ప్రత్యేకముగ ఆవుపాలలోకలిపి కాచి దానిలోనుండితీసిన ఘృతమునందు యష్టిమధుకము వట్టివేరు చందనము వీనినిసమభాగములుగ గ్రహించి నూరి కలిపి పక్వముచేసి తర్పణౌషధమును ప్రయోగించవలయును.

వాతజతిమిరరోగమునకు పుటపాకనిరూహనస్యాదులు.

శ్లో॥ ప్రసాదనం స్నేహనం చ పుటపాకం ప్రయోజయేత్॥ 61.
వాతపీనసవచ్చాత్ర నిరూహం సానువాసనమ్। 61½.

తా॥ వాతజతిమిరరోగమునకు సూత్రస్థానములో తర్పణపుటపాకవిధ్యధ్యాయములో చెప్పియుండు ప్రసాదన, స్నేహన, పుటపాకములను వాతజ తిమిరరోగమునందు ప్రయోగించవలయును. మఱియు వాతపీనసమునకు చెప్పియుండునటుల నిరూహానువాసనవస్తి కర్మలను చేయవలయును.

## పిత్తజతిమిరరోగచికిత్స.

శ్లో॥ పిత్తజే తిమిరే సర్పిర్జీవనీయఫలత్రయైః ॥ 62.
విపాచితం పాయయిత్వా స్నిగ్ధస్య వ్యధయే త్సిరామ్ । 62½.

తా॥ పిత్తమువలనజనించిన తిమిరరోగముకలవానికి జీవనీయగణద్రవ్యములు, త్రిఫలములు, వీనినినూరి ఆవునేతిలోకలిపి పక్వముచేయఁబడినఘృతమును పానము చేయించి పిదప స్నేహకర్మనుచేయించి సిరలను శోధించవలయును.

## పిత్తజతిమిరరోగమున విరేచనము.

శ్లో॥ శర్కరైలాత్రివృచ్చూర్ణైర్మధుయుక్తై ర్విరేచయేత్ ॥ 63.

తా॥ పిత్తజతిమిరరోగమున పంచదార, ఏలకులు, తెల్లతెగడచూర్ణము వీని నొకటిగచేర్చి తేనెలోకలిపి విరేచనమునకొసంగవలయును.

## పిత్తజతిమిరరోగమున సేకలేపాదులు.

శ్లో॥ సుశీతాన్ సేకలేపాదీ న్యుంజ్యా న్నేత్రాస్యమూర్ధసు । 63½.

తా॥ పిత్తజతిమిరరోగముగలవానికి నేత్రములు, ముఖము, శిరము వీనియందు మిక్కిలిచల్లగనుండు సేకము, లేపము మొదలగువానిని ప్రయోగించవలయును.

## పిత్తజతిమిరరోగహరాంజనము.

శ్లో॥ సారిబా పద్మకోశీర ముక్తాశాబరచందనైః ॥ 64.
వర్తి శ్శస్తాంజనే చూర్ణ స్తథా పత్రోత్పలాంజనైః ।
సనాగపుష్పకర్పూరయష్ట్యాహ్వాస్వర్ణగైరికైః ॥ 65.

తా॥ పిత్తమువలనజనించిన తిమిరరోగమునకు నల్లసుగంధిపాల, పద్మకము, వట్టివేరు, ముత్యములు, తెల్లలొద్దుగు, చందనము వీనినిసమభాగములుగ గ్రహించి నూరి కణికజేసి చాదిఅంజనము వేసినను, పైద్రవ్యములను చూర్ణముచేసి అంజనము వేసినను, ఆకుపత్రి, నల్లకలువ, సౌవీరాంజనము, నాగకేసరములు, పచ్చకర్పూరము, యష్టిమధుకము, జేగురుఱాయి వీనినిచూర్ణముచేసి అంజనము వేసినను హితముకలుగును.

## పిత్తజతిమిరరోగమున సౌవీరాద్యంజనము.

శ్లో॥ సౌవీరాంజనతుత్థకశ్శృంగీ ధాత్రీఫలస్ఫటికకర్పూరమ్। పంచాంశం
పంచాంశం త్ర్యంశ మష్టైకాంశ మంజనం తిమిరఘ్నమ్ ॥ 66.

తా॥ సౌవీరాంజనము (5) భాగములు, మైలుతుత్తము (5) భాగములు, కర్కాటకశృంగి (3) భాగములు, ఉసిరికెపండ్లు (3) భాగములు, పచ్చకర్పూరము (1) భాగము వీనినొకటిగచేర్చి చూర్ణముచేసి అంజనమువేసిన పిత్తజతిమిరరోగము హరించును.

పిత్తజతిమిరరోగమునకు నస్యము.

శ్లో॥ నస్యే చాజ్యం శృతం క్షీరజీవనీయసితోత్పలైః। 66½.

తా॥ ఆవునెయ్యి (1) భాగము, ఆవుపాలు (4) భాగములు వీనినేకముజేసి అందులో జీవనీయగణద్రవ్యములు, తెలకలువ వీనిని సమభాగములుగ గ్రహించినూరి కలిపి విధిప్రకారము పక్వముచేసి పిత్తజతిమిరరోగము కలవారికి నస్యము చేయించవలయును.

కఫజతిమిరరోగచికిత్స.

శ్లో॥ శ్లేష్మోద్భవేఽమృతాక్వాథ వరాకణశృతం ఘృతమ్॥ 67.
విధ్యేత్సిరాం సీతవతో దద్యా చ్చాను విరేచనమ్।
క్వాథం పూగాభయా శుంఠీకృష్ణాకుంభనికుంభజమ్॥ 68.

తా॥ కఫమువలనజనించిన తిమిరరోగమునకు తిప్పతీఁగె కషాయములో ఆవునెయ్యికలికి అందులో త్రిఫలములు, పిప్పళ్ళు వీనినినూరికలిపి విధిప్రకారము పక్వము చేయఁబడిన యాఘృతమును పానముచేయించి పిదప సిరలను వేధించుటయేగాక, పోకలు, కరక్కాయలు, సొంటి, పిప్పళ్ళు, తెగడ, దంతివేరు వీనిని సమభాగములుగ చేర్చి కాఁచిన కషాయమును విరేచనార్థము నొసంగవలయును.

కఫజతిమిరరోగమునకు నస్యము.

శ్లో॥ హ్రీబేరదారుద్వినిశాకృష్ణాకల్కైః పయోన్వితైః।
ద్విపంచమూలనిర్యూహే తైలం పక్వం చ నావనమ్॥ 69.

తా॥ శ్లేష్మజతిమిరరోగమునకు దశమూలకషాయములో నువ్వులనూనె ఆవుపాలు వీనిని సమభాగములుగపోసి అందులో, కురువేరు, దేవదారు, పసుపు, మ్రానిపసుపు, పిప్పళ్లు వీనిని సమభాగములుగ గ్రహించి నూరికలిపి విధిప్రకారము పక్వము చేయఁబడిన తైలముచే నస్యము చేయించవలయును.

విమలాకోకిలావర్తులు.

శ్లో॥ శంఖ ప్రియంగునేపాళీ కటుత్రిక ఫలత్రికైః।
దృగ్వైమల్యాయ విమలా వర్తి స్స్యా త్కోకిలావ్యసః॥ 70.

కృష్ణలోహరజోవ్యోష సైంధవ త్రిఫలాంజనైః । 70½.

తా॥ శంఖము, త్రేంకణము, నేపాళీ (అనగ మణిశిల) త్రికటుకములు, త్రిఫలములు వీనిని సమభాగములుగ గ్రహించి నూరి వర్తి (అనగా కణిక) చేయవలయును. దీనికి విమలాయని పేరు. ఉక్కురాపొడి, త్రికటుకములు, సైంధవలవణము, త్రిఫలములు, సౌవీరాంజనము వీనిని సమభాగములుగ గ్రహించినూరి వర్తిచేయవలయును. దీనికి కోకిలాయని పేరు. ఈరెండువర్తులను దృష్టికి నిర్మలత్వము కలుగుటకై ప్రయోగించవలయును.

తిమిరశుక్రరోగహరవర్తి.

శ్లో॥ శశగోఖరసింహోష్ట్ర ద్విజాలాలాటిమస్థిచ ॥ 71.
శ్వేతగోవాలమరిచ శంఖచందనఫేనకమ్ ।
పిష్టం స్తన్యాజదుగ్ధాభ్యాం వర్తి స్తిమిరశుక్రజిత్ ॥ 72.

తా॥ కుందేలు, ఆవు, గాడిదె, సింహము, ఒంటె వీనియొక్క దంతములు, మదురులోనుండు నెరుకలు, తెల్లఆవుతోకవెంట్రుకలు, మిరియాలు, శంఖము, చందనము, సముద్రపునురుగు వీనిని స్త్రీ చనుపాలు, మేకపాలు వీనితోనూరి వర్తి జేసి ప్రయోగించిన తిమిరరోగము శుక్రరోగము ఇవి హరించును.

రక్తజతిమిరరోగచికిత్స.

శ్లో॥ రక్తజే పిత్తవత్సిద్ధి శ్శీతై శ్చాస్రం ప్రసాదయేత్ । 72½.

తా॥ రక్తజతిమిరరోగమునకు పిత్తజతిమిరరోగమునకు చెప్పియుండు చికిత్సలను చేయవలయును. శీతవీర్యశీతస్పర్శగల అన్న, పాన, ఔషధ, సేక, లేపాదులచే రక్తమును శుద్ధిపరచవలయును.

శ్లో॥ అంజనం ఫేనకర్పూర శ్వేతకాంచనచందనైః ।

తా॥ సముద్రపునురుగు, పచ్చకర్పూరము, తెల్లకాంచనము, చందనము వీనిని సమభాగములుగనూరి రక్తజతిమిరరోగముల కంజనము వేయవలయును. ఈయోగము (ప్రాచీనకోశాంతరములయందు గన్పట్టుచున్నయది.)

రక్తజతిమిరరోగహరాంజనము.

శ్లో॥ ద్రాక్షయా నళదరోధ్రయష్టిభి శ్శంఖతామ్రహిమపద్మపద్మకైః ।
సోత్పలై శ్ఛగలదుగ్ధవర్తితై రక్తజం తిమిర మాశు నశ్యతి ॥ 73.

తా॥ ద్రాక్షచంకా, పట్టిపేరు, లొద్దుగు, యష్టిమధుకము, శంఖము, రాగి, చందనము, తామరపువ్వు, పద్మకము, నల్లకలువ వీనిని సమభాగములుగ గ్రహించి గొఱ్ఱెపాలతో నూరి వర్తిచేసి ప్రయోగించిన రక్తజతిమిరరోగము శీఘ్రముగ నశించును.

సంసర్గసన్నిపాతజ తిమిరరోగచికిత్స.

శ్లో॥ సంసర్గసన్నిపాతోత్థే యథాదోషోదయాం క్రియామ్ । 73½.

తా॥ సంసర్గసన్నిపాతజనితంబైన తిమిరరోగములయందు దాయాదోషప్రకోపానుగుణముగ పైనచెప్పియుండు చికిత్సలను చేయవలయును.

సన్నిపాతజతిమిరరోగమునకు నస్యము.

శ్లో॥ సిద్ధం మధూకక్రిమిజిన్మరిచామరదారుభిః ॥ 74.
సక్షీరం నావనం తైలం పిష్టైర్లేపో ముఖస్య చ । 74½.

తా॥ యష్టిమధుకము, వాయువిడంగములు, మిరియాలు, దేవదారు వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి నువ్వులనూనెలో కలిపి దానికి సమముగ ఆవుపాలుచేర్చి విధిప్రకారము పక్వముచేసి యాతైలముచే నస్యము చేయించవలయును పైయష్టిమధుకాది ద్రవ్యముల నుదకముతో నూరి ముఖమునకు లేపనముజేసిన హితముగ నుండును.

సన్నిపాతజతిమిరరోగమునకు శిరోవస్తినస్యములు.

శ్లో॥ నతనీలోత్పలానంతా యష్ట్యాహ్వ సునిషణ్ణకైః ॥ 75.
సాధితం నావనే తైలం శిరోవస్తౌ చ శస్యతే । 75½.

తా॥ గ్రంధితగరము, నల్లకలువ, తిప్పతీఁగె లేక దురదగొండి, యష్టిమధుకము, చక్రవర్తికూర వీనిని సమభాగములుగ గ్రహించినూరి నువ్వులనూనెలో కలిపి విధిప్రకారము పక్వముచేసి యాతైలముచే నస్యము, శిరోవస్తి వీనినిచేసిన సన్నిపాతజతిమిరరోగముశమించును.

సన్నిపాతజతిమిరరోగమునకంజనము.

శ్లో॥ దద్యాదుశీరనిర్యూహే చూర్ణితం కణసైంధవమ్ ॥ 76.
తచ్ఛృతం సఘృతం భూయః పచేత్క్షౌద్రం ఘనే క్షిపేత్ ।
శీతేచాస్మిన్ హిత మిదం సర్వజే తిమిరేఽంజనమ్ ॥ 77.

తా॥ పట్టివేరుకషాయములో పిప్పళ్ళు సైంధవలవణము వీనినిసమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి కలిపి పాకముచేసి పైకషాయము పక్వమగునపుడు దించుకొని అందులో ఆవునెయ్యినిచేర్చి గట్టిగనగువరకు మరల పాకముచేసి దించుకొని చల్లారిన పిదప అందులో తేనెనుచేర్చి కండ్లకు అంజనము వేయవలయును. ఇది సన్నిపాతజ తిమిరరోగమునందు మిక్కిలి హితకరమైన యంజనము.

సన్నిపాతజతిమిరరోగహరాంజనము.

శ్లో॥ అస్థీని మజ్జపూర్ణాని సత్వానాం రాత్రిచారిణామ్ ।
స్రోతోజాంజనయుక్తాని వహ త్యంభసి వాసయేత్ ॥ 78.
మాసం వింశతిరాత్రం వా తత శ్చోద్ధృత్య శోషయేత్ ।
సమేషశృంగీపుష్పాణి సయష్ట్యాహ్వాని తాని తు ॥ 79.
చూర్ణితా న్యంజనం శ్రేష్ఠం తిమిరే సాన్నిపాతికే । 79½.

తా॥ రాత్రులయందు సంచరించునట్టి జంతువులయొక్క యెముకలను మజ్జతో గ్రహించి అందులో సౌవీరాంజనమునుచేర్చి ఆయెముకలను ప్రవహించునట్టి యుదకములో (1) మాసముగాని (20) దినములుగానియుంచి పిదప దానినెత్తి చూర్ణముచేసి ఒద్దిపువ్వులు యష్టిమధుకము ఈరెండువస్తువులను చూర్ణముచేసి పైయెముకల చూర్ణములో కలిపి సన్నిపాతజ తిమిరరోగమునకు అంజనము వేయవలయును. ఇదిమిగుల శ్రేష్ఠమైన యంజనము.

కాచరోగచికిత్స.

శ్లో॥ కాచేఽప్యేషా క్రియా ముక్త్వా సిరాం యంత్రనిపీడితాః ॥
ఆంధ్యాయ స్యు ర్మలా దద్యా త్స్రావ్యే రక్తే జలౌకసః ।

తా॥ కాచరోగమునందును పైనచెప్పిన చికిత్సలనన్నిటిని చేయవలయునుగాని సిరలనుమాత్రము వేధింపజనదు. వేధించినచో యంత్రముచే పీడింపఁబడిన వాతాది దోషములు గ్రుడ్డితనమును కలుగజేయును. రక్తస్రావము జేయవలసిన యెడల జలగలచే రక్తమును తీయవలయును.

కాచరోగమునకంజనము.

శ్లో॥ గుడః ఫేనోఽంజనం కృష్ణా మరిచం కుంకుమా ద్రజః ॥ 81.
రసక్రియేయం సక్షౌద్రా కాచయాపన మంజనమ్ । 81½.

తా॥ బెల్లము, సముద్రఫేనుఁడుగు, సౌవీరాంజనము, పిప్పళ్ళు, మిరియాలు, కుంకుమపువ్వు వీనిని చూర్ణముచేసి తేనెలోకలిపి చేయఁబడిన రసక్రియ కాచరోగమును పోఁగొట్టును.

సన్నిపాతనకులాంధరోగ చికిత్స.

శ్లో॥ నకులాంధ్యే త్రిదోషోత్థే తైమిర్యవిహితో విధిః ॥ 82.

తా॥ త్రిదోషములవలనకలిగిన నకులాంధ్యరోగమునకు తిమిరరోగమునకు చెప్పియుండు చికిత్సలను చేయవలయును.

నిశాంధ్యరోగమున కంజనము.

శ్లో॥ రసక్రియాఘృతక్షౌద్ర గోమయస్వరసద్రుతైః।
తార్క్ష్యగైరికతాళీసై ర్నిశాంధ్యే హిత మంజనమ్ ॥ 83.
దధ్నా విఘృష్టం మరిచం రాత్ర్యంధ్యాంజన ముత్తమమ్ ।

తా॥ రసాంజనము, జేగురుతాయి, తాళిసపత్రి వీనిని ఆవునెయ్యి, తేనె, ఆవుపేఁడరసము వీనితోనూరి చేయఁబడిన రసక్రియను నిశాంధ్యరోగముకలవారి కంజనము వేసిన హితముకలుగును. మిరియాలను పెరుగుతోఁచాది అంజనమువేసిన రేచీఁకటి నివర్తించును. ఇది రేచీఁకటిగలవారికి శ్రేష్ఠమైనఅంజనము.

నిశాంధ్యమునకువర్తి.

శ్లో॥ కరంజికోత్పలస్వర్ణగైరికాంభోజకేసరైః ॥ 84.
పిష్టై ర్గోమయతోయేన వర్తి ర్దోషాంధ్యనాశినీ ।
అజామూత్రేణ వా కౌంతీ కృష్ణాస్రోతోజసైంధవైః ॥ 85.
కాలానుసారిత్రికటుత్రిఫలాలమనశ్శిలాః ।
సఫేనా శ్ఛాగదుగ్ధేన రాత్ర్యంధ్యే వర్తయో హితాః ॥ 86.

తా॥ కానుగు, నల్లకలువ, జేగురుతాయి, తామరకేసరములు వీనిని ఆవుపేఁడరసముతోనూరి వర్తిజేసి ప్రయోగించినను, రేణుకలు, పిప్పళ్లు, సౌవీరాంజనము, సైంధవలవణము వీనిని మేఁకమూత్రముతోనూరి వర్తిజేసి ప్రయోగించినను, మామెన, త్రికటుకములు, త్రిఫలములు, హారిదళము, మణిశిల, సముద్రఫేనుఁడుగు వీనిని మేఁకపాలతోనూరి వర్తిచేసి ప్రయోగించినను రేచీఁకటి హరించును.

రాత్ర్యంధ్యమున కంజనము.

శ్లో॥ సన్నివేశ్య యకృన్మధ్యే పిప్పలీ రదహా న్పచేత్ ।
తా శుష్కా మధునా ఘృష్టా నిశాంధ్యే శ్రేష్ఠమంజనమ్॥ 87.

తా॥ యకృత్తను మాంసపిండమునకు మధ్యలో పిప్పళ్లనుంచి ఆపిప్పళ్లకు నిప్పుతగులనియ్యక పక్వముచేసి యెండించి ఆపిప్పళ్లను తేనెలోచాది కండ్లకు అంజనము వేసిన రేచీకటి నివర్తించును.

నిశాంధ్యమునయకృద్భక్షణము.

శ్లో॥ ఖాదే చ్చ ప్లీహయకృతీ మాహిషే తైలసర్పిషా । 87½.

తా॥ బఱ్ఱెయొక్క ప్లీహము యకృత్తు అనుమాంసఖండములను నువ్వులనూనె నెయ్యి వీనిలోకలిపి రేచీకటికలవాఁడు భక్షింపవలయును.

నిశాంధ్యరోగమున జీవంత్యాదిపల్లవాద్యుపయోగము.

శ్లో॥ ఘృతే సిద్ధాని జీవంత్యాః పల్లవాని చ భక్షయేత్ ॥ 88.
తథాతిముక్తకై రండ శేఫాల్యాభీరుజానిచ ।
భృష్టం ఘృతం కుంభయోనేః పత్త్రైః పానే చ పూజితమ్॥ 89.

తా॥ మనుబాలచిగుళ్ళనుగాని, పువ్వులగురివింద, ఆముదపుచెట్టు, నల్లవావిలి, పిల్లిపీఁచరవీనిచిగుళ్ళనుగాని ఆవునేతిలోపక్వముచేసి నిశాంధ్యరోగికి ఇప్పించవలయును. అగసియాకుతో కాఁచఁబడినఘృతము నిశాంధ్యరోగులకు పానమునందు ప్రశస్తము.

ధూమరాదినేత్రరోగచికిత్స.

శ్లో॥ ధూమరాఖ్యామ్లపిత్తోష్ణ విదాహే జీర్ణసర్పిషా ।
స్నిగ్ధం విరేచయే చ్ఛీతై శ్శీతై ర్దిహ్యా చ్చ సర్వతః ॥ 90.

తా॥ ధూమరము, ఆమ్లవిదగ్ధా, పిత్తవిదగ్ధా, ఉష్ణవిదగ్ధాఅను నేత్రరోగములు గలవారికి ప్రాఁతనేతితో పభ్యంజనము చేయించి స్నిగ్ధశరీరుఁడుగనుండువానికి శీతవీర్యముగల యౌషధములతో విరేచనము చేయించవలయును. శీతవీర్యౌషధములను నూరి లేపనము చేయించవలయును.

ధూమరాదిరోగములయందు రసక్రియాంజనములు.

శ్లో॥ గోశకృద్రసదుగ్ధాజ్యై ర్విపక్వం శస్యతే ఽంజనమ్ ।
స్వర్ణగైరిక తాళీసచూర్ణావాపా రసక్రియా ॥ 91.

తా॥ ఆవుపేఁడరసము, ఆవుపాలు, ఆవునెయ్యి వీనిని సమభాగములుగ గ్రహించియొకటిగచేర్చి పక్వముచేయఁబడిన అంజనము, స్వర్ణగైరికము తాళిసపత్రిచూర్ణము వీనిప్రతివాపముతోఁగూడియుండు రసక్రియ యివిధూమరము మొదలగు దృష్టి రోగములయందు హితకరమైనవి.

## ధూమరాదిరోగముల కంజనము.

శ్లో॥ మేదాశాబరకానంతా మంజిష్ఠాదార్వియష్టిభిః ।
క్షీరాష్టాంశం ఘృతం పక్వం సతైలం నావనం హితమ్ ॥ 92.

తా॥ మేద, తెల్లలొద్దుగు, తిప్పతీఁగె, మంజిష్ఠి, మ్రానిపసుపు, యష్టిమధుకము వీనిని సమభాగములుగ గ్రహించినూరి ఆవునేతిలోఁ కలిపి నేతికిసమముగ నువ్వుల నూనె, నేతి కెనిమిదవ భాగము ఆవుపాలునుచేర్చి ఘృతపాకవిధిగ పక్వముచేసి నస్యముచేయించిన ధూమరాది నేత్రరోగములు శమించును.

## ధూమరాదిరోగములయందు సిరావేధము.

శ్లో॥ తర్పణం క్షీరసర్పిస్స్యాన్న శామ్యతి సిరావ్యధః । 92½.

తా॥ పైనచెప్పినచికిత్సలను చేసియు అమ్లవిదగ్ధా మొదలగుదృష్టిరోగములు శమింపకయుండినచో ఆవుపాలలోఁదీయఁబడిన ఘృతముచే తర్పణ చికిత్సలను చేసి పిదప సిరలను వేధింపవలయును.

## చింతాదిజనితనేత్రరోగచికిత్స.

శ్లో॥ చింతాభిఘాతభీశోకరౌక్ష్యాదుత్కటకాసనాత్ ॥ 93.
విరేకనస్య వమనపుటపాకాది విభ్రమాత్ ।
విదగ్ధాహారవమనాత్ క్షుత్తృష్ణాదివిధారణాత్ ॥ 94.
అక్షిరోగావసానాచ్చ పశ్యే త్తిమిరరోగవత్ ।
యథాస్వం తత్ర యుంజీత దోషాదీన్ వీక్ష్య భేషజమ్ ॥ 95.

తా॥ చింత, అభిఘాతము, భయము, శోకము, రూక్షత, విషమముగకూర్చుండుట, వీనివలనను, విరేచనము, నస్యము, వమనము, పుటపాకము, వీనినధికముగ చేయించుకొనుటవలనను; అపక్వాన్నమును భుజించుటవలనను; వమనమువలనను; ఆఁకలి, దప్పి, మలమూత్రాదులు వీని నడ్డగించుటవలనను జనించిన నేత్రరోగములకు తిమిరరోగలక్షణములు కలిగియుండును. కావున వానికి దోష, దూష్య, దేశ, బల సాత్మ్యాదుల పర్యాలోచించి చికిత్సలను చేయవలయును.

## అభిఘాతజదృష్టిరోగచికిత్స.

శ్లో॥ సూర్యోపరాగానలవిద్యుదాది విలోకనేనోపహతే క్షణస్య ।
సంతర్పణంస్నిగ్ధహిమాది కార్యం తథాంజనం
హేమఘృతేన ఘృష్టమ్ ॥ 96.

తా॥ సూర్యగ్రహణము, నిప్పు, మెఱుపు మొదలగు వానిని చూచుటవలన నేత్రేంద్రియమునకు అభిఘాతము కలుగును. అట్టినేత్రేంద్రియమునకు స్నిగ్ధముగను శీతముగనునుండు సంతర్పణ చికిత్సను చేయవలయును బంగారును ఆవునేతిలోచాది అంజనము వేయవలయును.

## నేత్రరక్షణావశ్యకత్వము.

శ్లో॥ చక్షూరక్షాయాం సర్వకాలం మనుష్యై ర్యత్నః
కర్తవ్యో జీవితే యావదిచ్ఛా । వ్యర్థో లోకోఽయం
తుల్యరాత్రిందివానాం పుంసా మంధానాం
విద్యమానేఽపివిత్తే ॥ 97.

తా॥ రేయింబగలు సమముగనుండు నంధులకు విశేషధనము కలిగినను ఈ ప్రపంచము నిష్ప్రయోజనము. కావున మనుజుఁడు జీవించియుండువఱకు నేత్రములను రక్షించుటయందు నెల్లపుడు యత్నము చేయవలయును.

## నేత్రరక్షణోపాయములు.

శ్లో॥ త్రిఫలా రుధిరస్రుతి ర్విశుద్ధి ర్మనసో నిర్వృతి రంజనం చ
నస్యమ్ । శరణాసనతా సపాదపూజా ఘృతపానం చ
సదైవ నేత్రరక్షా ॥ 98 ॥ అహితాదశనా త్సదా నివృత్తి
ర్భృశభాస్వచ్చలసూక్ష్మవీక్షణా చ్చ। మునినా నిమినోపదిష్ట
మేత త్పరమం రక్షణ మీక్షణస్య పుంసామ్ ॥ 99.

తా॥ త్రిఫలోపయోగము, రక్తస్రావము, వమనవిరేచనంబులగు శోధనౌష ధము, మనస్సంతోషము, అంజనము నస్యము పక్షిపలెకూర్చుండుట, పాదములకు తైలాది లేపనములను చేయుట విశేషముగ ఘృతమును సేవించుట యివినేత్రరక్షణ మునకు సాధకంబులు. మఱియు నెల్లపుడు అహితాహారమును భుజించకుండుట, మిక్కిలి ప్రకాశముకలదిగను చంచలముగను సూక్ష్మముగనునుండు వస్తువులను చూడ కుండుట ఇవి మనుజులకు నేత్రరక్షణమునందు ముఖ్యసాధనమని నిమిచక్రవర్తి చెప్పియున్నాడు.

## త్రయోదశాధ్యాయము - ముగిసెను.

శ్రీరస్తు.

# చతుర్దశాధ్యాయము.

---

తిమిరప్రతిషేధాధ్యాయనిరూపణానంతరము లింగనాశ రోగచికిత్సలను తెలియపరచుటకై లింగనాశప్రతిషేధాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## లింగనాశప్రతిషేధాధ్యాయప్రారంభము.

సూ॥ అథాతో లింగనాశప్రతిషేధం వ్యాఖ్యాస్యామః ।
ఇతిహస్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ తిమిరప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము లింగనాశమను నేత్రరోగములకు చికిత్సలను తెలియపరచునట్టి లింగనాశ ప్రతిషేధమను నీయధ్యాయమును వివరించెదము.

## లింగనాశరోగచికిత్స.

శ్లో॥ విధ్యేత్సుజాతం నిష్పీడం లింగనాశం కఫోద్భవమ్ ।
ఆవర్తక్యాదిభి ష్షడ్భి ర్వివర్జిత ముపద్రవైః ॥ 1.

తా॥ సంపూర్ణముగ జనించినదిగను గట్టిగను దర్శనశక్తి రహితముగను ఇఁక చెప్పఁబోయెడు ఆవర్తకి మొదలగు (6) ఉపద్రవములు లేనిదిగను కఫమువలన జనించినదిగనునుండు లింగనాశరోగమును వేధించవలయును. కఫజలింగ నాశము తప్ప యితర లింగనాశరోగము లసాధ్యంబగుటవలన వానిని వేధించఁజనదు.

## శ్లేష్మజలింగనాశరోగస్వరూపము.

శ్లో॥ సోఽసంజాతో హి విషమో దధిమస్తునిభ స్తమః ।
శలాకయావకృష్టోపి పున రూర్ధ్వం ప్రపద్యతే ॥ 2.
కరోతి వేదనాం తీవ్రాం దృష్టిం చ స్థగయే త్పునః ।
శ్లేష్మలైః పూర్యతే చాశు సోఽన్యై స్సోపద్రవ శ్చిరాత్ ॥

తా॥ సంపూర్ణముగ జనించకుండు లింగనాశరోగము విషమాకారముగలదిగను పెరుగుమీఁదిమీఁగడతో సదృశముగను పల్చనగనునుండును. శలాకచేనీడ్చిన మరల

పై భాగమునుజేరును. దారుణమైన నొప్పినిగలుగజేయును. దానిని వేధించినను మరల దృష్టినిఆవరించును. శ్లేష్మకర ఆహారములచే శీఘ్రముగ వృద్ధిజెందును. విరుద్ధాహారంబులచే నుపద్రవములను కలుగజేయును. మెల్లమెల్లగ వృద్ధిజెందును.

శ్లో॥ శ్లైష్మికో లింగనాశో హి సితత్వాచ్ఛ్లేష్మణ స్సితః ।
తస్యాన్యదోషాభిభవా ద్భవత్యాసీలతాగదః॥ 4.

తా॥ శ్లేష్మము, తెలుపువర్ణముగలది యగుటచే శ్లేష్మమువలనజనించిన లింగనాశరోగము తెల్లగనేయుండును. దానికి వాతాదిదోషములయొక్క సంబంధము కలిగిన యెడల ఆరోగము కొంచెము నల్లగనగును.

ఆవర్తకీదృష్టిలక్షణము.

శ్లో॥ తత్రావర్తచలా దృష్టి రావర్తక్యరుణాసితా । 4½.

తా॥ నీళ్ళసుడివలె చలింపుచుండునదియు, ఎఱ్ఱగ, తెల్లగనుండునదియునైన దృష్టి ఆవర్తకియనఁబడును.

శర్కరా రాజీమతీదృష్టిలక్షణములు.

శ్లో॥ శర్కరార్కపయోలేశనిచితేవ ఘనాతి చ ॥ 5.
రాజీమతీదృ జ్ఞ్నిచితా శాలిశూకాభరాజిభిః । 5½.

తా॥ జిల్లేడుపాలముక్కలు నిండియుండునటులను గట్టిగను నుండుదృష్టి శర్కరా యనబడును. వడ్లతోఁకవలె సన్నముగనుండు రేఖలతో వ్యాపించియుండుదృష్టి రాజీమతి యనఁబడును.

ఛిన్నాంశుకదృష్టిలక్షణము.

శ్లో॥ విషమచ్ఛిన్నదగ్ధాభా సరుక్ఛిన్నాంశుకా స్మృతా ॥ 6.

తా॥ వికారాకారము నొప్పి గలదిగను ఛేదించఁబడినటులను కాల్చఁబడినటులను నుండు దృష్టి ఛిన్నాంశుకయనఁబడును.

చంద్రకీదృష్టిలక్షణము.

శ్లో॥ దృష్టిః కాంస్యసమచ్ఛాయా చంద్రకీ చంద్రకాకృతిః । 6½.

తా॥ చంద్రకీయను దృష్టి కంచుతో సమానమైనకాంతిగలదిగను, నెమలిపురికన్నుతో (అనఁగా నెమలిరెక్కలో నుండుకన్నుతో) సమానాకారము కలదిగను నుండును.

### ఛత్రకీలక్షణము.

శ్లో॥ ఛత్రాభా నైకవర్ణా చ ఛత్రకీ నామ నీలికా ॥ 7.

తా॥ గొడుగువలెనుండునదియు, నానావిధవర్ణములతోఁగూడినదియు నగును, దృష్టి, ఛత్రకీ యనఁబడును.

### అవేధ్యలింగనాశరోగములు.

శ్లో॥ న విధ్యే దసిరార్త్తానాం సదృక్పీనసకాసినామ్ ।
నాజీర్ణభీరువమిత శిరఃకర్ణాక్షి శూలినామ్ ॥ 8.

తా॥ సిరావేధకనష్టులు; పీనసము, కాసము, అజీర్ణము, శిరోరోగము, కర్ణరోగము, నేత్రరోగము, ఈరోగములుగలవారు; భయమునుజెంది యుండువారు; వాంతిచేయువారు వీరలకుజనించియుండు లింగనాశరోగమును వేధించఁజనదు.

### లింగనాశరోగమున శస్త్రచికిత్సాక్రమము.

శ్లో॥ అథ సాధారణే కాలే శుద్ధసంభోజితాత్మనః ।
దేశే ప్రకాశే పూర్వాహ్ణే భిష గ్జానూచ్చపీఠగః ॥ 9.
యంత్రితస్యోపవిష్టస్య స్విన్నాక్షస్య ముఖానిలైః । 9½.
అంగుష్ఠమృదితే నేత్రే దృష్టా దృష్ట్యోత్ప్లుతం మలమ్ । 10.
స్వనాసాం ప్రేక్షమాణస్య నిష్కంపం మూర్ధ్ని ధారితే ।
కృష్ణా దర్ధాంగుళం ముక్త్వా తదర్ధార్ధ మపాంగతః ॥ 11.
తర్జనీమధ్యమాంగుష్ఠై శ్శలాకాం నిశ్చలం ధృతామ్ ।
* దైవచ్ఛిద్రం నయే త్పార్శ్వా దూర్ధ్వ మామంథయన్నివ ॥
సవ్యం దక్షిణహస్తేన నేత్రం సవ్యేనచేతరత్ । విధ్యేత్ 12½.

తా॥ వైద్యుఁడు సాధారణ కాలమునందు (అనఁగా శ్రావణాది మాసముల యందు) పూర్వాహ్ణమున వెలుతురుగనుండు ప్రదేశములో మోకాళ్ళంత పొడవుగల యాసనముపైకూర్చుండి స్వస్తివాచనము జేయించికొనినవాఁడును వమన విరేచనంబులచే శుద్ధమైన శరీరముగలవాఁడును చక్కఁగ నాహారమును భుజించినఁవాడునునైన నేత్రరోగిని ఎదుటకదలక కూర్చుండిబెట్టుకొని వాని నేత్రములకు తననోటిగాలిచే స్వేదకర్మనుచేయించి పిదప నేత్రమును చేతిబొటనవ్రేలిచే నలిపినచో దృష్టియందలి

---

* నైవచ్ఛిద్రం నయేన్నాథ ఊర్ధ్వం వా మంథయన్నివ.

రోగము పైభాగమునకు చేరును. అపుడు వైద్యుఁడు రోగమునుచూచి యారోగినితన ముక్కును రెప్పపాటులేకుండ జూచుకొనియుండునటులజేసి వాని శిరమునుకదలకుండు నటుల ఇతరులచేపట్టుకొమ్మని నల్లగ్రుడ్డుకు సమీపమున $\frac{1}{2}$ యంగులమును కడకంటికి ప్రక్కన (౽) యంగులమును వదలి తర్జనీమధ్యమాంగుష్ఠములచే శలాకునుగట్టిగ పట్టుకొని దైవచ్ఛిద్రమునకుప్రక్కన వేధించవలయును. ఎడమకన్నును కుడిచేతితోను కుడికన్నును ఎడమచేతితోను జాగరూకతతో వేధించవలయును.

## సువిద్ధనేత్రలక్షణము.

శ్లో॥ సువిద్ధే శబ్ద స్స్యా ద్దరుక్చాంబులవస్రుతిః ॥ 13.
సాంత్వయ న్నాతురం చాను నేత్రం స్తన్యేన
సేచయేత్ ।శలాకాయా స్తతోఽగ్రేణ నిర్లిఖే న్నేత్రమండలమ్॥
అబాధమాన శ్శనకై ర్నాసాం ప్రతి నుదం స్తతః ।
ఉత్సించనా చ్చాపహరే ద్దృష్టిమండలగం కఫమ్ ॥ 15.
స్థిరే దోషే చలే వాపి స్వేదయే దక్షిబాహ్యతః ।
అథ దృష్టేషు రూపేషు శలాకామాహరే చ్ఛనైః ॥ 16.
ఘృతాప్లుతం పిచుం దత్వా బధ్వాక్షుం శాయయే త్తతః ।
విద్ధా దన్యేన పార్శ్వేన తనుత్తానం ద్వయో ర్వ్యధే ॥ 17.
నివాతే శయనేఽభ్య క్తశిరఃపాదం హితే రతమ్ ।

తా॥ నేత్రము చక్కఁగ వేధించఁబడినచో నొప్పిలేకుండును. ఒకవిధమైన శబ్దముకలుగును. జలబిందువులు స్రవించును. అట్టిసమయమున రోగిని వైద్యుఁడు ప్రియమైనమాటలచే ఊరడింపుచు చనుబాలచే నేత్రమునకు సేచనమునుచేసి శలాకు కొనచే దృష్టిమండలమును నొప్పికలుగకగీచి మెల్లగదృష్టిమండలములోనుండు కఫమును నాసికాసమీపమునకుతీసికొనివచ్చి వెలిపరచవలయును. దోషము చంచలముగను లేక స్థిరముగనుండినచో ఆనేత్రమునకు వెలుపల స్వేదకర్మను చేయించవలయును. వస్తువులు రోగినేత్రములకు కనుపడినచో మెల్లగ శలాకునుబైటికితీసి వేసి నేతిలోతడుపఁబడిన వత్తిని కంటిలోనునిచి దృఢమైన వస్త్రఖండము చేకటి గాలిలేకుండు స్థలములో వేధింపకయుండుపార్శ్వముచే పరుండునటుల చేయవలయును. రెండుకండ్లను వేధించినచో వెల్లకిలపరుండునటుల చేయవలయును. అట్టిసమయమున శిరము పాదములు వీనికి ఘృతాదులచే నభ్యంజనము చేయించవలయును.

## లింగనాశరోగచికిత్సయందు వర్జింపఁదగినవి.

శ్లో॥ క్షవథుం కాసముద్గారం ష్ఠీవనం పాన మంభసః ॥ 18.
అధోముఖస్థితిం స్నానం దంతధావనభక్షణమ్ ।
సప్తాహం నాచరే త్స్నేహపీతవచ్ఛాత్ర యంత్రణా ॥ 19.

తా॥ తుమ్ముట, దగ్గుట, తేనుపులువిడుచుట, కారియుమియుట, నీరుత్రాగుట, తలవంచుకొనికూర్చుండుట, స్నానము చేయుట, పండ్లుతోముకొనుట, భుజించుట వీనినిసిరావేధను చేయించుకొనిననేత్రరోగి (7) దినములవఱకువర్జింపవలయును. స్నేహపానము చేసినవానికి చెప్పియుండు పథ్యములను చేయవలయును.

## లింగనాశరోగమునందు వేదనానంతరకర్తవ్యము.

శ్లో॥ శక్తితో లంఘయే త్సేకో రుజి కోష్ణేన సర్పిషా ।
సవ్యోషామలకం వాట్యా మశ్నీయా త్సఘృతం ద్రవమ్ ॥ 20.
విలేపీం వా త్ర్యహాచ్చాస్య క్వాథై ర్మక్ష్యాక్షి సేచయేత్ ।
వాతఘ్నై స్సప్తమే త్వహ్ని సర్వథై వాక్షి మోచయేత్ ॥ 21.

తా॥ నేత్రమును వేధించికొనిన వానికి శక్త్యనుసారముగ లంఘనము చేయించవలయును. నేత్రములయందు నొప్పికలిగినచో కొంచెముష్ణముగనుండు నేతితో కంటికి సేకముచేయించి త్రికటుకములు, ఉసిరికెపరుగు ఇవిచేర్చబడినదియు, ద్రవముగనుండునదియు, ఘృతము చేర్చబడినదియునైన వాట్యమునుగాని విలేపియనుగంజినిగాని (3) దినములవఱకిప్పించవలయును. పిదప కంటి కట్టునువిడిచి వాతహరమైన కషాయములచే సేచనముచేసి మఱలకంటికి కట్టుగట్టి (7) దినములవఱకుంచి పిమ్మట కట్టునువిడిచి వేయవలయును.

## లింగనాశరోగికి సూక్ష్మాదిరూపదర్శననిషేధము.

శ్లో॥ * యంత్రణా మనురుధ్యేత దృష్టే రాస్థైర్యలాభతః ।
రూపాణి సూక్ష్మదీప్తాని సహసా నావలోకయేత్ ॥ 22.

తా॥ దృష్టికి స్థిరత్వము, బలముకలుగువఱకు పథ్యముగనుండవలయును. బలముకలిగినపిదపనైనను అతిసూక్ష్మముగను అధికప్రకాశముగనునుండు వస్తువులను బలవంతముగ చూడఁజనదు.

---

* కల్కైః తా స్సఘృతా దూర్వా యంత్రణా మనురుధ్యతే । దృష్టే రాప్యాయనం కుర్యా ద్దృష్టే రాస్థైర్యలాభతః ॥ అని పాఠాంతరము.

## లింగనాశరోగికి అహితాహారాదిజనితరోగము.

శ్లో॥ శోఫరాగరుజాదీనా మధిమంథస్య చోద్భవః ।
అహితై ర్వేధదోషా చ్చ యథాస్వం తా నుపాచరేత్ ॥ 23.

తా॥ అహితాహారవిహారములవలనను వేధదోషములవలనను కంటియందగు వాపు, ఎఱుపువర్ణము, నొప్పి, అధిమంథము ఈమొదలగురోగములు జనించును. దీనియం దాయారోగానుగుణముగ చికిత్సలను చేయవలయును.

## లింగనాశరోగికి దూర్వాదిముఖాలేపము.

శ్లో॥ కల్కితా స్సఘృతా దూర్వా యవగైరికసారిబాః ।
ముఖాలేపే ప్రయోక్తవ్యా రుజారాగోపశాంతయే ॥ 24.
ససర్షపా స్తిలా స్తద్వ న్మాతులుంగరసాప్లుతాః ।
పయస్యాసారిబానంతామంజిష్ఠామధుయష్టిభిః ॥ 25.
అజాక్షీరయుతై ర్లేప స్సుఖోష్ణ శ్శ్యామకృ త్పరమ్ । $25\frac{1}{2}$.

తా॥ లింగనాశరోగికి అహితాహారవిహారాదులచే కంటియందునొప్పి ఎఱుపు వర్ణము కలిగియుండిన నవి శమించుటకై గరిక, యవలు, జేగురురాయి, సుగంధిపాల వీనినినూరి ఆవునెయ్యిలో కలిపి ముఖమునకు లేపనము చేయవలయును. మఱియు నువ్వులు, ఆవాలు వీనిని సమముగ గ్రహించి నూరి మాదీఫలరసములో కలిపి ముఖము నకు లేపనము చేసిన కంటినొప్పి ఎఱుపువర్ణము ఇవి శమించును. మనుబాల, నల్ల సుగంధిపాల, తిప్పతీగె, మంజిష్ఠి, యష్టిమధుకము వీనిని నూరి మేకపాలలో కలిపి యుడికించి సుఖోష్ణముగ ముఖమునకు లేపనము చేసిన నేత్రరోగికి మిక్కిలి సుఖము కలుగును.

## లింగనాశరోగికి ఆశ్చ్యోతనము.

శ్లో॥ రోధ్రసైంధవమృద్వీకామధుకై శ్ఛాగలం పయః ॥ 26.
శృత మాశ్చ్యోతనం యోజ్యం రుజారాగవినాశనమ్ ।
మధుకోత్పలకుష్ఠై ర్వా ద్రాక్షాలాక్షాసితాన్వితైః ॥ 27.
వాతఘ్నసిద్ధే పయసి శృతం సర్పి శ్చతుర్గుణే ।
పద్మకాదప్రతీవాపం సర్వకర్మసు శస్యతే ॥ 28.

తా॥ లొద్దుగు, సైంధవలవణము, ద్రాక్ష, యష్టిమధుకము వీనిని మేకపాలలో నైచి చక్కఁగకాఁచి యాపాలచే ఆశ్చ్యోతనము చేయించినను, యష్టిమధుకము, నల్లకలువ, చెందల్వతోఁప్ప, ద్రాక్ష, లక్క, పంచదార వీనిని సమభాగములుగ గ్రహించినూరి మేఁకపాలలో కలిపి చక్కఁగకాఁచి ఆశ్చ్యోతనము చేయించినను, లింగనాశరోగికి అహితాహారవిహారాదులచే జనించినకొప్పి, ఎఱుపువర్ణము ఇవి శమించును. వాతహరద్రవ్యములలో కాఁచఁబడిన ఆవుపాలు (4) భాగములు, ఆవు నెయ్యి (1) భాగము వీనినొకటిగచేర్చి అందులో పద్మకాదిద్రవ్యముల కల్కములను కలిపి చక్కఁగకాఁచిన యది ఆశ్చ్యోతనాది సర్వకృత్యములయందును మిగుల శ్రేష్ఠముగనుండును.

## లింగనాశరోగమున సిరామోక్షణము.

శ్లో॥ సిరాం తథానుపశమే స్నిగ్ధస్విన్నస్య మోక్షయేత్ ।
మంథోక్తాం చ క్రియాం కుర్యా ద్వ్యధే రూక్షేఽంజన మృదు॥

తా॥ పైచెప్పినవిధంబున చికిత్సలంజేసియు కంటినొప్పి ఎఱుపువర్ణము ఇవి శమింపకయుండిన స్నేహస్వేదకర్మలను చేయించి సిరలను వేధించుటయేగాక మంథరోగమునకు చెప్పియుండు చికిత్సలను సయితము చేయవలయును. వేధించిన వ్రణము శమించినయెడల మృదువైన యంజనము వేయవలయును.

## లింగనాశరోగమునందు వర్తి.

శ్లో॥ ఆఢకీమూలమరిచహరితాలరసాంజనైః ।
విద్ధేఽక్ష్ణి సగుడా వర్తి ర్యోజ్యా దివ్యాంబుపేషితా ॥ 30.

తా॥ కందివేర్పు, మిరియాలు, హరిదళము, రసాంజనము వీనిని సమభాగములుగ గ్రహించి దివ్యోదకముతో చక్కఁగనూరి అందులో బెల్లముకలిపి కణికజేసి చాది నేత్రమునందు ప్రయోగించిన హితముకలుగును.

## లింగనాశరోగమున పిండాంజనము.

శ్లో॥ జాతీశిరీషధవమేష విషాణపుష్పవైదూర్య మౌక్తికఫలం
పయసా సుపిష్టమ్ । ఆజేన తామ్రమమునా ప్రతను
ప్రదిగ్ధం సప్తాహతఃపునరిదం పయసైవ పిష్టమ్ ॥ 31.
పిండాంజనం హిత మనాతిపశుష్క మక్ష్ణి విద్ధే ప్రసాద
జననం బలకృచ్చ దృష్టేః । స్రోతోజనిద్రుమశిలాంబు
ధిఫేనతీక్ష్ణై రస్యైవ తుల్య ముదితం గుణకల్పనాభిః ॥ 32.

తా॥ జాజిపువ్వు, దిరిశనపువ్వు, థవవృక్షపుష్పము, ఒద్దిపువ్వు, వైడూర్యము. ముత్యములు వీనినిసమభాగములుగ గ్రహించి మేఁకపాలతో చక్కఁగానూరి తామ్రపాత్రను లఘువుగవట్టించి (7) దినములుంచవలయును. పిదప తామ్రపాత్రకు లేపనముచేసియుండుదానినెత్తి మేఁకపాలతోనూరి యుంటజేసినీడనెండించిన నది పిండాంజనమనఁబడును. ఈ పిండాంజనమునువేధించిన నేత్రములకంజనమువేసిన దృష్టికి నైర్మల్యము బలము కలుగును. మఱియు సౌవీరాంజనము, వగడము, మణిశిల, సముద్రపునుఱుగు వీనిని సమభాగములుగ గ్రహించి మేఁకపాలతోనూరి పిండాంజనముజేసి నేత్రములకంజనమువేసిన దృష్టికిబలము నైర్మల్యాదులునుకలుగును.

చతుర్దశాధ్యాయము - ముగిసెను.

శ్రీ ర స్తు.

# పంచదశాధ్యాయము.

---

లింగనాశ ప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము సర్వాక్షిరోగ విజ్ఞానీయాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## సర్వాక్షిరోగవిజ్ఞానీయాధ్యాయప్రారంభము.

సూ॥ అథాత స్సర్వాక్షిరోగవిజ్ఞానం వ్యాఖ్యాస్యామః ।
ఇతిహస్మాహ భగవా నాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ లింగనాశప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము నేత్రములయందంటిట జనించురోగములను తెలియుపరచునట్టి సర్వాక్షిరోగ విజ్ఞానీయమను నీయధ్యాయమును వివరించెదము.

## వాతాభిష్యందలక్షణము.

శ్లో॥ వాతేన నేత్రేఽభిష్యందే నాసానాహోఽల్పశోఫతా ।
శంఖాక్షి భ్రూలలాటస్యతోదస్ఫురణభేదనమ్ ॥ 1.
శుష్కాల్పాదూషికాశీతమచ్ఛమశ్రు చలారుజః ।
నిమేషోన్మేషనం కృచ్ఛ్రా ద్జంతూనామివ సర్పణమ్ ॥ 2.
అక్ష్యాధ్మాతమివాభాతి సూక్ష్మై శ్శల్యై రివాచితమ్ । 2½.
స్నిగ్ధోష్ణై శ్చోపశమనం

తా॥ నేత్రములయందు వాతమువలన నభిష్యందరోగముజనించి యుండిన యెడల ముక్కు ఉబ్బుట ; కండ్లయందు కొంచెము వాపుకలుగుట ; కణతలు, నేత్రములు, కనుబొమలు, నుదురు, వీనియందు పోట్లు, అదురు, భేదనముకలుగుట ; నేత్రములయందు స్వల్పముగను ఎండినదిగనునుండు పుసిజనించుట ; కండ్లనుండిచల్లగ నిర్మలముగ నీరుకారుట; నొప్పికలుగుట; కడుకష్టముమీఁద కండ్లనుమూయుట తెరుచుట ; జంతువులుచలించునటుల కంటికగుపడుట ; కండ్లు ఉబ్బియుండునటులను సూక్ష్మముగ నుండుశల్యములతో వ్యాపించినటులను అగపడుట, స్నిగ్ధముగను, ఉష్ణముగను నుండు చికిత్సలచే పైయుపద్రవములు శమించుట ఈ లక్షణములు కలిగియుండును.

### అధిమంథరోగలక్షణము.

శ్లో॥ సోభిష్యందఉపేక్షితః ॥ 3.
అధిమంథో భవే త్తత్ర కర్ణయో ర్నదనం భ్రమః ।
అరణ్యేవచ మథ్యంతే లలాటాక్షి భ్రువాదయః ॥ 4.

తా॥ పైనచెప్పిన వాతాభిష్యందరోగమునకు చికిత్సచేయక యుపేక్షించిన అధిమంథరోగముకలుగును. ఈరోగమునందు చెవులలో మోత, భ్రమకలుగుట, నుదురు, కనుబొమలు, నేత్రములు, కణతలు మొదలగునవి అగ్గిత్రిసెడు కఱ్ఱచే మథింపబడినటులుండుట ఈ యుపద్రవములు కలుగును.

### హతాధిమంథలక్షణము.

శ్లో॥ హతాధిమంథ స్సోఽపి స్యా త్ప్రమాదా త్తేన వేదనాః ।
అనేకరూపా జాయంతే వ్రణో దృష్టౌ చ దృష్టిహా ॥ 5.

తా॥ పైఅధిమంథరోగమునకు చికిత్స చేయనియెడల హతాధిమంథమను నేత్రరోగముజనించును. ఈ రోగమునవలన నేత్రములయందు అనేకవిధోపద్రవములు దృష్టికిహానికలుగజేయు వ్రణమునుకలుగును.

### అన్యతోవాతరోగలక్షణము.

శ్లో॥ మన్యాక్షిశంఖతో వాయు రన్యతో వా ప్రవర్తయేత్ ।
వ్యథాం తీవ్రా మపైచ్ఛిల్యరాగశోఫం విలోచనమ్ ॥ 6.
సంకోచయతి పర్యశ్రు సోఽన్యతోవాతసంజ్ఞితః । 6½.

తా॥ వాతము, మెడ, కండ్లు, కణతలు వీనియందుగాని ఇతరస్థలములయందుగాని తీవ్రమైనపీడనుకలుగజేయును. కంటియందు ఎఱుపువర్ణము, వాపు, మిక్కుటముగజలస్రావము వీనినికలుగజేసి నేత్రములనుసంకోచింపజేయును. దీనికి అన్యతోవాతమని పేరుకలదు.

### వాతవిపర్యయరోగలక్షణము.

శ్లో॥ తద్వన్నేత్రం భవే జ్జిహ్మ మూనం వాతవిపర్యయే ॥ 7.

తా॥ అన్యతోవాతరోగలక్షణములు కలుగుటయేగాక నేత్రమువంకరగను తగ్గినదిగనునుండుట ఈ లక్షణములు వాతవిపర్యయరోగమునకు కలిగియుండును.

### పిత్తాభిష్యందలక్షణము.

శ్లో॥ దాహపాకా ధూమాయనం శోఫ శ్శ్యావతా వర్త్మనో బహిః।

అంతఃక్లేదోఽశ్రు పీతోష్ణం రాగః పీతాభదర్శనమ్ ॥ 8.
క్షారోక్షితక్షతాక్షిత్వం పిత్తాభిష్యందలక్షణమ్ । 8½.

తా॥ కండ్లయందు మంటకలుగుట, కండ్లు పొగకప్పినటులుండుట, నేత్రముల యందువాపుకలుగుట, రెప్పలకువెలుపల శ్యావవర్ణముగను, పసుపువర్ణముగను, వేడిగను నుండునీరుకారుట, అంతఃక్లేదము, ఎఱుపువర్ణము, వస్తువులుపసుపువర్ణముగ కను పడుట, కంటిలోబూడిదెనిండి యుండునటులుండుట, దృష్టిశక్తితగ్గియుండుట, ఈ లక్షణములు పిత్తాభిష్యందరోగమునకు కలిగియుండును.

పిత్తాధిమంథరోగలక్షణము.

శ్లో॥ జ్వలదంగారకీర్ణాభం యకృత్పిండసమప్రభమ్ ॥ 9.
అధిమంథే భవే న్నేత్రం

తా॥ పిత్తమువలనజనించిన అధిమంథ నేత్రరోగమున నేత్రములు రగులు చుండు కట్టెవలెను, యకృత్తను మాంసపిండముతో తుల్యమైనకాంతికలదిగనునుండును.

కఫాభిష్యందలక్షణము.

శ్లో॥ స్యందే తు కఫసంభవే ।
జాడ్యం శోఫో మహా న్కండూ ర్నిద్రాన్నానభినందనమ్ ॥ 10.
సాంద్రస్నిగ్ధబహుశ్వేతపిచ్ఛావద్దూషికాశ్రుతా । 10½.

తా॥ కఫదోషమువలన నేత్రములయందభిష్యందరోగము జనించియుండినచో కండ్లయందుజడత్వము, అధికవాపు, దురద కలుగును. నిద్రాహారములయం దిచ్ఛ లేకుండును. దట్టముగను, జిగటగను, అధికముగను తెలుపువర్ణముగలదిగను నుండు పుసి, నీరు ఇవి కలుగును.

కఫాధిమంథ లక్షణము.

శ్లో॥ అధిమంథేన తం కృష్ణ మున్నతం శుక్లమండలమ్ ॥ 11.
ప్రసేకో నాసికాధ్మానం పాంసుపూర్ణమివేక్షణమ్ । 11½.

తా॥ కఫమువలనజనించిన యధిమంథరోగమునందు నల్లగ్రుడ్డు లోనికిపోవును, తెల్లగ్రుడ్డు ఉన్నతముగనుండును. నీరుకారును. ముక్కుఉబ్బును. నేత్రములయందు ధూళినిండియుండునటులుండును.

రక్తాభిష్యందరోగలక్షణము.

శ్లో॥ రక్తాశ్రు రాజీదూషీకాశుక్లమండలదర్శనమ్ ॥ 12.
రక్తస్పందేన నయనం సపిత్తస్యందలక్షణమ్ । 12½.

తా॥ రక్తమువలన జనించిన యభిష్యందరోగమునందు కంటిలో ఎఱ్ఱనినీరు, ఎఱుపువర్ణముగలరేఖలు, ఎఱ్ఱనిపుసి, తెల్ల గ్రుడ్డునందు ఎఱుపువర్ణము పిత్తాభిష్యందమునకుచెప్పినలక్షణములును కలిగియుండును.

రక్తాధిమంథరోగలక్షణము.

శ్లో॥ మంథేఽక్షితామ్రపర్యంతముత్పాటననమానరుక్ ॥ 13.
రాగేణ బంధూకనిభం తామ్యతి స్పర్శనాక్షమమ్ ।
అసృఙ్మగ్నానిష్టాభం కృష్ణ మగ్న్యాభదర్శనమ్ ॥ 14.

తా॥ నేత్రముల కొనలయందెఱుపువర్ణము, కండ్లుపెల్లగిలిపోవునటుల వేదన, నేత్రములయందు బంధూకపుష్పమువలె నెఱ్ఱవర్ణము, తాఁకినసహించకుండుట, నల్ల గ్రుడ్డు రక్తములోమునిగిన వేఁపగింజవలెయుండుట, వస్తువులు నిప్పువలె నెఱ్ఱగ నగుపడుట ఇట్టిలక్షణములు రక్తమువలనజనించిన యధిమంథరోగమునకు కలుగును.

అధిమంథసామాన్యలక్షణము.

శ్లో॥ అధిమంథా యథాస్వం చ సర్వే స్యందాధికవ్యథాః ।
శంఖదంతకపోలేషు కపాలేచాతిరుక్కరాః ॥ 15.

తా॥ పైనచెప్పిన అధిమంథరోగము లన్నిటియందు వాతాద్యభిష్యందాది రోగములకన్న తీవ్రమైనయుపద్రవములు. కణతులు, దంతములు, దౌడ, కపాలము వీనియందు మిక్కుటమైన శూల ఇవి కలుగును.

శుష్కాక్షిపాకరోగలక్షణము.

శ్లో॥ వాతపిత్తోత్తరం ఘృష్టతోదభేదోపదేహవత్ ।
రూక్షదారుణవర్త్మాక్షికృచ్ఛ్రోన్మీలనమీలనమ్ ॥ 16.
వికూణనం విశుష్కత్వం శీతేచ్ఛాశూలపాకవత్ । 16½.
ఉక్తశ్శుష్కాక్షిపాకోఽయం

తా॥ వాతపిత్తాధిక్యమువలన నేత్రములయందు పోట్లుకలుగుట, చీల్చబడినటుల యుపద్రవముకలుగుట, ఱెప్పలు రూక్షగను వికారముగనుయుండుట, నేత్రములను కడుకష్టముచే తెరచుట మూయుట, నేత్రములు శుష్కమును సంకోచమును జెందుట, శీతవస్తువులయందిచ్ఛకలుగుట, కండ్లయందుశూల పాకముకలుగుట ఇట్టియుపద్రవములుగల రోగమును శుష్కాక్షిపాకరోగమనియెదరు.

## సశోఫరోగలక్షణము.

శ్లో॥ సశోఫస్స్యా త్త్రిభి ర్మలైః॥ 17.
సరక్తై స్తత్ర శోఫోఽతిరుగ్దాహాక్షీవనాదిమాగ్ ।
పక్వోదుంబరసంకాశం జాయతే శుక్లమండలమ్॥ 18.
అశ్రూష్ణ శీతవిశదపిచ్ఛిలాచ్ఛఘనం ముహుః। 18½.

తా॥ నేత్రములయందు వాతాదిత్రిదోషములు రక్తముతోఁగూడి సశోఫమను రోగమును కలుగజేయును. దీనియందు వాపు, విశేషమైననొప్పి, మంట కలుగును. నోటియందుకఫము వెడలును. కంటి యందలి తెల్లగ్రుడ్డుపండిన మేడిపండు వలెనగును. కంటినీరు ఉష్ణముగ, శీతముగ, నిర్మలముగ, జిగటగ, తేటగ, దట్టముగ, పలుమారు వెడలుచుండును.

## అల్పశోఫరోగ లక్షణము.

శ్లో॥ అల్పశోఫేఽల్పశోఫ స్తు పాకోఽన్యై ర్లక్షణై స్తథా॥ 19.
అక్షిపాకాత్యయే శోఫ స్సంరంభః కలుషాశ్రుతా।
కఫోపదగ్ధ మసితం సితం ప్రక్లేదరాగవత్॥ 20.
దాహో హర్షస్సంరోధో వేదనా శ్చానవస్థితాః। 20½.

తా॥ అల్పశోఫమనురోగమునందు నేత్రములలోకొంచెము వాపు, సశోఫ రోగమునకుచెప్పియుండులక్షణములును కలుగును. అక్షిపాకాత్యయమను రో ... వాపు, నొప్పి, కంటియందలి నీరు కలఁకబెంగుట ఈలక్షణములుకలుగ కఫముచే నావరింపఁబడియుండును. తెల్లగ్రుడ్డుకు నొప్పి, యెఱుపు మఱియు నేత్రముల యందుమంట, చూపులేకపోవుట, బహువిధముల... ములు కలుగును.

## అమ్లోషితరోగలక్షణము.

శ్లో॥ అన్నసారోఽమ్లతామ్లానతః పిత్తరక్తోల్బణై ర్మలైః।
సిరాభి ర్నేత్ర మారూఢః కరోతి సా...
సశోఫదాహపాకాశ్రు ...
అమ్లోషితో య...

తా॥ వాతాదిత్రి...
రసమును అమ్లముగజే...
మూలంబున నేత్రముల...

మంట, పాకము, ఉదకస్రావము మొదలగువానిని కలుగజేయును. నేత్రములు కలఁకఁ బారియుండును. ఇది అమ్లోషితరోగమనఁబడును.

### సర్వాక్షిరోగసంఖ్య.

శ్లో॥ మిత్యుక్తా గదా షోడశ సర్వగాః ।  22½.

తా॥ ఇటుల నేత్రములయందంతట వ్యాపించియుండునట్టి (16) నేత్రరోగములు చెప్పఁబడిరెు.

### అసాధ్యదృష్టిరోగములు.

శ్లో॥ హతాధిమంథ మేతేషు సాక్షిపాకాత్యయం త్యజేత్ ॥  23.

తా॥ పైనచెప్పిన (16) రోగములలో హతాధిమంథము అక్షిపాకాత్యయము ఇవిఅసాధ్యములగుటచే చికిత్సయందు వర్జింపవలయును.

### అధిమంథరోగకాలనియమము.

శ్లో॥ వాతోద్భూతః పంచరాత్రేణ దృష్టిం సప్తాహేన శ్లేష్మజా
తోఽధిమంథః । రక్తోత్థోన్మో హంతి తద్వ త్రిరాత్రా
న్మిథ్యాచారాత్ పైత్తిక స్సద్యఏవ ॥  24.

తా॥ అహితాహారాదులచే వాతమువలనజనించిన అధిమంథరోగము (5) దినములలోను పిత్తమువలన జనించిన అధిమంథరోగము తత్క్షణమునందును, శ్లేష్మము ...చిన అధిమంథము (7) దినములలోను, రక్తమువలనజనించిన అధిమంథములలోను, దృష్టికి విఘాతమును కలుగజేయును.

### పంచదశాధ్యాయము - ముగిసెను.

శ్రీ ర స్తు.

# షోడశాధ్యాయము.

సర్వాక్షిరోగ విజ్ఞానీయాధ్యాయ నిరూపణానంతరము నేత్రంబులయందంతట జనించు అభిష్యందాదిరోగంబులకు చికిత్సలను విశదీకరించుటకై సర్వాక్షిరోగ ప్రతిషేధాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## సర్వాక్షిరోగప్రతిషేధాధ్యాయప్రారంభము.

సూ॥ అథాత స్సర్వాక్షిరోగ ప్రతిషేధం వ్యాఖ్యాస్యామః ।
ఇతిహాస్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ సర్వాక్షిరోగ విజ్ఞానీయాధ్యాయ నిరూపణానంతరము సర్వాక్షిరోగములకు చికిత్సలను తెలియపరచునట్టి సర్వాక్షిరోగ ప్రతిషేధమను నీయధ్యాయమును వివరించెదను.

## అభిష్యందరోగసామాన్యచికిత్స.

శ్లో॥ ప్రాగ్రూపఏవ స్యందేషు తీక్ష్ణగండూషనావనమ్ ।
కారయే దుపవాసం చ కోపా దన్యత్ర వాతజాత్ ॥ 1.

తా॥ అభిష్యందమను నేత్రరోగమునకు పూర్వరూపములు జనించియుండు నపుడు తీక్ష్ణమైన గండూషము, నస్యము, ఉపవాసము వీనిని చేయించవలయును. అయితే వాతప్రకోపమువలన జనించిన యభిష్యందరోగములకుమాత్రము పైయుపవాసాదులను చేయుంజనదు.

## వాతజాభిష్యందరోగమునకు బిడాలకప్రయోగము.

శ్లో॥ దాహోపదేహరాగాశ్రుశోఫశాంత్యై బిడాలకమ్ ।

కుర్యా త్సర్వత్ర పత్రేల-

సరసాంజనయుక్

సైంధవం నా

వాతజే ఘృ

మాంసీపద్మకకాకోలీయష్ట్యాహ్వైః పిత్తరక్తయోః ॥ 4.
మనోహ్వాఫలినీతార్క్ష్యైః కఫే సర్వైస్తు సర్వజే । 4½.

తా॥ వాతాద్యభిష్యందరోగము లన్నిటియందును కండ్లయందుమంట ఉపదేహము (అనగా ఉబ్బు) ఎఱుపువర్ణము, ఉదకస్రావము, వాపు ఇవినివర్తించుటకై ఆపపత్రి, ఏలకలు, మిరియాలు, బంగారువర్ణముగల జేగురుఱాయి, రసాంజనము, యష్టిమధుకము, గ్రంథితగరము, చందనము, సైంధవలవణము వీనిచే బిడాలకమును (అనగా అంజనమును) ప్రయోగించవలయును. వాతజాభిష్యందరోగమునకు సైంధవలవణము, సొంటి, రసాంజనము వీనిని నేతిమీగడతో వేయించిగాని నేతితో తెల్లలొద్దుగను వేయించిగాని అంజనము వేయవలయును; పిత్తరక్తములవలన కలిగిన అభిష్యందరోగములయందు జటామాంసి, పద్మకము, కాకోళి, యష్టిమధుకము వీనితోడను కఫజాభిష్యందరోగమునందు మణిశిల, ప్రేంకణము, తేనె వీనితోడను సన్నిపాతజాభిష్యందరోగమునకు పైనచెప్పిన యౌషధములన్నిటితోడను బిడాలకమును ప్రయోగించవలయును.

## అభిష్యందరోగమునకుఅవగుంఠనము.

శ్లో॥ సితమరిచభాగ మేకం చతుర్మనోహ్వాం ద్విరష్టశాబరకమ్ ।
సంచూర్ణ్య వస్త్రబద్ధం ప్రకుపితమాత్రే ఽవగుంఠనం నేత్రే ॥

తా॥ తెల్లమిరియాలు (1) భాగము, మణిశిల (4) భాగములు, తెల్లలొద్దుగు (16) భాగములు వీనినొకటిగచేర్చి నున్నగచూర్ణముచేసి సన్నినవస్త్రములోమూటకట్టి ప్రకోపించియుండు నేత్రమునకు అవగుంఠనము (అనగా పైమూటను కంటిపైనుంచి వదులుగకట్టుగట్టుట) చేయించిన హితము కలుగును.

## అభిష్యందరోగమునకు కుళుత్థచూర్ణోపయోగము.

శ్లో॥ అరణ్యాశ్ఛగణరసేపటావబద్ధా సుస్విన్నా నఖవితుషీకృతాః
కుళుత్థాః । తచ్చూర్ణం సకృదవచూర్ణనా న్నిశీథే నేత్రా
-- విధమతి స ... పమ్ ॥ 6.

...టగట్టి అవుపేడ రసములోముంచి
...కించి చూర్ణముచేసి దానినొక
...గా ప్రయోగించిన అభి

## నేత్రరోగములకుఘోషాదిచూర్ణధారణము.

శ్లో॥ ఘోషాభయాంతుత్థకయష్టిరోధ్రైర్యామ్లతీసుసూక్ష్మైశ్శ్లక్ష్ణవస్త్రబద్ధైః।
తామ్రస్థధాన్యామ్లనిమగ్నమూర్తిరార్తిం జయత్యక్షిణి నైకరూపామ్ ॥ 7.

తా॥ ఘోష, (అనగాగోష్టిచెట్టు) కరక్కాయలు, మైలుతుత్తము, యష్టిమధుకము, లొద్దుగు వీనినొకటిగచేర్చి సన్నగచూర్ణముచేసి సన్నని గుడ్డలో మూటగట్టి తామ్రపాత్రలో కలినిబోసి అందులో ఆమూటనుంచి నేత్రములయందు ధరింపఁ జేసిన పలుతెఱంగులైన నేత్రరోగములు హరించును.

## అభిష్యందరోగమునకుసేకము

శ్లో॥ షోడశభి స్సలిలపలైః పలం తథైకం కటుంకటేర్యా సిద్ధమ్।
సేకోఽష్టభాగశిష్టః క్షౌద్రయుత స్సర్వదోషకుపితే నేత్రే ॥ 8.

తా॥ (1) పలము మ్రానిపసుపును (16) పలములయుదకలోవైచి (8) వ భాగము మిగులునటుల చక్కఁగ కషాయముకాఁచి కొంచెము తేనెకలిపి సర్వదోషములచే కుపితంబైన నేత్రమునందు సేకముచేయించిన హితముకలుగును.

## నేత్రరోగమునకు శిగ్రురసోపయోగము.

శ్లో॥ వాతపిత్తకఫసన్నిపాతజాం నేత్రయో ర్బహువిధా మపి వ్యథామ్। శీఘ్రమేవ జయతి ప్రయోజిత శ్శిగ్రుపల్లవరస సమాక్షికః ॥ 9.

తా॥ మునగచిగుళ్ళ రసములో తేనెకలిపి నేత్రమునందుప్రయోగించిన వాతపిత్తకఫసన్నిపాతములవలన జనించిన పలుతెఱంగులైన నేత్రోపద్రవములు శీఘ్రముగ శమించును.

## వాతాభిష్యందమునకుఏరండమూలక్షీరోపయోగము.

శ్లో॥ తరుణ మురుబూకపత్రం మూలం చ విభిద్య సిద్ధ మాజే క్షీరే।
వాతాభిష్యందరుజం సద్యో [illegible] తి సక్తుపిండికా చోష్ణా ॥

తా॥ మేఁకపాలలో [illegible] కలఅక్షులను [illegible]
గొట్టి చేర్చి చక్కఁగ కాఁచి [illegible]
లను ఉష్ణముగ ప్రయోగించి

వాతాభిష్యందరోగమునకాశ్చ్యోతనము.

శ్లో॥ ఆశ్చ్యోతనం మారుతజే క్వాథో బిల్వాదిభి ర్హితః ।
కోష్ణ స్సస్నేహైరండ జటాబృహతీమధు శిగ్రుభిః ॥ 11.
హ్రీబేరవక్రశార్ఙ్గేష్టోదుంబరత్వక్షుసాధితమ్ ।
సాంభసా పయసా జేన శూలశ్చ్యోతన ముత్తమమ్ ॥ 12.
మంజిష్ఠా రజనీలాక్షా ద్రాక్షాద్విమధుకోత్పలైః ।
క్వాథ స్సశర్కర శ్శీత స్సేచనం రక్తపిత్తజిత్ ॥ 13.

తా॥ వాతజాభిష్యంద రోగమున బిల్వాదిగణద్రవ్యములు, ఆముదపువేళ్ళు, పెద్దములక, ఎఱ్ఱమునగ వీనిని ఉదకములోవైచి చక్కగకాచి సుఖోష్ణముగ ఆశ్చ్యోతనమును చేయించిన హితముకలుగును. కురువేరు, గ్రంథితగరము, శార్ఙ్గేష్టా, (అనగా క్రానుగు) మేడిపట్ట వీనినుదకములోవైచి చకగకాచి మేకపాలనుకలిపి ఆశ్చ్యోతనమును చేయించినశూలలు శమించును. మంజిష్టి, పసుపు, లక్క, ద్రాక్షపండు, రెండువిధములైన యష్టిమధుకములు, నల్లకలువ వీనినుదకములోవైచి చక్కగ కాచి అందులో పంచదారచేర్చి చల్లార్చి సేచనముచేయించిన రక్తపిత్తము హరించును.

రక్తపిత్తాభిష్యందరోగమునకు కశేర్వాదిప్రయోగము.

శ్లో॥ కశేరుయష్ట్యాహ్వరజస్తాంతవేశిథిలం స్థితమ్ ।
అప్సు దివ్యాసు నిహితం హితం స్యందేఽస్రపిత్తజే ॥ 14.

తా॥ తుంగముస్తలు, యష్టిమధుకము వీనిచూర్ణమును సన్నవస్త్రములో వదులుగమూటగట్టి దివ్యోదకములోనుంచి నేత్రములపైధరింపఁజేసిన రక్తపిత్తము వలనజనించిన యభిష్యందరోగము శమించును.

రక్తపిత్తజాభిష్యందమునకు పుండ్రాదిధారణము.

శ్లో॥ పుండ్రయష్టినిశామూర్వాప్లుతా స్తన్యే సశర్కరే ।
ఛాగదుగ్ధేఽథ వా దాహరుగ్రాగాశ్రునివర్తనీ ॥ 15.

తా॥ చెఱుకు లేక తెం... ...ష్టిమధుకము, పసుపు వీనిని వలియ
గట్టి చనుపా... ...ముగనుండు మేకపాలలోగాని
...లుపువర్ణము, అశ్రుస్రావము

పిత్తరక్తజాభిష్యందమునకు రోధ్రాది ప్రయోగము.

శ్లో॥ శ్వేతరోధ్రం సమధుకం ఘృతభృష్టం సుచూర్ణితమ్ ।
వస్త్రస్థం స్తన్యమృదితం పిత్తరక్తాభిఘాతజిత్ ॥ 16.

తా॥ తెల్లలొద్దుగు, యష్టిమధుకము వీనిని నేతిలో వేయించి చూర్ణముచేసి వస్త్రములో మూటగట్టి చనుపాలలోముంచి పిసికి నేత్రములయందు ప్రయోగించిన పిత్తరక్తమువలన జనించిన నేత్రరోగము శమించును.

కఫజాభిష్యందమునకాశ్చ్యోతనము.

శ్లో॥ నాగరత్రిఫలానింబ వాసారోధ్రరసం కఫే ।
కోష్ణమాశ్చ్యోతనం

తా॥ సొంటి, త్రిఫలములు, వేగు, అడ్డసరము, లొద్దుగు వీనిరసములచే సుఖోష్ణముగ ఆశ్చ్యోతనము చేయించిన కఫజ నేత్రరోగము శమించును.

సన్నిపాతాభిష్యందమున కాశ్చ్యోతనము.

శ్లో॥ మిశ్రైర్మిశ్రజై స్సాన్నిపాతికే ॥ 17.

తా॥ సన్నిపాతజాభిష్యందరోగమునకు పైన చెప్పిన వాతాద్యభిష్యందరోగ చికిత్సలను చేయవలయును.

వాతజాద్యభిష్యందములకు రక్తస్రావము.

శ్లో॥ సర్పిః పురాణం పవనే పిత్తే శర్కరయాన్వితమ్ ।
వ్యోషసిద్ధం కఫే పీత్వా యవక్షారావచూర్ణితమ్ ॥ 18.
స్రావయేద్రుధిరం భూయ స్తతస్స్నిగ్ధం విరేచయేత్ । 18½.

తా॥ వాతమువలన జనించిన నేత్రరోగమునకు పాతనెయ్యి, పిత్తమువలన జనించిన నేత్రరోగమునకు శర్కర చేర్చబడిన నెయ్యి, శ్లేష్మమువలన జనించిన నేత్రరోగమునకు త్రికటుకములతో కాచబడిననెయ్యి ఈ మూడువిధములైన నేతులను యవక్షారచూర్ణములో కలిపి పానము చేయించి రక్తస్రావమును చేయించవలయును. పిదప స్నేహకర్మయొసర్చి విరేచనౌషధము నిప్పించవలయును.

అభిష్యందశూలహర లేపనము.

శ్లో॥ అనూపవేసవారేణ
ఉష్ణేన శూలే దా
తిమిరప్రతిషేధం

తా॥ అభిష్యందరోగికి నేత్రములయందు నొప్పికలిగినచో అనూపదేశజంతు ఫలమాంసముదముక్క వేసవారము కొంచెము వేడిగ శిరమునకును ముఖమునకును లేపనము చేయవలయును. అటుల చేయుటచే మంటగలిగినచో శీతవీర్యద్రవ్యములను నూరి అందులో ఆవుపాలు నెయ్యి కలిపి కంటిపై లేపనము చేయవలయును. మఱియు అభిస్యందరోగములయందు తిమిరరోగములకు చెప్పినయౌషధముల నాయారోగాను గుణముగ నొసంగవలయును.

## అధిమంథరోగచికిత్స.

శ్లో॥ అయమేవ విధిస్సర్వో మంథాదిష్వపి శస్యతే । 20½.

తా॥ పైనచెప్పిన చికిత్సలన్నిటిని మంథాది రోగములయందును చేయువలయు.

## మంథరోగమునందు దాహకర్మ.

శ్లో॥ అశాంతౌ సర్వథా మంథే భ్రువోరుపరి దాహయేత్ ॥ 21.

తా॥ పైనచెప్పియుండు ప్రకారము చికిత్సించియు మంథరోగము శమించక యుండిన కనుబొమలకు పైన దాహకర్మను చేయించవలయును.

## వాతనేత్రరోగహరవర్తి.

శ్లో॥ రూప్యం రూక్షేణ గోదధ్నా లింపేస్నేలత్వ మాగతే ।
శుష్కే తుమస్తునావర్తి ర్వాతాఖ్యామయనాశినీ ॥ 22.

తా॥ ఆవుపెరుగును వెండిపాత్రకుపూసి ఆపెరుగు యెండి నల్లగనైనపిదప దానినెత్తి పెఱుగుమీఁదిమీఁగడలో చేర్చికణికజేసి ప్రయోగించిన వాతమువలన జనించిన అభిష్యంద నేత్రరోగము హరించును.

## పిత్తరక్తనేత్రరోగహరవర్తి.

శ్లో॥ సుమనఃకోరకా శంఖ స్త్రిఫలా మధుకం బలా ।
పిత్తరక్తాపహావర్తిః పిష్టా దివ్యేన వారిణా ॥ 23.

తా॥ జాజిమొగ్గలు, శంఖము, త్రిఫలములు, యష్టిమధుకము, ముత్తవపులగము వీనిని దివ్యోదకముతోనూరి వర్తిజేసి నేత్రములకు ప్రయోగించిన పిత్తరక్తము హరించును.

## శ్లేష [illegible] హరవర్తి.

[illegible]ంధవం [illegible] భి స్సముద్రజః ।
[illegible] రోగజిత్ ॥ 24.

తా॥ సైంధవలవణము, త్రిఫలములు, త్రికటుకములు, శంఖముయొక్క మధ్య భాగము, సముద్రపునురుగు, శిలాజితు, ఏపింబక వీనినినూరి వత్తిజేసి ప్రయోగించిన శ్లేష్మమువలన జనించిన యభిష్యంద నేత్రరోగములు హరించును.

అభిష్యందరోగములకు పాశుపతయోగము.

శ్లో॥ ప్రపౌండరీకం యష్ట్యాహ్వాం దార్వీం చాష్టపలం పచేత్ ।
జలద్రోణే రసేపూతే పునః పక్వే ఘనే క్షిపేత్ ॥ 25.
పుష్పాంజనాద్దశపలం కర్షం చ మరిచాత్తతః ।
కృత శ్చూర్ణోథ వావర్తి స్సర్వాభిష్యందసంభవాన్ ॥ 26.
హంతిరాగరుజాఘర్షాన్ సద్యో దృష్టిం ప్రసాదయేత్ ।
అయం పాశుపతో యోగో రహస్యం భిషజాం పరమ్ ॥ 27.

తా॥ ప్రపౌండరీకము, యష్టిమధుకము, మ్రానిపసపు వీనిని దినుసుకు (8) పలములచొప్పున గ్రహించి ద్రోణప్రమాణ ముదకములోవైచి చక్కగ కాచి వడియ గట్టి మరల పొయిమీదబెట్టి కాచి యిగిరినపిమ్మట అందులో పుష్పాంజనము (10) పలములు, మిరియాలు (1) కర్షము చేర్చి పక్వము చేయవలయును. పిదప దానినొత్తి చూర్ణముచేసి యాచూర్ణమును గాని దానిచేచేయబడిన వత్తినిగాని నేత్రములయందు ప్రయోగించిన అభిష్యందరోగములవలన నేత్రములయందు జనించిన యెరుపువర్ణము, నొప్పి, మెరమెరలాడుట మొదలగునవి సమించుటయేగాక తక్షణమే దృష్టికి నైర్మల్యము కలుగును. ఇది పాశుపత యోగమనఁబడును. ఇది వైద్యులకు మిగుల రహస్యమైన యోగము.

శుష్కాక్షిపాకరోగచికిత్స.

శ్లో॥ శుష్కాక్షిపాకే హవిషః పానమక్ష్ణోశ్చ తర్పణమ్ ।
ఘృతేన జీవనీయేన నస్యంత్తైలేన చాణునా ॥ 28.
పరిషేకో హితశ్చాత్ర పయః కోష్ణం ససైంధవమ్ । 28½.

తా॥ శుష్కాక్షిపాకరోగమునకు ఘృతపానమును, జీవనీయగణద్రవ్యములతో పక్వము చేయబడిన ఘృతముచే నేత్రములకు తర్పణచికిత్సలను, అణుతైలముచే నస్యమును చేయించవలయును. మఱియు ఆవుపాలను చక్కగా కాచి సుఖోష్ణముగనుండు నపుడందు సైంధవలవణమును చేర్చి పరిషేకమును చేయించిన నేత్రములకు హితము కలుగును.

శుష్కాక్షిపాకరోగ హరాంజనము.

శ్లో॥ సర్పిర్యుక్తం స్తన్యపిష్ట మంజనం హి మహౌషధమ్ ॥ 29.

వసా చానూపసత్త్వోతా కించిత్సైంధవనాగరా ।
ఘృతాక్తా దర్పణే ఘృష్టా కేశాన్మల్లకసంపుటే ॥ 30.
దగ్ధ్వా వ్యపిష్టాలోహస్థా సా మషీ శ్రేష్ఠ మంజనమ్ । 30½.

తా॥ సొంటిని చనుపాలతో నూరి అందులో ఆవునేతిని చేర్చి కండ్లకంజనము వేసినను లేక అనూపదేశజంతువులయొక్క కొవ్వులో సొంటి, సైంధవలవణము వీని చూర్ణములను కొంచెముగా చేర్చి దానిచే యంజనము వేసినను శుష్కాక్షి పాకరోగము మానును. మఱియు మనుజుని తలవెంట్రుకలను ఆవునేతిలో తడిపి అద్దముపై చాది మల్లకసంపుటములోకాల్చి యామసిని గ్రహించి ఆవునేతిలో కలిపి లోహపాత్రలో నుంచుకొని యంజనము వేసిన శుష్కాక్షిపాకరోగము హరించును.

సశోఫాల్పశోఫచికిత్స.

శ్లో॥ సశోఫే చాల్పశోఫే చ స్నిగ్ధస్య వ్యధయేత్సిరామ్ ॥ 31.
రేకస్స్నిగ్ధైః పునర్ద్రాక్షా పథ్యా క్వాథత్రివృద్ఘృతైః । 31½.

తా॥ సశోఫము అల్పశోఫము అను నేత్రరోగములయందు రోగికి స్నేహకర్మను చేయించి సిరలను వేధించి పిదప ద్రాక్ష, కరక్కాయలు వీనిని చేర్చి కాచిన కషాయములో తెగడఘృతమును చేర్చి విరేచనమున కొసంగవలయును.

సశోఫాదిరోగశూలహరసేకము.

శ్లో॥ శ్వేతరోధ్రం ఘృతభృష్టం చూర్ణితం తాంతవస్థితమ్ ॥ 32.
ఉష్ణాంబునా విమృదితం సేకశ్శూలహరః పరమ్ ।
దార్వీప్రపౌండరీకస్య క్వాథో వా శ్చ్యోతనేహితః ॥ 33.

తా॥ తెల్లలొద్దుగును నేతిలో వేయించి చూర్ణముచేసి గుడ్డలో మూటగట్టి ఉష్ణోదకములో ముంచి పిసికి సేకము చేయించిన సశోఫాల్ప శోఫ నేత్రరోగశూలలు హరించును. సశోఫాల్ప శోఫరోగములయందు మ్రానిపసపు ప్రపౌండరీకము వీనికషాయముతో యాశ్చ్యోతనమును చేయించిన సౌఖ్యము కలుగును.

శ్లో॥ సంధావాంశ్చ ప్రయుంజీత ఘర్షరాగాశ్రురుగ్ఘరాన్ । 33½.

తా॥ నేత్రరోగములయందు నొప్పి యెఱుపువర్ణము ఉదకస్రావము వీనిని శమింపఁజేయుటకై యిఁకజెప్పబోయెడు సంధావ యోగములను ప్రయోగింపవలయును.

## నేత్రరోగములకు సంధావయోగములు.

శ్లో॥ తామ్రంలోహే మూత్రఘృష్టం ప్రయుక్తంనేత్రే సర్పిర్ధూపితం వేదనాఘ్నమ్ । తామ్రే ఘృష్టో గవ్యదధ్నస్సరో వాయుక్తః కృష్ణాసైంధవాభ్యాంవరిష్ఠః ॥ 34.

తా॥ ఇనుపపాత్రలో కొంచెము గోమూత్రమును బోసి తామ్రపాత్రతో రుద్ది దానికి ఆవునేతితో ధూపమువేసి గ్రహించి నేత్రముల కంజనము వేసినను లేక తామ్రపాత్రలో ఆవుపెరుగుమీది మీగడను వేసి మఱియొక తామ్రపాత్రతోరుద్ది పిప్పళ్ళు, సైంధవలవణము వీనిచూర్ణమును చేర్చి నేత్రములయందంజనము వేసినను నొప్పి మొదలగు యుపద్రవములు హరించును. ఇది మిక్కిలి శ్రేష్ఠమైన సంధావము.

## శంఖసంధావము.

శ్లో॥ శంఖం తామ్రే స్తన్యఘృష్టం ఘృతాక్తైశ్శమ్యాఃపత్రైర్ధూపితం తద్యవైశ్చ । నేత్రే యుక్తం హంతి సంధావసంజ్ఞం క్షిప్రం ఘర్షం వేదనాం చాతితీవ్రామ్ ॥ 35.

తా॥ తామ్రపాత్రలో చనుపాలను బోసి శంఖముచే రుద్ది దానికి నేతిలో తడపబడిన జమ్మియాకులతోడను జమ్మివిత్తులతోడను ధూపమువేసి నేత్రములకంజనము వేసిన దారుణమైన నొప్పి మొదలగు యుపద్రవములు శీఘ్రముగ శమించును. ఇది సంధావమనబడును.

## ఉదుంబరఫలసంధావము.

శ్లో॥ ఉదుంబరఫలం లోహఘృష్టం స్తన్యేన ధూపితమ్ ।
సాజ్యైశ్శమీచ్ఛదైర్దాహశూలరాగాశ్రుఘర్షజిత్ ॥ 36.

తా॥ లోహపాత్రయందు చనుబాలతో మేడిపండును రుద్ది ఘృతములో తడపబడిన జమ్మియాకులతోడ ధూపమువేసి నేత్రములకంజనము వేసిన మంట, నొప్పి, యెరుపువర్ణము, ఉదకస్రావము మొదలగు యుపద్రవములు శమించును.

## శిగ్రుపల్లవసంధావము.

శ్లో॥ శిగ్రుపల్లవనిర్యాస స్సుఘృష్టస్తామ్రసంపుటే ।
ఘృతేన ధూపితో హంతి శోఫఘర్షాశ్రువేదనాః ॥ 37.

తా॥ మునగ చిగుళ్ళరసమును తామ్రపాత్రలోబోసి మఱియొక తామ్రపాత్రతో చక్కఁగరుద్ది ఘృతముతో ధూపమువేసి నేత్రములకంజనమువేసిన వాపు, మెరమెరలాడుట, ఉదకస్రావము, నొప్పి హరించును.

### మృత్కపాలాదిసంధానము.

శ్లో॥ తిలాంభసా మృత్కపాలం కాంస్యే ఘృష్టం సుధూపితమ్ ।
నింబపత్రైర్ఘృతాభ్యక్తై ర్ఘర్షశూలాశ్రురాగజిత్ ॥ 38.

తా॥ కంచుపాత్రలో నువ్వులను వేసి యుదకము బోసి కుండపెంకులతో రుద్ది దానికి నేతిలో తడపబడిన వేపాకుతో ధూపము వేసి నేత్రములకు అంజనము వేసిన ఘర్షము మెరమెరలాడుట, నీరుకారుట, యెరుపువర్ణము యివి హరించును.

### సంధానప్రయోగానంతరకర్తవ్యము.

శ్లో॥ సంధానేనాంజితే నేత్రే విగతౌషధవేదనే ।
స్తన్యేనా శ్చోతనం కార్యం త్రిఃపరం నాంజయేచ్ఛ్రుతైః ॥ 39.

తా॥ పైనచెప్పిన సంధానయోగములచే నేత్రములకంజనమువేసిన నొప్పిశమించును. పిదప నేత్రములకు చనుబాలచే ఆశ్చ్యోతనమును చేయించవలయును. పై సంధానములచే (3) పర్యాయములకు పైన యంజనము వేయంజనదు.

### నేత్రరోగమునకు తాళీసాది గుటికలు.

శ్లో॥ తాళీసపత్రచపలానతలోహరజోంజనైః ।
జాతీముకుళకాసీససైంధవై ర్మూత్రపేషితైః ॥ 40.
తామ్రమాలిప్య సప్తాహం ధారయేత్ప్రేషయేత్తతః ।
మూత్రేణైవా నుగుటికాః కుర్యా చ్ఛాయావిశోషితాః ॥ 41.
తా స్స్తన్యఘృష్టా ఘర్షాశ్రుశోఫకండూవినాశనాః । 41½.

తా॥ తాళిసపత్రి, పిప్పళ్ళు, గ్రంథితగరము, ఉక్కురాపొడి, సౌవీరాంజనము జాజిమొగ్గలు, కాసీసము, సైంధవలవణము వీనిని సమభాగములుగ గ్రహించి గోమూత్రముతో చక్కగనూరి తామ్రపాత్రకు బూసి యేడుదినములుంచి పిదప దానిని త్తి గోమూత్రముతో నూరి గుటికలు జేసి నీడనెండించి చనుబాలతో రుద్ది కంటికంజనము వేసిన మెరమెరలాడుట నీరుకారుట వాపు దురద యివి హరించును.

### నేత్రరోగమునకు వ్యాఘ్ర్యాదికల్కము.

శ్లో॥ వ్యాఘ్రీత్వఙ్మధుకం తామ్రరజోఽజాక్షీరకల్కితమ్ ॥ 42.
శమ్యామలకపత్రాజ్యధూపితం శోఫరుక్స్రిణుత్ । 42½.

తా॥ వాకుడుపట్ట, యష్టిమధుకము, రాగిరాపొడి, వీనిని మేకపాలతో చక్కగనూరి దానికి జమ్మియాకు ఉసిరికెయాకు వీనిని నేతిలోతడిపి ధూపము వేసి పిదప దానిచే నేత్రములకంజనము వేసిన వాపు, శూల హరించును.

### అమ్లోషితరోగచికిత్స.

శ్లో॥ అమ్లోషితే ప్రయుంజీత పిత్తాభిష్యందసాధనమ్ ॥ 43.

తా॥ అమ్లోషిత నేత్రరోగమునకు పిత్తాభిష్యందరోగ చికిత్సలను చేయవలయును.

### పిల్లరోగచికిత్స.

శ్లో॥ ఉత్క్లిష్టాః కఫపిత్తాస్రనిచయోత్థాః కుకూణకాః ।
పక్ష్మోపరోధ శ్శుష్కాక్షిపాకః పూయాలసో బిసః ॥ 44.
పోథక్యమ్లోషితోల్పాఖ్యస్యందమంథావినానిలాత్ ।
ఏతేఽష్టాదశ పిల్లాఖ్యా దీర్ఘకాలానుబంధినః ॥ 45.
చికిత్సాపృథగేతేషాం స్వంస్వముక్తాథవక్ష్యతే । 45½.
పిల్లీభూతేషు సామాన్యా

తా॥ కఫము పిత్తము రక్తము సన్నిపాతము వీనివలనజనించిన ఉత్క్లిష్టము కుకూణకములు పక్ష్మోపరోధము శుష్కాక్షిపాకము పూయాలసము బిసము పోథకి అమ్లోషితము అల్పశోఫము పిత్తాభిష్యందము కఫాభిష్యందము రక్తాభిష్యందము పిత్తాధిమంథము కఫాధిమంథము రక్తాధిమంథము యీ (18) రోగములు ప్రత్యేకముగగాని మిశ్రముగగాని నేత్రములయందు చిరకాలమనువర్తింపుచుండిన పిల్లమను పేరుగల నేత్రరోగముగా పరిణమించును. పైనచెప్పిన యుత్క్లిష్టాదిరోగములకు ప్రత్యేక ప్రత్యేకముగ ఆయాదోషానుగుణముగ చికిత్సలు చెప్పబడియుండినను పిల్లరోగముగనైయుండు యారోగములకు చికిత్స లిక సామాన్యముగ చెప్పబడును.

### పిల్లరోగసామాన్యచికిత్స.

శ్లో॥ దథ పిల్లాక్షిరోగిణః ॥ 46.
స్నిగ్ధస్య ఛర్దితవత స్సిరావిద్ధహృతాసృజః ।
విరిక్తస్య చ వర్త్మానునిర్లిఖేదావిశుద్ధితః ॥ 47.

తా॥ పిల్లమను నేత్రరోగము గలవానికి స్నేహస్వేదకర్మలు, వమనము, సిరావేధము, రక్తమోక్షణము, విరేచనము వీనిని యథాక్రమముగ చేయించి పిల్లరోగము శమించువరకు కంటిరెప్పను పలుమారుశస్త్రముచే గీచుచుండవలయును.

### పిల్లరోగమునకు తుత్థకాదిలేపనము.

శ్లో॥ తుత్థకస్య పలం శ్వేతమరిచాని చ వింశతిః ।

త్రింశతా కాంజికపలైః పిష్ట్వాతామ్రే నిధాపయేత్ ॥ 48.
పిల్లానపిల్లాన్ కురుతే బహువర్షోత్థితా నపి ।
తత్సేకేనో పదేహాశ్రుకండూశోఫాంశ్చ నాశయేత్ ॥ 49.

తా॥ మైలుతుత్తము (1) పలము తెల్లమిరియాలు (20) వీనిని (30) పలములు పులికడుగుతో నూరి తామ్రపాత్రలో నుంచుకొని దానిచే నేత్రములకు సేకము చేయించిన బహుసంవత్సరములుగ జనించియుండు పిల్లరోగములు, ఉపదేహము, దురద, వాపు హరించును.

## పిల్లరోగహరాంజనము.

శ్లో॥ కరంజబీజం సురసం సుమనఃకోరకాణి చ ।
సంక్షుద్య సాధయే త్క్వాథే పూతే తత్ర రసక్రియా ॥ 50.
అంజనం పిల్లభైషజ్యం పక్ష్మణాం చ ప్రరోహణమ్ । 50½.

తా॥ కానుగపిక్కలు, తులసి, జాజిమొగ్గలు వీనిని నలియగొట్టి ఉదకములో వైచి చక్కగ కషాయము కాచి వడియగట్టి అందు రసక్రియను జేసి అంజనము వేసిన పిల్లరోగము మానును. ఊడిపోయినరెప్ప వెంట్రుకలు మరల మొలుచును.

## పిల్లరోగమునకు రసాంజనాద్యంజనము.

శ్లో॥ రసాంజనం సర్జరసో * రీతిపుష్పం మనశ్శిలా ॥ 51.
సముద్రఫేనం లవణం గైరికంమరిచాని చ ।
అంజనం మధునా పిష్టం క్లేదకండూఘ్న ముత్తమమ్ ॥ 52.
అథయారసపిష్టం వా తగరం పిల్లనాశనమ్ ।
భావితం బస్తమూత్రేణ సస్నేహం దేవదారు చ ॥ 53.

తా॥ రసాంజనము, సర్జరసము, పుష్పాంజనము, మణిశిల, సముద్రపురుగుటు, సైంధవలవణము, కాసీతాయి, మిరియాలు వీనిని తేనెతో నూరి యంజనము వేసిన అశ్రుస్రావము దురద హరించును. ఇదియుత్తమమైన యంజనము. కరక్కాయకషాయముతో గ్రంథితగరమును నూరి అంజనము వేసినను లేక గొఱ్ఱెమూత్రములో దేవదారు చెక్కను భావనచేసి నూరి అందులో ఘృతాదిస్నేహములను కలిపి యంజనము వేసినను పిల్లరోగము హరించును.

---

* జాతీపుష్పం.

## పిల్లరోగహరవర్తి.

శ్లో॥ సైంధవత్రిఫలా కృష్ణాకటుకా శంఖనాభయః ।
సతామ్రరజసో వర్తిః పిల్లశుక్రకనాశినీ ॥ 54.

తా॥ సైంధవలవణము, త్రిఫలములు, పిప్పళ్ళు, కటుకరోహిణి, శంఖమధ్య భాగము, రాగిరాపొడి వీనిని నూరి వర్తిజేసి యంజనము వేసిన పిల్లరోగము శుక్రరోగము హరించును.

## పిల్లరోగమునకు పుష్పకాసీసచూర్ణోపయోగము.

శ్లో॥ పుష్పకాసీసచూర్ణో వా సురసారసభావితః ।
తామ్రే దశాహంతత్స్యాత్పిల్లపక్ష్మశాతజిదంజనమ్ ॥ 55.

తా॥ పుష్పకాసీసమును చూర్ణముచేసి తామ్రపాత్రలో వైచి చాగరసము బోసి (10) దినములు నానబెట్టి పిదప అంజనము వేసిన పిల్లరోగము రెప్పవెంట్రుకలూడుట యివి హరించును.

## పిల్లరోగమునకు హరితాళాదిచూర్ణము.

శ్లో॥ అలం చ సౌవీరక మంజనం చ తాభ్యాం సమం తామ్రరజశ్చ సూక్ష్మమ్। పిల్లేషురోమాణి నిషేవితోఽసౌ చూర్ణః కరోత్యేకశలాకయాపి । 56.

తా॥ హరిదళము, సౌవీరాంజనము యివి సమభాగములు వీనికిసమము రాగిరాపొడి వీనినొకటిగచేర్చి చక్కగ చూర్ణముచేసి దానినెత్తి నొకశలాకుచే యంజనము వేసిన పిల్లరోగము నివర్తించి రెప్పవెంట్రుకలు చక్కగ మొలుచును.

## పిల్లరోగహరమషి.

శ్లో॥ లాక్షానిర్గుండీభృంగదార్వీరసేన శ్లేష్మం కార్పాసం భావితం సప్తకృత్వః । దీపః ప్రజ్వాల్య స్సర్పిషా తత్సముత్థా శ్లేష్మా పిల్లానాం రోపణార్థే మషీ సా ॥ 57.

తా॥ లక్క, వావిలియాకు, గుంటగలగర, మ్రానిపసపు వీనిరసములలో నేడు పర్యాయములు పత్తిని భావనచేసి వత్తిజేసి నేతిలోతడిపి దీపము వెలిగించి దానిలో జనించిన మసిని యంజనమువేసిన పిల్లరోగముశమించి రెప్పవెంట్రుకలుచక్కగ మొలుచును.

## పిల్లరోగమునకు రక్తమోక్షణాదులు.

శ్లో॥ వర్త్మావలేఖం బహుశ స్తద్వచ్ఛోణితమోక్షణమ్ ।
పునః పునర్విరేకం చ నిత్య మాశ్చ్యోతనాంజనమ్ ॥ 58.
నావనం ధూమపానం చ పిల్లరోగాతురో భజేత్ ।
ప్రాయాలసేత్వశాంతేంతర్దాహస్సూక్ష్మశలాకయా ॥ 59.

తా॥ పిల్లరోగముగలవాఁడు రెప్పలను పలుమారు గీమకొనుటయేగాక రక్తమోక్షణము విరేచనము ఆశ్చ్యోతనము అంజనము నస్యము ధూమపానము వీనిని పలుమారు చేయించుకొనవలయును. ఇటుల చేసియు పిల్లరోగముగా పరిణమించిన పూయాలసరోగము నివర్తించకుండిన సూక్ష్మశలాకచే కంటిలోపల దాహకర్మను చేయించుకొనవలయును.

## నేత్రరోగసంఖ్య.

శ్లో॥ చతుర్నవతి రిత్యక్ష్ణో ర్మాతులక్షణసాధనైః ।
పరస్పర మసంకీర్ణాః కార్త్స్న్యేన గదితాగదాః ॥ 60.

తా॥ ఇటుల (94) నేత్రరోగములు వాని నిదానలక్షణ చికిత్సలు ఇవి సంపూర్ణముగ నిరూపింపఁబడినవి.

## నేత్రహితకరాహారాదులు.

శ్లో॥ సర్వదా చ నిషేవేత స్వస్థోపి నయనప్రియః ।
పురాణయవగోధూమ శాలిషష్టికకోద్రవాన్ ॥ 61.
ముద్గాదీన్ కఫపిత్తఘ్నాన్ భూరిసర్పిః పరిప్లుతాన్ ।
శాకం చైవం విధం మాంసం జాంగలం దాడిమం సితామ్ ॥ 62.
సైంధవం త్రిఫలాం ద్రాక్షాం వారిపానే చ నాభసమ్ ।
ఆతపత్రం పదత్రాణంవిధివద్దోషశోధనమ్ ॥ 63.

తా॥ నేత్రసంరక్షణముందిచ్ఛగలమనుజుఁడు రోగరహితుఁడుగనుండినను పాతదిగనుండు యవలు గోధుమలు యొజ్జసంబాధాన్యము (60) దినములకు ఫలించెడు ధాన్యము, కొఱ్ఱలు, పెసలు, కఫపిత్తములను పోఁగొట్టునట్టి ద్రవ్యములు వీనిని విశేషముగ ఆవునేతితో సేవింపవలయును. మఱియు కఫపిత్తహరములైన శాకములు, జాంగలమాంసము, దానిమ్మ, పంచదార, సైంధవలవణము, త్రిఫలములు, ద్రాక్ష, ఆకాశోదకము, గొడుగు, పాదరక్షలు, విరేచనము వీనిని సర్వదా సేవించుచుండవలయును.

## నేత్రరోగికి వర్జనీయములు.

శ్లో॥ వర్జయే ద్వేగసంరోధ మజీర్ణాధ్యశనాని చ ।
శోకక్రోధదివాస్వప్ననిశాజాగరణాని చ ॥ 64.
విదాహి విష్టంభకరం యచ్చేహాహారభేషజమ్ । 64½.

తా॥ మలమూత్రాదివేగముల నడ్డగించుట, అజీర్ణముగనుండునపుడు భుజించుట, భుజించినతోడనే మరల భుజించుట, శోకము కోపము పగటియందు నిద్రించుట రాత్రులయందు నిద్రించకుండుట, జీర్ణకారిగ మలబంధకారిగనుండు ఆహారౌషధములను సేవించుట వీనిని నేత్రరోగము గలవారును నేత్రరక్షణమును గోరువారును వర్జింపవలయును.

## పాదాభ్యంజ నాద్యావశ్యకత్వము.

శ్లో॥ ద్వే పాదమధ్యే పృథు సన్నివేశే సిరే గతే తే బహుధా చ నేత్రే । తా మ్రక్షణోద్వర్తనలేపనాదీన్ పాదప్రయుక్తాన్న యనం నయంతి ॥ 65.
మలోష్ణసంఘట్టనపీడనాద్యైస్తా దూషయంతే నయనానిదుష్టాః।
భజేత్సదా దృష్టిహితాని తస్మాదుపానదభ్యంజనధావనాని ॥66.

తా॥ పాదములమధ్యప్రదేశమున లావుగనుండు రెండు సిరలుగలవు. అవిపాదములలో నుండి నేత్రములను తఱుచుగ వ్యాపించి యుండును. కావున పాదములకు చేయు తైలాభ్యంజనము నలుగు లేపనము మొదలగువానిని పైసిరలు నేత్రములకు కొనిపోవుచున్నయవి. మఱియు పాదములయందు మలము ఉష్ణమైన వస్తువులు పీడ మొదలగునవి సంబంధించినచో పైసిరలు దుష్టంబులై నేత్రములకు చెఱుపును కలుగ జేయును. కావున దృష్టికి హితకరములైన పాదరక్షలు ధరించుట పాదాభ్యంజనము చేసికొనుట, కాళ్ళనుచక్కగ కడిగికొనుట వీనినెల్లపుడు చేయుచుండవలయును.

షోడశాధ్యాయము - ముగిసెను.

---

శ్రీ ర స్తు.

# సప్తదశాధ్యాయము.

---

అక్షిరోగప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము నేత్రములకు సమీపముననుండు కర్ణములలో జనించు రోగములను తెలియపఱచుటకై కర్ణరోగవిజ్ఞానీయాధ్యాయము చెప్పఁబడుచున్నది.

## కర్ణరోగవిజ్ఞానీయాధ్యాయ ప్రారంభము.

సూ॥ అథాతః కర్ణరోగవిజ్ఞానీయ మధ్యాయం వ్యాఖ్యాస్యామః ।
ఇతిహస్మాహురాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ సర్వాక్షిరోగప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము కర్ణములలో జనించు రోగములను తెలియపఱచునట్టి కర్ణరోగవిజ్ఞానీయమను నీయధ్యాయమును వివరించెదను.

## వాతజకర్ణరోగలక్షణము.

శ్లో॥ ప్రతిశ్యాయజలక్రీడాకర్ణకండూయనైర్మరుత్ ।
మిథ్యాయోగేన శబ్దస్య కుపితోఽన్యైశ్చ కోపనైః ॥ 1.
ప్రాప్య శ్రోత్రసిరాః కుర్యాచ్ఛూలం స్రోతసి వేగవత్ ।
అర్ధావభేదకం స్తంభం శిశిరానభినందనమ్ ॥ 2.
చిరాచ్చ పాకం పక్వం తు లసీకామల్పశ్స్రవేత్ ।
శ్రోత్రం శూన్య మకస్మాచ్చ స్యాత్సంచారవిచారవత్ ॥ 3.

తా॥ పీనసరోగము, జలక్రీడ వీనిచేతను చెవులలోపల పుల్లమొదలగువానిచే గోకికొనుటచేతను, ధ్వనియొక్క మిథ్యాయోగముచేతను, వాతప్రకోపకరములైన యితరహేతువులచేతను; వాతము ప్రకోపించి చెవులయందలి సిరలనుజేరి కర్ణరంధ్రములయందు తీవ్రమైన శూలలను కలుగఁజేయును. మఱియు అర్ధావభేదకమను శిరోరోగము కర్ణస్తంభము శీతలవస్తువులయందు ద్వేషము చిరకాలముమీద వ్రణము వీనిని కలుగజేయును; దానినుండి కొంచెముకొంచెముగా లసీకా (అనగా పులినీరు) స్రవిం

ము. చెవులు వినిపించక సేయుండును. ఒకప్పుడు వినుచును మఱియొకప్పుడు వినకను యుండును.

## పిత్తజకర్ణరోగలక్షణము.

శ్లో॥ శూలం పిత్తాత్సదాహోషా శీతేచ్ఛా శ్వయథుం జ్వరమ్ ।
ఆశుపాకం ప్రపక్వం చ సపీతలసికాస్రుతిః ॥ 4.
సా లసీకా స్పృశేద్యద్య త్తత్తత్పాకముపైతి చ । 4½.

తా॥ పిత్తప్రకోపముచే చెవులయందు శూలలు, మంట, తాపము, శీతవస్తువుల యందిచ్ఛ, వాపు, జ్వరము శీఘ్రపాకము, యివికలుగును. చెవులలో వ్రణము పండి యుండినచో కొంచెము పసుపువర్ణముగల పుల్లనీరు స్రవించును. ఆనీరుశరీరమున తగిలినచోట వ్రణమగును.

## కఫజకర్ణరోగలక్షణము.

శ్లో॥ కఫాచ్ఛిరో హనుగ్రీవా గౌరవం మందతా రుజః ॥ 5.
కండూః శ్వయథు రుష్ణేచ్ఛా పాకాచ్ఛ్వేతఘనాస్రుతిః । 5½.

తా॥ కఫప్రకోపమువలన జనించిన కర్ణరోగమున శిరము, దవడలు, మెడ యివి బరువుగనుండును, నొప్పి కొంచెముగనుండును, చెవులయందు దురద వాపు కలుగును. ఉష్ణవస్తువులయందిచ్ఛ జనించును. రోగము పండినచో చెవులలోనుండి తెల్లగ గట్టిగ నుండు చీముకారును.

## రక్తజకర్ణరోగ లక్షణము.

శ్లో॥ కరోతి శ్రవణే శూల మభిఘాతాదిదూషితమ్ ॥ 6.
రక్తం పిత్తసమానార్తిం కించిద్వాధికలక్షణమ్ । 6½.

తా॥ దెబ్బలు మొదలగువానిచే చెవులయందలి రక్తము దుష్టంబై చెవులయందు నొప్పిని పిత్తజకర్ణరోగమునకు చెప్పియుండు యుపద్రవములను స్వల్పముగగాని అధికముగగాని కలుగజేయును.

## సన్నిపాతజకర్ణరోగ లక్షణము.

శ్లో॥ శూలం సముదితైర్దోషైః సశోఫజ్వరతీవ్రరుక్ ॥ 7.
పర్యాయా దుష్ణశీతేచ్ఛం జాయతే శ్రుతిజాడ్యవత్ ।
పక్వం సితాసితారక్తఘనపూయప్రవాహిచ ॥ 8.

తా॥ సన్నిపాతదోషమువలన జనించిన కర్ణరోగమునందు వాపు, జ్వరము, అధిక నొప్పి, ఒకపుడుష్ణమునందిచ్ఛ, మరియొకపుడు శీతమునందిచ్ఛ, చెవులలో చీము కారుట యీలక్షణములు కలుగును. పైకర్ణరోగము పండినచో తెల్లగ, నల్లగ, యెఱ్ఱగ, గట్టిగ నుండు చీము స్రవించును.

## కర్ణనాదరోగములు.

శ్లో॥ శబ్దవాహిసిరాసంస్థే శృణోతి పవనే ముహుః ।
నాదానకస్మాద్వివిధాన్ కర్ణనాదం వదంతి తమ్ ॥ 9.

తా॥ వాతము శబ్దమును వహించునటి సిరలను చేరినచో చెవులకు పలువిధము లైన శబ్దము లకస్మాత్తుగ వినఁబడును. దీనిని కర్ణనాదరోగమనియెదరు.

## బధిరలక్షణము.

శ్లో॥ శ్లేష్మణా నుగతో వాయుర్నాదో వానముపేక్షితః ।
ఉచ్చైఃకృచ్ఛ్రాచ్ఛ్రుతిం కుర్యాద్బధిరత్వం క్రమేణ చ ॥ 10.

తా॥ శ్లేష్మముతోగూడి యుండు వాతమునకు గాని, కర్ణనాదరోగమునకుగాని, చికిత్సచేయక యుపేక్షించినచో చెవులకు కడుకష్టముమీఁద శబ్దము వినబడును. క్రమక్రమముగ చెవిటితనము కలుగును.

## ప్రతీనాహరోగలక్షణము.

శ్లో॥ వాతేన శోషిత శ్శ్లేష్మా స్రోతో లింపేత్తతో భవేత్ ।
రుగ్గౌరవం పిధానం చ స ప్రతీనాహసంజ్ఞితః ॥ 11.

తా॥ శ్లేష్మము వాతముచే శోషింపబడినదై కర్ణద్వారములయందంటికొనును. దానివలన చెవులయందు నొప్పి గురుత్వము చెవులు అడుచుకొనియుండుట మొదలగునవి కలుగును. ఇది ప్రతీనాహరోగ మనఁబడును.

## కండూశోఫరోగలక్షణము.

శ్లో॥ కండూశోఫౌ కఫాచ్ఛ్రోత్రే స్థిరౌ తత్సంజ్ఞయా స్మృతౌ ।

తా॥ దురద వాపు యివికఫమువలన చెవులయందు స్థిరముగనుండును. ఇది కండూశోఫరోగ మనఁబడును.

## పూతికర్ణరోగలక్షణము.

శ్లో॥ కఫో విదగ్ధః పిత్తేన సరుజం నీరుజం త్వపి ॥ 12.
ఘనపూతిబహుక్లేదం కురుతేపూతికర్ణకమ్ । 12½.

తా॥ కఫము పిత్తముతో గూడివచ్చి నొప్పితోడగాని నొప్పిలేకగాని గట్టిగను దుర్గంధయుక్తముగనునుండు గుబిలిని కలుగజేయును. దీనికి పూతికర్ణమను పేరుకలదు.

## క్రిమికర్ణరోగలక్షణము.

శ్లో॥ వాతాదిదూషితం శ్రోత్రం మాంసాసృక్క్లేదజాం రుజమ్ ॥ 13.
ఖాదంతో జంతవః కుర్యుస్తీవ్రాంస క్రిమికర్ణకః । 13½.

తా॥ వాతాదులచే దూషింతంబైన చెవులయందు క్రిములు జనించి చెవులను భక్షింపుచు మాంసరక్తక్లేదములవలన తీవ్రమైన వేదనలను కలుగజేయును. దీనికి క్రిమికర్ణకమను పేరుకలదు.

## కర్ణవిద్రధిరోగలక్షణము.

శ్లో॥ శ్రోత్రకండూయనాజ్జాతే క్షతే స్యాత్పూర్వలక్షణః ॥ 14.
విద్రధిః పూర్వవచ్చాన్యః

తా॥ చెవులలో జనించెడు దురదను పోగొట్టుకొనుటకై పుల్లలు మొదలగువానిచే చెవులలో గీరికొనుటవలన గాయముజనించి దానియందు పైక్రిమికర్ణమునకు చెప్పియుండు లక్షణములు కలుగును. దానికి కర్ణవిద్రధియను పేరు.

"యః శోఫో బహిరంతర్వామహామూలో మహారుజః । వృత్తస్స్యాదాయతో యో వా స్మృతః షోఢాసవిద్రధిః ॥"
పెద్దవేరుగలదిగను, అధికనొప్పితో గూడినదిగను, గుండ్రముగను లేక నిడివిగనుయుండు వాపు చెవులలోపలగాని వెలుపలగాని జనించును. ఇది విద్రధియనఁబడునని తంత్రాంతరమునందు చెపఁబడియున్నది.

## కర్ణశోఫరోగలక్షణము.

శ్లో॥ శోఫోఽర్శోఽర్బుద మీరితమ్ ।
తేషు రుక్పూతికర్ణత్వం బధిరత్వం చ బాధతే ॥ 15.

తా॥ కర్ణార్శస్సు కర్ణార్బుదము అనురోగములయందు చెవులలో శూల దుర్గంధము చెవిటితనము కలుగును.

"అర్శోధిమాంసం వర్త్మాంత స్తబ్ధం స్నిగ్ధం సదాహరుక్ । రక్తం రక్తేన తత్స్రావి ఛిన్నంఛిన్నం వివర్ధతే ॥ వర్త్మాంతర్మాంసపిండాభశ్శ్వయథు ర్గ్రథితో రుజః । సాస్రైః స్స్యాదర్బుదో దోషై ర్విషమో జాహ్యత శ్చలః ॥"

రక్తదోషముచే చెవులయొక్క లోభాగమునందలి మాంసముపై రక్తము యివి స్తబ్ధతనొంది మంట శూల వీనితోఁగూడి యుంటగట్టియుండును. దానిలోనుండి రక్తము స్రవింపుచుండును. దీనిని ఛేదించిన మరల వృద్ధినొందుచుండును. ఇది కర్ణార్శస్సనఁబడును. కర్ణద్వారమున మాంసపిండమువంటి వాపు జనించి నొప్పిలేకను చలించుచు నుండును. ఇది కర్ణార్బుదమనఁబడునని కర్ణార్శకర్ణార్బుద లక్షణంబులు తంత్రాంతరమున జెప్పఁబడియున్నవి.

## కుచికర్ణరోగలక్షణము.

శ్లో॥ గర్భేఽనిలాత్సంకుచితా శష్కులీ కుచికర్ణకః ।   15½.

తా॥ వాతదోషమువలన చెవిలోభాగమునందలి కర్ణరంధ్రము సంకోచమును జెందును. ఈరోగమునకు కుచికర్ణమని పేరు.

## కర్ణపిప్పలీరోగలక్షణము.

శ్లో॥ ఏకో నీరుగనేకో వా గర్భేమాంసాంకురస్థిరః ॥   16.
పిప్పలీ పిప్పలీమానః

తా॥ చెవి లోభాగమున పిప్పలితో సమానాకారముగలదియు గట్టిగనుండునదియు నొప్పి లేనిదియునైన మాంసాంకురము ఒకటిగాని అనేకములుగాని జనించును. దీనికి కర్ణపిప్పలియని పేరుకలదు.

## కర్ణవిదారికారోగలక్షణము.

శ్లో॥ సన్నిపాతాద్విదారికా ।
సవర్ణ స్సరుజ స్తబ్ధశ్వయథు స్సడపేక్షితః ॥   17.
కటుతైలనిభం పక్వస్స్రవేత్క్రిచ్ఛ్రేణ రోహతి ।
సంకోచయతి రూఢాచ సా ధ్రువం కర్ణశష్కులీమ్ ॥   18.

తా॥ సన్నిపాతదోషమువలన చెవిలోభాగమునందు నొప్పిఁగూడినదియు స్తబ్ధముగనుండునదియు చెవితో సమానవర్ణముగలదియునగు వాపుజనించును. ఇది కర్ణవిదారికయనఁబడును. దీనికి చికిత్సచేయక యుపేక్షించిన యాదినుండి ఆవనూనెవంటి దుష్టరక్తమును స్రవింపజేయును. ఇది కష్టములతోడనే జనించును. జనించినతోడనే నిస్సంశయముగ కర్ణద్వారము సంకోచమును జెందును.

## పాళీశోషరోగలక్షణము.

శ్లో॥ సిరాస్థః కురుతే వాయుః పాళీశోషం తదాహ్వయమ్ ।   18½.

తా॥ వాతము కర్ణసిరల నాశ్రయించి కర్ణపాలిని నశింపఁజేయును. దీనికి పాలీశోషయను పేరుగలదు.

## తంత్రికారోగలక్షణము.

శ్లో॥ కృశా దృఢా చ తంత్రీవత్పాళీ వాతేన తంత్రికా ॥ 19.

తా॥ వాతదోషముచే కర్ణపాలి తంతివలె సన్నగ గట్టిగనగును. ఇది తంత్రికయని చెప్పబడును.

## పరిపోటరోగలక్షణము.

శ్లో॥ సుకుమారే చిరోత్సర్గా త్సహసైవ ప్రవర్ధితే ।
కర్ణే శోఫ స్సరుక్పాళ్యా మరుణః పరిపోటవాన్ ॥ 20.
పరిపోట స్సపవనాత్

తా॥ మృదువైన కర్ణమునందలి పాళీప్రదేశమును నూది మొదలగువానిచే పొడిచి యాద్వారమును శీఘ్రముగ పెంచుట కత్నించినయెడల వాతము ప్రకోపించి పాళీలయందు నొప్పిగలదిగను యెఱ్ఱగను వగుర్పుగలదిగనుండువాపును కలుఁగజేయును. ఇది పరిపోట రోగమనఁబడును.

## ఉత్పాతకర్ణరోగలక్షణము.

శ్లో॥ ఉత్పాతః పిత్తశోణితాత్ ।
గుర్వాభరణభారాద్యై శ్శ్యావో రుగ్దాహపాకవాన్ ॥ 21.
శ్వయథు స్స్ఫోటపిటికా రాగోషాక్లేదసంయుతః ।

తా॥ చెవులయందు బరువైన యాభరణములను ధరించుటవలన పిత్తరక్తము ప్రకోపించి చెవులయందు నొప్పి, మంట, పాకము, స్ఫోటకము, పిటికలు, యెఱుపు వర్ణము, తాపము, జలస్రావము వీటితోఁగూడిన వాపును కలుగజేయును. ఇది ఉత్పాతమనఁబడును.

## ఉన్మంథకకర్ణరోగలక్షణము.

శ్లో॥ పాళ్యాం శోఫోఽనిలకఫా త్సర్వతో నిర్వ్యథ స్థిరః ॥ 22.
స్తబ్ధ స్సవర్ణః కండూమా నున్మంథో గల్లిరశ్చసః । 22½.

తా॥ వాతకఫములవలన కర్ణపాళీలయందు నొప్పిలేనిదిగను స్థిరముగను స్తబ్ధముగను పాళితోసమానవర్ణము గలదిగను దురదతోఁగూడినదిగనుండు వాపుజనించును. ఇది ఉన్మంథమనియు గల్లిరమనియు చెప్పఁబడును.

## దుఃఖవర్ధనకర్ణరోగలక్షణము.

శ్లో॥ దుర్విద్ధే వర్ధితే కర్ణే సకండూదాహపాకరుక్ ॥ 23.
శ్వయథు స్సన్నిపాతోత్థ స్సనామ్నా దుఃఖవర్ధనః । 23½.

తా॥ చెవులను కుట్టుతగనిస్థలమున కుట్టి యాద్వారమును పెంచినచో వాతాది త్రిదోషములు ప్రకోపించి దురద, మంట, పాకము, శూల, సహితమైనవాపును కలుగజేయును. ఇది దుఃఖవర్ధనమని చెప్పబడును.

## లేహ్యాఖ్యకర్ణరోగలక్షణము.

శ్లో॥ కఫాసృక్క్రిమిజా సూక్ష్మా స్సకండూక్లేదవేదనాః ॥ 24.
లేహ్యాఖ్యాః పిటికాస్తా హి లిహ్యుః పాలీముపేక్షితాః । 24½.

తా॥ కఫరక్తక్రిములవలన జనించినవియు సూక్ష్మముగనుండునవియు దురద జలస్రావము నొప్పి వీటితోగూడినవియునగు పిటకలు కర్ణపాళియందు జనించును. దీనికి లేహియనిపేరు. దీనిని చికిత్సించక నుపేక్షించిన పాళీప్రదేశమంతయు నానాటికి భక్షించును.

## సాధ్యాసాధ్యకర్ణరోగములు.

శ్లో॥ పిప్పలీ సర్వజం శూలం విదారీ కుచికర్ణకః ॥ 25.
ఏషా మసాధ్యా యాప్యైకా తంత్రి కాన్యాం స్తుసాధయేత్ ।
పంచవింశతిరిత్యుక్తాః కర్ణరోగా విభాగతః ॥ 26.

తా॥ పైనచెప్పినకర్ణరోగములలో కర్ణపిప్పలి సన్నిపాతశూల విదారికా కుచికర్ణకా అనువాల్గు కర్ణరోగములు చికిత్స యందసాధ్యంబులు. తంత్రికయను కర్ణరోగము యాప్యము. తక్కినకర్ణరోగములు చికిత్సయందు సుఖసాధ్యంబులు. ఇటుల లక్షణ భేదములతో (25) కర్ణరోగములు నిరూపింపంబడిరి.

సప్తదశాధ్యాయము - ముగిసెను.

శ్రీరస్తు.

# అష్టాదశాధ్యాయము.

కర్ణరోగవిజ్ఞానీయాధ్యాయ నిరూపణానంతరము తచ్చికిత్సలను విశదీకరించుటకై కర్ణరోగప్రతిషేధాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## కర్ణరోగప్రతిషేధాధ్యాయప్రారంభము.

సూ॥ అథాతః కర్ణరోగప్రతిషేధం వ్యాఖ్యాస్యామః ।
ఇతి హాస్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ కర్ణరోగవిజ్ఞానీయాధ్యాయ నిరూపణానంతరము కర్ణరోగ చికిత్సలను తెలియపరచునట్టి కర్ణరోగప్రతిషేధమను నీయధ్యాయమును వివరించెదము.

### వాతజకర్ణరోగచికిత్స.

శ్లో॥ కర్ణశూలే పవనజే పిబే ద్రాత్రౌ రసాశితః ।
వాతఘ్నసాధితం సర్పిః కర్ణం స్విన్నం చ పూరయేత్ ॥ 1.
పత్రాణాం పృథగశ్వత్థబిల్వార్కైరండజన్మనామ్ ।
తైలసింధూత్థదిగ్ధానాం స్విన్నానాం పుటపాకతః ॥ 2.
రసైః కవోష్ణై స్తద్వచ్చ మూలకస్యారలోరపి ।

తా॥ వాతమువలనజనించిన కర్ణశూలయందు రోగికి మాంసరసముతో అన్నమును భుజింపచేసి వాతహరద్రవ్యములతో పక్వము చేయఁబడిన ఘృతమును రాత్రుల యందు పానము చేయించవలయును. మఱియు కర్ణములకు స్వేదకర్మను చేయించి రావి, మారేడు, జిల్లేడు, ఆముదపుచెట్టు వీనియాకులకు నువ్వులనూనె సైంధవలవణము వీనిని వొక్కటిగాకలిపి పట్టించి ప్రత్యేక ప్రత్యేకముగ పుటపాకంబిడి కొంచెముష్ణముగనుండునపుడా రసమును చెవులలోపోయవలయును. ఇటులనే ముల్లంగియాకు రసమును దుండిలపాకురసమును చెవులలో పోయవలయును.

### కర్ణరోగమునకు మహాస్నేహము.

శ్లో॥ గణే వాతహరేఽమ్లేషు మూత్రేషు చ విపాచితః ॥ 3.
మహాస్నేహో ద్రుతం హంతి సుతీవ్రా మపి వేదనామ్ । 3½.

తా॥ పులికడుగు, మూత్రవర్గములు వీనిలో వాతహరగణద్రవ్యముల కల్కమును కలిపి పక్వము చేయబడిన మహాస్నేహమును చెవిలో బోసిన దారుణమైన కర్ణశూలలు హరించును.

వాతజకర్ణశూలలకు పంచమూలస్నేహము.

శ్లో॥ మహతః పంచమూలస్య కాష్ఠా త్క్షౌమేణ వేష్టితాత్ ॥ 4.
తైలసిక్తా త్ప్రదీప్తాగ్రా త్స్నేహ స్స్రుతో రుజాపహః ।
యోజ్య శ్చైవం భద్రకాష్ఠా త్కుష్ఠాత్కాష్ఠాచ్చ సారళాత్ ॥

తా॥ మహాపంచమూలముల కాడలకు తెల్లపట్టునుచుట్టి దానిని నువ్వులనూనెలో తడిపి దీపము వెలిగించి అందుండి స్రవించెడు నూనెను చెవులలో పోసిన కర్ణశూల తత్క్షణమే హరించును. దేవదారుచెక్కలకును చెంగల్వకోష్టు కాడలకును సరళ దేవదారు చెక్కలకును తెల్లపట్టును చుట్టి నువ్వులనూనెలో తడిపి దీపమువెలిగించి దానినుండి స్రవించెడు తైలమును చెవులలోపోసిన తత్క్షణమే వాతజ కర్ణశూలలు మానును.

శ్లో॥ వాతవ్యాధిప్రతిశ్యాయవిహితం హిత మత్ర చ । $5\frac{1}{2}$.

తా॥ వాతరోగములకును పీనసరోగములకును చెప్పియుండు చికిత్సల నన్నిటిని వాతజ కర్ణరోగములకును చేయవలయును.

వాతజకర్ణరోగికివర్జ్యంబులు.

శ్లో॥ వర్జయే చ్ఛిరసా స్నానం శీతాంభః పాన మహ్న్యపి ॥ 6.

తా॥ వాతమువలన జనించిన కర్ణరోగము కలవాఁడు శిరస్నానము శీతోదక పానము వీని నెల్లపుడు వర్జింపవలయును.

పిత్తజకర్ణరోగచికిత్స.

శ్లో॥ పిత్తశూలే సితాయుక్తఘృతస్నిగ్ధం విరేచయేత్ ।
ద్రాక్షాయష్టిశృతం స్తన్యం శస్యతే కర్ణపూరణమ్ ॥ 7.

తా॥ పిత్తమువలన జనించిన కర్ణశూలయందు పంచదారచేర్చబడిన ఘృతముచే అభ్యంజనము చేయించి ద్రాక్ష, యష్టిమధుకము వీనిని చనుబాలలో వైచి కాచి కర్ణములయందు పోయవలయును.

పిత్తజకర్ణరోగమునకుయష్టిమధుకాదితైలము.

శ్లో॥ యష్ట్యనంతాహిమోశీరకాకోలీలోధ్రజీవకైః ।
మృణాళబిసమంజిష్ఠాసారిబాభి శ్చ సాధయేత్ ॥ 8.

యష్టీమధురసప్రస్థం క్షీరద్విప్రస్థసంయుతమ్ ।
తైలస్య కుడవం నస్య పూరణాభ్యంజనై రిదమ్ ॥ 9.
నిహంతి శూలదాహోషాః కేవలం క్షౌద్రమేవ వా । 9½.

తా॥ యష్టిమధుక కషాయము (1) ప్రస్థము, ఆవుపాలు (2) ప్రస్థములు, నువ్వులనూనె (1) కుడవము యిటుల వీనిని నేకముచేసి అందులో యష్టిమధుకము, తిప్పతీగె, చందనము, వట్టివేరు, కాకోళి, లొద్దుగు, జీవకము, తామరతూండ్లు, తామరగడ్డలు, మంజిష్ఠ, నల్లసుగంధిపాల వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి కలిపి తైలపాకవిధిగ పక్వముచేసి యాతైలమును నస్యమునందును కర్ణపూరణమునందును అభ్యంజనమునందును ఉపయోగించిన కర్ణములయందలి శూలలు, మంట, తాపము హరించును. తేనెను మాత్రము చెవులలో బోసిన చెవులలోని నొప్పి హరించును.

## పిత్తజకర్ణశూలకు యష్ట్యాదిలేపము.

శ్లో॥ యష్ట్యాదిభి శ్చ సఘృతైః కర్ణౌ దిహ్యాత్సమం తతః ॥ 10.

తా॥ పైశ్లోకములో చెప్పియుండు యష్టిమధుకము మొదలగు ద్రవ్యములను మారి నేతిలో కలిపి చెవికి నలుప్రక్కలయందును లేపనముచేసిన కర్ణశూలలు హరించును.

## కఫజకర్ణరోగచికిత్స.

శ్లో॥ వామయే త్పిప్పలీసిద్ధసర్పిస్స్నిగ్ధం కఫోద్భవే ।
ధూమనావనగండూష స్వేదాన్ కుర్యా త్కఫాపహాన్ ॥ 11.

తా॥ కఫమువలనజనించిన కర్ణశూలయందు పిప్పళ్లను వైచి కాచిన ఘృతముచే యభ్యంజనము చేయించి పిదప వమనమున కొసంగవలయును. కఫహరములైన ధూమపాన నస్య గండూష స్వేదకర్మలను చేయించవలయును.

## కఫజకర్ణరోగమునకు లశునాదిపూరణము.

శ్లో॥ లశునార్ద్రకశిగ్రూణాం సురుగ్యామూలకస్య చ ।
కదళ్యా స్వరస శ్శ్రేష్ఠః కదుష్ణః కర్ణపూరణే ॥ 12.

తా॥ కఫమువలన జనించిన కర్ణరోగమునందు వెల్లుల్లి, అల్లము, మునగ, తులసి, ముల్లంగి, అరటిగడ్డ వీనిరసమును ప్రత్యేక ప్రత్యేకముగ వెచ్చజేసి సుఖోష్ణముగ చెవులయందు పోయవలయును.

కఫజకర్ణరోగమునకు స్నుహీకాండరసము.

శ్లో॥ అర్కాంకురా నమ్లపిష్టాం స్తైలాక్తాన్ లవణాన్వితాన్ ।
సన్నిధాయ స్నుహీకాండే కోరితే తచ్ఛదాన్వితాన్ ॥ 13.
స్వేదయే త్పుటపాకేన సరసశ్శూలజిత్పరమ్ । 13½.

తా॥ జిల్లేడుచిగుళ్లనుకలితో నూరి అందులో నువ్వులనూనె, సైంధవలవణము చేర్చి దానిని చిగుళ్లతోఁగూడియుండు ఆకుజెముడుకాడలకు పట్టించి పుటపాకము చేసియా రసమును సుఖోష్ణముగ చెవులలో బోసిన శూలలు హరించును.

కఫజకర్ణశూలలకు బీజపూరాదిరసము.

శ్లో॥ రసేన బీజపూరస్య కపిత్థస్య చ పూరయేత్ ॥ 14.
సూక్తేన పూరయిత్వా వా ఫేనేనా ప్యవచూర్ణయేత్ । 14½.

తా॥ మాదీఫలరసమును గాని వెలగపండురసమును గాని చెవిలో పోసిన శూలలు హరించును. లేక కలిని చెవిలో బోసి సముద్రపునురుగు చూర్ణమును వేసిన శూలలు హరించును.

కఫజకర్ణశూలలకు సర్షపాదితైలము.

శ్లో॥ అజావిమూత్రవంశత్వక్సిద్ధం తైలం చ పూరణమ్ ॥ 15.
సిద్ధం వాసార్షపంతైలం హింగుతుంబరునాగరైః । 15½.

తా॥ మేకమూత్రము, గొఱ్ఱెమూత్రము, వెదురుపట్ట వీనిని నువ్వులనూనెలో చేర్చి కాచి యాతైలమును గాని, ఇంగువ, ధనియాలు, సొంటి వీనిని ఆవనూనెలో వైచి కాచి దానినిగాని చెవులయందు బోసిన కర్ణశూలలు హరించును.

రక్తజకర్ణరోగచికిత్స.

శ్లో॥ రక్తజే పిత్తవత్కార్యం సిరాం చాశు విమోక్షయేత్ ॥ 16.

తా॥ రక్తదోషమువలన జనించిన కర్ణరోగమునకు పిత్తజకర్ణశూలలకు చెప్పియుండు చికిత్సలను చేయవలయును. శీఘ్రముగ సిరను వేధించవలయును.

పూయవహ కర్ణరోగచికిత్స.

శ్లో॥ పక్వే పూయవహే కర్ణే ధూమగండూషనావనమ్ ।
యుంజ్యా న్నాడీవిధానం చ దుష్టవ్రణహరం చ యేత్ ॥ 17.

తా॥ పూయవహమను కర్ణరోగము పక్వముగనుండునపుడు ధూమము, గండూషము, నస్యము, నాడీవేధము, దుష్టవ్రణహరములైన చికిత్సలు వీనిని చేయించవలయును.

### పూయస్రావకర్ణరోగచికిత్స.

శ్లో॥ స్రోతః ప్రమృజ్య దగ్ధం తు ద్వా కాలా పిచువర్తిభిః ।
పూరయే ద్ధూపయిత్వాతు మాక్షికేణ ప్రపూరయేత్ ॥ 18.
సురసాదిగణక్వాథఫాణితాక్తాంచ యోజయేత్ ।
పిచువర్తిం సుసూక్ష్మైశ్చ తచ్చూర్ణై రవచూర్ణయేత్ ॥ 19.
శూలక్లేదగురుత్వానాం విధిరేష నివర్తకః । 19½.

తా॥ చీము స్రవించునట్టి కర్ణరోగమునందు కర్ణరంధ్రములను పత్తివత్తిచే తుడిచి సాయం ప్రాతఃకాలములయందు గుగ్గిలమును ధూపమువేసి చెవులలో తేనెను పోయవలయును. పత్తివత్తిని సురసాదిగణ కషాయములో తడిపి దానికి ఖండశర్కరచూర్ణమును పట్టించి ప్రయోగించవలయును. సురసాదిగణ ద్రవ్యములను చక్కగా చూర్ణముచేసి కర్ణరంధ్రములలో వేయవలయును. ఇటుల చేసిన కర్ణములయందలి శూలలు స్రావము గురుత్వము హరించును.

### పూయస్రావమునకు ప్రియంగ్వాదితైలము.

శ్లో॥ ప్రియంగుమధుకాంబష్ఠాధాతక్యుత్పలపర్ణిభిః ॥ 20.
మంజిష్ఠాలోధ్రలాక్షాభిః కపిత్థస్య రసేన చ ।
పచే త్తైలం తదా స్రావం నిగృహ్ణాత్యాశు పూరణాత్ ॥ 21.

తా॥ ప్రేంకణము, యష్టిమధుకము, పాటచెట్టు, ఆరెపువ్వు, నల్లకలువ, ముయ్యాకుపొన్న, నక్కతోకపొన్న, మంజిష్ఠ, లొద్దుగు, లక్క వీనిని సమభాగములుగ గ్రహించి నూరి నువ్వులనూనెలో కలిపి అందులో వెలగరసమును చేర్చి విధిప్రకారము పక్వముచేసి చెవిలో బోసిన చీము స్రవించుట శీఘ్రముగా మానును.

### కర్ణనాదబాధిర్యచికిత్స.

శ్లో॥ నాదబాధిర్యయోః కుర్యా ద్వాతశూలోక్త మౌషధమ్ ।
శ్లేష్మానుబంధే శ్లేష్మాణం ప్రాగ్జయే ద్వమనాదిభిః ॥ 22.

తా॥ కర్ణనాదము బాధిర్యము యీరోగములయందు వాతజకర్ణశూలకు చెప్పియుండు చికిత్సలను చేయవలయును. పైరోగములలో శ్లేష్మము కలిసియుండినచో తొలుత వమనాదికర్మలచే శ్లేష్మమును పోగొట్టి పిదప పైచికిత్సలను చేయవలయును.

### కర్ణనాదహరతైలము.

శ్లో॥ ఏరండశిగ్రువరుణమూలకాత్పత్రజే రసే ।

చతుర్గుణే పచేత్తైలం క్షీరే చాష్టగుణోన్మితే ॥ 23.
యష్ట్యాహ్వక్షీరకాకోళీకల్కయుక్తం నిహంతి తత్ ।
నాదబాధిర్యశూలాని నావనాభ్యంగపూరణైః ॥ 24.

తా॥ ఆముదపుచెట్టు, మునగ, ఉలిమిడి, మాల్లంగివీని యొక్కరసము (4) భాగములు, ఆవుపాలు (8) భాగములు, నువ్వులనూనె (1) భాగము యిట్టుల నీద్రవ్యముల నేకముజేసి యందులో యష్టిమధుకము క్షీరకాకోళి యీరెండు యోషధులను సమభాగములుగ గ్రహించి కల్కముచేసి కలిపి తైలవిధి ప్రకారము పాకము చేయవలయును. పిదప యీతైలముచేన స్యాభ్యంగ కర్ణపూరణములం జేయించిన కర్ణనాదము చెవిటితనము శూలలు హరించును.

## కర్ణనాదమునకు వచాదితైలము.

శ్లో॥ పక్వం ప్రతివిషాహింగుమిసిత్వక్స్వర్జికోషణైః ।
ససూక్తైః పూరణా త్తైలంరుక్స్రావ స్రుతినాదనుత్ ॥ 25.

తా॥ అతివస, ఇంగువ, జటామాంసి, లవంగపట్ట, సర్జక్షారము పిప్పళ్ళు వీనిని సమభాగములుగ గ్రహించి నూరి నువ్వులనూనెలో కలిపి అందులో కలిని పోసి విధి ప్రకారము పక్వము చేయబడిన తైలమును చెవిలోఁబోసిన నొప్పి చీము కారుట చెవియందు ఘోష యివి హరించును.

## కర్ణనాదమునకు సర్షపతైలము.

శ్లో॥ కర్ణనాదే హితం తైలం సర్షపోత్థం చ పూరణే । 25½.

తా॥ ఆవాలనూనెను చెవిలో బోసిన కర్ణనాదరోగము హరించును.

## క్షారతైలము.

శ్లో॥ శుష్కమూలకఖండానాం క్షారో హింగుమహౌషధమ్ ॥ 26.
శతపుష్పావచాకుష్ఠదారుశిగ్రురసాంజనమ్ ।
సౌవర్చలయవక్షారస్వర్జికోద్భిదసైంధవమ్ ॥ 27.
భూర్జగ్రంథిబిడంముస్తామధుసూక్తం చతుర్గుణమ్ ।
మాతులుంగరస స్తద్వత్కదళీ స్వరస శ్చ తైః ॥ 28.
పక్వం తైలం జయత్యాశు సుకృచ్ఛ్రానపి పూరణాత్ ।
కండూం క్లేదం చ బాధిర్యం పూతికర్ణం చ రుక్క్రిమీన్ ॥ 29.
క్షారతైల మిదం శ్రేష్ఠం ముఖదంతామయేషు చ । 29½.

తా॥ ఎండిన ముల్లంగిగడ్డను తునకలు జేసి నిప్పులో కాల్చి యూబూడిద, ఇంగువ, సొంటి, సదాప, అతివస, చెంగల్వకోష్టు, దేవదారు, మునగ, రసాంజనము, సౌవర్చలవణము, యవక్షారము, సర్జక్షారము, సముద్రలవణము, సైంధవలవణము, భుజపత్రి, గ్రంథితగరము, బిడాలవణము, తుంగముస్తలు యివి సమభాగములు, తేనెకలిపిన కలి, మాదీఫలరసము, అరటిగడ్డరసము యివి దినుసుకు (4) భాగములు, నువ్వులనూనె (1) భాగము యిటుల వీనినొకటిగ చేర్చి తైలపాకవిధిగ వండవలయును. ఇది క్షారతైలమనబడును. ముఖరోగమునందును దంతరోగములయందును కడు శ్రేష్ఠంబైనది. దీనిని చెవులలో బోసుకొని దురద, చీముకారుట, చెవిటితనము, పూతికర్ణము, కూ, క్రిములు, దారుణమైన కర్ణరోగములు నివర్తించును.

## కర్ణరోగమునకు రక్తమోక్షణము.

శ్లో॥ అథ సుప్తావివ స్యాతాం కర్ణౌ రక్తం హరే త్తతః ॥ 30.

తా॥ చెవులు శబ్దగ్రహణరహితములుగ నిద్రించునటులనుండును. అట్టిసమయమున రక్తమోక్షణమున చేయించవలయును.

## కర్ణరోగమున వమనము.

శ్లో॥ సశోఫక్లేదయో ర్మంద శ్రుతే ర్వమన మాచరేత్ ॥ 30½.

తా॥ చెవులయందు వాపు స్రావము స్వల్పముగ శబ్దమువినుట యివి కలిగియుండిన వమనము చేయించవలయును.

## వర్జనీయబాధిర్యము.

శ్లో॥ బాధిర్యం వర్జయే ద్బాలవృద్ధయో శ్చిరజం చ యత్ ॥ 31.

తా॥ బాలురకును వృద్ధులకును జనించియుండు చెవిటితనము చిరకాలముగనుండు చెవిటితనము వీనిని చికిత్సయందు వర్జించవలయును.

## ప్రతినాహరోగిచికిత్స.

శ్లో॥ ప్రతినాహే పరిక్లేద్య స్నేహస్వేదై ర్విశోధయేత్ ।
కర్ణశోధనకేనాను కర్ణౌ తైలస్య పూరయేత్ ॥ 32.
ససూక్తసైంధవ మధో ర్మాతులుంగరసస్య వా ।
శోధనా ద్రూక్షతోత్పత్తౌ ఘృతమండస్య పూరణమ్ ॥ 33.

తా॥ ప్రతినాహరోగమునందు కర్ణములకు స్నేహస్వేదములను చేయించి కర్ణశోధన యంత్రముచే కర్ణద్వారములను శుద్ధిచేసి నువ్వులనూనెతో గాని మాదీఫల

రసములో గాని తేనె, సైంధవలవణము, కలి వీనినికలిపి చెవినిండునటుల పోయవల యును. ఇటుల చేయుటచే రూక్షగలిగినచో నేతిమీగడను చెవిలో పోయవలయును.

మలపూర్ణకర్ణాదిచికిత్స.

శ్లో॥ క్రమోఽయం మలపూర్ణేపి కర్ణే కండ్వాం కఫాపహమ్ ।
నస్యాదితద్వచ్ఛోఫేఽపి కటూష్ణై శ్చాత్ర లేపనమ్ ॥ 34.

తా॥ చెవిలో గుబిలినిండియుండినచో ప్రతినాహరోగమునకు చెప్పియుండు చిత్సలును చెవులలో దురదకలిగి యుండినచో కఫహరచికిత్సలును వాపుకలిగి యుండినచో తొలుత కఫహరచికిత్సలును పిదప కారముగ ఉష్ణముగనుండు ద్రవ్య ములచే ప్రలేపనము చేయవలయును.

పూతికర్ణక్రిమికర్ణకర్ణవిద్రధిచికిత్స.

శ్లో॥ కర్ణస్రావోదితం కుర్యా త్పూతిక్రిమిణకర్ణయోః ।
పూరణం కటుతైలేన విశేషాత్క్రిమికర్ణకే ॥ 35.
వమిపూర్వాహితా కర్ణవిద్రధౌ విద్రధిక్రియా । 35½.

తా॥ పూతికర్ణము క్రిమికర్ణము వీనికి కర్ణస్రావరోగమునకు చెప్పియుండు చికిత్సలను చేయవలయును. క్రిమికర్ణరోగమునందు చెవులలో విశేషముగ కటు తైలమును పోయవలయును. కర్ణవిద్రధిరోగికి తొలుత వమనమునకిప్పించి పిదప విద్రధిరోగమునకు చెప్పియుండు చికిత్సలను చేయవలయును.

క్షతవిద్రధిచికిత్స.

శ్లో॥ పిత్తోత్థకర్ణశూలోక్తం కర్తవ్యం క్షతవిద్రధౌ ॥ 36.

తా॥ క్షతవిద్రధిరోగమునకు పిత్తజకర్ణశూలకు చెప్పియుండు చికిత్సలను చేయవలయును.

కర్ణార్శశ్చికిత్స.

శ్లో॥ అర్శోర్బుదేషు నాసావత్

తా॥ కర్ణార్శస్సు కర్ణార్బుదము యీరోగములకు నాసికారోగమునకు చెప్పి యుండు చికిత్సలను చేయవలయును.

కర్ణవిదారికాచికిత్స.

శ్లో॥ ఆమా కర్ణవిదారికా ।
కర్ణవిద్రధి వత్సాధ్యా యథా దోషోదయేన చ ॥ 37.

తా॥ కర్ణవిదారికయనురోగము పండకయుండునపుడు కర్ణవిద్రధికి జెప్పియుండు చికిత్సలను దోషప్రకోపానుగుణముగ చేయించవలయును.

### పాళీశోషచికిత్స.

శ్లో॥ పాళీశోషే ఽనిలశ్రోత్రశూలవ న్నస్య లేపనమ్ ।
స్వేదం చ కుర్యాత్స్విన్నాం చ పాళీ ముద్వర్తయే త్తిలైః॥ 38.
ప్రియాళ * బీజయష్ట్యాహ్వహయగంధాయవాన్వితైః ।
తతః పుష్టికరై స్స్నేహై రభ్యంగం నిత్యమాచరేత్ ॥ 39.

తా॥ పాళీశోష రోగమునకు వాతజకర్ణశూలలకు జెప్పియుండునటుల నస్య లేప స్వేదకర్మలను జేయించి నువ్వులు, మొరళిపప్పు, యష్టిమధుకము, పెన్నేరుగడ్డ, యవలు వీనిని నూరి నలుగు పెట్టి పిదప పుష్టికరములగు స్నేహములచే ప్రతినిత్య మభ్యంజనము చేయించవలయును.

### కర్ణశోషమునకు పుష్టికరతైలము.

శ్లో॥ శతావరీవాజిగంధాపయస్యై రండజీవకైః ।
తైలం విపక్వం సక్షీరం పాళీనాం పుష్టికృత్పరమ్ ॥ 40.

తా॥ పిల్లిపీచర, పెన్నేరుగడ్డ, మనుబాల, ఆముదపువిత్తులు, జీవకము వీనిని సమభాగములుగ గ్రహించి నూరి నువ్వులనూనెలో కలిపి నూనెకు నాలుగింతలావు పాలను చేర్చి తైలపాకవిధిగ పక్వము చేయవలయును. ఈతైలము కర్ణపాళులకు విశేషపుష్టిని కలుగజేయును.

### కర్ణపాళీవృద్ధికరతైలము.

శ్లో॥ కల్కేన జీవనీయేన తైలం పయసి సాధితమ్ ।
అనూపమాంసక్వాథే చ పాళీపోషణవర్ధనమ్ ॥ 41.

తా॥ అనూపదేశజంతు మాంసకషాయములో జీవనీయద్రవ్యకల్కమును జేర్చి నువ్వులనూనె నూనెకు నాలుగింతలావుపాలు కలిపి విధిప్రకారము పక్వముచేసిన యాతైలము కర్ణపాళులకు పుష్టిని కలుగజేయుటయే గాక వృద్ధిని జేయును.

### క్షీణకర్ణపాళీచ్ఛేదము.

శ్లో॥ పాళీం ఛిత్వా తిసంక్షీణాం శేషాం సంధాయ పోషయేత్ । 41½.

తా॥ మిక్కుటముగ క్షయించియుండు కర్ణపాళిని ఛేదించి క్షయించకుండు పాళి నొకటిగ చేర్చి వృద్ధిచేయవలెను.

---

* మజ్జా.

యాప్యకర్ణరోగములు.

శ్లో॥ యాప్యైవం తంత్రికాఖ్యాపి పరిపోటేఽప్యయం విధిః ॥ 42.

తా॥ తంత్రిక, పరిపోటము లీకర్ణరోగములు యాప్యంబులు.

కర్ణోత్పాతచికిత్స.

శ్లో॥ ఉత్పాతే శీతలై ర్లేపో జలౌకోహృతశోణితే । 42½.

తా॥ కర్ణోత్పాతరోగమున జలగలచే రక్తమోక్షణము చేసి శీతద్రవ్యములచే లేపనము చేయవలయును.

ఉత్పాతకర్ణరోగమునకు జంబ్వాదితైలము.

శ్లో॥ జంబ్వామ్రపల్లవబలాయష్టీరోధ్రతిలోత్పలైః ॥ 43.

సధాన్యామ్లై స్సమంజిష్ఠై స్సకదంబై స్ససారిబైః ।

సిద్ధ మభ్యంజనం తైలం విసర్పోక్తఘృతాని చ ॥ 44.

తా॥ ఉత్పాతమను కర్ణరోగమునకు నేరేడుచిగుళ్ళు, మామిడిచిగుళ్ళు, ముత్తవపులగము, యష్టిమధుకము, లొద్దుగు, నువ్వులు, నల్లకలువ, పులికడుగు, మంజిష్ఠ, కడిమి, సుగంధిపాల వీనిని సమభాగములుగ గ్రహించి నువ్వులనూనెలో కలిపి విధి ప్రకారము పక్వము చేయబడిన తైలముతో నభ్యంజనమును విసర్పరోగమున జెప్పి యుండు ఘృతపానమును చేయించవలయును.

ఉన్మంథరోగచికిత్స.

శ్లో॥ ఉన్మంథే ఽభ్యంజనం తైలం గోధాకర్కటవసాన్వితమ్ ।

తాలపత్రాశ్వగంధార్కవాకుచీతిలసైంధవైః ॥ 45.

సురసాలాంగలీభ్యాం చ సిద్ధం తీక్ష్ణం చ నావనమ్ । 45½.

తా॥ ఎలుకచెవియాకు లేక తాటియాకులు, పెన్నేరుగడ్డ, జిల్లేడు, కాలుగెచ్చ నువ్వులు, సైంధవలవణము వీనిని సమభాగములుగ గ్రహించి నూరి నువ్వులనూనెలో కలిపి ఉడుము, యండ్రకాయ వీనికొవ్వులనుచేర్చి పక్వముచేసి ఉన్మంథరోగికి అభ్యంజనము చేయించవలయును. మఱియు తులసి, చన్నచల్లగడ్డ వీనిని నువ్వుల మానెలో వైచి కాచి యాతైలముచే తీక్ష్ణనస్యమును చేయించవలయును.

దుర్వ్యధకర్ణరోగచికిత్స.

శ్లో॥ దుర్వ్యధే ఽశ్మంతజంబ్వామ్రపత్రక్వాథేన సేచితమ్ ॥ 46.

తైలేన పాలీం స్వభ్యక్తాం సుశ్లక్ష్ణై రవచూర్ణయేత్ ।

చూర్ణై ర్మధూకమంజిష్ఠాప్రపుండ్రాహ్వనిశోద్భవైః ॥ 47.

లాక్షావిడంగసిద్ధం చ తైల మభ్యంజనే హితమ్ । 47½.

తా॥ కొండపిండి, నేరేడు, మామిడి వీనియాకుల కషాయములతో కర్ణపాళికి సేచనమును, నువ్వులనూనెచే నభ్యంజనమును చేయించి యష్టిమధుకము, మంజిష్ఠ, ప్రపౌండరీకము, పసుపు వీనిచూర్ణమును పైకి పట్టించవలయును. లక్క, వాయు విడంగములు వీనితో కాచబడిన తైలముచే నభ్యంజనము చేయించవలయును.

పరిలేహికకర్ణరోగచికిత్స.

శ్లో॥ స్విన్నాం గోమయజైః పిండై ర్బహుశః పరిలేహికామ్ ॥ 48.

విడంగసారై రాలింపే దురభ్రీమూత్రకల్కితైః ।

కౌటజేంగుదకారంజబీజశమ్యాకవల్కలైః ॥ 49.

అథ వా ఽభ్యంజనే తైలం ర్వా కటుతైలం విపాచయేత్ ।

ననింబపత్రమరిచమనశ్లైః శ్లేహికావ్రణే ॥ 50.

తా॥ పరిలేహికయను కర్ణరోగమునకు ఆవుపేడయుంటలచే పలుమారు స్వేద కర్మలనుజేయించి ఆడుగొఱ్ఱెమూత్రముతో వాయువిడంగములను నూరి లేపనము చేయవలయును. లేక కొడిసెవిత్తులు, గారెవిత్తులు, కానుగవిత్తులు, రేలబెరడు వీనిని ఆడుగొఱ్ఱెమూత్రముతో నూరి లేపనము చేయవలయును. లేక పైకొడిసెవిత్తులు మొదలగు వానితోడను వేపాకు, మిరియాలు, ప్రియంగపండు వీనితోడను తైలమును పక్వముచేసి యాకటుతైలముచే పరిలేహిక వ్రణమునకు లేపనము చేయించవలయును.

సద్యశ్ఛిన్నకర్ణచికిత్స.

శ్లో॥ ఛిన్నం తు కర్ణం శుద్ధస్య బంధమాలోచ్య యౌగికమ్ ।

శుద్ధాస్రంలాంగయేల్లగ్నే సద్యశ్ఛిన్నే విశోధనమ్ ॥ 51.

తా॥ దెబ్బలు మొదలగువానిచే కర్ణపాళి ఛేదింపబడినచో రక్తమును బైలువెడల నియ్యక చక్కగవర్యాలోచించి యౌగికబంధమును కట్టును కట్టి విరేచనాది శోధన కర్మలను చేయించవలయును.

కర్ణరోగశస్త్రచికిత్స.

శ్లో॥ అథ గ్రథిత్వా కేశాంతం కృత్వా చ్ఛేదనలేఖనమ్ ।

నివేశ్య సంధిం సుషమం న నిమ్నం న సమున్నతమ్ ॥ 52.

అభ్యజ్య మధుసర్పిర్భ్యాం పిచుప్లోతావకుంఠితమ్ ।

సూత్రే ణాగాఢశిథిలం బధ్వా చూర్ణై రవాకిరన్ ॥ 53.
శోణితస్థాపనై ర్వ్రిణ్య మాచారం చా దిశే త్తతః ।
సప్తాహాదామతై లా క్తం శనై రపన యే త్పిచుమ్ ॥ 54.
సురూఢం జాతరోమాణం శ్లిష్టసంధిసమస్థిరమ్ ।
సువర్ణాణం సురాగం చ శనైః కర్ణం వివర్ధయేత్ ॥ 55.

తా॥ తలవెంట్రుకల నొకటిగచేర్చికట్టి చెవులను వేధించి దోషమును వెలిపఱచి మరల చెవిని హెచ్చుతక్కువ లేక సమముగచేర్చి తేనె నెయ్యి వీనిని బూసి ఖండ వస్త్రము నుజుట్టి నూలుతో మిగులగట్టిగ మిగుల వదులుగలేక కట్టుకట్టవలయును. వ్రణ మును శమింపజేయునట్టి యష్టిమధుకగైరికాచూర్ణములను బూసి వ్రణములయందు హితమైన అన్నపానాదుల నిప్పించవలయును. (7) దినములకుపైన పైవస్త్రఖండమునకు నువ్వులనూనెనుబూసి మెల్లమెల్లగ తీసివేయవలయును. చెవులయందు వ్రణము శమించి వెంట్రుకలు మొలిచి సంధిసరిగాచేరి గెట్టిగనై శరీరముతో తుల్యమైనవర్ణము గలిగి యుండిన పిదప మెల్లమెల్లగ యాకర్ణమును వృద్ధిజేయవలయును.

కర్ణవర్ధనతైలము.

శ్లో॥ జలశూక స్స్వయంగుప్తారజన్యౌ బృహతీద్వయమ్ ।
అశ్వగంధాబలాహ స్తిపిప్పలీగౌరసర్షపాః ॥ 56.
మూలం కోశాతకా * శ్వఘ్నరూషికాస ప్తపర్ణజమ్ ।
చుచుందరీకాలమృతాగృహం మధుకరీకృతమ్ ॥ 57.
జంతూకాజలజన్మా చ తథా శాబరకందకమ్ ।
ఏభిః కల్కైః ఖరం పక్వం సతైలం మాహిషంఘృతమ్ ॥ 58.
హ స్త్యశ్వమూత్రేణ పర మభ్యంగా త్కర్ణవర్ధనమ్ । 58½.

తా॥ నాచు, (అనగాపాచి) దూలగొండి, పసుపు, మ్రానిపసుపు, చిన్నములక, పెద్దములక, పెన్నేరుగడ్డ, ముత్తవపులగము, ఏనుగుపిప్పళ్ళు, తెల్లావాలు, బీర, గన్నేరు, జిల్లేడు, ఏడాకులపొన్న వీనివేళ్లు యుక్తకాలములో స్వయముగమృతి జెందిన చుంచెలుక తుమ్మెదలచే కట్టబడినమట్టిగూడు జంతూకా (అనగా లక్క) జల గలు, వెల్లుల్లిగెడ్డలు వీనిని సమభాగములుగ గ్రహించి నూరి బర్రెనేతిలో కలిపి అందులో యేనుగమూత్రము గుఱ్ఱపుమూత్రము నువ్వులనూనె వీనిని కలిపి ఘృతపాక విధిగ పక్వముచేసి ఖరపాకముగ దించుకొని యభ్యంజనము చేసిన చెవులు వృద్ధిజెందును.

---

* శ్వాథ.

నాసికాచ్ఛేదచికిత్స.

శ్లో॥ అథ కుర్యాద్వయస్థస్య చ్ఛిన్నాం శుద్ధస్య నాసికామ్ ॥ 59.
ఛిద్యాన్నాసా సమం పత్త్రం తత్తుల్యం చ కపోలతః ।
త్వఙ్మాంసం నాసికాసన్నే రక్షంస్తత్తనుతాం నయేత్ ॥ 60.
సీవ్యేద్గండం తతస్సూచ్యా సేవిన్యా పిచుయుక్తయా ।
నాసాచ్ఛేదే చ లిఖితే పరివర్త్యోపరిత్వచమ్ ॥ 61.
కపోలబంధం సందధ్యాత్సీవ్యేన్నాసాం చ యత్నతః ।
నాడీభ్యాముత్క్షిపేదంతస్సుఖోచ్ఛ్వాసప్రవృత్తయే ॥ 62.
అమత్తైలేన సిక్త్వా తు పతంగమధుకాంజనైః ।
శోణితస్థాపనైశ్చాన్యైస్సుశ్లక్ష్ణైరవచూర్ణయేత్ ॥ 63.
తతో మధుఘృతాభ్యక్తం బధ్వాచారిక మాదిశేత్ ।
జ్ఞాత్వావస్థాంతరం కుర్యాత్సద్యోవ్రణవిధింతతః ॥ 64.
ఛింద్యాద్రూఢేఽధికం మాంసం నాసోపాంతే చ చర్మవత్ ।
సీవ్యేత్తతశ్చ శ్లక్ష్ణం హీనం సంవర్ధయేత్పునః ॥ 65.

తా॥ యౌవనవయస్సుకలవాఁడునుశుద్ధశరీరముకలవాఁడునైనమనుజునికిముక్కు తెగిపోయినచో ముక్కుకు సమముగనేదైనయొక పత్త్రమునుఛేదించి యాపత్త్రమునకు సమముగ చెక్కిళ్ళలో ముక్కునకు సమీపప్రదేశమునందుండు చర్మమాంసముల కపాయము కలుగనియ్యక ఛేదించి యచట యాపత్త్రమునునిచి పిచువుతోగూడి యుండు సేవనియనునూదిచే చెక్కిళ్ళను కుట్టవలయును. పిదప తెగిపోయిన ముక్కును వంకరలేక కోసి దానిపై చెక్కిళ్ళలోనుంచి యెత్తిన చర్మమునునిచి మిగుల ప్రయత్నముతో కుట్టవలయును. పిదప శ్వాసము బైలువెడలుటకై కుట్టిన చర్మమునకు లోప్రదేశమున సన్నగనుండు వెదురు బద్దలనునిచి కొంచెము పైకెత్తవలయును. పిదప పచ్చి విగనుండు నువ్వులనూనెను పైచర్మమునకు చరిమి రక్తచందనము, యష్టిమధుకము, సౌవీరాంజనము, వీనిచూర్ణముచేతను రక్తమును నిలుపునట్టి సూత్రస్థానమునందు సిరావ్యధవిధ్యధ్యాయములో చెప్పియుండు ద్రవ్యముల చూర్ణములచేతను అవచూర్ణమును ప్రయోగించి తేనె అవునెయ్యి వీనినేకముచేసి పూసి వస్త్రఖండముచేకట్టి స్నేహవిధ్యధ్యాయములో చెప్పియుండు ఆహారాదులను యిప్పించవలయును. అవస్థా విశేషమును తెలిసికొని సద్యోవ్రణప్రతిషేధమునకు జెప్పియుండు చికిత్సలను చేయవల

యును. వ్రణముశమించిన పిదప నాసికాసమీపమునందు స్వభావమునకంటె అధిక ముగ వృద్ధిజెందియుండు చర్మమాంసములను ఛేదించి మరల కుట్టవలయును. చర్మమాంసములు వృద్ధిజెందక తగ్గియుండినచో తైలాదులచే దానిని వృద్ధిపఱచవలయును.

## సద్యశ్ఛిన్ననాసికాచికిత్స.

శ్లో॥ నివేశితే యథా న్యాసం సద్యశ్ఛేదేఽప్యయం విధిః। 65½.

తా॥ నాసిక ఛేదింపబడినచో యానాసికను ముందువలె స్వస్థానమునందునిచి పైచెప్పిన ప్రకారము చికిత్సలను చేయువలయును.

## ఛిన్నోష్ఠచికిత్స.

శ్లో॥ నాడీయోగాద్వినౌష్ఠస్య నాసాసంధానవద్విధిః॥ 66.

తా॥ పెదవులు ఛేదింపఁబడినచో నాడియోగముతప్ప తదితరములగు చికిత్సలను నాసికాచ్ఛేదనమునకు చెప్పియుండునటుల చేయవలయును.

అష్టాదశాధ్యాయము - ముగిసెను.

శ్రీ ర స్తు.

# ఏకోనవింశాధ్యాయము.

కర్ణరోగప్రతిషేధాధ్యాయనిరూపణానంతరము ప్రతిజ్ఞానుసారముగ నాసారోగవిజ్ఞానీయాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## నాసారోగవిజ్ఞానీయాధ్యాయప్రారంభము.

సూ॥ అథాతో నాసారోగవిజ్ఞానీయం వ్యాఖ్యాస్యామః ।
ఇతి హ స్మాహురాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ కర్ణరోగ ప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము నాసికయందు జనించు రోగములను తెలియఁబడునట్టి నాసారోగవిజ్ఞానీయమను నీయధ్యాయమును వివరించెదము.

## పీనసరోగోత్పత్తి.

శ్లో॥ అవశ్యాయానిలరజోభాష్యాతిస్వప్నజాగరైః ।
నీచాత్యుచ్చోపధానేన పీతేనాన్యేన వారిణా ॥ 1.
అత్యంబుపానరమణఛర్దిబాష్పగ్రహాదిభిః ।
క్రుద్ధా వాతోల్బణాదోషాః నాసాయాం స్త్యానతాం గతాః॥
జనయంతి ప్రతిశ్యాయం వర్ధమానం క్షయప్రదమ్ । 2½.

తా॥ మంచు గాలి దుమ్ము వీనిలోతిరుగులాడుటవలనను అధికముగమాటలాడుటవలనను విశేషముగ నిద్రించుటవలనను రాత్రులయందు నిద్రించకుండుటవలనను మిక్కిలి యెత్తులేనిదియు లేక కడుయెత్తుగనుండునదియునైన తలగడమీదశిరము నుంచుకొనుటవలనను అన్యదేశజలమును పానముచేయుటవలనను ఉదకమునధికముగ త్రాగుటవలనను మిక్కుటముగ స్త్రీసంభోగము చేయుటవలనను వమన దుఃఖముల నణచికొనుటవలనను త్రిదోషములు ప్రకోపించి వాతాధిక్యముతోగూడి ముక్కునందు జేరి గట్టిగనై పీనసరోగమును కలుగజేయును. దీనికి చికిత్సించక నుపేక్షించిన క్షయరోగముపుట్టును.

### వాతజపీనసరోగలక్షణము.

శ్లో॥ తత్ర వాతాత్ప్రతిశ్యాయే ముఖశోషోభృశం క్షువః ॥ 3.
ఘ్రాణోపరోధనిస్తోదదంతశంఖశిరోవ్యథాః ।
కీటకా ఇవ సర్పంతి మన్యతే పరితో భ్రువౌ ॥ 4.
స్వరసాదశ్చిరాత్పాక శ్శిశిరాచ్ఛకఫస్రుతిః । 4½.

తా॥ వాతమువలన జనించిన పీనసరోగమునందు నోరుయెండుట మిక్కిలిగ తుమ్ములుగలుగుట ముక్కుడచికొనుట ముక్కులోపోట్లు కలుగుట దంతములు కణతలు శిరము వీనియందు నొప్పికలుగుట కనుబొమలకు నలుప్రక్కల క్రిములు సంచరించు నటులుండుట స్వరహానికలుగుట చల్లగ స్వచ్ఛముగనుండు కఫము విడలుట చిరకాలము మీద పాకమును జెందుట యివి కలిగియుండును.

### పిత్తజపీనసరోగలక్షణము.

శ్లో॥ పిత్తా త్తృష్ణాజ్వర ఘ్రాణపిటకాసంభవ భ్రమాః ॥ 5.
నాసాగ్రపాకో రూక్షోష్ణస్తామ్ర పీతకఫస్రుతిః । 5½.

తా॥ పిత్తమువలన జనించిన పీనసరోగమున దప్పి జ్వరము ముక్కునందు పిటకలు భ్రమ ముక్కుకొనయందు వ్రణము జనించును. మఱియు యెఱ్ఱగ పసుపుగ ఉష్ణముగ రూక్షగనుండు కఫము విడలును.

### కఫజపీనసరోగలక్షణము.

శ్లో॥ కఫా త్కాసోఽరుచిశ్వాసో వమథు ర్గాత్రగౌరవమ్ ॥ 6.
మాధుర్యం వదనేకండూ స్నిగ్ధశుక్లఘనాస్రుతిః । 6½.

తా॥ కఫమువలన జనించిన పీనసరోగమున కాసము అరుచి శ్వాసము వాంతి శరీరగురుత్వము నోటియందు మాధుర్యము శరీరమునందు దురద తెల్లగ గట్టిగ స్నిగ్ధముగనుండు కఫము విడలుట యీలక్షణములు కలిగియుండును.

### సన్నిపాతజపీనసలక్షణము.

శ్లో॥ సర్వజోలక్షణైస్సర్వై రకస్మాద్వృద్ధిశాంతిమాన్ ॥ 7.

తా॥ త్రిదోషమువలన జనించిన పీనసరోగమునందు పైవాతాది పీనసరోగ లక్షణములు కలిగియుండును. అవిఅకారణముగనే వృద్ధిజెంది మరల శమించును.

### రక్తజపీనసలక్షణము.

శ్లో॥ దుష్టం నాసాసిరాః ప్రాప్య ప్రతిశ్యాయం కరోత్యసృక్ ।

ఉరసస్సుప్తతా తామ్రనేత్రత్వం శ్వాసపూతితా ॥ 8.
కండూః శ్రోత్రాక్షినాసాసుపిత్తోక్తంచాత్రలక్షణమ్ । 8½.

తా॥ రక్తము దుష్టమై నాసికయందలి సిరలనుజేరి పీనసరోగమును కలుగజేయును. దీనియందు రొమ్మునొప్పి నేత్రములయం దెఱుపువర్ణము దుర్గంధయుక్తమైన శ్వాసము, చెవులు, నేత్రములు, ముక్కు, వీనియందు దురద పిత్తజపీనసమునకు చెప్పియుండు లక్షణములు కలిగియుండును.

## దుష్టపీనసరోగలక్షణము.

శ్లో॥ సర్వఏవ ప్రతిశ్యాయాదుష్టతాం యాంత్యుపేక్షితాః ॥ 9.
యథోక్తోపద్రవాధిక్యాత్ససర్వేంద్రియతాపనః ।
సాగ్నిసాదజ్వరశ్వాసకాసోరఃపార్శ్వవేదనః ॥ 10.
కుప్యత్యకస్మాద్బహుశో ముఖదౌర్గంధ్యశోఫకృత్ ।
నాసికాక్లేదసంశోషశుద్ధిరోధకరో ముహుః ॥ 11.
పూయోపమాసితారక్తగ్రథితాశ్లేష్మసంస్రుతిః ।
మూర్ఛంతి చాత్ర క్రిమయో దీర్ఘస్నిగ్ధసితాణవః ॥ 12.

తా॥ పైనచెప్పినపీనసరోగములకు చికిత్సించక యుపేక్షించిన యవి దుష్టంబులగును. అపుడధికోపద్రవములు చక్షురాదీంద్రియములయందు విశేషతాపము, అగ్నిమాంద్యము, జ్వరము, శ్వాసము, కాసము, రొమ్మునొప్పి, పక్కశూలలు కలుగును. ఇదిదుష్టపీనసమనబడును. ఆకారణముగనే పలుమారు వృద్ధిజెందును. మఱియు దీనిలో నోటియందు దౌర్గంధ్యము వాపుకలుగును. ముక్కులయందు చీమిడికారును నానిక యెండును నాసికాద్వారము లడచికొనును. చీమువలె తెలుపువర్ణముగలదిగ రక్తముతో గూడినదిగనుండు శ్లేష్మస్రావము కలుగును. నిడుపుగ నున్నగ తెల్లగ అణువులైనుండునవిగయుండు క్రిములు విశేషముగజనించును.

## పక్వపీనసరోగలక్షణము.

శ్లో॥ పక్వలింగాని తేష్వంగలాఘవం క్షవథోర్శమః ।
శ్లేష్మాసచిక్కణః పీతో జ్ఞానం చ రసగంధయోః ॥ 13.

తా॥ శరీరము లఘువుగనుండుట, కాసము శమించి యుండుట, పసుపువర్ణముగ గట్టిగనుండు శ్లేష్మము వెడలుట, రసగంధజ్ఞానము గలుగుట ఈ లక్షణములు పక్వముజెందిన పీనసరోగమునందు కలిగియుండును.

## భ్రుశంక్షువరోగలక్షణము.

శ్లో॥ తీక్ష్ణఘ్రాణోపయోగార్కరశ్మిసూత్రతృణాదిభిః ।
వాతకోపిభి రన్యైర్వానాసికాతరుణాస్థిని ॥ 14.
విఘట్టితే ఽనిలః క్రుద్ధో రుద్ధశ్శృంగాటకం వ్రజేత్ ।
నివృత్తః కురుతే త్వర్థం క్షువథుం సభ్రుశం క్షువః ॥ 15.

తా॥ కారముగనుండు మిరియాలు మొదలగువాటి యాఘ్రాణము సూర్య రశ్మి నూలు తృణము మొదలగునవి, వాతప్రకోపకరములైన వస్తువులు వీనిసంబంధము నాసికయందలి తరుణాస్థికి కలిగినచో వాతముప్రకోపమును జెంది అడ్డగింపబడి శృంగాటకాస్థిని చేరును. అది మరలి వచ్చునపుడు మిక్కుటముగ తుమ్ములను కలుగజేయును. ఇది భ్రుశంక్షువ మనబడును.

## నాసికాశోషరోగలక్షణము.

శ్లో॥ శోషయన్నాసికాస్రోతః కఫం చ కురుతే ఽనిలః ।
శూకపూర్ణాభనాసాత్వం కృచ్ఛ్రాదుచ్ఛ్వసనం తతః ॥ 16.
స్మృతో ఽసౌ నాసికాశోషో

తా॥ వాతముప్రకోపించి నాసికాద్వారమును కఫమును శోషింపజేసును. దానివలన నాసికమునందు ముండ్లుండునటులుండును. కడుకష్టముమీద శ్వాసము విడలును. ఇది నాసికాశోషమని చెప్పబడును.

## నాసానాహరోగలక్షణము.

శ్లో॥ నాసానాహేతుజాయతే । 16½.
నద్ధత్వ మివ నాసాయా శ్లేష్మరుద్ధేన వాయునా ॥ 17.
నిశ్వాసోచ్ఛ్వాసనంరోధాత్స్రోతసీసంవృతే ఇవ ।

తా॥ నాసానాహ రోగముజనించియుండిన యెడల ముక్కు కట్టబడినట్లుం డును. కఫముతోవ్యాప్తంబైన వాతముచే నిశ్వాసోచ్ఛ్వాసములు నడ్డగింపబడుట వలన నాసికాద్వారములు మూయబడినట్లుండును.

## ఘ్రాణపాకరోగలక్షణము.

శ్లో॥ పచేన్నాసాపుటే పిత్తం త్వఙ్మాంసం దాహశూలవత్ ॥ 18.
సఘ్రాణపాకః

తా॥ పిత్తము నాసికాద్వారమునందలి చర్మమాంసములను పాకముజేసును. దానివలన నాసికమునందుమంట శూలలుకలుగును. ఇది ఘ్రాణపాకమనఁబడును.

ఘ్రాణస్రావరోగలక్షణము.

శ్లో॥ స్రావస్తు తత్సంజ్ఞ శ్లేష్మసంభవః।
ఆచ్ఛో జలోపమోజస్రం విశేషా న్నిశి జాయతే ॥ 19.

తా॥ ముక్కులో శ్లేష్మమువలన స్వచ్ఛముగ ఉదకముతో తుల్యముగనుండు స్రావము నెల్లపుడు కలుగును. ఇది విశేషముగ రాత్రులయందు కలుగును. దీనికి ఘ్రాణస్రావమను పేరుగలదు.

ప్రవృద్ధపీనసలక్షణము.

శ్లో॥ కఫః ప్రవృద్ధో నాసాయాం రుధ్వా స్రోతాం స్యపీనసమ్ ।
కుర్యాత్సఘుర్ఘురంశ్వాసం పీనసాధికవేదనమ్ ॥ 20.
అనేరివ స్రవత్యస్య ప్రక్లిన్నా తేన నాసికా ।
అజస్రం పిచ్ఛిలం పీతం పక్వం సింఘాణకం ఘనమ్ ॥ 21.

తా॥ కఫము నాసికమునందు వృద్ధిజెంది స్రోతస్సులనడ్డగించి పీనసరోగమున కంటె యధికయుపద్రవము గలదియు ఘుర్ఘురుశబ్దముతో గూడినదియునగు శ్వాసమును కలుగజేయును. మేకముక్కులో కారుచుండునట్లు చీమిడి జిగటగ పసుపువర్ణముగ పక్వముగ గట్టిగ నెల్లపుడు కారుచుండును.

దీప్తిరోగలక్షణము.

శ్లో॥ రక్తేన నాసాదగ్ధేన బాహ్యాంతస్పర్శనాసహా ।
భవేద్ధూమోపమోచ్ఛ్వాసా దీప్తి ర్దహతీవ చ ॥ 22.

తా॥ దుష్టరక్తముచే నాసికము బాహ్యాభ్యంతరముల స్పర్శను సహించలేని దిగ పొగవలెనుండు శ్వాసముతోగూడినదిగయుండును. దీనికి దీప్తియని పేరుగలదు.

పూతినాసరోగలక్షణము.

శ్లో॥ తాలుమూలే మలై ర్దుష్టై ర్మారుతో ముఖనాసికాత్ ।
శ్లేష్మాచపూతిర్నిర్గచ్ఛేత్పూతినాసం వదంతి తమ్ ॥ 23.

తా॥ తాలు (లోదౌడ) మూలప్రదేశమునందు దుష్టంబులైయుండు వాతాది దోషములచే నోటివలన దుర్గంధయుక్తమైన కఫము నాసికాద్వారమున దుర్గంధయుక్తమైన వాతము విడలును. దీనిని పూతినాసరోగమనియెదరు.

## పూయరక్తరోగలక్షణము.

శ్లో॥ నిచయా దభిఘాతా ద్వా పూయా సృఙ్నాసికా స్రవేత్ ।
తత్పూయరక్తమాఖ్యాతం శిరోదాహరుజాకరమ్॥ 24.

తా॥ సన్నిపాతమువలన గాని అభిఘాతమువలనగాని చీముతోఁగూడియుండు రక్తము నాసికయందుండి స్రవించును. ఇది పూయరక్తరోగమని చెప్పబడును. ఈరోగమువలన శిరమునందు నొప్పి మంటకలుగును.

## పుటకరోగలక్షణము.

శ్లో॥ పిత్తశ్లేష్మావరుద్ధోఽన్తర్నాసాయాం శోషయేన్మరుత్ ।
కఫం సశుష్కపుటతాం ప్రాప్నోతి పుటకం తు తత్ ॥ 25.

తా॥ వాతము పిత్తశ్లేష్మములచే నడ్డగింపబడి నాసికలోభాగమునందలి కఫమును శోషింపజేయును. యాకఫమురొండి యుంటగనగును. దీనిని పుటకమనియెదరు.

## నాసికార్శాదిలక్షణము.

శ్లో॥ అర్శోర్బుదాని విభజే ద్దోషలింగై ర్యథాయథమ్ ।
సర్వేషు కృచ్ఛ్రాచ్ఛ్వసనం పీనసః ప్రతతం క్షువః ॥ 26.
సానునాసికవాదిత్వం పూతినాస శ్శిరోవ్యథా ॥ 26½.

తా॥ నాసికార్శస్సులను నాసికార్బుదములను వాతాదిదోష లక్షణంబులచే వాటివాటి భేదములను తెలిసికొనవలయును. నాసికార్శ నాసికార్బుద రోగముల యందు కడుకష్టను మీఁద శ్వాసమువెడలును పీనసము యెల్లపుడు కాసము ముక్కుతో మాటలాడుట నాసికయందు దుర్గంధము తలనొప్పి యివి కలిగియుండును.

## యాప్యపీనసము.

శ్లో॥ అష్టాదశానా మిత్యేషాం యాపయే ద్దుష్టపీనసమ్ ॥ 27.

తా॥ పైచెప్పిన (18) పీనసరోగములలో దుష్టపీనసమను రోగ మసాధ్యంబగుటవలన యాప్యంబుగనుండును.

## ఏకోనవింశాధ్యాయము - ముగిసెను.

శ్రీ ర స్తు.

# వింశాధ్యాయము.

నాసారోగ విజ్ఞానీయాధ్యాయ నిరూపణానంతరము తచ్చికిత్సలను తెలియపఱచుటకై నాసారోగ ప్రతిషేధాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## నాసారోగప్రతిషేధాధ్యాయప్రారంభము.

సూ॥ అథాతో నాసారోగప్రతిషేధం వ్యాఖ్యాస్యామః ।
ఇతి హ స్మాహ రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ నాసారోగవిజ్ఞానీయాధ్యాయ నిరూపణానంతరము నాసికాద్వారము లందు జనించెడి పీనసాది రోగచికిత్సలను తెలియపఱచునట్టి నాసికారోగ ప్రతిషేధమను నీయధ్యాయమును వివరించెదము.

## పీనసరోగసామాన్యచికిత్స.

శ్లో॥ సర్వేషు పీనసే ష్వాదౌ నివాతాగారగో భవేత్ ।
స్నేహనస్వేదవమన ధూమగండూషధారణమ్ ॥ 1.
వాసో గురూష్ణం శిరస స్సఘనం పరివేష్టనమ్ ।
లఘ్వమ్లలవణం స్నిగ్ధ ముష్ణం భోజనమద్రవమ్ ॥ 2.
ధన్వమాంసగుడక్షీరచణకత్రికటూత్కటమ్ ।
యవగోధూమభూయిష్ఠం దధిదాడిమసాధితమ్ ॥ 3.
బాలమూలకజో యూషః కుళుత్థోత్థ శ్చ పూజితః ।
కవోష్ణం దశమూలాంబు జీర్ణాం వా వారుణీం పిబేత్ ॥ 4.
జిఘ్రే చ్చోరకతర్కారీ వచాజాజ్యుపకుంచికాః ।

తా॥ పీనసరోగములన్నిటియందును తొలుత రోగిని గాలిలేని గృహములో నుండునటుల చేయవలయును. మఱియు వానికి స్నేహపానము స్వేదకర్మము వమనము

ధూమపానము గండూషధారణము వీనిని చేయించవలయును. గురువుగను ఉష్ణముగను నుండు పట్టువస్త్రములు శాలువలు వీనిని శిరమునకు గట్టిగ చుట్టుకొనునటుల చేయవలయును. ఉప్పు పులుసు స్వల్పముగ చేర్చబడినదియు ఘృతాదిస్నేహములతోఁగూడినదియు ద్రవముకానిదియు ఉష్ణముగనుండునదియు నైనభోజనము నిప్పించవలయును. జాంగలదేశమాంసము, బెల్లము, ఆవుపాలు, శెనగలు, త్రికటుకములు యివిఅధికముగ చేర్చబడిన యవాన్నములను గోధూమాన్నములను పెరుగు దానిమ్మపండు వీనితోఁబక్వము చేయుబడిన శాకములను లేతముల్లంగికట్టును ఉలవలకట్టును ఇప్పించవలయును. సుఖోష్ణముగనుండు దశమూలకషాయమును గాని పాతదిగనుండు వారుణి యను మద్యమునుగాని పానము చేయించవలయును. కచోరములు, తక్కాలి, వస, జీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ వీని నాఘ్రాణింపఁజేయవలయును.

పీనసరోగమునకు వ్యోషాదిగుటికలు.

శ్లో॥ వ్యోషతాళీసచవికాతి త్రిడీకామ్లవేతసమ్ ॥ 5.
సాగ్న్యజాజీద్విపలికాత్వగేలాపత్రపాదికమ్ ।
జీర్ణా ద్గుడా త్తులార్ధేన పక్వేన వటకీకృతమ్ ॥ 6.
పీనసశ్వాసకాసఘ్నం రుచిస్వరకరం పరమ్ ।

తా॥ త్రికటుకములు, తాళిసపత్రి, చవ్యము, చింతపండు, పుల్లప్రబ్బలి, చిత్రమూలము, జీలకఱ్ఱ యివి దినుసుకు (2) పలములు, లవంగపట్ట, ఏలకలు, జాపత్రి యివి దినుసుకు (1) పలము, వీనిని (50) పలముల పాతబెల్లముతో పక్వముచేసి గుటికలు చేయవలయును. ఇది పీనసము, శ్వాసము, కాసము వీనిని పోఁగొట్టును. రుచిని పుట్టించును కంఠస్వరమును చక్కచరచును.

పీనసరోగమునందు ధూమపానము.

శ్లో॥ శతాహ్వా త్వక్బలామూలం శ్యోనాకై రండబిల్వజమ్ ॥ 7.
సారగ్వధం పిబేద్ధూమం వసాజ్యమదనాన్వితమ్ ।
అథవా నఘృతాన్ సక్తూన్ కృత్వా మల్లకసంపుటే ॥ 8.

తా॥ సదాప, లవంగపట్ట, ముత్తవపులగము, దుందిలపువేళ్ళు ఆముదపుచెట్టువేళ్లు, మారేడువేళ్లు, రేలవేళ్ళు కొవ్వు, ఆవునెయ్యి, మ్రంగపండు వీనిని నిప్పులోవైచి యాధూమమును పానము చేయుంచవలయును. లేక మల్లక సంపుటమునందు నేతితోడ సక్తువులను చేర్చి యాధూమమును పానము చేయించవలయును.

పీనసరోగమునందు వర్జనీయములు.

శ్లో॥ త్యజే త్స్నానం శుచం క్రోధం భృశం శయ్యాం హిమం జలమ్।

తా॥ పీనసరోగము గలవాఁడు శిరస్నానము, శోకము, కోపము, విశేషనిద్ర, శీతోదకము, వీనిని వర్జింపవలయును.

వాతపీనసచికిత్స.

శ్లో॥ పిబే ద్వాతప్రతిశ్యాయే సర్పి ర్వాతఘ్నసాధితమ్ ॥ 9.
పటుపంచకసిద్ధంవా విదార్యాదిగణేన వా ।
స్వేదనస్యాదికాం కుర్యా చికిత్సా మర్దితోదితామ్ ॥ 10.

తా॥ వాతమువలన జనించిన పీనసరోగమునందు వాతహరములగు సన్నరాస్నము మొదలయిన ద్రవ్యములతో పక్వము చేయఁబడిన ఘృతమునుగాని లేక సైంధవలవణము మొదలగు (5) విధ లవణములతో పక్వము చేయఁబడిన ఘృతమును గాని విదార్యాది గణద్రవ్యములతో పక్వముచేయఁబడిన ఘృతమును గాని పానము చేయించవలయును. అర్దితవాతమునకు చెప్పియుండు స్వేదము నస్యము మొదలగు చికిత్సలను చేయించ వలయును.

పిత్తజరక్తజపీనసరోగచికిత్స.

శ్లో॥ పిత్తరక్తోత్థయోః పేయం సర్పిర్మధురకైః శృతమ్ ।
పరిషేకా న్ప్రదేహాం శ్చ శీతైః కుర్వీత శీతలా న్ ॥ 11.

తా॥ పిత్తమువలన జనించిన పీనసరోగమునందును రక్తమువలన కలిగిన పీనస రోగమునందును మధురద్రవ్యములతో పక్వముచేయఁబడిన ఘృతమును పానము చేయించవలయును. శీతవీర్యముగల ద్రవ్యములతో పరిషేకప్రదేహములను చేయించ వలయును.

పిత్తజాదిపీనసములకు నావనతైలము.

శ్లో॥ ధవత్వక్త్రిఫలాశ్యామా శ్రీపర్ణీయష్టి * ఖిల్వకైః ।
క్షీరే దశగుణే తైలం నావనం సనిశైః పచేత్ ॥ 12.

తా॥ నువ్వులనూనె (1) భాగము దానికి (10) దింతలు ఆవుపాలు వీనినొకటిగ చేర్చి దానిలో ధవవృక్షుపుపట్ట త్రిఫలములు, నల్లనుగంధిపాల, తక్కెడ, యష్టి మధుకము, మారేడు, పసపు వీనిని సమభాగములుగ గ్రహించి కల్కము చేసి కలిపి తైలపాకవిధిగ పక్వముచేసి పిత్తజ రక్తజ పీనసరోగములయందు నస్యము చేయించ వలయును.

---

* తిల్వకైః.

### కఫజపీనసచికిత్స.

శ్లో॥ కఫజే లంఘనం లేపః శిరసో గౌరసర్షపైః ।
సక్షారం వా ఘృతం పీత్వా వమే త్పిప్పలి స్తు నావనమ్ ॥ 13.
బస్తాంబునా పటువ్యోషవేల్లవత్సకజీరకైః ।

తా॥ కఫమువలన జనించిన పీనసరోగములకు లంఘనము వేయించవలయును. తెల్లఆవాలను నూరి శిరమునకు పట్టు వేయవలయును. ఆవునెయ్యిలో యవక్షారమును చేర్చి వమనము చేయించవలయును. త్రికటుకములు, సైంధవలవణము, వాయువిడంగములు, కొడిసెవిత్తులు, జీలకఱ్ఱ వీనిని గొఱ్ఱెమూత్రముతో నూరి నస్యము చేయించవలయును.

### సన్నిపాతపీనసచికిత్స.

శ్లో॥ కటుతీక్ష్ణై ర్ఘృతై ర్నస్యైః కబళై స్సర్వజం జయేత్ ॥ 14.

తా॥ సన్నిపాతమువలన జనించిన పీనసరోగమునకు కటువుగ తీక్ష్ణముగనుండు ఘృతపానమును నస్యమును కబళగ్రహమును చేయించవలయును.

### దుష్టపీనసశమనోపాయము.

శ్లో॥ యక్ష్మక్రిమిక్రమం కుర్వ న్యాపయే ద్దుష్టపీనసమ్ ।

తా॥ దుష్టపీనసరోగమునకు యక్ష్మరోగచికిత్సలు క్రిమిరోగచికిత్సలు చేయించిన తత్కాలమునకు మాత్రము శమనము నొందును. ఇది యాప్యంబగుటవలన నిశ్శేషముగ నివర్తింపనేరదు.

### దుష్టపీనసహరవర్తి.

శ్లో॥ వ్యోషోరుబూకక్రిమిజిద్దారుమాద్రీగదేంగుదమ్ ॥ 15.
వార్తాకబీజం త్రివృతా సిద్ధార్థః పూతిమత్స్యకః ।
అగ్నిమంథస్య పుష్పాణి పీలుశిగ్రుఫలాని చ ॥ 16.
అశ్వవిడ్రసమూత్రాభ్యాం హస్తిమూత్రేణ చైకతః ।
శ్యామగర్భాం కృతాం వర్తిం ధూమం ఘ్రాణాస్యతః పిబేత్ ॥

తా॥ త్రికటుకములు, ఆముదపువిత్తులు, వాయువిడంగములు, దేవదారు, అతివస, చెంగల్వకోష్టు గారెపండు, వంగవిత్తులు, తెగడ, తెల్లావాలు, పూతిమత్స్యకము (అనగా క్రానుగు), తక్కలిపూలు, గోఁగువిత్తులు, మునగవిత్తులు వీనిని గుఱ్ఱపువిష్ఠరసము గుఱ్ఱపుమూత్రము ఏనుఁగుమూత్రము వీనితో నూరి తెల్లపట్టగుడ్డలోనుంచి వర్తిజేసి యావర్తిధూమమును నోటిచేతను ముక్కుచేతను పానము చేయించవలయును.

### క్షవథురోగచికిత్స.

శ్లో॥ క్షవథౌ పుటపాకాఖ్యే తీక్ష్ణైః ప్రధమనం హితమ్ । 17½.

తా॥ క్షవథు పుటపాకరోగమునందు తీక్ష్ణద్రవ్యములచే ప్రధమనక్రియను చేయించవలయును.

### క్షవథురోగమునకు నస్యము.

శ్లో॥ శుంఠీకుష్ఠకణావేల్ల ద్రాక్షాకల్కకషాయవత్ ॥ 18.
సాధితం తైలమాజ్యం వా నస్యం క్షవపుటప్రణుత్ । 18½.

తా॥ సొంటి, చెంగల్వకోష్టు, పిప్పళ్ళు, వాయువిడంగములు, ద్రాక్ష వీని కల్కకషాయములలో నువ్వులనూనెను గాని ఆవునెయ్యిని గాని కలిపి పక్వము చేసి నస్యము చేయించిన క్షవ పుటపాకరోగము హరించును.

### నాసాశోషరోగచికిత్స.

శ్లో॥ నాసాశోషే బలాతైలం పానాదౌ భోజనం రసైః ॥ 19.
స్నిగ్ధోధూమ స్తథా స్వేదో నాసానాహేఽప్యయం విధిః। 19½.

తా॥ నాసాశోషరోగమునందు బలాతైలమును పాననస్యాదులయం దుపయోగించవలయును. మాంసరసముతో నాహారము నిప్పించవలయును. స్నిగ్ధమైన ధూమపాన స్వేదకర్మలను చేయించవలయును. నాసానాహరోగమునందును ఈచికిత్సలనే చేయించవలయును.

### నాసాపాకాదిరోగచికిత్స.

శ్లో॥ పాకే దీప్తౌ చ పిత్తఘ్నం తీక్ష్ణం నస్యాదిసంస్రుతౌ ॥ 20.

తా॥ నాసాపాకము దీప్తి అను నీరోగములయందు పిత్తహరచికిత్సలను చేయించవలయును. నాసాస్రావమునందు తీక్ష్ణనస్యాదులను చేయించవలయును.

### పూతినాసాదిరోగచికిత్స.

శ్లో॥ కఫపీనసవ త్పూతినాసాపీనసయోః క్రియా । 20½.

తా॥ పూతినాస పీనసరోగములయందు కఫజపీనసమునకు చెప్పియుండు చికిత్సలను చేయించవలయును.

### ఫూతినాసాదిరోగములకు నస్యము.

శ్లో॥ లాక్షాకరంజమరిచ వేల్లహింగుకణాగుడైః ॥ 21.
అవిమూత్రద్రుతై ర్నస్యం కారయే ద్వమనే కృతే । 21½.

తా॥ పైపూతినాస పీనసరోగములయందు వమనము చేయించి లక్క, క్రానుగు, మిరియాలు, వాయువిడంగములు, ఇంగువ, పిప్పళ్ళు, బెల్లము వీనిని మేకమూత్రముతో నూరి నస్యము చేయించవలయును.

## పూతినాసాదిరోగములకు శిగ్రుబీజాదినస్యతైలము.

శ్లో॥ శిగ్రుసింహీనికుంభానాం బీజైః స్వోష్ణసైంధవైః ॥ 22.
సవేల్లసురసైస్తైలం నావనం పరమం హితమ్ । 22½.

తా॥ మునగవిత్తులు, వాకుడువిత్తులు, దంతివిత్తులు, త్రికటుకములు, సైంధవలవణము, వాయువిడంగములు, తులసి వీనిని సమభాగములుగ గ్రహించి నూరి నువ్వులనూనెలో కలిపి పక్వము చేసి నస్యము చేయించిన పూతినాస పీనసరోగములు హరించును.

## పూయరక్తరోగచికిత్స.

శ్లో॥ పూయరక్తే నవే కుర్యాద్రక్తపీనసవత్క్రియామ్ ॥ 23.
అతిప్రవృత్తే నాడీవత్

తా॥ పూయరక్తరోగమపుడే జనించినదిగనుండిన రక్తపీనసమునకు చెప్పియుండునటుల చికిత్స చేయవలయును. పైరోగము జనించి బహుకాలమై వృద్ధిజెంది యుండిన నాడీవ్రణమునకు చెప్పియుండు చికిత్సను చేయవలయును.

## నాసార్శోర్బుదచికిత్స.

శ్లో॥ దగ్ధే ష్వర్శోర్బుదేషు చ ।
నికుంభకుంభసింధూత్థమనోహ్వాలకణాగ్నికైః ॥ 24.
కల్కితైః ఘృతమధ్వాక్తాం ఘ్రాణే వర్తిం ప్రవేశయేత్ ।
శిగ్ర్వాదినావనం చాత్ర పూతినాసోదితం భజేత్ ॥ 25.

తా॥ నాసార్శస్సురోగములందును నాసార్బుదరోగములయందును దాహకర్మను చేయించి దంతివేళ్ళు, తెల్లతెగడ, సైంధవలవణము, మణిశిల, హారిదళము, పిప్పళ్లు, చిత్రమూలము అనువానిని నూరి వర్తిచేసి నెయ్యి, తేనె వీనిలో తడిపి నాసికాద్వారములయందు ప్రవేశింపఁజేయవలయును. పూతినాసరోగముగలవానికిని శిగ్ర్వాదినస్యమును చేయించవలయును.

వింశాధ్యాయము - ముగిసెను.

శ్రీ ర స్తు.

# ఏకవింశాధ్యాయము.

నాసారోగప్రతిషేధాధ్యాయనిరూపణానంతరము ముఖరోగములను తెలియపఱచునట్టి ముఖరోగవిజ్ఞానీయాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## ముఖరోగవిజ్ఞానీయాధ్యాయప్రారంభము.

సూ॥ అథాతో ముఖరోగవిజ్ఞానం వ్యాఖ్యాస్యామః ।
ఇతి హ స్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ నాసారోగప్రతిషేధాధ్యాయము నిరూపణానంతరము ముఖములో (అనగానోటిలో) జనించు రోగములను తెలియపఱచునట్టి ముఖరోగవిజ్ఞానమను నీయధ్యాయమును వివరించెదము.

## ముఖరోగోత్పత్తికారణము.

శ్లో॥ మాత్స్యమాహిషవారాహపిశితామకమూలకమ్ ।
మాషసూపదధిక్షీరసూక్తేక్షురసఫాణితమ్ ॥ 1.
అవాక్శయ్యాం చ భజతో ద్విషతో దంతధావనమ్ ।
ధూమచ్ఛర్దనగండూషానుచితం చ సిరావ్యధమ్ ॥ 2.
క్రుద్ధాః శ్లేష్మోల్బణా దోషాః కుర్వంత్యంతర్ముఖే గదాన్ । 2½.

తా॥ మత్స్యములు, ఎనుము, పంది వీనిమాంసములు, పచ్చిముల్లంగి, ఉద్దిపప్పు, పెరుగు, పాలు, కలిచెఱుకురసము, ఖండశర్కర వీనిని భుజించువారుగను బోర్లపరుండువారుగను దంతధావనమును చేయనివారుగను ధూమపానము వమనకర్మ గండూషము సిరావేధము వీనిని చేయించుకొనకనుండువారుగను ఉండుమనుజులకు వాతాదిదోషములు కుపితంబులై శ్లేష్మాధిక్యముతోఁగూడి నోటిలోపల పలువిధరోగములను కలుగఁజేయును.

## ఖండోష్ఠరోగలక్షణము.

శ్లో॥ తత్ర ఖండౌష్ఠ ఇత్యుక్తో వాతే నోష్ఠో ద్విధా కృతః ॥ 3.

తా॥ వాతము పెదవులమధ్యలో రెండుగాచీల్చును. ఇది ఖండౌష్ఠరోగమనం బడును.

వాతజౌష్ఠరోగలక్షణము.

శ్లో॥ ఓష్ఠకోపే తు పవనాత్ స్తబ్ధా వోష్ఠౌ మహారుజౌ ।
దార్యేతే పరిపాట్యేతే పరుషాసితకర్కశౌ ॥ 4.

తా॥ వాతమువలన ఓష్ఠకోపమను రోగముజనించును. దీనియందు పెదవులు స్తబ్ధముగను మిక్కిలినొప్పితో గూడినవిగను రూక్షగను నల్లగను కఠినముగను చీల్చబడినటుల అధికనొప్పితోఁగూడినవిగను అగును.

పిత్తజౌష్ఠరోగలక్షణము.

శ్లో॥ పిత్తా త్తీక్ష్ణాసహౌ పీతౌ సర్షపాకృతిభి శ్చితౌ । 4½.
పిటకాభి ర్మహాక్లేదా వాశు పాకౌ

తా॥ పిత్తమువలన పెదవులు కారముగల వస్తువులను సహించకుండునవిగను పసుపువర్ణము గలవిగను ఆవాలవంటి పిటకలతో వ్యాపించినవిగను అధిక స్రావముతోఁగూడినవిగను శీఘ్రముగ పాకము నొందునవిగను అగును.

కఫజౌష్ఠరోగలక్షణము.

శ్లో॥ కఫాత్పునః ॥ 5.
శీతాసహౌ గురూశూనౌ సవర్ణపిటికాచితౌ । 5½.

తా॥ కఫమువలన పెదవులు శీతవస్తువులను సహించకుండునవిగను బరువుగను ఉబ్బినవిగను పెదవులతో సమానవర్ణముగల పిటకలు గలవిగను అగును.

సన్నిపాతజౌష్ఠరోగలక్షణము.

శ్లో॥ సన్నిపాతా దనేకాభౌ దుర్గంధస్రావపిచ్ఛిలౌ ॥ 6.
అకస్మా న్మ్లానసంశూనరుజౌ విషమపాకినౌ । 6½.

తా॥ సన్నిపాతమువలన జనించిన ఓష్ఠరోగమునందు పెదవులు నానావర్ణములుగల పిటకలతో నిండియుండునవిగను దుర్గంధస్రావము కలవిగను జిగటగనుండునవిగను అకస్మాత్తుగ వాడుట ఉబ్బుట నొప్పి వీనితోఁగూడినవిగను విషమమైన వ్రణముకలవిగను అగును.

రక్తజౌష్ఠరోగలక్షణము.

శ్లో॥ రక్తోపసృష్టౌ రుధిరం స్రవత శ్శోణితప్రభౌ ॥ 7.
ఖర్జూరసదృశం చాత్ర క్షీణేరక్తే ర్బుదం భవేత్ । 7½.

తా॥ రక్తదోషముచే పెదవులు రక్తస్రావముతోఁగూడినవిగను రక్తమువలె యెఱుపువర్ణము గలవిగను అగును. రక్తము క్షీణించినచో ఖర్జూరపండువంటి యాకారముగల అర్బుదము పెదవులయందు జనించును.

### మాంసజోష్ఠరోగలక్షణము.

శ్లో॥ ముంసపిండోపమౌ మాంసా త్స్యాతాం మూర్ఛత్కి క్రిమీ
క్రమాత్ ॥ 8.

తా॥ మాంసదోషముచే పెదవులు మాంసపిండమువంటి యాకారముగలవిగను క్రిములు విశేషముగ వృద్ధిజెంది యుండునవిగను అగును.

### మేదోజోష్ఠరోగలక్షణము.

శ్లో॥ తైలాభశ్వయథుక్లేదౌ సకండ్వౌ మేదసా మృదూ । 8½.

తా॥ మేదోదోషమువలన పెదవులు నువ్వులనూనెవంటి కాంతిగలవిగను వాపు దురద స్రావము వీనితోఁగూడినవిగను మృదువుగను అగును.

### క్షతజోష్ఠరోగలక్షణము.

శ్లో॥ క్షతజావానదీర్యేతే పాట్యేతే వాసకృత్పునః ॥ 9.
గ్రథితౌ చ పున స్స్యాతాంకండూలౌ దశనచ్ఛదౌ । 9½.

తా॥ గాయమువలన పెదవులు చీల్చబడినటులను పలుమారు ఖండ్లుచేయబడినటులను గడ్డలు కట్టియుండునవిగను దురదతోఁగూడినవిగను అగును.

### జలార్బుదరోగలక్షణము.

శ్లో॥ జలబుద్బుదవద్వాతకఫాదోష్ఠే జలార్బుదమ్ ॥ 10.

తా॥ వాతకఫములవలన నీరుబుగ్గవంటి యాకారముగల జలార్బుదమను రోగము పెదవులయందు కలుగును. ఇటుల (11) రోగములు పెదవులయందు జనించును.

### గండాలజీరోగలక్షణము.

శ్లో॥ గండాలజీస్థిరశ్శోథో గండే దాహజ్వరాన్వితః । 10½.

తా॥ మంట జ్వరము వీనితోఁగూడినదియు స్థిరముగనుండునదియునగు వాపు చెక్కిళ్లయందు జనించును. ఇది గండాలజీయనబడును.

## శీతదంతరోగలక్షణము.

శ్లో॥ వాతా దుష్ణసహా దంతా శ్శీతస్పర్శాధికవ్యథాః ॥ 11.
దాళ్యంత ఇవ శూలేన శీతాఖ్యో దాళనశ్చ సః । 11½.

తా॥ వాతముచే దంతములు ఉష్ణస్పర్శను సహించునవిగను శీతస్పర్శమువలన అధికోపద్రవములు గలదిగను చీల్చబడినటుల మిక్కిలి శూలగలదిగనుఅగును. ఇది శీతదంతమనియు దాళనమనియు చెప్పఁబడును.

## దంతహర్షరోగలక్షణము.

శ్లో॥ దంతహర్షే ప్రవాతామ్లశీతభక్షాక్షమా ద్విజాః ॥ 12.
భవం త్యమ్లాశనేనైవ సరుజా శ్చలితా ఇవ । 12½.

తా॥ దంతములు పెనుగాలి స్పర్శను నోర్చకుండునవిగ పుల్లగను చల్లగను ఉండు వస్తువుల భక్షణమును సహించకుండునవిగ పుల్లనివస్తువులను భుజించుటవలన నొప్పితోగూడి చలించునటులుండునవిగ నుండును. ఇది దంతహర్షరోగమనఁబడును.

## దంతభేదరోగలక్షణము.

శ్లో॥ దంతభేదే ద్విజా స్తోదభేదరుక్స్ఫుటనాన్వితాః ॥ 13.

తా॥ దండ్లయందు పోట్లు బద్దలుచేయఁబడినటుల వేదన నొప్పి పగుళ్లు యివి కలుగును. ఇది దంతభేదమనఁబడును.

## దంతచాలనరోగలక్షణము.

శ్లో॥ చాల శ్చ లద్భి ర్దశనై ర్భక్షణా దధికవ్యథైః । 13½.

తా॥ దంతచాలనమనురోగమునందు దంతములు చలించుచుండును. ఆహారాదులను భుజించుటవలన దంతములయందు అధికపీడకలుగును.

## కరాళరోగలక్షణము.

శ్లో॥ కరాళ స్సుకరాళానాం దశనానాం సముద్భవః ॥ 14.

తా॥ కరాళరోగమునందు వికారముగను క్రొత్తగను దంతములు జనించును.

## అధిదంతరోగలక్షణము.

శ్లో॥ దంతాధికోఽధిదంతాఖ్య స్స చోక్తః ఖలు వర్ధనః ।
జాయతే జాయమానేతి రుగ్జాతే తత్ర శామ్యతి ॥ 15.

తా॥ అధిదంతమను రోగమునందు దంతములధికముగ జనించును. అతిజనించు నపుడు దంతములయందు మిక్కిలి శూలకలిగి జనించినతోడనే శమించును. ఇది వర్ధన రోగమనియు జెప్పఁబడును.

దంతశర్కరారోగలక్షణము.

శ్లో॥ అధావనా న్మలో దంతే కఫో వా వాతశోషితః ।
పూతిగంధ స్థిరీభూతశ్శ ర్కరా సోఽప్యుపేక్షితః ॥ 16.

తా॥ దంతధావనము చేయకుండుటవలన దంతములయందలి మలముగాని కఫము గాని వాతముచే శోషింపబడి దుర్గంధయుక్తంబై గట్టిగనగును. దీనికి చికిత్సచేయ కుండిన యది శర్కరారోగముగనగును.

కపాలికారోగలక్షణము.

శ్లో॥ శాతయ త్యణుశో దంతా త్కపాలాని కపాలికా । 16½.

తా॥ కపాలికయను దంతరోగమునందు దంతమునందుండి అణువులవలె కొంచె కొంచెముగ కపాలములు రాలును.

శ్యావరోగలక్షణము.

శ్లో॥ శ్యావశ్శ్యావత్వ మాయాతా ర క్తపిత్తానిలై ర్ద్విజాః ॥ 17.

తా॥ ర క్తపి త్తవాతములచే దంతములు శ్యావవర్ణమును జెందును. ఇది శ్యావ రోగమనబడును.

క్రిమిదంతరోగలక్షణము.

శ్లో॥ సమూలం దంత మాశ్రిత్య దోషై రుల్బణమారుతైః ।
శోషితే మజ్జసుషిరే దంతేఽన్నమలపూరితే ॥ 18.
పూతిత్వా త్క్రిమయ స్సూక్ష్మా జాయంతే జాయతే తతః ।
అహేతుతీవ్రా ర్తిశమ స్స సంరంభో సితశ్చలః ॥ 19.
ప్రభూతపూయర క్త స్తు స చో క్తః క్రిమిదంతకః । 19½.

తా॥ వాతాధిక్యముతోగూడియుండు దోషములు దంతమూలములను దంత ములను ఆశ్రయించిఅచటనుండుమజ్జను శోషింపఁజేయును. అందువలన దంతముల యందు ద్వారములు కలుగును. ఆద్వారములయం దన్నమలములునిండి దుర్గంధయుక్త ముగ నగుటవలన యందతిసూక్ష్మంబులైన క్రిములు జనించును. అందువలన కారణము లేకనే దంతములయందు మిక్కిలి యుపద్రవములు జనించి యకస్మాత్తుగ

శమించును. మఱియు నొప్పితోఁ గూడినదిగను నల్లగను చంచలముగను చీము రక్తము స్రవించునదిగనునగును. ఇది క్రిమిదంతరోగమని చెప్పఁబడును. ఇటుల దంతరోగములు పది చెప్పఁబడినవి.

### శీతాదరోగలక్షణము.

శ్లో॥ శ్లేష్మరక్తేన పూతీని వహం త్యస్ర మహేతుకమ్ ॥ 20.
శీర్యంతే దంతమాంసాని మృదుక్లిన్నాసితాని చ । 20½.
శీతాదోఽసా

తా॥ శ్లేష్మరక్తమువలన దంతమాంసములు దుర్గంధయుక్తముగను కారణము లేకనే రక్తమును స్రవించుచుండునదిగను మృదువుగను క్లేదయుక్తముగను నల్లగను నగును. మఱియు దంతములురాలి పడును. ఇది శీతాదమని చెప్పఁబడును.

### ఉపకుశరోగలక్షణము.

శ్లో॥ పుపకుశః పాకః పిత్తాసృగుద్భవః ॥ 21.
దంతమాంసాని దహ్యంతే రక్తాన్యుత్సేధవం త్యతః ।
కండూమంతి స్రవం త్యస్ర మాధ్మాయంతే సృజి స్థితే ॥ 22.
చలామందరుజో దంతాః పూతివక్త్రం చ జాయతే । 22½.

తా॥ పిత్తరక్తముచే దంతమాంసములయందు పాకము (అనగా వ్రణము) జనించును. దీనికి ఉపకుశమని పేరు. దీనియందు దంతమాంసములు మంటకలవిగను రక్తవర్ణములుగను పొడవుగను దురద రక్తస్రావము కలదిగను నగును. రక్తము స్రవించకుండిన పైదంతమాసములుఉబ్బును. దంతములు చలించునవిగ కొంచెము నొప్పితో గూడినవిగనగును. నోటియందు దుర్గంధము జనించును.

### దంతపుప్పుటరోగలక్షణము.

శ్లో॥ దంతయో స్త్రిషు వా శోఫో బదరాస్థినిభో ఘనః ॥ 23.
కఫాస్రా త్తీవ్రరుక్ఛీఘ్రం పచ్యతే దంతపుప్పుటః । 23½.

తా॥ రెండు లేక మూడు దంతములయందు రేగుపండుతో సమానముగను గట్టిగను మిక్కిలి నొప్పితోఁగూడినదిగను ఉండువాపు శ్లేష్మరక్తమువలన జనించి శీఘ్రముగ పాకమును జెందును. దీనికి దంతపుప్పుట మనిపేరు.

### దంతవిద్రధిరోగలక్షణము.

శ్లో॥ దంతమాంసే మలై స్సాసై ర్బాహ్యంతశ్శ్వయథు ర్గురుః ॥ 24.
సరుగ్దాహస్స్రవేద్భిన్నః పూయాస్రం దంతవిద్రధిః । 24½.

తా॥ రక్తముతో గూడియుండు వాతాదిదోషత్రయంబులచే దంతమాంసముల బాహ్యాంభ్యంతరములయందు పెద్దదియు శూలకుంట వీనితోఁగూడినదియునైన వాపుజనించును. అది పగిలినయెడల దానినుండి దుర్గంధయుక్తమైన చీమురక్తము స్రవించును. ఇది దంతవిద్రధియని చెప్పఁబడును.

## సుషిరరోగలక్షణము.

శ్లో॥ శ్వయథు ర్దంతమూలేషు రుజావా న్పిత్తరక్తజః ॥ 25.
లాలాస్రావీ ససుషిరో దంతమాంసప్రశాతనః ।

తా॥ దంతమూలములయందు పిత్తరక్తముచే సుషిరమను పేరుగల వాపు కలఁగును. ఆరోగమునందు దంతమూలములలో నొప్పి కలుగును. జొల్లుకారును. ఇది దంతమాంసముల నూడిపడునటులజేయును.

## మహాసుషిరరోగలక్షణము.

శ్లో॥ స సన్నిపాతజ్వరవా న్సపూయరుధిరస్రుతిః ॥ 26.
మహాసుషిర ఇత్యుక్తో విశీర్ణద్విజబంధనః । $26\frac{1}{2}$.

తా॥ పిత్తరక్తముచే సన్నిపాతజ్వరముతో గూడినదిగ రక్తము చీము వీనిని స్రవింపజేయునదిగయుండు మహాసుషిరమను వాపు దంతమూలములయందు జనించును. దంతబంధములను చెఱుచును.

## అధిమాంసరోగలక్షణము.

శ్లో॥ దంతాంతే కీలవచ్ఛోఫో హనుకర్ణరుజాకరః ॥ 27.
ప్రతిహంత్యభ్యవహృతిం శ్లేష్మణా సోఽధిమాంసకః । $27\frac{1}{2}$.

తా॥ శ్లేష్మదోషముచే దవడలు చెవులు వీనియందు విశేషనొప్పిని గలుఁగజేయునట్టి శంకువలె నుండువాపు దంతమధ్యభాగంబున జనించును. ఇందువలన ఆహారమును భుజించుటకు వీలుపడదు. దీనిని అధిమాంసకమని చెప్పుదురు.

## విదర్భరోగలక్షణము.

శ్లో॥ ఘృష్టేషు దంతమాంసేషు సంరంభో జాయతే మహా న్ ॥ 28.
యస్మింశ్చలంతి దంతాశ్చ స విదర్భో ఽభిఘాతజః । $28\frac{1}{2}$.

తా॥ దంతకాష్ఠాదులచే దంతములను గట్టిగ తోమికొనుటవలన దంతమాంసమునందు అభిఘాతము కలుగును. దానిచేమిక్కిలి నొప్పితోగూడిన వాపుకలిగి దంతములను చలింపఁజేయును. దీనికి విదర్భమనుపేరుగలదు.

### గతిరోగలక్షణము.

శ్లో॥ దంతమాంసాశ్రితాన్ రోగాన్ యస్సాధ్యానప్యుపేక్షితే ॥ 29.
అంతస్తస్యాస్రవన్ దోష స్సూక్ష్మాంసం జనయే ద్గతిమ్ ।
పూయం ముహు స్సాస్రవతి త్వఙ్మాంసాస్థిప్రభేదినీ ॥ 30.
తాః పునః పంచవిజ్ఞేయా లక్షణై స్సై ర్వర్య థోదితైః । 30½.

తా॥ దంతమాంసములయందు జనించియుండురోగములు సుఖసాధ్యములుగ నుండినను వానికి చికిత్సింపక నుపేక్షించిన యాదోషముదంతమాంసమునకు లోప్రదేశమునం బ్రవేశించి సూక్ష్మమైన రంధ్రములను కలుగజేయును. దానినుండి పలుమారు చీము స్రవించును. దంతమాంసాదులను పగలగొట్టును. దీనిని గతిరోగమని వచింతురు. ఇది అయిగు విధములుగ నుండును. వానిలక్షణములను వాతాదిదోషములచే తెలిసికొనవలయును. ఇటుల (13) రోగములు దంతమూలములయందు జనించును.

### వాతజజిహ్వారోగలక్షణము.

శ్లో॥ శాకపత్రఖరా సుప్తా స్ఫుటితా వాతదూషితా ॥ జిహ్వా 31.

తా॥ వాతముచే దూషింపబడిననాలుక టేకుయాకువలె కఠినస్పర్శము గలదిగను రసజ్ఞానరహితముగను పగిలినదిగను ఉండును.

### పిత్తజజిహ్వారోగలక్షణము.

శ్లో॥ పిత్తా త్సదాహోపార క్తై ర్మాంసాంకురై శ్చితా ।

తా॥ పిత్తముచే దూషింపబడిన నాలుకయందు మిక్కిలి తాపము మంట కలుగును యెఱ్ఱగనుండు మాంసాంకురములతో నిండియుండును.

### కఫజజిహ్వారోగలక్షణము.

శ్లో॥ శాల్మలీకంటకాభై స్తు కఫేన బహుళా గురుః ॥ 32.

తా॥ కఫదూషితమైన నాలుక బూరుగముండ్లవలె నుండు మాంసాంకురములతో వ్యాప్తంబుగ గురుత్వము గలదిగనుండును.

### అలసరోగలక్షణము.

శ్లో॥ కఫపిత్తా దధశ్శోఫో జిహ్వా స్తంభకృ దున్నతః ।
మత్స్యగంధి ర్భవే త్పక్వస్సోలసో మాంసశాతనః ॥ 33.

తా॥ కఫపిత్తమువలన నాలుక క్రిందిభాగమునందు పొడవుగ నాలుకను స్తంభింపజేయునదిగనుండు జిహ్వాలసమను వాపుజనించును. ఇదిపండినచో దీనియందు

మత్స్యముతో తుల్యమైన దుర్గంధము కలుగును. ఇది నాలుకయందలి మాంసము నూడి పడునటులచేయును.

## అధిజిహ్వారోగలక్షణము.

శ్లో॥ ప్రబంధనేఽధోజిహ్వాయా శ్శోథో జిహ్వాగ్రసన్నిభః।
సాంకురః కఫపిత్తాస్రైర్లాలోషా స్తంభవాన్ ఖరః॥ 34.
అధిజిహ్వా స్సరుక్కండూ ర్వాక్యాహారవిఘాతకృత్ । 34½.

తా॥ జిహ్వామూలమున నాలుకకు క్రిందిభాగమునందు నాలుకకొనతో సమానమైనదియు మాంసాంకురములు కలదియు జొల్లు, శూల, దురద, మంట, స్తబ్ధత్వము, కఠినస్పర్శము యివి కలదియునైన అధిజిహ్వాయనువాపు కఫపిత్తరక్తములచే జనించును. సంభాషణము ఆహారము వీనిని ప్రతిబంధించును.

## ఉపజిహ్వారోగలక్షణము.

శ్లో॥ తాదృగేవోపజిహ్వస్తు జిహ్వాయా ఉపరిస్థితః॥ 35.

తా॥ నాలుకకుపైభాగమున అధిజిహ్వారోగమువలె చెప్పియుండు లక్షణములుగల వాపుజనించును. ఇది ఉపజిహ్వారోగమనబడును. ఇటుల (8) రోగములు నాలుకయందు పుట్టును.

## తాలుపిటకారోగలక్షణము.

శ్లో॥ తాలుమాంసేఽనిలా ద్దుష్టే పిటకా స్సరుజః ఖరాః।
బహ్వ్యో ఘనా స్స్రావయుక్తా స్తా స్తాలుపిటకా స్స్మృతాః॥

తా॥ లోదవడమాంసమువాతముచే దూషింపబడి నొప్పి కఠినస్పర్శను కట్టిగనుండుస్రావము వీనితోగూడినవిగనుండు అనేకపిటకలుగల తాలుపిటకారోగము లోదవడమాంసమునందు జనించును.

## గళశుండికారోగలక్షణము.

శ్లో॥ తాలుమూలే కఫాత్సాస్రా న్మత్స్యవస్తినిభో మృదుః।
ప్రలంబః పిచ్ఛిల శ్శోథో నాసయాహారమీరయన్॥ 37.
కంఠోపరోధ తృట్కాసవమికృద్గళశుండికా। 37½.

తా॥ రక్తముతో గూడిన శ్లేష్మమువలన లోదౌడ మూలప్రదేశమునందు మత్స్యమురొక్క పొత్తికడుపుతో సమానముగ వ్రేలాడుచుండునదిగ జిగటగ మృదువుగనుండు గళశుండికయను వాపుజనించును. ఇది భుజించిన యాహారములను

ముక్కు ద్వారమునుండి బైటికి స్రోయును. ఈరోగము కలవానికి గొంతడచికొనును దప్పి, దగ్గు, వాంతి, కలుగును.

తాలుసంహతిరోగలక్షణము.

శ్లో॥ తాలుమధ్యే నిరుజ్మాంసం సంహతం తాలుసంహతిః ॥ 38.

తా॥ శ్లేష్మరక్తమువలన లోదౌడ మధ్యప్రదేశమున నొప్పిలేని మాంసపిండము జనించును. ఇది తాలుసంహతియని చెప్పఁబడును.

తాల్వర్బుదరోగలక్షణము.

శ్లో॥ పద్మాకృతిస్తాలుమధ్యే రక్తాశ్శ్వయథురర్బుదమ్ । 38½.

తా॥ దుష్టరక్తమువలన లోదౌడమధ్యమునందు తామరపుష్పమువంటి యాకారముగల అర్బుదమను వాపు జనించును.

కచ్ఛపతాలుపుప్పుటరోగలక్షణము.

శ్లో॥ కచ్ఛపః కచ్ఛపాకార శ్చిరవృద్ధిః కఫాదరుక్ ॥ 39.

కోలాభ శ్శ్లేష్మమేదోభ్యాం పుప్పుటో నీరుజస్థిరః । 39½.

తా॥ దుష్టమైన కఫమువలన లోదౌడయందు తాబేటి యాకారముగలదియు ఉపద్రవము లేనిదియు చిరకాలముమీఁద వృద్ధిఁజెందునదియునైన తాలుకచ్ఛపమను వాపుజనించును. దుష్టంబులైన శ్లేష్మమేదస్సులవలన రేగుపండువలెనుండునదియు స్థిరముగనుండునదియు నొప్పిలేనిదియునగు పుప్పుటమను వాపు జనించును.

తాలుపాకరోగలక్షణము.

శ్లో॥ పిత్తేన పాకః పాకాఖ్యః పూయస్రావీ మహారుజ. ॥ 40.

తా॥ దుష్టముగనుండు పిత్తముచే లోదౌడయందు చీమును స్రవింపజేయునదియు అధికయుపద్రవములతోఁ గూడినదియునైన పాకము (అనగా వ్రణము) జనించును. ఇది తాలుపాకమనఁబడును.

తాలుశోషరోగలక్షణము.

శ్లో॥ వాతపిత్తజ్వరాయాసై స్తాలుశోష స్తదాహ్వయః । 40½.

తా॥ వాతపిత్తజ్వరము, ఆయాసము వీనిచేలోదౌడ ద్రవములేకుండును. ఇది తాలుశోషమనఁబడును. ఇటుల (8) రోగములు తాలుప్రదేశమున జనించును.

## రోహిణీరోగలక్షణము.

శ్లో॥ జిహ్వాప్రబంధజాః కంఠే దారుణామార్గరోధినః ॥ 41.
మాంసాంకురాశ్శీఘ్రచయారోహిణీశీఘ్రకారిణీ । 41½.

తా॥ కంఠప్రదేశమునందలి జిహ్వామూలములో దారుణమైన మాంసాంకురములు జనించి యవి శీఘ్రముగవృద్ధిజెంది కంఠమార్గము నడ్డగించును. ఇది రోహిణీరోగమని చెప్పఁబడును. శీఘ్రముగ రోగిని జంపును.

## వాతజరోహిణీరోగలక్షణము.

శ్లో॥ కంఠాస్యశోషకృద్వాతా త్సాహనుశ్రోత్రరుక్కరీ ॥ 42.

తా॥ వాతమువలనజనించిన రోహిణీరోగమునందు కంఠము నోరు యెండిపోవును. చెక్కిళ్లు, చెవులు వీనియందు శూలకలుగును.

## పిత్తజరోహిణీరోగలక్షణము.

శ్లో॥ పిత్తా జ్జ్వరోషాతృణ్మోహకంఠధూమాయనాన్వితా ।
క్షిప్రజాక్షిప్రపాకా_ర్తిరాగిణీస్పర్శనా సహ ॥ 43.

తా॥ పిత్తమువలన జనించిన రోహిణీరోగమునందు జ్వరము, తాపము, దప్పి, మూర్ఛ, కంఠమునందు పొగవెడలుటవలె యుపద్రవము శూల మిక్కిలి యెరుపువర్ణము ఇవి కలుగును. శీఘ్రముగజనించు పాకమునుజెందును. స్పర్శమును సహించకుండును.

## కఫజరోహిణీరోగలక్షణము.

శ్లో॥ కఫేన పిచ్ఛిలా పాండుః

తా॥ దుష్టకఫముచే జనించిన రోహిణీరోగము జిగటగ తెలుపువర్ణముగనుండును.

## రక్తజరోహిణీలక్షణము.

శ్లో॥ అసృజా స్ఫోటకాచితా ।
తప్తాంగారనిభా కర్ణరుక్కరీ పిత్తజాకృతిః ॥ 44.

తా॥ దుష్టరక్తముచే జనించిన రోహిణీరోగము పిటకలలో వ్యాప్తంబుగ జ్వలింపుచుండు కొఱవితో సమానవర్ణముగలదిగ చెవులలో నొప్పిని కలుగజేయునదిగ నుండును. మఱియు దీనియందు పిత్తజరోహిణికి చెప్పియుండు లక్షణములు సహితము కలుగును.

సన్నిపాతజరోహిణీరోగలక్షణము.

శ్లో॥ గంభీరపాకా నిచయా త్సర్వలింగసమన్వితా । 44½.

తా॥ సన్నిపాతమువలన జనించిన రోహిణీరోగము గంభీరపాకముగలదిగ వాతాదిరోహిణీ రోగములకు చెప్పియుండు లక్షణములతో గూడినదిగ నుండును.

కంఠశాలూకలక్షణము.

శ్లో॥ దోషైః కఫోల్బణై శ్శ్లేషః కోలవద్గ్రథితోన్నతః ॥ 45.
శూకకంటకవత్కంఠే శాలూకో మార్గరోధనః । 45½.

తా॥ కఫాధిక్యముతో గూడియుండు వాతాదిదోషములచే కంఠమునందు రేగుపండంత ప్రమాణముగలదిగ నంటగట్టియుండునదిగ పొడవుగ వరిముండ్లవలె కంఠమార్గమునడ్డగించునదిగనుండు కంఠశాలూకమను వాపు జనించును.

బృందరోగలక్షణము.

శ్లో॥ బృందో వృత్తోన్నతో దాహజ్వరకృ ద్గళపార్శ్వగః ॥ 46.

తా॥ కఫాధిక్యముతో గూడియుండు వాతాదిదోషములవలన గొంతుకు ప్రక్కన గుండ్రముగ పొడవుగనుండు వాపు జనించును. ఇది బృందమనిపలుంగును. సర్వాంగతాపము జ్వరము వీనిని కలుగజేయును.

తుండికేరికాలక్షణము.

శ్లో॥ హనుసంధ్యాశ్రితః కంఠే కార్పాసీఫలసన్నిభః ।
పిచ్ఛిలో మందరుక్శ్లేషః కఠిన స్తుండికేరికా ॥ 47.

తా॥ కంఠమున చెక్కిళ్లసంధిప్రదేశమునందు పత్తివిత్తులతో సమానాకారము గలదిగ జిగటగ కొంచెమునొప్పిగలదిగ గట్టిగనుండు తుండికేరికయను వాపు జనించును.

గళౌఘరోగలక్షణము.

శ్లో॥ బాహ్యాంతశ్శ్వయథుర్ఘోరో గళమార్గార్గళోపమః ।
గళౌఘో మూర్ధగురుతా తంద్రాలాలాజ్వరప్రదః ॥ 48.

తా॥ కంఠమున బాహ్యాభ్యంతరములయందు దారుణమును కంఠమార్గమును గడియవలె నడ్డగించునదిగయునైనవాపు జనించును. ఇది గళౌఘరోగమని చెప్పఁబడును. దీనియందు శిరోగురుత్వము, తంద్ర, జొల్లు, జ్వరముకలుగును.

వలయరోగలక్షణము.

శ్లో॥ వలయంనాతిరుక్శ్లేష స్తద్వదే వాయతోన్నతః । 48½.

తా॥ స్వల్పశూలతోఁగూడినదిగ పొడవుగ నిడుపుగనుండు వలయమను వాపు కంఠమునందు జనించును. గళౌఘమునకు చెప్పియుండు యుపద్రవములతో గూడి యుండును.

గళాయుకరోగలక్షణము.

శ్లో॥ మాంసకీలో గళే దోషైః రేకోఽనేకోఽథ వా ల్పరుక్ ॥ 49.
కృచ్ఛ్రోచ్ఛ్వాసాభ్యవహృతిః పృథుమూలో గలాయుకః ।

తా॥ దుష్టంబులైన వాతాదిదోషములచే స్వల్పశూలతోఁగూడియుండు (1) లేక అనేకములైన మాంసాంకురములు కంఠప్రదేశమున జనించును. ఇది అధోభాగమున లావుగనుండును. ఈరోగమునందు బహుకష్టముచే శ్వాసము విడచును. బహుకష్టము మీఁద ఆహారము లోనికి చెల్లును. ఈరోగమునకు గళాయుకమను నామముకలదు.

శతఘ్నిరోగలక్షణము.

శ్లో॥ భూరిమాంసాంకురవృతా తీవ్రతృడ్జ్వరమూర్ధరుక్ ॥ 50.
శతఘ్నీనిచితా వర్తి శ్శతఘ్నీ వాఁతిరుక్కరీ ।

తా॥ అనేకమాంసాంకురములతో వ్యాపించినదిగ దారుణమైన దప్పి, జ్వరము, తలనొప్పి వీనిని కలుగజేయునదిగనుండు వర్తి (అనగా వాపు) కంఠమునందు జనించును. ఇది శతఘ్నియను పేరంబఱఁగును. సన్నిపాతమువలన జనించును. శతఘ్నీశస్త్రచందంబున మిక్కిలి యుపద్రవమును కలుగజేయును.

కంఠవిద్రధిరోగలక్షణము.

శ్లో॥ వ్యాప్తసర్వగళ శ్శీఘ్రజన్మపాకో మహారుజః ॥ 51.
పూతిపూయనిభస్రావీశ్వయథు ర్గళవిద్రధిః । 51½.

తా॥ జనించిన తక్షణంబున పాకమునుజెంది అధికోపద్రవములతో కంఠమునందంతటవ్యాపించి దుర్గంధయుక్తమైన చీమువలె మలమును స్రవించునట్టి వాపు కంఠమునందు జనించును. ఇది కంఠవిద్రధియనఁబడును.

గళార్బుదరోగలక్షణము.

శ్లో॥ జిహ్వావసానే కంఠాదా వపాకంశ్వయథుం మలాః ॥ 52.
జనయంతి స్థిరం రక్తం నీరుజం తద్గళార్బుదమ్ । 52½.

తా॥ ప్రకోపించిన వాతాదిదోషంబులు నాలుకకొనయందు గాని కంఠమూలమునందు గాని పాకరహితముగ గట్టిగ యెఱ్ఱగ ఉపద్రవరహితముగనుండు వాపును గలుగజేయును. దీనిని గళార్బుదమని యందురు.

## గళగండరోగలక్షణము.

శ్లో॥ పవనశ్లేష్మమేదోభి ర్గళగండో భవే ద్బహిః ॥ 53.
వర్ధమాన స్స్వకాలేన ముష్కవల్లంబ తే నిరుక్ । 53½.

తా॥ దుష్టంబులైన వాతశ్లేష్మమేదస్సులవలన కంఠమునకు వెలుపల గళగండ మను రోగము జనించును. ఇది నానాటికి వృద్ధిజెందుచు ఉపద్రవరహితమై వృషణము వలె కంఠమున వ్రేలాడుచుండును.

## వాతజగళగండరోగలక్షణము.

శ్లో॥ కృష్ణోఽరుణో వా తోదాఢ్య స్సవాతా త్కృష్ణరాజిమాన్ ॥
వృద్ధస్తాలుగళే శోషం కుర్యా చ్చవిరసాస్యతామ్ । 54½.

తా॥ వాతమువలనపుట్టినగళగండము నల్లగ లేక యెఱ్ఱగ పోట్లతోగూడినదిగ నల్లనిరేఖలు నిండియుండునదిగ నుండును. ఇదివృద్ధిజెంది లోదౌడ కంఠము వీనియందు శోషను కలుగజేసి నోటిని విరసముగజేయును.

## కఫజగళగండరోగలక్షణము.

శ్లో॥ స్థిర స్సవర్ణః కండూమాన్ శీతస్పర్శో గురుః కఫాత్ ॥ 55.
వృద్ధ స్తాలుగళే లేపం కుర్యా చ్చ మధురాస్యతామ్ । 55½.

తా॥ ప్రకోపించియుండు కఫమువలన జనించిన గళగండము గట్టిగ కంఠముతో సమానవర్ణము గలదిగ దురదకలదిగ శీతస్పర్శము గలదిగ గురువుగ నుండును. ఇది వృద్ధిజెందినదై లోదౌడి కంఠము వీనియందు లేపమును గలుగజేయును.

## మేదోగళగండలక్షణము.

శ్లో॥ మేదస శ్లేష్మవద్ధానివృద్ధో స్సోఽనువిధీయతే । 56.
దేహం వృద్ధశ్చ కురుతేగళే శబ్దం స్వరేఽల్పతామ్ ।

తా॥ వృద్ధిజెందిన మేదస్సువలన జనించిన గళగండరోగమునందు కఫజగళగండమునకు చెప్పియుండు లక్షణములన్నియు నుండును. మఱియు నా మేదోగళగండరోగమునందు శరీరము వృద్ధిజెందిన వృద్ధియు క్షయించిన క్షయమును వృద్ధిజెందునపుడు కంఠమున నొకవిధమైన శబ్దమును స్వరమునకు హానియును కలుగును.

## వాతజస్వరఘ్నరోగలక్షణము.

శ్లో॥ శ్లేష్మరుద్ధానిలగతి శ్శుష్కకంఠో హతస్వరః ॥ 57.
తామ్యన్ ప్రసక్తం శ్వసితియేన సస్వరహానిలాత్ । 57½.

తా॥ దుష్టంబైన శ్లేష్మముచే వాతమార్గమడ్డగింపబడిన అందువలన కంఠము కుష్కించి స్వరముహీనతనొంది కడుకష్టముతో రోగి శ్వాసమును విడుచును. ఇది వాతజ స్వరఘ్నరోగమని పలుగును. ఇటుల (18) రోగములు కంఠమునందు జనించును.

## ముఖపాకరోగలక్షణము.

శ్లో॥ కరోతి వదనస్యాంత ర్వ్రణాన్ సర్వసరోనిలః ॥ 58॥
సంచారిణో ఉరుణాన్ రూక్షా నోష్ఠౌ తామ్రౌ చలత్వచౌ ।
జిహ్వా శీతాసహా గుర్వీ స్ఫుటితాకంటకాచితా ॥ 59.
వివృణోతి చ కృచ్ఛ్రేణ ముఖం పాకో ముఖస్య సః । 59½.

తా॥ శరీరమందంతట సంచరించునట్టి వాతము నోటిలోపల యెఱ్ఱగ రూక్షగ ప్రసరించునదిగనుండు వ్రణములను కలుగజేయును. దానివలన పెదవులు యెఱ్ఱగనగును పెదవిపైచర్మమూడును. నాలుక శీతస్పర్శమును సహించకుండునదిగ పగిలినదిగ ముండ్లు బారినదిగ లావుగనగును. ఇది ముఖపాకరోగమనబడును. దీనియందు రోగి నోటిని కడుకష్టముతో తెరుచును.

## ఊర్ధ్వగదరోగలక్షణము.

శ్లో॥ అధః ప్రతిహతో వాయు రర్శో గుల్మకఫాదిభిః ॥ 60.
యాత్యూర్ధ్వం వక్త్రదౌర్గంధ్యం కుర్వన్నూర్ధ్వగద స్తు సః ।

తా॥ అర్శస్సు గుల్మము కఫము మొదలగువానిచే వాతము అధోభాగమునం దడ్డగింపఁబడి నోటియందు దుర్గంధమును కలుగజేయుచు నూర్ధ్వభాగమును జేరును. దీనిని ఊర్ధ్వగదమని వచించుదురు.

## పిత్తజముఖపాకరోగలక్షణము.

శ్లో॥ ముఖస్య పిత్తజే పాకే దాహోషే తిక్తవక్త్రతా ॥ 61.
క్షారోక్షితక్షతసమా వ్రణా

తా॥ పిత్తజముఖపాకరోగమునందు సర్వాంగతాపము మంట నోటియందు చేదు వ్రణమునందు వ్రతగిలిన నట్టియుపద్రవములుగల వ్రణములు జనించును.

## రక్తజముఖపాకలక్షణము.

శ్లో। స్తద్వచ్చ రక్తజే । 61½.

తా॥ దుష్టరక్తమువలన జనించిన ముఖపాకరోగమునందు పిత్తజముఖపాకమునకు చెప్పినలక్షణములు కలిగియుండును.

కఫజముఖపాకరోగలక్షణము.

శ్లో॥ కఫజే మధురాస్యత్వం కండూమత్పిచ్ఛిలా వ్రణాః ॥ 62.

తా॥ కఫజముఖపాకమునందు నోటియందు తీపురసము జిగట దురదతోగూడినదిగ నుండువ్రణములు జనించును.

ముఖార్బుదరోగలక్షణము.

శ్లో॥ అంతః కపోలమాశ్రిత్య శ్యావపాండు కఫోర్బుదమ్ ।
కుర్యాత్తత్పాటితంభిన్నం మృదితం చ వివర్ధతే ॥ 63.

తా॥ కఫమువృద్ధిజెంది దవడలోభాగము నాశ్రయించి కొంచెము నల్లగ తెల్లగనుండు అర్బుదరోగమును కలుగజేయును. దీనిని ఛేదించినను మర్దించినను మరల వృద్ధిజెందుచునుండును.

సన్నిపాతముఖపాకరోగలక్షణము.

శ్లో॥ ముఖపాకో భవేత్సాస్రైస్సర్వైస్సర్వాకృతి ర్మలైః । 63½.

తా॥ రక్తముతో గూడియుండు వాతాదిదోషములచే జనించిన ముఖపాకరోగమునందు వాతాదిముఖపాక లక్షణంబులన్నియు కలుగును.

పూతివక్త్రరోగలక్షణము.

శ్లో॥ పూత్యాస్యతా చ తైరేవ దంతకాష్ఠాదివిద్విషః ॥ 64.

తా॥ దంతకాష్ఠాదులచే దంతశుద్ధిని జేయకుండువానికి వాతాది త్రిదోషప్రకోపమువలన నోటియందు దుర్గంధము కలుగును.

ముఖరోగసంఖ్య.

శ్లో॥ ఓష్ఠే గండే ద్విజే మూలే జిహ్వాయాం తాలుకే గళే ।
వక్త్రే సర్వత్ర చేత్యుక్తాః పంచసప్తతి రామయాః ॥ 65.
ఏకాదశైకో దశ చ త్రయోదశ తథా చ షట్ । 65½.
అష్టా వష్టాదశాష్టౌ చ క్రమాత్

తా॥ పెదవియందు (11) చెక్కిళ్లయందు (1) దంతములయందు (10) దంతమూలములయందు (13) నాలుకయందు (6) లోదౌడయందు (8) కంఠమునందు (18) నోటిలోపల (8) ఇటులనోటియందంతట (75) రోగములుజెప్పబడినవి.

## అసాధ్యముఖరోగములు.

శ్లో॥ తేష్వనుపక్రమాః ॥ 66.
కరాళో మాంసరక్తోష్ఠౌ వర్బుదాని జలా ద్వినా ।
కచ్ఛప స్తాలుపిటకాగళౌఘు స్సుషిరో మహాన్ ॥ 67.
స్వరఘ్నోర్ధ్వగదశ్యావ శ్శతఘ్నీ వలయాలసాః ।
నాడ్యోష్ఠకోపో నిచయా ద్రక్తా త్సన్నైవ్ఛ రోహిణీ ॥ 68.
దశనే స్ఫుటితే దంతభేదః పక్వోపజిహ్వికా ।
గళగండస్వరభ్రంశః కృచ్ఛ్రోచ్ఛ్వాసో ఽతివత్సరః ॥ 69.
యాప్యస్తు హర్షోభేద శ్చ శేషాన్ శస్త్రౌషధైర్జయేత్ । $69\frac{1}{2}$.

తా॥ పై (75) ముఖరోగములలో కరాళము, మాంసజోష్ఠరోగము, రక్తజోష్ఠరోగము, జలార్బుదము తప్పయితర అర్బుదరోగములు, కచ్ఛపము, తాలుపిటక, గళౌఘము, మహాసుషిరము స్వరఘ్నమను కంఠరోగము ఊర్ధ్వగదమను వక్త్రరోగము శ్యావరోగముశతఘ్నీవలయమను కంఠరోగములు అలసము అధిజిహ్వము అను జిహ్వారోగములు సన్నిపాతనాడీ దంతమూలరోగములు సన్నిపాతజోష్ఠకోపము రక్తజరోహిణి సన్నిపాతజరోహిణి దంతభేదము పక్వోపజిహ్వికా గళగండము స్వరభ్రంశము ఒక సంవత్సరమునకు పైబడిన కృచ్ఛ్రోచ్ఛ్వాసము యివి చికిత్సయందు దసాధ్యంబులు. దంతహర్షము దంతభేదము యీరెండును యాప్యంబులు. తక్కిన ముఖరోగములను నిక చెప్పబోయెడు యధ్యాయములో నాయారోగములకు చెప్పియుండు ప్రకారము శస్త్రము ఔషధము వీనిచే చికిత్సింపవలయును.

ఏకవింశాధ్యాయము - ముగిసెను.

శ్రీ ర స్తు.

# ద్వావింశాధ్యాయము.

ముఖరోగవిజ్ఞానీయాధ్యాయ నిరూపణానంతరము ముఖరోగప్రతిషేధాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## ముఖరోగప్రతిషేధాధ్యాయప్రారంభము.

సూ॥ అథాతో ముఖరోగప్రతిషేధం వ్యాఖ్యాస్యామః।
ఇతి హ స్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ ముఖరోగవిజ్ఞానీయాధ్యాయ నిరూపణానంతరము నోటిలో జనించునట్టి రోగములకు చికిత్సలను తెలియఁబఱచునట్టి ముఖరోగప్రతిషేధమను నీయధ్యాయమును వివరించెదను.

### ఖండోష్ఠరోగచికిత్స.

శ్లో॥ ఖండోష్ఠస్య విలిఖ్యాన్తౌ స్యూత్వా వ్రణవదాచరేత్ ।

తా॥ ఖండోష్ఠమనురోగముగలవానికి స్నేహస్వేదకర్మలను చేయించి పెదవి కొనలను శస్త్రముచేగీరి వాటినొకటిగాచేర్చి తెల్లబట్టనూత్రముచేకుట్టి సద్యోవ్రణమునకుచెప్పియుండునటుల (100) పర్యాయములు కడగబడిన నేతిని లేపనము చేయించి వ్రణమునకుపైన కబళికను ప్రయోగించి చికిత్సింపవలయును.

### ఖండోష్ఠరోగమున యష్టిమధుకాదితైలము.

శ్లో॥ యష్టీ జ్యోతిష్మతీ రోధ్ర శ్రావణీశారిబోత్పలైః ॥ 1.
పటోల్యా కాకమాచ్యా చ తైల మభ్యంజనం పచేత్ । 1½.

తా॥ యష్టిమధుకము జ్యోతిష్మతి (అనగావెక్కుడుతీఁగె) లొద్దుగు, బోడతరము, నల్లసుగంధిపాల, నల్లకలువపొట్ల, కామంచి వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి నువ్వులనూనెలో కలిపి తైలపాకవిధిగ వండి ఖండోష్ఠరోగమునకు పూయవలయును.

### ఖండోష్ఠరోగమునకు నస్యతైలము.

శ్లో॥ నస్యం చ తైలం వాతఘ్నమధురస్కంధసాధితమ్ ॥ 2.

తా॥ ఖండోష్ఠరోగమునందు వాతహరద్రవ్యములు మధురవర్గద్రవ్యములు వీనితో పక్వము చేయఁబడిన తైలముచే నస్యమును చేయించవలయును.

వాతోష్ఠరోగమునకు మహాస్నేహము.

శ్లో॥ మహాస్నేహేన వాతౌష్ఠే సిద్ధేనాక్తః పిచుస్థితః ।
దేవధూపమధూచ్ఛిష్టగుగ్గుల్వమరదారుభిః ॥ 3.

తా॥ వాతమువలన జనించిన ఓష్ఠరోగమునందు సర్జరసము, మైనము, గుగ్గిలము, దేవదారు అనువానిని మహాస్నేహములో కలిపి పక్వముచేసి అందులో ప్రత్తిని తడిపి పెదవిపై వేయవలయును. ఘృతము, మజ్జ, వసా, తైలము ఈ నాల్గింటి నొకటిగా చేర్చిన మహాస్నేహమందురు.

వాతోష్ఠరోగప్రతిసారణము.

శ్లో॥ యష్ట్యాహ్వ చూర్ణయుక్తేన తేనైవ ప్రతిసారణమ్ । 3½.

తా॥ వాతోష్ఠరోగమునందు యష్టిమధుకచూర్ణమును పైచెప్పిన మహాస్నేహముతోచేర్చి ప్రతిసారణము చేయించవలయును.

వాతోష్ఠరోగమునకు స్వేదనస్యములు.

శ్లో॥ నాడ్యోష్ఠం స్వేదయేద్దుగ్ధసిద్ధై రేరండపల్లవైః ॥ 4.
ఖండోష్ఠవిహితం నస్యంతస్య మూర్ధ్ని చ తర్పణమ్ । 4½.

తా॥ వాతోష్ఠరోగమునకు ఆవుపాలలో ఆముదపుచిగుళ్లను వైచి చక్కఁగ కాచి నాడిచేస్వేదకర్మను చేయించి ఖండోష్ఠరోగమునకు చెప్పియుండు నస్యములను శిరోభ్యంగమును చేయవలయును.

పిత్తాభిఘాతోష్ఠచికిత్స.

శ్లో॥ పిత్తాభిఘాతజావోష్ఠౌ జలౌకోభి రుపాచరేత్ ॥ 5.
రోధ్రసర్జరసక్షౌద్రమధుకైః ప్రతిసారణమ్ ।
గుడూచీయష్టిపత్రంగసిద్ధమభ్యంజనే ఘృతమ్ ॥ 6.
పిత్తవిద్రధివచ్చాత్ర క్రియా

తా॥ పిత్తజోష్ఠరోగము అభిఘాతజోష్ఠరోగము ఈ రోగములకు జలగలచే రక్తస్రావము చేయించి లొద్దుగు, సర్జరసము, తేనె, యష్టిమధుకము వీనిచే ప్రతిసారణమును తిప్పతీగె, యష్టిమధుకము, రక్తచందనము వీనిని సమభాగములుగ

గ్రహించి నూరి ఆవునేతిలో కలిపి సిద్ధముచేయఁబడిన ఘృతముచే యభ్యంజనమును పిత్తవిద్రధిరోగమునకు చెప్పినటుల చికిత్సలను చేయవలయును.

## రక్తజోష్ఠచికిత్స.

శ్లో॥ శోణితజే ఽపి చ । 6½.
ఇదమేవ భవేత్కార్యం కర్మ

తా॥ దుష్టరక్తమువలన జనించిన ఓష్ఠరోగమునందు పిత్తాభిఘాతజోష్ఠములకు చెప్పిరయుండు చికిత్సలను చేయవలయును.

## కఫజోష్ఠచికిత్స.

శ్లో॥ ఓష్ఠే తు కఫోత్తరే ॥ 7.
పాఠాక్షారమధువ్యోషైః హృతాస్రే ప్రతిసారణమ్ ।
ధూమనావనగండూషాః ప్రయోజ్యాశ్చ కఫచ్ఛిదః ॥ 8.

తా॥ కఫజోష్ఠరోగమునకు తొలుత రక్తమోక్షణమును చేయించి పిదప చిరుబొద్ది, సర్జక్షారము, తేనె, త్రికటుకములు వీనిచే ప్రతిసారమును కఫహరములైన ధూమపానసస్య గండూషములను చేయించవలయును.

## మేదోజోష్ఠచికిత్స.

శ్లో॥ స్విన్నం భిన్నం విమేదస్కం దహేన్మేదోజ మగ్నినా ।
ప్రియంగులోధ్రత్రిఫలామాక్షికైః ప్రతిసారయేత్ ॥ 9.

తా॥ మేదస్సువలన జనించిన ఓష్ఠరోగమునందు స్వేదకర్మను చేయించి యా రోగమును చీల్చి లోపనుండు మేదస్సును తీసివేసి నిప్పుచేకాల్చి పిదప ప్రేంకణము, లొద్దుగు, త్రిఫలములు, తేనె వీనితో ప్రతిసారణమును చేయించవలయును.

## జలార్బుదరోగచికిత్స.

శ్లో॥ నక్షౌద్రాఘర్షణం తీక్ష్ణాభిన్నశుద్ధే జలార్బుదే ।
అవగాఢేఽతివృద్ధే వా క్షారాగ్నిర్వా ప్రతిక్రియా ॥ 10.

తా॥ జలార్బుదరోగమునం దారోగమును భేదించి శుద్ధమైన పిదప పిప్పళ్ళు, మిరియాలు మొదలగు తీక్ష్ణద్రవ్యములను తేనెలో చాది ఆరోగమునకు పైన రుద్దవలయు. యారోగములోపలికి దిగియుండినను లేక వృద్ధినొందియుండినను దానిని క్షారముచే గాని నిప్పుచే గాని కాల్చవలయును.

### గండాలజీచికిత్స.

శ్లో॥ ఆమాద్యవస్థాస్వలజీం గండే శోఫవదాచరేత్ । 10½.

తా॥ కపాలమునందు జనించిన అలజీరోగము అపక్వాదిగమందు నప్పుడు దానికి శోఫరోగమునకు చెప్పియుండునటుల చికిత్సింపవలయును.

### శీతదంతచికిత్స.

శ్లో॥ స్విన్నస్య శీతదంతస్య పాళీం విలిఖితాం దహేత్ ॥ 11.
తైలేన ప్రతిసార్యా చ సక్షౌద్రఘనసైంధవైః ।
దాడిమత్వగ్వరాతార్క్ష్యకాంతాజంబ్వాస్థినాగరైః ॥ 12.
కబళః క్షీరిణాం క్వాథై రణుతైలం చ నావనమ్ ।

తా॥ శీతదంతమను రోగమునందు స్వేదకర్మను చేయించి వ్రీహిముఖమను శస్త్రముచే దంతపాళిని ఛేదించి నువ్వులనూనెచే కాల్చవలయును. దానిమ్మబెరడు, త్రిఫలములు, రసాంజనము, నేరేడువిత్తులు, సొంటి, సైంధవలవణము, తుంగముస్తలు, తేనె అనువానితో ప్రతిసారణమును చేయించవలయును. క్షీరివృక్ష కషాయములచే కబళమును అణుతైలముచే నస్యమును చేయించవలయును.

### దంతహర్షభేదచికిత్స.

శ్లో॥ దంతహర్షే తథా భేదే సర్వా వాతహరా క్రియా ॥ 13.
తిలయష్టీమధుశ్శృతం క్షీరం గండూషధారణమ్ ।

తా॥ దంతభేదము, దంతహర్షము అనునీరోగములయందు వాతహర చికిత్సల నన్నిటిని చేసి నువ్వులు, యష్టిమధుకము వీనితో కాచబడిన ఆవుపాలచే గండూషమును ధరింపజేయవలయును.

### దంతచాలరోగచికిత్స.

శ్లో॥ సస్నేహం దశమూలాంబు గండూషః ప్రచలద్విజే ॥ 14.
తుత్థరోధ్రకణాశ్రేష్ఠాపత్తంగపటుఘర్షణమ్ ।
స్నిగ్ధాశ్శీల్యా యథావస్థం నస్యాన్నకబళాదయః ॥ 15.

తా॥ దంతములు చలించుచుండిన దశమూలకషాయములో నువ్వులనూనెను చేర్చి గండూషమును చేయించవలయును. మైలుతుత్తము, లొద్దుగు, పిప్పళ్ళు, త్రిఫలములు, పత్తంగము (అనగా రక్తచందనము,) సైంధవలవణము వీనినిచక్కగ చూర్ణముచేసి

దంతములపై రుద్దవలయును. మఱియు స్నిగ్ధముగనుండు నస్యము, అన్నము, కబళము మొదలగువాని నాయాయవస్థాను గుణముగ పలుమారు చేయుచుండవలయును.

అధిదంతరోగచికిత్స.

శ్లో॥ అధిదంతకమాలిప్తం యదా క్షారేణ జర్జరమ్ ।
కృమిదంత మివోత్పాట్య తద్వచ్చోపచరే త్తదా ॥ 16.
అనవస్థితర క్తే చ దగ్ధే వ్రణవత్ క్రియా । 16½.

తా॥ అధిదంతరోగమునందు నాదంతములకు సర్జక్షారమును లేపనముచేసి శిథిలమునొందియుండునపుడు దానిని కృమిదంతమువలె పెరికి చికిత్సింపవలయును. అధిదంతమును పీకునపుడు నాస్థానమునందు రక్తము విశేషముగ స్రవించిన నాస్థానమును నిప్పుచేకాల్చి పిదప వ్రణమునకు చెప్పియుండు నటుల చికిత్సింపవలయును.

దంతశర్కరారోగచికిత్స.

శ్లో॥ అహింసన్దంతమూలాని దంతేభ్య శ్శర్కరాం హరేత్ ॥ 17.
క్షారచూర్ణై ర్మధుయుతై స్తత శ్చ ప్రతిసారయేత్ । 17½.

తా॥ దంతశర్కరరోగమున దంతమూలములకు పీడకలుగకుండా కడుజాగరూకతతో దంతములయందుండు శర్కరను దంతలేఖనక శస్త్రముచే తీసివేసి క్షారచూర్ణములో తేనెను కలిపి ప్రతిసారణము చేయించవలయును.

కపాలికారోగచికిత్స.

శ్లో॥ కపాలికాయా మప్యేవం హార్షోక్తం చ సమాచరేత్ ॥ 18.

తా॥ కపాలికయను దంతరోగమునందు దంతశర్కర, దంతహర్షము అనురోగములకు చెప్పియుండు చికిత్సలనన్నిటిని చేయవలయును.

కృమిదంతరోగచికిత్స,

శ్లో॥ జయే ద్విస్రావణై స్స్విన్న మచలం క్రిమిదంతకమ్ ।
స్నిగ్ధై శ్చాలేపగండూషనస్యాహారై శ్చలాపహైః ॥ 19.
గుడేన పూర్ణం సుషిరం మధూచ్ఛిష్టేన వాదహేత్ ।
సప్తచ్ఛదార్కక్షీరాభ్యాం పూరణం కృమిశూలజిత్ ॥ 20.

తా॥ కృమిదంతరోగమునందు దంతములు చలింపక యుండినయెడల వాటిస్వేదకర్మను చేయించి రక్తమోక్షణమును చేయవలయును. పిదప స్నిగ్ధముగ వాతహరములగనుండు లేపనము గండూషము నస్యము ఆహారము వీనిని చేయించవలయును.

ముత్తియు దంతద్వారములయందు బెల్లమునుగాని మైనమునుగాని నిండించి నిప్పులో కాల్చబడిన కుజ్జశలాకుచే కాల్చవలయును లేక ఏడాకులపొన్న పాలనుగాని జిల్లేడు పాలనుగాని యాదంతద్వారములయందు నిండించిన కృమిశూలలుహరించును.

కృమిదంతశూలహరచికిత్స.

శ్లో॥ హింగుకట్ఫలకాసీసస్వర్జికాకుష్ఠవేల్లజమ్ ।
రజో రుజం జయత్యాశు వస్త్రస్థం దశనే ధృతమ్ ॥ 21.

తా॥ ఇంగువ, గుముడుచేకు, పువ్వుకాశీసము, స్వర్జికాక్షారము, చెంగల్వకోష్టు, మిరియాలు వీనిచూర్ణమును వస్త్రములోమూటగట్టి దంతిములకుపైన నుంచుకొనిన కృమిశూలలు శమించును.

కృమిదంతమునకు గండూషము.

శ్లో॥ గండూషం ధారయే త్తైలమేభి రేవ చ సాధితమ్ ।
క్వాథై ర్వా యుక్తమేరండద్వివ్యాఘ్రీభూకదంబజైః ॥ 22.

తా॥ పైచెప్పిన యింగువ మొదలగు ద్రవ్యములతో సిద్ధముచేయబడిన తైలముచే రోగికి గండూషమును చేయించవలయును లేక ఆముదపుచెట్టు, ములక, పెద్దములక నేలకడిమి అనువానిని యుదకములోవైచి కషాయముకాచి దానిని నువ్వులనూనెలో కలిపి గండూషమును ధరింపజేయవలయును.

శూలయుక్తదంతోత్పాటనము.

శ్లో॥ క్రియాయోగై ర్బహువిధై రిత్యశాంతరుజంభృశమ్ । 22½.
దృఢమప్యుద్ధరేద్దంతం పూర్వం మూలాద్విమోక్షితమ్ ॥ 23.
సందంశకేన లఘునా దంతనిర్ఘాతనేన వా ।
తైలం సయష్ట్యాహ్వరజో గండూషో మధునా తతః ॥ 24.

తా॥ పైచెప్పిన యనేకవిధచికిత్సలనుజేసియు ఆకృమిదంతశూలశమించక యుండిన నాదంతము చలించకయుండినను దానిని సందంశకమనుయంత్రము చేతగాని దంతనిర్ఘాతమను యంత్రముచేతగాని తీసివైచి వానికి యష్టిమధుకచూర్ణము చేర్చబడిన తైలమును గాని తేనెను గాని గండూషమునందు ధరింపజేయవలయును.

దంతశూలహరనస్యము.

శ్లో॥ తతో విదారియష్ట్యాహ్వశృంగాటకకశేరుభిః ।
తైలం దశగుణక్షీరం సిద్ధంయుంజీత నావనమ్ ॥ 25.

తా॥ నేలగుమ్మడు, యష్టిమధుకము, వరికెగడ్డ, తుంగముస్తలు వీనినిసమభాగములుగ గ్రహించి కల్కముచేసి నువ్వులనూనెలో కలిపి నూనెకు బదింతలావుపాలను చేర్చి తైలపాకవిధిగవండి నస్యము చేయించిన దంతశూలలు హరించును.

దంతోత్పాటననిషేధము.

శ్లో॥ కృశదుర్బలవృద్ధానాం వాతార్తానాం చ నోద్ధరేత్ ।
నోద్ధరే చ్చోత్తరందంతం బహూపద్రవకృద్ధి సః ॥ 26.
ఏషా మప్యుద్ధృతై స్నిగ్ధస్వాదు శ్శీతైః క్రమోహితః । 26½.

తా॥ కృశులు, దుర్బలులు, వృద్ధులు, వాతరోగపీడితులు, వీరలదంతములను శస్త్రముచే పీకంజనదు. మఱియు పైభాగమునందుండు దంతములను సయితము నూడదీయందగదు. వానిని తీసివేసినచో అధికోపద్రవములు కలుగును. దంతములపెరికిన తోడనే స్నిగ్ధముగ, శీతముగ, మధురముగ నుండు చికిత్సలను చేయవలయును.

శీతాదరోగచికిత్స.

శ్లో॥ విస్రావితాస్రే శీతాదే సక్షౌద్రైః ప్రతిసారణమ్ ॥ 27.
ముస్తార్జునత్వక్త్రిఫలాఫలినీతార్క్ష్యనాగరైః ।
తత్కాథః కబళో నస్యం తైలం మధురసాధితమ్ ॥ 28.

తా॥ శీతాదరోగమునందు రక్తస్రావమును చేయించి తుంగముస్తలు, మద్దిపట్ట, త్రిఫలములు, ప్రేంకణము, రసాంజనము, సొంటి వీనిచూర్ణములో తేనెను గలిపి ప్రతిసారణమును చేయించవలయును. పైతుంగముస్తలు మొదలగువాని కషాయముచే కబళధారణమును మధురద్రవ్యములతో సిద్ధము చేయఁబడిన తైలముచే నస్యమును చేయించవలయును.

ఉపకుశరోగచికిత్స.

శ్లో॥ దంతమాంసా న్యుపకుశే స్విన్నా న్యుష్ణాంబుధారణైః ।
మండలాగ్రేణ శాకాదిపత్రైర్వా బహుశో లిఖేత్ ॥ 29.
తతశ్చ ప్రతిసార్యాణి ఘృతమండమధుద్రుతైః ।
లాక్షాప్రియంగుపత్తంగలవణోత్తమగైరికైః ॥ 30.
సకుష్ఠశుంఠీమరిచయష్టీమధురసాంజనైః ।
సుఖోష్ణో ఘృతమండోను తైలం వాకబళగ్రహః ॥ 31.
ఘృతం చ మధురై స్సిద్ధం హితం కబళనస్యయోః । 31½.

తా॥ ఉపకుశరోగమునందు దంతమాంసములకు సుఖోష్ణముగనుండు ఉదకముచే గండూషధారణమును స్వేదకర్మను చేయించి మండలాగ్రమను శస్త్రముచే గాని శాకాదిపత్రమును శస్త్రముచే గాని దంతమాంసములను పలుమారుగీరి లత్తుక, చిత్రమూలము, ప్రేంకణము, పత్తంగము, సైంధవలవణము, కావిరాయి, చెంగల్వకోష్టు, సొంటి, మిరియాలు, యష్టిమధుకము, రసాంజనము అనువానిని నేతిబీరగడ, తేనె వీనిలో పక్వముచేసి ప్రతిసారణమును చేయించవలయును. పిదప సుఖోష్ణముగనుండు నేతిబీరగడచే గాని నువ్వులనూనెచే గాని కబళధారణమును చేయించవలయును. మఱియు మధురౌషధ కల్కములతో పక్వము చేయఁబడిన ఘృతముచే కబళమును నస్యమును జేసిన హితము కలుగును.

దంతపుప్పుటచికిత్స.

శ్లో॥ దంతపుప్పుటకే స్విన్నచ్ఛిన్నభిన్నవిలేఖితే ॥ 32.

యష్ట్యాహ్వసర్జికాశుంఠీసైంధవైః ప్రతిసారణమ్ । 32½.

తా॥ దంతపుప్పుటరోగమునందు దంతములకు స్వేదకర్మను చేయించి ఛేదన భేదనలేఖనంబులంజేసి పిదప యష్టిమధుకము, సర్జక్షారము, సొంటి, సైంధవలవణము అనువానిచే ప్రతిసారణమును జేయవలెను.

దంతవిద్రధిచికిత్స.

శ్లో॥ విద్రధౌ కటుతీక్ష్ణోష్ణరూక్షైః కబళలేపనమ్ ॥ 33.

ఘర్షణం కటుకాకుష్ఠవృశ్చికాళీయవోద్భవైః ।

రక్షేత్ పాకం హిమైః పక్వం పాట్యో దాహ్యోఽవగాఢకః ॥

తా॥ దంతవిద్రధిరోగమునందు కారముగ, తీక్ష్ణముగ, ఉష్ణముగ, రూక్షముగ నుండు కటుకరోహిణి, చెంగల్వకోష్టు, తేలుమణివిత్తులు అనువానిచే కబళము లేపనము ఘర్షణము వీనిని యొనర్పవలయును. శీతవీర్యముగల యౌషధముచే దంతవిద్రధి పాకమును జెందకుండునటుల రక్షింపవలయును. పక్వమైన దంతవిద్రధిని శస్త్రముచే ఛేదింపవలయును. లోపలికి జిగియుండుదానిని అగ్నిచే కాల్చవలయును.

సుషిరరోగచికిత్స.

శ్లో॥ సౌషిరే ఛిన్నలిఖితే సక్షౌద్రైః ప్రతిసారణమ్ ।

రోధ్రముస్తామిసిశ్రేష్ఠాతార్క్ష్యపత్తంగకింశుకైః ॥ 35.

సకట్ఫలైః కషాయైశ్చ తేషాం గండూషఇష్యతే ।

యష్టీరోధ్రోత్పలానంతాశారిబాగరుచందనైః ॥ 36.

సగైరికసితాపుండ్రైః స్నిగ్ధం తైలం చ నావనమ్ ‌। 36½.

తా॥ సౌషిరమను రోగమునకు ఛేదనలేఖనంబులంజేసి పిదప లొద్దుగు, తుంగ ముస్తలు, జటామాంసి, త్రిఫలములు, రసాంజనము పత్రాంగము, మోగుగు, గుముడు చేకు అనువాని చూర్ణములో తేనెను కలిపి ప్రతిసారణమును జేయవలయును. పైలొద్దుగు మొదలగు ద్రవ్యములకషాయముచే గండూషమును జేయించవలయును. యష్టిమధుకము, లొద్దుగు, నల్లకలువ, తిప్పతీగె లేక దూలగోవిల, నల్లసుగంధిపాల, అగరుచెక్క, చందనము, కావిరాయి, దంచదార, పుండ్రము అనువానికల్కముతో సిద్ధము జేయఁబడిన తైలముచే నస్యము జేయించవలయును.

అధిమాంసకరోగచికిత్స.

శ్లో॥ ఛిత్త్వాధిమాంసకం చూర్ణైః స్నక్షౌద్రైః ప్రతిసారయేత్ ॥ 37.
వచా తేజోవతీపాఠాస్వర్జికాయవశూకజైః ।
పటోలనింబత్రిఫలాకషాయః కబళో హితః ॥ 38.

తా॥ అధిమాంసకమను దంతరోగమును శస్త్రముచే ఛేదించి పిమ్మట వస, చెక్కుడుతీగె, చిరుబొద్ది, సర్జక్షారము, యవక్షారము అనువాని చూర్ణములో తేనెను కలిపి ప్రతిసారణమును జేయించవలయును. పొట్ల, వేము, త్రిఫలములు అనువాని కషాయముచే కబళమును చేయించవలయు.

విదర్భరోగచికిత్స.

శ్లో॥ విదర్భే దంతమూలాని మండలాగ్రేణ శోధయేత్ ।
క్షారం యుంజ్యాత్తతో నస్యం గండూషాది చ శీతలమ్ ॥ 39.

తా॥ విదర్భరోగమున దంతమూలమును మండలాగ్ర శస్త్రముచే ఛేదించి సర్జక్షారమును ప్రయోగించవలయును. పిదప శీతవీర్యద్రవ్యములతో సిద్ధముచేయఁబడిన నస్యగండూషములను జేయవలయును.

నాడీరోగచికిత్స.

శ్లో॥ సంశోధ్యోభయతః కాయం శిరశ్చోపచరేత్తతః ।
నాడీం దంతానుగాం దంతం సముద్ధృత్యాగ్నినా దహేత్ ॥ 40.
కుజ్జాం నైకగతిం పూర్ణాం మదనేన గుడేన వా ।
ధావనం జాతిమదనఖదిరస్వాదుకంటకైః ॥ 41.
క్షీరివృక్షాంబుగండూషో నస్యం తైలం చ తత్కృతమ్ ।

తా॥ విదర్భరోగమునందు వమనవిరేచనంబులను జేయించి శిరోవిరేచననస్యముచే శిరమును శోధించి దంతసమీపమందుండు వాడికి చికిత్స చేయవలయును. మఱియు వాదంతమును పెరికివేసి అచట బెల్లమును గాని మ్రుంగపండును గాని యుంచి నిప్పుచే కాల్చవలయును. జాజి, మ్రుంగ, చంద్ర, ఏనుగుదప్లేరు అనువానిచే దంతధావనమును చేయవలయును. క్షీరివృక్షకషాయముతో గండూషమును క్షీరివృక్షకషాయముతో సిద్ధముచేయఁబడిన తైలముచే నస్యమును ప్రయోగించవలయును.

## వాతజజిహ్వాకంటకరోగచికిత్స.

శ్లో॥ కుర్యాద్వాతోష్ఠకోపోక్తం కంటకే ష్వనిలాత్మసు ।  42.
జిహ్వాయాం

తా॥ వాతజ జిహ్వాకంటకరోగమున వాతజోష్ఠకోపరోగమునకు చెప్పియుండు చికిత్సలను చేయవలయును.

## పిత్తజజిహ్వాకంటకరోగచికిత్స.

శ్లో॥ పిత్తజాతేషు ఘృష్టేషు రుధిరే స్రుతే ।
ప్రతిసారణగండూషనావనం మధురైర్హితమ్ ॥  43.

తా॥ పిత్తమువలన జనించిన జిహ్వారోగమునందు వాలుకమలమునుగీచి రక్తస్రావమును చేయించి మధురౌషధములతో ప్రతిసారణమును గండూషమును నస్యమును ప్రయోగించవలయును.

## కఫజజిహ్వాకంటకరోగచికిత్స.

శ్లో॥ తీక్ష్ణైః కఫోత్థే ష్వప్యేవం సర్షపత్ర్యూషణాదిభిః ।  43½.

తా॥ కఫజజిహ్వాకంటకరోగమునందు నాకంటకములను గీచివేసి రక్తమోక్షణము చేయించి తీక్ష్ణముగనుండు ఆవాలు, త్రికటుకములు మొదలగువానిచే ప్రతిసారణగండూష నస్యములను ప్రయోగించవలయును.

## జిహ్వాలసరోగచికిత్స.

శ్లో॥ నవే జిహ్వాలసే ష్యేవం తంతుశస్త్రేణ న స్పృశేత్ ॥  44.

తా॥ జిహ్వాలసకరోగము క్రొత్తగనుండునపుడు పైచెప్పిన ప్రకారము తీక్ష్ణౌషధములచే ప్రతిసారణగండూషాదులను చేయించవలెను. శస్త్రముచే దానిని చికిత్సించఁజనదు.

అధిజిహ్వికారోగచికిత్స.

శ్లో॥ ఉన్నమ్య జిహ్వామాకృష్టాం బడిశేనాధిజిహ్వికామ్ ।
ఛేదయే న్మండలాగ్రేణ తీక్ష్ణోష్ణై ర్ఘర్షణాది చ ॥ 45.

తా॥ నాలుకను పైకెత్తి దాని క్రిందనుండు అధిజిహ్వకరోగమును బడిశమను యంత్రముచే నీడ్చిపట్టుకొని మండలాగ్రమను శస్త్రముచే ఛేదించి తీక్ష్ణముగ నుష్ణముగ నుండు నౌషధములచే ఘర్షణాదులను ప్రయోగించవలయు.

ఉపజిహ్వాచికిత్స.

శ్లో॥ ఉపజిహ్వాం పరిస్రావ్య యవక్షారేణ ఘర్షయేత్ ।

తా॥ ఉపజిహ్వకను శాకాదిపత్రశస్త్రముతో గాని అంగుళిశస్త్రముతో గాని ఛేదించి దానిమీఁద యవక్షారమును రుద్దవలయును.

గళశుండికాచికిత్స.

శ్లో॥ కఫఘ్నైశ్శుండికా సాధ్యా నస్యగండూషఘర్షణైః ॥ 46.

తా॥ శుండికారోగమునందు కఫహరమైన నస్యము గండూషము ఘర్షణము అను నీచికిత్సలను జేయవలయును.

గళశుండికయందు శస్త్రచికిత్స.

శ్లో॥ * ఏర్వారుబీజప్రతిమం వృద్ధాయామసిరాతతమ్ ।
అగ్రే నివిష్టం జిహ్వాయాఃబడిశాగ్ర్యవలంబితమ్ ॥ 47.
ఛేదయే న్మండలాగ్రేణ నాత్యగ్రే న చ మూలతః ।
ఛేదేఽత్యసృక్ క్షయాన్మృత్యు ర్హీనే వ్యాధి ర్వివర్ధతే ॥ 48.

తా॥ గళశుండికారోగము వృద్ధిజెందియుండిన నాలుకకొనయందలి నల్లగను నిడుపుగను నక్కదోసవిత్తులవలెను నుండు యాగళశుండికను బడిశాది శస్త్రములచే నీడ్చిపట్టుకొని మండలాగ్రమను శస్త్రముచే ఛేదింపవలయును. అటుల ఛేదించునపుడు మిక్కిలికొనయందుగాని మిక్కిలి మూలమునందుగాని ఛేదింపగూడదు. మిక్కిలి మూలమునందు ఛేదించిన విశేషముగ రక్తముకుయించి మరణము కలుగును. మిక్కిలి కొనలయందు ఛేదించిన పైరోగము మరలవృద్ధిజెందును.

గళశుండికయందు మరిచాదిఘర్షణము.

శ్లో॥ మరిచాతివిషాపాఠావచాకుష్ఠకుటన్నటైః ।

---

* ఉర్వారుబీజ.

ఛిన్నాయాం సపటుక్షౌద్రైర్ఘర్షణం కబళః పునః ॥ 49.
కటుకాతివిషాపాఠానింబరాస్నావచాంబుభిః । 49½.

తా॥ గళశుండికారోగమును శస్త్రమున ఛేదించి పిదప మిరియాలు, అతివస, చిరుబొద్ది, వస, చెంగల్వకోష్టు, దుంపిలము, సైంధవలవణము అనువానిని చూర్ణము చేసి అందులో తేనెను చేర్చి రుద్దవలయును. కటుకరోహిణి, అతివస, వేము, దుంప రాస్నము, వస అనువానికషాయముచే కబళమును జేయించవలయును.

## తాలుసంహత్యాదిచికిత్స.

శ్లో॥ సంఘాతే పుప్పుటే కూర్మే విలిఖ్యైవం సమాచరేత్ ॥ 50.

తా॥ దంతసంహతి, దంతపుప్పుటము, దంతకచ్ఛపము అనురోగములను పైగళశుండికారోగమునకు చెప్పియుండునటుల శస్త్రముచే ఛేదించి చికిత్సలను జేయవలయు.

## అపక్వతాలుపాకచికిత్స.

శ్లో॥ అపక్వే తాలుపాకే తు కాసీసక్షౌద్రతార్క్ష్యజైః ।
ఘర్షణం కబళః శీతకషాయమధురౌషధైః ॥ 51.

తా॥ తాలుపాకరోగము పక్వముకాకుండుటకు పూర్వము దానికి పుష్పకాసీసము, తేనె, రసాంజనము అనువానిచే ఘర్షణమును శీతముగ వగరుగ మధురముగ నుండు నౌషధములచే కబళమునుజేయించవలయును.

## పక్వతాలుపాకచికిత్స.

శ్లో॥ పక్వేఽష్టాపదవద్భిన్నే తీక్ష్ణోష్ణైః ప్రతిసారణమ్ ।
వృషనింబపటోలాద్యైస్తిక్తైః కబళధారణమ్ ॥ 52.

తా॥ తాలుపాకరోగము పక్వమైయుండినయెడల దానిని మండలాగ్రమను శస్త్రముచే అష్టాపదమువలె ఛేదించితీక్ష్ణముగ నుష్ణముగనుండు నౌషధములచే ప్రతిసారణమును ప్రయోగించవలయును. పిదప అడ్డసరము, వేము, చేతిపొట్ల, జాజి, గన్నేరు,తిప్పతీగె, కటుకరోహిణి, పసుపు, మ్రానిపసుపు, వేముచిగుళ్లు, వ్రాకుడు మొదలగు తిక్తద్రవ్య కషాయముల చేతను మధుతైలముచేతను కబళధారణమును జేయించవలయును.

## తాలుశోషచికిత్స.

శ్లో॥ తాలుశోషే త్వతృష్ణస్య సర్పిరుత్తరభక్తికమ్ ।

కణాశుంఠీశృతంపాన మమ్లై ర్గండూషధారణమ్ ॥ 53.

ధన్వమాంసరసాస్నిగ్ధాక్షీరసర్పిశ్చనావనమ్ । 53½.

తా॥ తాలుశోషరోగముగలవానికి దప్పిలేకుండిన ఉత్తరభక్తికమైన ఘృతమును పిప్పళ్లు, శుంఠి వీనితో కాచబడిన యుదకపానమును, కలి మొదలగు పుల్లని ద్రవ్యములచే గండూషధారణమును ఘృతాది జాంగలదేశ జంతుమాంసరసపానమును, ఆవుపాలు, నెయ్యి వీనిచే నస్యమును జేయించవలయును.

## కంఠరోగచికిత్స.

శ్లో॥ కంఠరోగే ష్వసృఙ్మోక్ష స్తీక్ష్ణై ర్నస్యాదికర్మ చ ॥ 54.

క్వాథః పానం చ దార్వీత్వఙ్నింబతార్క్ష్య కలింగజః ।

హరీతకీకషాయో వా పేయో మాక్షికసంయుతః ॥ 55.

తా॥ కంఠరోగములయందు రక్తమోక్షణమును తీక్ష్ణములగునుండు ద్రవ్యములచే నస్యగండూషాదులను, మ్రానిపసుపు, లవంగపట్ట, వేము, రసాంజనము, కొడిశవిత్తులు అనువానికషాయపానమును లేక తేనెను జేర్చిన కరక్కాయ కషాయపానమును జేయించవలయును.

## కంఠరోగమునందు కబళాదిధారణము.

శ్లో॥ శ్రేష్ఠావ్యోషయవక్షారదార్వీద్వీపిరసాంకనైః ।

సపాఠాతేజినీనింబై స్స్నూక్తగోమూత్రసాధితైః ॥ 56.

కబళో గుటికా చాత్ర కల్పితా ప్రతిసారణమ్ । 56½.

తా॥ కంఠరోగములకు త్రిఫలములు, త్రికటుకములు, యవక్షారము, మ్రానిపసుపు, వ్రాకుడు, రసాంజనము, చిరుబొద్ది, పెక్కుడుతీగె, వేము అనువానిని పులికడుగు, గోమూత్రము వీనిలోచేర్చి చక్కగకాచి దానిచే కబళధారణమును జేయించవలయు. పైత్రిఫలాదిద్రవ్యముల పైకషాయముతో నూరి గుటికలు చేసి ప్రతిసారణము జేయించవలయును.

## కంఠశూలహరలేపము.

శ్లో॥ నిచులం కటభీముస్తం దేవదారుమహౌషధమ్ ॥ 57.

వచా దంతీ చ మూర్వా చ లేపః కోష్ణోఽర్తిశోఫహః । 57½.

తా॥ నీరుప్రబ్బలి, వల్లగినియ, తుంగముస్తలు, దేవదారు, సొంటి, వస, దంతి చెట్టు, చాగ అనువానినినూరిసుఖోష్ణముగ లేపనము జేసిన కంఠమునందుగల నొప్పి, వాపుహరించును.

## వాతరోహిణీచికిత్స.

శ్లో॥ అథాంత ర్బాహ్యతః స్విన్నాం వాతరోహిణికాం లిఖేత్ ॥ 58.
అంగులీశస్త్రకేణాశు పటుయుక్తనఖేన వా।
పంచమూలాంబుకబళ స్తైలం గండూషనావనమ్ ॥ 59.

తా॥ వాతజరోహిణిరోగముకలవానియొక్క బాహ్యాభ్యంతరములకు స్వేద కర్మనుచేయించి అంగుళిశస్త్రముచేగాని సైంధవలవణముతో గూడియుండు నఖముచే గాని శీఘ్రముగ ఛేదింపవలయును. పంచమూలకషాయముచే కబళమును, నువ్వుల నూనెచే నస్యమును గండూషమును జేయించవలయును.

## పిత్తరోహిణీచికిత్స.

శ్లో॥ విస్రావ్యపిత్తసంభూతాం సితాక్షౌద్రప్రియంగుభిః।
ఘృష్టే త్సరోధ్రపత్తంగైః కబళః క్వథితై శ్చ తైః ॥ 60.
ద్రాక్షాపరూషకక్వాథో హితశ్చ కబళగ్రహే।

తా॥ పిత్తమువలన జనించినరోహిణీరోగమును భేదించి అందులోనుండు దుష్ట రక్తమును వెలిపఱచి పంచదార, తేనె, ప్రేంకణము, లొద్దుగు, పత్తంగము (అనఁగా రక్తచందనము) వీనిని నూరి రుద్దవలయును. పైపంచదారాది ద్రవ్యములను ఉదకములో నైచికాచినకషాయముచేతను, ద్రాక్షపండు, పేరీత వీనికషాయముచేతను కబళ ధారణము చేయించవలయును.

## రక్తజరోహిణీచికిత్స.

శ్లో॥ ఉపాచరే దేవమేవ ప్రత్యాఖ్యాయాస్రసంభవామ్ ॥ 61.

తా॥ రక్తమువలన కలిగిన రోహిణీరోగమసాధ్యమగుటంజేసి దానిని చికిత్స యందు వర్జింపవలయును. అయినను దానిని పిత్తజరోహిణికి చెప్పియుండునటుల చికిత్సింపవలయును.

## కఫజరోహిణీచికిత్స.

శ్లో॥ సాగారధూమైః కటుకైః కఫజాం ప్రతిసారయేత్।
నస్యగండూషయో స్తైలం సాధితం చ ప్రశస్యతే ॥ 62.
అపామార్గఫలశ్వేతాదంతీజంతుఘ్నసైంధవైః। 62½.

తా॥ కఫమువలన జనించిన రోహిణీరోగమునందు కవళధూమము కటువర్గములో చెప్పియుండు ద్రవ్యములు వీనినినూరి ప్రతిసారణమును చేయించవలయును. ఉత్త రేణువిత్తులు, శ్వేతా (అవంగావిష్ణుక్రాంతయు) దంతి, వాయువిడంగములు, సైంధ వలవణము వీనిని సమభాగములుగ గ్రహించి నూరి నువ్వులనూనెలో కలిపి చక్కగ కాచి కఫజరోహిణి యందు నస్యగండూషములను చేయించవలయును.

బృందశాలూకాదిచికిత్స.

శ్లో॥ తద్వచ్చ బృందశాలూకతుండికేరీగిలాయుషు ॥ 63.

తా॥ బృందము, శాలూకము, తుండికేరీ, గిలాయు అనునీరోగములయందు కఫజరోహిణీరోగమునకు చెప్పినయుండుచికిత్సలను చేయవలయును.

కంఠవిద్రధిచికిత్స.

శ్లో॥ విద్రధౌ స్రావితే శ్లేష్మా రోచనాతార్క్ష్య శైరికైః।
సరోధ్రపటుపత్తంగకణ్వైః గండూషఘర్షణే ॥ 64.

తా॥ విద్రధిరోగమును శస్త్రముచేభేదించి రక్తమును స్రవింపజేసి పిదప త్రిఫలములు, గోరోచనము, రసాంజనము, కావిరాయి, లొద్దుగు, సైంధవలవణము, రక్తచందనము, పిప్పళ్లు వీనినుదకములోవైచి చక్కగ కాచి గండూషమును చేయించ వలయును. మఱియు పై ద్రవ్యములననూరి రోగముమీఁద రుద్దవలయును.

వాతజగళగండచికిత్స.

శ్లో॥ గళగండః పవనజ స్స్విన్నో నిస్సృతశోణితః।
తిలై ర్బీజై శ్చలట్వోమా ప్రియాళశణసంభవైః॥ 65.
ఉపనాహ్యో వ్రణే రూఢే ప్రలేప్యశ్చ పునః పునః।
శిగ్రుతిల్వకతర్కారీగజకృష్ణాపునర్నవైః॥ 66.
కాలామృతార్కమూత్రై శ్చ పుష్పై శ్చ కరహాటజైః।
ఏకై షికాన్వితైః పిష్టై స్సురయా కాంజికేన వా ॥ 67.

తా॥ వాతమువలన బుట్టిన గళగండరోగమునకు స్వేదకర్మ రక్తస్రావము వీనిని చేయించి నువ్వులనూనె, కుసుంబవిత్తులు, క్రానుగు, అగసివిత్తులు, ప్రేంకణపు విత్తులు, జనపవిత్తులు వీనిచే నుపనాహస్వేదము జేయవలయును. వ్రణము కొంచెము శమించిన పిదప మునగ, తిల్వకమను గ్రంథ్యము, తక్కెడ, ఏనుగుపిప్పళ్లు, తెల్ల గలిజేరు, పెద్దనిలివేళ్లు, తిప్పతీగవేళ్లు, జిల్లేడువేళ్లు, తామరపువ్వు లేక ప్రంగ

ఉప్పు, తెల్లతెగడ వీనిని సురయను మద్యముతోగాని, పులికడుగుతోగాని నూరి పలుమారు లేపనము చేయించవలయును.

వాతజగళగండమునకు గుడూచ్యాదితైలము.

శ్లో॥ గుడూచీనింబకుటజహంసపాదీబలాద్వయైః ।
సాధితం పాయయేత్తైలం సకృష్ణాదేవదారుభిః ॥ 68.

తా॥ తిప్పతీఁగె, వేము, కొడిసె, హంసపాది, పెద్దముత్తవపులగము, చిన్నముత్తవపులగము, పిప్పళ్ళు, దేవదారు వీని కల్కముతో పక్వము చేయఁబడిన తైలమును గళగండరోగికి పానము చేయించవలయును.

కఫజగళగండచికిత్స.

శ్లో॥ కర్తవ్యం కఫజే ఉప్యేతత్స్వేదవిమ్లాపనేత్వతి । 68½.

తా॥ కఫముచేకలిగిన గళగండరోగమునందు వాతజ గళగండరోగమునకు చెప్పియుండు చికిత్సలను చేయుటయేగాక స్వేదకర్మ, విమ్లాపనము (అనగా మర్దించుట) వీనిని విశేషముగ చేయించవలయును.

కఫజగళగండహరలేపము.

శ్లో॥ లేపోఽజగంధాతివిషావిశల్యాసవిషాణికాః ॥ 69.
గుంజాలాబుశుకాహ్వాశ్చ పలాశక్షారకల్కితాః । 69½.

తా॥ వాయింట, అతివస, తేలుమణి, ఒద్ది, గురిజ, అనుగు, శుకాహ్వము వీనిని మోదుగుక్షార కషాయముతోనూరి కఫజ గళగండమునకు లేపనము చేయవలయును.

కఫజగళగండమునకు తైలపానము.

శ్లో॥ మూత్రశ్రితం హరక్షారం పక్త్వా కోద్రవభుక్పిబేత్ ॥ 70.
సాధితం వత్సకాద్యైర్వా తైలం సపటుపంచకైః ।
కఫఘ్నాం ధూమవమననావనాదీంశ్చ శీలయేత్ ॥ 71.

తా॥ హరక్షారం (అనగా తూదికూరక్షారమును) గోమూత్రములో వైచి చక్కఁగవండి యాక్షారమునుదకములో కలిపి కఫజగళగండరోగికి పానము చేయించి కొఱ్ఱయన్నమును పథ్యముగ నిప్పించవలయును. మఱియు వత్సకాదిగణద్రవ్యములు లవణపంచకము వీనితో పక్వముచేయఁబడిన తైలమును పానముచేయించవలయును. కఫహరములగు ధూమపాన వమనావశ్య నస్య గండూషధారణములను పలుమారు చేయుచుండవలయును.

### మేదోజగళగండచికిత్స.

శ్లో॥ మేదోభవే సిరాం విద్ధ్వేత్కఫఘ్నం చ విధిం భజేత్ ।
అసనాదిరజశ్చైనం ప్రాతర్మూత్రేణ పాయయేత్ ॥ 72.

తా॥ మేదోజ గళగండరోగమునందు సిరను వేధించి కఫహారములగు చికిత్సలను చేయించవలయును. అసనాదిగణద్రవ్యమూర్ణములను గోమూత్రములో కలిపి ప్రాతః కాలమునందు పానము చేయించవలయును.

శ్లో॥ అశాంతౌ పాటయిత్వా చ సర్వాన్ వ్రణవదాచరేత్ । 72½.

తా॥ పైచెప్పినప్రకారము చికిత్సచేసియు మేదోజ గళగండరోగము నివర్తింపకయుండిన దానిని శస్త్రముచే ఛేదించి వ్రణచికిత్సలన్నిటిని చేయవలయును.

### ముఖపాకరోగచికిత్స.

శ్లో॥ ముఖపాకేషు సక్షౌద్రాః ప్రయోజ్యా ముఖధావనాః ॥ 73.
క్వథితాస్త్రిఫలాపాఠామృద్వీకాజాజిపల్లవాః ।
నిష్ఠీవ్యా భక్షయిత్వా వా కుబేరాదిగణోఽథవా ॥ 74.

తా॥ ముఖపాకరోగములయందు త్రిఫలములు, చిరుబొద్ది, ద్రాక్ష, జాజి చిగుళ్లు వీనిని ఉదకములో వైచి చక్కగకాచి యాకషాయములో తేనెను చేర్చి దానిచే నోటిని కడగవలయును లేక పై త్రిఫలాదులనుగాని కుబేరాదిగణద్రవ్యములనుగాని చక్కగనమిలి యుమియవలయును.

### ముఖపాకమునందు ప్రతిసారణాదులు.

శ్లో॥ ముఖపాకేఽనిలాత్కృష్ణాపటేవ్వేలాః ప్రతిసారణమ్ ।
తైలం వాతహరైస్సిద్ధం హితం కబళనస్యయోః ॥ 75.

తా॥ వాతమువలన జనించిన ముఖపాకరోగమునందు పిప్పళ్ళు, సైంధవలవణము, ఏలకలు వీనిని ప్రతిసారణమునందుపయోగించవలయును. వాతహరద్రవ్యములతో పక్వముచేయఁబడిన తైలముచే కబళనస్యములను చేయించవలయును.

### పిత్తరక్తచికిత్స.

శ్లో॥ పిత్తాస్రే రక్తపిత్తఘ్నః కఫఘ్నశ్చ కఫే విధిః ।

తా॥ పిత్తరక్తమువలన జనించిన ముఖపాకమున రక్తపిత్తచికిత్సలను కఫము వలన కలిగిన ముఖపాకమున కఫహార చికిత్సలను చేయవలయును.

## పిత్తరక్తపిటకాచికిత్స.

శ్లో॥ లిఖే చ్ఛాకాదిపత్త్రైశ్చ పిటకాః కఠినా స్థిరాః ॥ 76.

తా॥ శాకాదిపత్త్రములచే కఠినముగ స్థిరముగనుండు పిటకలను ఛేదించవలయును.

## సన్నిపాతముఖపాకచికిత్స.

శ్లో॥ యథా దోషోదయం కుర్యా త్సన్నిపాతే చికిత్సితమ్ । 76½.

తా॥ సన్నిపాతజ ముఖపాకరోగమునందు వాతాదిదోషప్రకోపాద్యనుగుణముగ చికిత్సలను చేయవలయును.

## అర్బుదరోగచికిత్స.

శ్లో॥ నవేర్బుదే త్వసంవృద్ధే ఛేదితే ప్రతిసారణమ్ ॥ 77.
స్వర్జికానాగరక్షౌద్రైః క్వాథో గండూష ఇష్యతే ।
గుడూచీనింబకల్కోత్థో మధుతైలసమన్వితః ॥ 78.
యవాన్నభుక్తీక్ష్ణతైలనస్యాభ్యంగాం స్తథాచరేత్ । 78½.

తా॥ అర్బుదరోగము క్రొత్తదిగవృద్ధిజెందనిదిగనుండిన దానిని శస్త్రముచే ఛేదించి సజ్జక్షారము, సొంటి వీనిచూర్ణములో తేనెను కలిపి ప్రతిసారణము చేయించవలయును. తిప్పతీఁగె, వేపచట్ట వీనికషాయములో తేనెను నువ్వులనూనెను కలిపి గండూషమును చేయించవలయును. యవాన్నమును భుజింపఁజేయవలయును. తీక్ష్ణముగనుండు తైలముచే నస్యాభ్యంగములను చేయించవలయును.

## పూతివదనరోగచికిత్స.

శ్లో॥ వమితే పూతివదనే ధూమతీక్ష్ణస్సనావనః ॥ 79.
సమంగాధాతకీరోధ్రఫలినీపద్మకై ర్జలమ్ ।
ధావనం వదనస్యాంత శ్చూర్ణితై రవచూర్ణనమ్ ॥ 80.
శీతాదోపకుశోక్తంచ నావనాది చ శీలయేత్ । 80½.

తా॥ పూతిముఖమను రోగము కలవానికి వమనము చేయించి తీక్ష్ణముగనుండు ధూమపానమును నస్యమును చేయించవలయును. మంజిష్ఠ, ఆరెపువ్వు, లొద్దుగు, ప్రేంకణము, పద్మకము వీనికషాయముతో నోరును కడగవలయును. పైమంజిష్ఠాది ద్రవ్యములను చూర్ణముచేసి నోటియందు రుద్దవలయును. శీతాదము, ఉపకుశము అనురోగములకు చెప్పియుండు నస్య గండూషములను చేయించవలయును.

ముఖదోషహరత్రిఫలాదిగుటికలు.

శ్లో॥ ఫలత్రయద్వీపికిరాతతిక్తయష్ట్యాహ్వసిద్ధార్థకటుత్రికాణి ।
ముస్తాహరిద్రాద్వయయావశూకవృక్షామ్లకామ్లాగ్రిమవేత
సాశ్చ॥ 81॥ అశ్వత్థజంబ్వామ్రధనంజయత్వక్త్వక్ఫాహిమా
రా ఖదిరస్య సారః । క్వాథేన తేషాం ఘనతాం గతేన
తచ్చూర్ణయుక్తా గుటికా విధేయాః ॥ 82 ॥ తా ధారితా
ఘ్నంతి ముఖేన నిత్యం కంఠాస్యతాల్వాదిగదాన్ సుకృ
చ్ఛ్రాన్ । విశేషతో రోహిణికాస్యశోషగంధాన్ విదేహాధి
పతిప్రణీతాః ॥ 83.

తా॥ త్రిఫలములు, చిత్రమూలము, నేలవేము, యష్టిమధుకము, తెల్లావాలు, త్రికటుకములు, తుంగముస్తలు, పసుపు, మ్రానిపసుపు, యవక్షారము, చింతపండు, పుల్లప్రబ్బలి, రావిపట్ట, నేరేడుపట్ట, మామిడిపట్ట, మద్దిపట్ట, తుమ్మపట్ట, చంద్రబంక వీనిని ఉదకములో వైచి చక్కఁగ కషాయముకాచి గట్టిగనగునపుడు పైత్రిఫలములు మొదలగువస్తువులచూర్ణమును చేర్చి గుటికలు చేయవలయును. ఆగుటికలను నోటిలో ధరింపునటులజేసిన కంఠము, పెదవులు, లోదౌడ మొదలగు స్థలములలో జనించినవియు మిగుల దారుణముగనుండునవియునగు రోగములన్నియు నశించును. విశేషముగ రోహిణి, ఆస్యశోషము, పూతిగంధము మొదలగురోగములు హరించును. ఇవి నిమిచక్రవర్తిచే నిర్మింపఁబడినవి.

ఖదిరాదితైలము.

శ్లో॥ ఖదిరతులామంబుఘటే పక్త్వా తోయేన తేన పిష్టైశ్చ ।
చందనజోంగకకుంకుమపరిపేలవబాలకోశీరైః ॥ 84.
సురతరురోధ్రద్రాక్షామంజిష్ఠాచోచపద్మకవిడంగైః ।
స్పృక్కానతనఖకట్ఫలసూక్ష్మైలాధ్యామకైస్సపత్రాంగైః
తైలప్రస్థం విపచేత్ కుష్ఠాంశైః పానసస్యగండూషైస్తత్ ।
హాత్యాస్యే సర్వగదాన్ జనయతి గార్ఢ్యం దృఢం శ్రుతిం
చ వారాహీమ్ ॥ 86 ॥ ఉద్వర్తితం చ ప్రపునాటరోధ్ర
దార్వీభిరభ్యక్తమనేన వక్త్రమ్ । నిర్వ్యంగనీలీముఖ
దూషికాదిసవిజాయతే చంద్రసమానకాంతి ॥ 87.

తా॥ 100 పలముల చంద్రపట్టను ద్రోణప్రమాణముదకములోవైచి పాదావశేషముగ కషాయము కాచి యాకషాయముతో చందనము, నల్లఅగరు, కుంకుమపువ్వు, తుంగముస్తలు, కురువేరు, వట్టివేరు, దేవదారుచెక్క, లొద్దుగు, ద్రాక్ష, మంజిష్ఠ, లవంగపట్ట, పద్మకము, వాయువిడంగములు, స్పృక్కయను గ్రంథ్యము, గ్రంథితగరము, నఖముచిప్ప, గుముడుశేకు, పిన్నయేలకులు, ధ్యామకము, రక్తచందనము వీనిని కర్షప్రమాణము చొప్పున గ్రహించి నూరి కల్కము చేసి 1 ప్రస్థము నువ్వులనూనెలో కలిపి విధి ప్రకారము పక్వము చేయువలయును. ఈతైలము పాన నస్య గండూషములయందుపయోగించిన నది నోటిలోజనించు రోగములన్నిటిని వారించవేసి గద్దతో తుల్యమైన దృష్టిశక్తిని వందిలోతుల్యమైన శ్రవణశక్తిని కలుగజేయును. మఱియు నీతైలముచే ముఖమున కభ్యంజనముచేయించి తగరిశ, లొద్దుగు, మ్రానిపసుపు వీనిని నూరి నలుగుపెట్టిన ముఖమునందు మచ్చ, నీలి, ముఖదూషికా మొదలగు దోషములు నివర్తించి చంద్రునితోతుల్యమైన కాంతికలుగును.

## ముఖరోగమునకు సహచరఘృతము.

శ్లో॥ పలశతం బాణాత్తోయఘటే పక్త్వా రసేస్మింశ్చ పలార్ధకైః।
ఖదిరజంబూయష్ట్యానంతామ్రైరహిమారనీలోత్పలాన్వితైః॥
తైలప్రస్థం పాచయేచ్ఛ్లక్ష్ణపిష్టైరేభిర్ధ్రియై ర్ధారితం తన్ముఖేన।
రోగాన్ సర్వాన్ హంతివక్త్రే విశేషాత్ స్థైర్యం ధత్తే దంత
పంక్తేశ్చలాయాః॥ 89.

తా॥ ద్రోణప్రమాణ ముదకములో 100 పలముల నల్లగోరింటను వైచి పాదావశేషముగ కషాయముకాచి అందులో చండ్ర, నేరేడు, యష్టిమధుకము, తిప్పతీగె, తుమ్మ, మామిడి వీనిపట్టలు నల్లకలువ ఈ యౌషధులు దినుసుకు ½ పలముచొప్పున గ్రహించి కల్కముచేసి పైకషాయములో కలిపి 1 ప్రస్థము నువ్వులనూనెబోసి తైలపాకవిధిగ పక్వముచేసి నోటిలో ధరించిన నోటియందు జనించురోగములన్నియు నివర్తించును. చలించుచుండు దంతములకు విశేషముగ బలముకలుగును.

## ముఖరోగహరఖదిరసారాదిగుటికలు.

శ్లో॥ ఖదిరసారాద్వేతులే పచేద్వల్కాత్తులాం చారిమేదసః।
ఘటచతుష్కేపాదశేషే ఉస్మిన్ పూతే పునః క్వాథనాద్ఘనే॥
ఆక్షికం క్షిపేత్సుసూక్ష్మం రజః సేవ్యాంబుపత్తంగగైరికమ్।

చందనద్వయరోధ్రపుండ్రాహ్వయయష్ట్యాహ్వలాక్షాంజనద్వయ
ధాతకీకట్ఫలదివ్యనిశా త్రిఫలాచతుర్జాతజోంగకమ్। [మ్॥
ముస్తమంజిష్ఠాన్యగ్రోధప్రరోహమాంసీయవాసకమ్॥ 92.
పద్మకైలేయసమంగాశ్చ శీతే తస్మిన్ స్తథా పాలికాం పృథక్॥
జాతిపత్రీం సజాతీఫలాం సహాలవంగకంకోల్లకామ్॥ 93.
స్ఫటికశుభ్రసురభికర్పూరకుడవం చ తత్రావపేత్తతః।
కారయేద్గుటికాస్సదా చైతా ధార్యా ముఖే తద్గదాపహాః॥

తా॥ 4 ద్రోణము లుదకములో చండ్రబంక 200 పలములు నల్లతుమ్మపట్ట 100 పలములు వైచి పాదావశేషముగ కషాయము కాచి వడియగట్టి మరల నాకషాయమును పొయిమీఁదబెట్టి కాచి చిక్కఁగయైనపిదప అందులో వట్టివేరు, కురువేరు, పత్తంగము, గైరికము, చందనము, రక్తచందనము, లొద్దుగు, ప్రపౌండరీకము, యష్టిమధుకము, లత్తుక, రసాంజనము, సౌవీరాంజనము, ఆరెపువ్వు, గుముడుచేకు, పసుపు, మ్రానిపసుపు, త్రిఫలములు, చతుర్జాతకములు, నల్లఅగరు, తుంగముస్తలు, మంజిష్ఠ, మఱ్ఱివూడలు, జటామాంసి, రేగటిదూలగోవిల, పద్మకము, ఏలకులు, ముత్తవపులగము వీనిని దినుసుకు కర్షప్రమాణము చొప్పున గ్రహించి చూర్ణము చేసి కలిపి చల్లారినపిదప దానిలో జాపత్రి, జాజికాయ, లవంగములు, తక్కోలపుట్లు యివి దినుసుకు 1 పలము నిర్దుష్టమైన పచ్చకర్పూరము 1 కుడవముచేర్చి గుటికలు చేసి నోటియందెల్లపుడు ధరించుచుండిన ముఖరోగములన్నియు నివర్తించును.

## అరిమేదోఘృతము.

శ్లో॥ క్వాథౌషధవ్యత్యయయోజనేన తైలం పచేత్కల్పనయానయైవ।సర్వాస్యరోగోద్ధృతయే తదాహు ర్దంతస్థిరత్వే త్విదమేవ ముఖ్యమ్॥ 95.

తా॥ 4 ద్రోణముదకములో నల్లతుమ్మపట్ట 200 పలములు చండ్రబంక 100 పలములు వీనిని వైచి పాదావశేషముగ కషాయముకాచి అందులో పూర్వయోగములోచెప్పియుండు వట్టివేరు మొదలగు ద్రవ్యముల కల్కముచేర్చి నువ్వులనూనెను బోసి విధిప్రకారముపక్వముచేసి యీతైలమును నోటిలో ధరింపవలయును. ఈతైలము నోటిలోజనించు రోగములన్నిటిని పోఁగొట్టుటయందును దంతములకు స్థైర్యమును గలుగ జేయుటయందును ముఖ్యమైనదని ఋషులు వచింపుచున్నారు.

### ఖదిరగుటికాదిఫలము.

శ్లో॥ ఖదిరేణైతా గుటికా స్తైలమిదం చారిమేదసా ప్రథితమ్ ।
అనుశీలయన్ ప్రతిదినం * స్వస్థోపి దృఢద్విజో భవతి ॥ 96.

తా॥ పూర్వశ్లోకములోచెప్పిన చొప్పున చండ్రగుటికలు వల్లతువ్మతైలము వీనినిప్రతిదినము స్వస్థశరీరులుకూడ సేవించిన విశేషముగ దంతములకు దృఢత్వము కలుగును.

### ముఖరోగహరకబళధారణము.

శ్లో॥ క్షుద్రాగుమాచీ సుమనఃప్రవాళ దార్వీయవాస త్రిఫలా
కషాయః । క్షౌద్రేణ యుక్తః కబళగ్రహాణాఽయంసర్వా
మయాన్ వక్త్రగతా న్నిహంతి ॥ 97.

తా॥ వాకుడు, తిప్పతీగ, జాజి, వీనిచిగుళ్ళు మ్రానిపసుపు, రేగటిమూల గోవిల, త్రిఫలములు వీనిని సమభాగములుగ గ్రహించి కాచినకషాయములో తేనెను కలిపి కబళము చేయించిన నోటిరోగములన్నియు నివర్తించును.

### దంతశూలాదిహరపాఠాదిచూర్ణము.

శ్లో॥ పాఠాదార్వీత్వక్కుష్ఠముస్తాసమంగాతిక్తాపీతాంగాలోధ్రతేజో
వతీనాం । చూర్ణ స్సక్షౌద్రో దంతమాంసార్తికండూపాక
పాకస్రావాణాం నాశనో ఘర్షణేన ॥ 98.

తా॥ చిరుబొద్ది, మ్రానిపసుపు, లవంగపట్ట, చెంగల్వకోష్టు, తుంగముస్తలు, మంజిష్ఠ, కటుకరోహిణి, పీతాంగా (అనగా శ్రేంకణము), లొద్దుగు, జ్యోతిష్మతి ఈయోషధులను చక్కగచూర్ణముచేసి ఆచూర్ణమున తేనెను కలిపి దంతములను తోముకొనిన దంతమాంసములయందలి నొప్పి, దురద, పాకము, స్రావముహరించును.

### ముఖరోగాదులకు కాలకచూర్ణము.

శ్లో॥ గృహధూమతార్క్ష్యపాఠావ్యోషక్షారాగ్నియోనరాతేజో
హ్వాః । ముఖదంతగళవికారే సక్షౌద్రః కాలకోవిధార్య
శ్చూర్ణః ॥ 99.

తా॥ గృహధూమము, రసాంజనము, చిరుబొద్ది, త్రికటుకములు, సజ్జక్షారము, చిత్రమూలము, ఊకుల, త్రిఫలములు, జ్యోతిష్మతి వీనిని సమభాగములుగ గ్రహించి

* వృద్ధోపి.

చక్కఁగ చూర్ణము చేసినయది కాలకచూర్ణమనఁబడును. దీనిని తేనెతోడ ముఖరోగము, దంతరోగము, కంఠరోగము వీనియందు నోటిలో ధరింపవలయును.

దంతాదిరోగములకు పీతకచూర్ణము.

శ్లో॥ దార్వీత్వక్సైంధవోద్భవమనశ్శిలాయావశూకహరితాలైః ।
ధార్యః పీతకచూర్ణో దంతాస్యగళామయే సమధ్వాజ్యః ॥ 100.

తా॥ మ్రానిపసుపు, లవంగపట్ట, సైంధవలవణము, మణిశిల, యవక్షారము, హరిదళము వీనిని సమభాగములుగ గ్రహించి చక్కఁగచూర్ణముచేసిన యది పీతకచూర్ణమనఁబడును. దీనిని తేనె, నెయ్యి వీనితోడ నోటిలోధరించిన ముఖరోగము, కంఠరోగము హరించును.

కంఠరోగహరగుటికలు.

శ్లో॥ ద్విక్షారధూమవరాపంచపటువ్యోషవేల్లగిరితార్క్ష్యైః ।
గోమూత్రేణ విపక్వా గళామయఘ్నీ రసక్రియైషా ॥ 101.

తా॥ సర్జక్షారము, యవక్షారము, కరుధూపము, పంచలవణములు, త్రికటుకములు, వాయువిడంగములు, శిలాజతు, రసాంజనము వీనిని గోమూత్రములోవైచి పక్వముచేసి గుటికలుచేసిసేవించిన కంఠరోగముహరించును.

ముఖరోగహరహరీతకీ.

శ్లో॥ గోమూత్రక్వథనవిలీనవిగ్రహాణాం పథ్యానాం జలమిసికుష్ఠ
భావితానామ్ । అత్తారం నరమణవోపివక్త్రరోగాః శ్రో
తారం నృపమివ న స్పృశంత్యనర్థాః ॥ 102.

తా॥ కషాయమువలె చక్కఁగకాచబడిన గోమూత్రములో కరక్కాయను నానబెట్టి పిదప యాకరక్కాయను కురువేరు, సదాప, చంగల్వకోష్టు వీనికషాయములలో భావనచేసి భుజించువానికి "మంత్రి చెప్పినహితోక్తులను నాకర్ణించు భూమీశునికి నాపదలు కలుగకుండుటంబోలే" నోటిలోరోగములు కలుగకుండును.

ముఖపాకహరకషాయము.

శ్లో॥ సప్తచ్ఛదోశీరపటోలముస్తహరీతకీతిక్తకరోహిణీభిః । య
ష్ట్యాహ్వరాజద్రుమచందనైశ్చ క్వాథం పిబేత్పాకహరం
ముఖస్య ॥ 103.

తా॥ ఏడాకులపొన్న, వట్టివేరు, చేదుపొట్ల, తుంగముస్తలు, కరక్కాయలు, పర్పాటకము, కటుకరోహిణి, యష్టిమధుకము, రేల, చందనము వీనిని సమగభా

ములుగ గ్రహించి యుదకములో వైచి కాచినకషాయమును పానముచేసిన ముఖపాక రోగము హరించును.

## ముఖరోగహరపటోలాదికషాయము.

శ్లో॥ పటోలశుంఠీత్రిఫలావిశాలాత్రాయంతితిక్తాద్వినిశామృతానామ్ ।
పీతః కషాయో మధునా నిహంతి ముఖస్థిత శ్చాస్యగదా నశేషాన్॥

తా॥ పొట్ల, సొంటి, త్రిఫలములు, పెద్దపావర, కలుక్రానుగు కటుకరోహిణి, పసుపు, మ్రానిపసుపు, తిప్పతీగె వీనిని సమభాగములుగ గ్రహించి యుదకములో వైచికాచిన కషాయములో తేనెవైచి పానముచేసి నోటిలోగండూషము ధరించిన నోటియందలి రోగములన్నియు హరించును.

## ముఖపాకమునకుదార్వీస్వరసము.

శ్లో॥ స్వరసః క్వథితో దార్వ్యా ఘనీభూత స్సగైరికః ।
ఆస్యస్థ స్సమధు ర్వక్త్రపాకనాడీవ్రణాపహః ॥ 105.

తా॥ మ్రానిపసుపు స్వరసమును చిక్కఁగకాచి అందులో జేగురురాయి పొడినిచేర్చి తేనెకలిపి నోటిలోధరించిన ముఖపాకము నాడీవ్రణము హరించును.

## ముఖపాకమునకు పటోలాదిస్వరసము.

శ్లో॥ పటోలనింబయష్ట్యాహ్వవాసాజాత్యరిమేదసామ్ ।
ఖదిరస్య వరాయాశ్చపృథగేవం ప్రకల్పనా ॥ 106.

తా॥ చేదుపొట్ల, వేము, యష్టిమధుకము, అడ్డసరము, జాజి, నల్లతుమ్మ, చంద్ర, త్రిఫలములు వీనిస్వరసమును ప్రత్యేక ప్రత్యేకముగ చిక్కఁగకాచి అందులో జేగురురాయి చూర్ణమును తేనెను కలిపి నోటిలో ధరించిన ముఖపాకనాడీవ్రణములు హరించును.

## దంతరోగమునకు ఖదిరాదికషాయము.

శ్లో॥ ఖదిరాయోవరాపార్థమదయంత్యహిమారకైః ।
గండూషోంబుశృతై ర్ధార్యో దుర్బలద్విజశాంతయే ॥ 107.

తా॥ చంద్ర, ఉక్కు, త్రిఫలములు, మద్ది, మల్లె, నల్లతుమ్మ వీనిని సమ భాగములుగ నుదకములో వైచి చక్కఁగకషాయముకాచి నోటిలోధరించిన చలించు దంతములు గట్టిగనగును.

## ముఖరోగాదులయందు రక్తమోక్షణము.

శ్లో॥ ముఖదంతమూలగళజాః ప్రాయో రోగాః కఫాస్రభూయిష్ఠాః।
తస్మాత్తేషామసకృద్రుధిరం విస్రావయేద్దుష్టమ్॥ 108.

తా॥ ముఖరోగములు, దంతరోగములు, కంఠరోగములు యివి తఱచుగ కఫరక్తాధిక్యమువలన జనించును. కావున పైరోగములు గలవారికి పలుమారు దుష్టరక్తమును తీయవలయును.

## ముఖరోగాదులయందువిరేచనాద్యావశ్యకత్వము.

శ్లో॥ కాయశిరసోర్విరేకో వమనం కబళగ్రహాశ్చ కటుకతిక్తాః।
ప్రాయశ్శస్తం తేషాం కఫరక్తహరం తథా కర్మ॥ 109.

తా॥ ముఖదంతరోగములు గలవారికి విరేచనము శిరోవిరేచనము వమనము కారముగ చేదుగనుండు కబళగ్రహములు కఫరక్తహరచికిత్సలు వీనిని విశేషముగ చేయుచుండవలయును.

## ముఖదంతరోగులకుపథ్యాహారములు.

శ్లో॥ యవతృణధాన్యం భక్తం విదళైః క్షారోష్ణితై రపస్నేహాః।
యూషా భక్ష్యాశ్చ హితా యచ్చాన్యచ్ఛ్లేష్మనాశాయ॥ 110.

తా॥ ముఖదంతరోగములు గలవారికి నివ్వరిధాన్యము మొదలగు తృణధాన్యపు యన్నము, ఉప్పునీటిలో నానబెట్టిన పెసలు మొదలగువానిచే చేయఁబడినదియు ఘృతాదులను చేర్చబడక నుండునదియునగు కట్టులు, భక్ష్యములు, శ్లేష్మహరపదార్థములు వీనినిప్పించిన హితకరముగనుండును.

## కంఠాదిరోగములకు చికిత్సావశ్యకత్వము.

శ్లో॥ ప్రాణానిలపథసంస్థాశ్శ్వసితమపినిరుంధతే ప్రమాదవతః।
కంఠామయాశ్చికిత్సితమతోద్రుతం తేషు కుర్వీత॥ 111.

తా॥ కంఠరోగములు ప్రాణవాతమార్గము నాశ్రయించి యుండుటంజేసి యాకంఠరోగమునకు సత్వరంబుగ చికిత్సచేసికొనక అజాగ్రతగనుండు మనుజునికి శ్వాసము అడ్డగింపబడును. కావున పైకంఠరోగములకు తొలుతశీఘ్రముగ కడుజాగరూకతతో చికిత్సలను చేసికొనవలయును.

## ద్వావింశాధ్యాయము - ముగిసెను.

శ్రీ రస్తు.

# త్రయోవింశాధ్యాయము.

---

ముఖరోగప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము శిరోరోగవిజ్ఞానీయాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

శిరోరోగవిజ్ఞానీయాధ్యాయ ప్రారంభము.

సూ॥ అథాత శ్శిరోరోగవిజ్ఞానం వ్యాఖ్యాస్యామః ।
ఇతి హ స్మాహ భగవా నాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ ముఖరోగప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము శిరమునందు జనించు రోగములను తెలియఁజేయునట్టి శిరోరోగవిజ్ఞానమను నీయధ్యాయమును వివరించెదము.

శిరోరోగకారణము.

శ్లో॥ ధూమాతపతుషారాంబుక్రీడాతిస్వప్నజాగరైః ।
ఉత్స్వేదాధిపురోవాతబాష్పనిగ్రహరోదనైః ॥ 1.
అత్యంబుమద్యపానేన క్రిమిభి ర్వేగధారణైః ।
ఉపధానమృజాభ్యంగద్వేషాధః ప్రతతేక్షణైః ॥ 2.
అసాత్మ్యగంధదుష్టామభాష్యాద్యై శ్చ శిరోగతాః ।
జనయంత్యామయా న్దోషాః

తా॥ పొగ, ఎండ, మంచు వీనియందుండుట, ఉదకమున విశేషముగ విహరించుట, అధికముగ నిద్రించుట, విశేషముగ మేలుకొని యుండుట, దేహమందలి చెమటను విశేషముగతీయుట, తూర్పుగాలియందు సంచరించుట, శోకమునడ్డగించుట, విశేషముగ నేడ్చుట, ఉదకమునుగాని మద్యమునుగాని పరిమితికి మించిత్రాగుట, శిరమున క్రిములుజనించుట, మలమూత్రాదివేగముల నడ్డగించుట, తలగడలేక పరుండుట, శరీరమునందు మురికిని తొలఁగింపక యుండుట, అభ్యంజనమును చేయించుకొనక యుండుట, అతిసూక్ష్మమును లేక అధికప్రకాశమునైన వస్తువులను విశేషముగ చూచుట, అసాత్మ్యముగ నుండుగంధముల నాఘ్రాణించుట, జీర్ణము కాకుండుట, బిగ్గరగమాటలాడుట, యిత్యాదికారణములచే శిరము నాశ్రయించియుండు

వాతాదిదోషములు ప్రకోపమును జెంది శిరమునందు దారుణమైన రోగములను కలుగజేయును.

### వాతజశిరోభితాపలక్షణము.

శ్లో॥ తత్ర మారుతకోపతః ॥ 3.

నిస్తుద్యతేభృశం శంఖోఘాటాసంభిద్యతే తథా ।

భ్రువోర్మధ్యం లలాటం చ పతతీవాతివేదనమ్ ॥ 4.

బాధ్యేతే స్వనతశ్రోత్రేనిష్కృష్యేత ఇవాక్షిణీ ।

ఘూర్ణతీవ శిరస్సర్వం సంధిభ్య ఇవ ముచ్యతే ॥ 5.

స్ఫురత్యతిసిరాజాలం కంధరాహనుసంగ్రహః ।

ప్రకాశాసహతా ఘ్రాణస్రావోఽకస్మాద్వ్యధాశమా ॥ 6.

మార్దవం మర్దనస్నేహస్వేదబంధైశ్చ జాయతే । $6\frac{1}{2}$.

శిరస్తాపోయ

తా॥ వాతప్రకోపమువలన కణతలలో పొడుచునట్లు మిక్కిలి యుపద్రవము కలుగును. మెడ చీల్చబడునటులుండును. కనుబొమలమధ్యప్రదేశము, నుదురు యివి పడిపోవునటుల మిక్కిలి శూలతో గూడియుండును బిగ్గరైనమాటలు ఘోషను వీనిని వినుటవలన చెవులయందు పీడకలుగును. నేత్రములు పెరకబడినటుల విశేష నొప్పితో గూడియుండును. శిరము తిరుగునటులను సంధులయందుండి పడిపోవు నటులనుండును. శిరమునందలి నరములు విశేషముగ నదురుచుండును. గొంతు దవడలు యీడ్చికొనినటులుండును. వెలుతురుచూచిన బాధకలుగును. ముక్కులోనుండి నీరు కారుచుండును. అకస్మాత్తుగ శిరమునందుశూలలు జనించి స్వయముగనే శమించును. శిరమును మర్దించుటవలనను ఘృతాదిస్నేహములను లేపనము చేసికొనుటవలనను స్వేద కర్మను చేయించుకొనుటవలన వస్త్రాదులచే గట్టిగ శిరమును కట్టికొనుటవలనను నొప్పికొంచెము శమించును. ఇది శిరస్తాపమని చెప్పఁబడును.

### అర్ధావభేదకశిరోరోగలక్షణము.

శ్లో॥ మర్ధేతుమూర్ధ్నః సోఽర్ధావభేదకః ॥ 7.

పక్షాత్కుప్యతి మాసాద్వా స్వయమేవ చ శామ్యతి ।

అతివృద్ధస్తు నయనం శ్రవణం వా వినాశయేత్ ॥ 8.

తా॥ పైచెప్పియుండు వాతజశిరోరోగము శిరముయొందొక పార్శ్వమునందు మాత్రము జనించియుండిన నదిఅర్ధావభేదకమనఁబడును. ఇది (15) దినముల కొక

పర్యాయముగాని మాసమున కొకపర్యాయముగాని విశేషముగ ప్రకోపించి స్వయముగనే శమించును. ఈయర్ధావభేదకము మిక్కుటముగ వృద్ధిజెందినచో నేత్రములనుగాని చెవులనుగాని నశింపజేయును.

పిత్తజశిరోభితాపలక్షణము.

శ్లో॥ శిరోఽభితాపే పిత్తోత్థే శిరోధూమాయనం జ్వరః ।
స్వేదోఽక్షిదహనం మూర్ఛానిశిసీతైశ్చ మార్దవమ్ ॥ 9.

తా॥ పిత్తప్రకోపమువలన జనించిన శిరోరోగమున శిరమునందు పొగవెడలునటులుండును. మఱియు జ్వరము, చెమట, జంటియందుమంట, మూర్ఛ, రాత్రులయందు శీతవస్తువులసేవనచే నుపద్రవములు కొంచెము శమించియుండుట యిట్టి లక్షణములు కలిగియుండును.

కఫజశిరోభితాపలక్షణము.

శ్లో॥ అరుచిః కఫజే మూర్ధ్ని గురు స్తిమితశీతతా ।
సిరానిష్పందతాలస్యం రుజ్మందాహ్న్యధికా నిశి ॥ 10.
తంద్రాశూనాక్షికూటత్వం కర్ణకండూయనే వమిః । 10½.

తా॥ కఫప్రకోపమువలన జనించిన శిరోరోగమునందు అరుచి, శిరము బరువుగ స్తబ్ధముగ చల్లగనుండుట సిరలుచలించకనుండుట ఆలస్యము మధ్యాహ్నమున స్వల్పముగను రాత్రులయం దధికముగ శిరమునందు నొప్పికలుగుట తంద్ర కంటిరెప్పలుబ్బియుండుట చెవులయందు దురద, వాంతి ఇవి కలుగును.

రక్తజశిరోభితాపలక్షణము.

శ్లో॥ రక్తాత్పిత్తాధికరుజః

తా॥ దుష్టరక్తమువలన జనించిన శిరోరోగమునందు పిత్తజశిరోరోగమునకు జెప్పియుండు లక్షణములు కలిగియుండుటయేగాక అధికయుపద్రవములు సహితము కలుగును.

సన్నిపాతజశిరోభితాపలక్షణము.

శ్లో॥ సర్వైస్స్యాత్సర్వలక్షణః ॥ 11.

తా॥ సన్నిపాతమువలన జనించిన శిరోరోగమునందు వాతజాది శిరోరోగలక్షణములన్నియు బుట్టును.

## క్రిమిజశిరోభితాపలక్షణము.

శ్లో॥ సంకీర్ణై ర్భోజనై ర్మూర్ధ్ని క్లేదితే రుధిరామిషే ।
కోపితే సన్నిపాతే చ జాయంతే మూర్ధ్ని జంతవః ॥ 12.
శిరస స్తే పిబంతో౽స్రం ఘోరాః కుర్వంతి వేదనాః ।
చిత్తవిభ్రంశజననీర్జ్వరః కాసో బలక్షయః ॥ 13.
రౌక్ష్యశోఫవ్యధచ్ఛేదదాహస్ఫుటనపూతితాః ।
కపాలే తాలుశిరసోః కండూ శ్శోషప్రమీలకః ॥ 14.
తామ్రాచ్ఛసింఘాణకతా కర్ణనాద శ్చ జంతుజే । 14½.

తా॥ సంకీర్ణాహారములచేత శిరమునందలి రక్తమాంసములు దుష్టంబులై సన్నిపాతదోషము ప్రకోపించుటవలన శిరమునందు క్రిములు జనించును. ఆక్రిములు శిరమునందలిరక్తమును పానము చేయుచు దారుణమును మనస్సునకు మోహామును కలుగజేయునదియునైన యుపద్రవములను కలుగజేయును. ఇది జంతుజశిరోరోగ మనఁబడును. మఱియు నీరోగమునందు జ్వరము, కాసము, బలక్షయము, రూక్షత, వాపు, శిరమునందు కొట్టఁబడినటులను ఛేదింపఁబడినటులను నొప్పిదుర్గంధము, సర్వాంగతాపము, కపాలము, లోదౌడ, శిరము వీనియందు దురద, శోష, తంద్ర, యెఱ్ఱగ, తేటగ, చీమిడి కారుట, చెవులయందు ధ్వని ఇవిజనించియుండును.

## శిరఃకంపరోగలక్షణము.

శ్లో॥ వాతోల్బణా శ్శిరఃకంపం తత్సంజ్ఞం కుర్వతేమలాః ॥ 15.

తా॥ వాతాధిక్యముతో గూడియుండుదోషములు శిరమునందు వణఁకును; కలుగజేయును. దీనిని శిరఃకంపరోగమనియెదరు.

## శంఖకశిరోరోగలక్షణము.

శ్లో॥ పిత్తప్రధానై ర్వాతాద్యై శ్శంఖే శోఫ స్సశోణితైః ।
తీవ్రదాహరుజారాగప్రలాపజ్వరతృడ్భ్రమాః ॥ 16.
తిక్తాస్యః పీతవదనః క్షిప్రకారీ స శంఖకః ।
త్రిరాత్రా జ్జీవితం హంతి సిద్ధ్యత్యప్యాశు సాధితః ॥ 17.

తా॥ పిత్తాధిక్యముతోఁగూడియుండు వాతాదిదోషములు రక్తముతోఁగూడి కణతలయందు వాపు, సర్వాంగతాపము, నొప్పి, యెఱుపువర్ణము, పలవరితం,|జ్వరము,

దప్పి భ్రమము నోరుచేదుగనుండుట ముఖమువసుపు జారియుండుట యిట్టి యుపద్రవములను కలుగజేయును. ఇది శంఖకమనఁబడును. దీనికి చికిత్సజేయకుండిన మూడు దినములలో రోగిని జంపును. శీఘ్రముగ చికిత్సించిన నొకానొకపుడు రోగి జీవించినను జీవించును.

## సూర్యావర్తశిరోరోగలక్షణము.

శ్లో॥ పిత్తానుబద్ధ శ్శంఖాక్షిభ్రూలలాటేషు మారుతః।
రుజం సస్పందనాం కుర్యాదనుసూర్యోదయోదయామ్ ॥ 18.
ఆమధ్యాహ్నం వివర్ధిష్ణుః క్షుద్వతస్సా విశేషతః।
అవ్యవస్థితశీతోష్ణసుఖాశామ్యత్యతః పరమ్ ॥ 19.
సూర్యావర్తస్స ఇత్యుక్తా దశరోగా శ్శిరోగతాః। 19½.

తా॥ వాతము పిత్తముతోగూడి కణతలు, నేత్రములు, కనుబొమలు, నుదురు వీనియందు మిక్కిలి శూలముకలుగజేయును. ఆశూల సూర్యోదయమునజనించి మధ్యాహ్నమువఱకు వృద్ధిజెంది ఆకలితోగూడియుండునపుడు మఱియు విశేషముగవృద్ధిజెంది పిదప స్వయముగనే శమించును. ఇది సూర్యావర్తమనఁబడును. ఈరోగమునందు ఒకప్పుడు శీతము,ఒకప్పుడుష్ణము, ఒకప్పుడుసుఖము, ఒకప్పుడువిశేషపీడకలుగును. ఇటుల శిరము నాశ్రయించి జనించు 10 రోగములు చెప్పఁబడినవి.

## కపాలరోగములు.

శ్లో॥ శిరస్యేవం చ వక్ష్యంతే కపాలే వ్యాధయో నవ ॥ 20.

తా॥ శిరమునందలి కపాలమునజనించు (9) రోగములిఁకజెప్పఁబడును.

## ఉపశీర్షకరోగలక్షణము.

శ్లో॥ కపాలే పవనే దుష్టే గర్భస్థస్యాపి జాయతే। 20½.
సవర్ణో నీరుజశ్శోఫస్తం విద్యాదుపశీర్షకమ్ ॥ 21.

తా॥ శిరఃకపాలమునందలి వాతము దుష్టంబైయుండినచో నొప్పిలేనిదియు శరీరముతో సమానవర్ణముగలదియునగు వాపుకపాలమునందు జనించును. ఇది ఉపశీర్షకరోగమని తెలిసికొనవలయును. గర్భమునందుండు శిశువునకు సహితము జనించును.

## కపాలపిటకాదిరోగలక్షణము.

శ్లో॥ యథా దోషోదయం బ్రూయాత్పిటకార్బుదవిద్రధీన్। 21½.

తా॥ కపాలమునందు పిటకలు, అర్బుదము, విద్రధి అనురోగములు జనించును. అవి వాతాదులలో నేదోషమువలన జనించునో ఆదోషలక్షణములు వానికి కలిగి యుండునని తెలిసికొనవలయును.

అరూంషికారోగలక్షణము.

శ్లో॥ కపాలే క్లేదబహులాః పిత్తాసృక్శ్లేష్మజంతుభిః ॥ 22.

కంగుసిద్ధార్థకనిభాః పిటకాస్స్యురరూంషికాః । 22½.

తా॥ పిత్తరక్తము, శ్లేష్మము, క్రిములు వీనిచే కపాలమునందు కొఱ్ఱలు, తెల్లావాలు వీనికి సమానాకారములుఁగలవిగ విశేషస్రావము కలవిగనుండు పిటకలు జనించును. ఇవి అరూంషికయనఁబడును.

దారుణకరోగలక్షణము.

శ్లో॥ కండూకేశచ్యుతిస్వాపరౌక్ష్యకృ త్త్వస్ఫుటనం త్వచః ॥ 23.

సుసూక్ష్మం కఫవాతాభ్యాం వింద్యా ద్దారుణకం తు తత్ ।

తా॥ దురద, వెంట్రుకలూడుట, స్పర్శజ్ఞానము లేకుండుట, రూక్షత వీనిని కలుగజేయునదియు మిక్కిలి సూక్ష్మముగనుండునదియునైన చర్మస్ఫుటనము (అనఁగా చర్మపుపగుళ్ళు) కపాలమునందు కఫవాతమువలన జనించును. ఇది దారుణకరోగ మనఁబడును.

ఇంద్రలుప్తరోగలక్షణము.

శ్లో॥ రోమకూపానుగం పిత్తం వాతేన సహమూర్ఛితమ్ ॥ 24.

ప్రచ్యావయతిరోమాణి తతశ్శ్లేష్మాసశోణితః । 24½.

రోమకూపాన్ రుణద్ధ్యస్య తేనాన్యేషా మసంభవః ॥ 25.

తదింద్రలుప్తం రూఢ్యా చ ప్రాహుశ్చాచేతి చాపరే । 25½.

తా॥ పిత్తము వాతముతోఁగూడి వృద్ధిజెంది రోమకూపములను జేరి రోమముల నూడునట్టుల జేయును. పిదప శ్లేష్మమురక్తముతోఁగూడి వృద్ధిజెందినదై రోమకూపముల నడ్డగించును. ఈకారణముచేత మరల వెంట్రుకలు మొలవకుండును. దీనిని ఇంద్రలుప్తరోగ మనియెదరు.—ఇతరాచార్యులీరోగమును రూఢ్యా, చాచాయని చెప్పెదరు.

ఖలతిరోగలక్షణము.

శ్లో॥ ఖలతేరపిజన్మైవం సదనం తత్ర తు క్రమాత్ ॥

తా॥ ఇంద్రలుప్తరోగము జనించినటులనే ఖలతిరోగము (అనఁగాబట్టతల) కలుగును. అయితే ఇంద్రలుప్తరోగమునందు వెంట్రుకలన్నియు నేకకాలమున నూడి పోవును. ఖలతిరోగమునందు వెంట్రుకలుక్రమక్రమముగ నూడిపోవును.

వాతాదిఖలతిరోగలక్షణము.

శ్లో॥ సా వాతా దగ్నిదగ్ధాభా పిత్తా * త్స్విన్నసిరావృతా ।
కఫాద్ఘనత్వగ్వర్ణాశ్చ యథా స్వందిర్దిశేత్త్వచి ॥ 27.
దోషైః స్సర్వాకృతి స్సర్వై రసాధ్యా సా నఖప్రభా ।
దగ్ధాగ్ని నేవ నిర్లోమా సదాహో యా చ జాయతే ॥ 28.

తా॥ వాతమువలనజనించిన ఖలతిరోగము నిప్పుచేకాల్చబడినటులను వాతము నకుచెప్పియుండు వర్ణముతోఁ గూడినదిగనుండును. పిత్తమువలనజనించిన ఖలతి రోగము సన్నని సిరలతోవ్యాప్తంబుగ పిత్తవర్ణముగలదిగనుండును. కఫమువలనజనించిన ఖలతిరోగము చర్మముగట్టిగనుండునదిగ కఫవర్ణముగలదిగనుండును. సన్నిపాతము వలన జనించిన ఖలతిరోగమునందు వాతజాదిఖలతిరోగలక్షణములన్నియు కలిగి యుండును. నఖముతోఁ తుల్యమైన కాంతికలదిగనుండును. ఇది అసాధ్యము. నిప్పుచే కాల్చబడినటులను రోమరహితముగను మంటతోఁగూడినదిగనుండు ఖలతిరోగము సహితము అసాధ్యము.

పలితరోగలక్షణము.

శ్లో॥ శోకశ్రమక్రోధకృత శ్శరీరోష్మాశిరోగతః ।
కేశాన్ సదోషః పచతి పలితంసంభవత్యతః ॥ 29.

తా॥ శోకము ఆయాసము కోపము వీనివలనకలిగిన శరీరమునందలి యుష్ణము శిరమును జేరి వాతాదిదోషములతోఁగూడి తలవెంట్రుకలను పాకముజేయును. దాని వలన తలవెంట్రుకలు తెల్లగిసగును. ఇది పలితమని చెప్పఁబడును.

వాతాదిపలితరోగలక్షణము.

శ్లో॥ తద్వాతాత్స్ఫుటితం శ్యావం ఖరం రూక్షం జలప్రభమ్ ।
పిత్తా త్సదాహం పీతాభం కఫాత్స్నిగ్ధం వివృద్ధిమత్ ॥ 30.
స్థూలం సుశుక్లం సర్వైస్తు విద్యాద్వ్యామిశ్రలక్షణమ్। 30½.

* త్సీత.

తా॥ వాతమువలన జనించిన పలితరోగమునందు వెంట్రుకలు పగిలినవిగ శ్యావవర్ణముకలవిగ కఠినముగ, రూక్షగ, ఉదకముతోతుల్యమైన కాంతి కలవిగ నుండును. పిత్తమువలన జనించిన పలితరోగమునందు వెంట్రుకలు పసుపువర్ణము కలవిగ మంటతోగూడినవిగ నుండును. కఫజపలితరోగమునందు వెంట్రుకలు స్నిగ్ధముగ వృద్ధిజెందునవిగ లావుగ మిక్కిలి తెల్లగనుండును. సన్నిపాతజపలితమునందు వాతజపలితాదిరోగలక్షణములన్నియు నుండును.

## శిరశ్శూలజపలితలక్షణము.

శ్లో॥ శిరోరుజోద్భవం చాన్యద్వివర్ణం స్పర్శనాసహమ్ ॥ 31.

తా॥ పలితరోగము శిరశ్శూలవలన జనించును. ఇది వికారవర్ణముకలదిగ తాకినచో నొప్పిని కలుగచేయునదిగ నుండును.

## అసాధ్యశిరోరోగలక్షణము.

శ్లో॥ అసాధ్యాసన్నిపాతేన ఖలతిః పలితాని చ । $31\frac{1}{2}$.

తా॥ సన్నిపాతమువలన జనించిన ఖలతిరోగ పలితరోగములు అసాధ్యములు.

శ్లో॥ శరీరపరిణామోత్థాన్యపేక్షంతే రసాయనమ్ ॥ 32.

తా॥ మనుజునికి ముసలితనమున పలితరోగముజనించినచో వానికి రసాయనము నిప్పించవలయును.

## త్రయోవింశాధ్యాయము - ముగిసెను.

శ్రీ ర స్తు.

# చతుర్వింశాధ్యాయము.

శిరోరోగవిజ్ఞానీయాధ్యాయ నిరూపణానంతరము శిరోరోగప్రతిషేధాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## శిరోరోగప్రతిషేధాధ్యాయ ప్రారంభము.

సూ॥ అథాత శ్శిరోరోగప్రతిషేధం వ్యాఖ్యాస్యామః ।
ఇతి హ స్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ శిరోరోగవిజ్ఞానీయాధ్యాయ నిరూపణానంతరము శిరోరోగచికిత్సలను తెలియఁజేయుచునట్టి శిరోరోగప్రతిషేధమను నీయధ్యాయమును వివరించెదము.

### వాతజశిరోభితాపచికిత్స.

శ్లో॥ శిరోభితాపేఽనిలజే వాతవ్యాధివిధిం చరేత్ ।
ఘృతాభ్యక్తశిరారాత్రౌ పిబే దుష్ణపయోనుపః ॥ 1.
మాషా న్ముద్గాన్ కుళుత్థా న్వా తద్వత్ఖాదేద్ఘృతాన్వితాన్ ।
తైలం తిలానాం కల్కం వా క్షీరేణ సహపాయయేత్ ॥ 2.
పిండోపనాహస్వేదా శ్చ మాంసధాన్యకృతాహితాః ।
వాతఘ్నదశమూలాదిసిద్ధక్షీరేణ సేచనమ్ ॥ 3.
స్నిగ్ధం నస్యం తథా ధూమ శ్శిరశ్శ్రవణతర్పణమ్ । 3½.

తా॥ వాతమువలన జనించిన శిరోరోగము కలవానికి వాతవ్యాధులకు జెప్పిన చికిత్సలను చేయుటయేగాక ఘృతముచే శిరమున కభ్యంజనము చేయించి రాత్రుల యందు ఘృతమును కొంచెము వేడిగనుండు ఆవుపాలను పానముచేయించవలయును. మఱియు ఉద్దులనుగాని, పెసలునుగాని, ఉలవలనుగాని పాకముచేసి వానిని ఘృతములో చేర్చి భక్షింపఁజేసి ఆవుపాలను సుఖోష్ణముగ పానము చేయించవలయును. నువ్వులనూనెను గాని, తెలికపిండిని గాని ఆవుపాలతోడ పానము చేయించవలయును. మాంసము ధాన్యములు వీనితో బక్వము చేయఁబడిన పిండస్వేదము ఉపనాహస్వేదములు, వాతహరములగు దశమూలాదిద్రవ్యములతో కాచబడిన ఆవుపాలచే సేచ

నము, స్నిగ్ధముగనుండు నస్యము, ధూమము, శిరము, కర్ణములు వీనికి తర్పణ చికిత్స చేయించవలయును.

### వాతజశిరోభితాపమునకు నస్యము.

శ్లో॥ వరణాదౌ గణే క్షుణ్ణే క్షీరమర్ధోదకం పచేత్ ॥ 4.
క్షీరావశిష్టం తచ్ఛీతం మథిత్వా సారమాహరేత్ ।
తతో మధురకైః స్సిద్ధం నస్యం తత్పూజితం హవిః ॥ 5.
వర్గేఽత్ర పక్వం క్షీరే చ పేయం సర్పిస్సశర్కరమ్ । 5½.

తా॥ వరణాదిగణద్రవ్యములను సమభాగములుగ గ్రహించి నలియగొట్టి ఆవుపాలలో చేర్చి పాలకు సగము నీళ్లుబోసి పాలుమాత్రము మిగులునటుల కాచి యది చల్లారిన పిదప చిలికి వెన్నతీసి కాచి దానిలో మధురద్రవ్యములను చేర్చిపక్వముచేసి యాఘృతముచే వాతజశిరోరోగముకలవానికి నస్యము చేయించవలయును. ఇది మిగుల శ్రేష్ఠమైన నస్యము. మఱియు వరణాదిగణద్రవ్యములతో కాచబడిన యావుపాలలో నేతిని తీసి దానిలో శర్కరనుకలిపి పానముచేయించవలయును.

### ఊర్ధ్వగరోగహరనస్యము.

శ్లో॥ కార్పాసమజ్జాత్వగ్వ్యోషసుమనఃకోరకాణి చ ॥ 6.
నస్య ముష్ణాంబుపిష్టాని సర్వమూర్ధ్వరుజాపహమ్ । 6½.

తా॥ పత్తివిత్తులపప్పు, లవంగపట్ట, తుంగముస్తలు, జాజిమొగ్గలు వీనినుష్ణోదకముతోనూరి నస్యముచేయించిన మెడకొంకులకు పైభాగమున జనించునొప్పి శమించును.

### పిత్తరక్తజశిరోభితాపచికిత్స.

శ్లో॥ శర్కరాకుంకుమశృతం ఘృతం పిత్తాసృగన్వయే ॥ 7.
ప్రలేపస్సఘృతైః కుష్ఠకుటిలోత్పలచందనైః । 7½.
వాతోద్రేకభయా ద్రక్తం న చాస్మి న్నవసేచయేత్ ॥ 8.
ఇత్యశ్యాంతౌ చలే దాహః కఫే చోష్ణం యథోదితమ్ । 8½.

తా॥ పిత్తరక్తజనిత శిరోరోగమునకు పంచదార, కుంకుమపువ్వు వీనిని చేర్చి కాచబడిన ఘృతమును పానముచేయించవలయును. చెంగల్వకోష్టు, గ్రంథితగరము, నల్లకలువ, చందనము వీనిని నూరి నేతిలో కలిపి పట్టువేయవలయును. ఈరోగమునందు రక్తమోక్షణము చేయించిన వాతము ప్రకోపించును. గావున రక్తమోక్షణము చేయుంజనదు: పైచెప్పినప్రకారము చికిత్సించియు వాతము శమింపకుండిన దాహకర్మను కఫము శమింపకుండిన నుష్ణమైన చికిత్సలను చేయవలయును.

## అర్ధావభేదకరోగచికిత్స.

శ్లో॥ అర్ధావభేదకేప్యేషా యథా దోషాన్వయా క్రియా ॥ 9.

తా॥ అర్ధావభేదకమను శిరోరోగముకలవానికి పైచెప్పిన చికిత్సలను ఆయా దోషానుగుణముగ చేయవలయును.

## అర్ధావభేదకరోగమున నస్యాదులు.

శ్లో॥ శిరీషబీజాపామార్గమూలం నస్యం బిడాన్వితమ్ ।
స్థిరారసో వా లేపే తు ప్రపున్నాటోమ్లకల్కితః ॥ 10.

తా॥ అర్ధావభేదకరోగమునందు దిరిశనపువిత్తులు ఉత్తరేణువేర్లు వీనిని నూరి బిడాలవణమును చేర్చి నస్యము చేయించవలయును; లేక ముయ్యాకుపొన్న కషాయముతో నస్యము చేయించవలయును. తగరిసెవిత్తులను పులికడుగుతో నూరి పట్టువేయవలయును.

## సూర్యావర్తరోగచికిత్స.

శ్లో॥ సూర్యావర్తేతుతస్మింస్తు సిరయాపహరే దసృక్ । 10½.

తా॥ సూర్యావర్తరోగమునందు పైచికిత్సలను చేయుటయేగాక సిరలను వేధించి రక్తము తీయవలయును.

## పిత్తజశిరోభితాపచికిత్స.

శ్లో॥ శిరోభితాపే పిత్తోత్థే స్నిగ్ధస్య వ్యధయే త్సిరామ్ ॥ 11.
శీతా శ్శిరోముఖా లేపసేకశోధనవస్తయః ।
జీవనీయశ్శృతే క్షీరసర్పిషీ పాననస్యయోః ॥ 12.

తా॥ పిత్తమువలన జనించినశిరోరోగమునందు స్నేహకర్మను చేయించి సిరను వేధించవలయును. శిరము ముఖము వీనికి శీతనుగనుండు లేపసేకములను శోధనవస్తికర్మలను చేయించవలయును. జీవనీయగణద్రవ్యములతో కాచబడిన యావుపాలు, ఆవునెయ్యి వీనిని పాననస్యములయం దుపయోగించవలయును.

## రక్తజశిరోభితాపచికిత్స.

శ్లో॥ కర్తవ్యం రక్తజేఽప్యేతత్ప్రిత్యాఖ్యాయ చ శంఖకే । 12½.

తా॥ రక్తమువలన జనించినశిరోభితాపమునకు పైచికిత్సలనే చేయవలయును. శంఖకరోగము అసాధ్యముగనుండినను దానికి పైచికిత్సలనే చేయవలయును.

శ్లేష్మజశిరోఽభితాపచికిత్స.

శ్లో॥ శ్లేష్మాభితాపే జీర్ణాజ్యస్నేహితః కటుకై ర్వమేత్ ॥ 13.
స్వేదప్రలేపనస్యాద్యా రూక్షతీక్ష్ణోష్ణభేషజైః ।
శస్యంతే చోపవాసోఽత్ర నిచయే మిశ్రమాచరేత్ ॥ 14.

తా॥ శ్లేష్మమువలనజనించిన శిరోరోగమునకు ప్రాతనేతితో నభ్యంజనము చేయించి కటుద్రవ్యములతో వమనము చేయించవలయును. రూక్షగను తీక్ష్ణముగను ఉష్ణముగనుయుండు ద్రవ్యములచే స్వేదకర్మను ప్రలేపనస్యాదులను చేయించవలయును. ఈరోగము కలవానికి లంఘనము వేయుట మిక్కిలి హితకరము. సన్నిపాతశిరోరోగమునకు పైచికిత్సలన్నిటిని మిశ్రమముగ చేయవలయును.

క్రిమిజశిరోభితాపచికిత్స.

శ్లో॥ క్రిమిజే శోణితం నస్యం తేన మూర్ఛంతి జంతవః ।
మత్తాశ్శోణితగంధేన నిర్యాంతి ఘ్రాణవక్త్రయోః ॥ 15.
సుతీక్ష్ణనస్యధూమాభ్యాం కుర్యా న్నిర్హరణం తతః । 15½.

తా॥ క్రిములవలన జనించిన శిరోరోగమునకు రక్తముచే నస్యము చేయించిన దానిచే క్రిములు వృద్ధిజెంది రక్తగంధముచే మదించి ముక్కునుండియు, నోటినుండియు ఆక్రిములు బైలువెడలును. పిదప నిఁక చెప్పఁబోయెడు తీక్ష్ణధూమనస్యములను చేయించిన క్రిములు నశించును.

క్రిమిజశిరోభితాపమునకు నస్యము.

శ్లో॥ విడంగస్వర్జికాదంతీహింగుగోమూత్రసాధితమ్ ॥ 16.
కటునింబేంగుదీపీలుతైలం నస్యం పృథక్పృథక్ ।
అజామూత్రద్రుతం నస్యే క్రిమిజిత్క్రిమిజిత్పరమ్ ॥ 17.

తా॥ వాయువిడంగములు, సర్జక్షారము, దంతి, ఇంగువ, గోమూత్రము వీని తోడ యావనూనెను, వేపనూనెను, ఇంగుదీ (అనఁగా గార) నూనెను, గోగునూనెను వీనిని వేర్వేరుగ పక్వముచేసి ప్రత్యేక ప్రత్యేకముగ నస్యము చేయించిన వాయువిడంగములను మేకపాలలో నూరినస్యము చేయించినను క్రిములు నిశ్శేషముగ హరించును.

క్రిమిజశిరోరోగమున ధూమపానము.

శ్లో॥ పూతిమత్స్యయుతైః కుర్యాద్ధూమం నావనభేషజైః । 17½.

తా॥ నస్యావధయులలో దుర్గంధయుక్తమగు మత్స్యమును చేర్చి ధూపము చేయవలయును.

క్రిమిజశిరోరోగమున రక్తమోక్షణనిషేధము.

శ్లో॥ క్రిమిభిః పీతరక్తత్వా ద్రక్తమత్ర న నిర్హరేత్ ॥ 18.

తా॥ క్రిములవలనజనించిన శిరోరోగము గలవానియొక్క రక్తమును క్రిములు విశేషముగ పానము చేసియుండుటవలన అట్టివానికి రక్తమోక్షణము చేయించఁజనదు.

శిరఃకంపరోగచికిత్స.

శ్లో॥ వాతాభితాపవిహితః కంపే దాహా ద్వినా క్రమః । 18½.

తా॥ కంపరోగమున దాహకర్మతప్ప వాతజశిరోరోగమునకు జెప్పియుండు చికిత్సలన్నియును చేయవలయును.

ఉపశీర్షకరోగచికిత్స.

శ్లో॥ నవే జన్మోత్తరం జాతే యోజయే దుపశీర్షకే ॥ 19.
వాతవ్యాధిక్రియాం పక్వేకర్మవిద్రధిచోదితమ్ । 19½.

తా॥ శిశువుపుట్టినపిదప నాశిశువునకుఉపశీర్షకరోగముకలిగినతోడనే దానికి వాతవ్యాధికిచెప్పియుండు చికిత్సలను చేయవలయును. పైరోగము పక్వమైయుండినచో విద్రధిరోగమునకు జెప్పియుండు చికిత్సలను చేయవలయును.

శిరోవిద్రధ్యాదిచికిత్స.

శ్లో॥ ఆమపక్వే యథా యోగ్యం విద్రధీపిటకార్బుదే ॥ 20.

తా॥ అపక్వముగ లేకపక్వముగనుండువిద్రధి, పిటక, అర్బుదము యీరోగములయం దాయాదోషానుగుణముగ చికిత్సలను చేయవలయును.

అరూంషికారోగచికిత్స.

శ్లో॥ అరూంషికాం జలౌకోభి ర్హృత్వాస్రం నింబవారిణా ।
సిక్తాం ప్రభూతలవణై ర్లింపే దశ్వశకృద్రసైః ॥ 21.
పటోలనింబపత్రై ర్వా సహరిద్రై స్సుకల్కితైః ।
గోమూత్రజీర్ణపిణ్యాకకృకవాకుమలై రపి ॥ 22.
కపాలభృష్టం కుష్ఠం వాచూర్ణితం తైలసంయుతం ।
రూంషికాలేపనం కండూక్లేదదాహా ర్తినాశనమ్ ॥ 23.

తా॥ అరూంషికారోగమునందు జలగలచేర క్తమునుతీసి వేపాకుకషాయముచే సేచనముచేయించి గుఱ్ఱపుపెంటికలరసములో లవణమును విశేషముగచేర్చి లేపనము చేయవలయును; లేక చేదుపొట్ల, వేపాకు, పసుపు వీనిని చక్కఁగనూరిగాని, పాత తెలికపిండి, కోడివిష్ఠ వీనిని గోమూత్రముతోనూరిగాని, అరూంషికరోగమునకు లేపనము చేయవలయును. చెంగల్వకోష్టును చూర్ణముచేసి కుండపెంకులో వేయించి నువ్వులనూనెలో కలిపి అరూంషికారోగమునకు లేపనముచేసిన దురద, క్లేదము, మంట, నొప్పి హరించును.

## అరూంషికారోగహరాభ్యంజనము.

శ్లో॥ మాలతీచిత్రకాశ్వఘ్ననక్తమాలప్రసాధితమ్ ।
వచారూంషికయోస్తైలమభ్యంగః క్షురఘృష్టయోః ॥ 24.

తా॥ వచా (అసఁగాఇంద్రలుప్తము), అరూంషికా వీనిని మంగలకత్తిచే యొరచి జాజి, చిత్రమూలము, గన్నేరు, కలుక్రానుగు వీనినిచేర్చి కాచినతైలమును రుద్దవలయును.

## అరూంషికారోగమున శిరశ్శోధనము.

శ్లో॥ అశాంతౌశిరసశ్శుద్ధ్యై యతేత వమనాదిభిః । 24½.

తా॥ పైచెప్పినప్రకారము చికిత్సించియు అరూంషికరోగము శమింపక యుండిన వమనాదికర్మలచే శిరమును శుద్ధిచేయవలయును.

## దారుణకరోగచికిత్స.

శ్లో॥ విధ్యేత్సిరాం దారుణకే లాలాట్యాం శిలయే న్మృజామ్ ॥ 25.
నావనం మూర్ధ్నివస్తిం చ లేపయే చ్చ సమాక్షికైః ।
ప్రియాళబీజమధుకకుష్ఠమాషైః ససర్షపైః ॥ 26.
లాక్షాశమ్యాకపత్రైడగజధాత్రీఫలై స్తథా ।
కోరదూషతృణక్షారవారిప్రక్షాళనం హితమ్ ॥ 27.

తా॥ మనుజునికి దారుణకరోగము కలిగినచో వాని నుదురులోనుండు సిరను వేధించవలయును. శిరశ్శుద్ధి, శిరోవస్తి, నస్యము వీనిని పలుమారు చేయించవలయును. మొరలిపప్పు, యష్టిమధుకము, చెంగల్వకోష్టు, ఉద్దులు, ఆవాలు వీనినినూరి అందు తేనెకలిపి లేపనము చేయవలయును. లత్తుక, రేలాకు, తగరిశవిత్తులు, ఉసిరికపండ్లు వీనినినూరి తేనెలోకలిపి లేపనము చేయించవలయును. కొఱ్ఱగడ్డిని నిప్పులోకాల్చి యాబూడిదనుదకములోకలిపి దానిచే కడగవలయును.

ఇంద్రలుప్తరోగచికిత్స.

శ్లో॥ ఇంద్రలుప్తే యథాసన్నం సిరాం విధ్వా ప్రలేపయేత్ ।
ప్రచ్ఛాయగాఢంకాసీసమనోహ్వాతుత్థకోషణైః ॥ 28.
వన్యామరతరుభ్యాం వా గుంజామూలఫలైస్తథా ।
తథా లాంగలికామూలైః కరవీరరసేన వా ॥ 29.
సక్షౌద్రక్షుద్రవార్తాకస్వరసేనరసేన వా ।
ధత్తూరకస్య పత్రాణాం భల్లాతకరసేన వా ॥ 30.
అథ వా మాక్షికహవిస్తిలపుష్పత్రికంటకైః ।
తైలాక్తాహస్తిదంతస్య మషీవాచౌషధం పరమ్ ॥ 31.

తా॥ ఇంద్రలుప్తరోగమువంగు సమీపమువనుండు సిరను వేధించి యుదకముచే ప్రచ్ఛానమును చేయించి కాసీసము, మణిశిల, మైలుతుత్తము, మిరియాలు వీనినినూరి లేపనము చేయించవలయును. అడవికంద, దేవదారు వీనినిగాని, గురిజవేళ్ళు, గురిగింజలు వీనినిగాని, చన్నచల్లగడ్డనుగాని నూరి లేపనము చేయవలయును. మఱియు గన్నేరురసముతోగాని, చిన్నములకరసములో తేనెను కలిపిగాని, ఉమ్మెత్తాకురసముతోగాని, జీడిగింజలరసముతోగాని, నువ్వుపూలు, పల్లేరు వీనినినూరి తేనె, నెయ్యి వీనిని చేర్చి దానిచేగాని, లేపనము చేయించవలయును. మఱియు ఏనుగుదంతమును నిప్పులోకాల్చి యామసిని నువ్వులనూనెలో కలిపి లేపనము చేయించవలయును. ఇది యింద్రలుప్తరోగమునకు మిక్కిలి శ్రేష్ఠౌషధము.

శుక్లరోమోత్పత్తిచికిత్స.

శ్లో॥ శుక్లరోమోద్గమే తద్వన్మషీ మేషవిషాణజా । 31½.

తా॥ శిరమున తెల్లవెంట్రుకలు మొలిచినచో మేకకొమ్మును నిప్పులోకాల్చి యామసిని నువ్వులనూనెలో కలిపి శిరమునకు లేపనము చేయవలయును.

ఇంద్రలుప్తరోగికిస్నానని షేధము.

శ్లో॥ వర్జయే ద్వారిణాం సేకం యావద్రోమసముద్భవః ॥ 32.

తా॥ ఇంద్రలుప్తరోగి శిరములో వెంట్రుకలు మొలుచువఱకు స్నానమును వర్జించవలయును.

ఖలత్యాదిరోగచికిత్స.

శ్లో॥ ఖలతౌ పలితే వల్యాం హారిల్లోమ్ని చ శోధితమ్ ।
నస్యవక్త్రశిరోభ్యంగప్రదేహై స్సముపాచరేత్ ॥ 33.

తా॥ ఖలతి (అనగా బట్టతల) పలితము (అనగా వెంట్రుకలునెరయుట) వలి, హరిల్లోమము అనురోగములు కలవానికి వమనవిరేచనాదులతోఁబ్రయోగించి నస్యము జేయించుటయేగాక ముఖము శిరము వీనికి అభ్యంగమును ప్రదేహము (అనగాపట్టును) చేయించవలయును.

## ఖలత్యాదిరోగములయందునస్యము.

శ్లో॥ సిద్ధం తైలం బృహత్యాద్యైర్జీవనీయైశ్చ నావనమ్ ।

మార్గస్థం వా నింబజం తైలం క్షీరభుఙ్నావనోద్యతః ॥ 34.

తా॥ పైఖలత్యాదిరోగములుగలవారికి బృహత్యాదిగణద్రవ్యములు జీవనీయద్రవ్యములు వీనితోపక్వముచేయఁబడినతైలముచే నస్యముచేయించవలయును. లేక వేపనూనెను 1 మాసమువఱకు నస్యముచేయించుచు యారోగిని పాలనుత్రాగునటులను స్త్రీసంభోగము చేయకుండునటులను చేయువలయును.

## పలితరోగచికిత్స.

శ్లో॥ నీలీశిరీషకోరంటభృంగస్వరసభావితమ్ ।

శేల్వక్షతిలరామాణాం బీజంకాకాండకీసమమ్ ॥ 35.

పిష్ట్వాజపయసా లోహే లిప్త్వా దర్భాంశుతాపితాత్ ।

తైలంశ్రృతంక్షీరభుజో నావనాత్పలితాంతకృత్ ॥ 36.

తా॥ విరిగి, తాడి, సురుగుడు వీనివిత్తులు, నువ్వులు కాకాండకీ (అనగాచెవ్వతట్ల) వీనిని నీలి, దిరిశనము, గోరింట, గుంటగలగర వీనిస్వరసములలోభావనచేసి మేకపాలతోనూరి అగరుచెక్కకుబూసి యెండించి దానిలోనుండి తైలమునుతీసి పలితరోగముగలవానికి నస్యముచేయించి ఆవుపాలను త్రాగునటులజేసిన పలితరోగము హరించును.

## పలితరోగమునకు నస్యము.

శ్లో॥ క్షీరాత్సహచరాద్భృంగరజసస్స్వరసాత్ప్రసాత్ ।

ప్రస్థే తైలస్యకుడవస్నిగ్ధోయష్టీపలాన్వితః ॥ 37.

నస్యం తైలోద్భవే భాండే శృంగే మేషస్య వాస్థితః । 37½.

తా॥ ఆవుపాలు 1 ప్రస్థము గోరింటరసము 1 ప్రస్థము గుంటగలగరరసము 1 ప్రస్థము తులసీరసము 1 ప్రస్థము నువ్వులనూనె 1 కుడవము యిటుల వీనినేకముచేసి 1 పలము యష్టిమధుకమును చేర్చి తైలపాకవిధిగపక్వముచేసి రాతిపాత్రలోగాని మేకకొమ్ములోగాని నుంచుకొని నస్యముచేయించిన పలితరోగము హరించును.

## పలితరోగహర లేపము.

శ్లో॥ క్షీరేణశ్లక్ష్ణపిష్టా వా దుగ్ధికాకరవీరకా ॥ 38.
ఉత్పాట్యపలితందేయా వాశయేపలితాపహా । 38½.

తా॥ పిన్నపాల, గన్నేరు వీనినిఆవుపాలతో మెత్తగనూరి దానిని నెరసిన వెంట్రుకలతీసి వేసిన స్థలమునకు లేపనముజేసిన పలితరోగము హరించును.

## పలితరోగమునకు ప్రియాళాది లేపము.

శ్లో॥ క్షీరం ప్రియాళం యష్ట్యాహ్వం జీవనీయో గణస్తిలాః ॥ 39.
కృష్ణాః ప్రలేపోవక్త్రస్య హరిల్లోమపలీహితః । 39½.

తా॥ మొరలి, యష్టిమధుకము, జీవనీయగణద్రవ్యములు, నల్లనువ్వులు వీనిని ఆవుపాలతోనూరి ముఖమునకు లేపనముచేసిన ఇంద్రలుప్తము పలితముహరించును.

## కేశవృద్ధికర లేపము.

శ్లో॥ తిలా స్సామలకాః పద్మకింజల్కో మధుకం మధు ॥ 40.
బృంహయేచ్ఛిరజేచ్ఛైతత్కేశాన్మూర్ధప్రలేపనాత్ । 40½.

తా॥ నువ్వులు, ఉసిరికెపండ్లు, తామరకేసరము, యష్టిమధుకము, తేనె వీని నొకటిగచేర్చి చక్కగనూరి శిరమునకు లేపనముచేసిన తలవెంట్రుకలు నల్లనిరంగుతో వృద్ధిజెందును.

## కేశవృద్ధికిజటామాంస్యాది లేపము.

శ్లో॥ మాంసీ కుష్ఠం తిలాః కృష్ణా స్సారిబానీలముత్పలమ్ ॥ 41.
క్షౌద్రం చ క్షీరపిష్టాని కేశసంవర్ధనం పరమ్ । 41½.

తా॥ జటామాంసి, చెంగల్వకోష్టు, నల్లనువ్వులు, నల్లనుగంధిపాల, నల్లకలువ వీనిని ఆవుపాలతోనూరి అందులో క్షౌద్రమనుతేనెనుచేర్చి శిరమునకు లేపనముచేసిన వెంట్రుకలు విశేషముగ వృద్ధిజెందును.

## పలితరోగమునకుఅయశ్చూర్ణాది లేపము.

శ్లో॥ అయోరజో భృంగరజ స్త్రిఫలాకృష్ణమృత్తికా ॥ 42.
స్థితమిక్షురసేమాసంసమూలంపలితంరజేత్ । 42½.

తా॥ ఉక్కురాపొడి, గుంటగలగరచూర్ణము, త్రిఫలములు, నల్లమట్టి వీనిని చెరుకురసములో నొకమాసమువానబెట్టి పలితరోగమునకు లేపనముచేసిన యది నిశ్శేషముగ హరించును.

పలితమునకుమాషాదిలేపము.

శ్లో॥ మాషకోద్రవధాన్యామ్లై ర్యవాగూ స్త్రిదినోషితా ॥ 43.

లోహశుక్లోత్కటాపిష్టా బలాకామపిరంజయేత్ । 43½.

తా॥ ఉద్దులు, కొఱ్ఱలు వీనిని పులికడుగులోవైచిగంజికాచి 3 దినములు పులియబెట్టి దానిలోయినుపచిట్టెమునునూరి కొంగపైపూసినను యదినల్లగ నగును కావున శిరమునకుబూసిన పలితరోగము నిస్సంశయముగ హరించును.

శిరోరోగహరప్రపౌండరీకాదితైలము.

శ్లో॥ ప్రపౌండరీకమధుకపిప్పలీచందనోత్పలైః ॥ 44.
సిద్ధం ధాత్రీరసేతైలం నస్యేనాభ్యంజనేన చ ।
సర్వాన్మూర్ధగదాన్ హంతి పలితాని చ శీలితమ్ ॥ 45.

తా॥ ఉసిరికెపండ్లరసము, నువ్వులనూనె వీనిని సమభాగములుగ గ్రహించి యొకటిగచేర్చి యందులో ప్రపౌండరీకము, యష్టిమధుకము, పిప్పళ్ళు, చందనము, నల్లకలువ వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి కలిపి తైలపాకవిధిగపక్వము చేసి దానిని నస్యాభ్యంగములయం దుపయోగించిన శిరోరోగములన్నియు హరించుటయేగాక పలితరోగము సహితమునివర్తించును.

జత్రూర్ధ్వరోగహారనస్యము.

శ్లో॥ వరీజీవంతినిర్యాసపయోభి ర్యమకం పచేత్ ।
జీవనీయై శ్చ తన్నస్యం సర్వజత్రూర్ధ్వరోగజిత్ * ॥ 46.

తా॥ పిల్లిపీచర, మనుబాల వీనికషాయము ఆవుపాలు, యమకస్నేహము వీని నొకటిగచేర్చి యందు జీవనీయగణద్రవ్యముల కల్కమును కలిపి తైలపాకవిధిగ పక్వముచేసి నస్యము చేయించిన మెడకొంకులకు పైభాగమునందు జనించు రోగములన్నియు నివర్తించును.

---

* శ్లో॥ మధూకయష్టిక్రిమిజిద్విశ్వభృంగైశ్శృతం హవిః ।
షడ్బిందునామ తన్నస్యం సర్వమూర్ధామయాపహమ్ ॥

తా॥ యష్టిమధుకము, వాయువిడంగములు, సొంటి, గుంటగలగర వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి ఆవునేతిలో కలిపి విధిప్రకారముపక్వము చేసిన యది షడ్బిందుఘృతమనఁబడును. దీనిని నస్యము చేయించిన శిరోరోగములన్నియు హరించునని ప్రాచీనకోశములయందధిక పాఠముకనఁబడుచున్నయది.

## మాయూరఘృతము.

శ్లో॥ మయూరం పక్షపిత్తాంత్రపాదవిట్తుండవర్జితమ్ ।
దశమూలబలారాస్నామధుకైస్త్రిపలైర్యుతమ్ ॥ 47.
జలే పక్త్వా ఘృతప్రస్థం తస్మిన్ క్షీరసమం పచేత్ ।
కల్కైస్తైర్మధురద్రవ్యైస్సర్వజత్రూర్ధ్వరోగజిత్ ॥ 48.
తదభ్యాసీకృతం పానవస్త్యభ్యంజననావనైః । 48½.

తా॥ ఱెక్కలు, పిత్తము, వరములు, కాళ్లు, మలము, ముక్కు వీనినెత్తివేసిన నెమలిమాంసము, దశమూలములు, ముత్తవపులగము, సన్నరాస్నము, యష్టిమధుకము వీనిని దినుసుకు 3 పలములచొప్పున నుదకములోనైచి చక్కఁగకషాయము కాచి అందులో 1 ప్రస్థ మావునెయ్యి 1 ప్రస్థ మావుపాలను బోసి మధురగణద్రవ్య కల్కమునుచేర్చి ఘృతిపాకవిధిగపక్వము చేయవలయును. ఇది మాయూరఘృతమనఁబడును. దీనినిపాన వస్తిఅభ్యంజన నస్యములయం దుపయోగించుకొనుచుండిన మెడ కొంకులకు పైభాగమున జనించు రోగములన్నియు హరించును.

## మహామాయూరఘృతము.

శ్లో॥ ఏతేనైవ కషాయేణ ఘృతప్రస్థం విపాచయేత్ ॥ 49.
చతుర్గుణేన పయసా కల్కైరేభిశ్చ కార్షికైః ।
జీవంతీత్రిఫలామేదామృద్వీకార్ద్ధిపరూషకైః ॥ 50.
సమంగాచవిచాభార్గీకాశ్మరీకర్కటాహ్వయైః ।
ఆత్మగుప్తామహామేదాతాలుఖర్జూరమస్తకైః ॥ 51.
మృణాళబిసఖర్జూరయష్టీమధుకజీవకైః ।
శతావరీవిదారీక్షుబృహతీసారిబాయుగైః ॥ 52.
దూర్వాశ్వదంష్ట్రర్షభకశృంగాటకకశేరుకైః ।
రాస్నాస్థిరాతామలకీసూక్ష్మైలాశఠిపౌష్కరైః । 53.
పునర్నవాతుగాక్షీరీకాకోళీధన్వయాసకైః ।
మధూకాక్షోటవాతామముంజాతాభిషుకైరపి ॥ 54.
మహామాయూర మిత్యేతన్మాయూరాదధికం గుణైః ।

ధాత్విం్ద్రియస్వరభ్రంశశ్వాసకాసార్దితాపహామ్ ॥ 55.
యోన్యసృక్శుక్రదోషేషు శస్తం వంధ్యాసుతప్రదమ్ । 55½.

తా॥ పైచెప్పినవిధంబున గ్రహింపఁబడిన నెమలిమాంసము, దశమూలములు మొదలగువాటికషాయములో 1 ప్రస్థ మావునెయ్యిని 4 ప్రస్థ మావుపాలనుచేర్చి పిన్నమనుబాల, త్రిఫలములు, మేద, ద్రాక్ష, చిట్టీతపండు, పేరీతపండు, మంజిష్ట, చవ్యము, గంటుభారంగి, పెద్దగుమ్మడు, కర్కాటకశృంగి, గురదగొండి, మహామేద, పిండఖర్జూరము, తుంగముస్తలు, తామరతూడు, తామరగెడ్డలు, ఖర్జూరము, యష్టిమధుకము, జీవకము, పిల్లిపీచర, తెల్లనేలగుమ్మడు, చెరుకు, వ్రాకుడు, సుగంధిపాల, నల్లసుగంధిపాల, గరికె, పల్లేరు, ఋషభకము, వరికెగెడ్డ, నమ్మదుంప, దుంపరాస్నము, మయ్యాకుపొన్న, నేలయుసిరికె, పిన్నఏలకులు, కచోరములు, పుష్కరమూలము, గలిజేరు, అక్షోటము, బాదాము, తవక్షీరి, కాకోళి, రేగటిదూలగోవిల, ముంజాతమను పుష్పశాకము, అభిషుకము వీనిని దినుసుకు కర్ష ప్రమాణముచొప్పున గ్రహించి కల్కముచేసి కలిపి ఘృతపాకవిధిగ పక్వముచేయవలయును. ఇదిమహామాయూరఘృతమనఁబడును. దీనిని పానవస్త్యాదులయందుపయోగించిన ధాతుక్షయము, ఇంద్రియదౌర్బల్యము, స్వరభంగము, శ్వాసము, కాసము, అర్దితవాతము హరించును. గొడ్రాలికి సయితము సంతానముకలుగును. ఇది యోనిరోగము, శుక్లశోణితదోషము వీనియందు శ్రేష్ఠమైనయౌషధము. మాయూరఘృతముకంటె విశేషగుణముకలది.

శ్లో॥ ఆఖుభిః కర్కటైర్హంసై శ్శశై శ్చేతి ప్రకల్పయేత్ ॥ 56.

తా॥ ఎలుక, యండ్రకాయ, హంస, కుందేలు వీనిమాంసములతో ప్రత్యేక ప్రత్యేకముగ పైమహామాయూరఘృతమునకు చెప్పియుండు ప్రకారము ఘృతమును పక్వముచేసి సేవించిన మహామాయూరఘృతమునకు చెప్పియుండు గుణములుకలుగును.

జతూర్ధ్వరోగసంఖ్య.

శ్లో॥ జతూర్ధ్వజానాం వ్యాధీనామేకత్రింశశతద్వయమ్ ।
పరస్పర మసంకీర్ణంవిస్తరేణ ప్రకాశితమ్ ॥ 57.

తా॥ ఇటుల మెడకొండలకుపై జనించు 231 రోగములు, విస్తారముగ చెప్పఁబడినవి.

జతూర్ధ్వరోగచికిత్సావశ్యకత్వము.

శ్లో॥ ఊర్ధ్వమూల మధశ్శాఖ మృషయః పురుషం విదుః ।
మూలప్రహారిణ స్తస్మా ద్రోగాన్ శీఘ్రతరం జయేత్ ॥ 58.

తా॥ మనుజునియొక్క శరీరమునకు పైభాగమునందు వేళ్లును క్రిందిభాగమునందు శాఖలుయుండుననియు మెడకొంకులకుపైనజనించురోగములు వేళ్లను నశింపజేయుటంజేసి ఆరోగములకు అతిశీఘ్రముగ చికిత్సింపవలయు ననియు మహర్షులు వచింపుచున్నారు.

శిరోరక్షణావశ్యకత్వము.

శ్లో॥ సర్వేంద్రియాణి యేనాస్మిన్ ప్రాణా యేన చ సంశ్రితాః ।
తేన తస్యోత్తమాంగస్య రక్షాయా మాదృతో భవేత్ ॥ 59.

తా॥ చక్షురాదిసకలేంద్రియములు ప్రాణములు ఇవి శిరమును ముఖ్యముగ నాశ్రయించియుండును. కావున నట్టిశిరమును రక్షించుటయందు మనుజుఁడు మిక్కిలి ప్రయత్నముగలవాఁడుగ నుండవలయును.

చతుర్వింశాధ్యాయము - ముగిసెను.

శ్రీ ర స్తు.

# పంచవింశాధ్యాయము.

శిరోరోగ ప్రతిషేధాధ్యాయనిరూపణానంతరము వ్రణవిజ్ఞానీయప్రతిషేధాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## వ్రణవిజ్ఞానీయప్రతిషేధాధ్యాయప్రారంభము.

సూ॥ అథాఽతో వ్రణవిజ్ఞానీయప్రతిషేధం వ్యాఖ్యాస్యామః ।
ఇతి హ స్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ శిరోరోగప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము వ్రణభేదలక్షణములను తచ్చికిత్సలను తెలియఁజేయుచునట్టి వ్రణవిజ్ఞానీయ ప్రతిషేధమను నీయధ్యాయమును వివరించెదము.

## వ్రణద్వైవిధ్యము.

శ్లో॥ వ్రణో ద్విధా నిజాగంతుదుష్టశుద్ధవిభేదతః ।
నిజో దోషై శ్శరీరోత్థై రాగంతుర్బాహ్యహేతుజః ॥ 1.
దోషై రధిష్ఠితో దుష్ట శ్శుద్ధ స్తైరనధిష్ఠితః । 1½.

తా॥ నిజము - ఆగంతుకము అనియు, దుష్టము - శుద్ధము అనియు, వ్రణములు ద్వివిధములుగా నుండును. వానిలో శరీరమందలి దుష్టవాతాదిదోషంబులచే జనించినది నిజవ్రణమనియు, అభిఘాతాదిబాహ్యకారణములచే జనించినది ఆగంతుకమనియు దుష్టవాతాదిదోషంబులతోఁ గూడియుండునది దుష్టవ్రణమనియు దుష్టవాతాదిసంబంధము లేకుండునది శుద్ధవ్రణమనియు తెలిసికొనవలయును.

## దుష్టవ్రణలక్షణములు.

శ్లో॥ సంవృతత్వం వివృతతా కాఠిన్యం మృదుతాపి వా ॥ 2.
అత్యుత్సన్నావసన్నత్వే మత్యౌష్ణ్య మతిశీతతా ।
రక్తత్వం పాండుతా కార్ష్ణ్యం పూతిపూయపరిస్రుతిః ॥ 3.
పూతిమాంససిరాస్నాయుచ్ఛన్నతోత్సంగితాతిరుక్ ।

సంరంభదాహాశ్వయథుకండ్వాదిభి రుపద్రుతిః ॥ 4.
దీర్ఘకాలానుబంధశ్చ విద్యాద్దుష్టవ్రణాకృతిమ్ । 4½.

తా॥ మూయబడియుండుట లేక విశేషముగ తెరవబడియుండుట మిక్కిలి కఠినముగ లేక మృదువుగనుండుట, మిక్కిలి ఉబ్బియుండునదిగ లేక లోన ప్రవేశించినదిగ నుండుట, అత్యుష్ణముగ లేక నతిశీతముగనుండుట, మిక్కిలి యెఱ్ఱగాని తెల్లగగాని నల్లగగానియుండుట, దుర్గంధయుక్తముగుచీముకారుట, మాంసము, సిరలు, నరములు, దుర్గంధయుక్తంబులైయుబ్బి రంధ్రాకారమును మూసికొనియుండుట, అధిక నొప్పి, వాపు, మంట, దురద మొదలగు నుపద్రవములు కలిగియుండుట, దీర్ఘకాలము వర్తించుచుండుట, ఇవి దుష్టవ్రణలక్షణములని తెలుసుకొనవలయును

## పంచదశవ్రణభేదములు.

శ్లో॥ సపంచదశధా దోషైః స్సరక్తైః

తా॥ వాతజము, పిత్తజము, శ్లేష్మజము, వాతపిత్తజము, వాతశ్లేష్మజము, పిత్తశ్లేష్మజము, సన్నిపాతజము, వాతరక్తజము, పిత్తరక్తజము, శ్లేష్మరక్తజము, వాతపిత్తరక్తజము, వాతశ్లేష్మరక్తజము, పిత్తశ్లేష్మరక్తజము, సన్నిపాతరక్తజము, రక్తజము అని వ్రణములు 15 విధములుగనుండును.

## వాతజవ్రణలక్షణము.

శ్లో॥ తత్ర మారుతాత్ ॥ 5.
శ్యావః కృష్ణో ఽరుణో భస్మకపోతాస్థినిభో ఽపి చ ।
మస్తుమాంసపులాకాంబుతుల్యతన్వల్పసంస్రుతిః ॥ 6.
నిర్మాంస స్తోదభేదాఢ్యో రూక్ష శ్చటచటాయతే । 6½.

తా॥ వాతమువలనజనించిన వ్రణము శ్యావవర్ణముగను, నల్లగను, యెఱ్ఱగను పావురపిట్టయెముకతో తుల్యముగను, పెరుగుమీఁదిమీఁగడ, మాంసముగడిగిననీళ్లు, కూటినీళ్లు వీనితోసదృశమైన స్రావముగలదిగను, మాంసరహితముగను పోట్లు, నొప్పి గలదిగను, రూక్షగను, చటచటయను శబ్దముగలదిగనునుండును.

## పిత్తజవ్రణలక్షణము.

శ్లో॥ పిత్తేన క్షిప్రజః పీతో నీలః కపిలపింగళః ॥ 7.
మూత్రకింశుకభస్మాంబుతైలాంభోష్ణబహుస్రుతిః ।
క్షారోక్షితక్షతసమవ్యథో రాగోష్మపాకవాన్ ॥ 8.

తా॥ పిత్తమువలనజనించిన వ్రణము శీఘ్రముగవృద్ధిజెందును. పసుపువర్ణము, నీలవర్ణము, కపిలవర్ణము, పింగళవర్ణము గలదిగనుండును. గోమూత్రము, పొదుగు, పువ్వుభస్మము ను కలిపినయుదకము, నువ్వులనూనె, ఉదకము వీనితో తుల్యముగను, ఉష్ణముగను, అధికముగను ఉండు స్రావముగలదిగనుండును. వ్రణములోనువ్వుతగిలిన నెట్టియుపద్రముకలుగునో యట్టియుపద్రవనును యెఱుపువర్ణమును ఉష్ణపాకమును కలిగియుండును.

## కఫజవ్రణలక్షణము.

శ్లో॥ కఫేన పాండుః కండూమాన్ బహుశ్వేతఘనస్రుతిః ।
స్థూలౌష్ఠః కఠినస్నాయుసిరాజాలతతోల్పరుక్ ॥ 9.

తా॥ కఫమువలన జనించిన వ్రణము తెల్లగను దురదతోఁగూడినదిగను తెల్లగ గట్టిగనుండు అధికస్రావముగలదిగను లావుగనుండు నోష్ఠముకలదిగను, కఠినముగను, నరములచేతను, సిరలచేతను, వ్యాప్తంబుగను, స్వల్పనొప్పితోఁగూడినదిగనుపుండును

## రక్తజవ్రణలక్షణము.

శ్లో॥ ప్రవాళరక్తో రక్తేన సరక్తం పూయముద్గిరేత్ ।
వాజిస్థానసమో గంధే యుక్తో లింగైశ్చ పైత్తికైః ॥ 10.

తా॥ రక్తమువలనజనించిన వ్రణము పగడమువలె నెఱ్ఱగనుండును. రక్తముతోడ చీమును స్రవించును. గుఱ్ఱపు శాలవాసనకలిగియుండును. పిత్తజవ్రణలక్షణములతోఁగూడియుండును.

## సంసర్గసన్నిపాతజవ్రణలక్షణము.

శ్లో॥ ద్వాభ్యాం త్రిభిశ్చ సర్వైశ్చ విద్యాల్లక్షణసంకరాత్ ।

తా॥ ద్వంద్వదోషమువలనజనించిన వ్రణమునందు ద్వంద్వదోషలక్షణములు కలుగును. సన్నిపాతమువలన జనించు వ్రణమునందు పైవాతాదివ్రణలక్షణములన్నియు కలిసియుండును.

## శుద్ధవ్రణలక్షణము.

శ్లో॥ జిహ్వాప్రభో మృదుశ్లక్ష్ణశ్శ్యావౌష్ఠపిటకస్సమః ॥ 11.
కించిదున్నతమధ్యో వా వ్రణశ్శుద్ధోఽనుపద్రవః । 11½.

తా॥ నాలుకతోతుల్యమైన కాంతిగలదియు మృదువైనదియు సన్నగనుండునదియు అంచులయందు నల్లనిపిటకలుగలదియు మధ్యలో కొంచెము పొడవుగనుండునదియు నొప్పిలేనిదియునైన వ్రణము శుద్ధమైనదని తెలిసికొనవలయును.

## వ్రణస్థానములు.

శ్లో॥ త్వగామిషసిరాస్నాయుసంధ్యస్థీని వ్రణాశయాః ॥ 12.
కోష్ఠో మర్మ చ తాన్యష్టౌ దుస్సాధ్యాన్యుత్తరోత్తరమ్ ।

తా॥ చర్మము మాంసము సిరలు స్నాయువులు యెముకలు సంధులు కోష్ఠము మర్మము అను (8) యంగములు వ్రణములకుస్థానంబులుగనుండును. వీనిలోజనించిన వ్రణములు నొకదానికంటెనొకటి మిక్కిలి కష్టసాధ్యము.

## సుఖసాధ్యవ్రణలక్షణము.

శ్లో॥ సుసాధ్య స్సత్వమాంసాగ్నివయోబలవతి వ్రణః ॥ 13.
వృత్తో దీర్ఘ స్త్రిపుటక శ్చతురస్రాకృతి శ్చ యః ।
తథా స్ఫిక్పాయుమేఢ్రోష్ఠపృష్ఠాంతర్వక్త్రగండగః ॥ 14.

తా॥ శరీరబలము మాంసపుష్టి జాఠరాగ్నిదీపనము యివి గలమానవునికిజనించిన వ్రణము, వయస్సుగలమనుజునికి జనించినవ్రణము, గుండ్రముగ నిడుపుగ త్రికోణాకారముగ చచ్చౌకముగనుండు వ్రణము, పిఱుదులు గుదము శిశ్నము పెదవులు వీపు నోరు కపోలములు వీనియందు జనించిన వ్రణము యివి సుఖసాధ్యంబులు.

## కష్టసాధ్యవ్రణలక్షణము.

శ్లో॥ కృచ్ఛ్రసాధ్యోఽక్షిదశననాసికాపాంగనాభిషు ।
సేవనీజఠరశ్రోత్రపార్శ్వకక్షాస్తనేషు చ ॥ 15.
ఫేనపూయానిలవహః శ్శల్యవానూర్ధ్వనిర్గమీ ।
భగందరోఽంతర్వదన స్తథా కట్యస్థిసంశ్రితః ॥ 16.
కుష్ఠినాం విషజుష్టానాం శోషిణాం మధుమేహినామ్ ।
వ్రణాః కృచ్ఛ్రేణ సిధ్యంతి యేషాం చ స్యుర్వ్రణే వ్రణాః ॥

తా॥ నేత్రములు దంతములు నాసికము కడకండ్లు నాభి సంధులు ఉదరము చెవులు పార్శ్వములు చంకలు స్తనములు వీనియందు జనించనవ్రణము కష్టసాధ్యము. మఱియు నురుగు చీము వాతము వీనిని వహించునట్టి వ్రణము, శల్యయుక్తమగువ్రణము, ఊర్ధ్వముఖముగనుండు వ్రణము, లోనముఖముగలభగందరము నడుమునందలి యస్థుల నాశ్రయించియుండు వ్రణము, కుష్ఠరోగముగలవారలకును విషసంబంధము గలవారలకును క్షయరోగికిని మధుమేహరోగికిని జనించియుండు వ్రణములు, నివి కష్టసాధ్యంబులు. ఒకవ్రణమునకుపై మఱియొకవ్రణముజనించినయది అసాధ్యము.

## అసాధ్యవ్రణలక్షణములు.

శ్లో॥ నైవ సిధ్యంతి వీసర్పజ్వరాతీసారకాసినామ్ ।
పిపాసూనా మనిద్రాణాంశ్వాసినా మవిపాకినామ్ ॥ 18.
భిన్నే శిరఃకపాలే వా మస్తులుంగస్య దర్శనే। 18½.

తా॥ విసర్పము జ్వరము అతిసారము కాసము వీనిలో నేదైన నొకరోగము గలవారికిని, దప్పిగలవారికిని, నిద్రపట్టకుండు వారికిని, శ్వాసము అజీర్ణము గలవారికిని, జనించువ్రణములు అసాధ్యంబులు. మఱియు శిరమునందలి కపాలము పగులుటవలన మస్తులుంగమను మాంసముకనబడినచో యావ్రణము నివర్తించ నేరదు.

శ్లో॥ స్నాయుక్లేదా త్సిరాచ్ఛేదా ద్గాంభీర్యా త్క్రిమిభక్షణాత్ ॥
అస్థిభేదా త్సశల్యత్వా త్సవిషత్వా త్తతర్కితాత్ ।
మిథ్యాబంధా దతిస్నేహా ద్రౌక్ష్యా ద్రోమాతిఘట్టనాత్ ॥ 20.
క్షోభా దశుద్ధకోష్ఠత్వా త్సౌహిత్యా దతికర్శనాత్ ।
మద్యపానా ద్దివాస్వప్నా ద్వ్యవాయా ద్రాత్రిజాగరాత్ ॥
వ్రణో మిథ్యోపచారా చ్చ నైవ సాధ్యోఽపి రోహతి । 21½.

తా॥ వ్రణము సుఖసాధ్యముగనుండినను నరములయందు క్లేదము, సిరలు ఛేదింపబడుట, పల్లముపడుట, క్రిములచే భక్షింపబడుట, ఎముకలువిరిగియుండుట, శల్యములతోఁగూడియుండుట, విషసంబంధము కలిగియుండుట, విధిప్రకారము కట్టు గట్టకుండుట, ఘృతాదిస్నేహములను విశేషముగ నుపయోగించుట, స్నేహసంబంధమే లేక రూక్షకలుగుట, వెంట్రుకలంటికొని యుండుట, అభిఘాతముకలుగుట, కోష్ఠము శుద్ధముగనుండక పోవుట, మద్యపానముచేయుట, పగటియందునిద్రబోవుట, మైథునము చేయుట, రాత్రులయందు నిద్రించకుండుట, మిథ్యోపచారముల ననుష్ఠించుట యీ కారణములవలన వ్రణము సాధ్యంబగును.

## శీఘ్రసాధ్యవ్రణలక్షణము.

శ్లో॥ కపోతవర్ణప్రతిమా యస్యాంతాః క్లేదవర్జితాః ॥ 22.
స్థిరా శ్చ పిటకావంతో రోహతీతి తమాదిశేత్ । 22½.

తా॥ ఏవ్రణముయొక్క అంచులు పావురపిట్టవర్ణముతోఁగూడినదిగ క్లేద (అనఁగా స్రావ) రహితము గట్టిగ వాడియుండునదిగనుండునో అట్టివ్రణము శీఘ్రముగ శమించునని చెప్పవలయును.

వ్రణమునందు వమనవిరేచనోపయోగము.

శ్లో॥ అథాత్ర శోఫావస్థాయాం యథా సన్నం విశోధనమ్ ॥ 23.
యోజ్యం శోఫో హి శుద్ధానాం వ్రణశ్చాశు ప్రశామ్యతి ।

తా॥ వ్రణము వాపుతోఁగూడియుండునపుడు సామీప్యానుగుణముగ వమనమును గాని విరేచనమును గాని చేయించవలయును. ఇట్లు చేసిన వాపు వ్రణము ఇవి శీఘ్రముగ శమించును.

వ్రణమునకు శీతోపచారము.

శ్లో॥ కుర్యాచ్ఛీతోపచారం తు శోఫావస్థస్య సంతతమ్ ॥ 24.
దోషాగ్ని రగ్నివత్తేన ప్రయాతి సహసా శమమ్ । 24½.

తా॥ వాపుతోఁగూడియుండు వ్రణమునకెల్లపుడు శీతోపచారము చేసినచో "అగ్నిశీతోపచారముచే శమించుమాడ్కి" దోషాగ్ని శీఘ్రముగ శమించును.

శోఫవ్రణములకు రక్తమోక్షణము.

శ్లో॥ శోఫే వ్రణే చ కఠినే వివర్ణే వేదనాన్వితే । 25.
విషయుక్తే విశేషేణ జలౌకాద్యై ర్హరే దసృక్ ।
దుష్టాస్రేఽపగతే సద్య శ్శోఫరాగరుజాం శమః ॥ 26.

తా॥ శోఫవ్రణము అనేకఠినముగ వికారవర్ణముతోఁగూడినదిగ విశేషనొప్పి గలదిగ నుండినను లేక వానియందు విషసంబంధము కలిగియుండినను జలగలు మొదలగువానిచే దుష్టరక్తమును వెలిపఱచవలయును ఇట్లు చేసిన శరీరమందలి దుష్టరక్తము వెలువడి తక్షణమే శోఫాదులు శమించును.

శోఫవ్రణమునకు సేకాభ్యంగాదులు.

శ్లో॥ స్రుతేఽస్రుతే చ రుధిరే సుశీతై స్స్పర్శవీర్యయోః ।
సుశ్లక్ష్ణై స్తద్విధైః పిష్టైః క్షీరేక్షుస్వరసద్రవైః ॥ 27.
శతధౌతఘృతోపేతై ర్ముహురన్యై శ్చ శోషిభిః ।
ప్రతిలోమం హితో లేప స్సేకాభ్యంగాశ్చ తత్కృతాః ॥ 28.

తా॥ కాఠిన్యము వికారవర్ణము నొప్పి వాపు వీనితోఁగూడియుండు వ్రణము కలవానికి పలుమారు రక్తమోక్షణము చేయించి మిక్కిలి శీతస్పర్శ శీతవీర్యములు గల ద్రవ్యములను ఆవుపాలు చెఱకురసము వీనితోడ చక్కఁగనూరి అందులో (100)

పర్యాయములు కడగబడిన నేతినికలిపి వ్రణమునకు లేపనము చేయవలయును. మఱియు వ్రణము శోషింపఁజేయుచుండునట్టి యితర ద్రవ్యములచే పలుమారులేపనముచేసి ఆవు పాలు చెఱుకురసము (100) పర్యాయములు కడిగిన నెయ్యి వీనిచే ప్రతిలోమముగ నేకాభ్యంగములను చేయించవలయును.

వ్రణశోఫహరలేపము.

శ్లో॥ న్యగ్రోధోదుంబరాశ్వత్థప్లక్షవేతసవల్కలైః ।
ప్రదేహో భూరిసర్పిర్భి శ్శోఫనిర్వాపణః పరమ్ ॥ 29.

తా॥ మఱ్ఱి, మేడి, రావి, జువ్వి, ప్రబ్బలి వీనిపట్టలను చక్కగనూరి అందులో విశేషముగ ఆవునేతిని చేర్చి పట్టువేసిన వ్రణమునందలివాపు హరించును.

శోఫవ్రణములకు స్వేదకర్మ.

శ్లో॥ వాతోల్బణానాం స్తబ్ధానాం కఠినానాం మహారుజామ్ ।
స్రుతాసృజాం చ శోఫానాం వ్రణానా మపి చేదృశామ్ ॥ 30.
అనూపవేసవారాద్యైస్స్వేదస్సోపనాహ స్థిలాః పునః ।
భృష్టా నిర్వాపితాః క్షీరే తత్పిష్టా దాహ నుత్తమాః ॥ 31.

తా॥ వాతాధిక్యముతోఁగూడినదియు స్తబ్ధముగ కఠినముగ నుండునదియు విశేషనొప్పిగలదియునగు వాపులకును వ్రణములకును రక్తమోక్షణము చేయించి చక్కగ పలచగొట్టి ఘృతాదులతో పక్వముచేయబడిన అనూపజంతుమాంసము మొదలగువానిచే స్వేదకర్మను చేయించవలయును. అగసినిత్తులు, నువ్వులు వీనిని వేయించి ఆవుపాలలోనానఁబెట్టి ఆవుపాలతోడ నేనూరి పట్టువేయవలయును. ఇటుల జేసిన మంట శూలలు హరించును.

స్థిరశోఫమునకు లేపము.

శ్లో॥ స్థిరా న్మందరుజశ్శోఫాన్ స్నేహై ర్వాతకఫాపహైః ।
అభ్యజ్య స్వేదయిత్వా చ వేణునాడ్యాశనై శ్శనైః ॥ 32.
విమ్లాపనార్థం మృద్నీయా త్తలేనాంగుష్ఠకేన వా ।
యవగోధూమముద్గై శ్చ సిద్ధపిష్టైః ప్రలేపయేత్ ॥ 33.

తా॥ గట్టిగ కొంచెము నొప్పిగలదిగనుండువాపులకు వాతకఫములనుపోఁగొట్టు నట్టి స్నేహములచేత నభ్యంజనము చేయించి పిదప స్వేదకర్మనొనర్చి వెదురుగొట్టముచే

గాని అరచేతిచేగాని చేతిబొటనవ్రేలిచే గాని మెల్లగతోమవలయును. యవలు, గోధుమలు, పెసలు వీనిని చక్కఁగవండి నూరి కట్టువేయవలయును.

### స్థిరశోఫమునకుఉపనాహస్వేదము.

శ్లో॥ విలీయతే సచేన్నైవం తత స్తముపనాహయేత్ ।
అవిదగ్ధ స్తథా శాంతిం విదగ్ధః పాక మశ్నుతే ॥ 34.

తా॥ పైచెప్పినప్రకారము చికిత్సించియు వాపు శమించకుండిన ఉపనాహస్వేదమును చేయించవలయును. ఇటుల జేసిన అవిదగ్ధముగనుండు వాపుశమించును. విదగ్ధముగనుండు వాపు పాకమును జెందును.

### వ్రణమునకు ఉపనాహస్వేదము.

శ్లో॥ సకోలతిలవల్లోమ దధ్యమ్లానక్తుపిండికా ।
సకిణ్వకుష్ఠలవణకోష్ణాశస్తోపనాహనే ॥ 35.

తా॥ రేగుపండ్లు, నువ్వులు, కిణ్వము, చెంగల్వకోష్టు, సైంధవలవణము, సక్తువులు వీనిని పుల్లనిపెరుగుతోనూరి యుంటజేసి సుఖోష్ణముగ వాపునం దుపనాహస్వేదకర్మను చేయించిన హితము కలుగును.

### శోఫహరశస్త్రకర్మ.

శ్లో॥ సుపక్వే పిండితే శోఫే పీడనై రుపపీడితే ।
దారణం దారణార్హస్య సుకుమారస్య చేష్యతే ॥ 36.

తా॥ ఇఁకచెప్పఁబోయెడు పీడనద్రవ్యములచే పీడింపఁబడిన వాపు చక్కఁగ పాకమును జెంది యుంటగనుండునపుడు యారోగి దారణకర్మకర్హుఁడుగ సుకుమారుఁడుగనుండినచో యావాపును శస్త్రముచే చీల్పవలయును.

### శోఫవిదారణద్రవ్యములు.

శ్లో॥ గుగ్గుల్వతసిగోదంతస్వర్ణక్షీరీకపోతవిట్ ।
క్షారౌషధాని క్షారా శ్చ పక్వశోఫవిదారణమ్ ॥ 37.

తా॥ గుగ్గిలము, అగసి, హరిదళము, స్వర్ణక్షీరి, పావురపిట్టమలము, క్షారవిధ్యధ్యాయములోఁజెప్పియుండు క్షారౌషధములు, సర్జిక్షారము మొదలగు క్షారములు. ఇవిపండిన వాపును పగలగొట్టునట్టిద్రవ్యములు.

### పూయగర్భవ్రణమునకు పీడనము.

శ్లో॥ పూయగర్భా నణుద్వారా సోత్సంగా న్మర్మగా నపి ।

నిస్స్నేహైః పీడనద్రవ్యైః స్సమంతాత్ప్రతిపీడయేత్ ॥ 38.

తా॥ లోనచీముగలవియు, సూక్ష్మమైనద్వారములు గలవియు, పొడవుగ మర్మము నాశ్రయించి యుండునవియునైన వ్రణములను ఘృతాదిస్నేహరహితముగ నుండు పీడనద్రవ్యములచే నలుప్రక్కలయందు పీడింపవలయును.

ఔషధలేపనక్రమము.

శ్లో॥ శుష్యంతం సముపేక్షేత ప్రలేపం పీడనం ప్రతి ।
నముఖే చైన మాలింపే త్తథాదోష ప్రసిచ్యతే ॥ 39.

తా॥ వ్రణములకు పీడనార్థము పట్టువేసిన అది రెండునపుడు కడగంజనదు. వ్రణములయొక్క ముఖముపై ఔషధలేపనము చేయంజనదు.

వ్రణపీడనద్రవ్యములు.

శ్లో॥ కలాయయవగోధూమమాషముద్గహరేణవః ।
ద్రవ్యాణాం పిచ్ఛిలానాం చ త్వఙ్మూలాని ప్రపీడనమ్ ॥ 40.

తా॥ చిరుసెనగలు, యవలు, గోధుమలు, ఉద్దులు, పెసలు, రేణుకలు, జిగటగనుండు ద్రవ్యములయొక్క పట్టలు, వేళ్ళు ఇవి వ్రణపీడనద్రవ్యములనఁబడును.

వ్రణక్షాళనాదికృత్యములయందుఆరగ్వధాదియోగము.

శ్లో॥ సప్తసు క్షాళనాద్యేషు సురసారగ్వధాదికౌ ।
భృశం దుష్టే వ్రణే యోజ్యౌమేహకుష్ఠవ్రణేషు చ ॥ 41.

తా॥ దుష్టవ్రణమునకు క్షాళనము, లేపనము. ఘృతము, తైలము, గసక్రియ చూర్ణము, వర్తి అను (7) కృత్యములను చేయుటయందును ప్రమేహవ్రణమునందును కుష్ఠవ్రణమునందును సురసాదిగణద్రవ్యములను ఆరగ్వధాదిగణద్రవ్యములను విశ్లేషముగ ప్రయోగించవలయును.

శుద్ధాశుద్ధవ్రణక్షాళనక్రమము.

శ్లో॥ అథవా క్షాళనం క్వాథః పటోలీనింబపత్త్రజః ।
అవిశుద్ధే విశుద్ధే తు న్యగ్రోధాదిత్వగుద్భవః ॥ 42.

తా॥ చేదుపొట్ల, వేపాకు వీనికషాయముతో అశుద్ధవ్రణమునుకడిగిన హితము కలుగును. శుద్ధవ్రణమును న్యగ్రోధాది గణద్రవ్యములయొక్క పట్టలకషాయముచే కడగవలయును.

## వ్రణశోధనలేపనము.

శ్లో॥ పటోలీతిలయష్ట్యాహ్వత్రివృద్దంతీనిశాహ్వయమ్ ।
నింబపత్రాణి చాలేప స్సపటు ర్వ్రణశోధనః ॥ 43.

తా॥ చేదుపొట్లాకు, నువ్వులు, యష్టిమధుకము, తెల్లతెగడ, దంతి, పసుపు, మ్రానిపసుపు, వేపాకు వీనిని నూరి అందులో సైంధవలవణము కలిపి లేపనము చేసిన దుష్టవ్రణము శుద్ధంబగును.

## సూక్ష్మద్వారవ్రణశోధనక్రమము.

శ్లో॥ వ్రణా న్విశోధయే ద్వర్త్యా సూక్ష్మాస్యా న్సంధిమార్గగాన్ ।
కృతయా త్రివృతా దంతీలాంగలీమధుసైంధవైః ॥ 44.

తా॥ సూక్ష్మమైనద్వారముగలవియు సంధిమర్మములనాశ్రయించినవియునగు వ్రణములను తెల్లతెగడ, దంతి, దున్నచల్లగడ్డ, తేనె, సైంధవలవణము వీనితోఁ జేయఁబడిన వత్తిచే శుద్ధిచేయవలయును.

## వాతాధికవ్రణమునకు ధూపము.

శ్లో॥ వాతాభిభూతా న్సాస్రావా న్ధూపయే దుగ్రవేదనాన్ ।
యవాజ్యభూర్జమదనశ్రీవేష్టకసురాహ్వయైః ॥ 45.

తా॥ వాతాధిక్యము, స్రావము, తీవ్రవేదన వీనితోఁ గూడియుండు వ్రణములకు యవలు, నెయ్యి, భుజపత్రి, మ్రంగ, సర్జరసము, దేవదారు వీనినొకటిగ చేర్చి ధూపము వేయవలయును.

## పిత్తరక్తవ్రణచికిత్స.

శ్లో॥ నిర్వాపయే ద్భృశం శీతైః పిత్తరక్తవిషోల్బణాన్ । 45½.

తా॥ పిత్తరక్తము, విషము ఇవి అధికముగనుండు వ్రణములను శీతద్రవ్యములచే శమింపఁజేయవలయును.

## వ్రణమునకుఉత్సాదనకర్మ.

శ్లో॥ శుష్కాల్పమాంసే గంభీరే వ్రణ ఉత్సాదనం హితమ్ ॥ 46.
న్యగ్రోధపద్మకాదిభ్యా మశ్వగంధాబలాతిలైః ।
అద్యా న్మాంసాదమాంసాని విధినోపహితాని చ ॥ 47.
మాంసం మాంసాదమాంసేన వర్ధతే శుద్ధచేతసః । 47½.

తా॥ ఎండినదియు, మాంసము స్వల్పముగనుండునదియు గంభీరముగ నుండునదియునైన వ్రణమునకు న్యగ్రోధాదిగణద్రవ్యములు, పద్మకాదిగణద్రవ్యములు, పెన్నేరుగడ్డ, ముత్తవపులగము, నువ్వులు వీనితో ఉత్సాదనము సేయించవలయును. జంతువులనుభుజించునట్టి చిరుతపులి మొదలగు జంతువులమాంసమును చక్కగ పాకముచేసి రోగికియిప్పించవలయును. ఇటులజేసిన నామాంసముచే రోగిశరీరమునందు మాంసము వృద్ధిజెందును.

## ఉత్సన్నాది వ్రణహరలేపనము.

శ్లో॥ ఉత్సన్నమృదుమాంసానాం వ్రణానా మవసాదనమ్ ॥ 48.
జాతీముకుళకాసీసమనోహ్వాలపురాగ్నికైః । 48½.

తా॥ ఉత్సన్నముగ, మృదువుగ నుండు మాంసము గల వ్రణములకు జాజిమొగ్గలు, పువ్వకాసీసము, మణిశిల, హరిదళము, గుగ్గిలము, చిత్రమూలము వీనిని లేపనముచేసిన వ్రణముశమించును.

## ఉత్సన్నాది వ్రణములకు క్షారకర్మ.

శ్లో॥ ఉత్సన్నమాంసాన్ కఠినాన్ కండూయుక్తాం శ్చిరోత్థితాన్ ॥
వ్రణాన్ సుదుఃఖశోధ్యాం శ్చ శోధయే త్క్షారకర్మణా । 49½.

తా॥ ఉత్సన్నమైన మాంసముగలవియు, కఠినముగనుండునవియు, దురదతో గూడినవియు, బహుకాలముగడచినవియు, శోధించుటకశక్యముగ నుండునవియునగు వ్రణములను క్షారకర్మచే శుద్ధిజేయవలయును.

## అగ్నికర్మార్హ వ్రణములు.

శ్లో॥ స్రవంతోశ్మరిజామూత్రం యేచాన్యే రక్తవాహినః ॥ 50.
ఛిన్నాశ్చ సంధయో యేషాం యథోక్తై ర్యే చ శోధనైః ।
శోధ్యమానా నశుధ్యంతి శోధ్యాస్తేఽగ్నికర్మణా ॥ 51.
శుద్ధానాం రోపణం యోజ్యము త్సాదాయ యదీరితమ్ ।

తా॥ మూత్రమును స్రవించునట్టి అశ్మరీవ్రణము రక్తములను స్రవింపజేయునట్టి వ్రణము, సంధులు ఛేదింపబడియుండు వ్రణములు పైచెప్పియుండు శోధనౌషధములచే శుద్ధిజేసియు శుద్ధముకాకుండువ్రణములు వీనిని అగ్నికర్మచే శుద్ధిచేయవలయును. ఉత్సాదనకర్మకు జెప్పియుండు ద్రవ్యములను శుద్ధవ్రణములు శమించుటకు ప్రయోగించవలయును.

### వ్రణరోపణద్రవ్యములు.

శ్లో॥ అశ్వగంధారుహా రోధ్రం కట్ఫలం మధుయష్టికా ॥ 52.
సమంగా ధాతకీపుష్పం పరమం వ్రణరోపణమ్ । 52½.

తా॥ పెన్నేరుగడ్డ, తిప్పతీగె, లొద్దుగు, గుముడుచేకు, యష్టిమధుకము, మంజిష్ఠ, ఆరెపువ్వు ఇవి వ్రణములను మాన్పుటయందు మిక్కిలి శ్రేష్ఠములు.

### మాంసాశ్రితవ్రణహరలేపము.

శ్లో॥ అపేతపూతిమాంసానాం మాంసస్థానా మరోహతామ్ ॥ 53.
కల్కం సంరోహణం కుర్యా త్తిలానాం మధుకాన్వితమ్ । 53½.

తా॥ దుర్గంధమాంసములేనిదియు, మాంసము నాశ్రయించి యుండునదియు నగు వ్రణములు శమించకయుండిన వానికి నువ్వులు, యష్టిమధుకము వీనిని నూరి కల్కముచేసి లేపనము చేయవలయును.

### వ్రణశుద్ధ్యాదులకు తిలకల్కము.

శ్లో॥ స్నిగ్ధోష్ణతిక్తమధురకషాయత్వై స్ససర్వజిత్ ॥ 54.
సక్షౌద్రనింబపత్రాభ్యాం యుక్త స్సంశోధనం పరమ్ ।
పూర్వాభ్యాం సర్పిషా చాసౌ యుక్తస్స్యా దాశు రోపణః ॥
తిలవ ద్యవకల్కం తు కేచి దిచ్ఛంతి తద్విదః । 55½.

తా॥ నువ్వులకల్కము స్నిగ్ధముగ, ఉష్ణముగ, చేదుగ, తీపుగ, వగరుగనుండుట వలన సర్వరోగములను పోఁగొట్టును. మఱియు నానువ్వులకల్కములో తేనె, వేపాకు చేర్చినయది వ్రణమునుచక్కఁగ శుద్ధిచేయును. తేనె, వేపాకు, ఆవునెయ్యి వీనితోడ నువ్వులకల్కమును ప్రయోగించిన వ్రణములను కడుశీఘ్రముగ మాన్పును. వ్రణస్వరూపములను తచ్చికిత్సలను చక్కఁగ నెఱిగినపండితులు కొందరు నువ్వులకల్కమువలె యవలకల్కము సయితము వ్రణములనార్చునని చెప్పుచున్నారు.

### రక్తపిత్తాదివ్రణచికిత్స.

శ్లో॥ సాస్రపిత్తవిషాగంతుగంభీరాన్ సోష్మణో వ్రణాన్ ॥ 56.
క్షీరరోపణభైషజ్యశ్శృతే నాజ్యేన రోపయేత్ ।
రోపణౌషధసిద్ధేన తైలేన కఫవాతజాన్ ॥ 57.

తా॥ రక్తపిత్తము, విషము వీనివలన జనించినదియు, ఆగంతుకమైనదియు, గంభీరమైనదియు, ఉష్ణముతోఁగూడినదియునగు వ్రణములను ఆవుపాలు, పెన్నేరు

గడ్డ మొదలగు వ్రణరోపణద్రవ్యములు వీనితో కాఁచబడిన ఘృతముచే చికిత్సింప వలయును. కఫవాతజవ్రణములను రోపణద్రవ్యములతో పక్వముచేయఁబడిన తైలముచే చికిత్సింపవలయును.

## వ్రణములకు సౌరాష్ట్ర్యాది లేపనము.

శ్లో॥ కాచీక్షీరోధ్రాభయాసర్జ సిందూరాంజనతుత్థకమ్ ।
చూర్ణితం తైలమధనై ర్యుక్తం రోపణ ముత్తమమ్ ॥ 58.

తా॥ తువరిమన్ను, లొద్దుగు, కరక్కాయలు, సర్జక్షారము, సిందూరము, సౌవీరాంజనము, మైలుతుత్తము, మ్రంగ వీనిని చక్కఁగ చూర్ణముచేసి నువ్వుల నూనెలో కలిపినయది వ్రణములయందు శ్రేష్ఠమైనరోపణౌషధము.

## చర్మాశ్రితవ్రణములకు చూర్ణోపయోగము.

శ్లో॥ సమానాం స్థిరమాంసానాం త్వక్స్థానాం చూర్ణ ఇష్యతే ।

తా॥ సమముగ మాంసముగట్టిగనుండునదిగ చర్మమునాశ్రయించినదిగనుండు వ్రణములకు చూర్ణమును ప్రయోగించవలయును.

## చర్మవ్రణములకు కకుభాదిచూర్ణము.

శ్లో॥ కకుభోదుంబరాశ్వత్థజంబూకట్ఫలరోధ్రజైః ॥ 59.
త్వచ మాశు నిగృహ్ణంతి త్వక్చూర్ణై శ్చూర్ణితా వ్రణాః ।

తా॥ మద్ది, మేడి, రావి, నేరేడు, గుముడుకేకు, లొద్దుగు వీనిపట్టలను చక్కఁగచూర్ణముచేసి వ్రణములకు పైవేసిన శీఘ్రముగ వ్రణములు శమించును.

## చర్మశుద్ధికర లాక్షాదిలేపము.

శ్లో॥ లాక్షామనోహ్వామంజిష్ఠాహరితాలనిశాద్వయైః ॥ 60.
ప్రలేప స్సఘృతక్షౌద్ర స్త్వగ్విశుద్ధికరః పరమ్ ।

తా॥ లక్క, మణిశిల, మంజిష్ఠ, హరిదళము, పసుపు, మ్రానిపసుపు వీనిని చక్కఁగనూరి అందులో ఆవునెయ్యి, తేనెకలిపి చర్మమునకు లేపనము చేసిన నది చక్కఁగశుద్ధియగును.

## సవర్ణకర లేపము.

శ్లో॥ కాలీయకలతామ్రాస్థిహేమకాలారసోత్తమైః ॥ 61.
లేప స్సగోమయరస స్సవర్ణకరణః పరమ్ । 61½.

తా॥ మ్రానిపసుపు, మామిడిపప్పు, నీలియాకు, త్రిఫలములు వీనినినూరి ఆవుపేడరసములోకలిపి వ్రణమునకు పైలేపనముచేసిన వ్రణమునందు శరీరముతో సమానమైనవర్ణము కలుగును.

రోమోత్పత్తికరలేపము.

శ్లో॥ దగ్ధోవారణదంతో స్త్వద్ధామం తైలం రసాంజనమ్ ॥ 62.
రోమసంజననోలేప స్తద్వత్తైలపరిప్లుతా ।
చతుష్పాన్నఖరోమాస్థి త్వక్ఛృంగఖురజామషీ ॥ 63.

తా॥ ఏనుగుదంతములను నిప్పులోకాల్చి యామసిని, రసాంజనమును, నువ్వులనూనెలోకలిపి లేపనముచేసినను, నాలుగు కాళ్లుగలజంతువులయొక్క గోళ్లు, వెంట్రుకలు, ఎముకలు, చర్మము, కొమ్ములు, గిట్టలు వీనినికాల్చి యామసిని నువ్వులనూనెలో కలిపి లేపనముచేసినను వ్రణముమానిన స్థలమున వెంట్రుకలు చక్కగ మొలుచును.

వ్రణరోగమునందుపథ్యాహారాదులు.

శ్లో॥ వ్రణినశ్శస్త్రకర్మోక్తం పథ్యాపథ్యాన్న మాదిశేత్ ।

తా॥ వ్రణరోగముగలవారికి పథ్యాపథ్యాహారములను శస్త్రకర్మవిధ్యధ్యాయములో చెప్పియుండునటుల నిప్పించవలయును.

వాతాదివ్రణములకు ప్రక్షాళనాదిద్రవ్యములు.

శ్లో॥ ద్వే పంచమూలే వర్గశ్చ వాతఘ్నో వాతికే హితః ॥ 64.
న్యగ్రోధపద్మకాద్యా తు తద్వత్పిత్తప్రదూషితే ।
ఆరగ్వధాదిశ్లేష్మఘ్నః కఫే మిశ్రస్తు మిశ్రకే ॥ 65.
ఏభిః ప్రక్షాళనాలేపఘృతతైలరసక్రియాః ।
చూర్ణోవర్తిశ్చ సంయోజ్యా వ్రణే సప్తయథాయథమ్ ॥ 66.

తా॥ వాతజవ్రణమునందు దశమూలములును వాతహరగ్రణద్రవ్యములును; పిత్తజవ్రణమునందు న్యగ్రోధాది గణపద్మకాది గణద్రవ్యములును; శ్లేష్మజవ్రణమునందు కఫహరములగు ఆరగ్వధాదిగణద్రవ్యములును హితకరములుగనుండును. కావున పైవాతాదివ్రణములయందు దాయాదోషమునకు చెప్పియుండుద్రవ్యములచే ప్రక్షాళనము ఆలేపము, ఘృతము, తైలము, రసక్రియచూర్ణము, వర్తి అను 7 చికిత్సలను చేయించవలయును. సంసర్గజవ్రణములయందు పైయౌషధములను మిశ్రముచేసి చికిత్సించవలయును.

### గంభీరాది వ్రణహరఘృతము.

శ్లో॥ జాతీనింబపటోలపత్రకటుకా దార్వీనిశాసారిబా మంజిష్ఠాభ
యసిక్థతుత్థమధుకై ర్నక్తాహ్వబీజాన్వితైః। సర్పిస్సాధ్యమ
నేన సూక్ష్మవదనా మర్మాశ్రితాః క్లేదినో గంభీరా
స్సరుజో వ్రణా స్సగతయ శ్శుధ్యంతి రోహంతి చ ॥

తా॥ జాజియాకు, వేపాకు, చేదుపొట్లాకు, కటుకరోహిణి, మ్రానిపసుపు, పసుపు, నల్లసుగంధిపాల, మంజిష్ఠ, వట్టివేరు, తుత్తము, యష్టిమధుకము, క్రానుగవిత్తులు వీనిని సమముగ గ్రహించి కల్కముచేసి ఆవునేతిలోకలిపి ఘృతపాకవిధిగ పక్వముచేసి ప్రయోగించిన సూక్ష్మమైన రంధ్రములుగలవియు మర్మములనాశ్రయించినవియు క్లేదముతోగూడినవియు, గంభీరములైనవియు, విశేషనొప్పిగలవియు, నానాగతులుగలవియునగు వ్రణములన్నియు శుద్ధంబులైశమించును.

పంచవింశాధ్యాయము - ముగిసెను.

శ్రీ రస్తు.

# షడ్వింశాధ్యాయము.

వ్రణవిజ్ఞానీయప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము
సద్యోవ్రణప్రతిషేధాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## సద్యోవ్రణప్రతిషేధాధ్యాయప్రారంభము.

సూ॥ అథాతస్సద్యోవ్రణప్రతిషేధం వ్యాఖ్యాస్యామః ।
ఇతి హ స్మాహ భగవా నాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ వ్రణవిజ్ఞానీయప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము ప్రహారాదియభిఘాతమువలన నపుడే జనించిన వ్రణ భేదలక్షణము తచ్చికిత్సలు వీనిని తెలియఁబడుచునట్టి సద్యోవ్రణప్రతిషేధమను నీయధ్యాయమును వివరించెదము.

## అష్టవిధసద్యోవ్రణములు.

శ్లో॥ సద్యోవ్రణా యే సహసా సంభవంత్యభిఘాతతః ।
అసంత్రై రపి తైరంగముచ్యతే జుష్టమష్టధా ॥ 1.
ఘృష్టావకృత్తవిచ్ఛిన్నప్రవిలంబితపాతితమ్ ।
విద్ధం భిన్నం విదళితం

తా॥ అభిఘాతమువలన నపుడే యతివేగముతో జనించునట్టి వ్రణములు సద్యోవ్రణములనఁబడును. అట్టియనేక వ్రణములతోఁ గూడియుండు శరీరము, ఘృష్టము, అవకృత్తము, ఛిన్నము, ప్రవిలంబితము, పాతితము, విద్ధము, భిన్నము, విదళితము అని (8) విధములుగనుండును.

## అష్టవిధసద్యోవ్రణలక్షణము.

శ్లో॥ తత్ర ఘృష్టం లసీకయా ॥ 2.
రక్తలేశనవాయుక్తం సప్లోషం ఛేదనా * త్స్రవేత్ ।
అవగాఢం తతః కృత్తం విచ్ఛిన్నం స్యాత్తతో పి చ ॥ 3.
ప్రవిలంబిసశేషేస్థి పాతితం పతితం తనోః ।

* త్వచః.

సూక్ష్మాస్యం శల్యవిద్ధం తు విద్ధం కోష్ఠవివర్జితమ్ ॥ 4.
భిన్నమన్యద్విదలితం మజ్జరక్తపరిప్లుతే ।
ప్రహారపీడనోత్పేషాత్సహాస్థ్నా పృథుతాం గతమ్ ॥ 5.

తా॥ పైఅష్టవిధవ్రణములలో ఘృష్టమనునదిలసిక (అనఁగాపులినీరు) తోఁగాని స్వల్పరక్తముతోఁగాని కూడియుండును. అకృత్తమనునది ఛేదింపఁబడుటవలన కొంచె ముష్ణముగనుండు రక్తస్రావముతోఁగూడియుండును. విచ్ఛిన్నమనునది అవకృత్తమున కన్నగాయము లోన తగిలినదిగనుండును. ఆయుధము మొదలగువానిచే ఛేదింపబడి కొంచెము శరీరముతోఁ నంటుకొని వ్రేలాడుచుండు అస్థులు మొదలగునవి ప్రవిలంబిత మనఁబడును. గాయమువలన తునుకలుగ చేయబడి శరీరము నందుండి పడునది పాతిత మనఁబడును. శల్యముతగిలి సూక్ష్మద్వారముతోఁ గూడియుండునది విద్ధమనఁబడును. ఛేదింపఁబడినది భిన్నమనఁబడును. విశేషముగ నభిఘాతమును తెంగుటవలన మజ్జ రక్తములతో వ్యాప్తంబై అస్థులవరకు లోన దిగియుండువ్రణము విదళితమనబడును.

## సద్యోవ్రణచికిత్స.

శ్లో॥ సద్యస్సద్యోవ్రణంసించే దథ యష్ట్యాహ్వసర్పిషా ।
తీవ్రవ్యథం కవోష్ణేన బలాతైలేన వా పునః ॥ 6.

తా॥ పైచెప్పిన ప్రకారము సద్యోవ్రణస్వరూపములను తెలిసికొని దారుణ మైనశూలలతో గూడియుండు సద్యోవ్రణమునకు అపుడే కొంచె ముష్ణముగనుండు యష్టిమధుకతైలముచేగాని, బలాతైలముచేగాని పలుమారు సేచనము చేయవలయును.

## సద్యోవ్రణమునందు లేపాదులు.

శ్లో॥ క్షతోష్మణో నిగ్రహార్థం తత్కాలం విసృతస్య చ ।
కషాయశీతమధురస్నిగ్ధాలేపాదయో హితాః ॥ 7.

తా॥ సద్యోవ్రణమునందు అభిఘాతమువలన జనించు శూల శమించుటకును రక్తము బైలువెడలకుండుటకును వగరుగను, శీతముగను, మధురముగను, స్నిగ్ధముగ నుండుద్రవ్యములను నూరి లేపాదులను చేయించవలయును.

## ఆయతసద్యోవ్రణచికిత్స.

శ్లో॥ సద్యోవ్రణే ష్వాయతేషు సంధానార్థం విశేషతః ।
మధుసర్పిశ్చ యుంజీత పిత్తఘ్నీశ్చ హిమాః క్రియాః ॥ 8.

తా॥ సద్యోవ్రణములు పెద్దవిగనుండినవవి సంధించుటకై విశేషముగ తేనెను ఆవునెయ్యిని లేపనము చేయవలయును. మఱియు పిత్తహరములగ శీతముగనుండు చికిత్సలను చేయవలయును.

## ససంరంభవ్రణచికిత్స.

శ్లో॥ ససంరంభేషు కర్తవ్య మూర్ధ్వం చాధశ్చ శోధనమ్ ।
ఉపవాసోహితం భుక్తం ప్రశతం రక్తమోక్షణమ్ ॥ 9.

తా॥ సద్యోవ్రణములు అధికోపద్రవములతోఁగూడియుండినచో వమనవిరేచనంబులను లంఘనమును దోషానుగుణముగ చేయించవలయును. మఱియు నాయావస్థానుగుణముగ పూర్వోక్తహితాహారములను రక్తమోక్షణమును చేయించవలయును.

## ఘృష్టవిదళితవ్రణచికిత్స.

శ్లో॥ ఘృష్టే విదళితే చైష సుతరామిష్యతే విధిః ।
తయోర్హ్యల్పం స్రవత్యస్రం పాకస్తేనాశు జాయతే ॥ 10.

తా॥ ఘృష్టము విదళితము అనువ్రణములయందు పైచెప్పినచికిత్సలను విశేషముగ చేయవలయును. ఏలయనగా యావ్రణములయందు రక్తము స్వల్పముగ స్రవించి దానిచే శీఘ్రముగ పాకము కలుగును.

## అధికరక్తస్రావవ్రణచికిత్స.

శ్లో॥ అత్యర్థమస్రం స్రవతి ప్రాయశోఽస్యత్ర వీక్షతే ।
తతో రక్తక్షయాద్వాయౌ కుపితేఽతిరుజాకరే ॥ 11.
స్నేహపానపరీషేకస్వేదలేపోపనాహనమ్ ।
స్నేహవస్తిం చ కుర్వీత వాతఘ్నౌషధసాధితమ్ ॥ 12.

తా॥ విశేషముగ గాయముతగిలి మిక్కిలిరక్తము స్రవించినచో యావ్రణము పాకమును జెందకుండును. అయితే అధికరక్తము వెడలుటవలన వాతము ప్రకోపించి దారుణమైన శూలలను కలుగజేయును దానియందు వాతహరద్రవ్యములతో పక్వము చేయఁబడిన స్నేహపానము పరిషేకము స్వేదకర్మ లేపనము ఉపనాహస్వేదము స్నేహవస్తి వీనిని చేయించవలయును.

శ్లో॥ ఇతిసప్తాహికః ప్రోక్తస్సద్యోవ్రణహితో విధిః ।
సప్తాహాద్గతవేగే తు పూర్వోక్తం విధిమాచరేత్ ॥ 13.

తా॥ ఇటుల (7) దినములవఱకు చేయవలసిన సద్యోవ్రణచికిత్సలు చెప్పఁబడినవి. (7) దినములకుపై యావ్రణవేగము తగ్గియుండినచో వ్రణప్రతిషేధాధ్యాయమునందు చెప్పియుండు చికిత్సలను చేయువలయును.

## ఘృష్టవ్రణచికిత్స.

శ్లో॥ ప్రాయ స్సామాన్యకర్మేదం వక్ష్యతే తు పృథక్పృథక్ ।
ఘృష్టే రుజం నిగృహ్యాశు వ్రణే చూర్ణాని యోజయేత్ ॥ 14.

తా॥ ఇటుల సద్యోవ్రణములకు సామాన్యచికిత్సలు బాహుళ్యముగ చెప్పఁబడినవి. ఇక ప్రత్యేకముగ వాని చికిత్సలు చెప్పఁబడుచున్నవి. ఘృష్టమను వ్రణమునందు నొప్పిని తొలఁత శమింపజేసి పిదప చూర్ణములను ప్రయోగించవలయును.

## అవకృత్తాదివ్రణచికిత్స.

శ్లో॥ కల్కాదీన్యవకృత్తే తు విచ్ఛిన్నప్రవిలంబినోః ।
సీవనం విధినోక్తేన బంధనం చానుపీడనమ్ ॥ 15.

తా॥ అవకృత్తమను వ్రణమునందు కల్కాదులను ప్రయోగించవలయును. విచ్ఛిన్నము ప్రవిలంబితము అను వ్రణములను ముందు చెప్పఁబడియుండు విధిప్రకారము కుట్టి కట్టుగట్టి పిదప పీడనద్రవ్యములను ప్రయోగించవలయును.

## స్ఫుటితనేత్రచికిత్స.

శ్లో॥ అసాధ్యం స్ఫుటితం నేత్రమదీర్ణం లంబతే తు యత్ ।
సన్నివేశ్య యథాస్థానమవ్యావిద్ధసిరం భిషక్ ॥ 16.
పీడయేత్పాణినా పద్మపలాశాంతరితేన తత్ । 16½.

తా॥ అభిఘాతమువలన పగిలిపోయిన నేత్రము చికిత్సయం దసాధ్యము. నేత్రము పగిలి తునకలు కాక వ్రేలాడుచుండినచో దానిని నిజస్థానమునందుంచి సిరలకు అభిఘాతము కలుగనియ్యక తామరాకుచే మూయఁబడిన చేతితో అణచవలయును

## స్ఫుటితనేత్రమునకు సేచనాదులు.

శ్లో॥ తతోఽస్య సేచనే నస్యే తర్పణే చ హితం హవిః ॥ 17.
విపక్వమాజం యష్ట్యాహ్వజీవకర్షభకోత్పలైః ।
సపయస్కైః పరం తద్ధి సర్వనేత్రాభిఘాతజిత్ ॥ 18.

తా॥ పిమ్మట యష్టిమధుకము, జీవకము, ఋషభకము, నల్లకలువ వీనికల్కములను, అవుపాలను మేకనేతిలో కలిపి ఘృతపాకవిధిగ పక్వముచేసి దానిని యారోగియొక్క నేత్రములయందు సేచనము, నస్యము, తర్పణము వీనిని చేయించవలయును ఈ ఘృతము నేత్రాభిఘాతములన్నిటిని పోగొట్టును.

శ్లో॥ గళపీడావసన్నేక్షి వమనోత్క్లేశనక్షవాః ।
ప్రాణాయామోఽథ వా కార్యః క్రియా చ క్షతనేత్రవత్ ॥

తా॥ కంఠమునందు దెబ్బతగులుటచే నేత్రములకు పీడకలిగినచో వాంతి, తుమ్ము వీనినిగాని ప్రాణాయామమునుగాని చేయించి క్షతనేత్రమునకు చెప్పియుండునటుల చికిత్సలను జేయవలయును.

స్థానచ్యుతకర్ణచికిత్స.

శ్లో॥ కర్ణే స్థానాచ్చ్యుతే స్యూతే స్రోతస్తైలేన పూరయేత్ । 19½.

తా॥ కర్ణములు అభిఘాతమువలన స్వస్థానమునందుండి జారినచో వానిని సరియైన స్థానములోనుంచి కుట్టి కర్ణద్వారములయందు తైలమును పోయవలయును.

భిన్నకృకాటికాచికిత్స.

శ్లో॥ కృకాటికాయాం భిన్నాయాం నిశ్చేష్టత్యపి మారుతే ॥ 20.
సమం నివేశ్యబధ్నీయాత్స్యూత్వా శీఘ్రం నిరంతరమ్ ।
ఆజేన సర్పిషా చాత్ర పరిషేకః ప్రశస్యతే ॥ 21.
ఉత్తానోఽన్నాని భుంజీత శయీత చ సుయంత్రితః ।

తా॥ ముచ్చిలిగుంటఛేదింపబడి యాద్వారముచే వాతము బైలువెడలుచుండినచో నాముచ్చిలిగుంటను సరిగానుంచికుట్టి గట్టిగకట్టుకట్టవలయును. పిదప మేకనేతితో నాముచ్చిలిగుంటకు పరిషేకమును చేయించవలయును. అట్టిరోగముకలవానిని కదలనియ్యక వెల్లకిలపరుండబెట్టి యాహారమును భుజింపజేయవలయును.

శాఖాఘాతచికిత్స.

శ్లో॥ ఘాతం శాఖాసుతిర్యక్స్థం గాత్రే సమ్యఙ్నివేశితే ॥ 22.
స్యూత్వా వేల్లితబంధేన బధ్నీయాద్ఘనవాససా ।
చర్మణా గోష్ఫణాబంధః కార్యశ్చాసంగతే వ్రణే ॥ 23.

తా॥ హస్తపాదములయందు అడ్డముగ గాయముతగిలినచో నాయంగములను సరిగానుంచి కుట్టి గట్టివస్త్రముతో వేల్లితబంధమును కట్టునుకట్టవలయును. వ్రణము పెద్దదిగనుండి చేరకయుండినచో చర్మముచే గోష్ఫణాబంధమును కట్టునుకట్టవలయును

## భిన్నవృషణచికిత్స.

శ్లో॥ పాదావిలంబిముష్కస్య ప్రోక్ష్య నేత్రే చ వారిణా ।
ప్రవేశ్య వృషణౌ సీవ్యే త్సేవన్యా తు న్నసంజ్ఞయా ॥ 24.
కార్య శ్చ గోఫణాబంధః కట్యామావేశ్య పట్టకమ్ ।
స్నేహసేకం న కుర్వీత తత్ర క్లిద్యతి హి వ్రణః ॥ 25.

తా॥ వృషణములు అభిఘాతము వలన నిజస్థానము నందుండిజారి వ్రేలాడుచుండినచో యారోగియొక్క పాదములను నేత్రములను యుదకముతో తడిపి యావృషణములను సరియైనస్థానములో ప్రవేశింపచేసి తున్నమను సేవనిచే కుట్టి నడుమునందు చిన్నవలకనుంచి గోఫణాబంధమను కట్టును కట్టవలయును. స్నేహసేకములను చేయంజనదు; ఆటులజేసినవ్రణములో స్రావముకలుగును.

## భిన్నవృషణరోపణతైలము.

శ్లో॥ కాలానుసార్యగుర్వేలాజాతీచందనపర్పటైః ।
శిలాదార్వ్యమృతాతుత్థై స్సిద్ధం తైలం చ రోపణమ్ ॥ 26.

తా॥ సరళదేవదారుబంక, అగరుచెక్క, ఏలకులు, జాజిమొగ్గలు, చందనము, పర్పాటకము, మణిశిల మ్రానిపసుపు, తిప్పతీగె, మైలుతుత్తము వీనిని సమభాగములుగ గ్రహించి నూరి నువ్వులనూనెలో కలిపి విధిప్రకారము పక్వముచేయబడిన తైలమును వృషణములకు లేపనము చేయించిన వ్రణము శమించును.

## భిన్నహస్తపాదచికిత్స.

శ్లో॥ ఛిన్నాం నిశ్శేషతశ్శాఖాం దగ్ధ్వా తైలేన యుక్తితః ।
బధ్నీయా త్కోశబంధేన తతో వ్రణవదాచరేత్ ॥ 27.

తా॥ హస్తములుగాని పాదములుగాని రెండుగవిరిగినచో వానికి యుక్తితో చక్కగకాచిన నువ్వులనూనెచేకాల్చి కోశబంధమను కట్టుకట్టి వ్రణమునకు చెప్పియుండునటుల చికిత్సలను చేయవలయును.

## శిరోభంగచికిత్స.

శ్లో॥ కార్యా శల్యాహృతే విద్ధే భంగాద్విదళితే క్రియా ।
శిరసోపహృతే శల్యే వాలవర్తిం ప్రవేశయేత్ ॥ 28.

తా॥ అభిఘాతమువలన కోష్ఠముపగిలి యదిరక్తముచే పూర్ణంబైయుండినచో మూర్ఛ, ఱొమ్మునొప్పి, పక్కశూల, జ్వరము, సర్వాంగతాపము, దప్పి, కడుపుబ్బరము, అన్నమునందయిచ్ఛ, మలమూత్ర అపానవాతనిరోధము, శ్వాసము, చెమట, నేత్రములయందు రక్తవర్ణము, నోటియందినుప వాసన, శరీరమునందు దుర్గంధము అనునవి కలుగును.

ఆమాశయగతరక్తోపద్రవములు.

శ్లో॥ ఆమాశయస్థే రుధిరే రుధిరం ఛర్దయత్యపి ।
ఆధ్మానే నాతిమాత్రేణ శూలేన చ విశస్యతే ॥ 34.

తా॥ అభిఘాతమువలనరక్తము ఆమాశయమునజేరియుండినచో రక్తమువమనంబగుట, మిక్కుటముగ కడుపుబ్బరము, దారుణమైన శూలలు, యివిజనించి పిదప రోగి మరణమును జెందును.

పక్వాశయగతరుధిరోపద్రవములు.

శ్లో॥ పక్వాశయస్థే రుధిరే సశూలం గౌరవం భవేత్ ।
నాభేరధస్తా చ్ఛీతత్వం ఖేభ్యో రక్తస్య చాగమః ॥ 35.

తా॥ అభిఘాతమువలనరక్తము పక్వాశయమును జేరియుండినచో శరీరమందంతటనొప్పి, గురుత్వము, నాభికిక్రిందిభాగమునశైత్యము, నేత్రము మొదలగు యింద్రియద్వారములనుండి రక్తము వెడలుట, యిట్టియుపద్రవములు జనించును.

ఆమపక్వాశయరక్తప్రవేశక్రమము.

శ్లో॥ అభిన్నేష్వాశయస్సూక్ష్మై స్స్రోతోభి రభిపూర్యతే ।
అసృజా స్పందమానేన పార్శ్వే మూత్రేణ వస్తివత్ ॥ 36.

తా॥ అభిఘాతమువలన ఆమాశయ పక్వాశయములు భిన్నంబులు కాకుండినను సూక్ష్మముగనుండు స్రోతోమార్గముగ ప్రవహించునట్టి రక్తముచే పైఆమాశయాదులు "మూత్రముచే మూత్రాశయము పూర్ణంబగు చందంబున" పూరింపఁబడును.

అసాధ్యరక్తరోగము.

శ్లో॥ తత్రాంతర్లోహితం శీతపాదోచ్ఛ్వాసకరాననమ్ । 36½.
రక్తాక్షం పాండువదన మానద్ధం చ వివర్జయేత్ ॥ 37.

తా॥ పాదములు, హస్తములు, ముఖము, శ్వాసము అనునవి చల్లగనుండువాఁడును నేత్రములు యెఱ్ఱగ ముఖము తెల్లగనుండువాఁడును కడుపుబ్బరముగలవాఁడును కోష్ఠవ్రణరోగిని చికిత్సయందు వర్జింపవలయును.

మస్తులుంగ స్రుతే క్రుద్ధో హన్యాద్దేహం చ లోన్యథా ।
వ్రణే రోహతి చైకైకం శనైరపనయేత్కచమ్ ॥ 29.
మస్తులుంగస్రుతౌ ఖాదేన్మస్తిష్కాణ్యన్యజీవజా ॥ 29½.

తా॥ ఆయుధాదులచే శిరమునందభిఘాతముకలిగి శల్యముగుచ్చుకొన్నచో విదళితవ్రణమునకు చెప్పియుండు చికిత్సలను చేసి పిదప శిరమునుండి శల్యమును వెలివఱచి శీఘ్రముగ బాలవర్తిని ప్రవేశింపఁజేయవలయును. అటుల చేయనిచో మెదడు నందలి మజ్జస్రవించును. అందువలన వాతము ప్రకోపించి రోగినిజంపును. వ్రణము కొంచెము మానిన పిదప ఆవ్రణము నందంటుకొనియుండు వెంట్రుకలనొకటొకటిగ మెల్లగతీయవలయును. మఱియు మెదడునైలు వెడలినచో యారోగిని ఇతరజంతువుల మెదడును భక్షింపజేయవలయును. మెదడునైలువెడలుటవలన మనుజుడు నిస్సంశయముగ మృతిజెందునని తెలిసియుండినను అంత్యశ్వాసమువఱకు రోగికి చికిత్సకేయవలయునని ఆయుర్వేదశంత్రములయందు చెప్పియుండుటవలన నిచట మెదడునైలు వెడలిన పిదప సయితము చికిత్సలను తంత్రకారుఁడు చెప్పియున్నాఁడు.

అంగచ్ఛేదమునస్నేహవర్తి.

శ్లో॥ శల్యే హృతేఽంగా దన్యస్మాత్స్నేహవర్తిం నిధాపయేత్ ॥ 30.

తా॥ శిరముతప్ప తదితరయంగములయందు శల్యముతగిలిన నాశల్యమును తీసివేసి యావ్రణమునందు స్నేహవర్తి నుంచవలయును.

సూక్ష్మముఖవ్రణచికిత్స.

శ్లో॥ దూరావగాఢాః సూక్ష్మాస్యా యేవ్రణాః స్రుతశోణితాః ।
సేచయేచ్చక్రతైలేన సూక్ష్మనేత్రార్పితేన తాన్ ॥ 31.

తా॥ శరీరమునకు లోపల లోతుగా ప్రవేశించియుండునదియు సూక్ష్మమైన ద్వారముకలదియు విశేషముగరక్తమును స్రవింపఁజేయునదియునగు వ్రణములకు సన్నముగనుండుగొట్టములో చక్రతైలమును బోసి యావ్రణములోపల ప్రవేశింపజేసి సేచనము చేయవలయును.

కోష్ఠభేదోపద్రవములు.

శ్లో॥ భిన్నే కోష్ఠేఽసృజా పూర్ణే మూర్ఛాహృత్పార్శ్వవేదనాః ।
జ్వరో దాహతృడాధ్మానం భక్తస్యానభినందనమ్ ॥ 32.
సంగో విణ్మూత్రమరుతాం శ్వాసస్వేదోఽక్షిరక్తతా ।
లోహగంధిత్వమాస్యస్య స్యాద్గాత్రే చ విగంధతా ॥ 33.

## ఆమాశయాదిగతరక్తచికిత్స.

శ్లో॥ ఆమాశయస్థే వమనం హితం పక్వాశయాశ్రయే ।
విరేచనం నిరూహం చ నిస్నేహైర్వాశోధనైః ॥ 38.

తా॥ కోష్ఠాభిఘాతమువలన రక్తమామాశయమునందు జేరియుండినచో వమనమును, పక్వాశయమునందు జేరియుండినచో నిరూహవస్తిని ఘృతాదిస్నేహరహితంబును ఉష్ణమునునైన యౌషధములచే విరేచనమును చేయించవలయును.

## కోష్ఠవ్రణితునికి పథ్యాహారము.

శ్లో॥ యవకోలకుళుత్థానాం రసైః స్నేహవివర్జితైః ।
భుంజీతాన్నం యవాగూం వా పిబేత్సైంధవసంయుతామ్॥ 39.

తా॥ కోష్ఠమువందభిఘాతము కలిగియుండువానికి ఘృతాదిస్నేహము లేకుండునదియు యవలు, రేగు, ఉలవలు వీనితో పక్వముచేయఁబడినదియునగు కట్టులతో అన్నమును భుజింపజేయవలయును లేక సైంధవలవణము చేర్చిన యవాగునుగాని పానము చేయించవలయును.

## అధికరక్తస్రావమునందురక్తపానము.

శ్లో॥ అతినిస్రుతరక్తస్తు భిన్నకోష్ఠః పిబేదసృక్ । 39½.

తా॥ అభిఘాతములవలన కోష్ఠముపగిలి విశేషముగ రక్తముబైలువెడలియుండువానికి రక్తపానము చేయించవలయును.

## క్లిన్నభిన్నాంత్రవ్రణాసాధ్యత్వము.

శ్లో॥ క్లిన్నభిన్నాంత్రభేదేన కోష్ఠభేదో ద్విధా స్మృతః ॥ 40.
మూర్ఛాదయోల్పాః ప్రథమే ద్వితీయే త్వతిబాధకాః ।
క్లిన్నాంత్రస్సంశయీ దేహీ భిన్నాంత్రో నైవ జీవతి ॥ 41.

తా॥ క్లిన్నాంత్రము భిన్నాంత్రము అనికోష్ఠభేదములు ద్వివిధంబులు వానిలో క్లిన్నాంత్రమను కోష్ఠభేదమునకు ముందుచెప్పియుండు మూర్ఛాద్యుపద్రవములు కొంచెముగనుండును. భిన్నాంత్రమునందు పైమూర్ఛాదులు విశేషముగనుండును. క్లిన్నాంత్రముగలరోగి జీవించుట సందియము. భిన్నాంత్రరోగి నిస్సంశయముగ జచ్చును.

సాధ్యకోష్ఠభేదలక్షణము.

శ్లో॥ యథా స్వం మార్గమాపన్నా యస్యవిణ్మూత్రమారుతాః ।
వ్యుపద్రవాఽస్సుభిన్నేపి కోష్ఠే జీవత్యసంశయమ్ ॥ 42.

తా॥ రోగికి కోష్ఠము పగిలియుండినను మలమూత్రాపానవాతములు నిజమార్గములవలన వెడలుచు యుపద్రవములు లేకుండిన అట్టిరోగి నిస్సంశయముగ జీవించును.

అభిన్నాంత్రచికిత్స.

శ్లో॥ అభిన్నమంత్రం నిష్క్రాంతం ప్రవేశ్యం నత్వతోఽన్యథా ।
ఉత్పంగిలశిరోగ్రస్తం తదప్యేకేవదంతి తు ॥ 43.

తా॥ అభిఘాతమువలన పేగులు బైటికి వచ్చియుండినను అవి భిన్నము కాకుండినచో దానిని ముంగువలె లోపల ప్రవేశింపజేయవలయును. భిన్నమైనయెడల వానినిలోనికి ప్రవేశింపఁజేయఁజనదు. భిన్నమైయుండినను ప్రేగులను లోనప్రవేశింపఁజేయవలయునని కొందరాచార్యులు వచింపుచున్నారు.

భిన్నాంత్రప్రవేశనక్రమము.

శ్లో॥ ప్రక్షాళ్య పయసా దిగ్ధం తృణశోణితపాంసుభిః ।
ప్రవేశయేత్ క్లృప్తనఖో ఘృతేనాక్తం శనైశ్శనైః ॥ 44.

తా॥ పేగులు అభిఘాతమువలన బైటికి వచ్చియుండినచో గోళ్లనుతీసికొనియుండు వైద్యుఁడు తృణములు, రక్తము, దుమ్ము వీనితోకప్పబడియుండు యాపేగులను ఆవుపాలతో చక్కఁగకడిగి నేతిని పూసి కోష్ఠములోపల మెల్లమెల్లగ ప్రవేశింపఁజేయవలయును.

శుష్కాంత్రప్రవేశనక్రమము.

శ్లో॥ క్షీరేణార్ద్రీకృతం శుష్కం భూరిసర్పిః పరిప్లుతమ్ ।
అంగుళ్యా ప్రమృశేత్కంఠండలేనోద్వేజనేఽదపి ॥ 45.
తథాంత్రాణి విశంత్యంతస్తత్కాలం పీడయంతి చ । 45½.

తా॥ పేగులు బైటికివచ్చి యెండియుండినచో వానిని ఆవుపాలతోతడిపి ఆవునేతిని, బూసి వైద్యుఁడు చేతిబొటనవ్రేలితో రోగిగొంతును మెల్లగరుద్దుచు వస్త్రీళ్లను పైనచిలకరించుచు యాప్రేగులను లోనప్రవేశింపఁజేయవలయును. ఇటులచేసిన

పేగులు లోనసులభముగ బ్రవేశించును. అయితే అసమయమునరోగికి విశేషపీడ కలుగును.

## అనేకాంత్రప్రవేశనక్రమము.

శ్లో॥ వ్రణసౌక్ష్మ్యాద్బహుత్వాద్వా కోష్ఠమంత్రమనావిశత్ ॥ 46.
తత్పార్శ్వమానేన జఠరం పాటయిత్వా ప్రవేశయేత్ ।
యథా స్థానం స్థితే సమ్యగంత్రే సీవ్యేద్రణం వ్రణమ్ ॥ 47.
స్థానాదపేతమాద త్తే జీవితం కుపితం చ తత్ ।
వేష్టయిత్వానుపట్టేన ఘృతేన పరిషేచయేత్ ॥ 48.
పాయయేత్తం తతః కోష్ణం *చిత్రాతైలయుతం పయః ।
మృదుక్రియార్థం శకృతో వాయోశ్చాధః ప్రవృత్తయే ॥ 49.
అనుపక్తేత వర్షం చ యథోక్తాం వ్రణయంత్రణామ్ । 49½.

తా॥ వ్రణము సూక్ష్మముగనుండుటవలనగాని పేగులు అధికముగనుండుట వలనగాని యాపేగులుమరల కోష్ఠములో ప్రవేశింపజేయుటకసాధ్యముగనుండినచో ఉదరమును పేగులంతప్రమాణముఛేదించి యాపేగులను లోనప్రవేశింపజేసి స్వస్థానములో సరిగానుంచిపిదప ఆవ్రణమును కుట్టవలయును. అటుల చేయకుండిన బైటికి వచ్చియుండు యాపేగులు కుపితంబులై ప్రాణములను పోగొట్టును. వ్రణమునుకుట్టిన పిదప గట్టిగనుండు వస్త్రఖండముచే చుట్టి ఘృతమును నలుప్రక్కలతడిపి ఎలుకచెవి యాకుతైలము చేర్చబడిన యాపుపాలను రోగికి సుఖోష్ణముగ పానము చేయించవలయును. మలము అపానవాతము యివి అధోమార్గమునచక్కగ విడలుటకై వ్రణరోగములకు చెప్పియుండు పథ్యములను (1) సంవత్సరమువఱకు అనుసరింపుచుండవలయును.

## బహిర్నిర్గతమేదోవర్తిచికిత్స.

శ్లో॥ ఉదరాన్మేదసోవర్తిం నిర్గతాం భస్మనామృదా ॥ 50.
అవకీర్యకషాయైర్వా శ్లక్ష్ణైర్మూలైస్తత స్సమమ్ ।
దృఢం బధ్వా చ సూత్రేణ వర్ధయేత్కుశలోభిషక్ ॥ 51.
తీక్ష్ణేనాగ్నిప్రతప్తేన శస్త్రేణ సకృదేవ తు ।

---

* దంతీ.

స్యాదన్యథారుగాటోపో మృత్యుర్వా ఛిద్యమానయా ॥ 52.
సక్షౌద్రే చ వ్రణే బద్ధే సుజీర్ణేన్నే ఘృతం పిబేత్ ।
క్షీరం వా శర్కరా * చిత్రాలాక్షాగోక్షురకై శ్శృతమ్ ॥ 53.
రుగ్దాహజిత్సయష్ట్యాహ్వైః వరం పూర్వోదితో విధిః ।
మేదోగ్రంథ్యుదితంతత్ర తైల మభ్యంజనే హితమ్ ॥ 54.

తా॥ అభిఘాతమువలన మేదోవర్తి కడుపులోనుండి వెలుపలికి వచ్చినచో యా వర్తికి బూడిదెనుగాని మట్టినిగాని వగరుగనుండు యౌషధులవేళ్ల చూర్ణమునుగాని పూసి యామేదోవర్తిమూలమును నూలుతో గట్టిగకట్టి అగ్నిలో కాచబడిన శస్త్రముచే బుద్ధిమంతుఁడగువైద్యుఁడు ఒకటేపర్యాయముగ ఛేదింపవలయును. అటుల చేయక వేరుప్రకారముగఛేదించిన అధికనొప్పినిగాని మరణమునుగాని కలుగఁజేయును. మఱియునావ్రణమునకు తేనెను బూసి కట్టుగట్టి శర్కర, ఎలుక చెవియాకు, లక్క, పల్లేరు, యష్టిమధుకము వీనితోఁ గాచబడిన యావుపాలనుగాని ఘృతమునుగాని అన్నము జీర్ణమైన పిదప పానము చేయించిన శూల, మంట హరించును. మఱియు ముందు చెప్పఁబడిన వ్రణచికిత్సలను సహితము చేయవలయును. మేదోగ్రంథికి చెప్పియుండు తైలముచే నభ్యంజనము చేయించవలయును.

## సద్యోవ్రణరోపణతైలము.

శ్లో॥ తాలీసం పద్మకం మాంసీహరేణ్వగురుచందనమ్ ।
హరిద్రే పద్మబీజాని సోశీరం మధుకం చ తైః ॥ 55.
పక్వం సద్యోవ్రణేషూక్తం తైలం రోపణముత్తమమ్ । 55½.

తా॥ తాళిసపత్రి, పద్మకము, జటామాంసి, రేణుకలు, అగరు, చందనము, పసుపు, మ్రానిపసుపు, తామరవిత్తులు, వట్టివేరు, యష్టిమధుకము వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి నువ్వులనూనెలో కలిపి విధిప్రకారము పక్వము చేయఁబడినతైలము సద్యోవ్రణములను శమింపజేయుటయందు మిగులశ్రేష్ఠమైనదని చెప్పఁబడియున్నది.

## గూఢప్రహారాదిచికిత్స.

శ్లో॥ గూఢప్రహారాభిహతే పతితే విషమోచ్చకైః ॥ 56.
కార్యం వాతాస్రజిత్తృప్తిమర్దనాభ్యంజనాదికమ్ । 56½.

---

* క్షౌద్ర.

తా॥ అభిఘాతమువలన లోనగాయము తగిలియుండువానికిని విషముచు గపడిన వానికిని ఉన్నతప్రదేశమునుండిపడినవానికిని వాతరక్తహరములైన తర్పణము, మర్ద నము, అభ్యంజనము మొదలగు చికిత్సలను చేయించవలయును.

## విశ్లిష్టదేహాదిచికిత్స.

శ్లో॥ విశ్లిష్టదేహంమథితం క్షీణం మర్మాహతాహతమ్ ॥ 57.
వాసయేత్తైలఘగ్ణాయాం ద్రోణ్యాం మాంసరసాశినమ్ । 57½.

తా॥ శరీరము జారినవానిని విశేషముగ శరీరమునకు లోభాగమునందు గాయము తగిలినవానిని క్షీణించి యుండువానిని మర్మములో గాయము తగిలియుండువానిని మాంసరసము భుజింపజేసి వానిని నువ్వులనూనెనిండించిన తొట్టియందుండునట్లు చేయవలయును.

షడ్వింశాధ్యాయము - ముగిసెను.

శ్రీ ర స్తు.

# సప్తవింశాధ్యాయము.

---

సద్యోవ్రణప్రతిషేధాధ్యాయనిరూపణానంతరము భంగప్రతిషేధాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

భంగప్రతిషేధాధ్యాయ ప్రారంభము.

సూ॥ అథాతో భంగప్రతిషేధం వ్యాఖ్యాస్యామః।
ఇతి హ స్మాహ భగవా న్ధన్వంతరిః॥ [sic: printed ఇతి హ స్మాహు రాత్రేయాదయో మహర్షయః॥]

తా॥ సద్యోవ్రణప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము విరిగిన యెముకలకు చికిత్సలను తెలియపఱచునట్టి భంగప్రతిషేధమను నీయధ్యాయమును వివరించెదను.

భంగ లక్షణము.

శ్లో॥ పాతఘాతాదిభి ర్ద్వివిధో భంగోఽస్థ్నాం సంధ్యసంధితః।
ప్రసారణాకుంచనయో రశక్తిస్సంధిముక్తతా॥ 1.
ఇతరస్మిన్ భృశం శోథస్సర్వావస్థాస్వతివ్యథా।
అశక్తిశ్చేష్టితేఽల్పేఽపి పీడ్యమానే సశబ్దతా॥ 2.
సమాసాదితిభంగస్య లక్షణం బహుధాతుతత్।
భిద్యతే భంగభేదేన తస్యసర్వస్య సాధనమ్॥ 3.
యథాస్యాదుపయోగాయ తథాతదుపదేక్ష్యతే। 3½.

తా॥ పడుట, అభిఘాతము యీ మొదలగువానివలన నెముకలువిరుగుట భంగమనఁబడును ఇది సంధిభంగము, అసంధిభంగము అని 2 విధములుగనుండును. సంధిభంగమునందు హస్తపాదాదులను జాచుటకును ముడుచుటకును శక్తిలేకుండును. సంధులు జారిపోవును. అసంధిభంగమునందు వాపు సర్వకాలములయందును విశేష నొప్పి, స్వల్పపనులను చేయుటయందును అశక్తి, యెముకలబిసికిన శబ్దముకలుగుట, యివి కలిగియుండును. ఇటుల భంగలక్షణము సంగ్రహముగచెప్పఁబడినది. మఱియు నాభంగము అనేక భేదములుగలదిగనుండును. అయినను చికిత్స కుపయోగముగనుండునది మాత్రము నిక చెప్పఁబడును.

## అసాధ్యాస్థి భంగములు.

శ్లో॥ ప్రాణ్యాణుదారియత్వస్థిస్పృష్టే శబ్దం కరోతియత్ ॥ 4.
యత్రాస్థిలేశః ప్రవిశే న్మధ్యమస్థ్నో విదారితః ।
భగ్నం యచ్చాభిఘాతేన కించిదేవావశేషితత్ ॥ 5.
ఉన్నమ్యమానం క్షతవద్యచ్చమజ్జనిమజ్జతి ।
తద్దుస్సాధ్యంకృశాశక్త వాతలాల్పాశినామపి ॥ 6.

తా॥ అనేకతునకలుగపగిలిన అస్థి, స్పృశించినశబ్దముతోఁగూడియుండు అస్థి, అభిఘాతమువలన తునకగాపగిలినయస్థి, శిరిగి లోనప్రవేశించియుండు అస్థి, అభిఘాతముచే చక్కఁగవిరిగి కొంచెమంటికొనియుండు అస్థి, గాయముతగిలియుండు అస్థి, మజ్జలోనుణిగియుండు అస్థి, కృశులు, దుర్బలులు, వాతప్రకోపముగలవారు స్వల్పముగనాహారమును భుజించువారు వీరలకుగలిగియుండు అస్థిభంగము, యివి చికిత్సయం దసాధ్యములు.

శ్లో॥ భిన్నం కపాలం యత్కట్యాం సంధిముక్తంచ్యుతం చ యత్ ।
జఘనం ప్రతిపిష్టం చ భగ్నంయత్తద్వివర్జయేత్ ॥ 7.

తా॥ నడుమునందలి కపాలమునస్థి యభిఘాతముచేపగిలిన నది చికిత్సయం సాధ్యంబు. సంధివిరిగినయస్థి, సంధిలోనుండిజారినయస్థి, అభిఘాతముచేవిరిగిన పిఱుదులలోనుండుయస్థి, వీనిని చికిత్సయందువర్జింపవలయును.

శ్లో॥ అసంశ్లిష్టకపాలం చ లలాటం చూర్ణితం తథా ।
యచ్చభగ్నం భవేచ్ఛంఖశిరః పృష్ఠ స్తనాంతరే ॥ 8.

తా॥ అభిఘాతముచే నుదురు, శిరఃకపాలము వీనిసంధిభగ్నంబైనను, శిరఃకపాలము చూర్ణంబైనను నివి చికిత్సయం దసాధ్యంబులు. కణతలు, శిరము, వీపు, ఱొమ్ము వీనియందలి యస్థులువిరిగిన నవియు చికిత్సయం దసాధ్యంబులు.

శ్లో॥ సమ్యగ్యమితమప్యస్థిదుర్న్యాసా ద్దుర్నిబంధనాత్ ।
సంక్షోభాదపియద్గచ్ఛేద్విక్రియాం తద్వివర్జయేత్ ॥ 9.
ఆదితోయచ్చదుర్జాత మస్థిసంధిరథాపి వా । 9½.

తా॥ అస్థి చక్కఁగ పైకెత్తబడియుండినను లోనునుంచుటకు శక్యముకాకుండుటవలనను, కట్టుకట్టుటకశక్యంబుగ నుండుటవలనను, సంక్షోభమువలనను వికార

మును జెందునట్టి అస్థులను, జనించునపుడే స్వభావముచే వికారముగ జనించియుండు అస్థిసంధులను చికిత్సయందు వర్జింపవలయును.

## అసాధ్యతరుణాస్థ్యాదిభంగ లక్షణము.

శ్లో॥ తరుణాస్థీని భుజ్యంతే భజ్యంతే నళకాని తు ॥ 10.
కపాలాని విభిర్యంతే స్ఫుటంత్యన్యాని భూయసా । 10½.

తా॥ తరుణమను అస్థులు అభిఘాతమువలన వంకరగనగును. నళకమను అస్థులు విరుగును. కపాలమను అస్థులు చీల్చబడును. ఇతర అస్థులు పగులును. ఇవి చికిత్సయందు దుస్సాధ్యంబులు.

## అస్థిభంగ చికిత్స.

శ్లో॥ అథా వనతమున్నమ్య మున్నతం చావపీడయేత్ ॥ 11.
ఆంఛేదతిక్షిప్తమధోగతం చోపరివర్తయేత్ ।
ఆంఛనోత్పీడనోన్నామ చర్మసంక్షేపబంధనైః ॥ 12.
సంధీన్ శరీరగాన్ సర్వాన్ చలానప్యచలానపి ।
ఇత్యేతైః స్థాపనోపాయైస్సమ్యక్సంస్థాప్య నిశ్చలమ్ ॥ 13.
పట్టైః ప్రభూతసర్పిర్భిర్వేష్టయిత్వాసుఖైస్తతః ।
కదంబోదుంబరాశ్వత్థసర్జార్జునపలాశజైః ॥ 14.
వంశోద్భవైర్వా పృథుభిస్తనుభిస్సువివేశితైః ।
సుశ్లక్ష్ణైస్సుప్రతిస్తంభైర్వల్కలైశ్శకలైరపి ॥ 15.
కుశాహ్వయైస్సమం బంధం పట్టస్యోపరి యోజయేత్ । 15½.

తా॥ పై చెప్పినప్రకారము అస్థిభంగములను దెలిసికొని వంగియుండునస్థిని పైకెత్తవలయును. పైకెత్తబడియుండు అస్థిని క్రిందికి త్రోయవలయును. అతి క్షిప్తముగనుండు అస్థిని ఆంఛనము చేయవలయును. క్రిందిభాగమును జేరియుండు అస్థిని పైభాగమునందుంచవలయును. చంచలముగను స్థిరముగను సర్వశరీరము నాశ్రయించియుండునదిగను నుండుసంధులను పై చెప్పినప్రకారము ఆంఛనము ఉత్పీడనము ఉన్నామము సంక్షేపబంధనము మొదలగు స్థాపనోపాయంబులచే చక్కగ కదలక వాయాస్థానములయందు స్థాపించి నేతిలో చక్కగ తడపబడిన వస్త్రఖండముచే చుట్టి పిదప విశాలముగ సన్నముగనుండు కడిమి, మేడి, రావి, సర్జ, మద్ది, మోదుగ యీ వృక్షములపట్టలను గాని చెక్కలను గాని నున్నగ సన్నగనుండు వెదురుబద్దలను గాని ఆ వస్త్రముపైనుంచి కుశాబంధనము చేయవలయును.

## భగ్నాస్థిబంధనక్రమము.

శ్లో॥ శిథిలేన హి బంధేన సంధే స్స్థైర్యం న జాయతే ॥ 16.

గాఢేనాతిరుజా దాహపాకశ్వయథుసంభవః । 16½.

తా॥ సంధికి కట్టువదులుగకట్టిన స్థైర్యముకలుగనేరదు. మిగులగట్టిగగట్టిన విశేషముగనొప్పి మంట పాకము వాపు కలుగును. కావున సమముగ కట్టవలయును.

## బంధమోక్షణకాలనియమము.

శ్లో॥ త్ర్యహాత్ త్ర్యహాద్ఋతౌ ఘర్మే సప్తాహాన్మోక్షయేద్ధిమే ॥ 17.

సాధారణే తు పంచాహాద్భంగదోషవశేన వా । 17½.

తా॥ విరిగినయస్థులయొక్క బంధనము ఉష్ణకాలమునందు (3) దినములకొకపర్యాయమును, శీతకాలమునందు (7) దినములకొకపర్యాయమును, సాధారణకాలములైన శరద్వసంతకాలములలో (5) దినములకొకపర్యాయమునుకట్టు విప్పవలయును. లేక నాయాయస్థిభంగదోషానుగుణముగ కట్టులను విప్పవలయును.

## భగ్నాస్థిసేచనము.

శ్లో॥ న్యగ్రోధాదికషాయేణ తత శ్శీతేన సేచయేత్ ॥ 18.

తంపంచమూలపక్వేన పయసా తు సవేదనమ్ । 18½.

తా॥ కట్టువిప్పినపిదప యాసంధికి న్యగ్రోధాదిగణద్రవ్యకషాయమును చల్లార్చి సేచనము చేయించవలయును. ఆసంధిలో నొప్పియుండినచో పంచమూలములతోఁ కాచబడిన యావుపాలతో సేచనము చేయించవలయును.

## అస్థిభంగమునకు చక్రతైలోపయోగము.

శ్లో॥ సుఖోష్ణం వావచార్యం స్యాచ్చక్రతైలం విజానతా ॥ 19.

విభజ్య దేశం కాలం చ వాతఘ్నౌషధసంయుతమ్ । 19½.

తా॥ సమర్థుడైనవైద్యుఁడు దేశకాలభేదములను అవస్థావిశేషములను చక్కఁగ నెరిగి వాతహరౌషధములతో గూడియుండు చక్రతైలమును ఆరోగికి ప్రయోగించవలయును.

## అస్థిభంగమునందు సేకలేపములు.

శ్లో॥ ప్రతతం సేకలేపాంశ్చ విదధ్యాద్భృశశీతలాన్ ॥ 20.

తా॥ అస్థిభంగరోగములయందు మిగులచల్లనైన సేకలేపముల నెల్లప్పుడు చేయుచుండవలయును.

### అస్థిభంగమునందు గృష్టిక్షీరపానము.

శ్లో॥ గృష్టిక్షీరం ససర్పిష్కం మధురౌషధసాధితమ్ ।
ప్రాతః ప్రాతః పిబేద్భగ్నః శీతలం లాక్షయా యుతమ్ ॥ 21.

తా॥ అస్థిభంగముగలమనుజుఁడు తొలియీతనీనిన ఆవుపాలలో మధురౌషధములను జేర్చి చక్కఁగ కాచి అందులో ఆవునేతిని బోసి చల్లార్చి లక్కఁ కలిపి పానము చేయవలయును.

### సవ్రణభంగచికిత్స.

శ్లో॥ సవ్రణస్య తు భగ్నస్య వ్రణో మధుఘృతోత్తరైః ।
కషాయైః ప్రతిసార్యోఽథ శేషో భంగోదితః క్రమః ॥ 22.

తా॥ అస్థిభంగము వ్రణముతోఁగూడియుండినచో యావ్రణమునకు తేనె, నెయ్యి అధికముగ చేర్పఁబడిన కషాయములచే ప్రతిసారణము జేయించి భంగమునకు చెప్పఁబడియుండు చికిత్సలను చేయవలయును.

### లంబవ్రణచికిత్స.

శ్లో॥ లంబాని వ్రణమాంసాని ప్రలిప్య మధుసర్పిషా ।
సంధీత వ్రణాన్ వైద్యో బంధనైశ్చోపపాదయేత్ ॥ 23.

తా॥ అస్థిభంగముగలమనుజునికి వ్రణమునందు మాంసము వ్రేలాడుచుండినచో ఆమాంసమునకు తేనె, నెయ్యిపూసి యొకటిగ చేర్చి సూత్రస్థానములో చెప్పియుండు ప్రకారము కట్టుగట్టవలయును.

### లంబవ్రణమునకు అవచూర్ణప్రయోగము.

శ్లో॥ తాన్ సమాన్ సుస్థితాన్ జ్ఞాత్వా ఫలినీలోధ్రకట్ఫలైః ।
సమంగాధాతకీయుక్తైశ్చూర్ణితై రవచూర్ణయేత్ ॥ 24.
ధాతకీలోధ్రచూర్ణైర్వా రోహంత్యాశు తథా వ్రణాః । 24½.

ఇతిభంగఉపక్రాంతః

తా॥ ఇప్పగిది చికిత్సలుచేయుటచే అస్థులు విరిగియుండు మనుజునియొక్క వ్రణములు స్థిరముగను సమముగను నైనచో ఆవ్రణములు శీఘ్రముగశమించుటకై ప్రేంకణము, లొద్దుగ, గుమ్మడు టేకు, మంజిష్ఠ, ఆరె వీనిని చక్కఁగ చూర్ణము చేసి యాచూర్ణమునుగాని ఆరె, లొద్దుగు వీనిచూర్ణమునుగాని యావ్రణమునకుపై పూయవలయును. ఇటుల భంగ చికిత్సలు చెప్పఁబడినవి.

## సుఖసాధ్యవ్రణము.

శ్లో॥ స్థిరధాతోఋతౌహిమే ॥ 25.

మాంసలస్యాల్పదోషస్య సుసాధ్యో దారుణో న్యథా ॥ 25½.

తా॥ స్థిరధాతువుకలవాఁడును, మాంసపుష్టికలవాఁడును, దోషముస్వల్పముగ కలిగియుండువాఁడునునగు మనుజునికి శీతఋతువులయందుజనించిన వ్రణము సుఖసాధ్యముగనుండును లేక యావ్రణము కృచ్ఛ్రసాధ్యముగ గాని అసాధ్యముగ గాని యగును.

## భగ్నసంధిస్థైర్యకాలనియమము.

శ్లో॥ పూర్వమధ్యాంతవయసా మేకద్విత్రిగుణైః క్రమాత్ ॥ 26.

మాసైస్థైర్యంభవే త్సంధే ర్యథోక్తం భజతో విధిమ్ । 26½.

తా॥ పైచెప్పిన భంగ చికిత్సలను విధిప్రకారము చేయించినచో పూర్వవయస్సుగలవారికి (1) మాసములోను మధ్యవయస్సుగలవారికి (2) మాసములలోను అపరవయస్సుగలవారికి (3) మాసములలోను సంధులకు స్థైర్యము కలుగును.

## కటీభంగాదులయందు శయనక్రమము

శ్లో॥ కటీజంఘోరుభగ్నానాం కపాటశయనం హితమ్ ॥ 27.

యంత్రణార్థం తథా కీలాః పంచకార్యా నిబంధనాః ।

జంఘోర్వోః పార్శ్వయో ర్ద్వాద్వౌతల ఏకశ్చ కీలకః ॥ 28.

శ్రోణ్యాం వా పృష్ఠవంశే వా వక్షస్యాక్షకయో స్తథా ।

తా॥ నడుము, పిక్కలు, తొడలు వీనియందు భంగము గలవారిని బల్లయందు పరుండబెట్టవలయును. వారుకదలకనుండుటకై పిక్కలయందు (2) కీలకములు తొడలయందు (2) కీలకములు అరచేతియందు (1) కీలకము ఇటుల (5) కీలకముల నేర్పఱచవలయును. పిఱుదులయందు భంగముగలవారికిని వీపునడిమియెముక భంగముగలవారికినిరుప్రక్కల రెండేసికీలకములను అరచేతియందొక కీలకమును కదలకుండుటకై యేర్పఱచవలయును.

## సంధిభంగచికిత్స.

శ్లో॥ విమోక్షే భగ్నసంధీనాం విధిమేవం సమాచరేత్ ॥ 29.

తా॥ సంధియెముకలు విరిగియుండువారికి పైచెప్పియుండు ప్రకారము చికిత్సలను చేయవలయును.

## చిరవిముక్తసంధిచికిత్స.

శ్లో॥ సంధీంశ్చిరవిముక్తాంస్తు స్నిగ్ధస్విన్నాన్మృదూకృతాన్ ।
ఉక్తైర్విధానైర్బుధ్యా చ యథా స్వంస్థానమానయేత్ । 30.

తా॥ బహుకాలముగ విముక్తసంధులుగల మనుజులకు స్నేహస్వేదకర్మలను చేయించిన సంధులు మృదుత్వము జెందును. మృదుత్వము నొందిన యాసంధులను పై చెప్పిన ప్రకారము చికిత్సించుటచేతను తన బుద్ధిచేతను స్వస్థానమునందుంచవలయును.

## అసంధిభంగచికిత్స.

శ్లో॥ అసంధిభగ్నే రూఢే తు విషమోల్బణసాధితే ।
అపోహ్యభంగంయుమహే త్తతో భగ్నవదాచరేత్ ॥ 31.

తా॥ సంధులు తప్ప యితరస్థలములయందలి యెముకలకు భంగముకలిగి యవి విషమముగ చికిత్సింపబడి వ్రణముశమించియుండినను బుద్ధిమంతుఁడగు వైద్యుఁడు యాభంగమును మరలఛేదించి సరిగానాయాస్థలను, స్వస్థానమందునిచి పైనచెప్పిన ప్రకారము చికిత్సింపవలయును.

## అస్థిభంగపాకనిషేధము.

శ్లో॥ భగ్నం నైతియథా పాకం ప్రయతేత తథాభిషక్ ।
పక్వమాంససిరాస్నాయుసంధిశ్లేషంనగచ్ఛతి ॥ 32.

తా॥ అస్థులయందలి భంగము పాకము జెందినచో మాంసము సిరలు స్నాయువులు మరల నొకటితోనొకటి చేరవుకావున యవి పాకమును జెందకుండునటుల వైద్యవరుండు మిగుల ప్రయత్నము చేయవలయును.

## భంగమునందుస్నేహవస్తికర్మలు.

శ్లో॥ వాతవ్యాధివినిర్దిష్టాన్ స్నేహాన్ భగ్నస్య యోజయేత్ ।
చతుఃప్రయోగాన్ బల్యాంశ్చ వస్తికర్మ చ శీలయేత్ ॥ 33.

తా॥ అస్థిభంగముకలవానికి బలకరముగ వాతవ్యాధికి చెప్పియుండునవిగనుండు స్నేహములను పానవస్యఅభ్యంగ అనువాసన వస్తికర్మలయందు ప్రయోగించవలయును.
వస్తికర్మను :—
“ ప్రాక్స్నేహవకః పంచాంతం ”
ఇత్యాది శ్లోకములలో చెప్పియుండు ప్రకారము చేయవలయును.

అస్థిభంగమునందాహారము.

శ్లో॥ శాల్యాజ్యరసదుగ్ధాద్యైః పౌష్టికై రవిదాహిభిః ।
మాత్రయోపచరేద్భగ్నం సంధిసంశ్లేషకారిభిః ॥ 34.
గ్లానిర్నశస్యతే తస్య సంధివిశ్లేషకృద్ధిసా । 34½.

తా॥ అస్థిభంగముకలవానికి విరిగినసంధులనొకటిగ జేర్చునవిగ పుష్టికరములుగ విదాహాజీర్ణమును కలుగజేయ నవిగనుండు సంబాబియ్యము నెయ్యి మాంసరసము పాలు మొదలగువానిని మాత్రగ నిప్పించవలయును. మఱియు భంగముగలవానికి బడలికలేకుండవలయును కలిగినయో సంధులు నొకటిగచేరవు.

భగ్నునికివర్జనీయములు.

శ్లో॥ లవణం కటుకంక్షారమమ్లం మైథున మాతపమ్ ॥ 35.
వ్యాయామం చ నసేవేత భగ్నో రూక్షం చ భోజనమ్ । 35½.

తా॥ భంగముగలవాడు లవణము కారము క్షారము పులుసు మైథునము యెండ శ్రమకరమైన పనులు రూక్షగనుండుభోజనము వీనిని వర్జింపవలయును.

గంధతైలము.

శ్లో॥ కృష్ణాం స్తిలాం విరజసో దృఢవస్త్రబద్ధాం సప్తక్షపావ
హతి వారిణి వాసయేత । సంశోషయే దనుదినం ప్రవిసార్య
చైతాం క్షీరే తథైవ మధుకక్వథితే చ తోయే ॥ 36 ॥
పునరపి పీతపయస్కాం స్తాం పూర్వవదేవ శోషితాం
బాఢమ్ ॥ విగతతుషానరజస్కాం సంచూర్ణ్య సుచూర్ణితై
ర్యుంజ్యాత్ ॥ 37 ॥ సలధవాలకలోహితయష్టికానఖమిసిప్లవ
కుష్ఠబలాత్రయైః । అగరుచందనకుంకుమసారిబానరళసర్జరసా
మరదారుభిః ॥ 38 ॥ పద్మకాదిగణోపేతై స్తిలపిష్టం తతశ్చ
తత్ । సమస్తగంధభైషజ్యసిద్ధముగ్ధేన పీడయేత్ ॥ 39॥ తైలే
యరాస్నాంశుమతీకశేరుకాలానుసారీనత పత్రలోధ్రైః ।
సక్షీరయుక్తై స్స్వపయస్కదూర్వై స్తైలం పచేత్తం నళదా
దభిశ్చ ॥40॥ గంధతైల మిదముత్తమ మస్థిస్థై ర్యకృజ్జయతి

చాశు వికారాన్ । వాతపిత్తజనితా నతివీర్యా న్వ్యాపినో౽పి వివిధై రుపయోగైః ॥ 41 ॥

తా॥ నిర్మలములైన నల్లనువ్వులను గట్టిగ తెల్లగనుండు వస్త్రములో మూటగట్టి వేగముగ ప్రవహించు నుదకములో రాత్రియందు నానబెట్టి ప్రాతఃకాలమున నెత్తి ఒకటితోనొకటి అంటకనెరిపి నీడనెండించి మరలరాత్రియందు ముందువలె నానబెట్టవలయును. ఇటుల (7) దినములు చేసి పిదప అనువ్వులను ఆవుపాలయందును యష్టిమధుకకషాయమునందును జలమునందును పైచెప్పిన ప్రకారము నానబెట్టవలయును. పిదప అనువ్వులనెత్తి చక్కఁగ నెండించి మరలయావుపాలలో (7) దినములు పూర్వము చెప్పినప్రకారము నానబెట్టి చక్కఁగనెండనెండించి పైపొట్టుతీసివేసి చూర్ణముచేసి అందులో వట్టివేరు, కురువేరు, మంజిష్ట, యష్టిమధుకము, నఖము, సదాప, తుంగముస్తలు, చంగల్వకోష్టు, చిన్నముత్తవపులగము, పెద్దముత్తవపులగము, బలుసు, అగరుచెక్క, చందనము, కుంకుమపువ్వు, నల్లసుగంధిపాల, సరళదేవదారు, సర్జరసము, దేవదారు, పద్మకాదిగణద్రవ్యములు వీనిని సమభాగములుగ గ్రహించి చక్కఁగచూర్ణము చేసికలిపి కర్పూరములు మొదలగు సమస్తగంధద్రవ్యములతోఁ గాచబడిన యావుపాలలోచేర్చి చక్కఁగ బిసికి దానిలోనుండి నూనెనుతీయవలయును. పిదప నానూనెలో ములుగోరింట, దుంపరాష్ట్రము, మయ్యాకుపొన్న, తుంగముస్తలు, అడవిమామెన, గ్రంథితగరము, అకుపత్రి, లొద్దుగు, గరిక, పైచెప్పినవట్టివేరు మొదలగు ద్రవ్యములు వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి కలిపి నాలుగింతలావుపాలుచేర్చి తైలపాకవిధిగ పక్వము చేసిన యది గంధతైలమనఁబడును. మిక్కిలి యుత్కృష్టమైనది. అస్థులకు స్థైర్యమునుకలుగజేయును. పానన స్యాదుల వలనదారుణమైన వాతపిత్తరోగములను పోఁగొట్టును.

సప్తవింశాధ్యాయము - ముగిసెను.

శ్రీ రస్తు.

# అష్టావింశోధ్యాయము.

---

భంగ ప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము భగందర ప్రతిషేధాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## భగందర ప్రతిషేధాధ్యాయ ప్రారంభము.

సూ॥ అథాఽతో భగందర ప్రతిషేధం వ్యాఖ్యాస్యామః ।
ఇతి హ స్మాహ భగవా న్ధన్వంతరిః ...

ఇతి హ స్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ భంగ ప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము భగందరరోగచికిత్సలను తెలియఁజేయునట్టి భగందర ప్రతిషేధమను నీయధ్యాయమును వివరించెదము.

## భగందరనిదానలక్షణము.

శ్లో॥ హస్త్యశ్వపృష్ఠగమనకఠినోత్కటకాసనైః ।
అర్శోనిదానాభిహితై రపరైశ్చ నిషేవితైః ॥ 1.
అనిష్టాదృష్టపాకేన సద్యో వా సాధుగర్హణైః ।
ప్రాయేణ పిటకాపూర్వో యోఽంగులే ద్వ్యంగులేపి వా ॥ 2.
పాయోర్వ్రణోఽంతర్బాహ్యో వా దుష్టాసృఙ్మాంసగో
భవేత్ । వస్తిమూత్రాశయాభ్యాశగతత్వా త్స్యందనాత్మకః॥
భగందరస్స

తా॥ ఏనుగు, గుఱ్ఱము వీనిపైనెక్కి విశేషముగ సంచరించుటవలనను కఠినముగ మిట్టపల్లముగనుండు ఆసనమునందు కూర్చుండుటవలనను పూర్వజన్మకృతములైన పాపకర్మపరిపాకమువలనను అర్శోరోగ నిదానమువలనను అపథ్యకరములైన యాహారవిహారములవలనను పెద్దలనిందించుటవలనను గుదము లోపల (1) లేక (2) యంగుళములయందుగాని గుదమునకు బైటగాని దుష్టరక్తమాంసముల నాశ్రయించినదిగను రక్తమును స్రవింపజేయునదిగను పిటకల ప్రమాణముగల వ్రణము జనించును. ఇది భగందరరోగమనఁబడును. ఇది వస్తిమూత్రాశయములకు సమీపమునందుండుటవలన అందెల్లపుడు స్రావము కలుగును.

### భగందరోపద్రవములు.

శ్లో॥ సర్వశ్చ దారయ త్యక్రియావతః ।
భగవస్తిగుదాం స్తేషు దీర్యమాణేషు భూరిభిః ॥ 4.
వాతమూత్రశకృచ్ఛుక్రం ఖైస్సూక్ష్మై ర్వమతిక్రమాత్ ।

తా॥ పైభగందరరోగము భగము మూత్రాశయము గుదము వీనిని బ్రద్దలు చేయును. దానికి చికిత్స చేయకుండిన భగము మొదలగువానిలో సూక్ష్మములైన అనేక ద్వారములు కలిగి ఆమార్గములవలన అపానవాతమలమూత్ర శుక్రములు యెల్లపుడు వెడలుచుండును.

### భగందరభేదములు.

శ్లో॥ దోషైః పృథగ్యుతైస్సర్వై రాగంతు సోష్టమస్స్మృతః ॥

తా॥ వాతజము పిత్తజము శ్లేష్మజము వాతపిత్తజము వాతశ్లేష్మజము పిత్త శ్లేష్మజము సన్నిపాతజము అగంతుకము అని భగందరవ్రణము లెనిమిదివిధములు.

### భగందరపిటకా

శ్లో॥ అపక్వం పిటకామాహుః పాకప్రాప్తం భగందరమ్ । 5½.

తా॥ పక్వముకాకుండు వాపును పిటకయనియు, పండినవాపును భగందరమని పెద్దలు వచింపుచున్నారు.

### భగందరకారణపిటకలు.

శ్లో॥ గూఢమూలాం ససంరంభాం రుగాఢ్యాం రూఢకోపినీమ్ ॥ 6.
భగందరకరీం విద్యా త్పిటకాం నత్వతోఽన్యథా । 6½.

తా॥ మూలస్థానము తెలియనిదిగను తోట్రుపాటు నొప్పి తీవ్రవేగము వీనితోఁగూడినదిగను నుండు పిటక భగందరవ్రణమును కలుగజేయును. పైచెప్పిన గుణములులేకుండునట్టి పిటకలు కేవలపిటకయని చెప్పఁబడును. ఇది భగందరమును కలుగఁజేయ నేరదు.

### వాతజభగందరపిటకాలక్షణము.

శ్లో॥ తత్ర శ్యావారుణాతోదభేదస్ఫురణరుక్కరీ ॥ 7.
పిటకామారుతాత్

తా॥ దుష్టవాతమువలన జనించినపిటకలు శ్యావవర్ణముకలదిగను రక్తవర్ణము గలదిగను పోట్లు, భేదము, అదురుట, నొప్పి వీనితోఁగూడినదిగను నుండును.

పిత్తజభగందరపిటకాలక్షణము.

శ్లో॥ పిత్తాదుష్ట్రగ్రీవావ దుచ్ఛ్రితా ।
రాగిణీ తనురుష్మాఢ్యా జ్వరధూమాయనాన్వితా ॥ 8.

తా॥ పిత్తజపిటకలు ఒంటెమెడవలె పొడవుగను, రక్తవర్ణముగలదిగను, సూక్ష్మముగను విశేషఉష్ణముగలదిగను జ్వరముతోఁగూడినదిగను నగును.

కఫజభగందరపిటకాలక్షణము.

శ్లో॥ స్థిరాస్నిగ్ధా మహామూలా పాండుః కండూమతీ కఫాత్ । 8½.

తా॥ కఫమువలన జనించిన పిటకలు నునుపుగను గొప్పవేరుగలదిగను తెల్లగను దురదతోఁగూడినదిగను నగును.

వాతపిత్తజభగందరపిటకాలక్షణము.

శ్లో॥ శ్యావా తామ్రా సదాహోషా ఘోరరుగ్వాతపిత్తజా ॥ 9.

తా॥ వాతపిత్తమువలన జనించిన పిటకలు శ్యావవర్ణముకలదిగను యెఱ్ఱగను సర్వాంగతాపము మంట దారుణమైన నొప్పి వీనితోఁగూడినదిగను నగును.

కఫవాతజభగందరపిటకాలక్షణము.

శ్లో॥ పాండురాకించిదాశ్యావాకృచ్ఛ్రపాకాకఫానిలాత్ । 9½.

తా॥ కఫవాతమువలన జనించిన పిటకలు కొంచెము శ్యావవర్ణముకలదిగను తెల్లగను కడుకష్టముమీఁద పాకమునుజెందునదిగను నుండును.

సన్నిపాతజభగందరపిటకాలక్షణము.

శ్లో॥ పాదాంగుష్ఠసమా సర్వైర్దోషైర్నానావిధవ్యథా ॥ 10.
శూలారోచకతృడ్దాహ జ్వరఛర్దిరుపద్రుతా । 10½.

తా॥ త్రిదోషమువలన జనించిన పిటకకాలిబొటనవ్రేలితో సమానాకారము గలదిగను పలువిధములైన యుపద్రవములను కలుగఁజేయునదిగను నొప్పి, అరోచకము, దప్పి, సర్వాంగతాపము, జ్వరము, వాంతి వీనితోఁగూడినదిగను నుండును.

భగందరవ్రణము.

శ్లో॥ వ్రణతాం యాంతి తాః పక్వాః ప్రమాదాత్

తా॥ ఆపిటకలకు చికిత్సచేయకుండిన యవి పాకమును జెంది తక్షణమే వ్రణంబుగ పరిణమించును.

శతపోనకభగందరము.

శ్లో॥ తత్ర వాతజా ॥ 11.
దీర్యతేఽణుముఖై శ్ఛిద్రై శ్శతపోనకవత్క్రమాత్ ।
అచ్ఛం స్రవద్భి రాస్రావమజస్రం ఫేనసంయుతమ్ ॥ 12.
శతపోనకసంజ్ఞోఽయం

తా॥ వాతమువలనజనించిన పిటకలు పక్వమైనయెడల అవిపగిలి జల్లెడవలె యనేక సూక్ష్మద్వారములతోఁగూడి యాద్వారములలోనుండి నురుగుతోడ తేటగ నుండునీరును యెల్లప్పుడు స్రవింపఁజేయుచుండును. దీనికి శతపోనకభగందరమని పేరు గలదు.

ఉష్ట్రగ్రీవభగందరము.

శ్లో॥ ఉష్ట్రగ్రీవ స్తు పిత్తజః । 12½.

తా॥ పిత్తమువలనజనించిన భగందరము ఉష్ట్రగ్రీవమను పేరంబఱంగు.

పరిస్రావిభగందరము.

శ్లో॥ బహుపిచ్ఛా పరిస్రావీ పరిస్రావీ కఫోద్భవః ॥ 13.

తా॥ కఫమువలనజనించిన భగందరవ్రణమునందు జిగటగను అధికముగనుండు స్రావము కలిగియుండును. ఇది పరిస్రావియని చెప్పఁబడును.

పరిక్షేపిభగందరము.

శ్లో॥ వాతపిత్తా త్పరిక్షేపీ పరిక్షిప్యగుదంగతిః ।
జాయతే పరిత స్తత్ర ప్రాకారపరిఖేవ చ ॥ 14.

తా॥ వాతపిత్తమువలనజనించిన భగందరవ్రణమును పరిక్షేపియని చెప్పుదురు. ఇది గుదమునకు చుట్టు ప్రాకారమువలె అల్లియుండును.

ఋజుభగందరము.

శ్లో॥ ఋజు ర్వాతకఫా దృజ్వ్యా గుదోగత్యా తు దీర్యతే । 14½.

తా॥ వాతకఫమువలన జనించిన భగందరము ఋజువని చెప్పఁబడును. ఇది ఋజుగతిచే గుదమును చీల్చును.

అర్శోభగందరము.

శ్లో॥ కఫపిత్తే తు పూర్వోత్థం దుర్నామాశ్రిత్య కుర్వతః ॥ 15.

అర్శోమూలే తతశ్శోఫః కండూదాహాదిమా న్భవేత్ ।
సశీఘ్రంపక్వభిన్నోస్య క్లేదయన్మూలమర్శసః ॥ 16.
ప్రవత్యజస్రంగతిభి రయమర్శోభగందరః । 16½.

తా॥ కఫపిత్తములు పూర్వము చెప్పియుండు అర్శస్సునాశ్రయించి ప్రకోపమును బొందుటవలన అర్శోమూలము నందు దురద, మంట మొదలగు నుపద్రవములు గల వాపుజనించును. ఇదిశీఘ్రముగ పాకమునుబొంది పగిలి అర్శోమూలమునందు స్రావమును కలుగజేయును. దీనియందుగల అనేక ద్వారములలో నుండి యెల్లపుడు స్రావము కలుగును. దీనిని అర్శోభగందరమందురు.

శంబూకావర్త భగందరము.

శ్లో॥ సర్వజశ్శంబుకావర్త శ్శంబుకావర్తసన్నిభః ॥ 17.
గతయో దారయంత్యస్మి న్రుగ్వైగ ద్దారుణై ర్గుదమ్ । 17½.

తా॥ సన్నిపాతమువలన జనించిన భగందరవ్రణము నత్తగుల్లలోనుండు సుడుల వలెనుండును. దీనిని శంబూకావర్తమని చెప్పుదురు. ఇది ద్వారములు గలిగి దారుణమైన శూలనుకలుగజేసి గుదమును చీల్చును.

ఉన్మార్గిభగందరము.

శ్లో॥ అస్థిలేశోభ్యవహృతో మాంసగృధ్నా యథా గుదమ్ ॥ 18.
క్షిణోతితిర్యన్నిర్గచ్ఛ న్నున్మార్గం క్షతతోగతిః ।
స్యాత్తతఃపూయదీర్ణాయాం మాంసకోథేన తత్ర చ ॥ 19.
జాయంతే క్రిమయ స్తస్య ఖాదంతః పరితో గుదమ్ ।
విదారయంతి నచిరా దున్మార్గిక్షతజ శ్చ సః ॥ 20.

తా॥ అధికయిచ్ఛతో రొముకటువకలతోడ మాంసమును భక్షించినయెడల ఆరొముకలుఅడ్డముగ గుదమార్గమునుండి బైలువెడలును. అటులబైలువెడలుటవలన గుదములో గాయముకలుగును. ఆగాయములో చీముపట్టి మాంసముకుళ్ళి క్రిములు జనించును. ఆక్రిములు భగందరరోగిగుదమును భక్షింపుచు విశేషపీడలను కలుగజేయుచు గుదమును నలుపక్కల చీల్చును. ఈభగందరము ఉన్మార్గియనియు, క్షతజమనియు చెప్పఁబడును.

భగందరవ్రణశూలాదిజ్ఞానము.

శ్లో॥ తేషు రుగ్దాహకండ్వాదీ న్వింద్యా ద్వ్రణనిషేధతః । 20½.

తా॥ పైభగందరములయం దాయావ్రణమును పట్టి శూల, మంట, దురద మొదలగు లక్షణములను తెలిసికొనవలయును.

### సాధ్యాసాధ్యభగందరములు.

శ్లో॥ పట్వ్యాృచ్ఛ్రిసాధనా స్తేషాం నిచయక్షతజౌ త్యజేత్ ॥ 21.
ప్రవాహినీం వలీం ప్రాప్తం సేవనీం వా సమాశ్రితమ్ ।

తా॥ పైభగందరరోగములలో వాతజము, పిత్తజము, శ్లేష్మజము, వాతపిత్తజము, వాతశ్లేష్మజము, పిత్తశ్లేష్మజము అను (6) రోగములు కష్టసాధ్యంబులు. సన్నిపాతజము, క్షతజము ప్రవాహిని వీనినాశ్రయించియుండు భగందరరోగములు సేవనీనాడిని ఆశ్రయించియుండు భగందరరోగము ఇవి అసాధ్యంబులు. కావున వీనికి చికిత్స చేయంజనదు.

### భగందరచికిత్సాక్రమము

శ్లో॥ అథాస్య పిటకామేవ తథా యత్నా దుపాచరేత్ ॥ 22.
శుద్ధ్యాసృక్స్రుతిసేకాద్యై ర్యథా పాకం న గచ్ఛతి । 22½.

తా॥ భగందరము పిటికావస్థను జెందియుండు నపుడే యది పాకమును జెందకుండునటుల వమనవిరేచనరూపశుద్ధి కర్మంబుచేతను రక్తమోక్షణముచేతను సేకాదులచేతను చికిత్సింపవలయును.

### భగందరమునకు స్నేహాకర్మాదులు.

శ్లో॥ పాకే పున రుపస్నిగ్ధం స్వేదితం చావగాహతః ॥ 23.
యంత్రయిత్వార్శసమివ సమ్యక్పశ్యే ద్భగందరమ్ ।
అర్వాచీనం పరాచీన మంతర్ముఖబహిర్ముఖమ్ ॥ 24.

తా॥ భగందర పిటకలు పాకమును జెందియుండినను దానిని స్నేహకర్మ అవగాహనస్వేదము వీనిని చేయించి అర్శోరోగమును ఛేదించునటులఛేదించి అర్వాఙ్ముఖముగ నున్నదా? పరాఙ్ముఖముగ నున్నదా? అంతర్ముఖముగ నున్నదా? బహిర్ముఖముగ నున్నదా? అని చక్కంగ నిశ్చయించుకొనవలయును.

### అంతర్ముఖాదిభగందరచికిత్స.

శ్లో॥ అథాంతర్ముఖ మేషిత్వా సమ్యక్శస్త్రేణ పాటయేత్ ।
బహిర్ముఖం చ నిశ్శేషం తతః క్షారేణ సాధయేత్ ॥ 25.
అగ్నినా వా భిషక్సాధుక్షారేణౌ వోష్ట్రికంధరమ్ । 25½.

తా॥ పిదప అంతర్ముఖముగనుండు భగందరమును ఏషిణియను యంత్రముచే చక్కఁగజూచి శస్త్రముచే ఛేదింపవలయును. బహిర్ముఖముగనుండు భగందరమును శస్త్రముచే నిశ్శేషముగ ఛేదించి క్షారకర్మచేత గాని దాహకర్మచేత గాని చక్కఁగ చికిత్స చేయవలయును. ఉష్ట్రగ్రీవమనుభగందరమును క్షారకర్మచేత మాత్రము చక్కఁగ చికిత్సింపవలయును.

శతపోనచికిత్స.

శ్లో॥ నాడీరేకాంతరాః కృత్వా పాటయేచ్ఛతపోనకమ్ ॥ 26.
తాసురూఢాసు శేషాశ్చ మృత్యుర్భిన్నేగుదే న్యథా । 26½.

తా॥ శతపోనకమను భగందరరోగమునందొక నాడిని తొలుత శస్త్రముచేఛేదించి యావ్రణము శమించినపిదప తక్కిన నాడులనొక్కొకటిగ క్రమముగ ఛేదించి చికిత్సింపవలయును. ఇటులజేయక నొకటే పర్యాయ మన్నినాడులను ఛేదించిన యెడల రోగి మృతిజెందును.

పరిక్షేపిచికిత్స.

శ్లో॥ పరిక్షేపిణి చాప్యేవం నాడ్యన్తైః క్షారసూత్రకైః ॥ 27.

తా॥ పరిక్షేపిణి యను భగందరరోగమునందు శతపోనకరోగమునకు చెప్పియుండుపటుల చికిత్స చేయవలయును.

అర్శోభగందరచికిత్స

శ్లో॥ అర్శోభగందరే పూర్వమర్శాంసి ప్రతిసాధయేత్ ।
త్వక్షోపచర్యః క్షతజ శ్శల్యం శల్యవత స్తతః॥ 28.
ఆహరేచ్చ తథా దద్యాత్క్రిమిఘ్నం లేపభోజనమ్ ।
పిండవాద్యాయస్వేదా స్సుస్నిగ్ధా రుజిపూజితాః ॥ 29.

తా॥ అర్శోభగందరరోగమున అర్శస్సునకు తొలుత చికిత్సచేయవలయును. క్షతజభగందరరోగమును చికిత్సయందు వర్జింపవలయును. శల్యముతోఁ గూడియుండు క్షతజభగందరరోగమున శల్యమును తీసివేసి క్రిములను పోఁగొట్టునట్టి లేపనభోజనములను చేయించవలయును. నొప్పివిశేషముగ కలిగియుండినచో మిగుల స్నిగ్ధముగనుండు పిండస్వేదనాదులను చేయించవలయును.

బహుచ్ఛిద్రభగందరచికిత్స.

శ్లో॥ సర్వత్ర చ బహుచ్ఛిద్రే ఛేదానాలోచ్య యోజయేత్ ।
గోక్షీరసర్పితో భద్రదళలాంగలలాంగలాః ॥ 30.

తా॥ అనేకద్వారములతోఁ గూడియుండు భగందరరోగమునందు చక్కఁగ పర్యాలోచించి ఇఁకచెప్పఁబోయెడు గోతీర్థము, సర్వతోభద్రము, అర్ధలాంగలము లాంగలము అను నాల్గువిధములైన ఛేదములను చేయవలయును.

గోతీర్థాదిచ్ఛేదలక్షణము.

శ్లో॥ పార్శ్వం గతేన శస్త్రేణ ఛేదో గోతీర్థకో మతః ।
సర్వత స్సర్వతోభద్రః పార్శ్వఛేదోఽర్ధలాంగలః ॥ 31.
పార్శ్వద్వయేలాంగలకః

తా॥ శస్త్రముయొక్క పార్శ్వముచే వ్రణమును ఛేదించుట గోతీర్థకమనియు, పలుప్రక్కలను ఛేదించుట సర్వతోభద్రమనియు (1) పార్శ్వమును ఛేదించుట అర్ధలాంగలమనియు, ఇరుపార్శ్వములను ఛేదించుట లాంగలక మనియు మహర్షులు చెప్పుదురు. ఇటుల గోతీర్థాది నాల్గువిధఛేదములను తెలిసికొనవలయును.

భగందరమునకు అగ్నికర్మ.

శ్లో॥ సమస్తాం శ్చాగ్నినా దహేత్ ।
ఆస్రావమార్గా న్నిశ్శేషా న్నైవం వికురుతే పునః ॥ 32.

తా॥ భగందరవ్రణమునందలి రక్తాదులను స్రవింపఁజేయునట్టి ద్వారములన్నిటిని నిశ్శేషముగ నిప్పుచే కాల్చినచో నావ్రణము మరల వికారమును జెందకుండును.

భగందరరోగికి కోష్ఠశుద్ధి.

శ్లో॥ యతేత కోష్ఠశుద్ధౌ చ భిషక్తస్యాంతరాంతరా । 32½.

తా॥ భగందరరోగికి చికిత్సచేయునపుడు పలుమాఱు కోష్ఠశుద్ధిని చేయించవలయును.

భగందరవ్రణలేపము.

శ్లో॥ లేపో వ్రణే బిడాలాస్థి త్రిఫలారసకల్కితమ్ ॥ 33.

తా॥ భగందరవ్రణముకలవారికి పిల్లియెముకలను త్రిఫలరసముతో నూరి కల్కము చేసి లేపనముచేసిన హితముకలుగును.

భగందరములకు జ్యోతిష్మత్యాదితైలము.

శ్లో॥ జ్యోతిష్మతీమలయులాంగలిశేలుపాఠా కుంభాగ్ని సర్జకరవీర

వచాసుధార్కై॥అభ్యంజనాయ విపచేత భగందరాణాం తైలం
వదంతి పరమం హితమేతదేషామ్ ॥ 34.

తా॥ వెక్కుడుతీగె, బ్రహ్మమేడి, చన్నచర్లగడ్డ, పిరికి, చిరుబొద్ది, తెల్లతెగడ, చిత్రమూలము, వేగిస, గన్నేరు, వస, జముడు, జిల్లేడు వీనిని సమభాగములుగచేర్చి కల్కముచేసి నువ్వులనూనెలో కలిపి విధిప్రకారము పక్వముచేసి ఆతైలముచే భగందరరోగులకు అభ్యంజనము చేయించిన మిక్కిలి హితకరముగనుండునని ఋషులు వచించెదరు.

### భగందరమునకు యష్టిమధుకతైలము.

శ్లో॥ మధుకరోధ్రకణాత్రుటిరేణుకాద్విరజనీఫలినీపటుసారిబాః ।
కమలకేసరపద్మకధాతకీమదనసర్జరసామయరోధ్రకాః ॥ 35.
సబీజపూరఛదనై రేభి స్తైలం విపాచితమ్ ।
భగందరాపచీకుష్ఠమధుమేహవ్రణాపహమ్ ॥ 36.

తా॥ యష్టిమధుకము, లొద్దుగు, పిప్పళ్ళు, చిన్నయేలకులు, రేణుకలు, పసుపు మ్రానిపసుపు, ప్రేంకణము, సైంధవలవణము, నల్లసుగంధిపాల, తామరకేసరములు, పద్మకము, ఆరెపువ్వు, మ్రంగ, సర్జరసము. చెంగల్వకోష్టు, ఎఱ్ఱలొద్దుగు, మాదీఫలపు చెట్టుయాకు వీనిని సమభాగములుగచేర్చి కల్కముచేసి నువ్వులనూనెలో కలిపి విధి ప్రకారముపక్వము చేయఁబడినతైలము భగందరము, అపచి, కుష్ఠము, మధుమేహము యీవ్రణములను పోగొట్టును.

### భగందరములకు విడంగసారాదిచూర్ణము.

శ్లో॥ మధుతైలయుతా విడంగసారత్రిఫలామాగధికాకణా శ్చ లీఢాః ।
క్రిమికుష్ఠభగందరప్రమేహక్షతనాడీవ్రణరోహణా భవంతి ॥

తా॥ వాయువిడంగసారము త్రిఫలములు, పిప్పళ్ళు, జీలకఱ్ఱ, వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి తేనె, నువ్వులనూనె వీనిలో కలిపి నాకించిన క్రిములు, కుష్టవు, భగందరము, ప్రమేహము, నాడీవ్రణము మొదలగువ్రణములు హరించును.

### భగందరమునకు అమృతాదిచూర్ణము.

శ్లో॥ అమృతాత్రుటివేల్లవత్సకంకలిపథ్యామలకాని గుగ్గులుః ।
క్రమవృద్ధమిదంమధుద్రుతంపిటకాస్థౌల్యభగందరా న్జయేత్ ॥

మాగధికాగ్నికళింగవిడంగై ర్బిల్వకమ్ముస్తై స్సవరాపలషట్కైః ।
గుగ్గులునా సదృశేన సమేతైః క్షౌద్రయుతై స్సకలామయనాశః॥

తా॥ తిప్పతీగె, పిన్నయేలకులు, వాయువిడంగములు, కొడిసె, కరక, తాండ్ర, యుసిరికెలు, గుగ్గిలము వీనిని క్రమముగ నొకదానికంటె నొకటిని 1 భాగము చొప్పున హెచ్చించి చూర్ణముచేసి తేనెలో కలిపి నాకించిన పిటకలు, స్థౌల్యరోగము, భగందరము ఇవిహరించును. మఱియు పిప్పళ్లు, చిత్రమూలము, కొడిసెవిత్తులు, వాయువిడంగములు, మారేడు, ఆవునెయ్యి ఇవి ప్రత్యేకముకొక్క పలము త్రిఫలము లారుపలములు వీనికన్నిటికి సముగ గుగ్గిలము ఇటులనొకటిగచేర్చి చూర్ణముచేసి తేనెలో కలిపి మాత్రగనిప్పించిన సకల రోగములు హరించును.

## స్వాయంభువగుగ్గులు.

శ్లో॥ గుగ్గులుపంచపలం పలికోంశా మాగధికా త్రిఫలా చ
పృథక్స్యాత్ । త్వక్త్రుటికర్షయుతంమధులీఢంకుష్ఠభగందర
గుల్మగతిఘ్నమ్ ॥ 40.

తా॥ గుగ్గిలము 5 పలములు, పిప్పళ్లు, త్రిఫలములు ఇవి దినుసుకొక్కొక పలము, లవంగపట్ట 1 కర్షము, ఏలకులు 1 కర్షము ఇటుల వీనినొకటిగచేర్చి చక్కగ చూర్ణముచేసి తేనెలో కలిపి నాకించిన కుష్ఠము, భగందరము, గుల్మము హరించును.

## భగందరమునకు శృంగిబేరాదిచూర్ణము.

శ్లో॥ శృంగిబేరరజోయుక్తం తదేవ చ సుభావితమ్ ।
క్వాథేన దశమూలస్య విశేషా ద్వాతరోగజిత్ ॥ 41.

తా॥ పైచెప్పిన గుగ్గుల్వాదిద్రవ్యచూర్ణములలో సొంటిచూర్ణము చేర్చి దశమూలకషాయములో భావనచేసి యిప్పించిన భగందరరోగము, వాతరోగము ఇవి నిశ్శేషముగ హరించును.

## భగందరమునకు త్రిఫలాదిచూర్ణము.

శ్లో॥ ఉత్తమాఖదిరసారజంరజశ్శైలయుస్నసనవారిభావితమ్। [రార్॥
హంతి తుల్యమహిషాఖ్యమాక్షికం కుష్ఠమేహపిటకాభగంద

తా॥ త్రిఫలములు, చంద్రబంక వీనిని చక్కగచూర్ణముచేసి వేగిసకషాయములో భావనచేసి దానికి సముగ మహిసాక్షి, గుగ్గిలమును చేర్చి యిప్పించిన కుష్ఠము, మేహపిటకలు, భగందరము హరించును.

శ్లో॥ భగందరే ష్వేష విశేష ఉక్త శ్శేషాణి తు వ్యంజనసాధనాని।
వ్రణాధికారా త్పరిశీలనాచ్చ సమ్యగ్విది త్వేవమధికం విదధ్యాత్॥

తా॥ ఇటుల భగందరరోగములకు విశేషముగ చికిత్సలు చెప్పఁబడినవి. తక్కిన వ్రణములన్నియును సుఖసాధ్యములు. కావున వానికనుగుణముగ చక్కఁగ పర్యాలోచించి చికిత్సలను చేయవలయును.

## భగందరరోగికి వర్జనీయములు.

శ్లో॥ అశ్వపృష్ఠగమనం చలకోధం మద్యమైథున మజీర్ణమ సాత్మ్యమ్।
సాహసాని వివిధాని చ రూఢే వత్సరం పరిహరే దధికం వా॥

తా॥ భగందరరోగి వ్రణము శమించియుండినను గుఱ్ఱముసెక్కుట, అపాన వాతను నడ్డగించుట, మద్యమును త్రాగుట, సంభోగముచేయుట, అజీర్ణకారిగను, అసాత్మ్యముగనుఁడు నాహారములను భుజించుట, పలువిధములైన సాహసకృత్యములను జేయుట వీనిని 1 సంవత్సరమువఱకు వర్జింపవలయును.

## అష్టావింశాధ్యాయము - ముగిసెను.

శ్రీ ర స్తు.

# ఏకోనత్రింశాధ్యాయము.

---

భగందర ప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము గ్రంథ్యర్బుద శ్లీపదాపచీనాడీవిజ్ఞానాధ్యాయము చెప్పఁబడు చున్నయది.

## గ్రంథ్యర్బుదశ్లీపదాపచీనాడీవిజ్ఞానాధ్యాయ ప్రారంభము.

సూ॥ అథాతో గ్రంథ్యర్బుదశ్లీపదాపచీనాడీవిజ్ఞానం వ్యాఖ్యాస్యామః।
ఇతి హ స్మాహు రాత్రేయాదయో మహర్షయః॥

తా॥ భగందర ప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము గ్రంథి, అర్బుదము, శ్లీపదము, అపచి, నాడీవ్రణము వీనిలక్షణభేదములను తెలియఁజేయు గ్రంథ్యర్బుద శ్లీపదాపచీనాడీవిజ్ఞానమను నీయధ్యాయమును వివరించెదము.

### గ్రంథిలక్షణము.

శ్లో॥ కఫః ప్రధానాః కుర్వంతి మేదోమాంసాస్రగామలాః।
వృత్తోన్నతం యం శ్వయథుం స గ్రంథిర్గ్రథనా త్స్మృతః॥ ౧.

తా॥ మేదస్సు, మాంసము, రక్తము వీనినాశ్రయించినవిగను కఫాధిక్యముతోఁగూడినవిగనుఁనుండు దోషములు గుండ్రముగ పొడవుగనుండువాపును కలుగ జేయును. ఇది యుంటగనుండుటవలన గ్రంథియని చెప్పఁబడును.

### గ్రంథిభేదములు.

శ్లో॥ దోషాస్రమాంసమేదోస్థిసిరావ్రణభవా నవ। ౧½.

తా॥ పైగ్రంథులు వాతజము, పిత్తజము, శ్లేష్మజము, రక్తజము, మాంసజము, మేదోజము, అస్థిజము, సిరాజము, వ్రణజము అని ౯ విధములుగనుండును.

### వాతజగ్రంథిలక్షణము.

శ్లో॥ తే తత్ర వాతా దాయామతోదభేదాన్వితోసితః॥ ౨.
స్థానా త్స్థానాంతరగతి రకస్మా ద్ధానివృద్ధిమాన్।
మృదు ర్బస్తి రివానద్ధో విభిన్నోచ్ఛం స్రవత్యసృక్॥ ౩.

తా॥ వాతమువలన జనించిన గ్రంథి నిడివిగ పోట్లు, భేదించునటుల నొప్పి కలితోఁగూడినదిగ, నల్లగ, ఒకచోటునుండి మఱియొకచోటికి పోవునదిగ, అకస్మాత్తుగ నొకప్పుడు క్షయించునదిగ మఱియొకప్పుడు వృద్ధిజెందునదిగ నుండును. ఇది పగిలినయెడల నందుండి రక్తము లేటగ స్రవించును.

## పిత్తజగ్రంథిలక్షణము.

శ్లో॥ పిత్తా త్సదాహః పీతాభో రక్తో వా పచ్యతే ద్రుతమ్ ।
భిన్నోఽ స్రముష్ణం స్రవతి

తా॥ పిత్తమువలన జనించినగ్రంథి, మంటతోఁగూడి పసుపువర్ణముగగాని, యెఱుపువర్ణముగ గాని యుండును. త్వరలో పాకమునుజెందును. ఇదిపగిలిన రక్తముష్ణముగ స్రవించును.

## కఫజగ్రంథిలక్షణము.

శ్లో॥ శ్లేష్మణా నీరుజో ఘనః ॥ 4.
శీత స్సవర్ణః కండూమా న్పక్వః పూయం స్రవేద్ఘనమ్ ।

తా॥ శ్లేష్మమువలన జనించిన గ్రంథి నొప్పిలేనిదిగ, శీతముగ, తెల్లగ, దురదతోఁగూడినదిగ నుండును. ఇది పక్వమైనయెడల చీముగట్టిగ స్రవించును.

## రక్తజగ్రంథిలక్షణము.

శ్లో॥ దోషై ర్దుష్టేఽసృజి గ్రంథిర్భవే న్మూర్ఛత్సు జంతుషు ॥ 5.
సిరామాంసం చ సంశ్రిత్య సస్వాపః పిత్తలక్షణః । 5½.

తా॥ వాతాదిదోషములచే దుష్టమునొందిన రక్తము గ్రంథిని జనింపజేయును. ఆగ్రంథిలో క్రిములు వృద్ధిజెందుటవలన సిరామాంసములయందు స్పర్శజ్ఞానరహితమైన వాపుజనించును. దీనియందు పిత్తజగ్రంథికి చెప్పిన లక్షణములుండును.

## మాంసజగ్రంథిలక్షణము.

శ్లో॥ మాంస లైర్దూషితం మాంసమాహారై ర్గ్రంథిమావహేత్ ॥ 6.
స్నిగ్ధం మహాంతం కఠినం సిరానద్ధం కఫాకృతిమ్ । 6½.

తా॥ మాంసవృద్ధికరములైన ఆహారములను భుజించుటవలన మాంసము దుష్టమై స్నిగ్ధముగను పెద్దదిగను కఠినముగను సిరలతో వ్యాపించినదిగను కఫాకారముగలదిగను నుండు గ్రంథికలుగును.

## మేదోగ్రంథిలక్షణము.

శ్లో॥ ప్రవృద్ధం మేదురై ర్మేదోనీతం మాంసేఽథవా త్వచి ॥ 7.
వాయునా కురుతే గ్రంథిం భృశం స్నిగ్ధం మృదుం చలమ్ ।
శ్లేష్మతుల్యాకృతిం దేహక్షయవృద్ధిక్షయోదయమ్ ॥ 8.
సవిభిన్నో ఘనం మేదస్తామ్రాసితసితం స్రవేత్ । 8½.

తా॥ మేదోవృద్ధికరయాహారములను భుజించుటవలన వృద్ధినొందినదియు వాతముచే, మాంసమునందు గాని చర్మమునందు గాని కొనిపోబడినదైన మేదస్సు గ్రంథిని కలుగజేయును. ఇది మిగులస్నిగ్ధముగ మృదువుగ చలించునదిగ శ్లేష్మముతో తుల్యాకారముగలదిగ నుండును. దేహముక్షయించిన క్షయమును, వృద్ధినొందిన వృద్ధియును నొందును. దీనిని మేదోగ్రంథియని చెప్పుదురు. ఇది పగిలినచో అందుండి గట్టిగ యెఱ్ఱగ లేక తెల్లగ నల్లగనుండు మేదస్సు స్రవించును.

## అస్థిగ్రంథిలక్షణము.

శ్లో॥ అస్థిభంగాభిఘాతాభ్యా మున్నతావనతం తు యత్ ॥ 9.
సోఽస్థిగ్రంథిః

తా॥ అస్థులు విరుగుటవలనగాని అస్థులయందభిఘాతముకలుగుటవలన గాని అస్థులు పొడవుగ లేక పల్లముగనగును. ఇది అస్థిగ్రంథియనబడును.

## సిరాగ్రంథిలక్షణము.

శ్లో॥ పదాతే స్తు సహసాంభోఽవగాహనాత్ ।
వ్యాయామా ద్వా ప్రతాంతస్య సిరాజాలం సశోణితమ్ ॥ 10.
వాయు స్సంపీడ్య సంకోచ్య వక్రీకృత్య విశోష్య చ ।
నిస్ఫురం నీరుజం గ్రంథిం కురుతే స సిరాహ్వయః ॥ 11.

తా॥ బహుదూరమార్గమునడచి తక్షణమే చన్నీళ్లయందు మునుగుటవలనగాని శ్రమకరమైన పనులనుచేయుటచేబడలికను చెందుటవలనగాని ప్రకోపించిన వాతము రక్తముతోఁగూడిన సిరలకు నొప్పిని కలుగజేయుటయేగాక వానిని చిన్నవిగను వంకరగను శుష్కించినవిగను జేసి నొప్పి చలనము లేని గ్రంథులను కలుగజేయును. ఇది సిరాగ్రంథియనఁబడును.

## వ్రణగ్రంథిలక్షణము.

శ్లో॥ అరూఢే రూఢమాత్రే వా వ్రణే సర్వరసాశినః ।

సాద్రే వా బంధరహితే గాత్రేఽశ్మాభిహతేఽథ వా ॥ 12.
వాతో స్రమస్రుతం దుష్టం సంశోష్య గ్రథితం వ్రణమ్ ।
కుర్యాత్సదాహః కండూమాన్ వ్రణగ్రంథి రయం స్మృతః ॥

తా॥ వ్రణము మానకనుండునపుడు గాని మానినతోడనేగాని మధురామ్లాది రసములను భుజించినను, వ్రణము వచ్చినచోట కట్టుకట్టకుండినను లేక శరీరమునందు రాతిచే గాయము తగిలినను, వాతము ప్రకోపించి దుష్టరక్తమును వెడలింపజేయక శుష్కింపజేసి గ్రంథిని కలుగజేయును. ఇది సర్వాంగతాపము దురద వీనితోఁగూడి యుండును. దీనిని వ్రణగ్రంథియని మహర్షులు చెప్పెదరు.

## సాధ్యాసాధ్య గ్రంథిలక్షణము.

శ్లో॥ సాధ్యాదోషాస్రమేదోజా నతు స్థూలఖరా శ్చలాః । 13½.
మర్మకంఠోదరస్థా శ్చ

తా॥ వాతాదిదోషములచే జనించిన గ్రంథులు రక్తజ మేదోజగ్రంథులు సుఖసాధ్యంబులు లావుగను కఠినముగను చంచలముగను మర్మస్థానము కంఠము ఉదరము వీనిలో జనించినవిగనుండు గ్రంథు లసాధ్యంబులు.

## అర్బుదరోగభేదములు.

శ్లో॥ మహత్తు గ్రంథితోఽర్బుదమ్ ॥ 14.
తల్లక్షణం తు మేదోఽంతైః షోఢాదోషాదిభి స్తు తత్ ।
ప్రాయో మేదః కఫాఢ్యత్వాత్ స్థిరత్వాచ్చ న పచ్యతే ॥ 15.

తా॥ గ్రంథికన్న పెద్దదిగనుండునది యర్బుదమనఁబడును. ఇది వాతజము, పిత్తజము, శ్లేష్మజము, రక్తజము, మాంసజము, మేదోజము అని(6)విధములు. మేదః కఫములధికముగను కఠినముగనుండుటవలన పాకమును జెందకుండును.

## శోణితార్బుదలక్షణము.

శ్లో॥ శిరాస్థం శోణితం దోష స్సంకోచ్యాంతః ప్రపీడ్య చ ।
పాచయేత తదానద్ధం సాస్రావం మాంసపిండితమ్ ॥ 16.
మాంసాంకురై శ్చితం యాతి వృద్ధిం చాశు స్రవే త్తతః ।
అజస్రం దుష్టరుధిరం భూరి తచ్ఛోణితార్బుదమ్ ॥ 17.

తా॥ వాతాదులలో నేదైననొకదోషము సిరలలోనుండురక్తమును క్షయింప జేసి పాకమును జేయును. పక్వముగనుండు నారక్తము మాంసపిండమువలె ఉంటగట్టి

మాంసాంతరములతో వ్యాప్తము నొంది శీఘ్రముగ వృద్ధినొందును. దానినుండి యెల్లపుడు దుష్టరక్తము అధికముగ స్రవించును. ఇది శోణితార్బుదమని చెప్పఁబడును.

సాధ్యాసాధ్యార్బుదరోగములు.

శ్లో॥ తేష్వసృజ్మాంసజే వర్జ్యే చత్వార్యన్యాని సాధయేత్ । 17½.

తా॥ అర్బుదరోగము (6) లో రక్తజము మాంసజము అను రెండర్బుదరోగములు అసాధ్యంబులగుటవలన వానిని చికిత్సయందు వర్జింపవలయును. తక్కిన నాల్గు అర్బుదరోగములు చికిత్సార్హంబులు.

శ్లీపదరోగలక్షణము.

శ్లో॥ ప్రస్థితా వంక్షణోర్వాదిమధఃకాయం కఫోల్బణాః ॥ 18.
దోషా మాంసాస్రగాః పాదౌ కాలేనాశ్రిత్య కుర్వతే ।
శనైశ్శనైర్ఘనం శోఫం శ్లీపదం తత్ప్రచక్షతే ॥ 19.

తా॥ గజ్జలు తొడలు మొదలగు క్రిందిశరీరము నాశ్రయించియుండు వాతాది దోషములు కఫాధిక్యముతోఁగూడి మాంసరక్తములను జేరి కాలక్రమముచే పాదముల నాశ్రయించి మెల్లగ పెద్దవాపును కలుగజేయును. దీనిని శ్లీపదరోగమని పెద్దలు వచింపుచున్నారు.

వాతజశ్లీపదలక్షణము.

శ్లో॥ పరిపోటయుతం కృష్ణమనిమిత్తరుజం ఖరమ్ ॥రూక్షం చ వాతాత్

తా॥ వాతమువలన జనించిన శ్లీపదరోగము చర్మపు పగుళ్లతోఁగూడి నల్లగ, రూక్షగనుండును. దీనియందు కారణము లేకనే నొప్పికలుగును.

పిత్తజశ్లీపదలక్షణము.

శ్లో॥ పిత్తాత్తు పీతం దాహజ్వరాన్వితమ్ ॥ 20.

తా॥ పిత్తమువలన జనించిన శ్లీపదము పసుపువర్ణము సర్వాంగతాపము జ్వరము వీనితోఁగూడియుండును.

కఫజశ్లీపదలక్షణము.

శ్లో॥ కఫా ద్గురుస్నిగ్ధమరుక్చితం మాంసాంకురైర్బృహత్ । 20½.

తా॥ కఫమువలన జనించిన శ్లీపదరోగము పెద్దదిగను స్నిగ్ధముగను నొప్పిలేనిదిగను మాంసాంకురములతోఁగూడినదిగనుండును.

## అసాధ్యశ్లీపదలక్షణము.

శ్లో॥ తత్త్యజే ద్వత్సరాతీతం సుమహత్సుపరిస్రుతి ॥ 21.

తా॥ (1) సంవత్సరమునకు పైబడిన శ్లీపదరోగమును, పెద్దదిగ లేక నధిక స్రావముతోఁగూడినదిగనుండు శ్లీపదరోగమును చికిత్సయందువర్జింపవలయును.

## శ్లీపదభేదములు.

శ్లో॥ పాణినా స్వోష్ఠకర్ణేషు వదంత్యేకే తు పాదవత్ ।
శ్లీపదం జాయతే తచ్చ దేశేఽనూపేభృశం భృశమ్ ॥ 22.

తా॥ శ్లీపదరోగము కాళ్లయందు జనించునటులనే చేతులు ముక్కు పెదవులు చెవులు వీనియందు సయితము జనించునని కొందరు వచింపుచున్నారు. ఈరోగము అనూపదేశములందు విశేషముగ జనించును.

## గండమాలాపచీలక్షణము.

శ్లో॥ మేదస్థాః కంఠమన్యాక్షకక్షావంక్షణగామలాః ।
సవర్ణాన్ కఠినాన్ స్నిగ్ధాన్ వార్తాకామలకాకృతీన్ ॥ 23.
అవగాఢాన్ బహూన్ గండాం శ్చిరపాకాంశ్చ కుర్వతే ।
పచ్యంతేఽల్పరుజ స్త్వన్యే స్రవం త్యన్యేఽతికండురాః ॥ 24.
నశ్యంత్యన్యే భవంత్యన్యే దీర్ఘకాలానుబంధినః ।
గండమాలాపచీ చేయం దూర్వేవ క్షయవృద్ధిభాక్ ॥ 25.

తా॥ మేదస్సు కంఠము పెడతల పెద్దనరము చంకలు గెజ్జలు వీని నాశ్రయించి యుండు వాతాదిదోషములు దుష్టంబులై తమతమ వర్ణములతో తుల్యముగను కఠినముగను స్నిగ్ధముగను వంకాయ ఉసిరికకాయ వీనితో సమానాకారము గలవిగనుండు ననేకగడ్డలను కలుగజేయును. ఇది బహుకాలము మీఁద పాకమును జెందును. మఱియు వానిలోకొన్ని గడ్డలు కొంచెమునొప్పితోఁగూడి పాకమును జెందును. అందులో కొన్ని స్రావముతోఁగూడియు మఱికొన్ని విశేషదురదతోఁగూడియు నుండును. కొన్ని శీఘ్రముగ నశించును. కొన్ని చిరకాలమును వర్తింపుచుండును. ఇది గండమాలయనియు అపచి యనియు చెప్పఁబడును. ఇది గరికెవలె వృద్ధిక్షయములను జెందుచుండును.

## అసాధ్యగండమాల.

శ్లో॥ తాం త్యజేత్సజ్వరచ్ఛర్దిపార్శ్వరుక్కాసపీనసామ్ ।

తా॥ జ్వరము వాంతి పార్శ్వశూల శ్వాసము పీనసము వీనితోఁగూడియుండు గండమాల యసాధ్యంబగుటవలన దానిని చికిత్సయందు వర్జింపవలయును.

## నాడీగతిలక్షణము.

శ్లో॥ అథేదా త్వక్వశోఫస్య వ్రణే చాపథ్యసేవినః ॥ 26.
అనుప్రవిశ్య మాంసాదీ న్దూరం పూయోఽభిధావతి ।
గతి స్సా దూరగమనా న్నాడీనాడీవసంస్రుతేః ॥ 27.
నాడ్యేకా ఋజురన్యేషాం సైవానేకగతి ర్గతిః । 27½.

తా॥ పక్వముగనుండు వాపు పగలకుండుటవలనను వ్రణము కలిగియుండు నపుడపథ్యములను చేయుటవలనను వ్రణమునందలిచీము మాంసాదులలో ప్రవేశించి బహుదూరము పోవును, అటుల పోవుటవలన గతియనియు నాడివలె బహుస్రావముతోఁగూడియుండుటవలన నాడియనియు చెప్పఁబడును. ఇది ఒకటేమార్గముగను వంకరగను పోవుచుండిన నాడియనియు, అనేకమార్గములుగ పోవుచుండిన గతియనియు కొన్నితంత్రకారులు చెప్పియున్నారు.

## పంచవిధనాడీవ్రణములు.

శ్లో॥ సాదోషైః పృథగేకస్థై శ్శల్యహేతుశ్చ పంచమీ ॥ 28.

తా॥ పైచెప్పిన నాడీవ్రణము వాతజము, పిత్తజము, శ్లేష్మజము, సన్నిపాతజము, శల్యజము అని (5) విధములు.

## వాతజనాడీలక్షణము.

శ్లో॥ వాతా త్సరుక్సూక్ష్మముఖీ వివర్ణా ఫేనిలోద్వమా ।
స్రవత్యభ్యధికం రాత్రౌ

తా॥ వాతమువలన జనించిన నాడీవ్రణము నొప్పితోఁగూడినదిగను స్వల్పద్వారము గలదిగను వికారవర్ణము కలదిగను నురుగుతోడరక్తాదులను స్రవింప చేయునదిగనుండును. దీనియందు రాత్రులలో విశేషముగ స్రావముకలఁగును.

## పిత్తజనాడీలక్షణము.

శ్లో॥ పిత్తా త్తృడ్జ్వరదాహకృత్ ॥ 29.
పీతోష్ణపూతిపూయాస్రుద్దివా చాతినిషించతి । 29½.

తా॥ పిత్తమువలన జనించిన నాడి దప్పి జ్వరము సర్వాంగతాపము వీనిని కలుగజేయునదిగను పసుపువర్ణము ఉష్ణము దుర్గంధము వీనితోఁగూడినచీమును స్రవింపఁజేయునదిగనుండును. పగటియందు విశేషస్రావముతోఁగూడియుండును.

కఫజనాడీలక్షణము.

శ్లో॥ ఘనపిచ్ఛిలసంస్రావా కండూలా కఠినా కఫాత్ ॥ 30.
నిశి చాభ్యధికక్లేదా

తా॥ కఫమువలన జనించిన నాడీవ్రణము గట్టిగను జిగటగనుండు స్రావముతోఁగూడినదిగను దురదగలదిగను కఠినముగనుండును. రాత్రులయం దధికస్రావముతోఁగూడియుండును.

సన్నిపాతజనాడీలక్షణము.

శ్లో॥ సర్వైస్సర్వాకృతిం త్యజేత్ । 30½.

తా॥ సన్నిపాతమువలన జనించిన నాడీవ్రణమునకు వాతజాదినాడీవ్రణములకు చెప్పియుండు లక్షణము లన్నియుఁ గలిగి యుండును.

శల్యజనాడీలక్షణము.

శ్లో॥ అంతస్స్థితం శల్యమనాహృతం తు కరోతి నాడీం వహతే చ సాస్య ।
ఫేనానువిద్ధం తను మల్పముష్ణం సాస్రం చ పూయం సరుజం
చ నిత్యమ్ ॥ 31.

తా॥ శరీరములోపల ప్రవేశించియుండు శల్యమును బైటికితీయకుండిన నది నాడీవ్రణమును కలుగజేయును. ఇది శల్యజనాడియనఁబడు. దీనియందు నురుగుతోఁగూడినదిగను, తేటగను, కొంచెముగను, వేడిగను, రక్తముతోఁగూడినదిగను దుర్గంధయుక్తముగనుండుచీము నొప్పితో నెల్లపుడు స్రవింపుచుండును.

ఏకోనత్రింశాధ్యాయము - ముగిసెను.

---

శ్రీ ర స్తు.

# త్రింశాధ్యాయము.

---

గ్రంథ్యర్బుదశ్లీపదాపచీనాడీవిజ్ఞానీయాధ్యాయ నిరూపణా నంతరము తత్ప్రతిషేధాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## గ్రంథ్యర్బుదశ్లీపదాపచీనాడీప్రతిషేధాధ్యాయప్రారంభము.

సూ॥ అథాతో గ్రంథ్యర్బుదశ్లీపదాపచీనాడీప్రతిషేధం వ్యాఖ్యాస్యామః ॥
ఇతి హ స్మాహ భగవా నాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ గ్రంథ్యర్బుద శ్లీపదాపచీనాడీవిజ్ఞానీయాధ్యాయ నిరూపణానంతరము వానిచికిత్సలను తెలియపఱచునట్టి గ్రంథ్యర్బుద శ్లీపదాపచీనాడీప్రతిషేధ మను నీయధ్యాయమును వివరించెదము.

### గ్రంథిచికిత్స.

శ్లో॥ గ్రంథిష్వామేషు కర్తవ్యా యథాస్వం శోఫవత్క్రియా ।

తా॥ గ్రంథు లపక్వములుగ నుండునపుడు ఆయాదోషానుగుణముగ శోఫరోగములకు జెప్పఁబడుచుండు చికిత్సలను చేయవలయును.

### గ్రంథిరోగమునకు స్నేహలేపనములు.

శ్లో॥ బృహతీచిత్రకవ్యాఘ్రీకణాసిద్ధేన సర్పిషా ॥ 1.
స్నేహయే చ్ఛుద్ధికామం చ తీక్ష్ణైః శుద్ధస్య లేపనమ్ । $1\frac{1}{2}$.

తా॥ గ్రంథిరోగము గలవానికి ములక, చిత్రమూలము, వాకుడు, పిప్పళ్లు వీనితో పక్వము చేయఁబడిన ఘృతముచే స్నేహకర్మను పిదప వమనవిరేచనకర్మలను ఒనర్చి శుద్ధము నొందిన శరీరముగలవానికి తీక్ష్ణద్రవ్యములచే లేపనము చేయవలయును.

### గ్రంథులకు స్వేదకర్మ.

శ్లో॥ సంస్వేద్య బహుశో గ్రంథిం విమృద్నీయా త్పునః పునః ॥ 2.

తా॥ గ్రంథులకు పలుమారు స్వేదకర్మను చక్కఁగ చేయించి చేతిబొటనవేలు మొదలగువానిచే చక్కఁగ పిసక వలయును.

## వాతజాదిగ్రంథిచికిత్స.

శ్లో॥ ఏష వాతే విశేషేణ క్రమః పిత్తాస్రజే పునః ।
జలౌకసో హిమం సర్వం కఫజే వాతికో విధిః ॥ 3.

తా॥ పైచెప్పినచికిత్సలను వాతజగ్రంథియందు విశేషముగ చేయవలయును. పిత్తరక్తజగ్రంథులయందు జలగలచే రక్తమోక్షణము చేయించి చల్లగనుండునట్లు మొదలగువానిని వేయవలయును. శ్లేష్మజగ్రంథికి వాతజగ్రంథి చికిత్సలను చేయవలయును.

## వాతజాదిగ్రంథులకు దాహకర్మ.

శ్లో॥ తథాప్యపక్వం ఛిత్త్వైనం స్థితే రక్తేఽగ్నినా దహేత్ ।
సాధ్వశేషం సశేషో హి పునరాప్యాయతే ధ్రువమ్ ॥ 4.

తా॥ పైచెప్పిన ప్రకారము చికిత్సలను జేసియు గ్రంథిపక్వము కాకుండినచో దానిని శస్త్రముచే చక్కఁగఛేదించి రక్తము స్రవించడము నిలిచినపిదప దానిని నిశ్శేషముగ చక్కఁగకాల్చవలయును. ఆగ్రంథి కొంచెము శేషించియుండిన నది మరల వృద్ధి నొందును.

## మాంసవ్రణగ్రంథిచికిత్స.

శ్లో॥ మాంసవ్రణోద్భవౌ గ్రంథీ పాటయేదేవమేవ చ । 4½.

తా॥ పైచెప్పిన ప్రకారము మాంసగ్రంథిని వ్రణగ్రంథిని ఛేదించి చికిత్స చేయవలయును.

## మేదోభవగ్రంథిచికిత్స.

శ్లో॥ కార్యం మేదోభవేఽప్యేతత్తప్తైః ఫాలాదిభిశ్చ తమ్ ॥ 5.
ప్రమృద్యాత్తిలదిగ్ధేన ఛన్నం ద్విగుణవాససా ।
శస్త్రేణ పాటయిత్వా వా దహేన్మేదసి సూద్ధృతే ॥ 6.

తా॥ మేదస్సువలన జనించిన గ్రంథికి నయితము పైచికిత్సలనే చేయవలయును. మఱియు నాగ్రంథికి నువ్వులకల్కము పూయఁబడిన వస్త్రమునుజుట్టి యాగ్రంథిని నిప్పులో కాల్చఁబడిన కుండ పెంకులు మొదలగు వానిచే దహింపవలయును. లేక శస్త్రముచే ఛేదించి లోననుండు మేదస్సును నిశ్శేషముగ బైటికి తీసివేసి నిప్పుచే కాల్చవలయును.

### సిరాగ్రంథిచికిత్స.

శ్లో॥ సిరాగ్రంథౌ నవే పేయం తైలం సాహచరం తథా ।
ఉపనాహోఽనిలహరై ర్వస్తికర్మ సిరావ్యధః ॥ 7.

తా॥ సిరాగ్రంథి క్రొత్తగనుండునపుడు సాహచర (అనఁగాగోరింట) తైలమును పానము చేయించవలయును. మఱియు వాతహరద్రవ్యములచే నుపనాహస్వేదము వస్తికర్మ సిరావేధ వీనిని చేయించవలయును.

### అర్బుదచికిత్స.

శ్లో॥ అర్బుదే గ్రంథివత్కుర్యా ద్యథా స్వం సుతరాం హితమ్ ।

తా॥ అర్బుదరోగము కలవానికి గ్రంథిరోగమునకు చెప్పియుండునటుల చికిత్సలను చక్కఁగ చేయవలయును.

### శ్లీపదరోగచికిత్స.

శ్లో॥ శ్లీపదేఽనిలజే విధ్యే త్స్నిగ్ధ స్విన్నోపనాహితే ॥ 8.
సిరా ముపరి గుల్ఫస్య ద్వ్యంగులే పాయయేచ్చ తమ్ ।
మాంసమేరండజం తైలం గోమూత్రేణ సమన్వితమ్ ॥ 9.
జీర్ణే జీర్ణాన్నమశ్నీయా చ్ఛుంఠీశృతపయోఽన్వితమ్ ।
త్రైవృతం వా పిబేదేవ మశాంతావగినా దహేత్ ॥ 10.
గుల్ఫస్యాధ స్సిరామోక్షః

తా॥ వాతమువలన జనించిన శ్లీపదరోగమునకు స్నేహస్వేదకర్మలను చేయించి పిదప నుపనాహస్వేదమునొసర్చి చీలమండకు రెండంగుళములకు పైసిరను వేధించి ఆముదములో గోమూత్రమును కలిపి యారోగికి (1) మాసమువఱకు పానము చేయించవలయును. అదిజీర్ణమైన పిదప పాతసంబాధియ్యాపు అన్నమును సొంటిచేర్చి కాచఁబడిన యావుపాలతోడ భుజింపఁజేయవలయును. లేక త్రివృత్తైలమును పానము చేయించవలయును. ఇటుల చేసియు శ్లీపదరోగము శమింపక యుండిన నిప్పుచే కాల్చి చీలమండకు క్రిందనుండు సిరను వేధించవలయును.

### పిత్తజశ్లీపదచికిత్స.

శ్లో॥ పైత్తే సర్వం చ పిత్తజిత్ । 10½.

తా॥ పిత్తమువలన జనించిన శ్లీపదరోగమునకు పిత్తహరచికిత్సలన్నిటిని చేయవలయును.

## కఫశ్లీపదచికిత్స.

శ్లో॥ సిరాముంగుష్ఠకే విధ్వా కఫజే శ్లీపదే ద్యవాన్ ॥ 11.
సక్షౌద్రాణి కషాయాణి వర్ధమానా స్తథాభయాః ।
లింపే త్సర్షపవార్తాకీమూలాభ్యాం ధాన్యయాథవా ॥ 12.

తా॥ కఫమువలన బుట్టిన శ్లీపదరోగమునకు కాలిబొటనవ్రేలియందలి సిరను వేధించి యవాన్నమును భుజింపఁజేయవలయును. మఱియు వగరుగనుండు ద్రవ్యములను తేనెతోడ భుజింపఁజేయవలయును. వర్ధమాన కరక్కాయను భుజింపవలయును. ఆవాల చెట్లవేళ్లను గాని ములకవేళ్లనుగాని లేకటిదూలగోవిల వేళ్లను గాని సొంటిని గాని నూరి లేపనము చేయవలయును.

## అపచీరోగచికిత్స.

శ్లో॥ ఊర్ధ్వాధశ్శోధనం పేయ మపచ్యాం సాధితం ఘృతమ్ ।
దంతీద్రవంతీత్రివృతాజాలినీ * దేవదాళిభిః ॥ 13.
శీలయే త్కఫమేదోఘ్నం ధూమగండూషనావనమ్ ।
సిరయా వహరే ద్రక్తం పిబే న్మూత్రేణ తార్క్ష్యజమ్ ॥ 14.

తా॥ అపచీరోగమునందు దంతి యెలుకచెవియాకు తెగడ చేదుబీర దేవదారు దంగి వీనినిచేర్చి కాచఁబడిన ఘృతముచే వమనవిరేచనములను చేయించి కఫమేదో హారములైన ధూమపానమును గండూషమును నస్యమును చేయించవలయును. సిరను వేధించి రక్తమోక్షణమును చేయించవలయును. రసాంజనమును గోమూత్రములో కలిపి పానము చేయించవలయును.

## అపక్వగ్రంథిచికిత్స.

శ్లో॥ గ్రంథీ నపక్వా నాలింపే న్నాకులీపటునాగరైః ।
స్విన్నాం లవణపోటల్యా కఠినా ననుమర్దయేత్ ॥ 15.

తా॥ పక్వముకాకుండు గ్రంథులకు సర్పాక్షి సైంధవలవణము సొంటి వీనిని నూరి లేపనము చేయవలయును. కఠినముగ నుండు గ్రంథులను సైంధవలవణమును వస్త్ర ఖండములో మూటగట్టి దానిచే స్వేదకర్మము చేయించి చేతిబొటనవ్రేలు మొదలగు వానిచే పిసకవలయును.

---

* దేవదారుభిః.

## గ్రంథులకు శమ్యాదిలేపనము.

శ్లో॥ శమీమూలకశిగ్రూణాం బీజైః సయవసర్షపైః ।
లేపః పిష్టోఽమ్లతక్రేణ గ్రంథిగండవిలాపనః ॥ 16.

తా॥ జమ్మిగింజలు, ముల్లంగివిత్తులు, మునగవిత్తులు, యవలు, ఆవాలు, వీనిని సమభాగములుగ గ్రహించి పుల్లని ఆవుమజ్జిగతో నూరి లేపనము చేసిన గ్రంథులు గడ్డలు శమించును.

## పాకోన్ముఖగ్రంథిచికిత్స.

శ్లో॥ పాకోన్ముఖాన్ స్రుతాస్రస్య పిత్తశ్లేష్మహరైర్జయేత్ ।
అపక్వానేవ చోద్ధృత్య క్షారాగ్నిభ్యాముపాచరేత్ ॥ 17.

తా॥ పాకమును పొందుచుండు గ్రంథులయందు రక్తమోక్షణము చేయించి పిత్తశ్లేష్మహర ద్రవ్యములచే చికిత్సచేయవలయును. పక్వము కాకుండు గ్రంథులను పక్కగ ఛేదించి క్షారాగ్నికర్మలచే చికిత్సించవలయును.

## గండమాలలకు కాకాదన్యాదితైలము.

శ్లో॥ కాకాదనీలాంగలికానహికోత్తుండికీఫలైః ।
జీమూతబీజకర్కోటీవిశాలాకృతవేధనైః ॥ 18.
పాఠాన్వితైః పలార్ధాంశైర్విషకర్షయుతైః పచేత్ ।
ప్రస్థం కరంజతైలస్య నిర్గుండీస్వరసాఢకే ॥ 19.
అనేన మాలాగండానాం చిరజాపూయవాహినీ ।
సిధ్యత్యసాధ్యకల్పాపి పానాభ్యంజననావనైః * ॥ 20.

తా॥ వల్లపుష్పి, చన్నచర్లగడ్డ, బండిగురిగింజలు, నేపాళపువిత్తులు, ములుదోస, దావరదంగివిత్తులు, పెద్దపాపర, చేదబీర, చిరుబొద్దియివి దినుసుకు (½) పలము

* శ్లో॥ తుండాని నింబపత్రాణి క్లిన్నా భల్లాతకైస్సహ ।
శరావసంపుటే దగ్ధ్వా సార్ధం సిద్ధార్థకైస్సహ ॥
ఏతచ్ఛాగాంబునా పిష్టం గండమాలాప్రలేపనమ్ ।

తా॥ వేపాకును నూరి అందులో తెల్లావాలు, ఉడికించినజీడిగింజలు వీనిని సమభాగములుగచేర్చి శరావసంపుటను లోనునిచి చక్కగకాల్చి గొఱ్ఱెమూత్రములో కలిపి గండమాలలకు లేపనము చేయవలయునని గ్రంథాంతరమునయం దధికపాఠము గన్పట్టుచున్నది.

వీనినొకటిగ చేర్చి కల్కముచేసి కాఁచుగమాని (1) ప్రస్థములో కలిపి అంగలో వావిలియాకురసము (1) ఆడకముబోసి తైలపాకవిధముగా కాచి పానాభ్యంజన నస్యములయందు ప్రయోగించిన చిరకాలముగజనించి యుండునదియు చీముదు స్రవించుచున్నదియు అపాధ్యముగనుండునదియునగు గండమాలలు నిశ్శంకయము గా నివర్తించును.

అపచీరోగమునకు లాంగల్యాది తైలము.

శ్లో॥ తైలం లాంగలికీకందకల్కపాదే చతుర్గుణే ।
నిర్గుండిస్వరసే పక్వం నస్యాద్యైరపచీప్రణుత్ ॥ 21.

తా॥ దుంపబచ్చలిగడ్డ కల్కము (1) భాగము వావిలియాకురసము (4) భాగములు నువ్వులనూనె (1) భాగము యిటులనొకటిగ చేర్చి తైలపాకవిధిగ పక్వముచేసి నస్యాదులయందు ప్రయోగించిన అపచీరోగము హరించును.

గండమాలకు చందనాది తైలము.

శ్లో॥ భద్రశ్రీదారుమరిచద్విహరిద్రాత్రివృద్ఘనైః ।
మనశ్శిలాలనలదవిశాలాకరవీరకైః ॥ 22.
గోమూత్రపిష్టైః పలికైః ర్విషస్యార్ధపలేన చ ।
బ్రాహ్మీరసార్కజక్షీరగోశకృద్రస సంయుతమ్ ॥ 23.
ప్రస్థం సర్షపతైలస్య సిద్ధమాశు వ్యపోహతి ।
పానాద్యైశ్శీలితం కుష్ఠం దుష్టనాడీవ్రణాపచీః ॥ 24.

తా॥ చందనము, దేవదారు, మిరియాలు, పసుపు, మ్రానిపసుపు, తెగడ, తుంగముస్తలు, మణిశిల, హరిదళము, వట్టివేరు, పెద్దపాపర, గన్నేరు వీనిని దినుసు కొక పలముచొప్పున గ్రహించి గోమూత్రముతో నూరి ఆవాలనూనె (1) ప్రస్థములో కలిపి మండూకబ్రహ్మిరసము, జిల్లేడుపాలు, ఆవుపేడరసము వీనిని చేర్చి తైలపాక విధిగ పక్వముచేసి పాననస్య అభ్యంగములయం దుపయోగించిన కుష్ఠువు దుష్టనాడీ వ్రణములు అపచిహరించును.

అపచీరోగమునకు వచాది తైలము.

శ్లో॥ వచాహరీతకీలాక్షాకటురోహిణిచందనైః ।
తైలం ప్రసాధితం పీతం సమూలామపచీం జయేత్ ॥ 25.

తా॥ వస, కరక్కాయలు, లక్క, కటుకరోహిణి, చందనము వీనిని సమ భాగములుగ గ్రహించి కల్కముచేసి నువ్వులనూనెలో కలిపి తైలపాకవిధిగ పక్వము చేసి పానముచేయించిన అపచీరోగము నిశ్శేషముగ హరించును.

### అపచీరోగమునకు శరపుంఖామూలలేపము.

శ్లో॥ శరపుంఖోద్భవం మూలం పిష్టం తండులవారిణా ।
నస్యాల్లేపాచ్చ దుష్టారురపచీవిషజంతుజిత్ ॥ 26.

తా॥ ములువెంపలి వేళ్ళను బియ్యపుకడుగుతో నూరి నస్యలేపనములయందుప యోగించిన దుష్టవ్రణము అపచి విషోపద్రవములు హరించును.

### అపచీరోగమునకు పీలుపర్ణ్యాదిలేపము.

శ్లో॥ మూలై రుత్తమ * కారుణ్యాః పీలుపర్ణ్యా స్సహాచరాత్ ।
సరోధ్రాభయయష్ట్యాహ్వశతాహ్వాద్వీపిదారుభిః ॥ 27.
తైలం క్షీరసమం సిద్ధం నస్యేఽభ్యంగే చ పూజితమ్ ।

తా॥ దుష్టపువేళ్ళు, చాగవేళ్ళు, లేక తియ్యదొండవేళ్ళు, ములుగోరింటవేళ్ళు లొద్దుగు, వట్టివేరు, యష్టిమధుకము, సదాప, చిత్రమూలము, దేవదారు వీనిని సమ భాగములుగ గ్రహించి నూరి నువ్వులనూనెలో కలిపి నూనెకు సమమావుపాలుపోసి తైలపాకవిధిగ పక్వము చేసి నస్యాభ్యంగములయం దుపయోగించిన హితము కలుగును.

### గండమాలాపచీహరలేపము.

శ్లో॥ గోవ్యజాశ్వఖురాదగ్ధాః కటుతైలేన లేపనమ్ ॥ 28.
ఐంగుదేన తు కృష్ణాహి ర్వాయసో వా స్వయం మృతః। 28½.

తా॥ ఆవు, మేక, గొఱ్ఱె, గుఱ్ఱము వీనిగిట్టలను కాల్చి ఆవనూనెలో కలిపి గండమాలాపచీరోగములకు లేపనము చేసినను, లేక స్వయముగ మృతిబొందిన కృష్ణ సర్పముగాని కాకినిగాని నిప్పులోకాల్చి గారెవిత్తులనూనెలో కలిపి లేపనము చేసినను, హితము కలుగును.

### అపచీగండమాలలకు అగ్నికర్మ.

శ్లో॥ ఇత్యశాంతౌ గదస్యాన్యపార్ష్ణ్వజంఘాసమాశ్రితమ్ ॥ 29.
వస్తే రూర్ధ్వ మధస్తాద్వా మేదో హృత్వాఽగ్నినా దహేత్ ।

---

* కన్యాయాః.

తా॥ ఇటుల చికిత్సచేసియు గండమాలాపచీలు శమింపకయుండినచో ఆరోగము కలిగియుండు పార్శ్వమునకంటె వేరుపార్శ్వమున పిక్కలలోనుండు మేదస్సును గాని పొత్తికడుపుకు పైభాగమునందులేక క్రిందిభాగమునందుండు మేదస్సును గాని బైటికి దీసి యాస్థలమును నిప్పుచే కాల్చవలయును.

గ్రంథిరోగమున శస్త్రచికిత్స.

శ్లో॥ స్థితస్యోర్ధ్వం పదం భిత్వా తన్మానేన చ పార్ష్ణితః ॥ 30.

తత ఊర్ధ్వం హరేద్గ్రంథీనిత్యాహ భగవా న్నిమిః । 30½.

తా॥ నిలువఁబడియుండు మనుజునియొక్క పాదములను పైభాగమునందు ఛేదించి దానికి సమముగ గుదికాళ్లయందు ఛేదించి గ్రంథులను వెలిపుచ్చవలయునని నిమి చెప్పియున్నాఁడు

గ్రంథిరోగమున సుశ్రుతమతశస్త్రచికిత్స.

శ్లో॥ పార్ష్ణిం ప్రతిద్వాదశచాంగులాని ముక్త్వేంద్రవస్తిం చ గ
దాన్యపార్శ్వే । విదార్యమత్స్యాండనిభాని మధ్యాజ్జాలాని
కర్షే దితి సుశ్రుతోక్తిః ॥ 31.

తా॥ ఏపార్శ్వమున రోగము కలిగియున్నదో తదితరపార్శ్వమున గుదికాళ్లకు పైయింద్రవస్తియను మర్మమును వదలి (12) అంగులముల ప్రమాణము ఛేదించి దాని మధ్యనుండి మత్స్యాండసమముగనుండు జాలములను బైటికితీయవలయును. ఇటుల సుశ్రుతాచార్యుఁడు చెప్పియున్నాఁడు.

గ్రంథిరోగమున మతాంతరశస్త్రచికిత్స.

శ్లో॥ ఆగుల్ఫకర్ణాత్సుమితస్య జంతో స్తస్యాష్టభాగం ఖుడకాద్విభజ్య।
ఘోణార్జవేధ స్సురరాజవస్తే ర్భిత్వా క్షుమాత్రం త్వపరే వదంతి॥

తా॥ చెవులు మొదలుకొని చీలమండలకు కొలిచి (8) భాగములుగవిభజించి ముక్కుకు సమముగ దవుడలో యింద్రవస్తియను మర్మమునకు కింద తాడికాయంత ప్రమాణము ఛేదించి పైజాలములను యీడ్చవలయునని యితరాచార్యులు వచింపుచున్నారు.

వాతజనాడీచికిత్స.

శ్లో॥ ఉపనాహ్య నిలాన్నాడీం పాటితాం సాధులేపయేత్ ।

ప్రత్యక్పుష్పీఫలయుతై స్తైలైః పిష్టై స్ససైంధవైః ॥ ౩౩.

తా॥ దుష్టవాతమువలన జనించిన నాడీవ్రణమును (అనఁగా లోని కేగువ్రణమును) ఛేదించి ఉత్తరేణువిత్తులను సైంధవలవణమును నువ్వులమానెతో నూరి లేపనము చేయవలయును.

## పిత్తజనాడీచికిత్స.

శ్లో॥ పైత్తిం తు తిలమంజిష్ఠానాగదంతీ * శిలాహ్వయైః । ౩౩½.

తా॥ పిత్తమువలన జనించిన నాడీవ్రణమును ఛేదించి నువ్వులు, మంజిష్ఠ, నాగదంతి, శిలాజతు వీనిని నూరి లేపనముచేయవలయును.

## కఫజనాడీచికిత్స.

శ్లో॥ శ్లైష్మికం తిలసౌరాష్ట్రీనికుంభారిష్టసైంధవైః ॥ ౩4.

తా॥ శ్లేష్మమువలన జనించిన నాడీవ్రణమును ఛేదించి యందు నువ్వులు, కుందురుష్కము, 'లేక తువరిమన్ను నల్లతెగడ, వేము, సైంధవలవణము వీనిని నూరి లేపనము చేయవలయును.

## శల్యజనాడీచికిత్స.

శ్లో॥ శల్యజాం తిలమధ్వాజ్యై ర్లేపయే చ్ఛిన్నశోధితామ్ । ౩4½

తా॥ శల్యమువలన జనించిన నాడీవ్రణమును శస్త్రముచే ఛేదించి చక్కఁగకడి నువ్వులు, తేనె, ఆవునెయ్యి వీనినొకటిగచేర్చి లేపనము చేయవలయును.

## శస్త్రకర్మానర్హనాడీచికిత్స.

శ్లో॥ అశస్త్రకృత్యా మేషిణ్యాభిత్వాంతే సమ్యగేషితామ్ ॥ ౩5

క్షారపీతేన సూత్రేణ బహుశో దారయే ద్గతిమ్ । ౩5½

తా॥ శస్త్రముచే ఛేదించతగని నాడీయందు ఏషిణియను యంత్రముచే యాతిని చూచి క్షారములో తడపఁబడిన సూత్రమును లోపలప్రవేశింపఁజేసి దా[illegible] చీల్చవలయును.

## నాడీవ్రణమునందు వర్తి.

శ్లో॥ వ్రణేషు దుష్టసూక్ష్మాస్యగంభీరాదిషు సాధనమ్ ॥ ౩

యావర్త్యో యానితైలాని తన్నాడీష్వపి శస్యతే ।

---

* నిశాద్వయైః.

తా॥ దుష్టములుగ సూక్ష్మద్వారముగలదిగ గంభీరముగనుండు వ్రణములకు చికిత్సగా చెప్పఁబడియుండు వర్తులుతైలములు వీనిని నాడీవ్రణములయందు నుపయోగించవలయును.

## నాడీవ్రణహరలేపము.

శ్లో॥ పిష్టం చంచుఫలం లేపాన్నాడీవ్రణహరం పరమ్ ॥ 37.

తా॥ ఆముదపువిత్తులను చక్కఁగనూరి లేపనము చేసిన నాడీవ్రణము హరించును.

## నాడీవ్రణహరవర్తి.

శ్లో॥ ఘోంటాఫలత్వగ్లవణం సలాక్షం బూకస్య పత్రం వసితాప
యశ్చ। స్నుగర్కదుగ్ధాన్వితపవకల్కో వర్తీకృతో హంత్య
చిరేణ నాడీమ్ ॥ 38.

తా॥ పోకవండు, లవంగపట్ట, సైంధవలవణము, లక్క, ఆముదపాకు వీనినొక టిగచేర్చి చక్కఁగనూరి అందు, చనుబాలు, జముడుపాలు, జిల్లేడుపాలు, చేర్చి చక్కఁగ కల్కము చేసి దానిచే వర్తిజేసి నాడీవ్రణములోపల ప్రవేశింపజేసిన శీఘ్రముగ నాడీవ్రణము హరించును.

## నాడీవ్రణహరకల్కాదులు.

శ్లో॥ సాముద్రసౌవర్చలసింధుజన్మసుపక్వఘోంటాఫలవేశ్మధూమాః।
ఆమ్రాతగాయత్రిజపల్లవాశ్చ కటంకటేర్యావథ చేతకీ చ ॥
కల్కే ఽభ్యంగే చూర్ణే వర్త్యాం చైతేషు సేవ్యమానేషు।
ఆగతి రివ నశ్యతి గతిశ్చపలా చపలేషు భూతి రివ ॥ 40.

తా॥ సాముద్రలవణము, సౌవర్చలవణము, సైంధవలవణము, చక్కఁగపండిన పోకపండ్లు, కరుధూమము, అంబాళపుచిగుళ్లు, చండ్రచిగుళ్లు, మ్రానిపసుపు, పసుపు, కరక్కాయలు వీనిని కల్కమునందును అభ్యంగమునందును చూర్ణమునందును వర్తియందును చేర్చి పలుమారు నుపయోగించుచుండిన "చపలస్వభావముగలవారికి సంపత్తు శీఘ్రముగనశించునట్లుగ" నాడీవ్రణమతిశీఘ్రముగ నశించును.

త్రింశాధ్యాయము – ముగిసెను.

---

శ్రీ రస్తు.

# ఏకత్రింశాధ్యాయము.

గ్రంథ్యర్బుద శ్లీపదాపచీ నాడీప్రతిషేధాధ్యాయ నిరూప ణానంతరము క్షుద్రరోగవిజ్ఞానీయాధ్యాయము చెప్పఁ బడుచున్నయది.

## క్షుద్రరోగవిజ్ఞానీయాధ్యాయ ప్రారంభము.

సూ॥ అథాఽతః క్షుద్రరోగవిజ్ఞానం వ్యాఖ్యాస్యామః ।
ఇతి హ స్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ గ్రంథ్యర్బుద శ్లీపదాపచీ నాడీప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము క్షుద్రరోగముల లక్షణభేదములను తెలియఁజేయునట్టి క్షుద్రరోగవిజ్ఞానమను నీయధ్యాయమును వివరించెదము.

### అజగల్లికారోగలక్షణము.

శ్లో॥ స్నిగ్ధా సవర్ణా గ్రథితా నీరుజా ముద్గసమ్మితా ।
పిటకా కఫవాతాభ్యాం బాలానా మజగల్లికా ॥ 1.

తా॥ బాలురకు దుష్టకఫవాతములవలన స్నిగ్ధముగను శరీరముతో సమానవర్ణముగలదిగను నొప్పిలేనిదిగను పెసరగింజలంత ప్రమాణము గలదిగనుండు పిటకలు జనించును. ఇదిఅజగల్లికయని చెప్పఁబడును.

### యవప్రఖ్యాలక్షణము. 35½.

శ్లో॥ యవప్రఖ్యా యవప్రఖ్యా తాభ్యాం మాంసాశ్రితా ఘనా ।

తా॥ దుష్టకఫవాతములవలన యవగింజతో తుల్యమైనయాకారముగలదిగను కఠినముగనుండు పిటకలు మాంసము నాశ్రయించి జనించును. ఇది యవప్రఖ్యయని చెప్పఁబడును.

### కచ్ఛపీలక్షణము.

శ్లో॥ అవక్త్రా శ్చాలజీవృత్తా స్తోకపూయా ఘనోన్నతాః ॥ 2.
గ్రంథయః పంచ వా షడ్వా కచ్ఛకచ్ఛపోన్నతా । 2½.

తా॥ వంకరలేనివిగను అలజివలె గుండ్రముగను కొంచెము చీముతోఁగూడి నవిగను కఠినముగను పాడవుగనుండు (5), (6) గ్రంథులు జనించును. ఇది కచ్ఛపి యని చెప్పఁబడును. వీపునందు తాబేలువలె పొడవుగనుండును.

పనసికాలక్షణము.

శ్లో॥ కర్ణస్యోర్ధ్వం సమంతాద్వా పిటకాః కఠినోగ్రరుక్ ॥ 3.
శాలూకాభా పనసికా

తా॥ చెవికిపైభాగమున గాని నలుప్రక్కలయందుగాని కఠినముగను అధిక నొప్పితోఁగూడినదిగను తామరదుంపవలె నుండు పిటక జనించును. ఇది పనసిక యని చెప్పఁబడును.

పాషాణగర్ధభలక్షణము.

శ్లో॥ శోఫ స్త్వల్పరుజస్థిరః ।
హానుసంధిసముద్భూత స్తాభ్యాం పాషాణగర్ధభః ॥ 4.

తా॥ దుష్టకఫవాతములవలన చెక్కిళ్లసంధులయందు కొంచెము నొప్పితోఁగూడి కఠినముగనుండు వాపుజనించును. ఇది పాషాణగర్ధభమని చెప్పఁబడును.

ముఖదూషికాలక్షణము.

శ్లో॥ శాల్మలీకంటకాకారాః పిటకా స్సరుజోఘనాః ।
మేదోగర్భా ముఖే యూనాం తాభ్యాం చ ముఖదూషికాః ॥

తా॥ వయస్సుగలమనుజులయొక్క ముఖమున దుష్టకఫవాతములవలన బూరుగ ముండ్లవంటి యాకారము గలవిగను నొప్పితోఁగూడినవిగను కఠినముగను మేదస్సు గలవిగనుండు పిటకలు జనించును. ఇది ముఖదూషికయనఁబడును.

పద్మకంటకలక్షణము.

శ్లో॥ తే పద్మకంటకాజ్ఞేయా యైః పద్మమివ కంటకైః ।
చీయతే నీరుజై శ్శ్వేతై శ్శరీరం కఫవాతజైః ॥ 6.

తా॥ దుష్టకఫవాతముల వలన తెల్లగను నొప్పిలేనివిగనుండు పిటకలు జనించి తామరతూడును ముండ్లుకప్పుకొనియుండునటుల శరీరమంతయు కప్పుకొనును. ఇది పద్మకంటకమని చెప్పఁబడును.

వివృతాలక్షణము.

శ్లో॥ పిత్తేన పిటకా వృత్తా పక్వోదుంబరసన్నిభా ।

మహాదాహజ్వరకరీ వివృతా వివృతాననా ॥ 7.

తా॥ దుష్టపిత్తముచే శరీరమున గుండ్రముగనుపండిన మేడిపండువలెనుండు నదిగను సర్వాంగములయందు తాపజ్వరములను కలుగజేయునదిగను ముఖము తెఱవఁబడినదిగనుండు పిటకజనించును. దీనికి వివృతాయని పేరుకలదు.

మసూరికాపిటకాలక్షణము.

శ్లో॥ గాత్రేష్వంతశ్చ వక్త్రస్య దాహజ్వరరుజాన్వితాః ।
మసూరమాత్రా స్తద్వర్ణా స్తత్సంజ్ఞాః పిటకాఘనాః ॥ 8.

తా॥ పిత్తప్రకోపమువలన సర్వాంగతాపము జ్వరము నొప్పి వీనితోఁగూడి నదిగను చిఱుసెనగలంతప్రమాణము గలదిగను గట్టిగనుండు పిటకలు సర్వశరీరమునందును నోటిలోపలను జనించును. దీనికి మసూరికయని పేరు.

విస్ఫోటాలక్షణము.

శ్లో॥ తతః కష్టతరా స్ఫోటా విస్ఫోటాఖ్యా మహారుజాః ।

తా॥ పిత్తప్రకోపమువలన నధికోపద్రవములతోఁగూడి యుండు పిటకలు జనించును. ఇది పైమసూరికాపిటకలకంటె మిక్కిలి దారుణముగ నుండును. దీనికి విస్ఫోటమని పేరు.

విద్ధాలక్షణము.

శ్లో॥ యాపద్మకర్ణికాకారా పిటకా పిటకాన్వితా ॥ 9.
సా విద్ధా వాతపిత్తాభ్యాం ।

తా॥ వాతపితపిత్తప్రకోపమువలన తామరదుద్దువంటి యాకారముగల పిటక జనించి దానికి నలుప్రక్కల చిన్నదిగనుండు యనేకపిటకలుజనించును. ఇది విద్ధయని చెప్పఁబడును.

గర్దభీలక్షణము.

శ్లో॥ తాభ్యామేవ చ గర్దభీ । 9½.
మండలా విపులోత్సన్నా సరాగపిటకా చితా ॥ 10.

తా॥ వాతపిత్తములవలన గుండ్రముగను విశాలముగను మధ్యలోమిట్టగను యెఱ్ఱగనుండు పిటకలతోఁగూడినదిగనుండుపిటక జనించును. ఇది గర్దభియని చెప్పఁబడును.

### కక్ష్యాలక్షణము.

శ్లో॥ కక్ష్యేతికక్షాసన్నేషు ప్రాయోదేశేషు సానిలాత్ । 10½.

తా॥ వాతమువలన చంకలకు సమీపమునందు పైగద్ధియను పిటక జనించును. ఇది కక్ష యనిచెప్పఁబడును.

శ్లో॥ పిత్తాద్భవంతి పిటకా స్సూక్ష్మా లాజోపమా ఘనాః ॥ 11.

తా॥ పిత్తముచే చంకలకు సమీపప్రదేశమున పరిపేలాలవంటి యాకారము గలవిగను చిన్నవిగను గట్టిగనుండుపిటకలు జనించును. దీనిని సయితము కక్ష యనియే చెప్పెదరు.

### గంధనామరాజికాలక్షణము.

శ్లో॥ తాదృశీ మహతీ త్వేకా గంధనామేతి కీర్తితా । 11½.
ఘర్మస్వేదపరీతేఽంగే పిటకా స్సరుజో ఘనాః ॥ 12.
రాజికా వర్ణసంస్థానప్రమాణా రాజికాహ్వయాః । 12½.

తా॥ పిత్తముచే పరిపేలాలవలె పెద్దదిగనుండు నొకపిటకజనించును. దీనికి గంధనామయని పేరుకలదు. మఱియు చెమటతోఁగూడియుండు శరీరమునందు నొప్పితోఁగూడినదిగను గట్టిగను నల్లావాలవంటివర్ణము ఆకారము ప్రమాణము గలదిగనుండు పిటకలు జనించును. వీనికి రాజికాయని పేరు.

### జాలగర్దభరోగలక్షణము.

శ్లో॥ దోషైః పిత్తోల్బణై ర్మందై ర్విసర్పతి విసర్పవత్ ॥ 13.
శోఫోఽపాక స్తనుస్తామ్రో జ్వరకృజ్జాలగర్దభః । 13½.

తా॥ పిత్తమధికముగ వాతశ్లేష్మములు స్వల్పముగనుండు త్రిదోషములచే వాపుజనించి విసర్పకుష్ఠునువలె శరీరమంతయు వ్యాపించుచు పాకమును జెందక యెఱుపువర్ణముతోఁగూడినదై జ్వరమును కలుగఁజేయుచుండును. ఇది జాలగర్దభ మనఁబడును.

### అగ్నిరోహిణీలక్షణము.

శ్లో॥ మలైః పిత్తోల్బణై స్ఫోటా జ్వరిణో మాంసదారణాః ॥ 14.
కక్షా భాగేషు జాయంతే యేఽగ్న్యాభా స్సాగ్నిరోహిణీ ।
పంచాహా త్సప్తరాత్రా ద్వా పక్షాద్వా హంతి జీవితమ్ ॥ 15.

తా॥ పిత్తాధిక్యముతోఁగూడియుండు వాతాదిత్రిదోషములచే మనుజునికి విశేషజ్వరముకలిగి నిప్పుతోతుల్యముగను మాంసమును చీల్చునవిగనుండు పెద్దపిటకలు చంకలయందు జనించును. ఇది అగ్నిరోహిణియని చెప్పఁబడును. (5) లేక (7) లేక (15) దినములలోపల మనుజునిజంపును.

ఇరివేల్లికాలక్షణము.

శ్లో॥ త్రిలింగా పిటకావృత్తా జత్రూర్ధ్వమిరివేల్లికా । 15½.

తా॥ సన్నిపాతమువలన త్రిదోషలక్షణములు గలదిగను గుండ్రముగనుండు పిటక మెడకొంకులకు పైభాగమునందు జనించును. దీనికి యిరివేల్లికయనిపేరు.

విదారీలక్షణము.

శ్లో॥ విదారీ కందకఠినా విదారీకక్షవంక్షణే ॥ 16.

తా॥ దుష్టమైన త్రిదోషములచే చంకలయందును గజ్జలయందును నేలగుమ్మడు గడ్డవలె కఠినముగనుండు పిటక జనించును. యిది విదారియనిచెప్పఁబడును.

శర్కరార్బుదలక్షణము.

శ్లో॥ మేదోనిలకఫై ర్గ్రంధి స్నాయుమాంససిరాశ్రయైః । 16½.
భిన్నోవసాజ్యమధ్వాభం స్రవేత్తత్రోల్బణోఽనిలః ॥ 17.
మాంసం విశోష్య గ్రథితాం శర్కరాముపపాదయేత్ । 17½.
దుర్గంధం రుధిరం క్లిన్నం నానావర్ణం తతో మలాః ॥ 18.
తాం స్రావయంతి నిచితాం విద్యాత్తచ్ఛర్కరార్బుదమ్ ।

తా॥ నరములు మాంసములు సిరలు వీనినాశ్రయించి దుష్టంబులైయుండు మేదోవాతశ్లేష్మములచే గ్రంథిజనించును. ఇది కొంచెకాలమునకుపై బగిలి కొవ్వు నెయ్యి తేనె వీనితోతుల్యముగనుండు రక్తమును స్రవింపజేయును. మఱియు దీనియందు వాతమువృద్ధిజెంది మాంసమెండి శర్కర ఉంటగజనించును పిదప దుర్గంధయుక్తముగను నానావిధవర్ణములుగనుండురక్తము స్రవించును. దీనిని శర్కరార్బుదమని తెలిసికొనవలయును.

వల్మీకలక్షణము.

శ్లో॥ పాణిపాదతలే సంధౌ జత్రూర్ధ్వం వోపచీయతే ॥ 19.
వల్మీకవచ్ఛనై ర్గ్రంథి స్తద్వద్బహ్వణుభిర్ముఖైః । 19½.
రుగ్దాహకండూక్లేదాఢ్యో వల్మీకో ఽసౌ సమస్తజః ॥ 20.

తా॥ అరచేతులయందుగాని అరికాళ్లయందుగాని సంధులయందుగాని మెడ కొంకులపైగాని గ్రంథిజనించి పుట్టవలె సూక్ష్మముగనుండు ననేకద్వారములతోఁ గూడి మెల్లగవృద్ధిఁజెందుచుండును. దీనియందు విశేషనొప్పి మంట క్లేదము దురద అధికముగ కలిగియుండును. ఇది సన్నిపాతమువలన జనించును. దీనిని వల్మీక మనియెదరు.

## కదరలక్షణము.

శ్లో॥ శర్కరోన్మథితే పాదే క్షతే వా కంటకాదిభిః ।
గ్రంథిః కీలవదుత్పన్నో జాయతే కదరం తు తత్ ॥ 21.

తా॥ అరికాళ్లయందు గులకరాయిచే నభిఘాతము కలిగినను లేక ముండ్లు మొదలగునవి పొడిచికొనినను శల్యమువలె కొంచెముబ్బియుండు గ్రంథిజనించును. దీనికి కదరమని పేరు.

## రుద్ధగుదలక్షణము.

శ్లో॥ వేగసంధారణా ద్వాయు రపానోఽపానసంశ్రయమ్ ।
అణూకరోతి బాహ్యాంతర్మార్గమస్య తత శ్శకృత్ ॥ 22.
కృచ్ఛ్రా న్నిర్గచ్ఛతి వ్యాధి రయం రుద్ధగుదో మతః । 22½.

తా॥ స్వయముగ ప్రవర్తింపుమండు మలమునడ్డగించుటవలన అపానవాతము ప్రకోపించి బాహ్యాభ్యంతరములయందు గుదమార్గమును సూక్ష్మముగజేయును. దాని వలన మనుజునికి మిక్కిలి కష్టముతో మలమువెడలును. ఇది రుద్ధగుదరోగమని చెప్పఁబడును.

## ఉపనఖరోగ లక్షణము.

శ్లో॥ కుర్యా త్పిత్తానిలం పాకం నఖమాంసే సరుగ్జ్వరమ్ ॥ 23.
చిప్యమక్షతరోగం చ విద్యాదుపనఖం చ తమ్ । 23½

తా॥ పిత్తవాతములుదుష్టంబులై నఖమునకు క్రిందిభాగమునందుండు మాంసమునందు (పాకమును అనగా వ్రణమును) కలుగజేయును. దీనియందు జ్వరము నొప్పి కలుగును. ఇది చిప్యరోగమనియు, అక్షతరోగమనియు, ఉపనఖమనియు చెప్పఁబడును.

## కునఖలక్షణము.

శ్లో॥ కృష్ణోఽభిఘాతా ద్రూక్షశ్చ ఖరశ్చ కునఖో నఖః ॥ 24.

తా॥ రాళ్లు మొదలగువానిచే గాయమతగులుటవలన గోళ్లు నల్లగను రూక్షగను వికారముగనగును. దీనిని కునఖరోగమనియెదరు.

అలసలక్షణము.

శ్లో॥ దుష్టకర్దమసంస్పర్శా త్కండూక్లేదాన్వితాంతరాః ।
అంగుల్యోఽలసమిత్యాహుః

తా॥ చెడ్డబురదను తాకుటవలన వేళ్లసందులయందు దురద క్లేదము కలుగును. దీనిని అలసరోగమని చెప్పెదరు.

తిలకాలకలక్షణము.

శ్లో॥ తిలాభాం స్తిలకాలకాన్॥ 25.
కృష్ణా నవేదనాం స్త్వక్థాన్

తా॥ శరీరమున నల్లగను నొప్పిలేనిదిగను నువ్వులవంటి యాకారముగలదియుండు పిటకలు చర్మము నాశ్రయించి జనించును. దీనిని తిలకాలకమని వైద్యశ్రేష్ఠులు వచించెదరు.

మాషలక్షణము.

శ్లో॥ మాషాం స్తానేవ చోన్నతాన్ । 25½.

తా॥ పైచెప్పిన తిలకాలకమనునది పొడవుగనుండినచో దానిని మాషమనియెదరు.

చర్మకీల లక్షణము.

శ్లో॥ మాషేభ్య స్తూన్నతతరాం శ్చర్మకీలాన్ సితాసితాన్॥ 26.

తా॥ పైమాషములకన్న మిక్కిలియున్నతముగను తెలుపు నలుపు వర్ణములతోఁ గూడినదిగనుండు పిటకజనించును. ఇది చర్మకీలమనఁబడును.

జతుమణిలక్షణము.

శ్లో॥ తథావిధో జతుమణి స్సహజో లోహితస్తు సః ।

తా॥ చర్మకీలమువంటి యాకారముగలదిగను శరీరముతోఁబుట్టినదిగ నెఱ్ఱఁగనుండు పిటక జతుమణియనఁబడును.

లాంఛనలక్షణము.

శ్లో॥ కృష్ణం సితం వా సహజం మండలం లాంఛనం సమమ్॥ 27.

తా॥ మండలాకారముగ తెల్లగగాని నల్లగగానియుండు మచ్చ శరీరముతోడ బుట్టును. దీనిని లాంఛనమనియెదరు.

## వ్యంగనీలికాలక్షణము.

శ్లో॥ శోకక్రోధాదికుపితా ద్వాతపిత్తా న్ముఖే తను ।
శ్యామలం మండలం వ్యంగం వక్త్రా దన్యత్ర నీలికా॥ 28.

తా॥ దుఃఖము కోపము మొదలగువానిచే వాతపిత్తముప్రకోపించి ముఖమునందు చిన్నదిగ నల్లగనుండు మండలము జనించును. దీనిని వ్యంగమనియెదరు. ఇది ముఖముతప్ప యితరశరీరమువజనించిన నీలికయనిచెప్పఁబడును.

## వాతాదివ్యంగలక్షణము.

శ్లో॥ పరుషం పరుషస్పర్శం వ్యంగం శ్యావం చ మారుతాత్ ।
పిత్తా త్తామ్రాంతమానీలం శ్వేతాంతం కండుమత్కఫాత్॥ 29.
రక్తా ద్రక్తాంతమాతామ్రం శోషం చిమచిమాయతే । 29½

తా॥ వాతమువలన జనించినవ్యంగము పరుషముగను కఠినస్పర్శము నలుపువర్ణముగలదిగనుండును. పిత్తమువలన జనించినవ్యంగము అంచులయెంరెఱ్ఱగ మధ్యనల్లగనుండును. కఫమువలన జనించినవ్యంగము తెల్లగనుండు అంచుగలదిగను దురదతో గూడినదిగనుండును. రక్తమువలన జనించినవ్యంగము అంచులయందు రక్తమువంటి వర్ణముగలదిగను మధ్యలోకొంచెమెఱ్ఱగను శోషతోఁగూడినదిగనుండును.

## ప్రసుప్తిరోగలక్షణము.

శ్లో॥ వాయునోదీరితః శ్లేష్మా త్వచం ప్రాప్య విశుష్యతి । 30.
తత స్త్వగ్జాయతే పాండుః క్రమేణ చ విచేతనా ।
అల్పకండూరవిక్లేదా సా ప్రసుప్తిః ప్రసుప్తితః ॥ 31.

తా॥ వాతముచే బైటికిత్రోయఁబడిన శ్లేష్మము చర్మమును జెంది చక్కఁగ నెండిపోవును పిదప నాచర్మము తెల్లగనై కాలక్రమముచే స్పర్శజ్ఞానములేనిదై స్వల్పదురదతోఁగూడి క్లేదరహితముగనుండును. ఇది ప్రసుప్తియనఁబడును.

## ఉత్కోఠ లక్షణము.

శ్లో॥ అసమ్యగ్వమనోదీర్ణ పిత్తశ్లేష్మాన్ననిగ్రహైః ।
మండలా న్యతికండూని రాగవంతి బహూని చ॥ 32

ఉత్కోఠ స్సోఽనుబద్ధస్తు కోఠ ఇత్యభిధీయతే । 32½.

తా॥ చక్కఁగవమనము కాకుండుటవలన ప్రకోపించిన పిత్తశ్లేష్మములచేతను యుక్తకాలములో నాహారమును భుజించకుండుటవలనను మిక్కుటమగు దురద యెఱుపు వర్ణము వీనితోఁగూడియుండు ననేకమండలములు జనించును. ఇది ఉత్కోఠమనఁబడును. చిరకాలమనువర్తింపుచుండిన నదియే కోఠమనిచెప్పఁబడును.

## క్షుద్రరోగసంఖ్య.

శ్లో॥ ప్రోక్తా షట్త్రింశదిత్యేతే క్షుద్రరోగా విభాగశః ॥ 33.

తా॥ ఇటుల (36) క్షుద్రరోగములు విభాగముతో జెప్పఁబడినవి.

ఏకత్రింశాధ్యాయము - ముగిసెను.

శ్రీ ర స్తు.

# ద్వాత్రింశాధ్యాయము.

---

క్షుద్రరోగవిజ్ఞానీయాధ్యాయ నిరూపణానంతరము క్షుద్ర రోగ ప్రతిషేధాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## క్షుద్రరోగప్రతిషేధాధ్యాయప్రారంభము.

సూ॥ అథాతః క్షుద్రరోగప్రతిషేధం వ్యాఖ్యాస్యామః ।
ఇతి హ స్మాహు రాత్రేయాదయో మహర్షయః॥

తా॥ క్షుద్రరోగవిజ్ఞానీయాధ్యాయ నిరూపణానంతరము క్షుద్రరోగచికిత్సలను దెలియఁబడుచునట్టి క్షుద్రరోగప్రతిషేధమను నీయధ్యాయమును వివరించెదను.

### అజగల్లికా చికిత్స.

శ్లో॥ విస్రావయే జ్జలౌకోభి రపక్వామజగల్లికామ్ ।

తా॥ అజగల్లికారోగము పక్వముకాకపూర్వమే జలగలచే రక్తమోక్షణము చేయించవలయును.

### యవప్రఖ్యాచికిత్స.

శ్లో॥ స్వేదయిత్వా యవప్రఖ్యాం విలయాయ ప్రలేపయేత్॥ 1.
దారుకుష్ఠమనోహ్వాలైః

తా॥ యవప్రఖ్యయనురోగము పక్వమొందుటకు పూర్వమే స్వేదకర్మము చేయించి దేవదారు, చెంగల్వకోష్టు, మణిశిల, హారిదళము వీనిని నూరి లేపనము చేయించవలయును.

### పాషాణగర్దభాదిచికిత్స.

శ్లో॥ ఇత్యాపాషాణగర్దభాత్ ।

విధిం స్తాం శ్చాచరేత్పక్వా న్వ్రణవ త్వాజగల్లికాః॥ 2.

తా॥ పై చెప్పినప్రకారము గ్రంథి, కచ్ఛపము, పాషాణగర్దభము, కాలూకము, అజగల్లికా, అనురోగములకు చికిత్స చేయవలయును. పైరోగములు పక్వములై యుండినచో వానికి వ్రణచికిత్సను చేయవలయును.

### ముఖదూషిక చికిత్స.

శ్లో॥ రోధ్రకుస్తుంబరువచాప్రలేపో ముఖదూషికే।
వటపల్లవయుక్తా వా నారికేళోత్థశుక్తయః॥ 3.
అశాంతౌ వమనం నస్యం లలాటే చ సిరావ్యధః। 3½.

తా॥ ముఖదూషికరోగమునకు లొద్దుగు, ధనియాలు, వస, వీనినిగాని, మఱ్ఱి చిగుళ్లు టెంకాయచిప్పలు వీనినిగాని నూరి లేపనముచేయవలయును. ఇటుల చికిత్స చేసియు ముఖదూషికారోగము నివర్తికాకయుండిన వమననస్యములను చేసి పిదప నుదురునందు సిరావేధనమును చేయించవలయును.

### పద్మకంటకచికిత్స.

శ్లో॥ నింబాంబువాంతో నింబాంబుసాధితం పద్మకంటకే॥ 4.
పిబేత్క్షౌద్రాన్వితం సర్పి ర్నింబారగ్వధలేపనమ్। 4½.

తా॥ పద్మకంటకమనురోగమున వేఁపకషాయములో వమనముచేయించి వేఁప కషాయముతో పక్వము చేయఁబడినఘృతమును తేనెతోడ పానము చేయించుటయే గాక వేఁపాకు రేల వీనిని నూరి లేపనము చేయించవలయును.

### వివృతాదిచికిత్స.

శ్లో॥ వివృతాదీం స్తు జాలాంతాంశ్చికిత్సే దిరివేల్లికామ్॥ 5.
పిత్తవీసర్పవత్తద్వ త్ప్రత్యాఖ్యాయా గ్నిరోహిణీమ్। 5½.

తా॥ వివృతరోగము మొదలు జాలరోగమువఱకు నుండు రోగములను, యిరివేల్లికయను రోగమును పిత్తవిసర్పమునకు జెప్పియుండునటుల చికిత్సించవలయును. అగ్నిరోహిణియను రోగమసాధ్యంబగుటవలన దానిని చికిత్సయందు వర్జించవలయును.

### జాలగర్దభచికిత్స.

శ్లో॥ విలంఘనం రక్తవిమోక్షణం చ విరూక్షణం కాయవిశోధనం చ।
ధాత్రీప్రయోగాణ్ శిశిరప్రదేహాణ్ కుర్యా త్సదా జాలకగర్దభస్య॥ 6.

తా॥ జాలకగర్దభరోగమున లంఘనము రక్తమోక్షణము రూక్షచికిత్స వమన విరేచనములు ఉసిరికపండు ప్రయోగము శీతలముగనుండుపట్లు వీని. నాయాదోషాను గుణముగ యెల్లప్పుడు చేయుచుండవలయును.

## విదారికాచికిత్స.

శ్లో॥ విదారికాం హృతే రక్తే శ్లేష్మగ్రంథి వదాచరేత్ ।

తా॥ విదారికారోగమున రక్తమోక్షణము చేయించి శ్లేష్మగ్రంథికిఁ జెప్పియుండు చికిత్సలను చేయవలయును.

## శర్కరార్బుదచికిత్స.

శ్లో॥ మేదోర్బుదక్రియాం కుర్యా త్సుతరాం శర్కరార్బుదే॥ 7.

తా॥ శర్కరార్బుదరోగమున మేదోర్బుదమునకు జెప్పియుండు చికిత్సలను చక్కఁగ చేయవలయును.

## అసాధ్యవల్మీకము.

శ్లో॥ ప్రవృద్ధం సుబహుచ్ఛిద్రం సశోఫం మర్మణి స్థితమ్ ।
వల్మీకం హస్తపాదే చ వర్జయే

తా॥ మిక్కుటముగ వృద్ధిజెందినదిగ అనేకరంధ్రములతోఁ గూడినదిగ వాఁపుగలదిగ మర్మస్థానమునందును హస్తపాదములయందును జనించినదిగనుండు వల్మీకరోగమును చికిత్సయందు వర్జింపవలయును. ఇది అసాధ్యము.

## సాధ్యవల్మీకచికిత్స.

శ్లో॥ దితరత్పునః॥ 8.
శుద్ధస్యాస్రే హృతే లింపే త్సపట్వారేవతామృతైః ।
శ్యామా కుళుత్థికా మూలదంతీపలలసక్తుభిః ॥ 9.

తా॥ పైజెప్పిన అసాధ్యలక్షణములు లేకుండునదిగ పైజెప్పిన స్థలములకన్న నితరస్థలములలో జనించినదిగనుండు వల్మీకరోగమునందు వమనవిరేచనములను రక్తమోక్షణమును చేయించి సైంధవలవణము, రేల, తిప్పతీఁగె, నల్లసుగంధిపాల, ఉలవవేళ్లు, దంతి, మాంసము, సక్తువులు వీనినొకటిగచేర్చి నూరి లేపనము చేయవలయును.

## నాడీవ్రణచికిత్స.

శ్లో॥ పక్వే తు దుష్టమాంసాని గతీ స్సర్వాశ్చ శోధయేత్ ।
శస్త్రేణ సమ్యగనుచ క్షారేణ జ్వలనేన వా॥ 10.

తా॥ వల్మీకరోగము పక్వమైయుండిన దానియందలి దుష్టమాంసములను అన్ని రంధ్రములను శస్త్రముచే చక్కఁగభేదించి శుద్ధచేసి క్షారముచేతగాని అగ్నిచేతగాని కాల్చవలయును.

### కదరచికిత్స.

శ్లో॥ శస్త్రేణోత్కృత్య నిశ్శేషం స్నేహేన కదరం దహేత్ ।
నిరుద్ధమణివత్కార్యం రుద్ధపాయో శ్చికిత్సితమ్॥ 11.

తా॥ కదరమను రోగమును శస్త్రముచే నిశ్శేషముగఛేదించి నూనెచే కాల్చవలయును. రుద్ధగుదరోగమున రుద్ధమణిరోగమునకు జెప్పియుండు చికిత్సలను చేయవలయును.

### చిప్పచికిత్స.

శ్లో॥ చిప్పం శుద్ధ్యాజితోష్మాణం సాధయే చ్ఛస్త్రకర్మణా ।

తా॥ చిప్పరోగమున వమనవిరేచనములను చేయించి ఉష్ణములేకుండువానికి శస్త్రకర్మచే చికిత్సింపవలయును.

### కునఖచికిత్స.

శ్లో॥ దుష్టం కునఖ మప్యేవం

తా॥ దుష్టమైయుండు కునఖరోగమునందు చిప్పరోగమునకు జెప్పియుండు నటుల చికిత్సజేయవలయును.

### అలసచికిత్స.

శ్లో॥ చరణావలసే పునః॥ 12.

ధాన్యామ్లసిక్తౌ కాసీసపటోలీరోచనాతిలైః ।
సనింబపత్రై రాలింపేత్

తా॥ అలసరోగమున కాళ్లను పులికడుగుచే చక్కగకడిగి కాసీసము, చేదుపొట్ల, గోరోచనము, నువ్వులు, వేపాకు వీనిని చక్కగనూరి కాళ్లకుపూయవలయును.

### తిలకాలకచికిత్స.

శ్లో॥ దహేత్తు తిలకాలకాన్ ॥ 13.

మాషాంశ్చ సూర్యకాంతేన క్షారేణ యదివాఽగ్నినా । 13½.

తా॥ తిలకాలకము మాషము అనురోగములను సూర్యకాంతముచేగాని క్షారముచేగాని నిప్పుచేగాని కాల్చవలయును.

### చర్మకీలజతుమణిచికిత్స.

శ్లో॥ తద్వదుత్కృత్య శస్త్రేణ చర్మకీలజతూమణీ। 14.

తా॥ చర్మకీలము జతుమణిఅనురోగములను శస్త్రముచే చక్కఁగఛేదించి పై చెప్పినప్రకారము సూర్యకాంతాదులచే దహింపవలయును.

## లాంఛనవ్యంగనీలికాచికిత్స.

శ్లో॥ లాంఛనాదిత్రయే కుర్యా ద్యథాసన్నం సిరావ్యధమ్ ।
లేపయేత్క్షీరపిష్టైశ్చ క్షీరివృక్షత్వగంకురైః ॥ 15.

తా॥ లాంఛనము వ్యంగము నీలిక అను (3) రోగములయందు సమీపమునం దుండు సిరను వేధించి క్షీరివృక్షములపట్టలను చిగుళ్లను నూరి లేపనము చేయవలయును.

## వ్యంగహర లేపములు.

శ్లో॥ వ్యంగేషు చార్జునత్వగ్వా మంజిష్ఠా వా సమాక్షికా ।
లేప స్సనవనీతా వా శ్వేతాశ్వఖురజా మషీ ॥ 16.

తా॥ వ్యంగరోగములయందు మద్దిపట్టనుగాని మంజిష్ఠనుగాని నూరి మాక్షికమను తేనెలో కలిపి లేపనము చేయవలయును. లేక తెల్లగుఱ్ఱముయొక్క గిట్టలను కాల్చి యామసిని ఆవువెన్నలో కలిపి లేపనము చేయవలయును.

శ్లో॥ రక్తచందనమంజిష్ఠాకుష్ఠరోధ్రప్రియంగవః ।
వటాంకురామసూరాశ్చ వ్యంగఘ్నా ముఖకాంతిదాః ॥ 17.

తా॥ రక్తచందనము, మంజిష్ఠ, చెంగల్వకోష్టు, లొద్దుగు, ప్రేంకణము, మఱ్ఱిచిగుళ్ళు, చిరుశనగలు వీనిని చక్కఁగనూరి ముఖమునకు లేపనము చేసిన వ్యంగరోగము హరించుటయేగాక మంచికాంతి సహితముకలుగును.

శ్లో॥ ద్వే జీరకే కృష్ణతిలా స్సర్షపాః పయసా సహ ।
పిష్టాః కుర్వంతి వక్త్రేందుమపాస్తవ్యంగలాంఛనమ్ ॥ 18.

తా॥ జీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ, నల్లనువ్వులు, ఆవాలు వీనిని సమభాగములుగ గ్రహించి ఆవుపాలతో నూరి లేపనము చేసిన ముఖమునందలి వ్యంగరోగములు నిశ్శేషముగహరించును.

శ్లో॥ క్షీరపిష్టాఘృతక్షౌద్రయుక్తావా భృష్టనిస్తుషాః । 18½.
మసూరాః క్షీరపిష్టా వా తీక్ష్ణా శ్శాల్మలికంటకాః ॥ 19.

సగుడః కోలమజ్జా వా శశాసృక్షౌద్రకల్కితః । 19½.
సప్తాహం మాతులుంగస్థం కుష్ఠం వా మధునాన్వితమ్ ॥ 20.
పిష్టా వా ఛాగపయసా సక్షౌద్రా మాసలీజటా । 20½.
గోరస్థిముసలీమూలయుక్తం వా సాజ్యమాక్షికమ్ ॥ 21.

తా॥ చిరుసెనగలను వేయించి పొట్టుతీసి ఆవుపాలతోనూరి దానియందావు నెయ్యిని తేనెను చేర్చి గాని, వదునుగనుండు బూరుగముండ్ల నావుపాలతో జక్కఁగ నూరిగాని పుల్లని రేగుగుజ్జును కుందేలురక్తముతోనూరి అందులో తేనెను బెల్లమును చేర్చిగాని, చెంగల్వకోష్టును (7) దినములవఱకు మాదీఫలములోనుంచి పిదవ దానిని చక్కఁగనూరి తేనెలో కలిపి గాని బూరుగవేర్లను మేకపాలతోనూరి యందు తేనె గలిపిగాని ఆవుయెముకలు బూరుగువేర్లు వీనిని నూరి అందు తేనెను ఆవునెయ్యిని కలిపిగాని లేపనముచేసిన వ్యంగరోగము నిశ్శేషముగహరించును.

## సవర్ణకరలేపము.

శ్లో॥ జంబ్వామ్రపల్లవామస్తు హారిద్రే ద్వే నవోగుడః ।
లేపస్సవర్ణకృత్పిష్టం స్వరసేన చ తిందుకమ్ ॥ 22.

తా॥ నేరేడుచిగుళ్లు, మామిడిచిగుళ్ళు, పసుపు, మ్రానిపసుపు, కొత్తబెల్లము, పెరుగుమీఁగడ వీనినొకటిగ చేర్చి చక్కఁగనూరి లేపనము చేసినను, నల్లతుమికి రసమును లేపనము చేసినను ముఖమునకు మంచివర్ణము కలుగును.

## వ్యంగమున కుద్వర్తనయోగము.

శ్లో॥ ఉత్పలపత్రం తగరం ప్రియంగుకాలీయకం బదరమజ్జా ।
ఇదముద్వర్తన మాస్యం కరోతి శతపత్రసంకాశమ్ ॥ 23.

తా॥ నల్లకలువరేకులు, గ్రంథితగరము, ప్రేంకణము, మ్రానిపసుపు రేగుగుజ్జు వీనిని సమముగ గ్రహించి నూరి ముఖమునకు లేపనముచేసిన ముఖమునకు తామరపువ్వు వంటికాంతి కలుగును.

## వ్యంగహరతైలములు.

శ్లో॥ ఏభి రేవౌషధైః పిష్టై ర్ముఖాభ్యంగాయ సాధయేత్ । 23½.
యథా దోషర్తుకాన్ స్నేహాన్ మధుకక్వాథసంయుతైః ॥ 24.

తా॥ పైజెప్పినవల్లికలువ రేకులు మొదలగు నౌషధములను సమముగ గ్రహించి కల్కముచేసి యష్టిమధుకకషాయములో కలిపి యందులో నువ్వులనూనెను చేర్చి ఆయాదోషానుగుణముగ స్నేహములను పక్వముచేసి ముఖమునకభ్యంగము జేసికొనిన ముఖమునకు మంచి కాంతికలుగును

## నీలికావ్యంగహరలేపనము.

శ్లో॥ యవాన్ సర్జరసం లోధ్రముశీరం చందనం మధు ।
ఘృతం గుడం చ గోమూత్రే పచేదాదర్వి లేపనాత్ ॥ 25.
తదభ్యంగా న్నిహంత్యాశు నీలికావ్యంగదూషికాః । 25½.
ముఖం కరోతి పద్మాభం పాదౌ పద్మదళోపమౌ ॥ 26.

తా॥ యవలు, సర్జరసము, లోద్దుగు, వట్టివేరు, చందనము, తేనె, నెయ్యి, బెల్లము వీనినొకటిగచేర్చి చక్కగ నూరి గోమూత్రములో కలిపి గరిటెకంటుకొనుకు పాకము చేసి దానిచే ముఖమున కభ్యంగము చేసికొనిన నీలికా, వ్యంగ, దూషికా, రోగములు నిశ్శేషముగ హరించి ముఖపాదములు తామరపుష్పమువంటి కాంతిగలదిగ నగును.

## నీలికాదులకు కుంకుమాదితైలము.

శ్లో॥ కుంకుమోశీరకాలీయలాక్షాయష్ట్యాహ్వచందనమ్ । 26½.
న్యగ్రోధపాదాం స్తరుణాన్ పద్మకం పద్మకేసరమ్ ॥ 27.
ససీలోత్పలమంజిష్ఠం పాలికం సలిలాఢకే । 27½.
పక్త్వా పాదావశేషేణ తేన పిష్టైశ్చ కార్షికైః ॥ 28.
లాక్షాపత్తంగమంజిష్ఠాయష్టీమధుకకుంకుమైః । 28½.
అజాక్షీరద్విగుణితం తైలస్య కుడవం పచేత్ ॥ 29.
నీలికాపలితవ్యంగవలీతిలకదూషికాః । 29½.
హంతి తన్నస్యమభ్యస్తం ముఖోపచయవర్ణకృత్ ॥ 30.

తా॥ కుంకుమపువ్వు, వట్టివేరు, కాలీయము అనగా మానిపసుపు, లక్క, యష్టిమధుకము, చందనము, లేతమఱ్ఱియూడలు, పద్మకము, పద్మకేసరములు, నల్లకలువ, మంజిష్ఠ వీనిని దినుసుకొకపలముచొప్పున గ్రహించి (1) అఢకప్రమాణ ముదకములోవైచి పాదావశేషముగ కషాయము కాచి అందులో లక్క, పత్తంగము

(అనఁగా రక్తచందనము) మంజిష్ఠ, యష్టిమధుకము కుంకుమపువ్వు వీనిని కర్షప్రమాణము చొప్పున గ్రహించి కల్కము చేసి కలిపి దానిలో మేకపాలు (2) కుడవములు నువ్వులనూనె (1) కుడవము చేర్చి తైలపాకవిధిగ పక్వము చేసి దానిచే నస్యము చేయించుచుండిన నీలిక, పలితము, వ్యంగము, వలి, తిలకము, దూషికము అనురోగములు హరించుటయేగాక ముఖమునకు మిక్కిలి కాంతి కలుగును. కాలీయమనఁగా— కస్తూరిపసుపనియు, పర్వతములో జనించిన కృష్ణచందనమనియు, కొన్నినిఘంటువులయందు కనఁబడుచున్నది.

## వ్యంగనీల్యాదులకు మంజిష్ఠాదితైలము.

శ్లో॥ మంజిష్ఠాశబరోద్భవ స్తువరికా లాక్షా హరిద్రా
ద్వయం నేపాలీ హరితాలకుంకుమగదా గోరోచనా గైరికమ్।
పత్రం పాండుపటస్య చందనయుగం కాలీయకం పారదం
పత్తంగం కనకత్వచం కమలజం బీజం తథా కేసరమ్ ॥ 31
సిక్థం తుత్థం పద్మకాద్యోవసాజ్యం మజ్జా క్షీరం క్షీరివృ
క్షాంబు చాగ్నౌ। సిద్ధం సిద్ధం వ్యంగనీల్యాదినాశే వక్త్రే
ఛాయా మైందవీం చాశు ధత్తే॥ 32.

తా॥ మంజిష్ఠ, తెల్లలొద్దుగు, తువరికా (అనఁగా తువరిమన్ను), లక్క, పసుపు, మ్రానిపసుపు, మణిశిల, హారిదళము, కుంకుమపువ్వు, చెంగల్వకోష్టు, గోరోచనము, కావిరాయి, మర్రిపండుటాకులు, చందనము, రక్తచందనము, కాలీయకము, పాదరసము, రక్తచందనము, నాగకేసరములపట్ట, తామరవిత్తులు, తామరకేసరములు, మైనము, మైలుతుత్తము, పద్మకాదిగణద్రవ్యములు, క్రొవ్వు, నెయ్యి, మజ్జ, పాలు, క్షీరివృక్షపట్టకషాయము వీనినన్నిటినొకటిగ చేర్చి పొయిమీద బెట్టి పాకము చేసి దానిని ముఖమునకు లేపనముచేసిన వ్యంగము నీలి యీ మొదలగు రోగములు శమించి ముఖమునందు చంద్రునికి సమానమైన కాంతి కలుగును.

## వ్యంగాదులకు నస్యము.

శ్లో॥ మార్కవస్వరసక్షీరతోయపిష్టాని నావనే।

తా॥ గుంటగలగరరసము, ఆవుపాలు, మంచియుదకము వీనినొకటిగఁజేర్చి నస్యము చేయించిన వ్యంగాదిరోగములు శమించును.

## ప్రసుప్తిచికిత్స.

శ్లో॥ ప్రసుప్తౌ వాతకుష్ఠోక్తం కుర్యా ద్దాహం చ వహ్నినా॥ 33.

తా॥ ప్రసుప్తిరోగమున వాతకుష్ఠమునకుఁ జెప్పియుండు చికిత్సలను చేయుటయే గాక ఆరోగమును నిప్పుచే కాల్చవలయును.

## ఉత్కోఠచికిత్స.

శ్లో॥ ఉత్కోఠే కఫపిత్తోక్తం కోఠే సర్వం చ కౌష్ఠికమ్।

తా॥ ఉత్కోఠరోగమున కఫపిత్తమునకుఁ జెప్పియుండు చికిత్సలను, కోఠరోగమున కుష్ఠచికిత్సల నన్నిటిని చేయవలయును.

ద్వాత్రింశాధ్యాయము - ముగిసెను.

శ్రీ ర స్తు.

# త్రయస్త్రింశాధ్యాయము.

---

క్షుద్రరోగప్రతిషేధాధ్యాయనిరూపణానంతరము గుహ్యరోగవిజ్ఞానీయాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## గుహ్యరోగవిజ్ఞానీయాధ్యాయప్రారంభము.

సూ॥ అథాతో గుహ్యరోగవిజ్ఞానం వ్యాఖ్యాస్యామః ।
ఇతి హ స్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ క్షుద్రరోగప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము గుహ్యరోగములను తెలియఁజేయుచునట్టి గుహ్యరోగవిజ్ఞానమను నీయధ్యాయమును వివరించెదము.

### ఉపదంశాదిగుహ్యరోగములు.

శ్లో॥ స్త్రీవ్యవాయనివృత్తస్య సహసాభజతోఽథ వా ।
దోషాధ్యుషితసంకీర్ణమలినాణురజఃపథామ్ ॥ 1.
అన్యయోని మనిచ్ఛంతీ మగమ్యాం నవసూతికామ్ ।
దూషితం స్పృశత స్తోయం రతాంతేష్వపి నైవ వా ॥ 2.
వివర్ధయిషయా తీక్ష్ణాన్ ప్రలేపాదీన్ ప్రయచ్ఛతః ।
ముష్టిదంతనఖోత్పీడావిషవచ్ఛూకపాతనైః ॥ 3.
వేగనిగ్రహదీర్ఘాతిఖరస్పర్శవిఘట్టనైః ।
దోషా దుష్టా గతా గుహ్యం త్రయోవింశతి మామయాన్ ॥ 4.
జనయం త్యుపదంశాదీన్

తా॥ స్త్రీసంభోగమును బహుకాలమువదలి మరల నకస్మాత్తుగ స్త్రీసంభోగము చేయుటవలనను వాతాదిదోషములచే గుష్టంబుగ సంకీర్ణముగ మలినముగ సూక్ష్మముగ నుండు రజోమార్గముగల స్త్రీని, లేక తనయందిచ్ఛలేకుండునట్టిస్త్రీని, లేక తోడబుట్టిన స్త్రీని, లేక బాలింతస్త్రీని, సంభోగించుటవలనను బట్టమొదలగు చతుష్పాజ్జంతువులతో

సంపర్కము చేయుటవలనను సురతాంతమున విషము పురుగులు మొదలగువానిచే దూషింపబడిన యుదకముచే మేఢ్రమును కడుగుటవలనను లేక కడుగక నేయుండుట వలనను మేఢ్రము వృద్ధిజెందుటకై తీక్ష్ణముగనుండు లేపనేకాదులను చేయుటవలనను ముష్టిచేగాని దంతములచేగాని నఖములచేగాని శుక్రమును వెలుపలబుచుటవలనను మల మూత్రాదివేగముల నడ్డగించుటవలనను నిడుపుగక తినస్పర్శను గలదిగనుండు కజ్జలు మొదలగువానిని స్త్రీయోనియందు ప్రవేశింపజేయుటవలనను వాతాదిదోషములు దుష్టంబులై గుహ్యస్థానమునుజేరి యుపదంశము మొదలగు (23) రోగములను కలుగ జేయును.

## పంచవిధోపదంశరోగములు.

శ్లో॥ ఉపదంశోఽత్ర పంచధా। 4½.
పృథగ్దోషైః స్సరుధిరైః సమస్తైశ్చ

తా॥ పై 23 రోగములలో నుపదంశమనురోగము వాతజము, పిత్తజము, శ్లేష్మజము, రక్తజము, సన్నిపాతజము అని 5 విధములు.

## వాతజోపదంశరోగలక్షణము.

శ్లో॥ అత్ర మారుతాత్ ॥ 5.
మేఢ్రశోఫో రుజ శ్చిత్రా స్తంభ స్త్వక్పరిపోటనమ్ । 5½.

తా॥ వాతజోపదంశరోగమున మేఢ్రమువందు వాపు దారుణమైననొప్పి స్తబ్ధత్వము, చర్మముపగులుట అను ఉపద్రవములు కలుగును.

## పిత్తజోపదంశలక్షణము.

శ్లో॥ పక్వోదుంబరసంకాశః పిత్తేన శ్వయథు ర్జ్వరః ॥ 6.

తా॥ పిత్తజోపదంశరోగమున మేఢ్రమునందు పండిన మేడిపండువంటి వాపు, జ్వరము కలుగును.

## కఫజోపదంశలక్షణము.

శ్లో॥ శ్లేష్మణా కఠిన స్స్నిగ్ధః కండూమాన్ శీతలో గురుః । 6½.

తా॥ శ్లేష్మదోషదంశమున కఠినముగ, స్నిగ్ధముగ దురదతోఁగూడినదిగ, శీతలముగ, గురువుగ నుండువాపు జనించును.

## రక్తజోపదంశలక్షణము.

శ్లో॥ శోణితేనాసితస్ఫోటసంభవోఽస్రస్రుతి ర్జ్వరః ॥ 7.

తా॥ రక్తజోపదంశరోగమునందు నల్లగనుండు పిటకలు, రక్తస్రావము, జ్వరము కలుగును.

### సన్నిపాతోపదంశలక్షణము.

శ్లో॥ సర్వజే సర్వలింగత్వం శ్వయథు ర్ముష్కయో రపి।
తీవ్రా రుగాశు పచనం దరణం క్రిమిసంభవః॥ 8.

తా॥ సన్నిపాతజోపదంశమునందు పైవాతజాద్యుపదంశములకు జెప్పియుండు లక్షణములు, వృషణములయందు వాఁపు, దారుణమైననొప్పి, శీఘ్రపాకము, పగుళ్లు, క్రిములు ఇవి జనించును.

### అసాధ్యోపదంశలక్షణము.

శ్లో॥ యాప్యో రక్తోద్భవ స్తేషాం మృత్యవే సన్నిపాతజః।

తా॥ పై అయిదు ఉపదంశరోగములలో రక్తజోపదంశరోగము, యాప్యము, సన్నిపాతజోపదంశము, రోగిని జంపును.

### యోన్యర్శోలక్షణము.

శ్లో॥ జాయంతే కుపితై ర్దోషై ర్గుహ్యాసృక్పిశితాశ్రయైః॥ 9.
అంత ర్బహి ర్వా మేఢ్రస్య కండూలామాంసకీలకాః।
పిచ్ఛిలాస్రస్రవా యోనౌ తద్వచ్చఛత్రసన్నిభాః॥ 10.
తేఽర్శాంసు్యపేక్షయా ఘ్నంతి మేఢ్రపుంస్త్వం భగార్తవమ్।

తా॥ గుహ్యమందలి రక్తమాంసముల నాశ్రయించియుండు వాతాదిదోషములు కుపితంబులగుటవలన మేఢ్రమునకు లోపలగాని బైటగాని దురదతోగూడియుండు మాంసశంకువులు కలుగును. ఇటులనే స్త్రీలయొక్క యోనియందు జిగటగనుండు రక్తమును స్రవింపజేయునవిగ గొడుగువంటి యాకారముగలదిగనుండు మాంసశంకువులు జనించును. ఇవి అర్శస్సులనఁబడును. దీనికి చికిత్సచేయక ఉపేక్షించినచో మేఢ్రమునందు జనించిన శంకువులు పురుషత్వమును, యోనియందు జనించిన ఆర్తవమును పోఁగొట్టును.

### సర్షపికాలక్షణము.

శ్లో॥ గుహ్యస్య బహిరంతర్వా పిటకాః కఫరక్తజాః॥ 11.
సర్షపా మానసంస్థానా ఘనా స్సర్షపికాః స్మృతాః। 11½.

తా॥ దుష్టకఫరక్తములవలన గుహ్యముయొక్క వెలుపలగాని లోపలగాని ఆవాలవంటి యాకారము పరిమాణము కలవిగ కఠినముగనుండు పిటకలు జనించును. ఇవి సర్షపిక యనఁబడును.

### అవమంథలక్షణము.

శ్లో॥ పిటకా బహవో దీర్ఘా దీర్యంతే మధ్యత శ్చ యాః ॥ 12.
సోఽవమంథః కఫాసృగ్భ్యాం వేదనారోమహర్షవాన్ । 12½.

తా॥ గుహ్యమున నిడుపుగనుండు ననేకపిటకలు జనించును. ఇవి మధ్యమున పగులును. ఈ పిటకలు అవమంథమని చెప్పఁబడును. కఫరక్తమువలన జనించును. ఈరోగమునందు నొప్పి గగుర్పాటు కలుగును.

### కుంభికాలక్షణము.

శ్లో॥ కుంభికా రక్తపిత్తోత్థా జాంబవాస్థినిభా శుభా ॥ 13.

తా॥ దుష్టరక్తపిత్తమువలన నేరేడుగింజలంత యాకారముకలదియు శీఘ్రముగ జనించునదియునైన పిటకలు జనించును. ఇది కుంభికయనఁబడును.

### యోన్యలజీలక్షణము.

శ్లో॥ అలజీం మేహవ ద్విద్యా

తా॥ ప్రమేహరోగములకుఁ జెప్పియుండు లక్షణములు మేఢ్రాలజీరోగమునకు కలిగియుండును.

### ఉత్తమాలక్షణము.

శ్లో॥ దుత్తమాం రక్తపిత్తజామ్ । 13½.
పిటకాం మాషముద్గాభాం

తా॥ పిత్తరక్తముచే మేఢ్రమునందు మినుపగింజవంటిపిటక జనించును. ఇది ఉత్తమయనఁబడును.

### పుష్కరికాలక్షణము.

శ్లో॥ పిటకా పిటకాచితా ॥ 14.
కర్ణికా పుష్కరస్యేవ జ్ఞేయా పుష్కరికేతి సా । 14½.

తా॥ అనేకపిటకలతో గూడినదిగ తామరదుద్దువంటి యాకారముగలదిగ నుండు పిటకలు జనించును. ఇదిపుష్కరికాయనఁబడును.

### పిటకాలక్షణము.

శ్లో॥ పాణిభ్యాం భృశసంవ్యూఢే సంవ్యూఢపిటకా భవేత్ ॥ 15.

తా॥ చేతులతో మేఢ్రమును మిక్కుటముగ రాచుటవలన మేఢ్రమునందు పిటకజనించును. ఇవి సంవ్యూఢ పిటకయనఁబడును.

## మృదితలక్షణము.

శ్లో॥ మృదితం మృదితం వస్త్రసంరబ్ధం వాతకోపతః । 15½.

తా॥ చేతులతో మేఢ్రమును మర్దించుటవలనను వస్త్రముచే గట్టిగకట్టుటవలనను వాతము ప్రకోపించిపిటకను జనింపఁజేయును. ఇది మృదితమనఁబడును.

## అష్ఠీలికాలక్షణము.

శ్లో॥ విషమా కఠినాభుగ్నా వాయునాష్ఠీలికా స్మృతా ॥ 16.

తా॥ కొంచెముపొడవుగ కఠినముగ వంకరగనుండుపిటక దుష్టవాతముచే జనించును. ఇది అష్ఠీలిక యనఁబడును.

## నివృత్తలక్షణము.

శ్లో॥ విమర్దనాదిదుష్టేన వాయునా చర్మమేఢ్రజమ్ ।
నివర్తతే సరుగ్దాహం క్వచిత్పాకం చ గచ్ఛతి ॥ 17.
పిండితం గ్రథితం చర్మ తత్ప్రలంబ మధోమణేః ।
నివృత్తసంజ్ఞం సకఫం కండూకాఠిన్యవత్తు తత్ ॥ 18.

తా॥ మేఢ్రమును పిసుకుటవలన వాతము ప్రకోపించి మేఢ్రమునకు పైభాగమునందలి చర్మమును నివర్తింపఁజేసి మంట తాపమువీనిని కలుగజేయును. దానియందొకానొకప్పుడు అగ్రమున వ్రణముజనించును. మణికి క్రిందచర్మము వ్రేలాడుచు నుంటగనగును. ఆమేఢ్రము కఫము దురద కాఠిన్యము వీనితోఁగూడియుండును. దీనికి నివృత్తమని పేరు.

## అవపాటికాలక్షణము.

శ్లో॥ దురూఢం స్ఫుటితం చర్మ నిర్దిష్ట మవపాటికా । 18½.

తా॥ మేఢ్రముయొక్క పైచర్మము దుష్టవాతముచే పగిలి కడుకష్టముచే కమించును. ఇది అవపాటిక యనఁబడును.

## నిరుద్ధమణిలక్షణము.

శ్లో॥ వాతేన దూషితం చర్మమణౌ సక్తం రుణద్ధి చేత్ ॥ 19.

సోత్రతో మూత్రం తతో ఒఖ్యేతి మందధార మవేదనమ్ ।
మణే ర్వికాసరోధశ్చ సనిరుద్ధమణి ర్గదః ॥ 20.

తా॥ వాతముచే దూషింపఁబడినచర్మము మణియందంటుకొని స్రోతస్సును అడ్డగించును. అందువలన మూత్రము వ్యధరహితముగ స్వల్పముగ వెడలును. మణికి వికాసము కలుగకుండును దీనికి రుద్ధమణియని పేరు.

## గ్రథితలక్షణము.

శ్లో॥ లింగం శూకై రివాకీర్ణం గ్రథితాఖ్యం కఫోద్భవమ్ । 20½.

తా॥ కఫమువలన మేఢ్రమునందు ముండ్లుగుచ్చుకొని యుండునటుల వేదన కలుగును. ఇది గ్రథితమనఁబడును.

## స్పర్శహానిలక్షణము

శ్లో॥ శూకదూషితరక్తోత్థా స్పర్శహాని స్తదాహ్వయా॥ 21.

తా॥ మేఢ్రమునందు రక్తము శూకముచే దూషింపఁబడుటవలన స్పర్శజ్ఞానము లేకుండును దీనికి స్పర్శహానియని పేరు.

## గుహ్యశతపోనకలక్షణము.

శ్లో॥ ఛిద్రై రణుముఖై ర్యత్తు మేహనం సర్వత శ్చితమ్ ।
వాతశోణితకోపేన తం విద్యా చ్ఛతపోనకమ్॥ 22.

తా॥ వాతరక్తప్రకోపములవలన మేఢ్రమునకు నలుప్రక్కలయందు సూక్ష్మమైన ముఖముగల యనేకద్వారములు జనించును ఇది శతపోనకరోగమని తెలిసికొనవలయును.

## త్వక్పాకలక్షణము.

శ్లో॥ పిత్తాసృగ్భ్యాం త్వచః పాకః త్వక్పాకో జ్వరదాహవాన్ । 22½.

తా॥ పిత్తరక్తమువలన జ్వరము సర్వాంగతాపము వీనితోఁగూడియుండు పాకము మేఢ్రచర్మమునకుపై జనించును. ఇది త్వక్పాకరోగమనఁబడును.

## మాంసపాకలక్షణము.

శ్లో॥ మాంస్పాక స్సర్వజ స్సర్వవేదనో మాంసశాతనః ॥ 23.

తా॥ సన్నిపాతమువలన మాంసపాకమను రోగము జనించును. ఇది మిక్కిలి యుపద్రవముతోఁగూడినదై మేఢ్రమునందలి మాంసము నూడునటులఁజేయును.

## రక్తార్బుదలక్షణము.

శ్లో॥ సరాగై రసితై స్స్ఫోటై స్స్ఫటై రసితై స్స్ఫోఠై ః పిటకాభి శ్చ పీడితమ్ ।
మేహనం వేదనా శ్చో గ్రా స్తం విద్యా దసృగర్బుదమ్ ॥ 24.

తా॥ కొంచెమెఱ్ఱగ నల్లగనుండు స్ఫోటకములచేతను పిటకలచేతను మేఢ్రము పీడింపఁబడును. దీనియందు దారుణమైన శూలగలఁగును. దీనిని రక్తార్బుదమని తెలిసికొనవలయును.

## మాంసార్బుదలక్షణము.

శ్లో॥ మాంసార్బుదం ప్రాగుదితం విద్రధిశ్చ త్రిదోషజః । 24½.

తా॥ గ్రంథ్యాదిరోగవిజ్ఞానీయాధ్యాయమునందు మాంసార్బుదలక్షణము ముందుచెప్పఁబడియున్నది. ఇది సన్నిపాతమువలనజనించును. మేఢ్రవిద్రధిరోగము త్రిదోషములవలన జనించును. దీనిలక్షణము విద్రధ్యాదివిజ్ఞానీయమున ముందే చెప్పఁబడినది.

## తిలకాలకలక్షణము.

శ్లో॥ కృష్ణాని భూత్వా మాంసాని విశీర్యంతే సమంతతః॥ 25.
పక్వాని సన్నిపాతేన తాన్విద్యా త్తిలకాలకాన్ । 25½.

తా॥ మేఢ్రమునందలి మాంసమునల్లగనై సన్నిపాతదోషముచే పాకమును జెంది నలుప్రక్కలనూడిపడును. దీనిని తిలకాలక రోగమని తెలిసికొనవలయును.

## అసాధ్యగుహ్యరోగములు.

శ్లో॥ మాంసోత్థ మర్బుదం పాకం విద్రధిం తిలకాలకాన్ ॥ 26.
చతురో వర్జయేదేతాం చ్ఛేషాం ఛీఘ్ర ముపాచరేత్ ।

తా॥ పై చెప్పినరోగములలో మాంసార్బుదము మాంసపాకము విద్రధి తిలకాలకము అను 4 రోగములు అసాధ్యంబగుటవలన చికిత్సయందు వర్జింపతగినది. తక్కిన 16 రోగములకు శీఘ్రముగచికిత్స చేయవలయును.

## యోనిరోగసంఖ్య.

శ్లో॥ వింశతిర్వ్యాపదో యోనే ర్జాయంతే దుష్టభోజనాత్ ॥ 27.

తా॥ విరుద్ధాహారమును భుజించుటవలన స్త్రీలయోనియందు (20) రోగములు జనించును.

వాతకీలక్షణము.

శ్లో॥ విషమస్థాంగశయనభృశమైథునసేవనైః।
దుష్టార్తవాదపద్రవైశ్చ బీజదోషేణ దైవతః॥ 28.
యోనౌ క్రుద్ధోఽనిలః కుర్యాద్రుక్తోదాయామసుప్తతాః।
పిపీలికాసృప్తిమివ స్తంభం కర్కశతాం స్వనమ్॥ 29.
ఫేనిలారుణకృష్ణాల్పతనురూక్షార్తవస్రుతిమ్।
స్రంసం వంక్షణపార్శ్వాదౌ వ్యథాం గుల్మం క్రమేణ చ॥ 30.
తాం స్తాంశ్చ స్వాన్ గదాన్ వ్యాపద్వాతకీ నామ సా స్మృతా।

తా॥ మిట్టపల్లములయందు పరుండుట, అధికముగ మైథునము చేయుట, దుష్టార్తవము, బీజదోషము మొదలగువానిచే వాతము ప్రకోపించి యోనియందు నొప్పి పోట్లు ఆయామవాతము సుప్తత, చీమలు పాకులాడునటు లుండుట, యోనియందు స్తబ్ధత్వము కాఠిన్యము శబ్దములుగుట, నురుగుతోఁగూడినదిగ యెఱ్ఱగ నల్లగ స్వల్పముగ శోణితము స్రవించుట, గజ్జలు పార్శ్వములు జారుట విశేషనొప్పికలుగుట గుల్మము అనేకవిధరోగములు యివి క్రమముగజనించుట యీలక్షణములు వాతకీరోగమునకు కలిగియుండును.

అతిచరణాలక్షణము.

శ్లో॥ సైవాతిచరణా శోఫసంయుక్తా ఽతివ్యవాయతః॥ 31.

తా॥ అధికముగ మైథునము చేయుటవలన పైవాతకీరోగమునందు వాపుకలుగును. ఇది అతిచరణయనఁబడును.

ప్రాక్చరణాలక్షణము.

శ్లో॥ మైథునా దతిబాలాయాః పృష్ఠజంఘోరువంక్షణమ్।
రుజన్ సందూషయేద్యోనిం వాయుః ప్రాక్చరణేతి సా॥ 32.

తా॥ బాలగానుండుస్త్రీ ఋతుప్రాదుర్భావమునకు పూర్వము మైథునము చేయుటవలన వాతముప్రకోపించి వీపుపిక్కలు తొడలు గజ్జలు వీనిని పీడింపుచు యోనిని దూషించును. ఇది ప్రాక్చరణ రోగమనఁబడును.

ఉదావృత్తాలక్షణము.

శ్లో॥ వేగోదావర్తనా ద్యోనిం ప్రపీడయతి మారుతః।
సఫేనిలం రజః కృచ్ఛ్రాదుదావృత్తం విముంచతి॥ 33.

ఇయం వ్యాపదుదావృత్తా

తా॥ శోణితవేగము నడ్డగించుటచే వాతముయోనిని మిక్కుటముగ పీడించును. అందువలన నాయోనియందుండి రజస్సు నురుగుతోఁగూడి కడుకష్టముతో వెడలును. ఇది ఉదావృత్తరోగమనఁబడును.

జాతఘ్నీలక్షణము.

శ్లో॥ జాతఘ్నీ తు యదానిలః ।
జాతం జాతం సుతం హంతి రౌక్ష్యా ద్దుష్టార్తవోద్భవమ్॥ 34.

తా॥ దుష్టార్తవమువలన జనించిన శిశువును వాతము తోడనే జంపును. ఇది జాతఘ్నీరోగమనఁబడును.

అంతర్ముఖీలక్షణము.

శ్లో॥ అత్యాశితాయా విషమం స్థితాయా స్సురతే మరుత్ ।
అన్నే నోత్పీడితో యోనే స్స్రోతసి వక్రయేత్॥ 35.
సాస్థిమాంసం ముఖం తీవ్రరుజ మంతర్ముఖీతి సా । 35½.

తా॥ అధికాన్నమును భుజించినదిగ మిట్టపల్లమునందు పరుండునదిగనుండు స్త్రీకి మైథునకాలమున వాతము అన్నముతోఁగూడి యోనియందలి స్రోతస్సును జేరి యాయోనిముఖమును మిక్కిలి యుపద్రవము కలదిగను వంకరగను జేయును ఇది అంతర్ముఖీయనఁబడును.

సూచీముఖీలక్షణము.

శ్లో॥ వాతలాహారసేవిన్యాం జనన్యాం కుపితో ఽనిలః॥ 36.
స్త్రియో యోని మణుద్వారాం కుర్యా త్సూచీముఖీతి సా।36½.

తా॥ వాతప్రకోపకరమైన యాహారములను తల్లి భుజించినయెడల వాతము ప్రకోపించి గర్భములోనుండు స్త్రీశిశువుయొక్క యోనిద్వారమును సూక్ష్మముగ జేయును. ఇది సూచీముఖీరోగమనఁబడును.

శుష్కాఖ్యాలక్షణము.

శ్లో॥ వేగరోధాదృతౌ వాయు ర్దుష్టో విణ్మూత్రసంగ్రహమ్॥ 37.
రోతి యోనేశ్శోషం చ శుష్కాఖ్యా సాతివేదనా । 37½.

తా॥ ఋతుకాలమున మలమూత్ర వేగముల నడ్డగించుటవలన వాతము దుష్టంబై మలమూత్రముల నడ్డగించి యోనిని శుష్కించునటులఁజేయును ఇది శుష్క రోగమనఁబడును. మిక్కిలి నొప్పితోఁగూడి యుండును.

వామినీలక్షణము.

శ్లో॥ షడహా త్సప్తరాత్రాద్వా శుక్రం గర్భాశయా స్సరుత్॥ 38.
వమేత్సరుజ్నీరుజో వా యస్యాస్సా వామినీ మతా । 38½.

తా॥ దుష్టవాతము ఋతుస్నానమునకు పిదప 6 - 7 దినములలో మరల స్త్రీ గర్భాశయమునుండి నొప్పితోఁగాని నొప్పిలేకగాని శుక్రమును వెడలింపజేయును. ఇది వామిని యనిచెప్పఁబడును.

షండలక్షణము.

శ్లో॥ యోనౌ వాతోపతప్తాయాం స్త్రీగర్భే బీజదోషతః॥ 39.
నృద్వేషిణ్యస్తనీచస్యా త్షండసంజ్ఞానుపక్రమా । 39½.

తా॥ యోనివాతముచే పీడింపఁబడియుండు సమయమున స్త్రీపురుషసంపర్కము చేసి అందువలన గర్భము ధరించిన బీజదోషమువలన నాగర్భములోనుండి జనించిన స్త్రీసంతానము స్తనములులేనిదిగ పురుషుని ద్వేషించునట్టి స్వభావము గలదిగనగును. ఇది షండరోగమనఁబడును. అసాధ్యము.

మహాయోనిలక్షణము.

శ్లో॥ దుష్టో విష్టభ్య యోన్యాస్యం గర్భకోష్ఠం చ మారుతః॥ 40.
కురుతే వివృతాం స్రస్తాం వాతకీ మివ దుఃఖితామ్ ।
ఉత్సన్నమాంసాం తామాహుర్మహాయోనిం మహారుజామ్॥41.

తా॥ వాతము దుష్టంబై యోనిముఖమును గర్భకోష్ఠమును జేరి యాయోని ముఖము తెఱవఁబడినదిగ జారినదిగ వాతికీరోగమువలె మిక్కిలి యుపద్రవములతోఁ గూడినదిగ మాంసముబైటికివచ్చియుండునదిగ జేయును. ఇది మహాయోనియనఁబడును.

పైత్తికీలక్షణము.

శ్లో॥ యథా స్వైర్దూషణై ర్దుష్టం పిత్తం యోని ముపాశ్రితమ్ ।
కరోతి దాహపాకోషా పూతిగంధజ్వరాన్వితామ్॥ 42.
భృశోష్ణభూరికుణపనీలపీతాసితార్తవామ్ ।
సా వ్యాపత్పైత్తికీ

తా॥ సర్వరోగ నిదానాధ్యాయములో చెప్పియుండు పిత్తప్రకోపకారణములచే దుష్టమైన పిత్తము యోనియందు జేరి తాపము పాకము మంట దుర్గంధము జ్వరము వీనిని కలుగజేసి మిక్కిలి యుష్ణముగ అధికముగ శవగంధము గలదిగ నల్లగ పసుపువర్ణముగ కొంచెము తెల్లగనుండు ఆర్తవమునురక్తమును యోనియందుండి స్రవింపఁజేయును. ఇది పైత్తికీయనఁబడును.

రక్తయోనిలక్షణము.

శ్లో॥ రక్తయోన్యాఖ్యా సృగతిస్రుతేః॥ 43.

తా॥ యోనియందుండి రక్తమధికముగ స్రవించినదది రక్తయోనిరోగ మనఁబడును.

శ్లైష్మికీలక్షణము.

శ్లో॥ కఫోభిష్యందిభిః క్రుద్ధః కుర్యాద్యోని మవేదనామ్।
శీతలాం కండులాం పాండుపిచ్ఛిలాం తద్విధస్రుతిమ్॥ 44.
సా వ్యాపచ్ఛ్లైష్మికీ

తా॥ కఫప్రకోపకారణములచే శ్లేష్మము ప్రకోపించి యోనినువ్యధరహితముగ శీతలముగ దురదతోఁగూడినదిగ తెల్లగ జిగటగ నుండు స్రావముతోఁగూడినదిగ జేయును. ఇది శ్లైష్మికియనఁబడును.

లోహితక్షయాలక్షణము.

శ్లో॥ వాతపిత్తాభ్యాం క్షీయతే రజః।
సదాహకార్శ్యవైవర్ణ్యం యస్యాం సా లోహితక్షయా॥ 45.

తా॥ దుష్టవాతపిత్తములచే రజస్సు క్షయించి యోనియందు మంట కార్శ్యము వికారవర్ణము కలుగును. ఇదిలోహితక్షయమనఁబడును.

పరిప్లుతాలక్షణము.

శ్లో॥ పిత్తలాయా నృసంవాసే క్షవథూద్గారధారణాత్।
పిత్తయుక్తేన మరుతా యోని ర్భవతి దూషితా॥ 46.
శూనా స్పర్శాసహా సార్తి ర్నీలపీతాస్రవాహినీ।
వస్తికుక్షిగురుత్వాతిసారారోచకకారిణీ। 47.

శ్రోణివంక్షణరుక్తోదజ్వరకృత్సా పరిప్లుతా । 47½.

తా॥ పిత్తాధిక్యముతోఁగూడియుండు స్త్రీకి పురుషసంయోగమువలనను దగ్గను తేనుపును అడ్డగించుటవలనను వాతము పిత్తములోఁగూడి యోనిని చెఱచును. దానివలన యోనియుబ్బినదిగ స్పర్శను సహించకుండునదిగ నొప్పితోఁగూడినదిగ నల్లగ పసుపువర్ణముగనుండు రక్తమును స్రవింపఁజేయునదిగనగును. మఱియు నా స్త్రీకి పొత్తికడుపునందును కడుపునందును గురుత్వము అతిసారము అరోచకము పిక్కలయందును కౌజ్జలయందును పోట్లు శూలజ్వరము యివి కలుగును. ఇది పరిప్లుతారోగమనఁబడును.

ఉపప్లుతాలక్షణము.

శ్లో॥ వాతశ్లేష్మామయవ్యాప్తా శ్వేతపిచ్ఛిలవాహినీ ॥ 48.
ఉపప్లుతా స్మృతా యోనిః

తా॥ స్త్రీయోని వాతశ్లేష్మరోగములచే పీడింపఁబడి తెల్లగ జిగటగనుండు స్రావముతోఁగూడినదిగ నగును. ఇది ఉపప్లుతాయని చెప్పఁబడును.

విప్లుతాలక్షణము.

శ్లో॥ విప్లుతాఖ్యా త్వధావనాత్ ।
సంజాతజంతుః కండూలా కండ్వాచాతిరతిప్రియా ॥ 49.

తా॥ యోనిని చక్కఁగ కడగకుండుటవలన దానియందు క్రిములుజనించి విశేష దురదను కలుగజేయును. అందుచే నకస్మాత్తుగ పురుషసంభోగమునం దధికయిచ్ఛకలుగును. ఇది విప్లుతమనఁబడును.

కర్ణినీలక్షణము.

శ్లో॥ అకాలవాహనా ద్వాయు శ్శ్లేష్మరక్తవిమూర్ఛితః ।
కర్ణికాం జనయేద్యోనౌ రజోమార్గనిరోధినీమ్ ॥ సా కర్ణినీ

తా॥ అయుక్తకాలమునందు రజస్సుస్రవించుటవలన వాతము ప్రకోపించి కఫ రక్తములతో గూడి యోనియందు రజోమార్గమునడ్డగించునట్టి కర్ణికను కలుగజేయును. ఇది కర్ణినియనఁబడును.

సాన్నిపాతికీలక్షణము.

శ్లో॥ త్రిభి ర్దోషై ర్యోని ర్గర్భాశయాశ్రితైః ।
యథా స్వోపద్రవకరై ర్వ్యాపత్సా సాన్నిపాతికీ ॥ 51.

తా. త్రిదోషములు ప్రకోపించి అవి యోని గర్భాశయము వీనినిజేరి అనేకో పద్రవములను కలుగ జేయును. దీనికి సాన్నిపాతికీ యనిపేరు.

శ్లో॥ ఇతి యోనిగదా నారీ యై శ్శుక్రం న ప్రతీచ్ఛతి।
తతో గర్భం నగృహ్ణాతి రోగాం శ్చాప్నోతి దారుణాన్ ॥
అసృగ్దరార్శోగుల్మాదీనాభాధా శ్చానిలాదిభిః। 51½.

తా॥ రోగములచే యోని శుక్రమును గ్రహించక గర్భమును ధరించక యుండును. దారుణమూలగుఅసృగ్దరాదిరోగములును వాతపిత్తకఫజనితములైన నానావిధోపద్రవములును స్త్రీలకు గలుగును. అట్టియోనిరోగములు విశదమూగచెప్పఁబడినవి.

త్రయస్త్రింశాధ్యాయము - ముగిసెను.

శ్రీ ర స్తు.

# చతుస్త్రింశాధ్యాయము.

గుహ్యరోగవిజ్ఞానీయాధ్యాయ నిరూపణానంతరము గుహ్య రోగప్రతిషేధాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## గుహ్యరోగప్రతిషేధాధ్యాయప్రారంభము.

సూ॥ అథాతో గుహ్యరోగప్రతిషేధం వ్యాఖ్యాస్యామః ।

ఇతి హ స్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ గుహ్యరోగ విజ్ఞానీయాధ్యాయ నిరూపణానంతరము గుహ్యరోగచికిత్సలను నిరూపించునట్టి గుహ్యరోగప్రతిషేధమను నీయధ్యాయమును వివరించెదము.

### ఉపదంశరోగచికిత్స.

శ్లో॥ మేఢ్రమధ్యే సిరాం విధ్యేదుపదంశే నవోత్థితే ।
శీతాం కుర్యాత్క్రియాం శుద్ధిం విరేకేణ విశేషతః ॥ 1.
తిలకల్కఘృతక్షౌద్రై ర్లేపః పక్వే తు పాటితే । 1½.

తా॥ ఉపదంశరోగము జనించిన తోడనే మేఢ్రమధ్యమునందలి సిరను వేధింపవలయును. చల్లగనుండు లేపసేకములను చేయింపవలయును. పలుమాఱు విరేచనముల నొసంగవలయును. రోగము పక్వమైయుండిన దానిని ఛేదించి తెలికపిండి, నెయ్యి, తేనె వీనినినూరి లేపనము చేయింపవలయును.

### ఉపదంశరోగమునకు కషాయతైలములు.

శ్లో॥ జంబ్వామ్రసుమనోనీప శ్వేతకాంబోజికాంకురాః ॥ 2.
సల్లకీబదరీబిల్వపలాశతినిశోద్భవాః । 2½.
త్వచః క్షీరిద్రుమాణాం చ త్రిఫలాం చ జలే పచేత్ ॥ 3.
స క్వాథః క్షాళనం తేన పక్వం తైలం చ రోపణమ్ । 3½.

తా॥ నేరేడు, మామిడి, జాజి, కడిమి, తెల్లదిండెన వీనిచిగుళ్లను అందుగు, రేగు, మారేడు, మోదుగు, నెమ్మి, క్షీరివృక్షములు వీనిపట్టలను, త్రిఫలములను సమభాగములుగ గ్రహించి యుదకములోవైచి చక్కఁగ కషాయము కాఁచి దానిచే మేఢ్ర వ్రణమును కడుగవలయును. మఱియు పైకషాయములో నువ్వులనూనెను చేర్చి తైల పాకవిధిగ పాకముచేసి చరిమిన నుపదంశవ్రణము శమించును.

## ఉపదంశవ్రణహరలేపము.

శ్లో॥ తుత్థగైరికలోధ్రైలామనోహ్వాలరసాంజనైః ॥ 4.
హరేణుపుష్పకాసీససౌరాష్ట్రీలవణోత్తమైః । 4½.
లేపః క్షౌద్రయుతైః సూక్ష్మైరుపదంశవ్రణాపహః ॥ 5.

తా॥ మైలుతుత్తము, కావిరాయి, లొద్దుగు, ఏలకులు, మణిశిల, హరిదళము, రసాంజనము, రేణుకలు పుష్పకాసీసము, సౌరాష్ట్రీ (అనఁగాతువరిమన్ను), సైంధవ లవణము వీనిని సమభాగముగ గ్రహించి చక్కఁగనూరి తేనెలో కలిపి లేపనము చేసిన యుపదంశరోగము శమించును.

శ్లో॥ కపాలే త్రిఫలాదగ్ధా సఘృతా రోపణం పరమ్ । 5½.

తా॥ త్రిఫలములను సమభాగములుగ గ్రహించి కుండపెంకులో వైచి కాల్చి దానిని తేనెలో కలిపి లేపనము చేసిన నుపదంశ వ్రణము మానును.

## వాతజాద్యుపదంశచికిత్స.

శ్లో॥ సామాన్యం సాధన మిదం ప్రతిదోషం తు శోఫవత్ ॥ 6.

తా॥ పైచెప్పిన చికిత్సలుపదంశరోగములన్నిటికిని సామాన్యముగ చెప్పఁబడినవి. వాతజాద్యుపదంశ రోగములయందు వాతజశోఫలకు చెప్పియుండు చికిత్సలను చేయవలయును.

## ఉపదంశపాకనిషేధము.

శ్లో॥ న చ యాతి యథా పాకం ప్రయతేత తథా భృశమ్ ।
పక్వైః స్నాయుసిరామాంసైః ప్రాయో నశ్యతి హి ధ్వజః ॥ 7.

తా॥ ఉపదంశవ్రణము పాకమును జెందకుండునటుల మిగుల జాగరూకతతో చికిత్సించవలయును. ఆవ్రణము పాకమును జెందినచో నరములు, సిరలు, మాంసములు ఇవి పాకమును జెంది మేఢ్రము నశించును.

## మేఢ్రార్శశ్చికిత్స.

శ్లో॥ అర్శసాం ఛిన్నదగ్ధానాం క్రియా కార్యోపదంశవత్ । 7½.

తా॥ మేఢ్రార్శస్సులను ఛేదించి క్షారాదులతో కాల్చి యుపదంశరోగము నకు జెప్పియుండునటుల చికిత్సింపవలయును.

## సర్షపికాచికిత్స.

శ్లో॥ సర్షపాలిఖితాన్స్వైః కషాయై రవచూర్ణయేత్ ॥ 8.

తై రేవాభ్యంజనం తైలం సాధయే ద్వ్రణరోపణమ్ । 8½.

తా॥ సర్షపికయను గుహ్యరోగమును శస్త్రముచే ఛేదించి వగరుగనుండు నేరేడు మొదలగు వానిపట్టలను సన్నగచూర్ణము చేసి వ్రణముపై వేయవలయును. మఱియు పైనేరేడుమొదలగువానిపట్టల కషాయముతో బక్వము చేయఁబడిన తైలముచే నభ్యంజనము చేయించిన వ్రణము శమించును.

## అవమంథచికిత్స.

శ్లో॥ క్రియేయమవమంథే ఽపి రక్తం స్రావ్యం తథోభయోః॥ 9.

తా॥ పైచికిత్సను అవమంథమను గుహ్యరోగమునందును చేయించవలయును. సర్షపికావమంథరోగములయందు రక్తమోక్షణము చేయించవలయును.

## కుంభికాచికిత్స.

శ్లో॥ కుంభికాయాం హరేద్రక్తం పక్వాయాం శోధితే వ్రణే ।

తిందుకత్రిఫలారోధ్రై ర్లేప స్తైలం చ రోపణమ్ ॥ 10.

తా॥ కుంభికయను గుహ్యరోగమున రక్తమోక్షణము చేయించవలయును. పైరోగము పక్వమై యుండిన దానిని చక్కఁగ కడిగి పల్లతుమికి, త్రిఫలములు, లొద్దుగు వీనిని నూరి లేపనము చేయవలయును. మఱియు పైపల్లతుమికి మొదలగు వానితో బక్వముచేయఁబడిన తైలమును పరిమిన వ్రణము శమించును.

## అలజీచికిత్స.

శ్లో॥ అలజ్యాం మృతరక్తాయా మయమేవ క్రియా క్రమః । 10½.

తా॥ అలజీరోగమునందు రక్తమోక్షణము చేయించి పైచికిత్సలనే చేయ వలయును.

## ఉత్తమాచికిత్స.

శ్లో॥ ఉత్తమాఖ్యాం తు పిటకాం సంభిద్య బడిశోద్ధృతామ్॥ 11.
కల్కైశ్చూర్ణైః కషాయాణాం క్షౌద్రయుక్తైరుపాచరేత్॥ 11½.

తా॥ ఉత్తమాయను పిటకను బడిశమను నాయుధముచే పైకెత్తి చక్కగ ఛేదించి వగరురసముగల ద్రవ్యములయొక్క చూర్ణములలో తేనెను చేర్చి దానిచే లేపనాదులను చేయించవలయును.

## పుష్కరవ్యాధచికిత్స.

శ్లో॥ క్రమః పిత్తవిసర్పోక్తః పుష్కరవ్యాధయోర్హితః॥ 12.

తా॥ పుష్కరికము, సంవ్యాధము, అను నీరోగములయందు పిత్తవిసర్పరోగమునకు జెప్పియుండు చికిత్సలను చేయవలయును.

## త్వక్పాకచికిత్స.

శ్లో॥ త్వక్పాకే స్పర్శహాన్యాం చ సేచయేత్

తా॥ త్వక్పాకము స్పర్శహాని అను రోగములయందు సేచనమును చేయించవలయును.

## మృదితచికిత్స.

శ్లో॥ మృదితం పునః।
బలాతైలేన కోష్ణేన మధురైశ్చోపనాహయేత్॥ 13.

తా॥ మృదితమను లింగరోగమునందు నిక చెప్పబోయెడు బలాతైలమును కొంచెముష్ణముగ లేపనముచేసి మధురద్రవ్యకల్కముతో కూడినదిగ సుఖోష్ణముగ ఘృతసహితముగ నుండునువనాహస్వేదమును చేయించవలయును.

## అష్ఠీలికాచికిత్స.

శ్లో॥ అష్ఠీలికాం హృతే రక్తే శ్లేష్మగ్రంథివదాచరేత్। 13½.

తా॥ అష్ఠీలికారోగమున రక్తమోక్షణము చేయించి శ్లేష్మగ్రంథిరోగమునకు జెప్పియుండునటుల చికిత్స చేయవలయును.

## నివృత్తచికిత్స.

శ్లో॥ నివృత్తం సర్పిషాభ్యజ్య స్వేదయిత్వోపనాహయేత్॥ 14.

త్రిరాత్రం పంచరాత్రం వా సుస్నిగ్ధై శ్శాల్వలాదిభిః।
స్వేదయిత్వా తతో భూయ స్స్నిగ్ధం చర్మసమానయేత్॥ 15.
మణిం ప్రపీడ్య శనైః ప్రవిష్టే చోపనాహనమ్।
మణౌ పునః పునస్స్నిగ్ధం భోజనం చాత్ర శస్యతే॥ 16.

తా॥ వివృత్తమను పేరుగల లింగరోగమునందు మేఢ్రమునకు నేతిని పూసి స్వేదకర్మను చేయించి (3) లేక (5) దినములవఱకు స్నిగ్ధముగనుండు శాల్వలాదులచే నుపనాహస్వేదమును చేయించి మరల సామాన్యముగ స్వేదకర్మనొనర్చి మృదువుగ నుండు మేఢ్రచర్మములో మేఢ్రమణిని మెల్లగ ప్రవేశింపజేసి, యది చక్కఁగ ప్రవేశించి యుండునపుడు ఉపనాహస్వేదమును పలుమాఱుచేయించి ఘృతాదిస్నేహసహితముగ నాహారమును భుజింపజేయవలయును.

## అవపాటీచికిత్స.

శ్లో॥ అయమేవ ప్రయోజ్య స్స్యా దవపాట్యా మపి క్రమః। 16½.

తా॥ అవపాటికయను లింగరోగమునందు పైనివృత్త లింగరోగమునకు చెప్పియుండునటుల చికిత్సలను చేయవలయును.

## నిరుద్ధమణిచికిత్స.

శ్లో॥ నాడీముభయతోద్వారాం నిరుద్ధే జతునా స్కృతామ్॥ 17.
స్నేహాక్తాం స్రోతసి న్యస్య సించేత్ స్నేహై శ్చలావహైః।
త్ర్యహా త్త్ర్యహాత్ స్థూలతరాం తస్య నాడీం వివర్ధయేత్॥ 18.
స్రోతోద్వార మసిద్ధౌ తు విద్వాన్ శస్త్రేణ పాటయేత్।
సేవనీం వర్జయన్యుంజ్యా త్సద్యః క్షతవిధిం తతః॥ 19.

తా॥ నిరుద్ధమణియను పేరుగల మేఢ్రరోగమునందు నిరుప్రక్కలయందు ద్వారముగల గొట్టమునకు లక్కనుబూసి నేతిలోతడిపి దానిని స్నేహవిధ్యధ్యాయములో జెప్పియుండుప్రకారము మేఢ్రద్వారములో నునిచి వాతహరములైన బలాతైలము మొదలగువాని నాగొట్టములోపోసి సేచనము చేయుచుండవలయును. ఇటుల (3) దినములు చేసి యాగొట్టమును తీసివేసి దానికంటె లావుగనుండు మతియొక గొట్టమును ముందువలె మేఢ్రద్వారములోనుంచి బలాతైలాదులచే సేచనము చేయుచుండవలయును. ఇటుల నామేఢ్రద్వారమును వృద్ధిజేయవలయును. ఇటుల చికిత్సించియు నిరుద్ధమణిరోగము శమింపకయుండిన బుద్ధిమంతుఁడగువైద్యుఁడు సేవని యను

నాడియందు గాయము తగులక పైనియుద్ధమణిని శస్త్రముచే ఛేదించి పిదప సద్యక్షత రోగమునకు జెప్పియుండు చికిత్సలను చేయించవలయును.

## గ్రంథిత చికిత్స.

శ్లో॥ గ్రంథితం స్వేదితం నాడ్యాస్నిగ్ధోష్ణై రుపనాహయేత్ । 19½.

తా॥ గ్రంథితమను రోగమునకు నాడీస్వేదమును జేయించి పిదప స్నిగ్ధముగ నుష్ణముగనుండు ఉపనాహస్వేదమును జేయించవలయును.

## శతపోనకచికిత్స.

శ్లో॥ లింపేత్కషాయై స్సక్షౌద్రై ర్లిఖిత్వా శతపోనకమ్॥ 20.

తా॥ శతపోనకమను మేఢ్రరోగమును శస్త్రముచే ఛేదించి వగరురసముగల ద్రవ్యచూర్ణములో తేనెను కలిపి లేపనముజేయవలయును.

## రక్తార్బుదచికిత్స.

శ్లో॥ రక్తవిద్రధివత్కార్యా చికిత్సా శోణితార్బుదే। 20½.

తా॥ శోణితార్బుదరోగమునందు రక్తవిద్రధిరోగమునకు జెప్పియుండు చికిత్సలను జేయవలయును.

## అంగరోగోపచారము.

శ్లో॥ వ్రణోపచారం సర్వేషు యథా వస్థం ప్రయోజయేత్ ॥ 21.

తా॥ పైలింగరోగములన్నిటియందు ఆయాయవస్థానుగుణముగ అంతశ్శుద్ధి కషాయలేపన ఘృతతైలరసక్రియా చూర్ణాదియుపచారములను జేయించవలయును.

## యోనివ్యాపచికిత్స.

శ్లో॥ యోనివ్యాపత్సుభూయిష్ఠం శస్యతే కర్మవాతజిత్ । 21½.
స్నేహనస్వేదవస్త్యాదివాతజా సువిశేషతః ॥ 22.

తా॥ యోనిరోగములయందు తఱచుగా వాతమును పోఁగొట్టునట్టి స్నేహస్వేద వస్తికర్మ మొదలగు చికిత్సలంజేయవలయును. వాతజములైన యోనిరోగములయందు స్నేహస్వేదవస్త్యాది వాతహరచికిత్సలను మిక్కుటముగ జేయవలయును.

శ్లో॥ న హివాతాదృతే యోని ర్వనితానాం ప్రదుష్యతి। 22½.
అతో జిత్వా తమన్యస్య కుర్యా ద్దోషస్య భేషజమ్ ॥ 23.

తా॥ దుష్టవాతసంబంధము లేకనే యోనిరోగము జనించదు. కాఁబట్టి తొలుత వాతమునకు చికిత్సచేసి పిదప పిత్తాదిదోషములకు చికిత్స చేయవలయును.

### యోనిరోగమునందు బలాతైలాద్యుపయోగము.

శ్లో॥ పాయయేత బలాతైలం మిశ్రకం సుకుమారకమ్ ।
స్నిగ్ధస్విన్నాం తథా యోనిం దుస్థితాం స్థాపయేత్సమామ్॥ 24.
పాణినోన్నమయే జ్జిహ్మాం సంవృతాం వ్యధయేత్పునః ।
ప్రవేశయే న్నిస్సృతాం చ వివృతాం పరివర్తయేత్ ॥ 25.
స్థానాపవృత్తా యోని ర్హి శల్యీభూతా స్త్రియో భవేత్ । 25½.

తా॥ యోనిరోగముగల స్త్రీకి బలాతైలము మిశ్రకఘృతము సుకుమారకఘృతము అనువానిని పానము చేయించవలయును. మఱియు విషముగనుండు యాయోనికి స్నేహస్వేదకర్మలను జేయించి దానిని సరిగానుంచవలయును. అది వంకరగనుండిన చేతితో సరిగాచేయవలయును. సంకోచమును జెందియుండిన దానిని విశాలముగ చేయవలయును. వెలికి వచ్చియుండిన లోనప్రవేశింపఁజేయవలయును. తెఱవబడియుండిన దానిముఖము మూయునటుల చేయవలయును. స్వస్థానమునంచుండి జాఱి విషమముగనుండుయోని స్త్రీలకుమిగుల బాధను కలుగజేయును.

### యోనిరోగమునందు వమనాదికర్మలు.

శ్లో॥ కర్మభి ర్వమనాద్యై శ్చ మృదుభి ర్యోజయే త్స్త్రియమ్॥ 26.
సర్వత స్సువిశుద్ధాయా శ్శేషం కర్మ విధీయతే ।
వస్త్యభ్యంగపరీషేకప్రలేపపిచుధారణమ్ ॥ 27.

తా॥ యోనిరోగముగల స్త్రీకి మృదువైన వమనవిరేచనాదికర్మలను తొలుత జేయించవలయును. ఊర్ధ్వాధోభాగములయందు శుద్ధమైన శరీరముగల స్త్రీకి వస్తికర్మ అభ్యంజనము పరిషేకము ప్రలేపము పిచుధారణము మొదలగు చికిత్సలను జేయవలయును.

### యోనిరోగమునకు కాశ్మర్యాదిఘృతము.

శ్లో॥ కాశ్మర్యత్రిఫలాద్రాక్షా కాసమర్దనిశాద్వయైః ।
గుడూచీసైర్యకాభీరుశుకనాసాపునర్నవైః ॥ 28.
పరూషకై శ్చ విపచేత్ప్రస్థమక్షసమై ర్ఘృతాత్ ।

యోనివాతవికారఘ్నం తత్పీతం గర్భదం పరమ్ ॥ 29.

తా॥ పెద్దగుమ్ముడు, త్రిఫలములు, ద్రాక్ష, కసివింద, పసుపు, మ్రానిపసుపు, తిప్పతీఁగె, ములుగోరింట, పిల్లిపీచర, దుందిలము, గలిజేరు, పేరీత అనువానిని దినుసుకు కర్షప్రమాణముచొప్పున గ్రహించి కల్కముచేసి (1) ప్రస్థమావునెయ్యిలో కలిపి ఘృతపాకవిధిగ పాకముచేసి పానము చేయించిన స్త్రీలకు యోనిలో జనించు వాత రోగములు హరించుటయేగాక స్త్రీలు గర్భముకూడాధరింతురు.

## యోనిరోగమునకు వచాద్యుపయోగము.

శ్లో॥ వచోపకుంచి కాజాజీకృష్ణావృషకసైంధవమ్ ।
అజామోదాయవక్షారశర్కరాచిత్రకాన్వితమ్ ॥ 30.
పిష్ట్వా ప్రసన్నయా లోడ్య ఖాదే త్తద్ఘృతభర్జితమ్ ।
యోనిపార్శ్వార్తిహృద్రోగగుల్మార్శోవినివృత్తయే ॥ 31.

తా॥ వస, నల్లజీలకఱ్ఱ, జీలకఱ్ఱ, పిప్పళ్లు, అడ్డసరము, సైంధవలవణము, ఓమము, యవక్షారము, శర్కర, చిత్రమూలము వీనిని సమభాగములుగ గ్రహించి ప్రసన్నయను మద్యముతోనూరి దానిలోనే కలిపి నేతిచే వేయించి యిప్పించిన యోనిశూల, పార్శ్వశూల, ఱొమ్మునొప్పి, గుల్మము, అర్శస్సు అను నీరోగములు హరించును.

## యోనిరోగమునకు వృషకాదికల్కపానము.

శ్లో॥ వృషకం మాతులుంగస్య మూలాని మదయంతి కామ్ ।
పిబే న్మద్యై స్సలవణై స్తథా కృష్ణోపకుంచికే ॥ 32.

తా॥ ఋుషభకము, లేక అడ్డసరము, మాదీఫలపుచెట్టువేళ్లు, మల్లె వీనిని మద్యముతో నూరి దానిలోనే కలిపి సైంధవలవణమును చేర్చి పానము చేయించినను, పిప్పళ్లు, పెద్దజీలకఱ్ఱ వీనిని మద్యముతో నూరి మద్యములోనే కలిపి అందులో సైంధవలవణము చేర్చి పానము చేయించినను, యోనిశూలలు హరించును.

## యోనిరోగమునకు రాస్నాదిక్షీరము.

శ్లో॥ రాస్నాశ్వదంష్ట్రావృషకై శ్శృతం శూలహరం పయః । 32½.

తా॥ సన్నరాస్నము, పల్లేరు, ఋుషభకము అనువానిని సమభాగములుగ ఆవుపాలలో చేర్చి చక్కఁగకాఁచి యాపాలను పానము చేయించిన యోనిశూల హరించును.

### యోనిరోగమునందు పరిషేచనము.

శ్లో॥ గుడూచీత్రిఫలాదంతీక్వాథైశ్చ పరిషేచనమ్ ॥ 33.

తా॥ తిప్పతీఁగె, త్రిఫలములు, దంతివేళ్లు అనువానికషాయముచే సుఖోష్ణముగ యోనికి సేచనముచేయించిన శూలహరించును.

### యోనిశూలహరపిచువు.

శ్లో॥ నతవార్తాకినీకుష్ఠసైంధవామరదారుభిః ।
తైలాత్ప్రసాధితా ద్ధార్యః పిచుర్యోనౌ రుజాపహః ॥ 34.

తా॥ గ్రంథితగరము, పెద్దములక, చెంగల్వకోష్టు, సైంధవలవణము, దేవదారు అనువానిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి నువ్వులనూనెలో చేర్చి చక్కఁగ కాఁచి దానిలో ప్రత్తిని తడిపి యోనియందు ధరించిన శూల హరించును.

### పిత్తలయోనిచికిత్స.

శ్లో॥ పిత్తలానాం తు యోనీనాం సేకాభ్యంగపిచుక్రియాః ।
శీతాః పిత్తజితః కార్యా స్స్నేహనార్థం ఘృతాని చ ॥ 35.

తా॥ పిత్తప్రకోపముగల యోనులకు శీతస్పర్శముగలవిగ పిత్తహరముగ నుండు సేకము అభ్యంగము పిచుకర్మ వీనిని చేయించవలయును. ఘృతముచే స్నేహకర్మము సహితము చేయించవలయును.

### యోనిరోగమునకు శతావరీఘృతము.

శ్లో॥ శతావరీమూలతులాచతుష్కాత్ క్షుణ్ణపీడితాత్ ।
రసేన క్షీరతుల్యేన పాచయేత ఘృతాఢకమ్ ॥ 36.
జీవనీయై శ్శతావర్యామృద్వీకాభిః పరూషకైః ।
పిష్టైః ప్రియాలై శ్చాక్షాంశై ర్మధుకాద్విబలాన్వితైః ॥ 37.
సిద్ధశీతే తు మధునః పిప్పల్యాశ్చ పలాష్టకమ్ ।
శర్కరాయా దశపలం క్షిపేల్లిహ్యా త్పిచుం తతః ॥ 38.
యోన్యసృక్శుక్రదోషఘ్నం వృష్యం పుంసవనం పరమ్ ।
క్షతం క్షయమసృక్పిత్తం కాసం శ్వాసం హలీమకమ్ ॥ 39.
కామలా వాతరుధిరం విసర్పం హృచ్ఛిరోగ్రహమ్ ।
అపస్మారార్దితాయామమదోన్మాదాం శ్చ నాశయేత్ ॥ 40.

తా॥ చల్లపిల్లిగడ్డలు (4) తులములను గ్రహించి చక్కగనూరి రసమును పిండు కొని యారసమునకు సమము ఆవుపాలు (1) ఆఢకమావునెయ్యి వీనినొకటిగజేర్చి అందులో జీవనీయగణద్రవ్యములు చల్లపిల్లిగడ్డలు, ద్రాక్ష, పేరీత, మురళి, యష్టి మధుకము, ముత్తివపులగము, పెద్దముత్తవపులగము అనువానిని కర్షప్రమాణము చొప్పున గ్రహించి కల్కము చేసి కలిపి ఘృతపాకవిధిగ పక్వముచేసి చల్లారినపిదప దానియందు తేనె (8) పలములు, పిప్పళ్లు (8) పలములు పంచదార (10) పలములు చేర్చి దానిని కర్షప్రమాణము ప్రతిదినము సేవించుచుండిన యోనిశూల, రక్తదోషము, శుక్రదోషము, క్షతము, క్షయము, రక్తపిత్తము, కాసము, శ్వాసము, హలీమకము, కామల, వాతరక్తము, విసర్పకుష్టువు, ఱొమ్మునొప్పి, తలనొప్పి, అపస్మారము, అర్దిత వాతము, ఆయామవాతము, మదాత్యయము, ఉన్మాదము హరించును. వీర్యవృద్ధికలుగును. గర్భమును కలుగజేయును.

## యోనిరోగమునకు జీవనీయక్షీరపానము.

శ్లో॥ ఏవమేవ పయస్సర్పి ర్జీవనీయోపసాధితమ్ ।
గర్భదం పిత్తజానాం చ రోగాణాం పరమం హితమ్ ॥ 41.

తా॥ పైచెప్పిన ప్రకారము జీవనీయౌషధములతో బక్వము చేయఁబడిన యావుపాలను గాని నెయ్యినిగాని స్త్రీలకు పానము చేయించిన యోనిదోషము హరించి గర్భముధరింతురు. మఱియు నిది పిత్తజరోగములయందు మిగుల హితకరముగనుండును.

## యోనిరోగమునకు బలాదితైలము.

శ్లో॥ బలాద్రోణద్వయక్వాథే ఘృతతైలాఢకం పచేత్ ।
క్షీరే చతుర్గుణే కృష్ణాకాకనాసాసితాన్వితైః ॥ 42.
జీవంతీక్షీరకాకోళీస్థిరావీరర్ధిజీవకైః ।
పయస్యాశ్రావణీముద్గపీలుమాషాఖ్యపర్ణిభిః ॥ 43.
వాతపిత్తామయాన్ హత్వా పానాద్గర్భం దధాతి తత్ । 43½.

తా॥ (2) ద్రోణముల ప్రమాణము ముత్తవపులగకషాయములో ఆవునెయ్యి (1) ఆఢకము, నువ్వులనూనె (1) ఆఢకము, ఆవుపాలు (4) ఆఢకములు పోసి పిప్పళ్లు, కాకిదొండ, జీవంతి, క్షీరకాకోళి, ముయ్యాకుపొన్న, కాకోళి, ఋద్ధి, జీవకము, పిన్నమనుబాల, బోడతరము, పిల్లిపెసర, చాగ, కాలుమినుములు అనువానిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి కలిపి ఘృతపాకవిధిగపక్వము చేసి యాఘృతమును పానము చేయించిన వాతపిత్తరోగములు హరించి గర్భధారణము కలుగును.

## రక్తయోనిచికిత్స.

శ్లో॥ రక్తయోన్యామసృగ్వర్ణై రనుబంధ మపేక్ష్య చ ॥ 44.

యథా దోషోదయం యుంజ్యా ద్రక్తస్థాపన మౌషధం । 44½.

తా॥ రక్తయోనిరోగమునందు రక్తవర్ణముచే వాతాదిదోషసంబంధమును తెలిసికొని ఆయాదోషానుగుణముగ ఔషధములనిప్పించవలయును.

## పుష్యానుగచూర్ణము.

శ్లో॥ పాఠాజంబ్వామ్రయో ర్మధ్యం శిలోద్భేదం రసాంజనం ॥ 45.

అంబష్ఠాం శాల్మలీపిచ్ఛాం సమంగాం వత్సకత్వచం ।

బాహ్లీకబిల్వాతివిషాలోధ్రతోయదగైరికం ॥ 46.

శుంఠీమధూకమాచీకరక్తచందనకట్ఫలం ।

కట్వంగవత్సకానంతాధాతకీమధుకార్జునం ॥ 47.

పుష్యేగృహీత్వా సంచూర్ణ్య సక్షౌద్రం తండులాంభసా ।

పిబే దర్శస్వతీసారే రక్తం యశ్చోపవేశ్యతే ॥ 48.

దోషాజంతుకృతా యే చ బాలానాం తాంశ్చ నాశయేత్ ।

యోనిదోషం రజోదోషం శ్యావశ్వేతారుణాసితం ॥ 49.

చూర్ణం పుష్యానుగం నామ హితమాత్రేయపూజితం । 49½.

తా॥ చిరుబొద్ది, నేరేడువిత్తులు, మామిడివిత్తులు, శిలోద్భేదము (అనఁగాశిలాజిత్తు), రసాంజనము, అంబష్ఠా, (అనఁగాబలుసు), బూరుగుబంక, మంజిష్ఠ, కొడిశపట్ట, ఇంగువ, మారేడు, అతివస, లొద్దుగు, తుంగముస్తలు, కావిరాయి, సొంటి, ఇప్ప, మాచీకం, రక్తచందనము, గుముడుతేకు, దుందిలము, కొడిసె, తటకపింద, ఆరెపువ్వు, యష్టిమధుకము, కడిమి అనునీయౌషధులను పుష్యమాసములో పుష్యనక్షత్రములో సమభాగములుగ గ్రహించి చక్కఁగచూర్ణముచేసి బియ్యపు కడుగుతో కలిపి అందులో కొంచెము తేనెచేర్చి పానముచేయించిన అర్శస్సు అతిసారము రక్తస్రావము బాలురకు జనించు క్రిమిరోగము యివి శమించును. మఱియు నిది యోనిరోగమును నల్లగ తెల్లగ యెఱ్ఱగనుండు ఆర్తవదోషమును పోఁగొట్టును. పుష్యానుగచూర్ణమనఁబడును. ఆత్రేయమునిచే చెప్పఁబడినది.

## శ్లేష్మదుష్టయోనిచికిత్స.

శ్లో॥ యోన్యాం బలాసదుష్టాయాం సర్వం రూక్షోష్ణ మౌషధమ్॥ 50.

తా॥ శ్లేష్మముచే దూషింపఁబడిన యోనిగలవనితకు రూక్షగ ఉష్ణముగనుండు నౌషధము నిప్పించవలయును.

## యోనిరోగమునకు ధాతక్యాదితైలము.

శ్లో॥ ధాతక్యామలకీపత్ర స్రోతోజమధుకోత్పలైః ।
జంబ్వామ్ర సారకాసీసలోధ్రకట్ఫలతిందుకైః ॥ 51.
సౌరాష్ట్రికాదాడిమత్వగుదుంబరశలాటుభిః ।
అక్షమాత్రై రజామూత్రే క్షీరే చ ద్విగుణే పచేత్ ॥ 52.
తైలప్రస్థం తదభ్యంగపిచువస్తిషు యోజయేత్ ।
శూనోత్తానోన్నతా స్తబ్ధా పిచ్ఛిలా స్రావణీ తథా ॥ 53.
విప్లుతోపప్లుతా యోని స్సిధ్యేత్సస్ఫోటశూలినీ । 53½.

తా॥ మేకమూత్రము (2) ప్రస్థములు, ఆవుపాలు (2) ప్రస్థములు, నువ్వుల నూనె (1) ప్రస్థము వీనినొకటిగచేర్చి అందులో ఆరెపువ్వు, ఉసిరికయాకు, సౌవీరాంజనము, యష్టిమధుకము, నల్లకలువ, నేరేడువిత్తులు, మామిడివిత్తులు, పుష్పకాసీసము, లొద్దుగు, గుముడుకేకు, నల్లతుమికి, సౌరాష్ట్రికము, అనఁగా తువరిమున్న దానిమ్మబెరడు, మేడికాయ వీనిని దినుసుకు కర్ష ప్రమాణముచొప్పున చేర్చి తైలపాకవిధిగ పక్వముచేసి యాతైలమును అభ్యంగము పిచువు వస్తికర్మ వీనియందు ప్రయోగించిన రక్తస్రావముగలదియు పోట్లు శూల వీనితోఁగూడినదియు జిగటగనుండునదియునగు యోనిరోగము లన్నియు నివర్తించును

## యోనిరోగమునకు యవాన్నాద్యుపయోగము.

శ్లో॥ యవాన్న మభయారిష్టం సీధుతైలం చ శీలయేత్ ॥ 54.
పిప్పల్యయోరజః పథ్యా ప్రయోగాం శ్చ సమాక్షికాన్ । 54½.

తా॥ యవాన్నము, కరక్కాయ, అరిష్టము, సీధుఅనుమద్యములు, నువ్వుల నూనె, వీనిని యోనిరోగముగల వారికిప్పించుచుండవలయును. మఱియు పిప్పళ్ల చూర్ణము అయోభస్మము హారీతకీయోగములు అనుపానిని తేనెసహితముగ పలుమాఱు నిప్పించవలయును.

### యోనిరోగమునకు కాసీసాదిచూర్ణము.

శ్లో॥ కాసీసం త్రిఫలా కాంక్షీ సామ్రజంబ్వస్థిధాతకీ ॥ 55.
పైచ్ఛిల్యే క్షౌద్రసంయుక్తశ్చూర్ణో వైశద్యకారకః । 55½.

తా॥ కాసీసము, త్రిఫలములు, తువరిమన్ను, మామిడివిత్తులు, నేరేడువిత్తులు ఆరెపువ్వు అనువానిని సమభాగములుగ గ్రహించి చక్కఁగ చూర్ణముచేసి తేనెలో కలిపి యిప్పించిన జిగటగనుండు యోని శుద్ధంబగును.

### యోనిరోగమునకు పలాశాదిచూర్ణము.

శ్లో॥ పలాశధాతకీజంబూసమంగామోచసర్జజః ॥ 56.
దుర్గంధే పిచ్ఛిలే క్లేదస్తంభనశ్చూర్ణ ఇష్యతే ।
ఆరగ్వధాదివర్గస్య కషాయః పరిషేచనమ్ ॥ 57.
స్తబ్ధానాం కర్కశానాం చ కార్యం మార్దవకారకమ్ ।
ధారణం వేసవారస్య కృసరాపాయసస్య చ ॥ 58.

తా॥ మోగురు, ఆరె, నేరేడు, మంజిష్ట, బూరుగు, సర్జరసము అనువానిచూర్ణమును ప్రయోగించిన దుర్గంధముగ స్రావయుక్తముగ జిగటగనుండు యోనిరోగము హరించును. మఱియు ఆరగ్వధాదిగణద్రవ్యముల కషాయముచే సేచనము చేయించిన యోనియందలి దుర్గంధాది దోషములు శమించును స్తబ్ధముగ కఠినముగనుండు యోనుల యందు మృదుత్వమును గలుగఁజేయునట్టి వేసవారము కృసరము పాయసము వీనిని ధరింపఁజేయవలయును.

### దుర్గంధయోనిచికిత్స.

శ్లో॥ దుర్గంధానాం కషాయస్స్యాత్తైలం వా కల్కఏవ వా ।
చూర్ణో వా సర్వగంధానాం పూతిగంధాపకర్షణః ॥ 59.

తా॥ మంచివాసనగల యోషధీద్రవ్యములయొక్క కషాయమును గాని కల్కమును గాని చూర్ణమును గాని పైద్రవ్యములతోఁ బక్వముచేయఁబడిన తైలమును గాని ప్రయోగించిన యోనియందలి దుర్గంధము హరించును.

### వాతదుష్టయోనిచికిత్స.

శ్లో॥ శ్లేష్మలానాం కటుప్రాయాః సమూత్రా వస్తయో హితాః ।
పిత్తే సమధుకక్షీరాః వాతే తైలామ్లసంయుతాః ॥ 60.

తా॥ శ్లేష్మాధిక్యముగల యోనులకు మిక్కిలి కారముగలదిగ గోమూత్రము చేర్చఁబడినదిగనుండు వస్తికర్మలు పిత్తాధిక్యముగల యోనులకు యష్టిమధుకము ఆవు పాలు చేర్చఁబడినదిగనుండు వస్తికర్మలు వాతాధిక్యముగల యోనులకు నువ్వులనూనె, పులికడుగు అనువానితోఁ గూడియుండు వస్తికర్మలు హితకరంబులుగనుండును.

## సన్నిపాతయోనిచికిత్స.

శ్లో॥ సన్నిపాతసముత్థాయాః కర్మసాధారణం హితమ్ । 60½.

తా॥ సన్నిపాతజ యోనిరోగమునందు పైవాతాదియోనిరోగములకు జెప్పియుండు చికిత్సలనన్నిటిని చేయవలయును.

## శుద్ధయోనియందు గర్భధారణము.

శ్లో॥ ఏవం యోనిషు శుద్ధాసు గర్భం విందంతి యోషితః॥ 61.
అదుష్టే ప్రాకృతే బీజే జీవోపక్రమణే సతి । 61½.

తా॥ పైచెప్పినప్రకారము చికిత్సచేయుటవలన యోని శుద్ధంబైయుండి పురుషుని బీజము దోషరహితంబైయుండినచో స్త్రీలు గర్భమును ధరింతురు.

## శుక్రదోషచికిత్స.

శ్లో॥ పంచకర్మ విశుద్ధస్య పురుషస్యాపి చేంద్రియమ్ ॥ 62.
పరీక్ష్య వర్ణై ర్దోషాణాం దుష్టం తద్ఘ్నై రుపాచరేత్ । 62½.

తా॥ వమనవిరేచనాది కర్మలచే వరిశుద్ధుఁడుగనుండు పురుషుని యొక్క శుక్రమును తెలుపు మొదలగు వాతాదిదోషవర్ణంబులచే పరీక్షించి ఆ శుక్రము దుష్టంబై యుండినచో శుక్రదోషహరములైన యౌషధముల నిప్పించవలయును.

## ఫలసర్పి.

శ్లో॥ మంజిష్ఠాకుష్ఠతగరత్రిఫలాశర్కరావచాః ॥ 63.
ద్వేనిశే మధుకం మేదాదీప్యకః కటురోహిణీ ।
పయస్యాహింగుకాకోలీవాజిగంధాశతావరీః ॥ 64.
పిష్ట్వాऽక్షాంశైః ఘృతప్రస్థం పచేత్క్షీరా చ్చతుర్గుణమ్ ।
యోనిశుక్రప్రదోషేషు తత్సర్వేషు చ శస్యతే ॥ 65.

ఆయుష్యం పౌష్టికం మేధ్యం * ధన్యం పుంసవనం పరమ్ ।
ఫలసర్పి రితి ఖ్యాతం పుష్పే పీతం ఫలాయ యత్ ॥ 66.
మ్రియమాణప్రజానాం చ గర్భిణీనాం చ పూజితమ్ ।
ఏతత్పరం చ బాలానాం గ్రహఘ్నం దేహవర్ధనమ్ ॥ 67.

తా॥ మంజిష్ఠ, చెంగల్వకోష్టు, గ్రంథితగరము, త్రిఫలములు, పంచదార, వస, పసుపు, మ్రానిపసుపు, యష్టిమధుకము, మేద, ఓమము, కటుకరోహిణి, పిన్నమునుబాల, ఇంగువ, కాకోళి, పెన్నేరుగడ్డ, పిల్లిపీచర అనువానిని దినుసుకు కర్ష ప్రమాణము చొప్పున గ్రహించి కల్కముచేసి 1 ప్రస్థమావునేతిలో కలిపి అందులో 4 ప్రస్థములావుపాలనుచేర్చి ఘృతపాకవిధిగ పక్వము చేయవలయును. ఇది యోని దోషమునందును, శుక్రదోషమునందును మిగుల ప్రశస్తమైనది. ఆయుర్వృద్ధి, పుష్టి, బుద్ధి, సంతానము వీనిని గలుగజేయును. దీనిని స్త్రీలకు ఋతుకాలమునందు పానము చేయించిన గర్భము కలుగును. ఇది ఫలసర్పి యనఁబడును జనించినతోడనే మృతి జెందు శిశువులను ప్రసవించునట్టి స్త్రీలకును గర్భిణులకును మిగుల హితకరమైనది. బాలగ్రహదోషమునుపోఁగొట్టును.

చతుస్త్రింశాధ్యాయము - ముగిసెను.

---

* వర్ణ్యం.

శ్రీ ర స్తు.

# పంచత్రింశాధ్యాయము.

---

గుహ్యరోగాదులవలె విషము తత్క్షణమే ప్రాణములను హరించుటవలన గుహ్యరోగప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము విషప్రతిషేధాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## విషప్రతిషేధాధ్యాయ ప్రారంభము.

సూ॥ అథాతో విషప్రతిషేధం వ్యాఖ్యాస్యామః ।
ఇతి హ స్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ గుహ్యరోగ ప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము విష చికిత్సలను తెలియఁజేయుచునట్టి విషప్రతిషేధమను నీయధ్యాయమును వివరించెదము.

## విషోత్పత్తి.

శ్లో॥ మథ్యమానే జలనిధా వమృతార్థం సురాసురైః ।
జాతః ప్రాగమృతోత్పత్తేః పురుషో ఘోరదర్శనః ॥ 1.
దీప్తతేజా శ్చతుర్దంష్ట్రో హరిత్కేశోఽనలేక్షణః ।
జగద్విషణ్ణం తం దృష్ట్వా తేనాసౌ విషసంజ్ఞితః ॥ 2.
వ్యాంకృతో బ్రహ్మణా మూర్తి స్తత స్థావరజంగమే ।
సోఽధ్యతిష్ఠ న్నిజం రూపముజ్ఝిత్వా వంచనాత్మకమ్ ॥ 3.

తా॥ తొల్లి దేవాసురులు అమృతముకొఱకు సముద్రమును మథింపుచుండగా అమృతముత్పన్నమగుటకు మునుపు భయంకరమైన యాకారము గలవాఁడును జ్వలింపుచుండు తేజస్సు గలవాఁడును నాల్గుకోఱపండ్లు గలవాఁడును ఆకుపచ్చవర్ణమువంటి వెంట్రుకలు గలవాఁడును నిప్పువంటి నేత్రములు గలవాఁడునైన నొకపురుషుఁడు జనించెను. వానింజూచి లోకమంతయు విషాదమును జెందెను. దానంజేసి యాపురుషునికి విషమనుపేరు కలిగినది. పిదప యావిషపురుషుఁడు బ్రహ్మచేఆదరింపఁబడిన

వాఁడై వంచన స్వభావముగల నిజయాకారమును వదలి స్థావర జంగమరూపమైన శరీరమును ధరించెను. కావున విషము, స్థావరము జంగమము అని రెండువిధములుగ నుండును.

## స్థావరవిషలక్షణము.

శ్లో॥ స్థిరమత్యల్పణం వీర్యే యత్కందేషు ప్రతిష్ఠితమ్ ।
కాలకూటేంద్రవత్సాఖ్యశృంగీహాలాహలాదికమ్ ॥ 4.

తా॥ గడ్డలయందలి విషము స్థావర విషమనఁబడును. అది కాలకూటము ఇంద్రవత్సము శృంగి హాలాహలము అని పలువిధములుగ నుండును. ఇది అధికవీర్యముగలది. పండ్లు పూలు మొదలగు వానియందును స్థావరవిషముండును. అయితే గడ్డలోనుండు విషమువలె వీర్యవత్తరము కానేరదు.

"కాలకూటం వత్సనాభం శాంకుకం మూలకం దామ్మ వైరాటిము స్తకం శృంగీ పుండరీకం మహావిషం హాలాహలం మార్కటకం కాళపుష్పక మింద్రాయుధం తథా తైలమితి భేదాః ప్రకీర్తితాః"

కాలకూటము, వత్సనాభము, శాంకుకం, మూలకం, దామ, వైరాటి, ముస్తకము, శృంగి, పుండరీకము, మహావిషము, హాలాహలము, మర్కటకము, కాళపుష్పకము, ఇంద్రాయుధము, తైలము అని విషభేదములు గలవని సంగ్రహమునందు చెప్పఁబడియున్నది.

## జంగమవిషలక్షణము.

శ్లో॥ సర్పలూతాదిదంష్ట్రాసు దారుణం జంగమం విషమ్ । 4½.

తా॥ సర్పము, సాలెపురుగు మొదలగువాని కోఱలయందలి విషము జంగమ విషమనంబడును. ఇదియు దారుణముగ నేయుండును కొన్ని జంతువులకు గోళ్లు కొమ్ము మూత్రము మలము మొదలగువానియందును విషముండును.

## కృత్రిమాకృత్రిమవిషలక్షణము.

శ్లో॥ స్థావరం జంగమం చేతి విషం ప్రోక్త మకృత్రిమమ్ ॥ 5.
కృత్రిమం గరసంజ్ఞం తు క్రియతే వివిధౌషధైః ।
హంతి యోగవశేనాశు చిరా చ్చిరతరాచ్ఛతత్ ॥ 6.
శోఫపాండూదరోన్మాదదుర్నామాదీ౯ కరోతి చ ।

తా॥ పైచెప్పిన స్థావరము జంగమము అను రెండువిధములైన విషములు అకృత్రిమము. (అనఁగాస్వభావసిద్ధము) అనఁబడును. నానావిధౌషధములను చేర్చి చేయఁబడినవిషము గరమనిబఱంగును. ఇది కృత్రిమమయినది. మఱియు నీగరళమను విషము మనుజులను బహుకాలముమీఁదజంపును. లేక వాపు పాండువు ఉదరరోగము పైత్యము అర్శస్సు మొదలగు దారుణరోగములను కలుగఁజేయును.

విషస్వరూపము.

శ్లో॥ తీక్ష్ణోష్ణరూక్షవిశదం వ్యవాయ్యాశుకరం లఘు ॥ 7.
వికాసిసూక్ష్మమవ్యక్తరసం విషమపాకి చ ।
ఓజసోవిపరీతం తు తీక్ష్ణాద్యై రన్వితం గుణైః ॥ 8.
వాతపిత్తోత్తరం నౄణాం సద్యోహరతి జీవితమ్ । 8½.

తా॥ విషము తీక్ష్ణముగ, ఉష్ణముగ, రూక్షగ, విశదముగ, అతిశీఘ్రముగ శరీరమంతట వ్యాపించునదిగ, లఘువుగ, సూక్ష్మముగ, మధురాదిరసములు స్పష్టముగ తెలియకుండునదిగ, జీర్ణముకాకుండునదిగనుండును. విషము తీక్ష్ణాదిగుణములతోఁగూడి యుండుటవలన ఓజస్సునకు విరుద్ధముగనుండును. మఱియు నది వాతపిత్తముల బ్రకోపింపఁజేసి మనుజుల ప్రాణముల నతిశీఘ్రముగ పోఁగొట్టును.

విషోపద్రవము.

శ్లో॥ విషం హి దేహం సంప్రాప్య ప్రాగ్దూషయతి శోణితమ్ ॥ 9.
కఫపిత్తానిలాంశ్చాను సమం దోషాన్ సహాశయాన్ ।
తతో హృదయ మాస్థాయ దేహోచ్ఛేదాయ కల్పతే॥ 10.

తా॥ విషము శరీరమున బ్రవేశించి తొలుత రక్తమును దూషింపఁజేసి పిదప కఫపిత్తవాతములను వానివాని యాశయములతోడ నేకాలమునందు చెఱచి దుష్టరక్త కఫపిత్తవాతములతోడ హృదయమును జేరి స్రోతోమార్గములన్నిటి నడ్డగించి మనుజుని జంపును.

స్థావరవిషప్రథమవేగోపద్రవములు.

శ్లో॥ స్థావరస్యోపయుక్తస్య వేగే పూర్వే ప్రజాయతే ।
జిహ్వాయాః శ్యావతా స్తంభో మూర్ఛా త్రాసః క్లమో వమిః ॥

తా॥ స్థావరవిషముయొక్క ప్రథమవేగమున నాలుకయందు శ్యావవర్ణము శరీరమునందు స్తబ్ధత్వము మూర్ఛ వణుకు బడలిక వాంతి కలుగును.

## ద్వితీయవేగోపద్రవములు.

శ్లో॥ ద్వితీయే వేపథుః స్వేదో దాహః కంఠే చ వేదనా ।
విషం చామాశయం ప్రాప్తం కురుతే హృది వేదనామ్ ॥ 12.

తా॥ స్థావరవిషముయొక్క రెండవవేగమునందు వణుకు చెమట సర్వాంగతాపము గొంతులో నొప్పి కలుగును. విషము ఆమాశయమును జెందియుండినచో ఱొమ్మునందు విశేషనొప్పికలుగును.

## తృతీయవేగోపద్రవములు.

శ్లో॥ తాలుశోష స్తృతీయే తు శూలం చామాశయే భృశమ్ ।
దుర్బలే హరితే శూనే జాయతే చాస్య లోచనే ॥ 13.
పక్వాశయగతే తోదహిధ్మాకాసాంత్రకూజనమ్ । 13½.

తా॥ స్థావరవిషముయొక్క మూడవవేగమునందు లోదౌడ యెండిపోవును. ఆమాశయమునందు మిక్కుటముగశూల కలుగును. నేత్రములు దృష్టిశక్తిలేనివిగ ఆకుపచ్చవర్ణముగలవిగ ఉబ్బినవిగనగును. విషము పక్వాశయమును జేరియుండిన పోట్లు ఎక్కిళ్లు దగ్గు ప్రేగులరచుటకలుగును.

## చతుర్థవేగోపద్రవములు.

శ్లో॥ చతుర్థే జాయతే వేగే శిరస శ్చాతిగౌరవమ్ ॥ 14.

తా॥ స్థావరవిషముయొక్క నాల్గవవేగమునందు శిరమున మిక్కిలి గురుత్వము కలుగుటయే గాక ప్రథమాది విషవేగమునకుఁ జెప్పియుండు లక్షణములు కూడ కలుగును.

## పంచమవేగోపద్రవములు.

శ్లో॥ కఫప్రసేకో వైవర్ణ్యం పర్వభేదశ్చ పంచమే ।
సర్వదోషప్రకోపశ్చ పక్వాధానే చ వేదనా ॥ 15.

తా॥ అయిదవవేగమునందు కఫాధిక్యము నోటియందు నీరూరుట శరీరమునందు వికారవర్ణము గణుపులయందు నొప్పి వాతాదిత్రిదోషము లేక కాలమునందు ప్రకోపమును జెందుట పక్వాశయమునందు శూల కలుగును.

## షష్ఠసప్తమవేగోపద్రవములు.

శ్లో॥ షష్ఠే సంజ్ఞాప్రణాశశ్చ సుభృశం చాతిసార్యతే ।
స్కంధపృష్ఠకటీభంగో భవే న్మృత్యు శ్చ సప్తమే ॥ 16.

తా॥ ఆఱవవేగమున ప్రజ్ఞాభంగము విరేచనము కలుగును. ఏడవవేగమునందు భుజశిరములు వీపు నడుము వీనియందు నొప్పికలుగును. రసాదిసప్తధాతువులు విషముచే దూషింపఁబడుటవలన మరణము కూడ కలుగును.

## ప్రథమవిషవేగచికిత్స.

శ్లో॥ ప్రథమే విషవేగే తు వాంతం శీతాంబుసేచితమ్ ।
సర్పిర్మధుభ్యాం సంయుక్త మగదం పాయయే ద్ద్రుతమ్ ॥ 17.

తా॥ స్థావరవిషముయొక్క మొదటివేగమునందు ఆ రోగికి వమనము చేయించి శీతోదకముచే సేచనము చేయించి విషహరౌషధములను తేనె నెయ్యి వీనిలో కలిపి యిప్పించవలయును.

## ద్వితీయవిషవేగచికిత్స.

శ్లో॥ ద్వితీయే పూర్వవద్వాంతం విరిక్తం చానుపాయయేత్ । 17½.

తా॥ రెండవవేగమునందు తొలుత శీతోదకముచే సేచనము చేయించి పిదప వమనవిరేచనములను జేయించి విషహరౌషధముల నిప్పించవలయును.

## తృతీయవిషవేగచికిత్స.

శ్లో॥ తృతీయేఽగదపానం తు హితం నస్యం తథాంజనమ్ ॥ 18.

తా॥ మూఁడవవేగమునందు విష హరౌషధపానము, నస్యము, అంజనము, వీనిని చేయించవలయును

## చతుర్థపంచమషష్ఠసప్తమవిషవేగచికిత్స.

శ్లో॥ చతుర్థే స్నేహసంయుక్త మగదం ప్రతియోజయేత్ ।
పంచమే మధుకక్వాథమాక్షికాభ్యాం యుతమ్ హితమ్ ॥ 19.
షష్ఠేఽతిసారవత్సిద్ధి రవపీడ స్తు సప్తమే ।
మూర్ధ్ని కాకపదం కృత్వా సాసృక్వా పిశితమ్ క్షిపేత్ ॥ 20.

తా॥ విషముయొక్క నాల్గవవేగమునందు ఘృతాదిస్నేహ సహితముగ అవుషధముల నిప్పించవలయును. అయిదవవేగమునందు యష్టిమధుక కషాయము, తేనె, వీని తోడ అవుషధము నిప్పించవలయును. విషముయొక్క ఆఱవవేగమునందు అతిసార రోగమునకు జెప్పియుండు చికిత్సలను జేయవలయును. విషముయొక్క 7-వ వేగమునందు సూత్రస్థానముయొక్క రోగానుత్పాదనీయాధ్యాయములోఁ జెప్పిన అవపీడ స్వేదమును జేయించవలయును. లేక రోగిశిరమున కాకపదమును చ్ఛేదనమును చేయించి అందులో రక్తసహితముగనుండు జంతుమాంసముల నుంచవలయును.

## విషవేగమునందు యవాగూపానము.

శ్లో॥ కోశాతక్యగ్నికః పాఠా సూర్యవల్ల్యమృతాభయాః।
శేలు శ్శిరీషః కిణిహీహారిద్రే క్షౌద్రసాహ్వయా ॥ 21.
పునర్నవే త్రికటుకం బృహత్యౌ సారిబే బలా।
ఏషాం యవాగూం నిర్యూహే శీతాం సఘృతమాక్షికామ్ ॥
యుంజ్యాద్వేగాంతరే సర్వవిషఘ్నీం కృతికర్మణః।
తద్వన్మధూకమధుకపద్మకేసరచందనైః ॥ 23.

తా॥ చేదుబీర, చిత్రమూలము, చిరుబొద్ది, సూర్యవల్లి, తిప్పతీగె, కరక్కాయ, విరిగి, దిరిశనము, ఉత్తరేణు, పసుపు, మ్రానిపసుపు, వటమాక్షికము, తెల్లగలిజేరు, యెఱ్ఱగలిజేరు, త్రికటుకములు, చిన్నములక, పెద్దములక, సుగంధిపాల, నల్లసుగంధిపాల, ముత్తవపులగము, వీనికషాయములో యవాగు అనుగంజిని పక్వముచేసి అది చల్లారినపిదప దానియందు తేనె, నెయ్యి చేర్చి విషవేగమధ్యమునందు రోగికి పానము చేయించవలయును. ఇది అన్నివిషములను పోగొట్టును. ఇప్ప, యష్టిమధుకము, పద్మకేసరములు, చందనము వీనికషాయముతో పేయ యనుగంజిని పక్వముచేసి అందులో నెయ్యి, తేనెచేర్చి యిప్పించిన విషము హరించును.

## విషమునకు చంద్రోదయశాంతి.

శ్లో॥ అంజనం తగరం కుష్ఠం హరితాళం మనశ్శిలా।
ఫలినీ త్రికటుస్పృక్కా నాగపుష్పం సకేసరమ్ ॥ 24.
హరేణుమధుకం మాంసీ రోచనా కాకమాలికా।
శ్రీవేష్టకం సర్జరసః శతాహ్వా కుంకుమం బలా ॥ 25.
తమాలపత్రతాళీసభూర్జ్యోశీరే నిశాద్వయమ్।
కన్యోపవాసినీ స్నాతా శుక్లవాసా మధుద్రుతైః ॥ 26.
ద్విజా నభ్యర్చ్య తైః పుష్పైః కల్పయే దగదోత్తమమ్।
వైద్య శ్చాత్ర తదా మంత్రం ప్రయతాత్మా పఠేదిమమ్ ॥
నమః పురుషసింహాయ నమోనారాయణాయ చ।
యథాసౌ నాభిజానాతి రణే కృష్ణపరాజయమ్ ॥ 28.
ఏతేన సత్యవాక్యేన అగదో మే ప్రసిధ్యతు।
నమో వైడూర్యమాతే హుళుహుళు రక్షమాం సర్వవిషేభ్యః॥

గౌరి గాంధారి చండాళి మాతంగి స్వాహా ।
పిష్టే చ ద్వితీయో మంత్రః ఓం హరిమాయి స్వాహా ॥ 30.
అశేషవిషవేతాళగ్రహకార్మణపాప్మసు ।
మారకవ్యాధిదుర్భిక్షయుద్ధాశనిభయేషు చ ॥ 31.
పానవస్యాంజనాలేపమణిబంధాదియోజితః ।
ఏష చంద్రోదయో నామ శాంతి స్స్వస్త్యయనం పరమ్ ॥ 32.

తా॥ రసాంజనము, గ్రంథితగరము, చెంగల్వకోష్టు, హారిదళము, మణిశిల, ప్రేంకణము, త్రికటుకములు, స్పృక్క యను గ్రంథ్యము, నాగకేసరములు, రేణుకలు, యష్టిమధుకము, జటామాంసి, తవక్షీరి, కాచి, శ్రీవేష్టకము, సర్జరసము, పిల్లిపీచర, కుంకుమపువ్వు, ముస్తవపులగము, తమాలపత్రి, తాళిసపత్రి, భుజపత్రి, వట్టివేరు, పసుపు, మ్రానిపసుపు, ఈద్రవ్యములను సమభాగముగ గ్రహించవలయును. పిదప స్నానముచేసి తెల్లవస్త్రిమును ధరించి ఉపవాసముతోనుండు కన్యక పుష్యనక్షత్రమునందు బ్రాహ్మణపూజచేసి పైద్రవ్యములనెత్తితేనెలోతడిపి నూరి ఔషధమును సిద్ధముచేయవలయును. ఆసమయమున వైద్యవరుండు పరిశుద్ధుఁడై

" నమఃపురుషసింహాయ "

ఇత్యాదిమంత్రముల జపించుచుండవలయును. ఇది చంద్రోదయమనఁబడును. విషము, వేతాళగ్రహము, దారుణమైనవ్యాధి, దుర్భిక్షము, యుద్ధము మొదలగు నుపద్రవముల యందును పానవస్య, అంజనలేపమణిబంధాదులయందును ఉపయోగించిన హితము కలుగును. ఇది మిక్కిలి శ్రేష్ఠమైనయౌషధము.

## దూషీవిషలక్షణము.

శ్లో॥ జీర్ణం విషఘ్నౌషధిభిర్హతం వా దావాగ్నివాతాతపశోషితం వా। స్వభావతో వా న్వగుణైర్విహీనం యుక్తం దూషీవిషాఖ్యాం విషమభ్యుపైతి ॥ 33. వీర్యాల్పభావాదవిభావ్య మేత త్కఫావృతం వర్షగణానుబంధి । తేనార్దితో భిన్నపురీషవర్ణో దుష్టాస్రరోగీతృడరోచకార్తః ॥ 34. మూర్ఛ న్వమ న్గద్గదవాగ్వముహ్యే ద్భవేచ్చ దూష్యోదరలింగజుష్టః । ఆమాశయస్థే కఫవాతరోగీ పక్వాశయస్థేఽనిలపిత్తరోగీ ॥ 35. భవే న్నరో ధ్వస్తశిరోరుహాంగోవిలూనపక్ష స్స యథా

విహంగః । స్థితం రసాదిష్వథ వా విచిత్రా౯ కరోతి ధాతు
ప్రభవా౯ వికారా౯ ॥ 36.

తా॥ మిగులపాతదిగను లేక విషహరౌషధులచే వీర్యము పోఁగొట్టఁబడినదిగను లేక కార్చిచ్చు, ఎండ, గాలి, వీనిచే శోషింపఁబడినదిగను లేక స్వభావముగనే స్వల్పగుణముకలదిగను, నుండువిషము దూషీవిషమనఁబడును. ఇది స్వల్పవీర్యముగలదియగుటవలన దానిగుణము బయిటికి తెలియకనే కఫముతోఁజేరి యనేకవర్షములు శరీరములోనే యుండును. ఆదూషీవిషముచే పీడింపఁబడియుండువానికి మలమునందు వికారవర్ణముదుష్టరక్తరోగము, దప్పి, అరోచకము, మూర్ఛ, వాంతి, వాక్కు స్పష్టముగ లేకుండుట మోహము ఉదరరోగము ఇవి కలిగియుండును. ఈదూషీవిషము ఆమాశయమును జేరియుండినచో కఫవాతరోగము పక్వాశయమును జేరియుండిన వాతపిత్తరోగము కలుగును. దూషీవిషము రసాదిధాతువులనాశ్రయించియుండినచో మనుజుఁడు రెక్కలు విరిగినపక్షివలె వెంట్రుకలురాలి కృశించినశరీరముగలవాఁడుగనగును; లేక నానావిధములైన రోగములచే పీడింపఁబడును.

## దూషీవిషనామకారణము.

శ్లో॥ ప్రాగ్వాతాజీర్ణశీతా భ్రదివాస్వప్నాహితాశనైః ।
దుష్టం దూషయతే ధాతూ నతో దూషీ విషంస్మృతమ్ ॥ 37.

తా॥ పైవిషము తూర్పుగాలి అజీర్ణము శీతలద్రవ్యములు మేఘము పగటినిద్ర అహితాహారములు వీనిచే దుష్టంబై రసాదిధాతువులను చెఱచును. కావున దీనికి దూషీవిషమని పేరుకలిగినది.

## దూషీవిషచికిత్స.

శ్లో॥ దూషీవిషార్తం సుస్విన్నమూర్ధ్వం చాధశ్చ శోధితమ్ ।
దూషీవిషారిమగదం లేహయే న్మధునా ప్లుతమ్ ॥ 38.

తా॥ దూషీవిషముచే పీడింపఁబడియుండువానికి స్వేదకర్మ వమనవిరేచనము వీనిని చక్కఁగ చేయించి దూషీవిషములను పోఁగొట్టునట్టి ఇకచెప్పఁబోయెడు ఔషధములను మాక్షికమను తేనెతో నాకించవలయును.

## దూషీవిషహరద్రవ్యములు.

శ్లో॥ పిప్పల్యో ధ్యామకం మాంసీ రోధ్రమేలా సువర్చికా ।
కుటన్నటం నతం కుష్ఠం యష్టి చందనగైరికమ్ ॥ 39.

దూషీవిషారి ర్నామ్నాయం న చాన్యత్రాపి వార్యతే। 39½.

తా॥ పిప్పలి, ధ్యామలకమను గ్రంథ్యము, జటామాంసి, లొద్దుగు, ఏలకలు, చీకురువాయి, దుందిలము, గ్రంథితగరము, చెంగల్వకోష్టు, యష్టిమధుకము, చందనము, కావిరాయి యివి దూషీవిషారియనఁబడును. ఇతరౌషధములుండినను వానికంటె పైపిప్పళ్ళు మొదలగునవి దూషీవిషమును పోఁగొట్టుటయందు విశేషశక్తిగలదిగ నుండును.

## విషదిగ్ధవిద్ధచికిత్స.

శ్లో॥ విషదిగ్ధేన విద్ధస్తు పతామ్యతి ముహుర్ముహుః॥ 40.
వివర్ణభావం భజతే విషాదం చాశు గచ్ఛతి।
కీటై రివావృతం చాస్య గాత్రం చిమచిమాయతే॥ 41.
శ్రోణిపృష్ఠశిరస్కంధ సంధయస్స్యు స్సవేదనాః।
కృష్ణదుష్టాస్రవిస్రావీ తృణ్మూర్ఛాజ్వరదాహవాన్॥ 42.
దృష్టికాలుష్యవమథుశ్వాసకాసకరః క్షణాత్।
ఆరక్తపీతపర్యంతః శ్యావమధ్యోఽతిరుగ్వ్రణః॥ 43.
సూయతే పచ్యతే సద్యో గత్వా మాంసం చ కృష్ణతామ్।
ప్రక్లిన్నం శీర్యతే భీక్ష్ణం సపిచ్ఛిలపరిస్రవమ్॥ 44.
కుర్యా ద మర్మవిద్ధస్య హృదయావరణం ద్రుతమ్। 44½.

తా॥ విషముపూయఁబడిన శస్త్రముచే కొట్టఁబడినమనుజుఁడు పలుమాఱు బడలికను జెందును. వికారవర్ణము దుఃఖము వీనిని శీఘ్రముగ జెందును. మఱియు వాని యొక్క శరీరమునందు పురుగులచే కప్పఁబడియుండునటుల విశేషోపద్రవములు కలుగును. పిఱుదులు, వీపు, శిరము, భుజశిరములు, సంధులు వీనియందు నొప్పికలుగును. నల్లగనుండు దుష్టరక్తము స్రవించును. దప్పి, మూర్ఛ, జ్వరము, సర్వాంగతాపము, నేత్రములు కలకబారియుండుట, వాంతి, శ్వాసము, కాసము కలుగును. పైవ్రణము అంచులయందు కొంచెమెఱ్ఱగ పసుపువర్ణముగలదిగ మధ్యలోనల్లగ విశేషనొప్పితోఁ గూడినదిగ అతిత్వరలో పాకమును జెందునదిగనుండును. ఆవ్రణమునందలి మాంసము నల్లగనై స్రావముతోఁగూడి క్రిందికి జారిపడును. మర్మస్థానముతప్ప యితరస్థలముల యందు గాయము తగిలినవానికి అతిశీఘ్రముగ మూర్ఛకలుగును.

శ్లో॥ శల్యమాకృష్య తప్తేన లోహేనానుదహే ద్వ్రణమ్॥ 45.
అథ వా ముష్కకశ్వేతాసోమ త్వక్తామ్రవల్లితః।

శిరీషా గ్గ్రథనఖ్యాశ్చ క్షారేణ ప్రతిసారయేత్ ॥ 46.
శుకనాసా ప్రతివిషావ్యాఘ్రీమూలైశ్చ లేపయేత్ । 46½.

తా॥ విషముపూయఁబడిన శస్త్రముచే గాయముతగిలిన వానికి శరీరములో నాటియుండు శల్యమును తీసివేసి యాప్రణమును కాల్చినయినుముచే దహింపవలయును లేక మొక్కుపుచెట్టు, కలిగొట్టు, తెల్లతుమ్మ, మంజిష్ఠ, దిరిశనము, నల్లఉప్పి అనువానిక్షారములచే ప్రతిసారణమును జేయింపవలయును. దుందిలము, అతివస, వ్రాకుడు వీనివేళ్ళను నూరి పైవ్రణమునకు లేపనము చేయవలయును.

శ్లో॥ కీటదష్టచికిత్సాం చ కుర్యాత్తస్య యథార్థతః ॥ 47.

తా॥ విషముపూయఁబడిన శల్యముచే గాయముతగిలినవానికి పురుగుకాటునకు చెప్పియుండు చికిత్సలను చేయవలయును.

## దుర్గంధవ్రణచికిత్స.

శ్లో॥ వ్రణే తు పూతిపిశితే క్రియాపిత్తవిసర్పవత్ । 47½.

తా॥ వ్రణమునందలి మాంసము దుర్గంధముగలదిగనుండిన పిత్తవిసర్పమునకు చెప్పియుండు చికిత్సలను జేయవలయును.

## గరప్రయోగము.

శ్లో॥ సౌభాగ్యార్థం స్త్రియో భర్త్రే రాజ్ఞేవారాతిచోదితాః ॥ 48.
గరమాహారసంప్రుక్తంయచ్ఛంత్యాసన్నవర్తినః । 48½.

తా॥ భర్తను స్వాధీనపఱచుకొనుటకై స్త్రీలు భర్తలకు గరమును (అనఁగా కృత్రిమవిషమును) ఆహారములో కలిపి యిప్పింతురు. రాజులకు సమీపమునందుండు పరిచారకులు శత్రువుల ప్రేరణచే గరము నిప్పింతురు.

## గరలక్షణము.

శ్లో॥ నానాప్రాణ్యంగశమలవిరుద్ధౌషధిభస్మనామ్ ॥ 49.
విషాణాం చాల్పవీర్యాణాం యోగో గర ఇతి స్మృతః । 49½.

తా॥ నానాజంతువుల అవయవములు మలములు, ఉన్మాదాదివికారములను కలుగఁజేయు దోషములభస్మము, స్వల్పవీర్యముగలవిషము, వీనిని నొక్కటిగచేర్చి చేయఁబడినది గరమని చెప్పఁబడును.

## గరోపద్రవములు.

శ్లో॥ తేన పాండుః కృశోఽల్పాగ్నిః కాసశ్వాసజ్వరార్దితః ॥ 50.

వాయునా ప్రతిలోమేన స్వప్నచింతాపరాయణః ।
మహోదరయకృత్ప్లీహీ దీనవాగ్దుర్బలోఽలసః ॥ 51.
శోఫవాన్ సతతాధ్మాతః శుష్కపాదకరః క్షయీ ।
స్వప్నే గోమాయుమార్జారనకులవ్యాలవానరాన్ ॥ 52.
ప్రాయః పశ్యతి శుష్కాంశ్చ వనస్పతిజలాశయాన్ ।
మన్యతే కృష్ణమాత్మానం గౌరో గౌరం చ కాలకః ॥ 53.
వికర్ణనాసానయనం పశ్యే త్తద్విహతేంద్రియః ।
ఏతై రన్యైశ్చ బహుభిః క్లిష్టో ఘోరై రుపద్రవైః ॥ 54.
గరార్తో నాశమాప్నోతి కశ్చిత్సద్యో చికిత్సితః । 54½.

తా॥ పైగరమును భుజించినవానికి శరీరమునందు తెలుపువర్ణము కృశత్వము, అగ్నిమాంద్యము, కాసము, శ్వాసము, జ్వరము, ప్రతిలోమముగనుండు వాతముచే వికారస్వప్నములు, ఎల్లపుడుచింత, మహోదరము, యకృత్తు, ప్లీహము, దీనతగలమాటలు, బలహాని, ఆలస్యము, వాపు, ఎల్లపుడుకడుపుబ్బరము, కాళ్ళుచేతులయందు కృశత్వము క్షయరోగము కలుగును. మఱియు నక్క, పిల్లి, ముంగిస, సర్పము, కోఁతి, మొదలగునవి స్వప్నమునందగుపడుట, తటాకము, వృక్షములు, యివి యెండియుండునటుల స్వప్నమున గోచరించుట, స్వభావముగ యొజ్జ్వవర్ణముగల తనశరీరము నల్లగనగుపడుట, తనకు చెవులు, ముక్కు, కండ్లు, మొదలగునవి యుండియు లేనటుల నగుపడుట, ఇత్యాదియుపద్రవములు కలుగును. మఱియు గరసబంధముకలవాఁడు, పైయుపద్రవములచేతను ఇతరయనేకదారుణ ఉపద్రవముల చేతను పీడింపఁబడినవాఁడై మరణము నొందును. గరమును భుజించినవానికి తక్షణమే చికిత్సఁజేయనిచో గరములోఁజేర్పఁబడిన యౌషధములయొక్క వీర్యముచేత తక్షణమే మరణమును జెందును.

## గరార్తచికిత్స.

శ్లో॥ గరార్తో వాంతవాన్ భుక్త్వా తత్పథ్యం పానభోజనమ్ ॥ 55.
శుద్ధహృచ్ఛీలయే ద్ధేమసూత్రస్థానవిధేః స్మరన్ । 55½.

తా॥ గరముచే పీడింపఁబడినవానికి వమనము జేయించి పథ్యకరమైన యన్నపానాదుల నిప్పించి.

"శుద్ధేహృది తతశ్శాణం హేమచూర్ణస్య దాపయేత్ ।"

అని సూత్రస్థానములోఁజెప్పియుండు విధిప్రకారము స్వర్ణచూర్ణమునిప్పించవలయును

### గరోపద్రవహరలేపము.

శ్లో॥ శర్కరాక్షౌద్రసంయుక్తం చూర్ణం తాప్య సువర్ణయోః॥ 56.
లేహః ప్రశమయత్యుగ్రం సర్వయోగకృతం విషమ్ । 56½.

తా॥ ధాతుమాక్షికచూర్ణము, సువర్ణచూర్ణము, వీనిని తేనె, శర్కరతోడ కలిపి నాకించిన దారుణమైనగరవిషములన్నియు శమించును.

### గరోపద్రవహరచూర్ణము.

శ్లో॥ మూర్వామృతానతకణాపటోలీచవ్యచిత్రకాః ॥ 57.
వచాముస్తవిడంగాని తక్రకోష్ణాంబుమస్తుభిః ।
పిబేద్రసేన వామ్లేన గరోపహతపావకః ॥ 58.

తా॥ చాగ, తిప్పతీఁగ, గ్రంథితగరము, పిప్పళ్ళు, చేతిపొట్ల, చవ్యము, చిత్రమూలము, వస, తుంగముస్తలు వాయువిడంగములు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముజేసి మజ్జిగతోఁగాని కొంచముష్ణముగనుండు నుదకముతోఁగాని పెరుగుమీఁదిమీఁగడతోఁగాని పుల్లగనుండుమాదీఫలము మొదలగు రసములతోఁగాని పానము జేయించిన గరసంబంధమువలన కలిగినఅగ్నిమాంద్యము శమించును.

### గరోపద్రవహరకషాయము.

శ్లో॥ పారావతామిషశటీపుష్కరాహ్వం శృతం హిమమ్ ।
గరతృష్ణారుజాకాసశ్వాసహిధ్మాజ్వరాపహమ్ ॥ 59.

తా॥ పావురపిట్టమాంసము, కచోరములు, పుష్కరమూలము వీనిని సమభాగములుగ నుదకములోవైచి చక్కఁగకాఁచి చల్లార్చి పానము జేయించిన, గరము, దప్పి, కాసము, శ్వాసము, ఎక్కిళ్లు, జ్వరము, హరించును.

### విషసంకటలక్షణము.

శ్లో॥ విషప్రకృతికాలాన్నదోషదూష్యాదిసంగమే ।
విషసంకటముద్దిష్టం శతస్యైకోఽత్రజీవతి ॥ 60.

తా॥ పిత్తప్రకృతి, వర్షాకాలము, విరుద్ధాన్నము, సర్పాదివిషము, పిత్తము, రక్తము, సాత్మ్యము ఇవి యొక్కటిగజేరినచో విషసంకటమని చెప్పఁబడును. ఆవిష సంకటముగలవారిలో నూటికొక్కఁడుజీవించును.

### విషవృద్ధికరద్రవ్యములు.

శ్లో॥ క్షుత్తృష్ణాఘర్మదౌర్బల్యక్రోధశోకభయశ్రమైః ।

అజీర్ణవర్చో ద్రవతః పిత్తమారుతవృద్ధిభిః ॥ 61.
తిలపుష్పఫలాఘ్రాణభూబాష్పఘనగర్జితైః ।
హస్తిమూషికవాదిత్రనిస్స్వనై ర్విషసంకటైః ॥ 62.
పురోవాతోత్పలామోదమదనై ర్వర్ధతే విషమ్ । 62½.

తా॥ ఆకలి, దప్పి, దుఃఖము, బలహీని, కోపము, చెమట, భయము, ఆయాసము, అజీర్ణము, ద్రవరూపమైన యాహారము, పిత్తవాతప్రకోపము, నువ్వులు, నువ్వులపుష్పముల నాఘ్రాణించుట, భూబాష్పము, (అనఁగా వర్షాకాలములో భూమియందుండి వెడలు నొకవిధమైన ఆవిరి, ఉరుములు, ఏనుఁగగర్జన, ఎలుక కూఁత, వాద్యశబ్దము, పైజెప్పిన విషసంకటములు, తూర్పుగాలి, నల్లకలువవాసన, కామము, వీనిచే విషమువృద్ధిఁజెందును.

వర్షాదికాలవిషస్వరూపము.

శ్లో॥ వర్షాసు చాంబుయోనిత్వా త్సంక్లేదం గుడవద్గతమ్ ॥ 63.
విసర్పతి ఘనాపాయే తదగస్త్యో హినస్తిచ ।
ప్రయాతి మందవీర్యత్వం విషం తస్మాద్ఘనాత్యయే ॥ 64.

తా॥ విషము నీటిలో జనించినదికావున వర్షాకాలమునందు బెల్లమువలె ద్రవరూపము నొంది శరీరమందంతటవ్యాపించును. శరత్కాలమునందు విషమునకు వీర్యము తగ్గిపోవును.

విషప్రకృత్యాదిజ్ఞానావశ్యకత్వము.

శ్లో॥ ఇతి ప్రకృతిసాత్మ్యర్తుస్థానవేగబలాబలమ్ ।
ఆలోచ్య నిపుణం బుధ్యా కర్మానంతర మాచరేత్ ॥ 65.

తా॥ పైజెప్పినప్రకారము ప్రకృతిసాత్మ్యము ఋతువులు, స్థానము వేగము వీనిబలాబలమును చక్కఁగఁపర్యాలోచించి పిదప చికిత్సలను జేయవలయును.

శ్లైష్మికవిషచికిత్స.

శ్లో॥ శ్లైష్మికం వమనై రుష్ణరూక్షతీక్ష్ణైః ప్రలేపనైః ।
కషాయకటుతిక్తైశ్చ భోజనై శ్శమయే ద్విషమ్ ॥ 66.

తా॥ శ్లైష్మికవిషమును వమనములచేతను ఉష్ణముగ రూక్షగ తీక్ష్ణముగనుండు పట్టులచేతను వగరుగ కారముగ చేదుగనుండు ఆహారములచేతను శమింపజేయవలయును.

### పైత్తికవిషచికిత్స.

శ్లో॥ పైత్తికం స్రంసనైః స్సేకప్రదేహైర్భృశశీతలైః।
కషాయతిక్తమధురైర్ఘృతయుక్తైశ్చ భోజనైః॥ 67.

తా॥ పిత్తాధిక్యముగల విషమును విరేచనములచేతను మిక్కిలి శీతలముగనుండు సేకలేపములచేతను వగరుగ చేదుగ తియ్యగ ఘృతసహితముగనుండు నాహారముల చేతను శమింపఁజేయవలయును.

### వాతికవిషచికిత్స.

శ్లో॥ వాతాత్మకం జయేత్స్వాదుస్నిగ్ధామ్లలవణాన్వితైః।
సఘృతైర్భోజనైః స్లేపైస్తథైవ పిశితాశనైః॥ 68.
నాఘృతం స్రంసనం శస్తం ప్రలేపో భోజ్యమౌషధమ్।

తా॥ వాతికవిషమును మధురముగ స్నిగ్ధముగ ఆమ్లలవణరసములతోఁగూడినదిగ నెయ్యిచేర్చఁబడినదిగనుండు భోజనములచేతను పట్టులచేతను మాంసాహారములచేతను శమింపఁజేయవలయును. విషమునందు ఘృతమును చేర్చక విరేచనమునుగాని పట్టులనుగాని ఆహారమునుగాని ఔషధమునుగాని చేయించకూడదు.

### విషమునందుఘృతమునకు శ్రేష్ఠత్వము.

శ్లో॥ సర్వేషు సర్వావస్థేషు విషేషు నఘృతోపమమ్॥ 69.
విద్యతే భేషజం కించిద్విశేషాత్ప్రబలేఽనిలే। 69½.

తా॥ అన్నివిషములయందును విషోపద్రవావస్థలయందును నేతితో సమానమైనయౌషధమేదియు లేదు. వాతప్రకోపముతోఁగూడియుండు విషమునందు మిక్కుటముగ నేతినిప్పించవలయును.

### సాధ్యాసాధ్యవిషములు.

శ్లో॥ అయత్నాచ్ఛ్లేష్మికం సాధ్యం యత్నాత్పిత్తాశయాశ్రయం॥
వాదుస్సాధ్య మసాధ్యంను వాతాశయగతం విషమ్। 70½.

తా॥ కఫముతోఁజేరియుండు విషము స్వల్పప్రయత్నముచే సుఖసాధ్యంబగును. పిత్తాశయమునాశ్రయించియుండు విషము కడుకష్టముమీఁద సాధ్యంబగును. వాతాశయమునాశ్రయించియుండు విషము మిక్కిలి కష్టసాధ్యము లేక అసాధ్యము.

పంచత్రింశాధ్యాయము - ముగిసెను.

శ్రీ ర స్తు.

# షట్త్రింశాధ్యాయము.

---

విషప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము సర్వవిషప్రతిషేధాధ్యాయము చెప్పఁబడుచున్నది.

## సర్వవిషప్రతిషేధాధ్యాయప్రారంభము.

సూ॥ అథాత స్సర్వవిషప్రతిషేధం వ్యాఖ్యాస్యామః ।
ఇతి హ స్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ విషప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము సర్వవిషములచికిత్సలను తెలియఁబఱుచునట్టి సర్వవిష ప్రతిషేధమను నీయధ్యాయమును వివరించెదము.

## దర్వీకరాదిసర్పభేధములు.

శ్లో॥ దర్వీకరా మండలినో రాజీమంతశ్చ పన్నగాః ।
త్రిధా సమాసతో భౌమా భిద్యంతే తే త్వనేకధా॥ 1.
వ్యాసతో యోనిభేదేన నోచ్యంతే నుపయోగినః । 1½.

తా॥ భూమియందు నివసించు సర్పములు దర్వీకరము, మండలి, రాజీమంతము అని 3 విధములు. మఱియు పైసర్పములు యోనిభేదంబులచే అనేకవిధములుగ నుండును. అవి చికిత్సయందుపయోగ రహితములుగ నుండుటంజేసి యిచటవిస్తారముగ వాని భేదములను గ్రంథకర్త చెప్పఁడయ్యె.

## దర్వీకరాదివిషలక్షణము.

శ్లో॥ విశేషాద్రూక్షకటుక మమ్లోష్ణం స్వాదుశీతలమ్॥ 2.
విషం దర్వీకరాదీనాం క్రమా ద్వాతాదికోపనమ్ । 2½.

తా॥ దర్వీకరము, మండలి, రాజీమంతము అనునీ 3 విధములైన సర్పముల యొక్క విషము రూక్షగ కారముగ పుల్లగ ఉష్ణముగ కొంచెము తియ్యగ శీతలముగ నుండును. యథాక్రమముగ వాతాదులను ప్రకోపింపఁజేయును. విషములన్నియు రూక్షాదిగుణయుక్తంబులుగ నుండునని పూర్వాధ్యాయమునందే చెప్పఁబడియున్నది

అయినను దర్వీకరము మొదలగు సర్పవిషములకు పైరూక్షాదిగుణములు విశేషముగ కలిగియుండునని తెలియచేయుటకై మరల నీయధ్యాయమునందును తంత్రకారుఁడు చెప్పియున్నాఁడు.

దర్వీకరాదివిషవృద్ధికాలము.

శ్లో॥ తారుణ్యమధ్యవృద్ధత్వేవృష్టిశీతాతపేషు చ ॥ 3.

విషోల్బణాభవంత్యేతే వ్యంతరాబుతుసంధిషు । 3½.

తా॥ పైచెప్పిన దర్వీకరాది సర్పములకు యౌవన మధ్యమ వార్ధక్య దశల యందును వర్షాకాలమైన శ్రావణము మొదలగు నాల్గుమాసములు శీతకాలమైన మార్గశిరము మొదలగు నాల్గుమాసములు యెండకాలమైన చైత్రము మొదలగు నాల్గుమాసములు వీనియందును యథాక్రమముగ విషము అధికముగనుండును సంకరజాతులైన పాములకు ఋతుసంధులయందు విషాధిక్యము కలిగియుండును.

దర్వీకరలక్షణము.

శ్లో॥ రథాంగలాంగలఛత్ర స్వస్తికాంకుశధారిణః॥ 4.

ఫణిన శ్శీఘ్రగతయ స్సర్పా దర్వీకరా స్స్మృతాః। 4½.

తా॥ చక్రము, నాగేలు, గొడుగు, స్వస్తికము, అంకుశము, యీచిహ్నములతోఁగూడిన పడిగలుగలవియు అతి వేగముతో పరుగిడునవియునగు సర్పములు దర్వీకరములని ఋషులచేఁ జెప్పఁబడును.

మండలిలక్షణము.

శ్లో॥ జ్ఞేయా మండలినో భోగా మండలై ర్వివిధై శ్చితాః ॥ 5.

ప్రాంశవో మందగమనాః

తా॥ స్వల్పశరీరముగలవియు నానాప్రకారములగు మండలములతోఁగూడినవియు నిడుపుగనుండునవియు అతి వేగముతోఁగూడినవియునగు సర్పములు మండలియని తెలిసికొనవలయును.

రాజీమల్లక్షణము.

శ్లో॥ రాజీమంత స్తురాజిభిః ।

స్నిగ్ధావిచిత్రవర్ణాభి స్తిర్యగూర్ధ్వం విచిత్రితాః ॥ 6.

తా॥ నానావిధవర్ణములతోఁగూడి అడ్డముగ నిడుపుగ వ్యాపించియుండు రేఖలుగలసర్పములు రాజీమంతములనఁబడును.

### గోధాసుతలక్షణము.

శ్లో॥ గోధాసుతస్తు గాధేరో విషే దర్వీకరై స్సమః।
చతుష్పాత్

తా॥ గాధేరము (అనఁగా ఉడుము) దర్వీకరసర్పవిషమువంటి విషముగలదిగ నాల్గుకాళ్ళతోఁగూడినదిగనుండును.

### సంకరజాతివ్యంతరసర్పలక్షణము.

శ్లో॥ వ్యంతరాః విద్యాదేతేషామేవ సంకరాత్ ॥ 7.
వ్యామిశ్రలక్షణా స్తేహి సన్నిపాతప్రకోపనాః । 7½.

తా॥ పైచెప్పిన దర్వీకరాది సర్పములయొక్క సంకరమువలన జనించినసర్పములు వ్యంతరములనఁబడును. వీనికి పైదర్వీకరాది సర్పములకుఁ జెప్పియుండు లక్షణములు కలిసియుండును. వీని విషముసన్నిపాతమును ప్రకోపింపఁజేయును.

### సర్పదంశకారణము.

శ్లో॥ ఆహారార్థం భయాత్పాదస్పర్శా దతివిషా త్క్రుధః ॥ 8.
పాపవృత్తితయా వైరా ద్దేవర్షియమచోదనాత్ ।
దశంతి సర్పా స్తేషూక్తం విషాధిక్యం యథోత్తరమ్ ॥ 9.

తా॥ ఆహారముకొఱకును భయమువలనను కాళ్ళచేత్రొక్కుటవలనను విషము వృద్ధిఁజెందియుండుటవలనను కోపమువలనను పాపస్వభావముచేతను ద్వేషమువలనను దేవతలు ఋషులు యముఁడు వీరిప్రేరేపణవలనను సర్పములు మనుజాదులనుకఱచును. పైసర్పకాటులలోనొకదానికన్న నొకటివిషాధిక్యము గలదిగనుండును. (అనఁగా ఆహారముకొఱకు కఱచిన కాటునకన్న భయములవలన కఱచిన కాటువందు విషము అధికముగనుండును). ఇట్లు తెలిసికొనవలెను.

శ్లో॥ ఆదిష్టాత్కారణం జ్ఞాత్వా ప్రతికుర్యా ద్యథా యథమ్ । 9½.

తా॥ పైచెప్పిన దర్వీకరాదిసర్పములు కఱచుటకు కారణములను చక్కఁగ తెలిసికొని వానివానికి తగినట్లు చికిత్సలను జేయవలయును.

### వ్యంతరస్వరూపము.

శ్లో॥ వ్యంతరః పాపశీలత్వా న్మార్గమాశ్రిత్య తిష్ఠతి ॥ 10.

తా॥ వ్యంతరములను సర్పములు పాపిష్ఠస్వభావముగలవియగుటంజేసి యెల్లప్పుడు మనుజాదులు సంచరించునట్టి మార్గములయందు సంచరించుచుండును.

## తుండాహతాదిసర్పదంశలక్షణము.

శ్లో॥ యత్ర లాలాపరిక్లేదమాత్రం గాత్రే ప్రదృశ్యతే।
నతు దంష్ట్రాకృతం దంశం తత్తుండాహత మాదిశేత్ ॥ 11.
ఏకదంష్ట్రాపదం ద్వేవా వ్యాలీఢాఖ్యమశోణితమ్।
దంష్ట్రాపదే సరక్తే ద్వే వ్యాలుప్తం త్రీణి తాని తు ॥ 12.
మాంసచ్ఛేదాదవిచ్ఛిన్న రక్తవాహీనిదంష్ట్రికమ్।
దంష్ట్రాపదాని చత్వారి తద్వద్దష్టనిపీడితమ్ ॥ 13.
నిర్విషం ద్వయ మత్రాద్య మసాధ్యం పశ్చిమం వదేత్ ।

తా॥ మనుజునియొక్క శరీరమున సర్పముయొక్క కోరలుతగులక దాని జొల్లు మాత్రము తగిలియుండిన నది తుండాహతమనియు, (1) లేక (2) కోరలుతగిలి రక్తము వెడలకయుండిన నది వ్యాలీఢమనియు, (2) కోరలు దృఢముగ తగిలి రక్తముతోఁ గూడియుండినది వ్యాలుప్తమనియు (3) కోరలుగట్టిగతగిలి మాంసముఛేదింపఁబడి ధారగారక్తము స్రవించుచుండిన నది దష్టకమనియు (4) కోరలు దృఢముగతగిలి ధారగరక్తముస్రవించుచుండిననది దష్టనిపీడితమనియు చెప్పఁబడును. వానిలో తుండాహతము, వ్యాలీఢము అనురెండును విషరహితములుగనుండును. వ్యాలుప్తము దష్టకము అనురెండును కష్టసాధ్యము. దష్టనిపీడితమనునది అసాధ్యము.

## సర్పవిషలక్షణము.

శ్లో॥ విషమాహేయమప్రాప్య రక్తం దూషయతే వపుః ॥ 14.
రక్తమణ్వపితు ప్రాప్తం వర్ధతే తైలమంబువత్ । 14½.

తా॥ సర్పవిషమునకు రక్తసంబంధముకలుగక శరీరము చెడనేరదు. అవిషము స్వల్పరక్తముతో సంబంధించిన నుదకములో నువ్వులనూనె స్వల్పముతగిలిన నుదకమంతయు నెటుల వ్యాపించునో నటుల శరీరమంతయు వ్యాపించును.

## సర్వాంగాభిహతలక్షణము.

శ్లో॥ భీరోస్తు సర్పసంస్పర్శా ద్భయేన కుపితోఽనిలః ॥ 15.
కదాచిత్కురుతే శోఫం సర్వాంగాభిహతం తు తత్ । 15½.

తా॥ భయపడుస్వభావముగలవానికి సర్పముతాకుటవలన విశేషభయముకలిగి దానిచే వాతముప్రకోపించి ఒకానొకప్పుడుశరీరమున వాపునుగలుగజేయును. అది సర్వాంగాభిహతమని చెప్పఁబడును.

## శంకావిషలక్షణము.

శ్లో॥ దుర్గాంధకారే విద్ధస్య కేనచి ద్దష్టశంకయా ॥ 16.
విషోద్వేగో జ్వరశ్ఛర్దిర్మూర్ఛా దాహోఽపివా భవేత్ ।
గ్లాని ర్మోహాతిసారో వా తచ్ఛంకావిషముచ్యతే ॥ 17.

తా॥ గాఢాంధకారములో నేదైన నొకజంతువుచే గాయముతగిలినవానికి పాముకఱచినదన్న సందేహముచేవిషవేగము జ్వరము వాంతి మూర్ఛ సర్వాంగతాపము లేక బడలిక మోహము అతిసారముకలుగును. యిదిశంకావిషమని చెప్పఁబడును.

## సవిషనిర్విషలక్షణము.

శ్లో॥ తుద్యతే సవిషోదంశః కండూశోఫరుజాన్వితః ।
దహ్యతే గ్రథితః కించిద్విపరీతస్తు నిర్విషః ॥ 18.

తా॥ విషముతోఁగూడియుండు కాటుకందుపోట్లు దురద వాపు శోఫ నొప్పి తాపము కొంచెము ఉంటకట్టియుండుట ఈలక్షణము లుండును. ఇట్టిలక్షణములు లేకుండినది నిర్విషమని తెలిసికొనవలయును.

## దర్వీకరాదిప్రథమవిషవేగాద్యుపద్రవములు.

శ్లో॥ పూర్వేదర్వీకృతాం వేగే దుష్టం స్రావీభవత్యసృక్ ।
శ్యావతా తేన వక్త్రాదౌ సర్పంతీవ చ కీటకాః ॥ 19.
ద్వితీయే గ్రంథయో వేగే తృతీయే మూర్ధ్ని గౌరవమ్ ।
దుర్గంధో దంశవిక్లేద శ్చతుర్థేష్ఠీవనం వమిః ॥ 20.
సంధివిశ్లేషణం తంద్రా పంచమే పర్వభేదనమ్ ।
దాహో హిధ్మా చ షష్ఠే చ హృత్పీడాగాత్రగౌరవమ్॥ 21.
మూర్ఛా విపాకో ఽతిసారః ప్రాప్య శుక్రం తు సప్తమే ।
స్కంధపృష్ఠకటీభంగ స్సర్వచేష్టానివర్తనమ్ ॥ 22.

తా॥ దర్వీకరమనుసర్పముయొక్క మొదటివిషవేగమున శ్యావవర్ణముగల దుష్టరక్తము స్రవించును. దానిచేతముఖము కండ్లు నాలుక వీనియందు శ్యావవర్ణము కలుగును. శరీరమంతట పురుగులు సంచరించునట్లుండును. దర్వీకరమను సర్పముయొక్క రెండవవిషవేగమునందు గ్రంథులు మూఁడవవిషవేగమునందు శిరోగురుత్వము దుర్గంధము కఱచిన స్థలమునందుచల్లగనుండుట, నాల్గవవిషవేగమునందు కారియామియాట వాంతి శరీరసంధులు జారిపోవుట ఆలస్యము అయిదవవిషవేగమునందు గణుపులయందు

నొప్పి సర్వాంగతాపము ఎక్కిళ్లు, ఆఱవవేగమున బొమ్మనొప్పి, శరీరగురుత్వము మూర్ఛ, అజీర్ణము, అతిసారము, ఏడవవేగమునందు విషము శుక్రస్థానమును జేరుట వలన భుజశిరములయందును నడుమునందును వీపునందును నొప్పి, హస్తపాదాదులు చలనము లేకుండుట కలుగును.

## మండలివిషప్రథమవేగాద్యుపద్రవములు.

శ్లో॥ అథ మండలినా దష్టస్య దుష్టం పీతీభవత్యసృక్ ।
తేన పీతాంగతా దాహో ద్వితీయే శ్వయథూద్భవః ॥ 23.
తృతీయే దంశవిక్లేద స్స్వేదస్తృష్ణా చ జాయతే ।
చతుర్థే జ్వర్యతే దాహః పంచమే సర్వగాత్రగః ॥ 24.

తా॥ మండలియను సర్పము కఱచినవానికి మొదటివిషవేగమునందు రక్తము చెడి రక్తము పసుపువర్ణము గనగును. దానివలన శరీరమంతయు పసుపువర్ణము తాపము కలుగును. రెండవవిషవేగమున వాపు, మూఁడవ విషవేగమున కఱచినస్థలమునందు చెమట, దప్పి, నాల్గవవిషవేగమున జ్వరము, తాపము, అయిదవవిషవేగమున సర్వాంగతాపము కలుగును.

## రాజిలసర్పవిషవేగాద్యుపద్రవము.

శ్లో॥ దష్టస్య రాజిలైర్దుష్టం పాండుతాం యాతి శోణితమ్ ।
పాండుతా తేన గాత్రాణాం ద్వితీయే గురుతాతిచ ॥ 25.
తృతీయే దంశవిక్లేదో నాసికాక్షిముఖస్రవాః ।
చతుర్థే గరిమా మూర్ధ్నః మన్యాస్తంభశ్చ పంచమే ॥ 26.
గాత్రభంగో జ్వర శ్శీత శ్శేషయోః పూర్వవద్వదేత్ । 26½.

తా॥ రాజీమంతమను సర్పము కరచినవానికి రక్తము చెడి తెల్లగనై శరీరమంతయు తెల్లగనగును. రెండవవిషవేగమున శరీరమున మిక్కిలి గురుత్వము, మూఁడవవేగమున కఱచినస్థలమున చెమట ముక్కు నేత్రములు నోరు వీనియందు స్రావము, నాల్గవవేగమున శిరోగురుత్వము మెడపట్టుకొనుట, అయిదవవేగమున శరీరమందంతట నొప్పి జ్వరము శైత్యము కలుగును. మండలి, రాజీమంతము అను సర్పములయొక్క 6-7 విషవేగములయందు దర్వీకరమను సర్పముయొక్క విషవేగమునకు చెప్పియుండు ఉపద్రవములు కలుగును.

## మండలివిషచికిత్సాకాలము.

శ్లో॥ కుర్యాత్పంచసు వేగేషు చికిత్సాం న తతః పరమ్ ॥ 27.

తా॥ దర్వీకరాదిసర్పములు కఱచినవానికి 5 విషవేగములలోపల చికిత్సను చేయవలయును. అంగుకుపై అసాధ్యము కావున చికిత్సచేయఁజనదు.

## అల్పవిషసర్పములు.

శ్లో॥ జలాప్లుతారతిక్షీణాభీతానకులనిర్జితాః।
శీతవాతాతపవ్యాధిక్షుత్తృష్ణాశ్రమపీడితాః॥ 28.
తూర్ణం దేశాంతరాయాతావిముక్తవిషకంచుకాః।
కుశౌషధీకంటకవద్యే చరంతీవ కాననమ్॥ 29.
దేశం చ దివ్యాధ్యుషితం సర్పాస్తేఽల్పవిషామతాః। 29½.

తా॥ జలములోతడిసినదిగ సంభోగముచే శ్రమమునుబొందినవిగ, భయపడినవిగ ముంగిసచే జయింపఁబడినవిగ చలి, గాలి, ఎండ, వ్యాధి, ఆఁకలి, దప్పి, ఆయాసము వీనిచేపీడింపఁబడినవిగ అపుడే దేశాంతరమునుండివచ్చినవిగ విషమునుగాని కూసమునుగాని విడిచినదిగ దర్భ ఓషధులు ముండ్లుగల అడవియందుగాని దేవతలుసంచరించు ప్రదేశమునందుగాని సంచరించునవిగనుండు సర్పములన్నియు మిక్కిలి స్వల్పవిషముగలవిగనుండునని మహాత్ములు వచింపుచున్నారు.

“ స్మశానచైత్యవల్మీకయజ్ఞాశ్రయసురాలయే। చతుష్పథే జలస్థానే జీర్ణోద్యానేషు కోటరే। క్షీరద్రుమే నింబతరౌ నిర్ఝరే గిరిగహ్వరే। చక్రవజ్రగదాకుంతత్రిశూలాంకజటాధరాః। రక్తాస్యనయనా యే చ తే స్యు రాశీవిషోపమాః। న తేషు కాలనియమో న చ వేగే ష్వను క్రమః। మంత్రతంత్రబలాన్నాపి ప్రసహ్య వినివర్తనమ్॥”

స్మశానము చైత్యప్రదేశము పుట్ట యాగభూమి దేవాలయము నాల్గుత్రోవలుకలసినస్థలము జలసమీపప్రదేశము పాతయుద్యానము వృక్షములబొఁగు పాలుగలవృక్షములు వేఁపచెట్టు సెలయేరు పర్వతగుహలు వీనియందు వసించెడిపాములు చక్రము వజ్రాయుధము గద కుంతము త్రిశూలము వీనితోతుల్యముగనుండు రేఖలుగల పడిగలతోఁగూడిన సర్పములు నోరు కండ్లు యెఱ్ఱగనుండుపాములు యివియన్నియు పెద్దసర్పములతో సమానమైన విషముకలవిగనుండును. పైపాములుకరచుటకు కాలనియమంబును; కారణంబునులేకుండును. వానివిషవేగములకు క్రమములేదు. మణిమంత్రతంత్ర ఓషధి మొదలగువానివీర్యములచే వానివిషముతిప్పుటకు సాధ్యముకానేరదు. అని సంగ్రహమునందు చెప్పఁబడియున్నది.

## అసాధ్యవిషలక్షణము.

శ్లో॥ స్మశానచితిచైత్యాదౌ పంచమీపక్షసంధిషు ॥ 30.
అష్టమీనవమీసంధ్యా మధ్యరాత్రిదినేషు చ।
యామ్యాగ్నేయమఘాశ్లేషావిశాఖాపూర్వనైఋతే ॥ 31.
నైఋతాఖ్యే మహూర్తే చ దష్టం మర్మసు చ త్యజేత్ ।
దష్టమాత్రస్సితాస్యాక్షశ్శీర్యమాణశిరోరుహః ॥ 32.
స్తబ్ధజిహ్వో ముహు ర్మూర్ఛన్ శీతోచ్ఛ్వాసో న జీవతి। 32½.

తా॥ స్మశాన, చితి, చైత్యప్రదేశాది దుష్టస్థలములయందును, పంచమి, పక్ష సంధులు, అష్టమి, నవమి, ఈతిథులయందును, సంధ్యాకాల అర్ధరాత్ర మధ్యాహ్న కాలములయందును భరణి, కృత్తిక, మఖ, ఆశ్లేష, విశాఖ, పుబ్బ, పూర్వాషాఢ పూర్వాభాద్ర, మూల, ఈనక్షత్రములయందును నైఋతమను మహూర్తమందున్న మర్మస్థానములయందును పాముకఱచిన నా మనుజులు జీవింపనేరరు. పాముకఱచిన తోడనే వానికి నోరు కండ్లు తెలుపుబారుట తలవెంట్రుకలూడిపడుట నాలుక స్తబ్ధ మగుట, పలుమారు మూర్ఛకలుగుట ఊపిరిచల్లగవిడలుట ఈ యుపద్రవములు కలిగిన వాఁడు జీవించఁడు. కావున వీరలకు చికిత్సచేయుట నిష్ప్రయోజనము.

"శ్వయథు ర్వేదనా స్తీవ్రా గ్రీవాభంగోఽక్షిరక్తతా। మూర్ఛా గళగ్రహో శ్ఛర్దిః ప్రేతరాజస్య కింకరాః। జాంబవప్రతిమో దంశః కూర్మపృష్ఠవ దున్నతః। రక్తం ఖేభ్యస్సమస్తేభ్యో వర్తతే న తుదంశతః రోమహర్షో సశిశిరై శ్శ్వయథు ర్లోహితోఽసితః। హృష్టగేహనతానక్త్రవక్రత్వం యస్య తం త్యజేత్ ।"

పాముకఱచినతోడనే వాపు తీవ్రమైననొప్పి మెడపట్టుకొనుట నేత్రములు రొమ్ముబారుట, మూర్ఛ, బొమ్మఅడచికొనుట, వాంతి యీయుపద్రవములుకలిగినచో యా మనుజుఁడు జీవించనేరఁడు. మఱియు పాముకఱచిన స్థలము నేరేడుపండువలె నల్లగ తాబేలు వీపువలెపొడవుగనై శరీరమునందలి ద్వారములయందుండి రక్తము స్రవింపుమ పాముకఱచినస్థలములో మాత్రము రక్తము స్రవింపక యుండిన నట్టివాఁడు సయితము జీవించఁడు. గగుర్పాటు వాపుశరీరము యెఱ్ఱగగాని నల్లగగానినగుట నేత్రములు ముక్కు నోరు యివి వంకరగనగుట యీయుపద్రవములుగల విషరోగిజీవించఁడు. అని సంగ్రహమునందు చెప్పఁబడియున్నది.

శ్లో॥ హిధ్మాశ్వాసో వమిః కాసో దష్టమాత్రస్య దేహినః ॥ 33.
జాయంతే యుగపద్యస్య సహృచ్ఛూలీ న జీవతి । 33½.

తా॥ పాముకఱచినతోడనే మనుజునికి యెక్కిళ్లు శ్వాసము వాంతి కాసము అొమ్మునొప్పి యివి యేకకాలమునజనించినట్టివాఁడుజీవించఁడు.

శ్లో॥ ఫేనం వమతి నిస్సంజ్ఞః శ్యావపాదకరాననః ॥ 34.
నాసావసాదో భంగోఽంగే విడ్భేదశ్శ్లథసంధితా ।
విషపీతస్య దష్టస్య దిగ్ధేనాభిహతస్యచ ॥ 35.
భవంత్యేతాని రూపాణి సంప్రాప్తే జీవితక్షయే । 35½.

తా॥ విషమును త్రాగినవానికిగాని పాముకఱచినవానికిగాని విషము పూయ డిన శస్త్రముచే కొట్టఁబడిన వానికిగాని నురుగును కక్కుట ప్రజ్ఞలేకుండుట కాళ్లు చేతులు ముఖము నల్లగనగుట ముక్కువంకరగనగుట శరీరమందంతటనొప్పి మలము వెడలుట సంధులుజారుట యీలక్షణములు కలిగినవాఁడు జీవించఁడు. పై లక్షణములు మరణకాలమునందే కలుగును.

శ్లో॥ నవస్యై శ్చేదనాత్తీక్ష్ణై ర్నక్షతాత్ క్షతజాగమః ॥ 36.
దండాహతస్య నోరాజీ ప్రయాతస్య యమాంతికమ్ । 36½.

తా॥ ముందుచెప్పినప్రకారము పాముకఱచినవానికి తీక్ష్ణమైన నస్యములు చేయించియు వానికి ప్రజ్ఞలేకుండుట శరీరమునుఛేదించిన నాగాయమునుండి రక్తము వెడలకుండుట కఱ్ఱచేగట్టిగకొట్టిన యాకఱ్ఱవలె రేఖగ వాపుకలుగకుండుట ఈలక్షణ ములుకలిగినవాఁడు యమసమీపమునకు పోవునని నిశ్చయింపవలయును.

## సాధ్యవిషచికిత్స.

శ్లో॥ అతోఽన్యథాతుత్వరయా ప్రదీప్తాగారవ ద్భిషక్ ॥ 37.
రక్షన్ కంఠగతాన్ ప్రాణాన్ విష మాశు శమం నయేత్ ।

తా॥ సర్పదష్టునికి పైచెప్పిన యసాధ్యలక్షణములులేకుండినచో "నిప్పుతగిలి కాలుచుండు యిల్లునుశీఘ్రముగనుదకాదులచే శమింపఁజేయుచందంబున" విషసంబంధ ముచే పీడింపఁబడుచుండువానికి ఔషధాదులనిచ్చి యా విషమునుశీఘ్రముగ శమింపఁజేయవలయును.

## విషవ్యాప్తిక్రమము.

శ్లో॥ మాత్రాశతం విషం స్థిత్వా దంశే దష్టస్య దేహినః ॥ 38.

దేహం ప్రక్రమతే ధాతూ౯ రుధిరాదీ౯ ప్రదూషయత్ ।
ఏతస్మిన్నంతరే కర్మ దంశస్యోత్కర్తనాదికమ్ । 39.
కుర్యాచ్ఛీఘ్రం యథా దేహే విషవల్లీ న రోహతి । 39½.

తా॥ పాముకఱచినచోటులో నావిషము 100 త్రుటికాలపర్యంతముండి యా పిదప రక్తాదిధాతువులనుచెఱచుచు దేహమంతటవ్యాపించును. కావున నా కాలము లోపలనే విషము శరీరమంతటవ్యాపించకుండునటుల నతిశీఘ్రముగ దంశము ఉత్కర్తనము మొదలగుచికిత్సలను జేయవలయును.

సర్పదష్టచికిత్స.

శ్లో॥ దష్టమాత్రో దశేదాశు తమేవ పవనాశినమ్ । 40.
లోష్టం మహీం వా దశనై శ్ఛిత్వా చానుససంభ్రమమ్ ।
నిష్ఠీవేన సమాలింపే ద్దంశం కర్ణమలేన వా ॥ 41.

తా॥ పాముకఱచినపురుషుఁడు తోడనే యాపామును త్వరగాకొఱకవలయును. లేక అట్టిమనుజుఁడు మట్టిగడ్డనుగాని భూమినిగాని పండ్లచేకొరికి పిదపకారియుమిసి పాముకఱచినచోట ఆవుమిమ్మినిగాని తనగుబిలినిగాని తాను లే నము చేయవలయును.

సర్పదంశబంధనము.

శ్లో॥ దంశస్యోపరి బధ్నీయా దరిష్టాం చతురంగులే ।
క్షౌమాదిభి ర్వేణికయా సిద్ధైర్మంత్రై శ్చ మంత్రవిత్ ॥ 42.
అంబువ త్సేతుబంధేన బంధేన స్తభ్యతే విషమ్ ।
న వహంతి సిరా శ్చాస్య విషం బంధాభిపీడితాః ॥ 43.

తా॥ మంత్రసిద్ధిగలవాఁడు తెల్లపట్టువస్త్రఖండమునుగాని వెంట్రుకలనుగాని సిద్ధమంత్రములచే నభిమంత్రించి పాముకఱచినస్థలమునకుపైన 4 అంగులప్రదేశములో గట్టవలయును. ఇటులకట్టుటచే „ఆనకట్టువలన ప్రవహించు నీరునిలుచు భంగి„ సిరల మార్గముగ శరీరములోవిషము వ్యాపించక నిలుచును.

సర్పవిషహరణము.

శ్లో॥ నిష్పీడ్యానూద్ధరేద్దంశం మర్మసంధ్యగతం తథా ।
న జాయతే విషావేగో బీజనాశాదివాంకురః ॥ 44.

తా॥ పైచెప్పిన ప్రకారము కట్టుకట్టినపిదప నావిషము మర్మములు సంధులు వీనినిజేరకయుండిన కరచినచోటును కత్తిచేగీచి చక్కఁగపిసికి విషమును బైలుపఱచ

వలయును. ఇటులజేసిన "విత్తనములు నశించిన మొలకలు మొలవకుండుచందంబున" విషమును బైలుపఱచుటవలన విషవేగము కలుగకుండును.

## సర్పదంశమునకు దాహకర్మ.

శ్లో॥ దంశం మండలినాం ముక్త్వా పిత్తలత్వాదథాపరమ్ ।
ప్రతప్తై ర్హేమలోహాద్యై ర్దహేదాశూల్ముకేన వా ॥ 45.
కరోతి భస్మసా త్సద్యో వహ్నిః కిం నామ న క్షణాత్ ।

తా॥ మండలియను సర్పకాటుతప్ప యితర సర్పములకాటునందు బంగారు యినుము మొదలగు లోహములను చక్కఁగకాల్చి వానిచేగాని కొరివికట్టెలచేఁగాని కాల్చినవాయగ్నివిషమును క్షణకాలములో భస్మము చేయును.

## సర్పవిషాచూషణము.

శ్లో॥ ఆచూషే త్పూర్ణవక్త్రో వా మృద్భస్మాగదగోమయైః ॥ 46.
ప్రచ్ఛాయాంతరరిష్టాయాం మాంసలం తు విశేషతః ।
అంగం స్తహైవ దంశేన లేపయే దగదై ర్ముహుః ॥ 47.
చందనోశీర యుక్తేన సలిలేన చ సేచయేత్ । 47½.

తా॥ సర్పదష్టులైనవారికి పూర్వము చెప్పినప్రకారముకట్టుగట్టి పిదప విశేష బలవంతులగు మనుజులు మట్టిబూడిద ఔషధము గోమయము వీనిలో దేనినైన నొకటిని నోటినిండనుంచుకొని పాముకఱచినచోటులో నొకగొట్టమునునిచి దానిమార్గముగవిషమును నోటిచేపీల్చవలయును. పామువిషముతగిలినవాఁడు స్థూలశరీరుఁడుగనుండిన వానివిషమును పైచెప్పినప్రకారము నోటిచేతనేపీల్చవలయును. మఱియు విషహరౌషధములను నూరి శరీరమంతటవలుమాఱు పూయుచుండవలయును. చందనము, వట్టివేరు వీనినినూరి యుదకములో కలిపి యాయుదకముచే సేచనమును జేయవలయును.

## విషోపద్రవమున సిరావేధము.

శ్లో॥ విషే ప్రవిసృతే విధ్యాత్సిరాం సా పరమా క్రియా ॥ 48.
రక్తే నిర్హ్రియమాణే హి కృత్స్నం నిర్హ్రియతే విషమ్ । 48½.

తా॥ విషము శరీరమంతట వ్యాపించియుండిన సిరను వేధించవలయును, అట్లు చేయుటవలన రక్తముబైలువెడలి చక్కఁగనారక్తముతో విషమంతయు బైటికి వచ్చును. కాబట్టి సిరావేధము విషచికిత్సయందుత్తమమైనది.

### సవిషనిర్విషరక్తలక్షణము.

శ్లో॥ దుర్గంధం సవిషం రక్తమగ్నౌ చటచటాయతే॥ 49.
యథా దోషం విశుద్ధం చ పూర్వవ ల్లక్షయే దసృక్ । 49½.

తా॥ విషముతోఁగూడియుండు రక్తము దుర్గంధముకలదిగనుండును. దానిని నిప్పులో వేసిన చటచటయను శబ్దముకలుగును. శుద్ధంబుగనుండు రక్తము నాయా దోషానుగుణముగ సిరావ్యధవిధ్యధ్యాయములోఁజెప్పియుండు లక్షణములచే తెలిసికొనవలయును.

### విషమునందు జలౌకాప్రయోగము.

శ్లో॥ సిరా స్వదృశ్యమానాసు యోజ్యా శృంగజలౌకసః॥ 50.

తా॥ వాపుమొదలగు నుపద్రవములచే సిరలగుపడకయుండిన చిమ్మనగొట్టముచే గాని జలగలచేఁగాని రక్తమును తీయవలయును.

### విషోపద్రవమునరక్తస్తంభనము.

శ్లో॥ శోణితం స్రుతశేషం చ ప్రవిలీనం విషోష్మణా ।
లేపసేకై స్తు బహుశః స్తంభయే ద్భృశశీతలైః॥ 51.

తా॥ బైలువెడలినదిపోఁగా శేషించియుండు రక్తము విషాగ్నిచేకరిగి వెడలు చుండిన మిక్కిలి శీతలముగనుండు పట్లు సేకము వీనిని పలుమారుచేయించి యారక్తము బైలువెడలకుండునటుల జేయవలయును.

### విషమూర్ఛాహరోపచారములు.

శ్లో॥ అస్కన్నే విషవేగాద్ధి మూర్ఛాయమదహృద్ద్రవాః ।
భవంతి తాన్ జయేచ్ఛీతై ర్వీజేచ్చారోమహర్షతః॥ 52.

తా॥ విషవేగముచే రక్తము పేరి స్రవింపకయుండిన మూర్ఛ మదాత్యయము గొమ్మునొప్పి కలుగును. అట్టివారికి చల్లగనుండు లేపసేకములను జేయించవలయును. శరీరమున గగుర్పాటుకలుగువఱకు విసనకఱ్ఱ మొదలగువానిచే విసరవలయును.

శ్లో॥ స్కన్నే తు రుధిరే సద్యో విషవేగః ప్రశామ్యతి ।

తా॥ రక్తము చక్కఁగబైలువెడలిన విషవేగము శీఘ్రములో శమించును.

### విషోపద్రవమునకు ఘృతపానము.

శ్లో॥ విషం కర్షతి తీక్ష్ణత్వా ద్ధృదయం తస్య గుప్తయే॥ 53.

పిబేద్ఘృతం ఘృతక్షౌద్ర మగదం వా ఘృతాప్లుతమ్ ।
హృదయావరణే చాస్య శ్లేష్మా హృద్యుపచీయతే ॥ 54.

తా॥ విషము తీక్ష్ణస్వభావముగలదిగయుగుటంజేసి హృదయమును నీడ్చును. కాఁబట్టి యాహృదయ రక్షణార్థము ఆవునెయ్యినిగాని, ఆవునెయ్యి, తేనె కలిపిగాని విషహరౌషధములను ఆవునెయ్యిలోఁకలిపిగాని విషరోగికిఁద్రాగింపవలయును. ఇటుల చేసిన శ్లేష్మమువృద్ధిఁజెంది యది హృదయమును నావరించును.

విషవేగమున వమనావశ్యకత్వము.

శ్లో॥ ప్రవృత్తగౌరవోత్క్లేశహృల్లాసం వామయేత్తతః ।
ద్రవైః కాంజికకౌళుత్థతైలమద్యాదివర్జితైః ॥ 55.
వమనైర్విషహృద్భిశ్చ నైవం వ్యాప్నోతి తద్వపుః । 55½.

తా॥ సర్పకాటుతగిలినవానికి శరీరమునందుగురుత్వము ఓకర హృల్లాసము కలిగియుండిన విషహరములైన ద్రవరూపముగనుండు నౌషధములచే వమనము చేయింపవలయును. గంజి ఉలవకట్టు, నువ్వులనూనె, మద్యము మొదలగువానిచే వమనము చేయింపఁజనదు. పైఁజెప్పినప్రకారము వమనము చేయించిన శరీరమునందు విషము వ్యాపింపనేరదు.

దర్వీకరాదిప్రకృత్యనుగుణచికిత్స.

శ్లో॥ భుజంగదోషప్రకృతిస్థానవేగవిశేషతః ॥ 56.
సుసూక్ష్మం సమ్యగాలోచ్య విశిష్టాం వాచరేత్ క్రియామ్ ।

తా॥ సర్పము, దోషము, ప్రకృతిస్థానము, వేగము, వీనిని చక్కఁగ పర్యాలోచించి వానివానికి తగినటుల చికిత్సలను జేయువలయును.

దర్వీకరవిషమున పానవస్యములు.

శ్లో॥ సింధువారితమూలాని శ్వేతా చ గిరికర్ణికా ॥ 57.
పానం దర్వీకరైర్దష్టే నస్యం మధు సపాకలమ్ । 57½.

తా॥ దర్వీకరమను పాముకరచినవానికి వావిలివేళ్ళనుగాని తెల్లగంటెనగాని నూరియుదకములోఁకలిపి పానము చేయించి పిదప చెంగల్వకోష్టును ఉదకముతో నూరి మాక్షికమను తేనెలోఁకలిపి నస్యము చేయించవలయును.

కృష్ణసర్పదష్టచికిత్స.

శ్లో॥ కృష్ణసర్పేణ దష్టస్య లింపేద్దంశం హృతేఽసృజి ॥ 58.

చారటీనాకులీభ్యాం వా తీక్ష్ణమూలవిషేణ వా ।
పానం చ క్షౌద్రమంజిష్ఠాగృహధూమయుతం ఘృతమ్ ॥ 59.

తా॥ కృష్ణసర్పము కఱచినవానికి రక్తమోక్షణముచేయించి కఱచినచోటునందు గురిగింజవేళ్ళు, పెద్దసర్పాక్షివేళ్లు వీనినినూరి లేపనము చేయవలయును. లేక తీక్ష్ణమైన మూలవిషముచే లేపనము చేయవలయును. మంజిష్ఠ, కఱధూపము, తేనె వీనివావునెయ్యిలోకలిపి పానము చేయించవలయును.

## రాజీమద్దష్టచికిత్స.

శ్లో॥ తండులీయకకాశ్మర్య కిణిహీగిరికర్ణికా ।
మాతులుంగీసితాశేలుః పాననస్యాంజనైర్హితః ॥ 60.
అగదః ఫణినాం ఘోరే విషే రాజీమతామపి । 60½.

తా॥ రాజీమతు అనుసర్పము పెద్దసర్పములు వీనియొక్క దారుణవిషములందు చిట్టికూర, గుమ్మడు, ఉత్తరేణు, తెల్లగంటెన, అడవిమాదీఫలపుచెట్టు తులసి, విరిగివీనిచే పాననస్యాంజనములను చేయించిన హితముకలుగును.

## మండలివిషచికిత్స.

శ్లో॥ సమా స్సుగంధా మృద్వీకా శ్వేతాఖ్యా గజదంతికా ॥ 61.
అర్ధాంశం సౌరసం పత్త్రం కపిత్థం బిల్వదాడిమమ్ ।
సక్షౌద్రో మండలివిషే విశేషా దగదో హితః ॥ 62.

తా॥ పెద్దసర్పాక్షి, ద్రాక్ష, శ్వేతాఖ్యా (అనగాకలిగొట్టు), నాగదంతిచెట్టు ఇవి సమభాగములు తులసి, వెలగ, మారేడు, దానిమ్మ ఇవి దినుసుయొకటింటికి ½ భాగము ఇటుల వీనిని నూరి తేనెలో కలిపి మండలియను సర్పము కఱచినవారికిప్పించిన మిక్కిలిహితము కలుగును.

## మండలివిషహరలేపనము.

శ్లో॥ పంచవల్కవరాయష్టినాగపుష్పైలవాలుకమ్ ।
జీవకర్షభకౌశీరం సితా పద్మక ముత్పలమ్ ॥ 63.
సక్షౌద్రో హిమవా న్నామ హంతి మండలినాం విషమ్ ।
లేపాచ్ఛ్వయథువీసర్ప విస్ఫోటజ్వరదాహహా ॥ 64.

తా॥ పంచవల్కలము, (అనగా దిరిశనము, రావి, మఱ్ఱి, జువ్వి, ప్రబ్బలి, వీనిపట్టలు), త్రిఫలములు, యష్టిమధుకము నాగకేసరములు, ఏలకలు, జీవకము,

ఋషభకము, వట్టివేరు పంచదార, పద్మకము నల్లకలువ వీనిని సమభాగములుగ గ్రహించి నూరి తేనెలో కలిపిన పదిహిమవాక్ అనఁబడును. దీనిని లేపనముజేసిన మండలిసర్పవిషము, వాపు, విసర్పము, విస్ఫోటము, జ్వరము, తాపము హరించును.

మండలివిషమున కాశ్మర్యాదిపానము.

శ్లో॥ కాశ్మర్యవటశృంగాణి జీవకర్షభకౌ సితా ।
మంజిష్ఠా మధుకం చేతి దష్టో మండలినా పిబేత్ ॥ 65.

తా॥ గుమ్మడు, మఱ్ఱిచిగుళ్లు, జీవకము, ఋషభకము, పంచదార, మంజిష్ఠ, యష్టిమధుకము అనువానినినూరి ఉదకములోకలిపి దానిని మండలియను సర్పముకఱచినవానికి పానము చేయించవలయును.

గోనసవిషచికిత్స.

శ్లో॥ వంశత్వగ్బీజకటుకా పాటలీబీజనాగరమ్ ।
శిరీషభీజాతివిషే మూలం గాన్ధేధుకం వచా ॥ 66.
పిష్టో గోవారిణా ష్టాంగో హంతి గోనసజం విషమ్ । 66½.

తా॥ వెదురుపట్ట, వెదురువిత్తులు, కటుకరోహిణి, కలిగొట్టువిత్తులు, సొంటి, దిరిశనపువిత్తులు, అతివస, అడవిగోధుమచెట్టువేళ్ళు, వస, అనువానిని, సమభాగములుగ గ్రహించి గోమూత్రములో నూరవలయును, ఇది అష్టాంగౌషధమనఁబడును. ఇది గోనసమను సర్పవిషమును పోఁగొట్టును.

రాజీమద్విషచికిత్స.

శ్లో॥ కటుకాతివిషాకుష్ఠగృహధూమహరేణుకాః ॥ 67.
పక్షౌద్రవ్యోషతగరా ఘ్నంతి రాజీమతాం విషమ్ । 67½.

తా॥ కటుకరోహిణి, అతివస, చెంగల్వకోష్టు, కరుధూపము, రేణుకలు, త్రికటుకములు, గ్రంథితగరము, తేనె అనునౌషధులును రాజీమంతమను సర్పవిషమును పోఁగొట్టును.

కాండచిత్రావిషహరచికిత్స.

శ్లో॥ నిఖనే త్కాండచిత్రాయాః దంశం యామద్వయం భువి ॥ 68.
ఉద్ధృత్య ప్రస్థితం సర్పిర్ధాన్యమృద్భాఖ్యం ప్రలేపయేత్ ।
పిబేత్పురాణం చ ఘృతం వరాచూర్ణావచూర్ణితమ్ ॥ 69.
జీర్ణేవిరిక్తో భుంజీత యవాన్నం సూపసంస్కృతమ్ । 69½.

తా॥ కాండచిత్రాయను సర్పము శరీరమునందే ప్రదేశమును కఱచినదో యా ప్రదేశమును భూమిలోపల 2 ఝాములు పాతిపెట్టి పిదపయెత్తి ఆకాటుపై ధాన్యపుమట్టిని నేతిలో కలిపి లేపనము చేయవలయును. పిదప త్రిఫలములను చూర్ణముచేసి ప్రాతనేతిలోకలిపి పానముచేయించి యది జీర్ణమై విరేచనమైనపిదప సంబావియ్యములో కందిపప్పును చేర్చి పథ్యముచేసి దాని నాహారముగ నిప్పించవలయును.

## వ్యంతరవిషహరచికిత్స.

శ్లో॥ కరవీరార్కకుసుమమూలలాంగలికాకణాః ॥ 70.
కల్కయే దారనాళేన పాఠామరిచసంయుతాః ।
ఏషవ్యంతరదష్టానా మగద స్సార్వకార్మికః ॥ 71.

తా॥ గన్నేరుపూలు, గన్నేరువేళ్ళు, జిల్లేడుపూలు, జిల్లేడువేళ్ళు, చన్నచర్లగడ్డ, పిప్పళ్ళు, చిరుబొద్ది, మిరియాలు అనువానిని కలిత్రోనూరి దానిని వ్యంతరమను సర్పముకఱచినవానికి పాన నస్యాదులయం దుపయోగించవలయును.

## సర్పదష్టపాననస్యాదులు.

శ్లో॥ శిరీషపుష్పస్వరసే సప్తాహం మరిచం సితమ్ ।
భావితం సర్పదష్టానాం పానే నస్యాంజనే హితమ్ ॥ 72.

తా॥ తెల్లమిరియాలను, దిరిశనపువ్వురసములో 7 దినములునానఁబెట్టి దానిని సర్పముకఱచినవారికి పాననస్యాంజనములయందుపయోగించిన హితముకలుగును.

## సర్పవిషహరపానము.

శ్లో॥ ద్విపలం నతకుష్ఠాభ్యాం ఘృతక్షౌద్ర చతుష్పలమ్ ।
అపి తక్షకదష్టానాం పాన మేత త్సుఖప్రదమ్ ॥ 73.

తా॥ గ్రంథితగరము 2 పలములు, చెంగల్వకోష్టు 2 పలములు, ఆవునెయ్యి 4 పలములు, తేనె 4 పలములు ఇటుల వీనినొకటిగచేర్చి పానముచేయించిన తక్షకమను సర్పము కఱచినవానికికూడ సుఖము కలుగును.

## దర్వీకరవిషవేగచికిత్స.

శ్లో॥ అథ దర్వీకృతాం వేగే పూర్వే విస్రావ్య శోణితమ్ ।
అగదం మధుసర్పిర్భ్యాం సంయుక్తం త్వరితం పిబేత్ ॥ 74.
ద్వితీయే వమనం కృత్వా తద్వదేవాగదం పిబేత్ ।
విషాపహైః ప్రయుంజీత తృతీయేఽంజననావనే ॥ 75.

పిబేచ్ఛ్రతుర్థే పూర్వోక్తాం యవాగూం వమనే కృతే ।
షష్ఠపంచమయో శ్శీతై ర్దిగ్ధం సిక్తమభీక్ష్ణశః ॥ 76.
పాయయేద్వమనం తీక్ష్ణం యవాగూం చ విషాపహైః ।
అగదం సప్తమే తీక్ష్ణం యుంజ్యాదంజననస్యయోః ॥ 77.
కృత్వా వగాఢం శస్త్రేణ మూర్ధ్ని కాకపదం తతః ।
మాంసం సరుధిరం తస్య చర్మ వా తత్ర నిక్షిపేత్ ॥ 78.

తా॥ దర్వీకరమను సర్పముకఱచినవానికి మొదటివిషవేగమునందు తొలుత రక్తస్రావము జేయించి పిదప తేనె, నెయ్యివీనితోడ విషహారౌషధమును శీఘ్రముగ నిప్పించవలయును. రెండవ విషవేగమునందు వమనమునకిప్పించి పిదప తేనె, నెయ్యి వీనిసహితముగ ఔషధమునిప్పించవలయును. మూఁడవ వేగమునందు విషహారము లైన యౌషధములచే అంజనమును నస్యమును చేయించవలయును. నాల్గవ వేగమున వమనమునుజేయించి పూర్వముచెప్పియుండు పేయను పానము చేయించవలయును. ఐయిదు ఆఱు వేగములయందు విషోపద్రవముగల వానిశరీరమునకు శీతముగనుండు విషహారౌషధములను పలుమాఱు బూసి విషహరకషాయముచే సేచనము చేయించి తీక్ష్ణమైన వమనౌషధము నిప్పించి విషహారౌషధములతో సిద్ధము చేయఁబడినగంజిని పానము చేయించవలయును. ఏడవవేగమున తీక్ష్ణౌషధములచే అంజననస్యములనుచేయించి కాకపదమను శస్త్రముచే ఛేదమును శిరమునందు లోఁతుగాచేసి దానియందు రక్తముతో గూడియుండు మాంసమును గాని చర్మమును గాని యుంచవలయును.

## మండలివిషవేగచికిత్స.

శ్లో॥ తృతీయే వమితః పేయాం వేగే మండలినాం పిబేత్ ।
అతీక్ష్ణమగదం షష్ఠే గణం వా పద్మకాదికమ్ ॥ 79.

తా॥ మండలియను సర్పముకఱచినవానికి మూఁడవవిషవేగమునందు వమనము చేయించి పేయను పానము చేయించవలయును. ఆఱవవిషవేగమునందు తీక్ష్ణము కాకుండు విషహారౌషధమును గాని పద్మకాదిగణద్రవ్యములను గాని యిప్పించవలయును.

## రాజీమద్విషవేగచికిత్స.

శ్లో॥ ఆద్యేఽవగాఢం ప్రచ్ఛాయ వేగే దష్టస్య రాజిలైః ।
అలాబునా హరేద్రక్తం పూర్వవచ్చాగదం పిబేత్ ॥ 80.
షష్ఠేఽంజనం తీక్ష్ణతమమవపీడం చ యోజయేత్ । 80½.

తా॥ రాజిలమను సర్పముకఱచినవానికి మొదటివిషవేగమున సొరకాయబుఱ్ఱచే రక్తమునువెలివఱచి ముందు చెప్పియుండునటుల నౌషధమునిప్పించవలయును. ఆఱవ విషవేగమునందు తీక్ష్ణమైన అంజనమును అవపీడమును ప్రయోగించవలయును.

## అనుక్తవిషవేగచికిత్స.

శ్లో॥ అనుక్తేషు చ వేగేషు క్రియాం దర్వీకరోదితామ్ ॥ 81.

తా॥ మండలి రాజిలము అనుసర్పములు కఱచినవారికి యేవిషవేగములకు ప్రత్యేకముగ చికిత్స చెప్పలేదో వానికి దర్వీకరమును సర్పవిషమునకు చెప్పియుండు చికిత్సలం జేయవలయును.

## గర్భిణ్యాదులకుసిరావేధనిషేధము.

శ్లో॥ గర్భిణీబాలవృద్ధేషు మృదుం విద్యేత్సిరాం న చ । 81½.

తా॥ గర్భిణీస్త్రీ, బాలుఱ్ఱు, వృద్ధులు వీరలకు సర్పకాటుతగిలినచో మృదుచికిత్సలను చేయవలయును. సిరనువేధించంజనదు.

## సర్వవిషహరత్వగాదిపానము.

శ్లో॥ త్వఙ్మనోహ్వానిశే వక్రం రససాశ్నార్దూలజో నఖః ॥ 82.
తమాలః కేసరంశీతం పీతం తండులవారిణా ।
హంతి సర్వవిషాణ్యేతద్వజ్రివజ్రమివా సురాణ్ ॥ 83.

తా॥ లవంగపట్ట, మణిశిల, పసుపు, మ్రానిపసుపు, గ్రంథితగరము, రసము, పులిగోరు, తమాలపత్రము, పద్మకేసరములు యీద్రవ్యములనునూరి బియ్యపుకడుగులోఁజేర్చి చల్లగపానముచేయించిన అది ఇంద్రుని వజ్రాయుధము, అసురులనశింపఁజేయుభంగి సమస్తవిషములను నశింపంజేయును.

## భుజంగాదివిషహరపాననస్యాదులు.

శ్లో॥ బిల్వస్య మూలం సురసస్య పుష్పం ఫలం కరంజస్య నతం
సురాహ్వామ్ । ఫలత్రికం వ్యోషనిశాద్వయం చ బస్తస్య
మూత్రేణ సుసూక్ష్మపిష్టమ్ ॥ 84 ॥ భుజంగలూతోందుర
వృశ్చికాద్యై ర్విషూచికాజీర్ణగరజ్వరైశ్చ । ఆర్తా న్నరాణ్
భూతవిధర్షితాం శ్చ స్వస్థీకరో త్యంజనపాననస్యైః ॥ 85.

తా॥ మూరేడువేళ్లు, గగ్గరపువ్వు, క్రానుగవిత్తులు, గ్రంథితగరము, దేవదారు, త్రిఫలములు, త్రికటుకములు, పసుపు, మ్రానిపసుపు అనువానిని సమభాగములుగ గ్రహించి గోమూత్రముతో చక్కఁగనూరి వానిని అంజన పానసస్యముల యందున యోగించిన సర్పము సాలెపురుగు, ఎలుక, తేలు, మొదలగువిషజంతువులకాటు విషూచిక, అజీర్ణము, గరమను విషము, జ్వరము, భూతగ్రహబాధలు హరించును.

## నిశ్శేషవిషాహరణావశ్యకత్వము.

శ్లో॥ ప్రలేపాద్యైశ్చ నిశ్శేషం దంశాదప్యుద్ధరే ద్విషమ్ ।
భూయో వేగాయ జాయేత శేషం దూషీవిషాయవా ॥ 86.

తా॥ విషహరౌషధములచే పట్టు పానము అంజనము నస్యము మొదలగువానిని చేయించి విషమును నిశ్శేషముగ వెలికితీసివేయవలయును. విషము శరీరమున కొంచెము శేషించియుండిన నది మరల వేగమును కలుగఁజేయును. లేక విషముఁగ పరిణమించును.

## విముక్తవిషోపచారము.

శ్లో॥ విషాపాయేఽనిలం క్రుద్ధం స్నేహాదిభి రుపాచరేత్ ।
తైలమద్యకులుత్థామ్లవర్గైః పవననాశనైః ॥ 87.
పిత్తం పిత్తజ్వరహరైః కషాయస్నేహవస్తిభిః ।
సమాక్షికేణ వర్గేణ కఫమారగ్వధాదినా ॥ 88.

తా॥ విషముశమించినపిదప ప్రకోపించియుండు వాతమును నువ్వులనూనె, మద్యము, ఉలవలు, చింతపండు యివితప్ప యితరములగు వాతహర స్నేహౌషధాదులచే చికిత్సించవలయును. పిత్తము ప్రకోపించియుండిన దానిని పిత్తజ్వరమును పోఁగొట్టునట్టి కషాయములచేతను స్నేహవస్తి కర్మలచేతను కఫము ప్రకోపించి యుండిన తేనెతోఁగూడిన అరగ్వధాదిగణద్రవ్యముల చేతను శమింపఁజేయవలయును.

## సర్వాంగాభిహతచికిత్స.

శ్లో॥ సితా వైగంధికో ద్రాక్షా పయస్యా మధుకం మధు ।
పానే సమంత్రపూతాంబు ప్రోక్షణం సాంత్వహర్షణమ్ ॥ 89.
సర్వాంగాభిహతే యుంజ్యాత్తథా శంకావిషార్దితే ।

తా॥ సర్వాంగాభిఘాతముచే గాని శంకావిషముచే గాని పీడింపఁబడి యుండువారికి పంచదార, గంధకము ద్రాక్ష, పిన్నమునుబాల, యష్టిమధుకము తేనె వీనిని నూరి మంత్రముచే నభిమంత్రింపఁబడిన యుదకములో కలిపి పానము చేయించి పిదప నాయుదకమును శరీరమునకుపై ప్రోక్షించి మంచిమాటలను జెప్పి సంతోషమును కలుగజేసిన హితములగును.

## విషహరరత్నాదిధారణము.

శ్లో॥ కర్కేతనం మరకతం వజ్రం వారణమౌక్తికమ్ ॥ 90.
వైడూర్యం గర్దభమణిం పిచుకం విషమూషికామ్ ।
హిమవద్గిరిసంభూతాం సోమరాజీం పునర్నవామ్ ॥ 91.
తథా ద్రోణాం మహాద్రోణాం మానసీం సర్పజం మణిమ్ ।
విషాణి విషశాంత్యర్థం వీర్యవంతి చ ధారయేత్ ॥ 92.

తా॥ కర్కేతనమనురత్నము, మరకతము, వజ్రము, ఏనుఁగుకుంభస్థలమునుండి తీయఁబడిన ముత్తియములు, వైడూర్యము, గర్దభమణి, పిచుకము (అనఁగా గారచెట్టు) విషమూషికము (అనఁగా విషముష్టిచెట్టు) హిమవత్పర్వతములో జనించిన కాలుగచ్చ, గలిజేరు మానససరస్సులో జనించిన ద్రోణా (అనఁగా ఏనుఁగుతుమ్మి) మహాద్రోణా (అనఁగా పెద్దతుమ్మిచెట్టు) అను ఓషధులు, సర్పపడిగలో జనించినరత్నములు వీర్యముగలవిషములు వీనిని విషశాంత్యర్థము మనుజుఁడు ధరింపవలయును.

శ్లో॥ ఛత్రీ జర్ఘరపాణిశ్చ చరేద్రాత్రౌ విశేషతః ।
తచ్ఛాయాశబ్దవిత్రస్తాః ప్రణశ్యంతి భుజంగమాః ॥ 93.

తా॥ మఱియు మనుజుఁడు గొడుగునుపట్టుకొని జర్ఘరమను వాద్యమును చేతిలో ధరించి ఘోషింపుచు రాత్రులయందు సంచరించిన గొడుగునీడ వాద్యశబ్దము వీనివలన భయమునొంది సర్పములు నశించును.

షట్త్రింశాధ్యాయము - ముగిసెను.

శ్రీ ర స్తు.

# సప్తత్రింశాధ్యాయము.

సర్పవిషప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము కీట లూతాదివిషప్రతిషేధాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## కీటలూతాదిప్రతిషేధాధ్యాయప్రారంభము.

సూ॥ అథాతః కీటలూతాదివిషప్రతిషేధం వ్యాఖ్యాస్యామః ।
ఇతి హ స్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ సర్పవిష ప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము పురుగులు సాలెపురుగులు మొదలగువాని విషములకుచికిత్సలను తెలియవలయునట్టి కీటలూతాది విషప్రతిషేధమును నీయధ్యాయమును వివరించెదము.

### చతుర్విధకీటములు.

శ్లో॥ సర్పాణామేవ విణ్మూత్రశుక్రాండశవకోథజాః ।
దోషై ర్వాయ్వగ్నిసర్వాంబుసంభవా శ్చ యుక్తాః కీటా శ్చతుర్విధాః ॥ 1.

తా॥ పూర్వాధ్యాయములో వచించిన దర్వీకరాది సర్పములయొక్క మల మూత్ర శుక్ర అండములు, కుళ్లిపోయిన పీనుగ, వీనిలోనుండి జనించినవియును యథాక్రమముగ వాతపిత్తశ్లేష్మ సన్నిపాతములతోఁ గూడినవియునైన కీటములు వాయవ్యము ఆగ్నేయము శ్లైష్మికము సాన్నిపాతికము అని 4 విధములుగ నుండును.

### వాయవ్యకీటదంశలక్షణము.

శ్లో॥ దష్టస్య కీటై ర్వాయవ్యై ర్దంశస్తోదరుజోల్బణః । 1½.

తా॥ పైచెప్పిన కీటములలో వాయవ్యమను కీటములు కఱచినస్థలములో పోట్లు నొప్పిఅధికముగనుండును.

### ఆగ్నేయకీటదంశలక్షణము.

శ్లో॥ ఆగ్నేయై రల్పసంస్రావో దాహరాగవిసర్పవాన్ ॥ 2.
పక్వపీలుఫలప్రఖ్యః ఖర్జూరసదృశో ఽథ వా । 2½.

తా॥ ఆగ్నేయమను కీటములుకఱచినవానికి ఆకాటువందు స్వల్పస్రావము మంట యెఱుపువర్ణము విసర్పకుష్ఠు పండినగోరుగుపండువంటిగాని లేక ఖర్జూరపండు వంటిగాని యాకారము కలుగును.

## శ్లైష్మికకీటదంశలక్షణము.

శ్లో॥ కఫాధిక్యై ర్మందరుజః పక్వోదుంబరసన్నిభః॥ 3.

తా॥ శ్లైష్మికమను కీటముకఱచిన నాకాటునందు స్వల్పనొప్పి మేడిపండు వంటియాకారముండును.

## సాన్నిపాతికకీటదంశలక్షణము.

శ్లో॥ స్రావాఢ్య స్సర్వలింగస్తు వివర్జ్య స్సాన్నిపాతికైః। 3½.

తా॥ సాన్నిపాతికమను పురుగులు కఱచినవానికి కఱచినచోటునందు విశేష స్రావము పైవాయవ్యాది కీటములకాటులకుఁ జెప్పియుండు లక్షణములు కలిగి యుండును. ఇది యసాధ్యంబగుటవలన చికిత్సయందు వర్జింపదగినది.

## కీటవిషవేగలక్షణము.

శ్లో॥ వేగాశ్చ సర్పవచ్ఛోభో వర్ధిష్ణు ర్విస్రరక్తతా। 4.
శిరోక్షిగౌరవం మూర్ఛాభ్రమిశ్వాసోఽతివేదనా।
సర్వేషాం కర్ణికాశోఫో జ్వరః కండూ రరోచకః॥ 5.

తా॥ పైచెప్పిన కీటముల యొక్క కాటులయందు సర్పమునకుఁ జెప్పియుండు విషవేగమువంటి వేగములు కలిగియుండును. ఆకాటులందు వాపుప్రతిదినమువృద్ధిఁ జెందుచుండును. రక్తముదుర్గంధము కలదిగనుండును. శిరమునందును నేత్రములయందును గురుత్వము కలుగును. మఱియు నారోగికి మూర్ఛభ్రమ శ్వాసము పలువిధములైన యుపద్రవములు కలుగును. మఱియు పైచెప్పిన అన్నికీటముల యొక్క కాటులందు కఱచిన స్థలములో గుండ్రముగనుండు వాపుకలుగును. మఱియు జ్వరము దురద అరోచకము కలుగును.

## వృశ్చికవిషలక్షణము.

శ్లో॥ వృశ్చికస్య విషం తీక్ష్ణమాదౌ దహతి వహ్నివత్।
ఊర్ధ్వమారోహతి క్షిప్రం దంశే పశ్చాత్తు తిష్ఠతి॥ 6.
దంశ స్సద్యోతిరుక్ఛ్యావ స్తుద్యతే స్ఫుటతీవ చ। 6½.

తా॥ తేలుకు విషము తీక్ష్ణముగనుండును, అది మొదట అగ్నివలె శరీరమును దహించును. పిదప నతిశీఘ్రముగ పైకెక్కి మరల కఱచినచోటులో నిలిచియుండును. మఱియు తేలుకుట్టినచోట అధికనొప్పి నల్లవర్ణము సూదిచే పొడుచునట్లును పగిలి పోవునట్లును వేదన కలుగును.

## వృశ్చికోత్పత్తిక్రమము.

శ్లో॥ తే గవాదిశకృత్కోథా ద్దిగ్ధదష్టాదికోథతః ॥ 7.
సర్పకోథాచ్చ సంభూతా మందమధ్యమహావిషాః । 7½.

తా॥ ఆవు మొదలగు జంతువులయొక్క కుళ్లిపోయిన పేడలోనుండియు సర్పము మొదలగువిషజంతువుల కాటుతగిలి మరణమును జెంది కుళ్లిపోయిన శరీరములలోనుండియు సర్పముమృతిజెంది కుళ్లిపోయినదాని శరీరమునుండియు పైతేళ్లు పుట్టును. మఱియు నవి యథాక్రమముగ మందవిషము మధ్యవిషము మహావిషము గలవిగ నుండును.

## మందవిషవృశ్చికలక్షణము.

శ్లో॥ మందాః పీతా, స్సితాః శ్యావా రూక్షకర్బురమేచకాః ॥ 8.
రోమశా బహుపర్వాణో లోహితాః పాండురోదరాః । 8½.

తా॥ మందవిషముగలతేళ్లు పసుపువర్ణము కలవిగను తెలుపు శ్యావవర్ణము చిత్రవర్ణముకలవిగను వల్లనిరోమములతోఁగూడినవిగను అనేకగణుపులు గలవిగను యెఱ్ఱగను తెల్లనికడుపుకలవిగ నుండును.

## మధ్యవిషవృశ్చికలక్షణము.

శ్లో॥ ధూమోదరా స్త్రిపర్వాణో మధ్యాస్తు కపిలారుణాః ॥ 9.
పిశంగా శ్శబలా శ్చిత్రా శ్శోణితాభా

తా॥ మధ్యవిషముగలతేళ్ల శరీరమునందు 3 గణుపులు కపిలవర్ణము యెఱ్ఱ వర్ణము బంగారువర్ణము చిత్రవర్ణము రక్తమువలె యెఱ్ఱవర్ణము కడుపునందు పొగవంటి వర్ణము కలిగియుండును.

## మహావిషవృశ్చికలక్షణము.

శ్లో॥ మహావిషా ।
అగ్న్యాభా ద్వ్యేకపర్వాణో రక్తాసితసితోదరాః ॥ 10.

తా॥ మహావిషముగలతేళ్లు నిప్పువంటికాంతిగలవిగను 1 లేక 2 గణుపులుగలవిగనుండును. మఱియు వీనిలో కొన్ని యెఱ్ఱగనుండు కడుపుగలవిగను కొన్ని నల్లని కడుపుగలవిగను కొన్ని తెల్లనికడుపుగలవిగనుండును.

మహావిషదష్టలక్షణము.

శ్లో॥ హృద్రవ శ్శ్వాసరసనః స్తబ్ధగాత్రో జ్వరార్దితః ।
ఖై ర్వమ న్ఛోణితం కృష్ణమింద్రియార్థా నసంవిదన్ ॥ 11.
స్విద్యన్ మూర్ఛన్ విశుష్కాస్యో విహ్వలో వేదనాతురః ।
విశీర్యమాణమాంస శ్చ ప్రాయశో విజహా త్యసూన్ ॥ 12.

తా॥ పైచెప్పిన మహావిషమను తేళ్లుకుట్టినవానికి నాలుకయందుబ్బు శరీరమునస్తబ్ధత్వము జ్వరము నల్లరక్తమును చక్షురాదీంద్రియ ద్వారములలోఁ గక్కుట శబ్దస్పర్శాదిజ్ఞానములు లేకుండుట చెమట మూర్ఛ నోరెండుట బడలిక వలువిధోపద్రవములు మాంసముకుళ్ళిపడుట యీలాటియుపద్రవములు కలుగుటయేగాక మరణముకూడ కలుగును.

ఉచ్చటింగవృశ్చికదష్టలక్షణము.

శ్లో॥ ఉచ్చటింగస్తు వక్త్రేణ దశ త్యభ్యధికవ్యథః ।
సాధ్యతో వృశ్చికా స్తంభం శేఫసో హృష్టరోమతామ్ ॥ 13.
కరోతి సేకమంగానాం దంశ శ్శీతాంబునేవ చ ।
ఉష్ట్రధూమ స్సవహో క్తో రాత్రిచారాచ్చ రాత్రికః ॥ 14.

తా॥ ఉచ్చటింగమను పేరుగలతేలు నోటిచే కఱచును. అదికఱచినచో మనుజునికి సామాన్యమైనతేలుకన్న మిక్కిలిపీడ మేఢ్రము స్తంభించుట వెండ్రుకలు నిక్కబొడిచికొనుట శరీరమందుండి చల్లనినీరు స్రవించుట యిట్టియుపద్రవములు కలుగును. ఈతేళ్లను ఉష్ట్రధూమమనియు రాత్రులయందు సంచరించుటవలన రాత్రికమనియుఁజెప్పెదరు.

కీటాదిస్వరూపము.

శ్లో॥ వాతపిత్తో త్తరాః కీటా శ్శ్లైష్మికాః కణభోందురాః ।
ప్రాయో వాతోల్బణవిషా వృశ్చికా స్సోష్ట్రధూమకాః॥ 15.

తా॥ కీటములు వాతపిత్తాధిక్యమైన విషము కలవిగను కణభము ఎలుకలు యివి శ్లేష్మాధిక్యముగల విషముకలవిగను తేళ్లు ఉష్ట్రధూమకములు ఇవి వాతాధిక్యముగల విషముతోఁ గూడినవిగ నుండును.

శ్లో॥ యస్య యస్యైవ దోషస్య లింగాధిక్యం ప్రతర్కయేత్ ।
తస్య తస్యౌషధైః కుర్యా ద్విపరీతగుణైః క్రియామ్ ॥ 16.

తా॥ కీటాదులు కఱచబడినవానికి వాతాదులలో నేదోషముయొక్క లక్షణము అధికముగ నుండునో వానిని చక్కఁగ తెలిసికొని యాదోషమునకు విరుద్ధగుణముగల యౌషధములచే చికిత్సలను జేయవలయును.

## వాతికవిషలక్షణము.

శ్లో॥ హృత్పీడోర్ధ్వానిల స్తంభ స్సిరాయామోఽస్థిపర్వరుక్ ।
ఘూర్ణనోద్వేష్టనం గాత్ర శ్యావతా వాతికే విషే ॥ 17.

తా॥ వాతాధిక్యముగల విషమునందు ఱొమ్మునొప్పి ఊర్ధ్వవాతస్తంభము నిరలు అస్థులు గణుపులు వీనియందు శూల ఘూర్ణనము (అనఁగా చక్రమువలె తిరుగుట) ఉద్వేష్టనము (అనఁగా పొర్లాడుట) శరీరమునందు నలుపువర్ణము ఈలక్షణములు కలుగును.

## పైత్తికవిషలక్షణము.

శ్లో॥ సంజ్ఞానాశోష్ణనిశ్వాసౌ హృద్దాహః కటుకాస్యతా ।
మాంసావదారణం శోఫో రక్తపీతశ్చ పైత్తికే ॥ 18.

తా॥ ప్రజ్ఞాభంగము, ఊపిరి వేడిగవెడలుట. ఱొమ్మునందుమంట, నోరుకారముగ నుండుట, శరీరమున మాంసము చీల్చబడినట్లు నొప్పి, వాపు శరీరముయొఱ్ఱగ, పసుపువర్ణముగనగుట, ఈలక్షణములు పిత్తాధిక్యముగలవిషమునకు కలగియుండును.

## శ్లైష్మికవిషలక్షణము.

శ్లో॥ ఛర్ద్యరోచకహృల్లాసప్రసేకోత్క్లేశపీనసైః ।
సశైత్యముఖమాధుర్యై ర్విద్యాచ్ఛ్లేష్మాధికం విషమ్ ॥ 19.

తా॥ శ్లేష్మాధిక్యముగల విషమునందు వాంతి అరోచకము హృల్లాసము ప్రసేకము (అనఁగానోటియందు నీరూరుట) ఓకర పీనస శరీరమున శైత్యము, నోటియందు తీపు ఈలక్షణములు కలిగియుండును.

## వాతికవిషచికిత్స.

శ్లో॥ పిణ్యాకేన వ్రణాలేప స్తైలాభ్యంగశ్చ వాతికే ।
నాడీస్వేదః పులాకాద్యై ర్బృంహణశ్చ విధిర్హితః ॥ 20.

తా॥ వాతాధిక్యముగల విషమువందు తెలికపిండిచే వ్రణమునకు లేపనము నువ్వులనూనెచే నభ్యంజనము నాడీస్వేదము బృంహణచికిత్స వీనిని చేయించిన హితము కలుగును.

## పైత్తికవిషచికిత్స.

శ్లో॥ పైత్తికం స్తంభయే త్సేకైః ప్రదేహైశ్చాతిశీతలైః। 20½.

తా॥ మిక్కిలి చల్లగనుండు సేకములచేతను పట్టులచేతను పిత్తాధిక్యముగలవిషమును స్తంభింపఁజేయవలయును.

## శ్లైష్మికవిషచికిత్స.

శ్లో॥ లేఖనస్వేదనచ్ఛేదవమనైః శ్లైష్మికం జయేత్ ॥ 21.

తా॥ లేఖనము, ఛేదనము, స్వేదకర్మ, వమనకర్మ వీనిచే శ్లేష్మాధిక్యముగల విషమును చికిత్సింపవలయును.

## త్రివిధకీటదష్టచికిత్స.

శ్లో॥ కీటానాం త్రిఃప్రకారాణాం త్రైవిధ్యేన ప్రతిక్రియా।
స్వేదాలేపనసేకాంస్తు కోష్ణా న్ప్రాయో ఽవచారయేత్ ॥ 22.
అన్యత్ర మూర్ఛితా ద్దంశపాకతః కోథతో ఽపి వా। 22½.

తా॥ పైచెప్పినవాయవ్యాది 3 విధములగు కీటములయొక్క కాటులయందు యథాక్రమముగ స్వేదకర్మ లేపనము సేకము వీనిని సుఖోష్ణముగ చేయించవలయును. అయితే పైకీటములకాటుతగిలినవాఁడు మూర్ఛఁజెంది యుండినను పైకాటుతగిలినస్థలము వ్రణము కలిగియుండినను లేక కుళ్లిపోయియుండినను పైస్వేదాదిచికిత్సలను చేయంజనదు.

## విషదంశమునకు నృకేశాదిధూపము.

శ్లో॥ నృకేశా స్సర్షపాః పీతా గుడో జీర్ణశ్చ ధూపనమ్ ॥ 23.
విషదంశస్య సర్వస్య కాశ్యపః పర మబ్రవీత్। 23½.

తా॥ మనుజుని వెంట్రుకలు, యెఱ్ఱఆవాలు, పాతబెల్లము వీనిని సమభాగములుగ గ్రహించి విషజంతువుల కాటులకన్నిటికిని ధూపము వేసిన హితము కలుగునని కాశ్యపుఁడు వచించియున్నాఁడు.

శ్లో॥ విషఘ్నం చ విధిం సర్వం కుర్యా త్సంశోధనాని చ ॥ 24.

తా॥ పైకీటాదులయొక్క కాటులయందు విషహరచికిత్సలు వమనవిరేచనములు వీనిని చేయించవలయును.

## కీటవృశ్చికదష్టచికిత్స.

శ్లో॥ సాధయేత్సర్పవద్దష్టాం విషోగ్రైః కీటవృశ్చికైః । 24½.

తా॥ విషాధిక్యముగల కీటములుగాని తేళ్లుగాని కఱచినవానికి సర్పకాటు చికిత్సలను చేయవలయును.

## కీటవిషమునకు తండులీయాదిపానము.

శ్లో॥ తండులీయకతుల్యాంశాం త్రివృతాం సర్పిషా పిబేత్ ॥ 25.
యాతి కీటవిషైః కంపం న కైలాస ఇవానిలైః । 25½.

తా॥ చిర్రికూర, తెల్లతెగడ వీనిని సమభాగములుగ గ్రహించి నూరి ఆవునేతిలో కలిపి పానము చేయించినచో కైలాసపర్వతము యెటుల కదలకనుండునో అటుల కీటవిషములచే మనుజుఁడు భయమును జెందకుండును.

## కీటవిషమునకు క్షీరివృక్షత్వగాలేపము.

శ్లో॥ క్షీరివృక్షత్వగాలేపశ్శుద్ధే కీటవిషాపహః ॥ 26.

తా॥ కీటములు కఱచినవానికి వమనవిరేచనముల జేయించి క్షీరవృక్షముల యొక్క పట్టలను నూరి లేపనము చేసిన విషము హరించును.

## కీటవిషమున శోఫాదిహరలేపము.

శ్లో॥ ముక్తాలేపో వరశ్శోఫతోదదాహజ్వరప్రణుత్ । 26½.

తా॥ ముత్తియములను చాది కీటములయొక్క కాటుకు లేపనము చేసిన వాపు, పోట్లు, జ్వరము హరించును. ఇది మిగుల శ్రేష్ఠమైన లేపము.

## కీటవిషమునకు దశాంగౌషధము.

శ్లో॥ వచాహింగువిడంగాని సైంధవం గజపిప్పలీ ॥ 27.
పాఠాప్రతివిషావ్యోషం కాశ్యపేన వినిర్మితమ్ ।
దశాంగమగదం పీత్వా సర్వకీటవిషం జయేత్ ॥ 28.

తా॥ వస, ఇంగువ, వాయువిడంగములు, సైంధవలవణము, ఏనుఁగుపిప్పళ్లు, చిఱుబొద్ది, అతివస, త్రికటుకములు వీనిని సమభాగములుగ గ్రహించి నూరి పానము చేయించిన కీటవిషములన్నియు హరించును. ఇది దశాంగౌషధమనఁబడును. కాశ్యపునిచే నిర్మింపఁబడినది.

### వృశ్చికవిషమునకు సేకము.

శ్లో॥ సద్యో వృశ్చికజం దంశం చక్రతైలేన సేచయేత్ ।
విదారిగంధాసిద్ధేన కవోష్ణేనేతరేణ వా ॥ 29.
లవణోత్తమయుక్తేన సర్పిషా వా పునః పునః ।
సించేత్కోష్ణారనాళేన సక్షీరలవణేన వా ॥ 30.

తా॥ తేలుకాటును తత్క్షణము చక్రతైలముచేఁ గాని ముయ్యాకుపొన్నతో సిద్ధము చేయఁబడినతైలముచేఁ గాని సేచనము చేయించిన హితము కలుగును. మఱియు ఆవునేతిలో సైంధవలవణము చేర్చి దానితోఁగాని ఆవుపాలలో సైంధవలవణము చేర్చి దానితోఁగాని కొంచెముష్ణముగనుండు కలితోగాని తేలుకాటుతగిలినతావునకు బలుమాఱు సేచనము చేయుచుండిన హితము కలుగును.

### వృశ్చికదంశమునకు ఉపనాహము

శ్లో॥ ఉపనాహో ఘృతే భృష్టః కల్కో జాజ్యాశ్చ సైంధవః । 30½.

తా॥ జీలకఱ్ఱ, సైంధవలవణము వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి కాగుచుండునేతిలో వైచి దానిచే ఉపనాహస్వేదమును చేయించవలయును.

### వృశ్చికదంశమునకు ప్రతిసారణము.

శ్లో॥ ఆదంశం స్వేదితం చూర్ణైః ప్రచ్ఛాయ ప్రతిసారయేత్ । 31.
రజనీసైంధవవ్యోషశిరీషఫలపుష్పజైః । 31½.

తా॥ తేలుకఱచినచోటునకు చక్కఁగ స్వేదకర్మను చేయించి దానిపై పసుపు, సైంధవలవణము, త్రికటుకములు, దిరిశనపువిత్తులు పువ్వులు వీనిచూర్ణముచే రుద్ద వలయును.

### వృశ్చికవిషమున మాతులుంగాదిలేపము.

శ్లో॥ మాతులుంగామ్లగోమూత్రపిష్టం చ సురసాగ్రజమ్ ॥ 32.
లేప స్సుఖోష్ణశ్చ హితః పిణ్యాకో గోమయోఽపి వా ।
పానే సర్పి ర్మధుయుతం క్షీరం వా భూరిశర్కరమ్ ॥ 33.

తా॥ మాదీఫలరసము, గోమూత్రము వీనిలో తులసిపువ్వులనునూరి లేపనము చేసినను తెలికపిండిని నూరిగాని గోమయమునుగాని సుఖోష్ణముగ లేపనము చేసినను హితము కలుగును. మఱియు ఆవునేతిలో తేనెను కలిపిగాని ఆవుపాలలో అధికముగ పంచదారను చేర్చిగాని పానము చేయించిన హితము కలుగును.

### వృశ్చికవిషమున పారావతశకృదాదిలేపము.

శ్లో॥ పారావతశకృత్పథ్యా తగరం విశ్వభేషజమ్ ।
బీజపూరరసోన్మిశ్రః పరమోవృశ్చికాగదః ॥ 34.
సశైవలోష్ట్రదంష్ట్రా చ హంతి వృశ్చికజం విషమ్ । 34½.

తా॥ పావురపిట్టమలము, కరక్కాయ, గ్రంథితగరము, సొంటి వీనిని మాదీఫలరసముతో నూరి తేలుకుట్టిన స్థలములో లేపనము చేయవలయును. తేలువిషమునకిది శ్రేష్ఠౌషధము. మఱియు పాచి ఒంటెపల్లు వీనిని చాది లేపనము చేసిన తేలువిషము మానును.

"ససైంధవోష్ట్రదంష్ట్రా చ హంతి వృశ్చికజం విషమ్ । మనోహ్వా సైంధవం హింగుమాలతీపల్లవాని చ । గోశకృద్రసపిష్టేయం గుళికా వృశ్చికార్తితే। లశునో మరిచం హింగుసురసం విశ్వభేషజమ్ । అర్కక్షీరేణ గుళికా వృశ్చికార్తితశంకరీ ॥"

సైంధవలవణము, ఒంటెపల్లు వీనిని చాది లేపనము చేసిన తేలువిషము హరించును. మణిశిల, సైంధవలవణము, ఇంగువ విరజాజిచిగుళ్ళు వీనిని సమభాగములుగ ఆవుపేడరసముతో నూరి గుళికలు చేయవలయును. వెల్లుల్లి, మిరియాలు, ఇంగువ, తులసి, సొంటి వీనిని సమభాగములుగ గ్రహించి జిల్లేడుపాలతో నూరి గుటికలు చేయవలయును. ఈ రెండువిధములగు గుటికలు చాది తేల్లుకుట్టినచోటునందు వేసిన తేలువిషము శమించి సుఖము కలుగును. అని సంగ్రహమునందు చెప్పఁబడియున్నది.

### వృశ్చికదంశమునకు హింగ్వాదిలేపనాంజనము.

శ్లో॥ హింగునా హరితాళేన మాతులుంగరసేన చ ॥ 35.
లేపాంజనాభ్యాం గుటికా పరమం వృశ్చికాపహా ।

తా॥ ఇంగువ, హరిదళము వీనిని సమభాగములుగ మాదీఫలరసముతోనూరి గుటికచేసి దానిచే లేపనము అంజనము చేసిన తేలువిషము నిశ్శేషముగ హరించును.

### వృశ్చికదంశమునకు కరంజాదిలేపనము.

శ్లో॥ కరంజార్జునశైలూనాం కటభ్యాః కుటజస్య చ ॥ 36.
శిరీషస్య చ పుష్పాణి మస్తునా దంశలేపనమ్ ।

తా॥ కానుగు, మద్ది, విరిగి, నల్లనియ కొండికె, దిరిశనము వీనిపువ్వులను పెరుగుమీఁదిమీఁగడతో నూరి తేలుకాటునకు లేపనము చేసిన హితము కలుగును.

వృశ్చికదంశమునకు పథ్యాదిలేపనము.

శ్లో॥ యో ముహ్యతి ప్రశ్వసితి ప్రలప త్యుగ్రవేదనః ॥ 37.
తస్య పథ్యా నిశా కృష్ణామంజిష్ఠాతివిషోషణమ్ ।
సాలాబువృంతం వార్తాకరసపిష్టం ప్రలేపనమ్ ॥ 38.

తా॥ ఏమనుజుఁడు తేలుకుట్టుటవలన మిక్కిలియు వ్రద్రవము కలవాఁడై మూర్ఛను జెంది నిట్టూర్పు విడుచు చును పలవరించుచునుండునో అట్టివానికి కరక్కాయ, పసుపు, పిప్పళ్ళు, మంజిష్ఠ, అతివస, మిరియాలు, సొరకాయకాడలు వీనిని సమభాగములుగ గ్రహించి వంకాయరసముతో నూరి తేలుకుట్టిన స్థలమునందు లేపనము చేయువలయును.

వృశ్చకదంశమున సిరావేధాదులు.

శ్లో॥ సర్వత్ర చోగ్రాళివిషే పాయయే ద్దధిసర్పిషీ ।
విధ్యేత్సిరాం విదధ్యాచ్చ వమనాంజననావనమ్ ॥ 39.
ఉష్ణస్నిగ్ధామ్లమధురం భోజనం చానిలాపహమ్ ।

తా॥ దారుణమైన అన్ని తేలువిషములయందు ఆవు పెరుగు ఆవునెయ్యి ఆవుపాలు వీనిని సమభాగములుగ కలిపి పానము చేయించవలయును. రక్తమోక్షణము వమనకర్మ అంజనము నస్యము వీనిని చేయించవలయును. వాతమును హరించునదిగ నుష్ణముగ స్నేహయుక్తముగ కొంచెముమ్లముగ మధురముగనుండు భోజనము నిప్పించవలయును.

వృశ్చికవిషమునకు నాగరాదిలేపనము.

శ్లో॥ నాగరం గృహకపోతపురీషం బీజపూరకరసో హరితాలమ్ ।
సైంధవం చ వినిహంత్యగదోఽయం లేపతోఽళికులజం
విష మాశు ॥ 40.

తా॥ సొంటి, ఊరపావురపిట్టమలము, హరిదళము, సైంధవలవణము వీనిని మాదీఫలరసముతో నూరి లేపనము జేసిన తేలువిషమతి శీఘ్రముగ హరించును.

వృశ్చికవిషహరగుటికలు.

శ్లో॥ అంతే వృశ్చికదష్టానాం సముదీర్ణే భృశం విషే ।
విషేణాలేపయే ద్దంశముచ్చటింగేఽప్యయం విధిః ॥ 41.

తా॥ తేలుకుట్టినవానికి విషము మిక్కుటముగ వృద్ధిజెందుచుండిన నాకాటుకు పైన విషమును లేపనము జేయువలయును. ఉచ్చటింగమను తేలుకాటునందును ఈ చికిత్సనే చేయువలయును.

కీటాదులకు విషహరౌషధము.

శ్లో॥ నాగపురీపచ్ఛత్రం రోహిషమూలం చ శేలుతోయేన ।
కుర్యాద్గుటికాం లేపా దియమళివిషనాశినీ శ్రేష్ఠా ॥ 42.

తా॥ నాగపురీపచ్ఛత్రము, కాచిగడ్డివేళ్ళు వీనిని సమభాగములుగ గ్రహించి విరిగిరసముతో నూ గుటికలుచేసి దానిని లేపనముచేసిన తేలువిషము హరించును.

వృశ్చికవిషసంక్రాంతికరౌషధము.

శ్లో॥ ఆర్కస్య దుగ్ధేన శిరీషబీజం త్రిర్భావితం పిప్పలి చూర్ణమిశ్రమ్।
ఏషోగదో హంతి విషాణి కీటభుజంగలూతోందురవృశ్చికా
నామ్ ॥ 43.

తా॥ దిరిశనపువిత్తులను జిల్లేడుపాలలో 3 పర్యాయములుభావనచేసి దానికి సమముగ పిప్పలిచూర్ణమును కలపవలయును. ఈయౌషధము కీటములు సర్పములు సాలెపురుగు ఎలుకలు తేళ్లు వీనివిషములను పోఁగొట్టును.

శ్లో॥ శిరీషపుష్పం సకరంజబీజం కాశ్మీరజం కుష్ఠమనశ్శిలా చ ।
ఏషోగదో రాత్రికవృశ్చికానాం సంక్రాంతికారీకథితో దినేన ॥

తా॥ దిరిశనపుపువ్వు, క్రానుగువిత్తులు, కుంకుముపువ్వు, చెంగల్వకోష్టు, మణిశిల వీనిని సమభాగములుగ గ్రహించి చక్కఁగనూరవలయును. ఈయౌషధము రాత్రికమును తేళ్ళవిషమును నిశ్శేషముగ పోఁగొట్టును. సర్వజ్ఞుఁడైనబుద్ధునిచే చెప్పఁబడినది.

లూతాదంశభేదతల్లక్షణములు.

శ్లో॥ కీటేభ్యో దారుణతరాలూతా షోడశధాజగుః ।
అష్టావింశతిరిత్యేకే తతోఽప్యన్యే తు భూయసీః ॥ 45.
సహస్రరశ్మ్యనుచరావదంత్యన్యే సహస్రశః ।
బహూపద్రవరూపాతు లూతైకైవ విషాత్మికా ॥ 46.
రూపాణి నామత స్తస్యా దుర్జ్ఞేయాణ్యతిసంకరాత్ ।
నాస్తిస్థా నవ్యవస్థా చ దోషతోఽతః ప్రచక్షతే ॥ 47.

తా॥ సాలెపురుగులు కీటంబులన్నిటికన్న దారుణములైనవి అవి 16 విధములుగ నుండునని ఋషులు చెప్పుచున్నారు. కొందఱు 28 విధములనియు మఱికొందఱు 1000 విధములనియు కొందఱు అనేకవిధములనియు వచింపుచున్నారు. అధునను అవి

అనేకోపద్రవములను గలుగజేయు స్వభావముగలవిగ మిక్కిలి విషముతోఁగూడినవిగ నుండుటంజేసి అవి ఒకటేవిధముగనుండును. మఱియు సాలెపురుగులు మిక్కిలి సంకరములుగనుండుటంజేసి వానిరూపనామములను వేర్వేరుగ చెప్పుటకును నెఱుంగుటకును సాధ్యముకానేరదు. వాటికి స్థాననిశ్చయములేదు. కాఁబట్టి వానిదోషములనుబట్టి చికిత్సలను జెప్పఁబడును.

### సాధ్యాసాధ్యలూతావిషము.

శ్లో॥ కృచ్ఛ్రసాధ్యా పృథగ్దోషై రసాధ్యాని చ యేనసా । 47½.

తా॥ సాలెపురుగు కాటు పైత్తికము శ్లైష్మికము వాతికము సాన్నిపాతికము అని 4 విధములుగనుండును. వానిలో 3 కృచ్ఛ్రసాధ్యములుగ సాన్నిపాతికమనునది అసాధ్యముగనుండును.

### పైత్తికలూతాదంశలక్షణము.

శ్లో॥ తద్దంశః పైత్తికో దాహతృట్స్ఫోటజ్వరమోహవాన్ ॥ 48.
భృశోష్మారక్తపీతాభః క్లేదీ ద్రాక్షాఫలోపమః । 48½.

తా॥ పిత్తాధిక్యముతోనుండు సాలెపురుగుకాటుకలవారికి సర్వాంగతాపము దప్పి పిటకలు జ్వరము మూర్ఛమిక్కిలి యుష్ణముకలుగును. మఱియు నాకాటువద్దనుండు స్రావము కొంచెము యెఱుపు పసుపువర్ణములు ద్రాక్షపండువంటి యాకా నుండును.

### శ్లైష్మికలూతాదంశలక్షణము. ॥ 49.

శ్లో॥ శ్లైష్మికః కఠినః పాండుః పరూషకఫలాకృతిః ॥
నిద్రాం శీతజ్వరం కాసం కండూం చ కురుతే భృశమ్ । చే గాని

తా॥ శ్లేష్మాధిక్యముగల సాలెపురుగుకాటువంగు కఠినస్పర్శము తెలుపువర్ణ డి వీని పేరీఁతపండువంటి యాకారముగనుండును. మఱియు నిది నిద్ర శీతజ్వరము కాసి దురద వీనిని మిక్కుటముగ కలుగజేయును.

### వాతికలూతాదంశలక్షణము.

శ్లో॥ వాతికః పరుషశ్శ్యావః పర్వభేదజ్వరప్రదః ॥ 50.

తా॥ వాతాధిక్యముగల సాలెపురుగుకాటు కఠినముగను శ్యావవర్ణము గలదిగను సంధులయందు పగుల్లు జ్వరము వీనిని కలుగఁజేయునదిగ నుండును.

శ్లో॥ తద్విభాగం యథా స్వం చ దోషలింగై ర్విభావయేత్ । 50½.

తా॥ పైసా లెపురుగుల భేదములను వానికాటులకు జెప్పియుండు వాతాది దోషలక్షణములచే తెలిసికొనవలయును.

## అసాధ్యలూతాలక్షణము.

శ్లో॥ అసాధ్యాయాం తు హృన్మోహశ్వాసహిధ్మాశిరోరుజాః ॥ 51.
శ్వేతాః పీతా స్సితారక్తాః పిటకా శ్వయథూద్భవాః ।
వేపథు ర్వమథు ర్దాహ స్తృడాంధ్యం వక్త్రనానతా ॥ 52.
శ్యావోష్ఠవక్త్రదంతత్వం పృష్ఠగ్రీవావభంజనమ్ ।
పక్వజంబూసవర్ణం చ దంశా త్స్రవతి శోణితమ్ ॥ 53.

తా॥ అసాధ్యమగు సాలెపురుగుకాటునందు చిత్తభ్రమ శ్వాసము ఎక్కిళ్ళు తలనొప్పి తెల్లగ పసుపువర్ణముగ నల్లగ యెఱ్ఱగనుండు పిటకలు వాపు వణుకు వాంతి మంట దప్పి గుడ్డితనము నోరు పండ్లు వీనియందు వంకర పెదవులయందు శ్యావవర్ణము వీపు మెడ యీడ్చికొనుట యీాయుపద్రవములు కలుగును. మఱియు సాలెపురుగు కఱచినస్థలమునందు పండిన నేరేడుపండువంటివర్ణముగల రక్తము స్రవించును.

## పైత్తికాదివ్యపదేశకారణము.

। సర్వాపి సర్వజా ప్రాయో వ్యపదేశస్తు భూయసా । 53½.

తా॥ సాలెపురుగులన్నియు తఱచుగా త్రిదోషజములుగనుండును. అయినను లలో నేదోషమధికముగనుండునో యాదోషమునుబట్టి వాతికము పైత్తికము ం అనియు నెఱుఁగవలయును.

## తీక్ష్ణాదిలూతాలక్షణము.

॥ తీక్ష్ణమధ్యావరత్వేన సా త్రిధా హంత్యుపేక్షితా ॥ 54.
సప్తాహేన దశాహేన పక్షేన చ పరం క్రమాత్ । 54½.

తా॥ తీక్ష్ణము మధ్యమము అధమము అని సాలెపురుగులు 3 విధములుగనుండును. వానికాటులకు చికిత్సచేయకయుపేక్షించిన 7-10-15 దినములలోపల యథాక్రమముగ మనుజుని జంపును.

## లూతాదంశలక్షణము.

శ్లో॥ లూతాదంశ శ్చ సర్వోఽపి దద్రుమండలసన్నిభః ॥ 55.

దహేచ్ఛ జాంబవౌష్ఠాద్యై ర్నతు పిత్తోత్తరం దహేత్ ।

తా॥ సాలెపురుగు కఱచినవానికి గల కాటును నలుప్రక్కల శస్త్రముచే ఛేదించి జాంబవౌష్ఠాది శస్త్రములచే దహింపవలయును. ఆకాటు పిత్తాధిక్యముగలదిగ నుండిన దానిని దహింపంజనదు.

లూతాదంశమున దాహకర్మనిషేధము.

శ్లో॥ కర్కశం భిన్నరోమాణం మర్మసంధ్యాదిసంశ్రితమ్ । 67.
ప్రసృతం సర్వతోదంశం నచ్ఛిందేత దహేన్న చ ।

తా॥ కఠినముగ వెంట్రుకలు రాలిపోయినదిగ మర్మముసంధులు యిత్యాదుల నాశ్రయించియుండునదిగ నలుప్రక్కల వ్యాపించినదిగనుండు సాలెపురుగుకాటును ఛేదింపను దహింపను జనదు.

లూతాదంశమునకు సేచనము.

శ్లో॥ లేపయే ద్దగ్ధమగదై ర్మధుసైంధవసంయుతైః । 68.
సుశీతై స్సేచయే చ్చానుకషాయైః క్షీరివృక్షజైః ।

తా॥ పైచెప్పిన ప్రకారము శస్త్రముచే ఛేదించి దహింపఁబడిన యాకాటునకు తేనె, సైంధవలవణము వీనిని విషహరౌషధములలో కలిపి లేపనముచేసి చల్లగనుండు క్షీరివృక్షకషాయములచే సేచనము చేయవలయును.

లూతాదంశమునకు రక్తమోక్షణాదులు.

శ్లో॥ సర్వతోపహరేద్రక్తం శృంగాద్యై స్సిరయాఽపి వా । 69.
సేకాలేపా స్తత శ్శీతా బోధిశ్లేష్మాంతకాక్షకైః ।

తా॥ సాలెపురుగుకాటునందు చిమ్మనగొట్టము మొదలగుయంత్రములచే గాని సిరను వేధించుటచేగాని చలుమాఱు రక్తమును స్రవింపఁజేసి రావి, విరిగి, తాడి వీని పట్టల కషాయముచే సేకమును లేపములను చల్లగచలుమాఱు చేయించవలయును.

లూతాదంశమునకు పద్మకలేపము.

శ్లో॥ ఫలినీద్వినిశాక్షౌద్రసర్పిర్భిః పద్మకాహ్వయః ॥ 70.
అశేషలూతాకీటానామగద స్సర్వకార్మికః ।

తా॥ ప్రేంకణము, పసుపు, మ్రానిపసుపు, తేనె, ఆవునెయ్యి వీనినొకటిగ చేర్చి నూరవలయును. ఇదిపద్మకౌషధమనఁబడును. దీనిని సాలెపురుగులు, కీటక

ములు మొదలు అన్నివిషపురుగులకాటులయందును లేపనపానాది క్రియలయందు నుప యోగించిన హితము కలుగును.

లూతాదంశమునకు చంపకౌషధము.

శ్లో॥ హరిద్రాద్వయపత్తంగమంజిష్ఠానలికేసరైః ।                    71.
సక్షౌద్రసర్పిః పూర్వస్మాదధిక శ్చంపకాహ్వయః ।
తద్వద్గోమయనిష్పీడాశర్కరాఘృతమాక్షికైః ॥                    72.

తా॥ పసుపు, మ్రానిపసుపు, పత్తంగము (అవఁగారొ త్తించిదము), మంజిష్ఠ గ్రంథితగరము, పద్మకేసరములు వీనిని సమభాగములుగ గ్రహించి నూరి అందులో తేనె, ఆవునెయ్యి వీనిని సమభాగములుగ కలిపిన చంపకౌషధమనఁబడును. ఇది ముందు చెప్పిన పద్మకమను ఔషధమునకన్న మిక్కిలి శ్రేష్ఠమైనది. మఱియు ఆవుపేడ రసము, పంచదార, ఆవునెయ్యి, తేనె వీనిని సమభాగములుగ గ్రహించి మిశ్రము చేసి లేపనముచేసిన సాలెపురుగులు మొదలగు కీటకవిషములు హరించును.

లూతాదంశమునకు మందరగంధమాదనౌషధములు.

శ్లో॥ అపామార్గమనోహ్వాలదార్వీధ్యామకగ్రంథికైః ।
సతైలాకుష్ఠమరిచయష్ట్యాహ్వమృగమాక్షికైః ॥                    73.
అగదో మందరోనామ తథాఽన్యో గంధమాదనః ।
సతరోధ్రవచాకట్వీహ్వాలా పత్రకుంకుమైః ॥                    74.

తా॥ ఉత్తరేణు, మణిశిల, హరిదళము, మ్రానిపసుపు, ధ్యామకమను గ్రంధ్యము, కావిఱాయి, గ్రంథితగరము, ఏలకలు, చెంగల్వకోష్టు, మిరియాలు, యష్టి మధుకము, తేనె, ఆవునెయ్యి వీనిని సమభాగములుగ గ్రహించి యొకటిగచేర్చి నూర వలయును. ఇది మందరమనఁబడును. గ్రంథితగరము, లొద్దుగు, వస, కటుక రోహిణి, చిఱుబొద్ది, ఏలకలు, జాపత్రి, కుంకుమపువ్వు వీనిని సమభాగములుగ గ్రహించి నూరవలయును. ఈయౌషధమునకు గంధమాదనమను పేరు. మందరము గంధమాదనము అనునీ 2 ఔషధములు సాలెపురుగు మొదలగు అన్నికాటులయందును హితమును కలుగఁజేయును.

లూతాదంశమునకు వమనము.

శ్లో॥ విషఘ్నం బహుదోషేషు ప్రయుంజీత విశోధనమ్ ।                    74½.

తా॥ సాలెపురుగుకాటుతగిలినవానికి దోషములధికముగకలిగియుండినచో విష మును పోఁగొట్టునట్టి విరేచనౌషధమునిప్పించవలయును.

### లూతాదంశమున వమనవిరేచనౌషధము.

శ్లో॥ యష్ట్యాహ్వామదనాంకోల్లజాలినీసిందువారికాః। 75.
కఫే శ్లేష్మాంబునా పీత్వా విషమాశు సముద్వమేత్।
శిరీషపత్రత్వఙ్మూలఫలం వాంకోల్లమూలవత్॥ 76.
విరేచయేచ్చ త్రిఫలానీలినీత్రివృతాదభిః। 76½.

తా॥ సాలెపురుగుకాటుతగిలినవానికి కఫమధికముగకలిగియుండినచో యష్టిమధుకము, మ్రంగ, ఊడుగు, చేదుబీర, వావిలి వీనిని సమభాగములుగగ్రహించి చక్కఁగనూరి త్రిఫలకషాయములో కలిపి పానముచేయించి యావిషము శీఘ్రముగ వమనమగునటుల చేయవలయును. లేక దిరిశనపుటాకులు పట్టలు వేళ్లు విత్తులు, ఊడుగువేళ్లు, వీనిని సమభాగములుగ గ్రహించి నూరి త్రిఫలోదకములో కలిపి పానముచేయించి విషము వమనంబగునటుల చేయించి, పిదప త్రిఫలములు, పెద్దనీలి, తెల్లతెగడ మొదలగు విరేచనౌషధములను ప్రయోగించి విరేచనము చేయించవలయును.

### లూతాదంశమున కర్ణికాపాతనము.

శ్లో॥ నివృత్తే దాహశోఫాదౌ కర్ణికాం పాతయేద్వ్రణాత్॥ 77.

తా॥ సాలెపురుగుకాటుగలవారికి పైచెప్పిన వమనవిరేచనాద్యౌషధములను సేవించుటచే మంట వాపుమొదలగునుపద్రవములు శమించినయెడల నిఁకచెప్పఁబోయెడు ఔషధములచే వ్రణమునుండి కర్ణికను వెలిపుచ్చవలయును.

### లూతాదంశమున కర్ణికాపాతనౌషధము.

శ్లో॥ కుసుంభపుష్పం గోదంతస్స్వర్ణక్షీరీకపోతవిట్।
త్రివృతాసైంధవం దంతీకర్ణికాపాతనం తథా॥ 78.
మూలముత్తరవారుణ్యా వంశనిర్లేఖసంయుతమ్। 78½.

తా॥ కుసుంబపువ్వు, హరిదళము, స్వర్ణక్షీరి, (అనఁగాకంకుష్ఠము,) పావురపిట్టమలము, తెల్లతెగడ, సైంధవలవణము, దంతిచెట్టు అనునీయౌషధులు వ్రణమునందలి కర్ణికను హరింపఁజేయును. పెద్దపావరవేళ్లను నూరి తవక్షీరిలో కలిపి లేపనము చేసిన కర్ణిక రాలిపోవును.

శ్లో॥ తద్వచ్చ సైంధవం కుష్ఠం దంతీకటుకదార్థికమ్॥ 79.
రాజకోశాతకీమూలం కిణ్వో వా మథితోద్భవః।

తా॥ మఱియు సైంధవలవణము, చెంగల్వకోష్టు, దంతిచెట్టు, కటుకరోహిణి, చిన్నపాలవేళ్ళు, పెద్దబీరవేళ్ళు, పెరుగుమీఁదిమీఁగడ అనునవియును కర్ణికను హరింపఁజేయుటయందు సమర్థంబుగనుండును.

### కర్ణికాపాతమున బృంహణచికిత్స.

శ్లో॥ కర్ణికాపాతసమయే బృంహయేచ్చ విషాపహైః ॥ 80.

తా॥ కర్ణికపడునప్పుడు విషహరౌషధములచే బృంహణచికిత్సలను జేయవలయును.

### లూతాదంశమున ఘృతపానము.

శ్లో॥ స్నేహకార్యమశేషం చ సర్పిషైవ సమాచరేత్ ।
విషస్య వృద్ధయే తైలమగ్నేరివ తృణోలుపమ్ ॥ 81.

తా॥ అగ్నిని తృణములు వృద్ధిజేయుటంబోలె నువ్వులనూనె విషమును వృద్ధిజేయును. కావున సర్పము సాలెపురుగు మొదలగు వానివిషయములయందు నువ్వులనూనెను వర్జించి ఆవునెయ్యిని విశేషముగ పానముచే యించవలయును.

### పిత్తాదిలూతాదంశములకు హ్రీబేరాదియోగములు.

శ్లో॥ హ్రీబేరవైకంకతగోపకన్యాముస్తాశమీచందనతిందుకాని ।
శైవాలనీలోత్పలవక్రయష్టీత్వఙ్నాకులీపద్మకరాఠమధ్యమ్ ॥ 82.
రజనీఘనసర్పలోచనాకణశుంఠీకణమూలచిత్రకాః ।
వరుణాగురుబిల్వపాటలీపిచుమందాభయశేలుకేసరమ్ ॥ 83.
బిల్వచందననతోత్పలశుంఠీపిప్పలీనిచుళవేతసకుష్ఠమ్ ।
శుక్తిశాకవరపాటలిభార్గీసిందువారకరఘాటవరాంగమ్ ॥ 84.
పిత్తకఫానిలలూతాః పానాంజననస్య లేపసేకేన ।
అగదవరావృత్తస్థాః కుమతీరివ వారయంత్యేతే ॥ 85.

తా॥ వట్టివేరు, కానరేగు, పిల్లిపీచర, తుంగముస్తలు, జమ్మి, చందనము, నల్లతుమికి, పాచి, నల్లకలువ, గ్రంథితగరము, యష్టిమధుకము, పెద్దసర్పాక్షి, పద్మకము, శృంగగుజ్జు వీనిని సమభాగములుగజేర్చి చేయఁబడిన యౌషధము 1. పసుపు, తుంగముస్తలు, సర్పాక్షి, పిప్పళ్ళు, సొంటి, మోడి, చిత్రమూలము, వరుణము, (అనఁగాఉలిమిడి) అగరు, మారేడు, కలిగొట్టు, వేము, అభయము, (అనఁగావట్టి

వేరు) విరిగి, నాగకేసరములు వీనిని సమముగచేర్చి చేయఁబడిన యౌషధము 2. మారేడు, చందనము, గ్రంథితగరము, వల్లకలువ, సొంటి, పిప్పళ్ళు, నీరుప్రబ్బలి, ప్రబ్బలి, చెంగల్వకోష్టు, మఃత్యపుచిప్ప, చక్రవర్తికూర, కలిగొట్టు, గంటుభారంగి, వావిలి, తామరగడ్డ, లవంగములు వీనిని సముముగ చేర్చిచేయఁబడిన యౌషధము 3. ఈమూఁడువిధములగు శ్రేష్ఠౌషధములు పానవస్య అంజన సేకములయందుపయోగించిన "పతివ్రతలు దుష్టవనితలను నిరసించుచాడ్పున" పిత్త, శ్లేష్మ, వాతములవలన జనించిన సాలెపురుగులయొక్క విషములను నిరసించును.

## సర్వలూతాదంశహరనస్యాదులు.

శ్లో॥ రోధ్రం సేవ్యం పద్మకం పద్మరేణుః కాలీయాఖ్యం చందనం
యచ్చరక్తమ్। కాంతాపుష్పం దుగ్ధినీకామృణాళం లూతా
స్పర్శాఘ్నంతి సర్వక్రియాభిః ॥ 86.

తా॥ లొద్దుగు, కురువేరు, పద్మకము, తామరపువ్వు, తామరపుష్పముల ధూళి, పీతచందనము, రక్తచందనము, కాంతాపుష్పము, (అనఁగాప్రేంకణపుష్పము) ఎఱ్ఱఉత్తరేణి, తామరతూండ్లు, యీద్రవ్యములచే పానవస్యాంజన లేపనేకాదులను చేయించిన సాలెపురుగు విషములన్నియు హరించును.

## సప్తత్రింశాధ్యాయము - ముగిసెను.

శ్రీ ర స్తు.

# అష్టత్రింశాధ్యాయము.

కీటలూతాది విషప్రతిషేధాధ్యాయనిరూపణానంతరము మూషికాళర్క విషప్రతిషేధాధ్యాయము చెప్పఁబడు చున్నయది.

## మూషికాళర్కవిషప్రతిషేధాధ్యాయప్రారంభము.

సూ॥ అథాతో మూషికాళర్కవిషప్రతిషేధం వ్యాఖ్యాస్యామః ।
ఇతి హ స్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ కీటలూతాదివిషచికిత్సా నిరూపణానంతరము యెలుకలు, పిచ్చికుక్కలు వీనివిషములకు చికిత్సలను వివరించునట్టి మూషికాళర్క విషప్రతిషేధమను నీయధ్యాయమును వివరించెదము.

## మూషికభేదములు.

శ్లో॥ లాలనశ్చపలః పుత్రో హసిర శ్చిక్కిరో౽జిరః ।
కషాయదంతః కులకః కోకిలః కపిలో౽సితః ॥ 1.
అరుణ శ్శబళ శ్శ్వేతః కపోతః పలితోందురః ।
ఛుఛుందరో రసాలాఖ్యో దశాష్టౌ చేతి మూషికాః ॥ 2.

తా॥ లాలనము, చపలపుత్రము, హసిరము, చిక్కిరము, అజిరము, కషాయదంతము, కులకము, కోకిలము, కపిలము, అసితము, అరుణము, శబళము, శ్వేతము, కపోతము, పలితము, ఉందురము, ఛుఛుందరము, రసాలాఖ్యము, అని యెలుకలు 18 విధములు.

## మూషికవిషదుష్టలక్షణము.

శ్లో॥ శుక్రం పతతి యత్రైషాం శుక్రదిగ్ధైః స్పృశంతి వా ।
యదంగ మంగై స్తత్రాస్రే దూషితే పాండుతాం గతే ॥ 3.

గ్రంథయః శ్వయథుః కోథో మండలాని భ్రమోఽరుచిః ।
శీతజ్వరోఽతిరుక్సాదో వేపథుః పర్వభేదనమ్ ॥ 4.
రోమహర్షః స్రుతి ర్మూర్ఛా దీర్ఘకాలానుబంధనమ్ ।
శ్లేష్మానుబద్ధబహ్వాఖుపోతకచ్ఛర్దనం సతృట్ ॥ 5.

తా॥ పైచెప్పినయెలుకలయొక్క శుక్రము మనుజులయొక్క యేయంగమునకు తగులునో లేక పైయెలుకలు శుక్రముచే పూయఁబడిన యంగములతో మనుజులయొక్క యేయంగములను తాకునో యా యంగములయందలి రక్తము దూషింపఁబడి తెలుపువర్ణముగ పరిణమించి గ్రంథులు వాపు కుళ్ళు మండలములు కలుగును. ఇంతయేగాక సామనుజునికి భ్రమ అరుచి శీతజ్వరము మిక్కిలిశూల దౌర్బల్యము, వణఁకు, గణుపులయందునొప్పి, గగుర్పాటు, స్రావము, మూర్ఛ లివి బహుకాలమనువర్తించి యుండుట, దప్పి, శ్లేష్మముతోఁగూడియుండు నెలుకలవలె వమనము చేయుట మొదలగు నుపద్రవములు కలుగును.

### ఆఖువిషలక్షణము.

శ్లో॥ వ్యవాయ్యాఖువిషం కృచ్ఛ్రం భూయో భూయశ్చ కుప్యతి ।

తా॥ ఎలుకవిషము శరీరమంతట వ్యాపించునట్టి స్వభావముకలదిగను కష్టసాధ్యముగ నుండుటయే గాక పలుమాఱు ప్రకోపమునొందుచుండును.

### అసాధ్యమూషికావిషలక్షణము.

శ్లో॥ మూర్ఛాంగశోఫవైవర్ణ్యక్లేదశబ్దాశ్రుతిజ్వరాః ॥ 6.
శిరోగురుత్వం లాలాసృక్ఛర్ది శ్చాసాధ్యలక్షణమ్ ।

తా॥ మూర్ఛ, శరీరమునంగు వాపు, వికారవర్ణము, క్లేదము, చెవుడు, జ్వరము, శిరోగురుత్వము, జొల్లుకారుట, రక్తము వాంతియగుట, యివి యెలుకకాటునందు అసాధ్యలక్షణములని తెలియవలయును.

### వర్జనీయమూషికదష్టలక్షణము.

శ్లో॥ శూనవస్తిం వివర్ణోష్ఠమాఖ్వాభై ర్గ్రంథిభి శ్చితమ్ ॥ 7.
చుచుందరసగంధం చ వర్జయే దాఖుదూషితమ్ ।

తా॥ పొత్తికడుపునందుబ్బు పెదవులయందు వికారవర్ణము శరీరమంతట నెలుకవంటి యాకారముగల గ్రంథులు శరీరమున చుంచెలుకవాసన, ఇట్టిలక్షణములు ఎలుకకాటుగలవానికి కలిగియుండిన అట్టివానిని చికిత్సయందు వర్జింపవలయును.

## దుష్టశునకలక్షణము.

శ్లో॥ శునః శ్లేష్మోల్బణా దోషా స్సంజ్ఞాం సంజ్ఞావహాశ్రితాః ॥ 8.
ముష్ణంతః కుర్వతే క్షోభం ధాతూనామతిదారుణమ్ ।
లాలావా నంధబధిరః సర్వత స్సోఽభిధావతి ॥ 9.
స్రస్తపుచ్ఛహనుస్కంధశిరా దుఃఖీ నతాననః । 9½.

తా॥ కుక్కకు వాతాదిదోషములు శ్లేష్మాధిక్యముతోఁగూడినవై సంజ్ఞను (అనఁగా జ్ఞానమును) వహించునట్టి స్రోతస్సులనాశ్రయించి సంజ్ఞనుపోఁగొట్టి రసాది ధాతువులకు దారుణమైనక్షోభను కలఁగజేయును దానివలన నాకుక్క జొల్లుకారు చుండునదిగను గ్రుడ్డిగను చెవిటితనముగలదిగను తోఁకచెక్కిళ్ళు భుజశిరములివి జారి నదిగనుండును. మరియు నది తలవంచుకొని మిగుల దుఃఖముతో నెల్లపుడు పరువిడు చుండును.

## శునకదష్టమనుజలక్షణము.

శ్లో॥ దంశ స్తేన విదష్టస్య సుప్తః కృష్ణం స్రవత్యసృక్ ॥ 10.
హృచ్ఛిరో రుగ్జ్వర స్తంభ స్తృష్ణామూర్ఛోద్భవో ను చ ।

తా॥ పైచెప్పియుండులక్షణములుగల కుక్క మనుజుని కఱచినయెడల నాకాటు స్పర్శజ్ఞానము లేనిదిగ నల్లనిరక్తమును స్రవింపఁజేయునదిగనుండును. పిదప ఱొమ్ము నొప్పి జ్వరము శరీరము స్తబ్ధముగనగుట దప్పి మూర్ఛ యుఁజనించును.

## దుష్టజంతుదష్టలక్షణము.

శ్లో॥ అనేనాన్యేఽపి బోద్ధవ్యా వ్యాళా దంష్ట్రాప్రహారిణః ॥ 11.

తా॥ కోరలచే కఱచునట్టి జింక మొదలగుదుష్టజంతువుల కాటులందును పైచెప్పిన కుక్కకాటు లక్షణములు కలిగియుండునని తెలియవలయును.

## సవిషనిర్విషలక్షణము.

శ్లో॥ కండూనిస్తోద వైవర్ణ్య సుప్తి క్లేదజ్వర భ్రమాః ।
విదాహరాగరుక్పాకశోథ గ్రంథివికుంచనమ్ ॥ 12.
దంశావదరణం స్ఫోటాః కర్ణికా మండలాని చ ।
సర్వత్ర సవిషే లింగం విపరీతం తు నిర్విషే ॥ 13.

తా॥ విషముతోఁగూడియుండు అన్ని కాటులయందును దురద పోట్లు వికార వర్ణము స్పర్శాజ్ఞానము, స్రావము, జ్వరము, భ్రమ, మంటలు, ఎఱుపువర్ణము, వా

పాకము, వాపు, గ్రంథులు వికుంచనము, కఱచినస్థలమునందు పగుళ్ళు, పిటకలు, కర్ణిక, మండలములు అను నీలక్షణములు కలిగియుండును. విషరహితముగనుండు కాటునందు పైలక్షణములు లేకుండును.

శునకాదిదష్టలక్షణము.

శ్లో॥ దష్టో యేన తు తచ్చేష్టా రుతం కుర్వ న్వినశ్యతి ।
పశ్యం స్తమేవచాకస్మాదాదర్శసలిలాదిషు ॥ 14.

తా॥ ఏజంతువు మనుజునికఱచినదో యాజంతువుయొక్క వ్యాపారములను మనుజుఁడు చేయుచు దానివలె నేకూయుచు అద్దము ఉదకము మొదలగువానియందు అజంతువులను అకస్మాత్తుగ జూచుచు మనుజుఁడు మృతిఁజెందును.

జలసంత్రాసలక్షణము.

శ్లో॥ యోఽద్భ్య స్త్రస్యే దదష్టోఽపి శబ్దసంస్పర్శదర్శనైః ।
జలసంత్రాసనామానం దష్టం తమపి వర్జయేత్ ॥ 15.

తా॥ కుక్క మొదలగుజంతువులు కఱవకయుండినను యెవఁడువానియొక్క శబ్దము స్పర్శము దర్శనము వీనిచేతను ఉదకమువలనను భయపడునో వానికి జలసంత్రాస అనిపేరుగలదు. అట్టివానిని చికిత్సయందు వర్జింపవలయును.

ఆఖుదష్టచికిత్స.

శ్లో॥ ఆఖునా దష్టమాత్రస్య దంశం కాండేన దాహయేత్ ।
దర్పణేనాథ వా తీవ్రరుజా స్యాత్కర్ణికాన్యథా ॥ 16.

తా॥ ఎలుకకఱచినతోడనే నాకాటును నిప్పులో కాల్చఁబడిన యినుముచేత గాని అద్దముచేతఁగాని కాల్చవలయును. అటులచేయకుండిన దారుణమైనపీడలు కలుగును.

మూషికదష్టమునరక్తస్రావాదులు.

శ్లో॥ దగ్ధం విస్రావయేద్దంశం ప్రచ్ఛిన్నం చ ప్రలేపయేత్ ।
శిరీషరజనీవక్రకుంకుమామృతవల్లిభిః ॥ 17.

తా॥ పైచెప్పిన ప్రకారము కాల్చఁబడిన ఆకాటును ఛేదించి రక్తమును స్రవింపఁజేసి దిరిశనపువిత్తులు, పసుపు, గ్రంథితగరము, కుంకుమపువ్వు, తిప్పతీఁగ వీనిని నూరికాటుపై లేపనము చేయవలయును.

మూషికదంశమునకు లేపము.

శ్లో॥ అగారధూమమంజిష్ఠారజనీలవణోత్తమైః ।

లేపో జయత్యాఖువిషం కర్ణికాయాశ్చ పాతనః ॥ 18.

॥తా॥ కరుధూపము, మంజిష్ఠ, పసుపు, సైంధవలవణము వీనిని సమభాగములుగ గ్రహించినూరి లేపనముచేసిన నెలుకవిషము హరించును కర్ణికయునుపడిపోవును.

మూషికదంశమున లేపాదులు.

శ్లో॥ తతోఽమ్లైః క్షాళయిత్వాను తోయైరను చ లేపయేత్ ।
పాళిందీశ్వేతకటభీబిల్వమూలగుడూచిభిః ॥ 19.
అన్యైశ్చ విషశోఫఘ్నై స్సిరాం వా మోక్షయేద్ద్రుతమ్ ।

తా॥ ఎలుక కాటును కలితోకడిగి మజ్జిల శుద్ధజలముతోకడిగి నల్లతెగడ, తెల్లగినియ మారేడువేళ్లు, తిప్పతీఁగె వీనిని నూరి దానిచేతను విషము వాపు వీనిని పోఁగొట్టునట్టి యితరయోషధులచేతను లేపనము చేయవలయును. లేక సిరను వేధించవలయును.

మూషికాదష్టమునవమనము.

శ్లో॥ ఛర్దనం నీలినీక్వాథః శ్శుకాఖ్యాంకోల్లయో రపి ॥ 20.

తా॥ ఎలుక కాటుకలవానికి నీలిచెట్టుకషాయముచే గాని, దిరిశనము, ఊడుగు వీనికషాయముచే గాని వమనము చేయించవలయును.

మూషికాదష్టమునవమనము.

శ్లో॥ కోశాతక్యాః శ్శుకాఖ్యాయాః ఫలం జీమూతకస్య చ ।
మదనస్య చ సంచూర్ణ్య దధ్నా పీత్వా విషం వమేత్ ॥ 21.

తా॥ ఎలుకకఱచినవానికి చేదుబీర, దిరిశనము, డావరడంగి, మ్రంగ అను వాని విత్తులను చూర్ణముచేసి ఆవుపెరుగులో కలిపి పానము చేయించి వమనము చేయించవలయును.

మూషికావిషహరపానము. —

శ్లో॥ వచామదనజీమూతకుష్ఠం వా మూత్రపేషితమ్ ।
పూర్వకల్పేన పాతవ్యం సర్వోందురవిషాపహమ్ ॥ 22.

తా॥ వస, మ్రంగ, డావరడంగి, చెంగల్వకోష్టు వీనిని సమభాగములుగ గ్రహించి గోమూత్రముతోనూరి ఆవుపెరుగులో కలిపి పానముచేయించిన నెలుకల విషయములన్నియు హరించును.

### మూషికవిషమునందు విరేచనము.

శ్లో॥ విరేచనం త్రివృన్నీలీ త్రిఫలాకల్క ఇష్యతే। 22½.

తా॥ ఎలుకకఱచినవానికి తెల్లతెగడ, నీలి, త్రిఫలములు అనువానిని సమముగ గ్రహించి కల్కముచేసి విరేచనమున కప్పించవలయును.

### మూషికవిషమునకంజనము.

శ్లో॥ అంజనం గోమయరసో వ్యోషయూతః స్మరజోఽన్వితః॥ 23.

తా॥ సొంటి, పిప్పలి, మిరియాలు వీనిని సమముగ గ్రహించి సన్నగచూర్ణముచేసి గోమయరసములో కలిపి ఎలుకవిషముకలవాని కంజనము వేయవలయును.

### మూషికవిషమున కవలేహము.

శ్లో॥ కపిత్థగోమయరసో మధుమానవలేహనమ్। 23½.

తా॥ ఎలుకవిషమునందు వెలగపండురసము ఆవుపేడరసము వీనిని సమముగ మిశ్రముచేసి అందులో కొంచెము తేనెకలిపి నాకించవలయును.

### ఆఖువిషహరఘృతము.

శ్లో॥ తండులీయకమూలేన సిద్ధం పానే హితం ఘృతమ్॥ 24.
ద్వినిశాకటభీరక్తాయష్ట్యాహ్వైర్వా ఘృతాన్వితైః।
ఆస్ఫోటమూలసిద్ధం వా పంచకాపిత్థమేవ వా॥ 25.

తా॥ ఎలుకకాటునందు చిఱ్ఱికూరవేళ్లకల్కముతో చేయఁబడిన ఘృతమునుగాని, పసుపు, మ్రానిపసుపు, గినియా, యష్టిమధుకము, తిప్పతీఁగె అనువానికల్కముతో సిద్ధముచేయఁబడిన ఘృతమును గాని, తెల్లజిల్లేడువేళ్లకల్కముతో పక్వముచేయఁబడిన ఘృతమునుగాని, వెలగచెట్టుయొక్క వేళ్లు, పట్టలు ఆకులు పువ్వులు పండ్లు అనువాని కల్కముతో పక్వము చేయఁబడినఘృతమునుగాని ఇప్పించిన హితము కలుగును.

### మూషికవిషమునకు సిందువారాదికషాయము.

శ్లో॥ సిందువారనతం శిగ్రుబిల్వమూలం పునర్నవా।
వచాశ్వదంష్ట్రాజీమూతమేషాం క్వాథం సమాక్షికమ్॥ 26.
పిబేచ్ఛాల్యోదనం దధ్నా భుంజానో మూషికార్దితః।
తక్రేణ శరపుంఖాయా బీజం సంచూర్ణ్య వా పిబేత్॥ 27.

తా॥ ఎలుకవిషముచే పీడింపఁబడియుండువానికి వావిలియాకు, గ్రంథితగరము, మునగవేర్లు, మారేడువేర్లు, గలిజేరు, వస, పల్లేరు, దేవతాడి వీనికషాయమును

తేనెసహితముగ పానముచేయించి ఆవుపెరుగుతో సంబాబియ్యపు అన్నమును భుజింపఁజేయవలయును. లేక తెల్లవెంపలివిత్తులను చూర్ణముచేసి ఆవుమజ్జిగలో కలిపి పానము చేయించవలయును.

## మూషికవిషమునకు అంకోలమూలకల్కము.

శ్లో॥ అంకోలమూలకల్కో వా బస్తమూత్రేణ కల్కితః ।
పానాలేపనయోర్యుక్తః సర్వాఖువిషనాశనః ॥ 28.

తా॥ ఊడుగువేళ్లను గొఱ్ఱెమూత్రముతో నూరి కల్కముచేసి పానమును లేపనమును జేయించిన నెలుకవిషము హరించును.

## మూషికవిషహరకల్కాదులు.

శ్లో॥ కపిత్థమధ్యతిలకతిలాంకోల్లజటాః పిబేత్ ।
గవాం మూత్రేణ పయసా మంజరీం తిలకస్య వా ॥ 29.
అథ వా సైర్యకాన్మూలం సక్షౌద్రం తండులాంబునా ।
కటుకాలాబువిన్యస్తం పీతం వాంబునిశోషితమ్ ॥ 30.

తా॥ వెలగగుజ్జు, తిలకచెట్టువేళ్ళు, నువ్వుచెట్టువేళ్ళు, ఊడుగుచెట్టువేళ్ళు వీనిని సమముగ గోమూత్రముతో నూరి పానము చేయించినను లేక నువ్వులపువ్వులను ఆవుపాలలో నూరి పానముచేయించినను లేక ములఁగోరింటవేళ్లను బియ్యపుకడుగుతో నూరి అందులో కొంచెము తేనె కలిపి పానము చేయించినను లేక చేదానుగుబుఱ్ఱలో నుదకముబోసి 1 రాత్రి నానబెట్టి దానిని పానము చేయించిన నెలుకకాటువిషముహరించును.

## మూషికవిషమునకు నస్యాదులు.

శ్లో॥ సిందువారస్య మూలాని బిడాలాస్థివిషం నతమ్ ।
జలపిష్టోఽగదో హంతి నస్యాద్యైర్యాఖుజం విషమ్ ॥ 31.

తా॥ నల్లవావిలివేళ్ళు, పిల్లియెముకలు, విషము, గ్రంథితగరము అనువానిని సమముగ గ్రహించి ఉదకములో నూరి నస్యమును లేపనమును చేయించిన నెలుకకాటువిషము హరించును.

## సశేషమూషికవిషచికిత్స.

శ్లో॥ సశేషం మూషికవిషం ప్రకుప్యత్యభ్రదర్శనే ।
యథాయథం వా కాలేషు దోషాణాం వృద్ధిహేతుషు ॥ 32.

తత్ర సర్వే యథావస్థం ప్రయోజ్యా స్స్యు రుపక్రమాః ।
యథా స్వం యే చ నిర్దిష్టాః తథా దూషీవిషాపహాః ॥ 33.

తా॥ పైచెప్పిన ప్రకారము చికిత్సజేసియు నెలుకకాటువిషము చక్కఁగనివ ర్తించక కొంచెము శేషించియుండినచో నది మేఘమువృద్ధిజెందునపుడును వాతాదిదోషముల వృద్ధికాలములందును ప్రకోపించును. దానియందాయా యవస్థానుగుణముగ పైచెప్పినచికిత్సలన్నిటిని చేయుటయేగాక దూషీవిషమునకు చెప్పియుండుచికిత్సలను సహితము చేయావలయును.

అళర్కదంశచికిత్స.

శ్లో॥ దంశం హ్యళర్కదష్టస్య దగ్ధము ష్ణేన సర్పిషా ।
ప్రదిహ్యాదగదై స్తై స్తైః పురాణం చ ఘృతం పిబేత్ ॥ 34.
అర్కక్షీరయుతం చాస్య యోజ్య మాశువిరేచనమ్ । 34½.

తా॥ పిచ్చికుక్క కఱచినవానియొక్క కాటును బాగుగకాచఁబడి మిక్కిలి వేడిగనుండు నేతితో కాల్చి యెలుకవిషమునకు జెప్పియుండు ఔషధములచే లేపనము చేసి ప్రాత ఆవునేతిని పానము చేయించవలయును. మఱియు త్వరగా విరేచనౌషధములో జిల్లేడుపాలను కలిపి యిప్పించవలయును.

మూషికవిషహరపానము.

శ్లో॥ అంకోల్లోత్తరమూలాంబు త్రిపలం సహవిఃపలమ్ ॥ 35.
పిబే త్సధత్తూరఫలాం శ్వేతాం వాపి పునర్నవామ్ । 35½.

తా॥ పిచ్చికుక్క కఱచినవానికి ఊడుగవేళ్లకషాయము 3 పలములు ఆవునెయ్యి 1 పలము వీనిని మిశ్రముచేసి పానముచేయించవలయును. లేక ఉమ్మెత్తవిత్తులు, తెల్లగలిజేరు వీనిని సమముగనుదకముతో నూరి పానము చేయించవలయును.

అళర్కవిషమునకు తిలచూర్ణాదిపానము.

శ్లో॥ ఐకధ్యం పలలం తైలం రూషికాయాః పయోగుడః ॥ 36.
భినత్తి విషమాళర్కం ఘనబృందమివానిలః । 36½.

తా॥ వేయించిననువ్వులచూర్ణము తెల్లజిల్లేడుపాలు పాతబెల్లము వీనిని సమముగ గ్రహించి మిశ్రముచేసి యుదకములో కలిపి పానము చేయించిన నది గాలి మేఘములను పోఁగొట్టుభంగి పిచ్చికుక్కకాటువిషమును పోఁగొట్టును.

అళర్కవిషమునకు మంత్రాదులు.

శ్లో॥ సమంత్రం సౌషధీరత్నం స్నపనం చ ప్రయోజయేత్ ॥ 37.

తా॥ పిచ్చికుక్క కఱచినవానికి సిద్ధమంత్రములచే నభిమంత్రింపఁ బడినదిగ నోషధులు రత్నములు చేర్చబడినదిగనుండు నుదకముచే స్నానమును చేయించ వలయును.

,, అష్టోత్తరశతం వారాన్ సిద్ధమంత్రాభిమంత్రితైః । అష్టోత్తరశతో స్నానైః పుష్పమాలావకుంఠితైః । గోచర్మమాత్రకే లిప్తే జ్వలితేఽగ్నౌ కుశాస్తృతే । స్థండిలే సరితస్తీరే స్నానం చాస్య చతుష్పథే । అళర్కాధిపతే యక్షసారమేయగణాధిప । అళర్కజుష్టమేతన్మేనిర్విషం కురుమాచిరాత్ । స్వాహేతి మంత్రోళర్కాంతే సర్వకర్మసు శస్యతే ”

అని అష్టాంగసంగ్రహమునందు పిచ్చికుక్కవిషమునకు మంత్రము స్నానక్రమము చెప్పఁబడియున్నది.

## చతుష్పాద్విషము.

శ్లో॥ చతుష్పాద్భి ర్ద్విపాద్భి ర్వా నఖదంతపరిక్షతమ్ ।
శూయతే పచ్యతే రాగజ్వరస్రావరుజాన్వితమ్ ॥ 38.

తా॥ నాల్గుకాళ్ళుగల యేనుఁగు గుఱ్ఱము, రెండుకాళ్ళుగల మనుజులు, నెమలి, కోడి, యీ మొదలగువానియొక్క గోళ్లచేతను పండ్లచేతను మనుజులకు గాయము కలిగిన ఆచోటులలో నాజంతువులయొక్క విషముతగిలి యుబ్బిపాకమును జెంది యెఱుపు వర్ణము జ్వరము స్రావము నొప్పి యివికలుగును.

## నఖదంతవిషహరౌషధములు.

శ్లో॥ సోమవల్క ఉశ్వకర్ణశ్చ గోజిహ్వాహంసపాదికా ।
రజన్యౌ గైరికం లేపో నఖదంతవిషాపహః ॥ 39.

తా॥ తెల్లచండ్ర, అశ్వకర్ణము. (అనఁగా ఏపి), బరివెంక, హంసపాదిచెట్టు, పసుపు మ్రానిపసుపు. కావిరాయి వీనిని సమముగ గ్రహించి లేపనముచేసిన జంతువులయొక్క గోళ్లవలనను పండ్లనను గాయము తగులుటచే జనించిన విషముహరించును.

## అష్టత్రింశాధ్యాయము - ముగిసెను.

శ్రీ ర స్తు.

# ఏ కో న చ త్వా రిం శా ధ్యా య ము.

మూషికాళర్కవిష ప్రతిషేధాధ్యాయ నిరూపణా
నంతరము రసాయనాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## రసాయనాధ్యాయ ప్రారంభము.

సూ॥ అథాతో రసాయనాధ్యాయం వ్యాఖ్యాస్యామః ।
ఇతి హస్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ మూషికాళర్కవిష ప్రతిషేధాధ్యాయ నిరూపణానంతరము రసాయన యోగములను తెలియపఱచునట్టి రసాయనాధ్యాయమును వివరించెదము.

### రసాయనస్వరూపము.

శ్లో॥ దీర్ఘమాయుఃస్మృతిం మేధామారోగ్యం తరుణం వయః ।
ప్రభావర్ణస్వరౌదార్యం దేహేంద్రియబలోదయమ్ ॥ 1.
వాక్సిద్ధిం వృషతాం కాంతిమవాప్నోతి రసాయనాత్ ।
లాభోపాయోహిశస్తానాం రసాదీనాం రసాయనమ్ ॥ 2.

తా॥ శ్రేష్ఠమైనరక్తాదిధాతువులను పొందుటకు కారణముగనుండునది రసాయన మనఁబడును. ఈరసాయనయోగములను సేవించుటవలన మనుజులకు దీర్ఘాయువు స్మృతి బుద్ధి శక్తి ఆరోగ్యము యౌవనము కాంతి వర్ణము మంచిస్వరము ఔదార్యము శరీరబలము చక్షురాదీంద్రియబలము వాక్సిద్ధి వీర్యపుష్టి కాంతికలుగును.

### రసాయనసేవనకాలము.

శ్లో॥ పూర్వే వయసి మధ్యే వా తత్ప్రయోజ్యం జితాత్మనః ।
స్నిగ్ధస్య స్రుతరక్తస్య విశుద్ధస్య చ సర్వథా ॥ 3.

తా॥ స్నేహకర్మ, రక్తమోక్షణము వీనిని చేయించికొనినవాఁడును వమనవిరేచనకర్మంబులచే శుద్ధమైనశరీరముకలవాఁడును జితేంద్రియుఁడునునగు పురుషునికి

తొలివయసునందు గాని మధ్యవయస్సునందు గాని పైరసాయనము నుపయోగించ వలయును.

### అశుద్ధశరీరునికి రసాయననిషేధము.

శ్లో॥ అవిశుద్ధే శరీరే హి యుక్తో రాసాయనోవిధిః ।
వాజీకరో వా మలినే వస్త్రే రంగ ఇవాఫలః ॥ 4.

తా॥ స్నేహవమనవిరేచనాది కర్మలచే శుద్ధినొందని శరీరముగల మనుజునికి ఇఁకచెప్పఁబోయెడు రసాయనయోగములను గాని వాజీకరణయోగములను గాని ఉపయోగించిన అది "మురికిగనుండు వస్త్రమునకు రంగుబట్టకుండు చందంబున" విఫలంబగును.

### ద్వివిధరసాయనప్రయోగము.

శ్లో॥ రసాయనానాం ద్వివిధం ప్రయోగ మృషయో విదుః ।
కుటీప్రావేశికం ముఖ్యం వాతాతపిక మన్యథా ॥ 5.

తా॥ కుటీప్రావేశికము, వాతాతపికము అని రసాయనప్రయోగములు 2 విధములుగ నుండుననియు వానిలో కుటీప్రావేశికము శ్రేష్ఠమనియు వాతాతపికము శ్రేష్ఠముకాదనియు మహర్షులు చెప్పుచున్నారు.

### కుటీనిర్మాణక్రమము.

శ్లో॥ నిర్వాతే నిర్భయే * ధర్మ్యే ప్రాప్యోపకరణే పురే ।
దిశ్యుదీచ్యాం శుభే దేశే త్రిగర్భాం సూక్ష్మలోచనామ్ ॥ 6.
ధూమాతపరజోవ్యాళస్త్రీమూర్ఖాద్యవిలంఘితామ్ ।
సజ్జవైద్యోపకరణాం సుమృష్టాం కారయే త్కుటీమ్ ॥ 7.

తా॥ రసాయనసేవనయందిచ్ఛగలమనుజుఁడు గాలిలేనిదియు భయములేకుండునదియు అన్నిసామగ్రులు దొరకునదియు ధర్మిష్ఠమైనదియునగు పట్టణమునందుత్తరదిక్కులో మనస్సునకు ప్రియమును భయరహితమును నైన ప్రదేశమునందు 3 గర్భగృహములు గలదియు సూక్ష్మమైన గవాక్షములతోఁ గూడినదియు పొగ యెండ దుమ్ము సర్పము దుష్టజంతువులు స్త్రీలు దుష్టులు మొదలగువారు ప్రవేశించుట కశక్యంబుగనుండునదియు ఔషధములు సిద్ధముగనుండునదియు గోమయాదిలేపనములచే పరిశుద్ధముగనుండునదియునగు గుడిసెను నిర్మించవలయును.

---

* హర్మ్యే.

## రసాయనప్రారంభము.

శ్లో॥ అథ పుణ్యేఽహ్ని సంపూజ్య పూజ్యాం స్తాం ప్రవిశేచ్ఛుచిః ।
తత్ర సంశోధనైః శుద్ధః సుఖీ జాతబలః పునః ॥ 8.
బ్రహ్మచారీ ధృతియుత శ్శ్రద్దధానో జితేంద్రియః ।
దానశీలదయాసత్య వ్రతధర్మపరాయణః ॥ 9.
దేవతానుస్మృతౌ యుక్తో యుక్తస్వప్న ప్రజాగరః ।
ప్రియౌషధః పేశలవాక్ప్రారభేత రసాయనం ॥ 10.

తా॥ తదనంతరమామనుజుఁడు శుభముహూర్తమునందు స్నానాదులచే పరిశుద్ధుఁడుగ, మంగళస్వస్తివాచనములను చేయించికొని పూజ్యులగునందు గురుబ్రాహ్మణ మిత్రాదులను పూజించి ముందునిర్మించబడిన గుడిసెలో ప్రవేశించవలయును. పిదప నచట సుఖముగవసించుచు వమనవిరేచనకర్మలచే శరీరశుద్ధిగలవాఁడును రోగరహితుఁడునునై మరలశరీరమునకు బలమువచ్చిన పిదప స్త్రీసంభోగమును వర్జించినవాఁడుగ సంతోషముగలవాఁడుగ చాపల్యములేనివాఁడుగ జితేంద్రియుఁడుగ దానము సదాచారము దయ సత్యము నియమము ధర్మము వీనియందాసక్తిగలవాఁడుగయెల్లపుడు దేవతలధ్యానించువాఁడుగ నిద్ర జాగరము వీనిని యుక్తముగజేయువాఁడుగ ఔషధములయందు ప్రీతిగలవాఁడుగ ప్రియమైనమాటలాడువాఁడుగ శరీరవాఙ్మనశ్శుద్ధి గలవాఁడుగనుండు నామనుజుఁడు రసాయనయోగమున కారంభించవలయును.

## రసాయనోపయోగపూర్వకర్తవ్యము.

శ్లో॥ హరీతకీ మామలకం సైంధవం నాగరం వచామ్ ।
హరిద్రాం పిప్పలీం వేల్లం గుడం చోష్ణాంబునా పిబేత్ ॥ 11.
స్నిగ్ధస్స్విన్నో నరః పూర్వం తేన సాధు విరిచ్యతే । 11½.

తా॥ మనుజుఁడు రసాయనయోగమును సేవించుటకుమునుపు స్నేహస్వేదకర్మలను చేయించికొని కరక్కాయ, ఉసిరికపండు, సైంధవలవణము, సొంటి, వస, పసుపు పిప్పళ్ళు, వాయువిడంగములు, పాతబెల్లము వీనిని సమముగగ్రహించి నూరి ఉష్ణోదకములో కలిపి చక్కఁగవిరేచనంబగుటకై పానము చేయవలయును.

## శుద్ధశరీరునికి యవాన్నోపయోగము.

శ్లో॥ తత శ్శుద్ధశరీరాయ కృతసంసర్జనాయ చ ॥ 12.

త్రిరాత్రం పంచరాత్రం వా సప్తాహం వా ఘృతాన్వితమ్ ।
దద్యాద్యావక మాశుద్ధేః పురాణశకృతోఽథ వా ॥ 13.

తా॥ అనంతరము శుద్ధశరీరముగలవాఁడును గంజిమొదలగు పథ్యములభుజించిన వాఁడునునగు యామనుజునికి 3 లేక 5 లేక 7 దినములవఱకుగాని లేక కడుపులో నుండు పాతమలము బయలువెడలువఱకుగాని యవాన్నమును ఘృతసహితముగ నిప్పించవలయును.

శుద్ధకోష్ఠునికి రసాయనసేవనవిధి.

శ్లో॥ ఇత్థం సంస్కృతకోష్ఠస్య రసాయన ముపాహరేత్ ।
యస్య యద్యౌగికం పశ్యే త్సర్వ మాలోచ్య సాత్మ్యవిత్ ॥

తా॥ సమర్థుఁడుగ సాత్మ్యమునెఱింగినవాఁడుగనుండువైద్యుఁడు పైచెప్పిన ప్రకారము శుద్ధమైనకోష్ఠముగల మనుజునికి నికచెప్పఁబోయెడు రసాయనయోగములలో యుక్తముగనుండు రసాయనమును ప్రయోగించవలయును.

బ్రాహ్మరసాయనము.

శ్లో॥ పథ్యాసహస్రం త్రిగుణధాత్రీఫలసమన్వితమ్ ।
పంచానాం పంచమూలానాం సార్ధం పలశతద్వయమ్ ॥ 15.
జలే దశగుణే పక్త్వా దశభాగస్థితే రసే ।
ఆపోథ్యకృత్వా వ్యష్టీని విజయామలకా స్యథ ॥ 16.
వినియ్య తస్మిన్ నిర్యూహే యోజయేత్కుడవాంశకమ్ ।
త్వగేలాముస్తరజనీపిప్పల్యగరుచందనమ్ ॥ 17.
మండూకపర్ణీకనకశంఖపుష్పీవచాప్లవమ్ ।
యష్ట్యాహ్వయంవిడంగం చ చూర్ణితం తులయాధికమ్ ॥ 18.
సితోపలార్ధభారం చ పాత్రాణి త్రీణి సర్పిషః ।
ద్వేచ తైలాత్పచేత్సర్వం తదగ్నౌ లేహతాం గతమ్ ॥ 19.
అవతీర్ణం హిమం యుంజ్యాద్విංశైః క్షౌద్రశరావైస్త్రిభిః ।
తతః ఖజేన మథితం నిదధ్యాద్ఘృతభాజనే ॥ 20.
యానోపరుంధ్యా దాహార మేకం మాత్రాస్య సాస్మృతా ।
షాష్టికః పయసా చాత్ర జీర్ణే భోజన మిష్యతే ॥ 21.

వైఖానసా వాలఖిల్యా స్తథాచాన్యే తపోధనాః ।
బ్రహ్మణా విహితం ధన్యమిదం ప్రాశ్య రసాయనమ్ ॥ 22.
తంద్రా ప్రశ్రమక్లమవలీపలితామయవర్జితాః ।
మేధాస్మృతిబలోపేతా బభూవు రమితాయుషః ॥ 23.

తా॥ 1000 కరక్కాయలు, 3000 యుసిరికపండ్లు, 250 పలములు, పంచమూలములు వీనిని 10 దింతలుదకములోవైచి వండి 10-వ భాగము మిగులునటుల కషాయముకాచి దించుకొని పైకరక్కాయలు మొదలగువానిని చక్కఁగ బిసికి అందులోని విత్తులు నరములు తీసివేసి యాకషాయములో లవంగపట్ట, ఏలకులు, తుంగముస్తలు, పసుపు, పిప్పళ్లు, అగరుచెక్క, చందనము, మండూకబ్రహ్మి, నాగకేసరములు, శంఖపుష్పి, వస, తుంగముస్తలు, యష్టిమధుకము, వాయువిడంగములు వీనిచూర్ణము వెవ్వేరుగ 1 కుడపము 11 తులములు పంచదార 8 ఆఢకములు ఆవునెయ్యి 2 ఆఢకములు నువ్వులనూనె వీనినిచేర్చి మరల పొయిమీఁదబెట్టి లేహ్యముగ నగువఱకువండి దించుకొని చల్లారినపిదప అందులో 320 పలములు తేనెను చేర్చి గరిటచే చక్కఁగకలియఁబెట్టి పాతనేతికుండలో నుంచవలయును. దీనిని మాత్రగా సేవించి అదిజీర్ణమైనపిదప 60 దినములకు ఫలించెడు సంబాధాన్యపు అన్నమును ఆవుపాలతో భుజింపవలయును. మాత్రయనగా—(ప్రాతఃకాలమున నీయౌషధము నెంత పరిమాణముపుచ్చుకొనిన సాయంకాలమునకు జీర్ణమగునో యంతపరిమాణముకలది) వైఖానసులు వాలఖిల్యులు నితరములగు మహర్షులు బ్రహ్మచే నిర్మింపఁబడిన నీరసాయనమును బుచ్చుకొని ఆలస్యము ఆయాసము బడలిక పళులు పలితము రోగములు నివిలేనివారై మేధా, స్మృతి, శరీరబలము వీనితోఁగూడి దీర్ఘాయుస్సుగలవారుగ నుండిరి.

## అభయామలకరసాయనము.

శ్లో॥ అభయామలకసహస్రం నిరామయం పిప్పలీసహస్రయుతమ్ ।
తరుణపలాశక్షారద్రవీకృతం స్థాపయే ద్భాండే ॥ 24.
ఉపయుక్తే చ క్షారే ఛాయాసంశుష్కచూర్ణితం యోజ్యమ్ ।
పాదాంశేన సితాయా శ్చతుర్గుణాభ్యాం మధుఘృతాభ్యామ్ ॥
తద్ఘృతకుంభే భూమౌ నిధాయ షణ్మాససంస్థ ముద్ధృత్య ।
ప్రాహ్ణే ప్రాశ్య యథానలముచితాహారో భవేత్సతతమ్ ॥ 26.
ఇత్యుపయుంజ్యాఽశేషం వర్షశతమనామయో జరారహితః ।
జీవతి బలపుష్టివపుః స్మృతిమేధాద్యన్వితో విశేషేణ ॥ 27.

తా॥ క్రొత్తగనుండు మోదుగుక్షారముయొక్క నీళ్లను మట్టికుండలోఁబోసి అందులో 1000 కరక్కాయలు, 1000 ఉసిరికపండ్లు, 1000 పిప్పళ్లుచేర్చి మోదుగుక్షారోదకమిగిరి పోవువఱకునుంచి పిదప దానినెత్తి నీడనెండించి విత్తులు మొదలగు వానిని తీసివేసి దానిని చక్కఁగచూర్ణము చేసి అందులో 4-వ భాగము పంచదారను కలిపి 4 గింజలు తేనెను అవునేతిని బోసి నేతికుండలోనుంచి భూమిలోపల 6 మాసములు పాతిపెట్టి పిదప నెత్తి ప్రాతఃకాలమున జాఠరాగ్నిబలానుగుణముగ పానము చేయించి పథ్యాహారములను భుజింపఁజేయవలయును. ఇటుల నాయౌషధమును నిత్యము గ భుజించినమనుజుఁడు రోగము ముసలితనము మున్నగునవి లేక శరీరబలము, పుష్టి స్మృతి, బుద్ధి అనువానితోఁగూడినవాఁడై 100 సంవత్సరములు సుఖముగ జీవించును.

## ఆమలకరసాయనము.

శ్లో॥ నీరుజార్ద్రపలాశస్య ఛిన్నేశిరసి తత్క్షతమ్ ।
అంతర్ద్విహస్తం గంభీరం పూర్యమామలకై ర్ఘనైః ॥ 28.
ఆమూలం వేష్టితం దర్భైః పద్మినీపంకలేపితమ్ ।
ఆదీప్య గోమయై ర్వనై ర్నిర్వాతే స్వేదనే తతః ॥ 29.
స్విన్నాని తాన్యామలకాని తృప్త్యా ఖాదే న్నరః క్షౌద్ర
ఘృతాన్వితాని । క్షీరం శృతం చానుపిబేత్ప్రకామం తేనైవ
వర్తేత చ మాస మేకమ్ ॥ 30॥ వర్జ్యాని వర్జ్యాని చ తత్ర
యత్నా త్స్పర్శ్యం చ శీతాంబు న పాణినాపి । ఏకాదశాహే
ఽస్య తతో వ్యతీతే పతంతి కేశా దశనా నఖా శ్చ ॥ 31
అథాల్పకై రేవదినై స్సురూప స్త్రీష్వక్షయః కుంజరతుల్య
వీర్యః । విశిష్టమేధాబలబుద్ధిసత్త్వో భవత్యసౌ వర్షసహస్రజీవీ ॥

తా॥ కీటకాదులచే చెఱుపఁబడకను రోగరహితంబుగను పచ్చవిగనుండు మోదుగుచెట్టుకొమ్మయొక్క కొనను మూఁడుమూరలుఁవఱకి ఆకొమ్మకులోపల 2 మూళ్లప్రమాణము లోఁతుగతొలచి ఆబొంగులో క్రొత్తదిగనుండు ఉసిరికపండ్లను నిండించి పైదర్భగడ్డిని చక్కఁగజుట్టి దానిపై తామరకొలనులోని బురదను బూసి గాలి లేనిచోటులో అడవియేరుపిడకలతో ఉసిరికాయలు పక్వమగువఱకు పుటము వేయవలయును. పిదప దానిని గ్రహించి ఉసిరికాయలనెత్తికొని ప్రతిదినము తేనె ఆవునెయ్యి వీనితోడ తృప్తికలుగువఱకు భుజించి చక్కఁగకాఁచిన ఆవుపాలను పానముచేయవలయును. ఇటుల 1 మాసము ఆహారములేక పైయుసిరికపండ్లను భుజింపవలయును. ఈ రసా

యనకును సేవించునపుడు రసాయనసేవనలో వర్జనీయములుగా చెప్పియుండు క్షారాదులను మిగుల ప్రయత్నముతో వర్జింపవలయును. శీతోదకమును చేతితోనైన తాకరాదు. ఇటుల సేవించువానికి 11 దినములు గడచినపిదప తలవెంట్రుకలు పండ్లు గోళ్ళు రాలి పోవును. పిదప స్వల్పదినములలోనే యా మనుజుఁడు మందుకన్న విశేష సౌందర్యము గలవాఁడుగ స్త్రీ సంభోగమునందు విశేషశక్తిగలవాఁడుగ యేనుఁగవంటి బలముగల వాఁడుగ బుద్ధి శరీరబలము ధారణాశక్తి సత్త్వగుణము లివి అధికముగ గలవాఁడుగ నగుటయేగాక 1000 సంవత్సరములు జీవించును.

## చ్యవనప్రాశనమను రసాయనము.

శ్లో॥ దశమూలబలాముస్తజీవకర్షభకోత్పలమ్ ।
పర్ణిన్యౌ పిప్పలీశృంగీ మేదాతామలకీ త్రుటిః ॥ 33.
జీవంతీ జోంగకం ద్రాక్షా పౌష్కరం చందనం శఠీ ।
పునర్నవాద్వికాకోలీ * కాకనాసామృతాహ్వయాః ॥ 34.
విదారీ వృషమూలం చ తద్వైకధ్యం పలోన్మితమ్ ।
జలద్రోణే పచేత్పంచ ధాత్రీఫలశతాని చ ॥ 35.
పాదశేషం రసం తస్మాద్వ్యస్థీ న్యామలకాని చ ।
గృహీత్వా భర్జయేత్తైలఘృతాద్ద్వాదశభిః పలైః ॥ 36.
మత్స్యండికాతులార్ధేన యుక్తం తల్లేహవత్పచేత్ ।
స్నేహార్ధం మధుసిద్ధే తు తవక్షీర్యాశ్చతుష్పలమ్ ॥ 37.
పిప్పల్యాద్విపలం దద్యాచ్చతుర్జాతం కణార్ధకమ్ ।
అతోఽవలేహయేన్మాత్రాం కుటీస్థః పథ్యభోజనః ॥ 38.
ఇత్యేష చ్యవనప్రాశో యం ప్రాశ్య చ్యవనో మునిః ।
జరాజర్జరితో ప్యాసీన్నారీనయననందనః ॥ 39.
కాసం శ్వాసం జ్వరం శోషం హృద్రోగం వాతశోణితమ్ ।
మూత్రశుక్రాశ్రయాన్ దోషాన్ వైస్వర్యం చ వ్యపోహతి ॥
బాలవృద్ధక్షతక్షీణకృశానా మంగవర్ధనః ।
మేధాం స్మృతిం కాంతిమనామయత్వమాయుః ప్రకర్షం

---

* శుకనాసా.

పవనానులోమ్యమ్ । స్త్రీషు ప్రహర్షం బలమింద్రియాణా
మగ్నేశ్చ కుర్యా ద్విధినోపయుక్తః ॥ 41.

తా॥ దశమూలములు, ముత్తపపులగము, తుంగముస్తలు, జీవకము, ఋషభకము, నల్లకలువ, కోలపొన్న, నేలపొన్న, పిప్పళ్లు, కర్కాటకశృంగి, మేద, నేలయుసిరిక, ఏలకలు, పిన్నమునుబాల, నల్లఅగరు, ద్రాక్ష, పుష్కరమూలము చందనము, అరుగంట్లకచోరములు, గలిజేరు, కాకోలి, క్షీరకాకోలి, కాకిదొండ, తిప్పతీఁగె, నేలగుమ్మడు, అడ్డసరపువేళ్లు, వీనిని దినుసుకు 1 పలముచొప్పున గ్రహించి ద్రోణప్రమాణ మూదకములో వైచి అందులో 100 యుసిరికపండ్లను జేర్చి నాల్గవభాగము నీర్చు మిగులునటుల వండి యీయుసిరికపండ్లను గ్రహించి అందులోని విత్తులనత్తివేసి యాయుసిరికపండ్లను నువ్వులనూనె12 పలములు ఆవునెయ్యి 12 పలములు వీనిలో వేయించి మరల నాకపాయములో జేర్చి 50 పలములు పంచదారను కలిపి లేహమువలె వండవలయును. పిదప దానిని గ్రహించి చల్లారిన పిదప అందులో 12 పలములు తేనెను జేర్చి తవాక్షీరి 4 పలములు పిప్పళ్ళు 2 పలములు చతుర్జాతకము 1 పలము చేర్చియొకపాత్రలో నుంచుకొనవలయును. ఈలేహమును ముందు చెప్పినగుడిసెలోపసింపుచు మాత్రగాసేవింపుచు పథ్యాహారములను భుజింపుచుండవలయును. మసలితనమువలన శిథిలమైన శరీరముగల చ్యవనుఁడను మహర్షి యీలేహము సేవించి యౌవనవయస్సుగలవాఁడై స్త్రీలలోచనములకు ఆనందకరమైన సౌందర్యముగలవాఁడాయెను. కావున యీరసాయనమునకు చ్యవనప్రాశమని పేరుగలిగినది. ఇదికాసము శ్వాసము జ్వరము శోష ఱొమ్మునొప్పి వాతిరక్తము మూత్రకృచ్ఛ్రము శుక్రదోషము స్వరభంగము వీనిని పోఁగొట్టును. బాలురువృద్ధులు క్షతక్షీణులు కృశులు వీరికి శరీరపుష్టిని కలుగఁజేయును. దీనిని విధిప్రకారము సేవించిన బుద్ధి వృద్ధి స్మృతి మంచికాంతి ఆరోగ్యము ఆయుర్వృద్ధి మఱియువాతమున కనులోమగతి స్త్రీలకు సంతోషమును గలుగఁజేయునట్టి సంభోగశక్తి చక్షురాదీంద్రియములకు బలము జాఠరాగ్ని దీపనము కలుగును.

త్రిఫలారసాయనము.

శ్లో॥ మధుకేన తవక్షీర్యా పిప్పల్యా సింధుజన్మనా । పృథగ్లోహై
స్సువర్ణేన వచయామధుసర్పిషా ॥ 42. సితయా వా సమా
యుక్తా సమాయుక్తా రసాయనమ్ । త్రిఫలా సర్వరోగఘ్నీ
మేధాయుః స్మృతిబుద్ధిదా ॥ 43.

తా॥ యష్టిమధుకము, తవక్షీరి, పిప్పలి, సైంధవలవణము, వెండి, రాగి, సీసము, త్రపు, అయము, సువర్ణము, వస, తేనె, నెయ్యి, పంచదార వీనిలో

దీనితోఁగాని సమముగ త్రిఫలచూర్ణముచేర్చిన నది రసాయనంబగును. దీనిని విధిప్రకారము సేవించిన సర్వరోగములు నివర్తించుటయు గాక ధారణాశక్తిగలబుద్ధి, ఆయువు, స్మృతి, బుద్ధి, ఇవి కలుగును.

మండూకపర్ణ్యాదిరసాయనము.

శ్లో॥ మండూకపర్ణ్యాః స్వరసం యథాగ్ని క్షీరేణ యష్టీమధుకస్య చూర్ణం। రసం గుడూచ్యాః స్సహమూలపుష్ప్యాః కల్కం ప్రయుంజీత చ శంఖపుష్ప్యాః॥ 44॥ ఆయుఃప్రదా న్యామయనాశనాని బలాగ్నివర్ణస్వరవర్ధనాని। మేధ్యాని చైతాని రసాయనాని మేధ్యా విశేషేణ తు శంఖపుష్పీ॥ 45.

తా॥ మండూకబ్రహ్మి స్వరసమును ఆవుపాలతోను, యష్టిమధుకచూర్ణమును తిప్పతీఁగెస్వరసమును, వేళ్లు పువ్వులుగల శంఖపుష్పికల్కమును జాఠరాగ్నిబలానుగుణముగ సేవించిన ఆయుస్సు వృద్ధియగును. రోగములు హరించును. శరీరబలము అగ్నిదీపనము మంచివర్ణము స్వరము కలుగును. ధారణాశక్తిగలుగును. ఇవి ప్రత్యేకప్రత్యేకముగ రసాయనముగనుండును. పైచెప్పినవానిలో శంఖపుష్పి విశేషబుద్ధి శక్తులను కలుగజేయును.

శంఖపుష్పీరసాయనము.

శ్లో॥ నలదం కటురోహిణీ పయస్యా మధుకం చందనసారిబోగ్రగంధాః। త్రిఫలాకటుకత్రయం హరిద్రే సపటోలం లవణం చ తైస్సుపిష్టైః॥ 46॥ త్రిగుణేన రసేన శంఖపుష్ప్యాస్స పయస్కం ఘృతనల్పణం విపక్వమ్। ఉపయుజ్య భవేజ్జడోఽపి వాగ్మీ శ్రుతధారీ ప్రతిభానవా నరోగః॥ 47.

తా॥ వట్టివేరు, కటుకరోహిణి, పిన్నమునుబాల, యష్టిమధుకము, రక్తచందనము, నల్లసుగంధిపాల, వస, త్రిఫలములు, త్రికటుకములు, పసుపు, మ్రానిపసుపు, చేదుపొట్ల, సైంధవలవణము వీనిని సమముగ గ్రహించి చక్కఁగనూరి కల్కముచేసి ఒక ఆఢకమావునేతిలో కలిపి అందులో 3 ఆఢకములు శంఖపుష్పీరసము 1 ఆఢకము ఆవుపాలుచేర్చి ఘృతపాకవిధిగ పక్వముచేసి దానిని పానముచేయించిన మూఢుఁడుగనుండువానికి కూడ మంచివాక్కు, ధారణాశక్తి, విశేషబుద్ధివికాసము, ఆరోగ్యము కలుగును.

పంచారవిందఘృతము.

శ్లో॥ పేష్యై ర్మృణాళబిసకేసరపత్రబీజై స్సిద్ధం సహేమశకలం

పయసా చ సర్పిః। పంచారవిందమితి తత్ప్రథితం పృథివ్యాం
ప్రభ్రష్టపౌరుషబలప్రతిభైర్నిషేవ్యమ్ ॥ 48.

తా॥ తామరతూండ్లు, తామరగడ్డలు, తామరఅగరులు, తామరరేకులు, తామరవిత్తులు వీనిని సమముగజేర్చి కల్కముచేసి ఆవునేతిలో కలిపి నేతికి సమముగ ఆవుపాలు బోసి అందులో అపరంజిరేకులను జేర్చి ఘృతపాకవిధిగ పక్వము చేయవలయును. ఇదిపంచారవింద ఘృతమనఁబడును. శుక్రము, బలము, బుద్ధి, నశించియుండు వారికి దీనినిప్పించిన హితము కలుగును.

చతుష్కువలయఘృతము.

శ్లో॥ యన్నాళకందదళకేసరవద్విపక్వం నీలోత్పలస్య తదపి ప్రథితం ద్వితీయమ్। సర్పిశ్చతుష్కువలయం సహిరణ్యపత్రం మేధ్యం గవామపి భవేత్కిము మానుషాణాం॥ 49.

తా॥ నల్లకలువ పుష్పముయొక్క తూండ్లు, గడ్డలు, రేకులు, అగరులు వీనిని సమముగ గ్రహించి కల్కము చేసి ఆవునేతిలో కలిపి అందులో అపరంజిరేకులను జేర్చి నేతికిసమముగ ఆవుపాలను జేర్చి ఘృతపాకవిధిగ పక్వము చేయవలయును. ఇది చతుష్కువలయ ఘృతమనఁబడును. దీని నిప్పించిన పశువులకు కూడ విశేషబుద్ధి గలుగుచుండగా మనుజులమాట చెప్పనేల ?.

బ్రాహ్మీరసాయనము.

శ్లో॥ బ్రాహ్మీ వచా సైంధవశంఖపుష్పీ మత్స్యాక్షకబ్రహ్మసువర్చలైంద్రీః। వైదేహికా చ త్రియవాః పృథక్స్యుః యవౌ సువర్ణస్య తిలో విషస్య ॥ 50 ॥ సర్పిషశ్చ పలమేకత ఏతద్యోజయేత్పరిణతే చ ఘృతాఢ్యమ్। భోజనం సమధువత్సరమేవం శీలయన్నధికధీస్మృతిమేధః ॥ 51 ॥ అతిక్రాంతజరావ్యాధితంద్రాలస్యశ్రమక్లమః। జీవత్యబ్దశతం పూర్ణం శ్రీతేజః కాంతిదీప్తిమాన్ ॥ 52 ॥ విశేషతఃకుష్ఠకిలాసగుల్మవిషజ్వరోన్మాదగరోదరాణి। అథర్వమంత్రాదికృతాశ్చ కృత్యా శామ్యంత్యనేనాతిబలాశ్చ వాతాః ॥ 53.

తా॥ మండూకబ్రహ్మి, వస, సైంధవలవణము, శంఖపుష్పి, పొన్నగంటి, పత్తంగము, ఆదిత్యభక్తి, పాచర, పిప్పళ్లు యివి దినుసుకు 3 యవలప్రమాణము అపరంజి 2 యవలప్రమాణము, విషము 1 తిలప్రమాణము, ఆవునెయ్యి 1 పలము

పీనితోకటిగచేర్చి నూరవలయును. దీనినిప్పించి అది జీర్ణమైనపిదప ఆవునెయ్యిని విశేషముగచేర్చుకొని కొంచెము తేనెతోడ సంబాబియ్యాపుఅన్నమును భుజింపవలయును. ఇటుల ఒక సంవత్సరము సేవించిన విశేషబుద్ధి, స్మృతి, ధారణాశక్తి సంపత్తు, తేజస్సు, కాంతి వీనితోఁగూడి, ముసలితనము, రోగములు, అలస్యము, ఆయాసము, బడలిక, ఇవి లేనివాఁడై 100 సంవత్సరములు సంపూర్ణముగజీవించును. మఱియు నీ యౌషధముచే కుష్ఠము, కిలాసము, గుల్మము, విషము, జ్వరము, ఉన్మాదము, కృత్రిమ విషము, ఉదరరోగము, అథర్వమంత్రముచే జనించిన యుపద్రవములు దారుణమైన వాతరోగములు హరించును

## నాగబలారసాయనము.

శ్లో॥ శరన్ముఖే నాగబలాం పుష్యయోగే సముద్ధరేత్ ।
అక్షమాత్రం తతో మూలాచ్చూర్ణితా త్పయసా పిబేత్ ॥ 54.
లిహ్యాన్మధుఘృతాభ్యాం వా క్షీరవృత్తిరనన్నభుక్ ।
ఏవం వర్షప్రయోగేణ జీవేద్వర్షశతం బలీ ॥ 55.

తా॥ శరత్కాలారంభమునందు పుష్యనక్షత్రమున జిబిలికచెట్టువేళ్లను గ్రహించి చక్కఁగచూర్ణము చేసి దానిని కర్షప్రమాణము ఆవుపాలలో కలిపిగాని లేక తేనె, నెయ్యి వీనిలో కలిపిగాని పానము చేయవలయును. అన్నమును భుజింపకూడదు. ఆవుపాలను మాత్రము పానము చేయవలయును ఇటుల నొకసంవత్సరము చేసిన మనుజుఁడు బలిష్ఠుఁడై 100 సంవత్సరములు జీవించును.

## గోక్షురకరసాయనము.

శ్లో॥ ఫలోన్ముఖో గోక్షురక స్సమూల శ్ఛాయావిశుష్క స్సువి
చూర్ణితాంగః । సుభావితః స్వేన రసేన తస్మాన్మాత్రాం
పరాం ప్రాసృతికీం పిబేద్యః ॥ 56 ॥ క్షీరేణ తేనైవ చ శాలి
మన్నే జీర్ణే భవేత్సద్విగుణోపయోగాత్ । శక్తస్సురూప
స్సుభగ శ్శతాయుః కామీ కకుద్మానివ గోకులస్థః ॥ 57.

తా॥ పండిన నేనుఁగుపల్లేరును సమూలముగగ్రహించి నీడనెండించి చక్కఁగ చూర్ణముచేసి దానిని ఏనుఁగుపల్లేరురసముతో భావనచేసి మరల నీడనెండించి చారెడు చూర్ణమును ఆవుపాలలో కలిపి పానముచేసి యది జీర్ణమైన పిదప ఆవుపాలతో సంబాబియ్యపు అన్నమును భుజింపవలయును. ఇటుల పైచూర్ణమును 200 పలములు సేవించినమనుజుఁడు మంచిశక్తిసౌందర్యము 100 సంవత్సరము లాయుస్సు కామోద్దీపనము మదించిన యెద్దువంటిసంభోగశక్తికలవాఁడుగ నగును.

## వారాహీకందరసాయనము.

శ్లో॥ వారాహీకందమార్ద్రాగ్రం క్షీరేణ క్షీరపః పిబేత్ ।
మాసం నిరన్నో మాసం చ క్షీరాన్నాదో జరాం జయేత్ ॥

తా॥ మిక్కిలి పచ్చిదిగనుండునల్ల నేలతాటిగడ్డలను గ్రహించి ఆవుపాలతో నూరి 1 మాసము పానముచేసి అన్నమును భుజింపక ఆవుపాలను మాత్రము త్రాగుచుండవలయును. పిదప నొకమాసమువఱకు ఆవుపాలతో అన్నమును భుజింపవలయును. ఇటులచేసిన మనుజునికి ముసలితనమే లేకుండును.

శ్లో॥ తత్కందశ్లక్ష్ణచూర్ణం వా స్వరసేన సుభావితమ్ ।
ఘృతక్షౌద్రప్లుతం లిహ్యాత్తత్పక్వం వా ఘృతం పిబేత్ ॥ 59.

తా॥ నల్లనేలతాటిగడ్డను చక్కగ చూర్ణము చేసి దానిరసములోనే చక్కగ భావనచేసి తేనె, నెయ్యి వీనిలోకలిపి నాకించినను లేక పైనేలతాటిగడ్డకల్కముతో పక్వముచేయఁబడిన ఘృతమును పానము చేయించినను ముసలితనము లేకుండును.

## విదార్యాదిరసాయనయోగము.

శ్లో॥ తద్వద్విదార్యతిబలాబలామధుకవాయసీః ।
* శ్రేయసీశ్రేయసీ యుక్తా పథ్యా ధాత్రీస్థిరా † స్మృతాః॥
మండూకీ శంఖకుసుమా వాజిగంధా శతావరీః ।
ఉపయుంజీత మేధావీ వయఃస్థైర్యబలప్రదాః ॥ 61.

తా॥ నేలగుమ్మడు, బలుసు, ముత్తవపులగము, యష్టిమధుకము, కాకమాచి, ఏనుఁగుపిప్పళ్లు, చిఱుబొద్ది, కరక్కాయ, ఉసిరికపండ్లు, ముయ్యాకుపొన్న, మండూకబ్రహ్మి, శంఖపుష్పి, పెన్నేరుగడ్డ, పిల్లిపీచర అనువానిని ప్రత్యేకప్రత్యేకముగ నేలతాటిగడ్డ సేవవలె ఆవునెయ్యి పాలు వీనితో సేవించిన ధారణాశక్తి, యౌవనము, బలము కలుగును.

## చిత్రమూలరసాయనయోగము.

శ్లో॥ యథా స్వం చిత్రకః పుష్పైర్జ్ఞేయః పీతసితాసితైః ।
యథోత్తరం సగుణవాన్ విధినా చ రసాయనమ్ ॥ 62.
ఛాయాశుష్కం తతో మూలం మాసం చూర్ణీకృతం లిహన్ ।

---

* జీవంతీ. † అమృతాః అని పాఠాంతరము.

సర్పిషా మధుసర్పిర్భ్యాం పిబన్ వా పయసా యతిః ॥ 63.
అంభసా వా హితాన్నాశీ శతం జీవతి నీరుజః ।
మేధావీ బలవాన్ కాంతో వపుష్మాన్ దీప్తపావకః ॥ 64.
తైలేన లీఢో మాసేన వాతాన్ హంతి సుదుస్తరాన్ ।
మూత్రేణ శ్విత్రకుష్ఠాని పీత స్తక్రేణ పాయుజాన్ ॥ 65.

తా॥ చిత్రమూలపుచెట్టు, పసుపువర్ణముతోఁగూడిన పుష్పముకలదిగ, తెల్లపువ్వుము కలదిగ, నల్లపువ్వము కలదిగనుండును. వానిలో నొకదానికన్న నొకటి మిగులశ్రేష్ఠగుణము గలది. దానిని విధిప్రకార ముపయోగించిన నాయురారోగ్యబల బుద్ధి వికాసములు కలుగును. కావున చిత్రమూలపువేళ్లను గ్రహించి నీడనెండించి చక్కఁగ చూర్ణము చేసి దాని నొకమాసమావునేతితోఁగాని ఆవునెయ్యి తేనె వీనితోఁగాని నాకించి ఆవు పాలతో లేక మంచినీటితో పానము చేయించిగాని స్త్రీసంభోగమును వర్జించి, హితాహారములను భుజింపఁజేయుచుండిన నామనుజుఁడు రోగరహితుఁడుగ ధారణా శక్తిగల బుద్ధి బలము శరీరకాంతి పుష్టి అగ్నిదీపనము వీనితోఁగూడినవాఁడుగ 100 సంవత్సరములు జీవించును. మఱియు పైచిత్రమూలపువేళ్ల చూర్ణమును నువ్వుల నూనెలో కలిపి 1 మాసము సేవించిన దారుణమైనవాతరోగములు, గోమూత్రములో కలిపి పానముచేసిన శ్విత్రకుష్ఠములు, ఆవుమజ్జిగలో కలిపి పానముచేసిన గుదాంకుర ములు హరించును.

## భల్లాతకరసాయనవిధి.

శ్లో॥ భల్లాతకాని పుష్టాని ధాన్యరాశౌ నిధాపయేత్ ।
గ్రీష్మే సంగృహ్య హేమంతే స్వాదుస్నిగ్ధహిమై ర్వపుః ॥ 66.
సంస్కృత్య తాన్యష్టగుణే సలిలేఽష్టౌ విపాచయేత్ ।
అష్టాంశశిష్టం తత్క్వాథం సక్షీరం శీతలం పిబేత్ ॥ 67.
వర్ధయే త్ప్రత్యహం చాను తత్రైకైక మరుష్కరమ్ ।
సప్తరాత్రత్రయం యావత్త్రీణి త్రీణి తతః పరమ్ ॥ 68.
ఆచత్వారింశత స్తాని హ్రాసయే ద్వృద్ధివ త్తతః ।
సహస్రముపయుంజీత సప్తాహై రితి సప్తభిః ॥ 69.
యంత్రితాత్మాఘృతక్షీరశాలిషాష్టికభోజనః ।
తద్వ త్త్రిగుణితం కాలం ప్రయోగాంతేఽపి చాచరేత్ ॥ 70.

అశిషోలభ్తే పూర్వాహ్నే గ్రీష్మం విశేషతః ।
ప్రమేహక్రిమికుష్ఠార్శో మేదో దోషవివర్జితః ॥ 71

తా॥ పండినజీడిగింజలను గ్రీష్మకాలములో గ్రహించి ధాన్యరాశియందు బూడ్చిపెట్టవలయును. మధురముగ స్నిగ్ధముగ శీతలముగనుండు నాహారాదులచే శరీరపుష్టిని బొందియుండు మనుజుఁడు హేమంతఋతువులో పైజీడిగింజలనెత్తి వానిలో 8 జీడిగింజలను 8దింతలుదకములో వైచి 8 వ భాగము మిగులునటుల కషాయము కాచి దానినెత్తికొని అందులో కొంచెమావుపాలను జేర్చి చల్లగ మొదటిదినమునందు పానము చేయవలయును. పిదప రెండవదినము మొదలుకొని ప్రతిదినమునందు నొక్కొక్క జీడిగింజ చొప్పున హెచ్చించి యాగింజలనుదకములో వైచి పూర్వమువలె కషాయము కాచి, 21 దినములవఱకు ఆవుపాలలో కలిపి పానము చేయవలయును. పిదప 40 దినములవఱకు మూఁడేసిజీడిగింజలచొప్పున హెచ్చించి కషాయము కాచి ఆవుపాలతో పానము చేయవలయును. పిదప జీడిగింజలను హెచ్చించినటులనే మరల తగ్గించి కషాయము కాచి, యావుపాలతో పానము చేయవలయును. ఇటుల 49 దినములలో 1000 జీడిగింజలనుపయోగ పఱచవలయును. పైజీడిగింజల నుపయోగించునపుడు ఆవుపాలు ఆవునెయ్యి వీనితో సంబాబియ్యపు అన్నమును, 60 దినములకు ఫలించెడు సంబాబియ్యపు అన్నమును భుజింపుచు, స్త్రీసంభోగమును వర్జించి యుండవలయును. ఇటుల భల్లాతకసేవనము ముగించినపిదప 150 దినములవఱకు పైపథ్యములనే చేయుచుండవలయును. ఇటులజేసినమనుజుఁడు ప్రమేహము, క్రిమిరోగము, కుష్టు వు, అర్శస్సు, మేదోరోగము లివిలేనివాఁడై అగ్నిదీప్తిని ఆయురారోగ్యబలాదులను బొందును.

## భల్లాతకస్వరసము.

శ్లో॥ పిష్టస్వేదనమరుజైః పూర్ణం భల్లాతకై ర్విజర్ఝరితైః ।
భూమినిఖాతే కుంభే ప్రతిష్ఠితం కృష్ణమృల్లిప్తమ్ ॥ 72.
పరివారితం సమంతా త్పచేత్తతో గోమయాగ్నినా మృదునా ।
తత్స్వరసో యశ్చ్యవతే గృహ్ణీయా త్తం దినేఽన్యస్మిన్ ॥ 73.
అముముపయుజ్య స్వరసం మధ్వష్టమభాగికం ద్విగుణసర్పిః ।
పూర్వవిధియంత్రితాత్మా ప్రాప్నోతి గుణా న తానేవ ॥ 74.

తా॥ సంబాబియ్యపుపిండిని నీళ్లలో కలిపి మట్టికుండకు లోపలబూసి దానిక్రింది భాగమున సన్నముగ రంధ్రముచేసి పండినజీడిగింజల నలియగొట్టి కుండనిండుగ పోయవలయును. పిదప భూమిలోపల నొకకుండను బూడ్చి దానిపై జీడిగింజలకుండ

నూనిచి వల్లమట్టితో చీలమన్ను జేసి కుండకు నలుప్రక్కల యొరుపిడకలనిండించి మృద్వగ్నిచే వండవలయును. పైకుండలో నుండి క్రిందికుండలో స్రవించి యుండు జీడితైలమును మరుదినమందెత్తికొని 1 భాగము తైలము 8 వ భాగము తేనె, తేనెకు రెండింతలావు నెయ్యి యిటుల నొకటిగజేర్చి సేవించి, పూర్వశ్లోకములో జెప్పియుండు ప్రకారము పథ్యాహారమును భుజించిన ఆయురారోగ్యాదులు కలుగును.

## భల్లాతకలేహము.

శ్లో॥ పుష్టాని పాకేన పరిచ్యుతాని భల్లాతకాన్యాఢకసమ్మితాని ।
ఘృష్టేష్టకాచూర్ణకణై ర్జలేన ప్రక్షాళ్య సంశోష్య చ
మారుతేన ॥ 75॥ జర్ఝరాణి విపచేజ్జలకుంభే పాదశేషధృత
గాలితశీతే । తద్రసం పునరపి శ్రపయేత క్షీరకుంభసహి
తం చరణస్థే ॥ 76। సర్పిః పక్వం తేన తుల్యప్రమాణం
యుంజ్యాత్స్వచ్ఛం శర్కరాయా రజోభిః । ఏకీభూతం
తత్తజక్షోభణేన స్థాప్యం ధాన్యే సప్తరాత్రం సుగుప్తమ్ ॥ 77॥
తమమృతరసపాకం యః ప్రగే ప్రాశమశ్న న్ననుపిబతి య
థేష్టం వారిదుగ్ధం రసం వా । స్మృతిమతిబలమేధాసత్త్వసా
రై రుపేతః కనకనిచయగౌర స్సోశ్నుతే దీర్ఘమాయుః ॥ 78॥

తా॥ పక్వముగనుదిరి పండి క్రిందరాలియుండు జీడిగింజలను 1 అఢకప్రమాణము గ్రహించి యిటికపొడిచే రాచి శుద్ధోదకముచే కడిగి గాలిలోనెండించి నలియగొట్టి ద్రోణప్రమాణముదకములోవైచి చక్కగాపాకము చేసి పాదావశేషముగ కషాయముకాచి ఆకషాయమును గ్రహించి వడియగట్టి యదిచల్లారినపిదప నారసమునందు ద్రోణప్రమాణమావుపాలను జేర్చి మరల పాదావశేషముగ కాచి దానియందు సమముగ ఆవునేతిని చేర్చి ఘృతపాకవిధిగ పక్వముచేసి సాత్మ్యప్రకృత్యాద్యనుగుణముగ పంచదారను జేర్చి దించుకొని గరిటచే చక్కగకలియబెట్టి ధాన్యరాశిలో 7 దినములు చక్కగబూడ్చిపెట్టి దానినెత్తికొని అమృతరసమువంటి పాకముగల యీలేహమును ప్రాతఃకాలమున జాఠరాగ్నిబలాద్యనుగుణముగ భుజించి పిదప మంచి యుదకమును గాని ఆవుపాలను గాని మాంసరసమును గాని యథేష్టముగ పానము చేయవలయును. ఇటులజేసిన పురుషునికి స్మృతి, బుద్ధిబలము, ధారణాశక్తి, సత్త్వము, బంగారువంటి శరీరకాంతి, దీర్ఘాయుష్యము కలుగును.

భల్లాతకతైలము.

శ్లో॥ ద్రోణేఽంభసో వ్రణకృతాం త్రిశతాద్విపక్వాత్క్వాథాఢ
కేసలసమై స్తిలతైలపాత్రమ్। తిక్తావిషాద్వయవరాగిరిజన్మ
తార్క్ష్యై స్సిద్ధం పరం నిఖిలకుష్ఠనిబర్హణాయ ॥ 79.

తా॥ ద్రోణప్రమాణయుదకములో 300 జీడిగింజలను నైచి చక్కఁగకాచి అథకప్రమాణముగ దించుకొని అందులో నువ్వులనూనె 1 అథకము బోసి చేఁదుపొట్ల వస, అతివస, క్షీరకాకోళి, శిలాజతు, రసాంజనము, వీనిని దినుసుకు 1 పలము చొప్పున గ్రహించి కల్కముచేసి కలిపి తైలపాకవిధిగ పక్వముచేసి దానినుపయోగించిన కుష్ఠరోగములన్నియు నశించును.

భల్లాతకోపయోగక్రమము.

శ్లో॥ సహామలకశుక్తిభి ర్దధిసరేణ తైలేన వా గుడేనపయసా ఘృతేన యవసక్తుభి ర్వా సహ। తిలేన సహమాక్షికేణ పలలేన సూపేన వా వపుష్కర మరుష్కరం పరమమేధ్య మాయుష్కరమ్ ॥ 80.

తా॥ జీడిగింజలను ఉసిరికపరుగుతోఁ గాని పెరుగుమీఁదిమీఁగడతోఁగాని నువ్వులనూనెతోఁగాని బెల్లముతోఁగాని ఆవుపాలతోఁగాని నేతితోఁగాని యవలపిండితోఁగాని నువ్వులతోఁగాని తేనెతోఁగాని మాంసముతోఁగాని వండిన కందిపప్పుతోఁగాని చేర్చి సేవించిన శరీరపుష్టి మిక్కిలి బుద్ధివికాసము ఆయుర్వృద్ధియు కలుగును.

భల్లాతకలక్షణము.

శ్లో॥ భల్లాతకాని తీక్ష్ణాని పాకేఽగ్నిసమాని చ।
భవంత్యమృతకల్పాని ప్రయుక్తాని యథా విధి ॥ 81.

తా॥ జీడిగింజలు తీక్ష్ణముగ జీర్ణశక్తిని కలుగజేయునవిగ అగ్నితో తుల్యమైన వీర్యముకలవిగ నుండును. వానిని విధిప్రకారము సేవించిన అమృతతుల్యంబుగ నుండును.

భల్లాతకగుణము.

శ్లో॥ కఫజో నసరోగోఽస్తి న విబంధోఽస్తి కశ్చన।
యం న భల్లాతకం హన్యా చ్ఛీఘ్ర మగ్నిబలప్రదమ్ ॥ 82.

తా॥ మిక్కిలి జాఠరాగ్ని దీప్తిని కలుగజేయునట్టి జీడిగింజలచే హరింపఁబడ కుండునట్టి కఫజరోగము గాని కులబంధరోగము గాని యొద్దియును లేదు.

### వాతాతపికమున వర్జనీయములు.

శ్లో॥ వాతాతపవిధానేఽపి విశేషేణ వివర్జయేత్ ।
కుళుత్థదధిసూక్తాని తైలాభ్యంగాగ్నిసేవనమ్ ॥ 83.

తా॥ వాతాతపికమను రసాయన ప్రయోగవిధి ననుసరించి జీడిగింజలను సేవించునపుడు ఉలవలు పెరుగు కలి తైలాభ్యంగము మొదలగువానిని వర్జింప వలయును.

### తువరకతైలసేవనక్రమము.

శ్లో॥ వృక్షా స్తువరకానామ పశ్చిమార్ణవతీరజాః ।
వీచీతరంగవిక్షోభమారుతోద్ధూతపల్లవాః ॥ 84.
తేభ్యః ఫలాన్యాదదీత సుపక్వాన్యంబుదాగమే ।
మజ్జాః ఫలేభ్య శ్చాదాయ శోషయిత్వా విచూర్ణ్య చ ॥ 85.
తిలవత్పీడయేద్ద్రోణ్యాం క్వాథయే ద్వా కుసుంభవత్ ।
తత్తైలం సంభృతం భూయః పచేదాసలిలక్షయాత్ ॥ 86.
అవతార్య కరీషే చ పక్షమాత్రం నిధాపయేత్ ।
స్నిగ్ధస్విన్నో హృతమలః పక్షాదుద్ధృత్య తత్తతః ॥ 87.
చతుర్థభక్తాంతరితః ప్రాతః పాణితలం పిబేత్ ।
మంత్రేణానేన పూతస్య తైలస్య దివసే శుభే ॥ 88.
మజ్జాసారమహావీర్యసర్వాన్ధాతూన్ విశోధయ ।
శంఖచక్రగదాపాణి స్త్వామాజ్ఞాపయతేఽచ్యుతః ॥ 89.
తేనాస్యోర్ధ్వమధస్తాచ్చ దోషా యాంత్యసకృత్తతః ।
సాయమస్నేహలవణాం యవాగూం శీతలాం పిబేత్ ॥ 90.
పంచాహాని పిబేత్తైల మిత్థం వర్జ్యాని వర్జయేత్ ।
పక్షం ముద్గరసాన్నాశీ సర్వకుష్ఠై ర్విముచ్యతే ॥ 91.

తా॥ పశ్చిమసముద్రతీరంబున తువరకమను పేరుగల వృక్షములు జనించి యుండును. వాని చిగుళ్లు సముద్రపుఅలలగాలిచే నెల్లపుడు చలించుచుండును. అట్టి

వృక్షములనుండి పక్వముగమాగిన ఫలములను వర్షాకాలమునందు గ్రహించి వానిగుజ్జులను దీసి నీడనెండించి చూర్ణముచేసి (గానుగనుండిదీయు తైలముచందంబున) గానుగనందుండి తైలముతీయవలయును. లేక కుసుంబావిత్తులనుండి తైలమును దీయునటుల పైచూర్ణము నుదకములో వైచి కషాయముకాచి తైలమును గ్రహించవలయును. పిదప వానూనెను పొయిమీదనిడి యుదకముకలియకుండునటుల కాచి దించుకొని చల్లారిన పిదప యేలుపిడకలరాశిలో 15 దినములవఱకుపూడ్చిపెట్టవలయును. పిదప నాతైలము నెత్తికొని:—

" మజ్జాసారమహావక్ర్యేత్యాది "

మంత్రములచే నభిమంత్రించి స్నేహస్వేదకర్మలచే శుద్ధమైన శరీరముగలరోగికి ప్రాతః కాలంబున కర్షప్రమాణమిప్పించిన వమనవిరేచనంబులై దోషములు బయలు వెడలును. పిదప సాయంకాలంబున నెయ్యి మొదలగు స్నేహములు, లవణములు వీనిని వర్జించి యవాగు అనుగంజిని చల్లగ పానము జేయించవలయును. ఈప్రకారము 5 దినములు పైతైలమును పానము జేయించి అపథ్యాహారములను వర్జించునటులంజేసి దానికి పిదప 15 దినములవఱకు పెసరకట్టులతో సంబాబియ్యమన్నమును భుజింపఁజేయుచుండవలయును. ఇటులజేసిన దారుణమైనకుష్ఠములు నివర్తించును.

శ్లో॥ తదేవ ఖదిరక్వాథే త్రిగుణే సాధుసాధితమ్ ।
నిహితం పూర్వవత్పక్షం పిబేన్మాసం సుయంత్రితః ॥ 92.
తేనాభ్యక్తశరీరశ్చ కుర్వన్నాహార మీరితమ్ * । 92½.
అనేనాశు ప్రయోగేణ సాధయేత్కుష్ఠినం నరమ్ ॥ 93.
సర్పిర్మధుయుతం పీతం తదేవఖదిరాద్వినా ।
పక్షమాంసరసాహారం కరోతి ద్విశతాయుషమ్ ॥ 94.
తదేవ నస్యే పంచాశద్దివసానుపయోజితమ్ ।
† వపుష్మంతం శ్రుతధరం కరోతి త్రిశతాయుషమ్ ॥ 95.

---

* భిన్నస్వరం రక్తనేత్రం శీర్ణాంగం క్రిమిభక్షితమ్.

తా॥ వికారస్వరము కలవాడును, రక్తవర్ణము గలనేత్రములు కలవాఁడును, శిథిలమునొందిన అవయవములు కలవాఁడును క్రిములచే భక్షింపఁబడిన యవయవములు గల వాఁడును నైనకుష్ఠరోగికి పైతైలమునిప్పించవలయును.

† వలీపలితనిర్ముక్తం స్థిరద్విజకచశ్రుతిమ్.

వళులు, తలవెంట్రుకలునెరపు యువిలేనివాఁడును, దంతములు, వెంట్రుకలు, ఇవి దృఢముగనుండువాఁడును, శ్రవణశక్తికలవాఁడును నగును.

తా॥ పైజెప్పిన తువరితైలమును మూఁడింతల చంద్రకషాయములో జేర్చి తైలపాకవిధిగపక్వము జేసి యేరుపిడకలరాశిలో 15 దివసములుపూడ్చిపెట్టి పిదప దానిని దేహబలాద్యనుగుణముగ 1 మాసమువఱకు పానముజేయించి యవాగు అనుగంజిని పథ్యముగా నిప్పించుచుండవలయును. ఆతైలముచేతనే శరీరమున కభ్యంజనము జేయించవలయును. ఇట్లుజేసిన కుష్ఠరోగము అతిశీఘ్రముగ నివర్తియగును. మఱియు పైతువరాస్థితైలమును ఆవునెయ్యి తేనె వీనితోడ జాతరాగ్ని బలానుగుణముగ 15 దినములు పానముజేయించి మాంసరసముతోడ ఆహారరసమును భుజింపఁజేసిన మనుజుఁడు 200 సంవత్సరములు జీవించును. పైతైలముచే 50 దినములవఱకు నస్యముజేయించిన మనుజునికి సుందరమైనశరీరము, ధారణాశక్తి, 300 సంవత్సరము లాయువుకలుగును.

## పిప్పలీరసాయనవిధానము.

శ్లో॥ పంచాష్టౌ సప్త దశ వా పిప్పలీ ర్మధుసర్పిషా ।
రసాయనగుణాన్వేషీ సమామేకాం ప్రయోజయేత్ ॥ 96.

తా॥ 5 లేక 7 లేక 8 లేక 10 పిప్పళ్లను తేనె ఆవునెయ్యి వీనితోడ నొక సంవత్సరమువఱకు సేవించిన ఆయురారోగ్యాదులు కలుగును.

శ్లో॥ తిస్రస్తిస్రస్తు పూర్వాహ్ణే భుక్త్వాగ్రే భోజనస్య చ ।
పిప్పల్యః కింశుకక్షారభావితా ఘృతభర్జితాః ॥ 97.
ప్రయోజ్యా మధుసంమిశ్రా రసాయనగుణైషిణా । 97½.

తా॥ పిప్పళ్లను మోదుగక్షారములో భావనచేసి పిదప నేతిలోవేయించి వానిలో 3 పిప్పళ్లను తేనెతోడ ప్రాతఃకాలమునందును, 3 పిప్పళ్లను భోజనమునకు ముందును, 3 పిప్పళ్లను భోజనానంతరమును, సేవించిన రసాయనము వలె గుణము నిచ్చును.

## వర్ధమానపిప్పలీరసాయనము.

శ్లో॥ క్రమవృద్ధ్యా దశాహాని దశ పైప్పలికం దినమ్ ॥ 98.
వర్ధయే త్పయసా సార్ధం తథైవాపనయే త్పునః ।
జీర్ణౌషధశ్చ భుంజీత షాష్టికం క్షీరసర్పిషా ॥ 99.
పిప్పలీనాం సహస్రస్య ప్రయోగోఽయం రసాయనమ్ ।
పిష్టా స్తా బలిభిః పేయా శ్శృతామధ్యబలై ర్జలైః ॥ 100.
తద్వచ్ఛాగదుగ్ధేన ద్వేసహస్రే ప్రయోజయేత్ । 100½.

తా॥ మొదటిదినమునందు 10, రెండవ దినము 20, మూఁడవదినము 30, ఇటుల 10 దినములవఱకు దినం 1-కి 10 పిప్పళ్లు చొప్పున హెచ్చించి ఆపిప్పళ్లను ఆవుపాలతో భుజింపవలయును. 11 వ దినము 90. 12 వ దినము 80. 13 వ దినము 70. ఇటుల దినము 1-కి 10 పిప్పళ్లచొప్పున తగ్గించి 20 దినములవఱకు పిప్పళ్లను ఆవుపాలతో భుజింపవలయును. ఎట్లనగా.—మిక్కిలి బలముగలవారు పైపిప్పళ్లను ఆవుపాలతో నూరి పానము చేయవలయును. మధ్యమబలముగలవారు పైపిప్పళ్లు నుదకములోవైచి కషాయము కాచి పానము చేయవలయునని భావము. పైపిప్పళ్లు జీర్ణమైనపిదప 60 దినములకు షష్ఠించెడు సంబాబియ్యపు అన్నమును ఆవుపాలు నెయ్యి వీనితోడ భుజింపవలయును. ఇదియు సహస్రపిప్పలీ ప్రయోగమునఁబడును. ఉత్కృష్టరసాయనము, ఇటులనే మేకపాలతో 2000 పిప్పళ్లను సేవింపవలయును.

## పిప్పలీరసాయనఫలము.

శ్లో॥ ఏభిః ప్రయోగైః పిప్పల్యాః కాసశ్వాసగళగ్రహాన్ ॥ 101.
యక్ష్మామేహగ్రహణ్యర్శః పాండుత్వవిషమజ్వరాన్ ।
ఘ్నంతి శోఫం వమిం హిధ్మాం ప్లీహానం వాతశోణితమ్॥ 102.

తా॥ పైచెప్పిన ప్రకారము పిప్పళ్లను సేవించిన కాసము, శ్వాసము, గళగ్రహము, క్షయము, ప్రమేహము, గ్రహణి, అర్శస్సు, పాండురోగము, విషమజ్వరము, వాపు, వాంతి, ఎక్కిళ్లు, ప్లీహము, వాతరక్తము హరించును.

## పిప్పల్యాయసలేపనము.

శ్లో॥ బిల్వార్ధమాత్రేణ చ పిప్పలీనాం పాత్రం ప్రలింపేదయసో నిశాయామ్। ప్రాతః పిబేత్తత్సలిలాంజలిభ్యాం వర్షం యథేష్టాశనపానచేష్టః ॥ 103.

తా॥ 2 కర్షములపిప్పళ్లు నుదకముతో చక్కఁగనూరి సాయంకాలము ఇనుపపాత్రకు లోభాగమునందు బూసి మరుదినముదయమున పాత్రకుబూసియుండు దానిని గీచి యెత్తికొని సేవించి దోసెడుదకమును పానముచేసి పిదప యథేష్టముగ అన్నపానాదులను సేవింపవలయును. ఇటులచేసిన 1 సంవత్సరమునకు లోపుగా పైచెప్పిన కాసశ్వాసాది రోగములన్నియు హరించును.

## శుంఠ్యాద్యాయసలేపనము.

శ్లో॥ శుంఠీవిడంగత్రిఫలాగుడూచీయష్టీహరిద్రాతిబలాబలాశ్చ ।
ముస్తాసురాహ్వాగరుచిత్రకాశ్చ సౌగంధికం పంకజముత్పలాని॥

ధవాశ్వకర్ణాసనబాలపత్రసారా స్తథా పిప్పలివత్సమోజ్యాః ।
లోహోపలిప్తాః పృథగేవ జీవేత్సమాశ్శతం వ్యాధిజరావిముక్తః ॥
క్షీరాంజలిభ్యాం చ రసాయనాని యుక్తాన్యమూన్యాయసలేపనాని
కుర్వంతి పూర్వోక్తగుణప్రకర్షమాయుఃప్రకర్షం ద్విగుణం తతశ్చ ॥

తా॥ సొంటి, వాయువిడంగములు, త్రిఫలము, తిప్పతీఁగె, యష్టిమధుకము, పసుపు, జిబిలిక, ముత్తవపులగము, తుంగముస్తలు, దేవదారు, అగరు, చిత్రమూలము, నల్లకలువపువ్వు, చెంగలువపూలు, తామరపూలు, ధవవృక్షము, ఏపి, వేగిస అనువానిచిగుళ్లు వీనిని ప్రత్యేకప్రత్యేకముగ పైచెప్పినపిప్పళ్లవలె నూరి రాత్రి యినుపపాత్రకుబూసి మరుదినముదయమున గీచియెత్తికొని దోసెడుదకముతో సేవించినమనుజుఁడు రోగము ముసలితనము లేనివాఁడై 100 సంవత్సరములు జీవించును. మనుజుఁడు పైచెప్పిన ఆయసలేపరసాయనములను దోసెడు ఆవుపాలతో సేవించిన విశేషగుణములు కలుగుటయేగాక 200 సంవత్సరములు జీవించును.

సోమరాజీరసాయనము.

శ్లో॥ అసనఖదిరయూషై ర్భావితాం సోమరాజీం మధుఘృతశిఖి
పథ్యాలోహచూర్ణై రుపేతామ్ । శరదమవలిహానః పారి
ణామా న్వికారాం స్త్యజతి మితహితాశీ తద్వదాహార
జాతాన్ ॥ 107.

తా॥ వేగిస, చండ్ర వీనికషాయములతో భావనచేయఁబడిన కాలుగచ్చను, తేనె, నెయ్యి, చిత్రమూలము, కరక్కాయచూర్ణము, ఉక్కుభస్మము వీనితోడనొక సంవత్సరము సేవింపుచు హితాహారములను మితముగ భుజింపుచుండిన ముసలితనము వలన జనించిన వికారములు ఆహారదోషమువలన జనించిన రోగములు హరించును.

కుష్ఠమునందు సోమరాజీసేవనము.

శ్లో॥ తీవ్రేణ కుష్ఠేన పరీతమూర్తిర్య స్సోమరాజీం నియమేన ఖాదేత్ ।
సంవత్సరం కృష్ణతిలద్వితీయాం ససోమరాజీం వపుషా తిశేతే ॥

తా॥ దారుణమైన కుష్ఠము సర్వశరీరమునందును వ్యాపించి యుండునుగావున అట్టిరోగముగలవాఁడు కాలుగచ్చను నల్లనువ్వులతోడ 1 సంవత్సరము వర్జ్యంతము తప్పక భక్షింపుచుండిన చంద్రునివంటి కాంతిగలశరీరముగలవాఁడగును.

కుష్ఠమున సోమరాజీసార సేవనము.

శ్లో॥ యే సోమరాజ్యా వితుషీకృతాయాశ్చూర్ణైరుపేతా స్పయస

స్నుజాతాత్ । ఉద్ధృత్య సారం మధునా లిహంతి తక్రం
తదేవానుపిబంతి చాంతే ॥ 109 ॥ కుష్ఠినః కుథ్యమానాంగా
స్తే జాతాంగుళినాసికాః । భాంతి వృక్షా ఇవ పునః ప్రరూఢ
నవపల్లవాః *॥ 110.

తా॥ దారుణమైన కుష్ఠరోగమువలన నవయవములు కుళ్ళును అందుచే వేళ్ళు ముక్కు యివిలోనికీడ్చుకొనిపోవును. అట్టివారికి కాలుఁగచ్చను పైపొట్టుతీసి చూర్ణము చేసి అవుపాలలో కలిపి చక్కఁగకాచి పేరఁబెట్టిచిలికి వెన్నతీసి దానిని తేనెలో కలిపి నాకించి పిదప నామజ్జిగను పానముచేయించిన వృక్షములు చిగిరించుచందంబున మరల వారికి వేళ్ళు ముక్కు చిగురించును.

లశునరసాయనవిధి.

శ్లో॥ శీతవాతహిమదగ్ధతనూనాం స్తబ్ధభుగ్నకుటిలవ్యథితాస్థ్నామ్ ।
భేషజస్య పవనోపహతానాం వక్ష్యతే విధిరతో లశునస్య ॥

తా॥ చల్లగాలి, మంచు వీనిచే పీడింపఁబడిన శరీరముగలవారికిని, స్తబ్ధముగ నీడ్చుకొనువదిగ వంకరగ నొప్పితోఁగూడినదిగ నుండు ఎముకలుగలవారికిని, వాతరోగముచే బీడింపఁబడిన వారికిని, హితకరముగనుండు వెల్లుల్లి కల్పము నిఁకవచించెద.

లశునోత్పత్తిక్రమము.

శ్లో॥ రాహో † రమృతచౌర్యేణ లూనా ద్యే పతితా గళాత్ ।
అమృతస్య కణా భూమౌ తే రసోనత్వమాగతాః ॥ 112.
ద్విజా నాశ్నంతి తమతో దైత్యదేహ సముద్భవమ్ ।
సాక్షాదమృతసంభూతే గ్రామణీ స్సరసాయనమ్ ॥ 113.

తా॥ రాహువుదొంగతనంబున నమృతపానము చేయుటచే వాని కంఠమును విష్ణువు చక్రముచే ఛేదించెను. అపుడువానినోటినుండి భూమిపైఁ బడిన యమృతకణము వెల్లుల్లిగజనించె. అసురశరీరమునందుండి జనించినందున నావెల్లుల్లిని బ్రాహ్మణులు భుజింపక నిషేధించిరి. వెల్లుల్లి అమృతమువలన బుట్టినది యగుటంజేసి యది రసాయనములలో మిగుల శ్రేష్టము.

---

* శ్లో॥ తే కుష్ఠినః పక్షహరిద్రనేత్రా విశీర్యమాణాంగుళి నాసికాగ్రాః ।
విహాయవై రూప్యమవాప్యరూపం పునః ప్రరూఢా ఇవ భాంతి వృక్షాః ॥
† రచ్యుతచక్రేణ ఛిన్నా

## లశునసేవనకాలము.

శ్లో॥ శీలయే ల్లశునం శీతే వసంతేఽపి కఫోల్బణః ।
ఘనోదయేఽపి వాతార్త స్సదా వా గ్రీష్మలీలయా ॥ 114.
స్నిగ్ధశుద్ధతను శ్శీతమధురోపస్కృతాశయః ।
తదుత్తంసావతంసాభ్యాం చర్చితానుచరాజిరః ॥ 115.

తా॥ మనుజుఁడు స్నేహకర్మను చేయించుకొని వమనవిరేచనంబులచే పరిశుద్ధ శరీరముగలవాఁడై శీతలముగ మధురముగనుండు ఆహారములను భుజించుచు హేమంత శిశిరఋతువులయందు వెల్లుల్లిని సేవించవలయును. కఫాధిక్యముగలవాఁడు వసంతఋతువునందును వాతాధిక్యముగలవాఁడు వర్షఋతువునందును వెల్లుల్లిని సేవించవలయును. వాతరోగముగలవాఁడు అన్ని ఋతువులయందును గ్రీష్మర్తుచర్యాప్రకరణమున చెప్పియుండు ప్రకారము వెల్లుల్లిని సేవించవలయును.

## లశునసేవనక్రమము.

శ్లో॥ తస్యకందాన్వసంతాంతే హిమవచ్ఛకదేశజాన్ ।
అపనీతత్వచో రాత్రౌ తీమయేన్మదిరాదిభిః ॥ 116.
తత్కల్కస్వరసం ప్రాత శ్చ్యుచితాంతవపీడితమ్ ।
మదిరాయా స్సురూఢాయా స్త్రిభాగేన సమన్వితమ్ ॥ 117.
మద్యస్యాన్యస్య తైలస్య మస్తునః కాంజికస్య వా ।
తత్కాల ఏవ వా యుక్తం యుక్తమాలోచ్య మాత్రయా ॥
తైలసర్పిర్వసామజ్జక్షీరమాంసరసైః పృథక్ ।
క్వాథేన వా యథావ్యాధిరసం కేవలమేవ వా ॥ 119.
పిబేద్గండూషమాత్రం ప్రాక్కంఠనాడీవిశుద్ధయే । 119½.

తా॥ హిమవత్పర్వతమునందును శకదేశమునందును జనించిన వెల్లుల్లిగడ్డను వసంతకాలాంతమున గ్రహించి పైపొట్టుతీసిన వెల్లుల్లిపాయలను రాత్రియందు మద్యాదులలో నానవేసి ప్రాతఃకాలమునందు రోత్తి చక్కఁగ నూరి స్వరసము చేసి తెల్లని వస్త్రములో వడియగట్టి యారసమును మూఁడింతలు మదిరయను మద్యములోఁ గాని యితరమద్యములలోఁ గాని నువ్వులనూనెలోఁగాని పెరుగుమీఁదిమీఁగడలోఁ గాని కలిలోఁ గాని కలిపి రోగిశరీరబలాద్యనుగుణముగ పానము చేయించవలయును. వెల్లుల్లిని నువ్వులనూనె నెయ్యి కొవ్వు మజ్జ ఆవుపాలు మాంసరసము వీనిలో దేనితో

నైనను లేక వెల్లుల్లిరసమును ప్రత్యేకముగనైనను ఆయారోగానుగుణముగ కంఠనాడి శుద్ధియగుటకై తొలుతగండూషపరిమాణము పానము చేయించవలయును.

### లశునసేవనయందు సేకాదులు.

శ్లో॥ ప్రతతం స్వేదనం చానువేదనాయాం ప్రశస్యతే ॥ 120.

శీతాంబుసేకః సహసా వమిమూర్ఛాయయోర్ముఖే । 120½.

తా॥ వెల్లుల్లిరసమును పానముచేయువానికి వేదన కలిగినచో శరీరమునందు స్వేదకర్మను చేయించవలయును. ఆరోగికి నటులచేయుటచే వాంతిమూర్ఛకలిగిన శీఘ్రముగ ముఖమునందు చల్లని నీళ్లను చల్లవలయును,

శ్లో॥ శేషం పిబేత్క్రమాపాయే స్థిరతాం గత ఓజసే ॥ 121.

తా॥ బడలికనివర్తించి ఓజస్సు స్థైర్యమును జెందియుండునపుడు శేషించి యుండు నారసమును పానము చేయించవలయును.

### లశునసేవనయందు శీతానులేపనము.

శ్లో॥ విదాహపరిహారాయ పరం శీతానులేపనః ।

ధారయేత్సాంబుకణికా ముక్తాః కర్పూరమాలికాః ॥ 122.

తా॥ వెల్లుల్లిని సేవించుటవలనజనించిన తాపము శమించుటకై చల్లగనుండు చందనమును బూసికొనవలయును. జలబిందుసహితముగనుండు ముక్తాహారములు పచ్చకర్పూరము వీనిని ధరింపవలయును.

### లశునరసప్రమాణము.

శ్లో॥ కుడవోఽస్య పరామాత్రా తదర్ధం కేవలస్య తు ।

పలం పిష్టస్య తన్మజ్జ స్సభక్తం ప్రాక్చ శీలయేత్ ॥ 123.

తా॥ సురయను మద్యముతో చేర్చబడిన వెల్లుల్లి రససేవనయందు 1 పలము ఉత్తమమాత్ర. వెల్లుల్లిరసమును మాత్రము సేవించుటయందు ½ పలము త్తమమాత్ర. వెల్లుల్లిపాయలను చక్కగనూరి చేసినకల్క సేవనయందు 1 పలము త్తమమాత్ర. వీనిని ఆహారముతోడను ఆహారమును భుజించుటకుముందును సేవింపవలయును.

### లశునసేవనయందు పథ్యాహారము.

శ్లో॥ జీర్ణశాల్యోదనం జీర్ణే శంఖకుందేందుపాండురమ్ ।

భుంజీత యూషైః పయసా రసైర్వా ధన్వచారిణామ్ ॥ 124.

తా॥ పైచెప్పియుండు ప్రకారము వెల్లుల్లిని సేవించవలయును. అది జీర్ణం నైవ పిదప శంఖము, కుందపుష్పము, చంద్రుడు వీనివలె తెల్లగనుండు పాతసంబా బియ్యపు అన్నమును కట్టులతోడను ఆవుపాలతోడను లేక జాంగలదేశజంతువుల మాంసరసములతోడను భుజింపవలయును.

లశున సేవనయందుపానము.

శ్లో॥ మద్యమేకం పిబేత్తత్ర తృట్ప్రబంధే జలాన్వితమ్ ।
* అమద్యపస్త్వారనాళం ఫలాంబు పరిసిక్థికామ్ ॥ 125.
తత్కల్కం వా సమధృతం ఘృతపాత్రేఖజాహతమ్ ।
స్థితం దశాహం దద్యాత్తద్వద్వా పయసాసవమ్ ॥ 126.

తా॥ వెల్లుల్లిని సేవించిన వారికి దప్పికలిగినచో మద్యములో నుదకమును కలిపి పానము చేయించవలయును. రోగిమద్య పానాభ్యాసములేని వాడుగనుండి నచో వానికి ఫలాంబువునుగాని కలినిగాని పరిసిక్థికనుగాని పానము చేయించ వలయును లేక వెల్లుల్లి కల్కములో సమముగ ఆవునేతిని కలిపి నేతికుండలో బోసి కొరటతో చక్కగ కలియఁబెట్టి 10 దినములుంచి పిదప దానిని పానము చేయించ వలయును లేక పైకల్కములో క్రొవ్వును కలిపి 10 దినములు నేతికుండలో బోసి పెట్టి పిదప దానిని పానముచేయించవలయును.

లశునవిమర్దకాద్యుపయోగము.

శ్లో॥ వికంచుకప్రాజ్యరసోనగర్భాన్ సశూల్యమాంసాన్ వివిధోప
దంశాన్ । విమర్దకాన్వా ఘృతశుక్తయుక్తాన్ ప్రకామ
మద్యాల్లఘుతుష్ఠమశ్నన్ ॥ 127.

తా॥ పొట్టుతీసిన వెల్లుల్లిపాయల నధికముగ చేర్చఁబడినదిగ శూలముతో పక్వముచేయఁబడిన మాంసముతోఁగూడినదిగ అనేకవిధ ఉపదంశములు కలవిగనుండు విమర్దకములను ఘృతశుక్తి సహితముగ భుజింపవలయును.

వాతమునందు లశునావశ్యకత్వము.

శ్లో॥ పిత్తరక్తవినిర్ముక్తసమస్తవరణావృతే ।
శుద్ధే వా విగ్యతే వాయౌ నద్రవ్యం లశునాత్పరమ్ ॥ 128.

---

* శ్లో॥ అమద్యపాన్ మస్తుఫలాంబుతక్రమువంతిశో మంచసుగంధిశీతం ।
సద్వీరకం జాంగలజం రసం వా తుషోదకంవా పరిసిక్థకం వా॥

తా॥ పిత్తరక్తము తప్ప ఇతరదోషసంబంధముకలిగిన వాతమునందున శుద్ధ వాతమునందును వెల్లుల్లికి సమమైనయౌషధమెద్దియు లేదు.

లశుననిషేధము.

శ్లో॥ ప్రియాంబుగుడదుగ్ధస్య మాంసమద్యామ్లవిద్విషః ।
అతితీక్ష్ణో రజీర్ణం చ రసోనోప్యాపదే ధ్రువమ్ ॥ 129.

తా॥ నీళ్లు, బెల్లము, పాలు వీనియందిచ్ఛగలవారికిని, మాంసము, మద్యము, అమ్లరసముగలవస్తువులు వీనియందు ద్వేషము గలవారికిని, అజీర్ణమును సహించకుండు వారికిని వెల్లుల్లి ఆపదను కలుగఁజేయును.

లశునసేవనయందు విరేచనము.

శ్లో॥ పిత్తకోపభయా దంతే యుంజ్యా న్మృదు విరేచనమ్ ।
రసాయనగుణా నేవం పరిపూర్ణా న్సమశ్నుతే॥ 130.

తా॥ వెల్లుల్లిని సేవించినపిదప రోగికి పిత్తప్రకోపము కలుగకుండుటకై వైద్యుఁడు మృదువైన విరేచనౌషధముల నిప్పించవలయును. ఇటులజేసిన మనుజునికి పరిపూర్ణమైన రసాయనగుణంబులు ఫలించును :—

"ఆమాంబుపానేక్షువికారమత్స్య యానాధ్వ వాతాతపధామ్యచింతాః ।
స్వప్నం దివాజాగరణం నిశాసు పిష్టం వ్యవాయం దధిచాత్ర నేచ్ఛేత్ ॥"

రసాయనవిధిప్రకారము వెల్లుల్లిని సేవించువారు శీతోదకపానము, బెల్లము, శర్కర మొదలగునవి, మత్స్యములు, మద్యపానము, మార్గసంచారము, యెండ, గాలి, అధికసంభాషణము, మనశ్చింత, పగటినిద్ర, రాత్రులయందు జాగరణము, పిండిచే చేయఁబడిన భక్ష్యములు, స్త్రీసంభోగము, పెరుగు వీనిని వర్జింపవలయునని కొశాంతరములయం దధికపాఠము కనబడుచున్నయది."

శిలాజతూత్పత్తిక్రమము.

శ్లో॥ గ్రీష్మేఽ * ర్కతప్తాగిరయోజతుతుల్యం వమంతి యత్ ।
హేమాదిషడ్ధాతురసం ప్రోచ్యతే తచ్ఛిలాజతు ॥ 131.

తా॥ గ్రీష్మర్తువునందు పర్వతములు సూర్యునిచే తపింపఁబడి అందుండి బంగారు మొదలగు ఆరులోహరసములు లక్కవలె స్రవించును. ఇది శిలాజతు వనఁబడును.

---

* అగ్నితప్తా.

## శిలాజతుగుణము.

శ్లో॥ * సర్వం చ తిక్తకటుకం నాత్యుష్ణం కటుపాకతః ।
ఛేదనం చ విశేషేణ లౌహం తత్ర ప్రశస్యతే ॥ 132.

తా॥ బంగారు మొదలగు ఆరుధాతువులచే జనించిన శిలాజతు చేదుగ కారముగ కొంచెముష్ణముగ పాకమువలన కటురసముగలదిగ వాతాదిదోషములను ఛేదించునదిగనుండును. వానిలో నినుమువలన బుట్టిన శిలాజతు ప్రశస్తమైనది.

## శ్రేష్ఠశిలాజతులక్షణము.

శ్లో॥ గోమూత్రగంధి కృష్ణం గుగ్గుల్వాభం విశర్కరం కృత్స్నమ్ ।
స్నిగ్ధ మనమ్లకషాయం మృదు గురు చ శిలాజతు శ్రేష్ఠమ్ ॥

తా॥ ఆవుపంచితమువంటి వాసనగలదియు, నలుపువర్ణముగలదియు, గుగ్గిలమువంటికాంతిగలదియు, ఇసుక మట్టితగలనిదియు, స్నిగ్ధముగనుండునదియు, పుల్లగ వగరుగలేకుండునదియు, మెత్తగ వగరుగ నుండునదియునగుశిలాజతు శ్రేష్ఠము.

## శిలాజతుభావనాక్రమము.

శ్లో॥ వ్యాధివ్యాధితసాత్మ్యం సమనుస్మరన్ భావయే దయఃపాత్రే ।
ప్రాక్కేవలజలధౌతం శుష్కం క్వాథై స్తతో భావ్యమ్॥ 134.

తా॥ రోగముయొక్క సాత్మ్యము రోగియొక్క సాత్మ్యము వీనినిచక్కగ పర్యాలోచించి మొదట శిలాజతువును మంచినీళ్లతో చక్కగకడిగి యెండించి పిదప దానిని యినుపపాత్రలో వైచికషాయములతో భావన చేయవలయును.

## శిలాజతుభావనాకషాయము.

శ్లో॥ సమగిరిజమష్టగుణితే నిఃక్వాథ్యం భావనౌషధం తోయే ।
తన్నిర్యూహేఽష్టాంశే పూతోష్ణే ప్రక్షిపే ద్గిరిజమ్ ॥ 135.
తత్సమరసతాం యాతం సంశుష్కం ప్రక్షిపేద్రసే భూయః ।
పైన్ పైవరేవం క్వాథై ర్భావ్యం వారాన్ భవే త్సప్త॥ 136.

---

* శ్లో॥ సర్వదోషప్రశమనం సర్వరోగవినాశనమ్ ।
శిలాభ్యో యస్య యజ్జాతం ధాతో స్తత్తద్గుణం వదేత్ ॥

తా॥ శిలాజతువు వాతాదిదోషప్రకోపము, సమస్తరోగములు వీనినిపోగొట్టును, ఏధాతువునుండి జనించునో ఆధాతువుగుణము శిలాజతువునకు కలుగును.

తా॥ శిలాజతు, భావనాపధములు, వీనిని సమముగ గ్రహించి 8 దింతలుదక ములోవైచి 8 వ భాగము మిగులునటుల కషాయము కాచి వడియగట్టి వేడిగనుండు నాకషాయములో శిలాజతువును వేయవలయును. నానినపిదప ఆశిలాజతువునెండించి మరలనాకషాయములో వేయవలయును. ఇటుల నాయాకషాయములలో 7 పర్యాయములు భావనచేయవలయును.

శిలాజతు ప్రయోగక్రమము.

శ్లో॥ అథ స్నిగ్ధస్య శుద్ధస్య ఘృతం తిక్తకసాధితమ్ ।
త్ర్యహం యుంజీత గిరిజమేకైకేన తథా త్ర్యహమ్ ॥ 137.
ఫలత్రయస్య యూషేణ పటోల్యా మధుకస్య చ ।
యోగయోగ్యం తత స్తస్య కాలాపేక్షం ప్రయోజయేత్ ॥
శిలాజమేవం దేహస్య భవత్యత్యుపకారకమ్ ।
గుణాన్ సమగ్రాన్ కురుతే సహసా వ్యాపదం న చ ॥ 139.

తా॥ స్నేహకర్మను చేయించికొనిన వాడును, వమనవిరేచనంబులను చేసికొని శుద్ధమైన శరీరముగల వాడును నగురోగికి లోలుత తిక్తఘృతమును 3 దినములిప్పించి పిదప శుద్ధశిలాజతును 3 దినములు త్రిఫల కషాయముతోడను 3 దినములు చేదుపొట్ల కషాయముతోడను 3 దినములు యష్టిమధుక కషాయముతోడనిప్పించవలయును. పిదపయుక్తకాలమును యోచించి శిలాజతునిప్పించవలయును. ఇటుల శిలాజతును ప్రయోగించిన నది శరీరమునకు మిగులనుపకారమును కలుగజేసి విశేషగుణములనిచ్చును. అకస్మాత్తుగ నాపదలను గలుగజేయకుండును.

శిలాజతుసేవనకాలప్రమాణము.

శ్లో॥ ఏకత్రిసప్తసప్తాహం కర్షమర్ధపలం పలమ్ ।
హీనమధ్యోత్తమోయోగ శ్శిలాజస్య క్రమా న్మతః ॥ 140.

తా॥ శిలాజతు ప్రయోగమునకు 7 దినములు అధమము, 21 దినములుమధ్యమము, 49 దినములు ఉత్తమము. పాతికపలము అధమమాత్ర. 4 ఉత్తమమాత్ర. ఇటుల కాలమాత్రాయోగముల తెలిసికొనవలయును :—

"ప్రయోగ స్సప్తసప్తాహ స్త్రయ ఏకశ్చ కాలతః । నిర్దిష్ట స్త్రివిధ స్తస్య వరోమధ్యోఽవర స్తథా । పలమర్ధపలం కర్షం మాత్రా తస్య త్రిధామతా"
అని పైయర్థమునే చరకాచార్యుడును చెప్పియున్నాడు.

## శిలాజతుసేవనవిధి.

శ్లో॥ సంస్కృతం సత్కృతే దేహే ప్రయుక్తం గిరిజాహ్వయమ్ ।
యుక్తం వ్యస్తై స్సమస్తై ర్వా తామ్రాయోరూప్యహేమభిః ॥
క్షీరేణాలోడితం కుర్యా చ్ఛీఘ్రం రాసాయనం ఫలమ్ ।
కుళుత్థా న్కాకమాచీం చ కపోతాం శ్చ సదా త్యజేత్ * ॥ 142.

తా॥ స్నేహస్వేదవమనాదులచే శుద్ధమైన శరీరముగలవానికి వాతాదిదోషములను బోగొట్టునట్టి ఓషధులతో భావనచేయఁబడిన శిలాజతువును తామ్రము, ఇనుము, వెండి, బంగారు వీనిలో నొక్కొక్కటితోఁగాని లేక అన్నిఁటితోఁగాని ఆవు పాలలోకలిపియిప్పించిన రసాయనఫలము సిద్ధించును. శిలాజతుసేవనయందు ఉలవలు కాచి పావురపిట్టమాంసము వీనినెల్లప్పుడు వర్జించవలయును.

"శుష్కామిషం విరూఢం పిష్టం శుక్తం విదాహి గురుచాన్నయత్ । పానాశనం కుళుత్థాంశ్చ విశేషతో వర్జయే చ్ఛాత్ర । శిలాజతుప్రయోగేషు విదాహీని గురూణి చ। వర్జయేత్సర్వకాలేషు కుళుత్థాంశ్చ సదా త్యజేత్ ॥"
శిలాజతువును సేవించువాఁడు యెండినమాంసము, గడ్డలు, పిండి, కలి, విదాహికగురువుగనుండు ఆహారపానములు వీనిని వర్జించవలయును. ఉలవలను మాత్రము నెల్లప్పుడును వర్జించవలయునని చరకాచార్యుఁడును, ఖరనాథుఁడును, చెప్పియున్నారు.

## శిలాజతువునకు సర్వరోగహరత్వము.

శ్లో॥ న సోఽస్తి రోగో భువి సాధ్యరూపో జత్వశ్మజం యం న
జయేత్ప్రసహ్య । తత్కాలయోగై ర్విధివత్ప్రయుక్తం స్వస్థ
స్య చోర్జాం విపులాం దధాతి ॥ 143.

తా॥ పూర్వముచెప్పిన కాలమాత్రాయోగముల్లతో విధిప్రకారము ప్రయోగింపఁబడిన శిలాజతువలన పోఁగొట్టబడకుండు నట్టిరోగము లోకమునందెచ్చటను లేదు. మఱియు పైశిలాజతును విధిప్రకారము ప్రయోగించినచో స్వస్థశరీరముగలవానికధికబలము శీఘ్రముగకలుగును.

"జ్వరీజ్వరఘ్నాంబుదపర్పటాదిక్వాథేన రక్తీమధుయష్టికాయాః । శోషీ రసైః క్రవ్యభుగామిషోత్థై ర్మాయూరమాంసైః పయసా చ కార్శ్యే।

---

* శ్లో॥ పిబేన్మాహేంద్రముదకం కౌపం ప్రాస్రవణాంబువా

తా॥ శిలాజతునుసేవించునపుడు ఆకాశోదకమును గాని బావినీళ్లను గాని సెలయేటి నీళ్లనుగాని త్రాగవలయును.

మధ్వంబునా మేదసి సంప్రవృద్ధే క్షీరేణ పర్యాకులబుద్ధిసత్త్వః। పాండౌ
సశోఫే జఠరేసకృచ్ఛ్రే పిబేచ్ఛిలాజం మహిషీజలేన॥ అశ్మవీరతరాద్యేన
కుష్ఠం ఖదిరవారిణా। విషం విషఘ్నైరగదైర్గ్రాంత్యేవం తస్యథా
మయమ్॥ శైలజత్రికటుక్షౌద్రక్షౌద్రధాతూన్నిషేవతే। క్షీరోదనా
శియోజీర్ణే యక్ష్మణా న సబాధ్యతే॥ సుభావితాం సారజలైస్తులాం
పీత్వా శిలోద్భవాత్। సారాంబునైవ భుంజానశ్శాలీన్ జాంగలజై రసైః॥
అపోహ్య మధుమేహాఖ్యమంతకం రోగసంకరమ్। వపుర్వర్ణబలోపేత
శ్శతం జీవంత్యనామయః॥ అమరమందిరమందరసంభవాత్పలశతం గిరి
జాదుపయోజయ। యది జరామరదుఃఖవివర్జితాం సుచిరమిచ్ఛసి జీవిత
సంతతిమ్॥ దశగుణముపయుంక్తే యశ్శతం శైలజాతాల్లఘుహితమిత
భోజీ వర్జయన్ వర్జనీయాన్। సతతసమనుషక్తాన్ వర్జితాన్ వైద్య
బృందైర్విధమతిసగదౌఘాన్ నేక్షతే చాయుషోంతమ్॥ శిలాహ్వాత్షోడ
శపలం త్రిస్త్రిరేకత్ర భావయేత్। వరాయూదశమూలస్య గుడూచ్యాః
కర్కటస్య చ॥ బలాయామధుయష్ట్యాశ్చ రసే గవ్యే చ వారిణి। క్షీరే
సకృత్త్రిమేకైవం సప్తకృత్వస్తథా పునః॥ కాకోలియుగ్మఘనపుష్కర
వహ్నిరాస్నామేదాయుగర్ధిచవికాగజపిప్పలీనామ్। పాఠాద్విజీరకనికుంభ
విదారియుగ్మవీరావరీమధుఫలాంశుమతీద్వయానామ్॥ పలికానామ
ద్రోణే సిద్ధానాంపాదశేషితే క్వాథే। భావితమిత్థం గిరిజం ద్విపలై
శ్చూర్ణీకృతైర్వ్యంజ్యాత్॥ కర్కటశృంగీధాత్రీవ్యోషైస్తాలీసపత్రకుడ
వేన। చూర్ణపలేనవిదార్యాస్తవక్షీర్యాః కర్షయుగ్మేన॥ కుడవేన చతు
ర్జాతైస్తైలఘృతక్షౌద్రశర్కరాభిశ్చ। ద్విపలాభిర్ద్విగుణాభిః కుర్యా
ద్గుళికాస్తతో౽క్షసమాః॥ తాశ్శుష్కా నవకుంభే జాతీపుష్పాధివాసితే
స్థాప్యాః। తాసామేకాం ఖాదేత్ప్రతిదినమనుపానమత్రేష్టమ్॥ క్షీర
రసదాడిమాంభోమార్ద్వీకసురాసవాద్యన్యతమమ్। జీర్ణే౽న్నం లఘు
భోజ్యం యూషపయః పిశితనిర్యూహైః॥ సప్తాహమాత్రమేవం సర్వా
న్నినః క్రమాద్భవేత్ప్రగతః। భుక్తస్యాంతే ప్రాగ్వా గుళికా న విరు
ధ్యతే చైషా॥ నిరపాయాభూరిఫలా పరిహారసుఖోపయోజితా జయతి।

ప్రబలమపి వాతశోణితమూరుస్తంభం జ్వరం దీర్ఘమ్ ॥ భగమూత్ర శుక్రదోషప్లీహాయకృద్రక్తపాండుహృద్రోగాన్ । వర్ధ్మశ్వవమిగుల్మ పీనసహిధ్మాశ్వాసారుచిశ్వాసాన్ ॥ విద్రధిముదరం కుష్ఠం శ్విత్రం పాంధ్యం క్షయం నుకం మూర్ఛామ్ । ఉన్మాదమపస్మారం ముఖనేత్ర శిరోగదాంస్తాంస్తాన్ ॥ ఆనాహమతిసారం హలీమకం కామలాగ్రహణీ రోగాన్ । గ్రంధ్యర్బుదాన్ సపిటకాన్ భగందరం గండమాలాం చ ॥ అతికార్శ్యమతిస్థౌల్యం స్వేదమపి శ్లీపదం గుదే కీలాన్ । దంష్ట్రావిషం సమూలం గరప్రయోగాన్ సుఘోరాంశ్చ ॥ అభిచారమరాతికృతం దుస్స్వప్నం భౌతికీం తథా బాధామ్ । పాప్మాలక్ష్మీం చేయుం గుటికా శమయేచ్ఛివా నామ ॥ వృష్యాయుష్యా ధన్యా కాంతియశశ్శ్రీవిబోధినీ మేధ్యా । కురుతే నృపవల్లభతాం జయతి వివాదే చ వక్త్రస్థా ॥ జిత ఖలతివలీపలితం జీవయతి సుఖం శతద్వయం శరదామ్ । వష్టద్వయ ప్రయోగాద్వర్షశతచతుష్టయం జీవేత్ ॥"

జ్వరితునికి శిలాజతును జ్వరహరమగు ముస్తాపర్పటకాది కషాయములతోడను, రక్త పిత్తరోగికి యష్టిమధుకకషాయముతోడను, క్షయరోగము గలవానికి మాంసమును భుజించునట్టి జంతువులయొక్క మాంసరసముతోడను, కార్శ్యము గలవానికి నెమలి మాంసముతోఁగాని, ఆవుపాలతోఁగాని, మేదోరోగము గలవానికి తేనె, ఉదకము వీనితోడను, బుద్ధిభ్రమ గలవానికి ఆవుపాలతోడను, పాండురోగము వాపు దారుణ మైన యుదరరోగము యీరోగములు గలవానికి బస్తమూత్రముతోడను పానము చేయించవలయును. మఱియు శిలాజతువును వీరతర్వాదికషాయములతోడను, చంద్ర కషాయముతోడను, పానము చేయించిన కుష్ఠరోగము హరించును. విషహరౌషధ ములతో పానముచేయించిన విషములన్నియు హరించును. ఇటుల శిలాజతువు నాయా రోగానుగుణముగ నిప్పించవలయును. శిలాజతు, త్రికటుకములు, తేనె, ధాతుమాక్షి కము వీనినొకటిగచేర్చి సేవించి యాయౌషధము జీర్ణంబైన పిదప ఆవుపాలతోడ సంబాబియ్యపు అన్నమును భుజించిన క్షయరోగము హరించును. సారోదకములో భావనచేయఁబడిన శిలాజతువును సారోదకముతోఁ పానము చేసి యది జీర్ణమైన పిదప జాంగలజంతుమాంసరసములతో సంబాబియ్యపు అన్నమును భుజించవలయును. ఇటుల 1 మాసము చేసిన భయంకరమగు మధుమేహరోగములు నివర్తించి మంచిశరీర కాంతి బలము వీనితోడ రోగములేకనే 100 సంవత్సరములు మనుజుఁడు జీవిం చును. మఱియు రోగోపద్రవంబులు ముసలితనము లేక బహుకాలము సుఖముతో

జీవించుట యందిచ్ఛగలవాఁడు హిమవత్పర్వతములో జనించిన శిలాజతువును 100 పలములు భుజించవలయును. మనుజుఁడు శుద్ధశిలాజతువును 1000 పలములు కాలక్రమముగ భుజింపుచు అపథ్యాహారములవర్జించి లఘువుగ హితముగ మితముగనుండు ఆహారములను భుజింపుచుండిన రోగరహితుఁడై పెక్కుసంవత్సరములు జీవించును. మఱియు 16 పలములు శిలాజతువును గ్రహించి త్రిఫలకషాయము, దశమూలకషాయము, తిప్పతీఁగెకషాయము, కర్కాటకశృంగికషాయము, యష్టిమధుకకషాయము వీనిలో నొక్కొక్కటియందును మూఁడుపర్యాయములు భావనచేసి పిదప ఆవుపంచితమునందును, ఆవుపాలయందును నొక్కొక్కపర్యాయము భావనచేయవలయును. పిదప కాకోలి, క్షీరకాకోలి, తుంగముస్తలు, పుష్కరమూలము, చిత్రమూలము, సన్నరాస్నము, మేద, మహామేద, ఋద్ధి, జీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ, దంతివేళ్లు, నేలగుమ్ముడు, తెల్లనేలగుమ్ముడు, పిల్లిపీచర, ఇప్ప, కోలపొన్న, నేఁపొన్న వీనిని 1 పలముచొప్పున గ్రహించి ద్రోణప్రమాణముదకములో వైచి పాదావశేషముగ కషాయము కాచి అందులో పైశిలాజతువును 7 పర్యాయములు భావనచేసి చూర్ణించి దానియందు కర్కాటకశృంగి, ఉసిరికవరుగు, త్రికటుకములు, తాళిసపత్రి వీనిచూర్ణము దినుసుకు 1 కుడపము, నేలగుమ్ముడుగడ్డచూర్ణము 1 పలము, తవక్షీరి 2 కర్షములు, చతుర్జాతకములు 1 కుడవము, నువ్వులనూనె, తేనె, నెయ్యి, పంచదార యివి దినుసుకు 4 పలములు వీనినన్నిటి నొకటిగచేర్చి చక్కఁగనూరి తాడికాయలంత గుటికలుచేసి నీడనెండించి జాజిపువ్వులతోవాసనగట్టబడిన కొత్తకుండలో నుంచుకొని, వానిలో ప్రతిదినమొక్కొక్క గుటికను భుజింపుచు ఆవుపాలు, మాంసరసము, దానిమ్మపండురసము, మార్ద్వీకము, సుర, ఆసవము అను మద్యములు, వీనిలో దేనినైన ప్రియముగ నుండు దానిని పానముచేసి యదిజీర్ణమైన పిదప లఘువైన యన్నమును పప్పుకట్టు, ఆవుపాలు, మాంసరసము వీనిలో దేనితోడనైన భుజింపవలయును. పైప్రకారము 7 దినములు గుటికలను సేవింపవలయును. పిదప నాహారమును పథ్యనియమములేక యథేష్టముగ భుజింపవచ్చును. పైగుటికలను భోజనమునకు ముందుగాని, భోజనమునకు పిదపగాని భుజింపవలయును. ఇది రోగోపద్రవమును కలుగజేయనేరదు. విశేషగుణమును కలుగజేయును, ఇది శివగుటికలని చెప్పఁబడును దారుణమైన వాతరక్తము, ఊరుస్తంభము, బహుకాల మనువర్తింపుచుండు జ్వరము, యోనిరోగము, మూత్రకృచ్ఛ్రము శుక్రదోషము, ప్లీహము, యకృత్తు, రక్తదోషము, పాండువు, హృద్రోగము, వర్ధరోగము, వాంతి, గుల్మము, పీనసము, ఎక్కిళ్లు, కాసము, అరుచి, శ్వాసము, విద్రధి, ఉదరరోగము, కుష్ఠువు, శ్విత్రము, నపుంసకత్వము, క్షయము, మదాత్యయము, మూర్ఛ, ఉన్మాదము, అపస్మారము, ముఖరోగము, నేత్రరోగము, శిరోరోగము,

కడుపుబ్బరము, హలీమకము, అతిసామూర, కామిల, గ్రహణి, గ్రంథి, అర్బుదము, పిటకలు, భగందరము, గండమాల, అతికార్శ్యము, అతిస్థౌల్యము, స్వేదము, శ్లీపదము, అర్శోంకురములు, కీరచండ్లవిషము, కృత్రిమప్రయోగవిషము, అభిచారోపద్రవములు, దుస్స్వప్నము, భూతబాధ, పాపము, అలక్ష్మి, వీనివన్నిటిని పోఁగొట్టును. మఱియు నిది ఆయుర్వృద్ధి, శుక్రవృద్ధి, మంచికాంతి, బుద్ధివికాసము, వీనిని కలుగఁజేయును. ఈ గుటికల నోటిలో నుంచుకొనియుండిన రాజవశ్యము కలుగును. వివాదమునందు జయముకలుగును. దీనిని సేవించిన మనుజులు వళులు, వెంట్రుకలునెరయుట, యివిలేనివారై సుఖముతోడ 200 సంవత్సరములు జీవింతురు. మఱియు మనుజులు దీనిని 2 సంవత్సరములు విధిప్రకారము సేవించిన 400 సంవత్సరములు జీవింతురు. అనిసంగ్రహమున చెప్పఁబడియున్నది.

‹‹ కనకాద్రజతాత్తామ్రా దయసస్సీసాత్తథా త్రపుణః । గిరివివర నిస్సృతం తత్స్యాత్ స్నిగ్ధాతిమృదు మృత్స్నమ్॥ జత్వాభం చ శిలాజతు విద్యాద్దేవేజ్జడాత్మకం గిరిజమ్ । సంరక్తపీతవర్ణం సతిక్తమధురం రసే కటువిపాకి॥ శీతం కనకశిలాజతు విశేషతః శ్లేష్మపిత్తఘ్నమ్ । శ్వేతం చ తిక్తమధురం పాచనవల్లేఖనం శీతమ్ ॥ కించిల్లవణం విద్యాద్విశేషతో వాతపిత్తఘ్నమ్ । శితికంఠతుల్యవర్ణం తీక్ష్ణోష్ణం లేఖనం విపాక కటు॥ కించిల్లవణం తామ్రాత్మకం స్మృతం కఫవృద్ధిదోషేణ । గుగ్గులుకాభం స్నిగ్ధం తిక్తం లవణం సరం విశదతీక్ష్ణమ్॥ కటుపాకినాతిశీతం త్రిమలఘ్నం త్వాయసం శ్రేష్ఠమ్ । స్వాకరసమానవర్ణే సీసత్రపుసంభవే శిలాజతునీ॥ అల్పాంతరకర్మగుణే కృష్ణాయసజా చ్ఛిలాజతునః । గోమూత్రగంధమసితం గుగ్గులుకాభం విశర్కరం మృత్స్నమ్ ॥ స్నిగ్ధమనమ్లకషాయం శిలోద్భవం సర్వకర్మణ్యమ్ । సస్నేహలవణభావాద్వాతఘ్నం పిత్తనుత్సరత్వాత్తత్ ॥ రసపాకయోః కటుత్వాత్తైక్ష్ణ్యాచ్ఛ శ్లేష్మమేదోఘ్నమ్ । కటుతీక్ష్ణత్వాద్దీపనమగ్నేరుద్దీపనాన్మలాన్పచతి ॥ తిక్తత్వాద్రక్తఘ్నం కటుతైక్ష్ణ్యోష్ణ్యాత్క్రిమిఘ్నం వా । శోధనభావాద్వృష్యం స్నిగ్ధత్వాత్పౌష్టికం చ బల్యం చ॥ఆయుష్యం చ వి మంగళ్యమమృతాన్వయత్వాచ్చ। శోధనభావాత్స్రోతో ధాతో బుద్ధిశోధనం వర్ణ్యమ్ ॥ పుంస్త్వం చ వృష్యభావాన్మేధ్యం

వాచ్యేత్యాది । తథా । భావితమన్యైర్ద్రవ్యైర్వీర్యోత్కృష్టాద్విశేష
కర్మణ్యం । తత్సాన్నస్తస్మాద్భావ్యం వాతాదిహరౌషధకషాయైః ॥ రా
స్నాదశమూలబలాపునర్నవైరండశుంఠిమధుకానాం । క్వాథేన భావితం
తద్విశేషతో వాతరోగఘ్నం ॥ ద్రాక్షాభీరుపటోలీత్రాయంతిగుడూచి
జీవనీయానాం। క్వాథేం భావితం తద్విశేషతః పిత్తరోగఘ్నం॥ త్రిఫలా
వచావిడంగకరంజఘనముఖ్యపంచమూలానామ్। సహపంచకోలకానాం
క్వాథేన కఫామయే భావ్యమ్ ॥ లఘుపంచమూలశుంఠీద్రాక్షాకాశ్మర్య
వాజిగంధానామ్ । సగుడూచిరసబలానాం రసేన పిత్తానిలగదేషు ॥ ఘన
కుష్ఠవచాత్రిఫలాసురదారువిడంగపంచకోలానామ్ । రజనీమరిచాతివిషా
యుక్తానాం వాతకఫజేషు ॥ పాఠాపటోలనింబత్రిఫలాఘనకుష్ఠసప్తపర్ణా
నాం। త్రాయంత్యమృతాతివిషాసహితానాం పిత్తకఫజేషు॥ త్రిమలేషు
యథాదోషం యోగానేతాన్వికల్ప్య భావ్యం స్యాత్ । కేవలజలధౌతం
తచ్ఛుష్కం క్వాథైస్తతో భావ్యం॥ గిరిజం చతుర్గుణజలం క్వాథ్యం స్యాత్
భావనౌషధం తత్ర । చతుర్థశేషే క్వాథే పూతోష్ణే ప్రక్షిపేద్గిరిజమ్ ॥”

పర్వతమునందు బంగారు వెండి రాగి అయము సీసము త్రపు (అనఁగా తగరము) వీని లోనుండి ప్రతేకప్రత్యేకముగ లక్కవలె స్రవముగ స్రవించునది శిలాజతువనఁబడును. వానిలో సువర్ణమువలన బుట్టిన శిలాజతు యెఱ్ఱగను పసుపుగను కొంచెము చేదుగను తియ్యగను పాకమువలన కటువుగను శీతముగనుండును. ఇది తఱుచుగ శ్లేష్మపిత్తమును పోఁగొట్టును. వెండివలనపుట్టిన శిలాజతు చేదుగ మధురముగ జీర్ణమును కలుగఁజేయునదిగ వాతాదిదోషముల భేదించునదిగ శీతముగ కొంచెముప్పగ నుండును. ఇది తఱుచుగ వాతపిత్తమును హరించును. తామ్రమువలన జనించినశిలాజతువు నెమలివంటి వర్ణముగలదిగ తీక్ష్ణముగ నుష్ణముగ వాతాదిదోషముల భేదించునదిగ కటువుగ కొంచెముప్పగనుండును. ఇది కఫమును వృద్ధిజేయును. అయమునుండి బుట్టినశిలాజతు గుగ్గిలమువంటి వర్ణముగలదిగ స్నిగ్ధముగ చేదుగ ఉప్పగ శీఘ్రముగ శరీరమున వ్యాపించునదిగ నిర్మలముగ తీక్ష్ణముగ పాకమువలన కారముగ కొంచెము శీతముగ నుండును. ఇది సన్నిపాతమును పోఁకడుచును. మిగుల శ్రేష్ఠమెనది. సీసము తగరము జనించిన శిలాజతువు, సీసము తగరము వీనివర్ణముకలదిగ నుండును. వాని ఆయసశిలాజతువుకన్న కొంచెము తక్కువగమండును. గోమూత్రమువ కలదియు తెల్లగను గుగ్గిలమువలె నుండునదియు రాళ్లులేనిదియు మట్టితోఁగూడి స్నిగ్ధముగ పులుపుగ వగరు రసములు గలదియునైన

శిలాజతువు సర్వకృత్యములయందుపయోగార్హము. మఱియు నీశిలాజతువు స్నేహముతోఁగూడి యుష్ణగనుండుటవలన వాతమునుపోఁగొట్టును. శరీరమందంతట వ్యాపించు స్వభావము కలదియగుటవలన పిత్తమును హరించును. కటువైన రసపాకములు కలదిగ తీక్ష్ణముగనుండుటవలన శ్లేష్మము మేదస్సు వీనినిపోఁగొట్టును. క్షారముగ తీక్ష్ణముగనుండుటవలన జాఠరాగ్నికి దీపనమును కలుగజేసి దోషములను పాకముచేయును. చేదుగనుండుటవలన రక్తదోషమును క్షారముగ తీక్ష్ణముగ సూక్ష్మముగనుండుటవలన కృములను పోఁగొట్టును. అనేక సుగుణములు గలదిగనుండుటవలన శుక్రవృద్ధియును, స్నిగ్ధముగనుండుటవలన శరీరపుష్టి బలములను. అమృతసంబంధము గలదిగనుండుటవలన ఆయుర్వృద్ధిని, బలమును కలుగజేయును. విషమును పోఁగొట్టును. మఱియు నిది శుద్ధిజేయునదిగనుండుటవలన స్రోతోమార్గములు రసరక్తాదిధాతువులు చక్షురాదీంద్రియములు వీనిని శుద్ధిపఱచును. శరీరమునకు మంచివర్ణమును కలుగజేయును. శుక్రమును వృద్ధిజేయునదిగనుండుటవలన సంతానమును కలుగజేయును. సువర్ణాది ధాతువులనుండి జనించినదగుటవలన బుద్ధికి ధారణాశక్తిని గలుగజేయును. మఱియు నీశిలాజతువును యితరద్రవ్యములతో భావనజేసినయది మిగులవీర్యయుక్తంబై విశేషగుణములను కలుగజేయును. కావున వాతాదిదోషములను పోఁగొట్టునట్టి యౌషధముల కషాయములలో భావనచేయవలయును. సన్నరాస్నము, దశమూలములు మూత్రవపులగము గలిజేరు ఆముదపాకు, సొంటి, యష్టిమధుకము అనువానికషాయములతో భావనచేయఁబడిన శిలాజతువు విశేషముగవాతరోగములను బోఁగొట్టును. ద్రాక్షపిల్లిపీచర, చేఁదుపొట్ల, కలుక్రానుగు, తిప్పతీఁగె, జీవనీయౌషధములు వీనికషాయములతో భావనచేయఁబడిన శిలాజతువు పిత్తరోగమును నిశ్శేషముగ పోఁగొట్టును. త్రిఫలములు, వస, వాయువిడంగములు, క్రానుగు, తుంగముస్తలు, దశమూలములు, పంచకోలములు అనువానికషాయములతో భావనచేయఁబడిన శిలాజతువును కఫరోగమున ప్రయోగింపవలయును. లఘుపంచమూలములు, సొంటి, ద్రాక్ష, గుమ్మడు, పెన్నేరుగడ్డ, తిప్పతీఁగెరసము, మూత్రవపులగరసము వీనితో భావనచేయఁబడిన శిలాజతువును పిత్తవాతరోగములయందుపయోగింపవలయును. తుంగముస్తలు, చెంగల్వకోష్ఠు వస, త్రిఫలములు, దేవదారు, వాయువిడంగములు, పంచకోలములు, పసుపు ఎతియాలు, అతివస వీనికషాయములతో భావనజేయఁబడిన దానిని వాతశ్లేష్మజరోగముల యందుపయోగింపవలయును. చిఱుబొద్ది, చేదుపొట్ల, వేము, [illegible]ములు, తుంగముస్తలు, చెంగల్వకోష్ఠు, ఏడాకులపొన్న, కలుక్రానుగు, తిప్ప[illegible], అతివస అనువానికషాయములలో భావనచేయఁబడిన దానిని పిత్తశ్లేష్మరోగమ[illegible]ందు చేర్చుకొనవలయును. సన్నిపాత దోషములయందు ఆయాదోష[illegible] ప్రధానగుణముగ పైచెప్పిన కషాయములను పర్యాలోచించి వానిలో శిలాజ[illegible] భావనచేయుటల

యును. శిలాజతువును తొలుత మంచియుదకములో కడిగి యెండించి పిదపదానిని వాతాది దోషహారకషాయములతో భావన చేయవలయును. భావనౌషధములను నాలుగింత లుదకములో నైచి 4 వ భాగము మిగులునటుల కషాయము కాచి వడియగట్టి ఉష్ణముగనుండు దానిలో శిలాజతువును వైచి భావనచేయవలయును. అనిఖరనాథుడు చెప్పియున్నాడు.

" సలిలవిశుద్ధా ద్గిరిజా త్ప్రబేసరోగః ఫలత్రికరసేన। మాత్రాం క్రమాభివృద్ధాం త్ర్యహం కషాయేణ మధుకస్య ॥ రోగాన్వితేషు గిరిజం జలశుద్ధం భావితం కషాయైశ్చ। దోషవ్యాధిబలాతురకాలాపేక్షీ ప్రయుంజీత॥ జీర్ణౌషధస్సుఖోదకపరిషిక్తో మాంసరసపయోయూషైః। రక్తాదిషష్టికోదన మనవమరోగో గదీ చాద్యాత్ ॥ వ్యాధ్యాతురదోషబలం దృష్ట్వా తస్య త్రిధా ప్రయోగస్స్యాత్। శ్రేష్ఠ స్త్రిషష్టిరాత్రం మాసో మధ్య స్త్రిసప్తరాత్ర మవరః ॥ పానావగాహయో స్స్యాద్దివ్యం శైలోద్భవం కౌపమ్ ॥"

రోగరహితుండుగనుండు పురుషుడు మంచియుదకములో శుద్ధిజేసిన శిలాజతువును క్రమముగ నొక్కొక్కదినమునకొక్క భావను హెచ్చించి మూడుదినములవఱకు త్రిఫలకషాయము యష్టిమధుకకషాయము వీనితోడపానము చేయవలయును. రోగముతోగూడియుండు వానికి ఉదకములో చక్కగకడగబడి ఆయారోగానుగుణముగు కషాయములో భావనచేయబడిన శిలాజతువును వాతాదిదోషరోగరోగికిబలకాలాదుల ననుసరించి మాత్రగనిప్పించి యది జీర్ణమైనపిదప నుష్ణోదకములో స్నానముచేయించి [illegible] 60 దినములలోఫలించెడు సంబాదియ్యను వీనియన్నములను మాంసరసము, ఆవుపాలు, కట్టులు, వీనితోడ భుజివం జేయవలయు. మఱియు నీశిలాజతువును 60 దినములుసేవించుట ఉత్తమము. 1 మాసముసేవించుట మధ్యమము. 21 దినములుసేవించుటఅధమము. ఇటుల శిలాజతుప్రయోగము 3 విధములుగనుండును. రోగము, రోగి, వాతాదిదోషములు, వీనిబలమును చక్కగపర్యాలోచించి3విధములలో నెద్దియుక్తముగనుండునో దానిని ప్రయోగింపవలయును. శిలాజతువుసేవించువారికి స్నానపానాదులయందు దివ్యోదకము సెలయేటినీరు బావినీరువీని నుపయోగింపవలయును.

" అనమ్లం చ కషాయం చ కటుపాకి శిలాజతు। అత్యుష్ణశీతం ధాతుభ్య శ్చతుర్భ్య స్తస్య సంభవః। హేమ్న స్సరజతా త్తామ్రా ద్వరం కృష్ణాయసా దపి ॥"

శిలాజతువు ఆమ్లగసరహితముగ వగరుగ పాకమువలన కారముగ అత్యుష్ణముగ శీతముగ నుండును. ఇది స్వర్ణములోనుండియు రజతమునందుండియు తామ్రమునందుండియు మంచి ఇనుమునందుండియుజనించును. వానిలో మంచియినుములో జనించినది మిగుల శ్రేష్ఠము అనియు, సువర్ణాదినాల్గుధాతువులలోనుండి శిలాజతువుజనించుననియు, చరకాచార్యుఁడు చెప్పియున్నాఁడు.

"దానవేంద్రవిజితాః పురా సురాః భ్రష్టకాంతిధృతిశౌర్యతేజసః । వీక్ష్య విష్ణు రమృతం కిలాస్సృజ ద్గుగ్గులుం బలవపుర్జయప్రదమ్ ॥ అద్యాప్యతి స్సురగణాః ఖలదాతుముఖ్యాః హిత్వా వరాగరుతురుష్కహిమేందుదర్పాః । నిర్దహ్యమానవపుషోపి శిఖాంపిబంతో గంధేన యస్య ముదితా దధతి ప్రసాదమ్॥ సయోగవాహీ సశివ స్సశౌర్వ స్సర్వర్తుసేవ్య స్సుఖశీలనీయః । హంతాజరాపాప్మమయామయానాం కర్తా గ్నిమేధాస్మృతిపాటవానామ్ ॥ గంధోత్కట స్సదాహో స్నిగ్ధద్రవపిచ్ఛిలో విగతశల్యః । మహిషాఖ్యః పుష్పరాగస్ఫటికాసితనీరుజచ్ఛాయః ॥ యః పద్మరాగరాగేభ్యః కనకచ్ఛదపాటలో యోవా । జయతీంద్రనీలమమలం భగ్నోఽప్యతికాంతిమత్త్వేన ॥ జ్యేష్ఠః ప్రయోగోస్య తులాపలాన్యేవాధికం పిబేత్ । ఆత్రేయమునిగీతశ్చ మంత్రోఽయం సర్వకర్మకృత్ ॥ భగవాన్ పుండరీకాక్షో దేవాశ్చ సపురందరాః । ఆజ్ఞాపయంతి సమ్యక్త్వాం ప్రభావం చాదిశంతి తే ॥ జరామరణదుఃఖేభ్యో యథా తేఽభ్యుత్థితా స్సురాః।ఉపయోక్తు స్తథా వాస్య భవత్వం హి మహాబల। పంచమూలస్య మహతః క్వాథేన హిత భోజినా । గుగ్గులు శ్శీలితో హంతి సర్వాన్ వాతకఫామయాన్ ॥ లఘీయసోఽపి తద్వచ్చ సూష్ణేన జలేన వా । మస్తుధాన్యామ్లముద్వైర్వా వచాదే స్సలిలేన వా వరణాదే స్తు బాధిర్యం దంతకర్ణశిరోరుజః । స్వరభేదోదరశ్వాసధ్మాంతర్గుల్మవిద్రధీన్ ॥ వాతపిత్తాస్రరోగేషు బృంహణార్థిని చైవ । క్వాథేన వాజిగంధాయా జీవనీయగణస్య వా।క్వాథే నోత్పలు చ్చేవ కారక్త చందనజన్మనా।వాతపిత్తం నిహంం శ్లేష పద్మకాదిగణస్య।చవ్యకుష్ఠ విడంగానాంయవానాన్వానాగరస్య వా।ప్రసారణ్యాశ్చ యేన గుగ్గులుః

కఫవాతజిత్ ॥ త్ర్యూషణాగ్నిఘనవేల్లవరాభి ర్భతుయుక్ సమఘృతం మహిషాక్షం। ఆశు హంతి కఫమారుతమేదోదోషజాన్ బలవతోఽపి వికారాన్ ॥ పటోలనింబత్రిఫలాగుడూచీగాయత్రిరాత్రిద్వయబీజకానామ్ । క్వాథైః పృథక్పథ్యపరస్య హంతి మాసేన ఘోరాన్ కఫపిత్తరోగాన్ । విశేషాచ్ఛ్ఫవీసర్పదుష్టవ్రణాభగందరాన్ । శుక్రార్తవమనోదోషప్రమేహశ్విత్రపాండుతాః ॥ పటోలారిష్టనిర్యూహపిష్టసూల్యారసాంజనః । గళరోగాపచీవ్యంగగ్రంథిస్థౌల్యక్రిమిప్రణుత్ ॥ శిలాజతుసమః పీతః పయసా వాతశోణితమ్ । నివర్తయత్యతిబలం క్షీరమాంసఘృతాశినః ॥ రసేన పయసామూత్రై ర్వాతపిత్తకఫాపహః । బ్రాహ్మీమండూకశంఖానాం పృథక్మేధాదికృద్రసైః ॥ మాగధికాగ్నివిడంగకళింగై ర్బిల్వఘృతైస్సవచాపలషట్కైః । గుగ్గులునా సద్రసేన సమేతైః క్షౌద్రయుతైస్సకలామయనాశః ॥ పిబేత్పలశతం యోఽస్య విధినా నియతో యతిః । నాకాలమృత్యు ర్నవ్యాధి ర్నతస్య జరసో భయమ్॥ కల్పయేదౌషధై స్తైస్తై ర్వ్యాధిషు వ్యాధినాశనైః । శిలాజతువిధానం చ గుగ్గులో స్సర్వమిష్యతే ॥ గుణనిధిగపి కుర్యాత్సోఽతిమాత్రోపయుక్త స్తిమిరవదనశోషక్లీబతా కార్శ్యమేహాన్ । శమలశిథిలభావం దేహరౌక్ష్యం చ తస్మాద్రజనిచరనిషేవీ స్యాన్నరోగీష్వమీషు॥”

తొల్లి దేవతలసురులచే జయింపఁబడి కాంతి ధైర్యము శౌర్యము సంతోషము తేజస్సు మొదలగువానిని పోఁగొట్టుకొని మిక్కుటముగ దుఃఖింపుచుండు వారియందు విష్ణువు దయార్ద్రహృదయుండై శరీరకాంతి బలారోగ్యజయప్రదమును అమృతతుల్యమునైన గుగ్గిలమును సృజించెను. కావున దేవతాగణంబులిపుడును శ్రేష్ఠమైన అగరు చెక్క, అందుగుబంక, పచ్చకర్పూరము మొదలగు శ్రేష్ఠధూపద్రవ్యములను వర్జించి గుగ్గిలపుధూపవాసనచే సంతుష్టులై మనుజులయొక్క కోరికలను పూర్తిచేయుచున్నారు. మఱియు గుగ్గిలము రోగవాహిగా సుఖమును కలుగజేయునదిగ సర్వఋతువులయందును సుఖముగ సేవింపతగినదిగనుండును. పలితనమును దారుణమైన రోగములను పోఁగొట్టును. జాతరాగ్నిదీపనము ధారణాశక్తిగలబుద్ధి, స్మృతి వీనిని కలుగజేయును. కాల్చిన విశేషవాసనగలదిగ స్నిగ్ధముగ జిగటగ శల్యరహితముగ పుష్యరాగము, స్ఫటికము, ఇంద్రనీలము మొదలగు మణులవంటి వర్ణముగలదిగ నుండునది మహిషాక్షి గుగ్గిలమనఁబడును. పద్మరాగము వంటివర్ణముగలదిగగాని బంగారు రేకులవంటి వర్ణముగలదిగ

గాని ఇంద్రనీలమణివంటి వర్ణముకలదిగాని నుండుగుగ్గిలము మిగులశ్రేష్ఠము. దీని నొకపలమునకుపై సేవింపంజనదు. దీనిని :—

“ భగవాన్ పుండరీకాక్షః ”

ఇత్యాది మంత్రములచే నభిమంత్రించి ప్రయోగించవలయును. మహాపంచమూలకషాయములతో గుగ్గిలమును సేవించి హితాహారములను భుజింపుచుండిన వాతరోగములన్నియును హరించును. లఘుపంచమూలకషాయముతోఁగాని సుఖోష్ణముగనుండునుదకముతోఁగాని పెరుగుమీఁది మీఁగడతోఁగాని పులికడుగుతోఁగాని మద్యములతోఁగాని వచాదిగణద్రవ్య కషాయములతోఁగాని వరణాదిద్రవ్యకషాయములతోఁగాని గుగ్గిలమును కలిపిపానముచేసిన చెవిటితనము, పండ్లనొప్పి, చెవినొప్పి, శిరశ్శూల, స్వరభేదము, ఉదరరోగము, శ్వాసము, వృద్ధి, గుల్మము, విద్రధి, వాతపిత్తరోగము, హరించును. పెన్నేరుగడ్డలకషాయముతోఁగాని జీవనీయగణద్రవ్య కషాయముతోఁగాని నల్లకలువ, ద్రాక్షపండు, రక్తచందనము వీనికషాయములతోఁగాని గుగ్గిలమునుపానముచేసిన వాతపిత్తరోగములు హరించును. పద్మకాదిగణద్రవ్య కషాయములతోఁగాని చవ్యము, చెంగల్వకోష్టు, వాయువిడంగములు అనువాని కషాయములతోఁ గాని దురదగొండి, సొంటి వీనికషాయములతోఁగాని పావరకషాయముతోఁ గాని గుగ్గిలమును సేవించిన కఫవాతములు హరించును. త్రికటుకములు, చిత్రమూలములు, తుంగముస్తలు, వాయువిడంగములు, పిల్లిపీచర అనువాని కషాయములలో మహిసాక్షిగుగ్గిలము, ఆవునెయ్యిచేర్చిపానము చేయించిన కఫవాతజరోగములు, మేదోదోషము, హరించును. చేదుపొట్ల, వేము, త్రిఫలములు, తిప్పతీఁగె, చంద్ర, పసుపు, మ్రానిపసుపు, వేగిస అనువానికషాయములతో ప్రత్యేకముగ గుగ్గిలము నొకమాసము సేవించిన దారుణమైన కఫపిత్తరోగములు, వాపు, విసర్పము, దుష్టవ్రణములు, భగందరము, శుక్రదోషము, ఆర్తవదోషము, ప్రమేహము, శ్విత్రకుష్టువు, పాండురోగము హరించును. చేదుపొట్ల, వేము అనువాని కషాయములలో రసాంజనము గుగ్గిలము వీనిని సమముగ కలిపి పానముచేయించిన గళరోగము, అరుచి, వ్యంగము, స్థౌల్యరోగము, గ్రంథులు, క్రిమిరోగము హరించును. శిలాజతువును ఆవుపాలలో కలిపి పానముచేయించి ఆవుపాలు, మాంసరసము, ఆవునెయ్యి వీనితోడ ఆహా భుజింపఁజేసిన దారుణమైన వాతరక్తరోగములు హరించును. మాంసరసము ఆవుపాలతోఁగాని గోమూత్రముతోఁగాని గుగ్గిలమును పానముచేయించిన కఫములు హరించును. పిప్పళ్ళు, చిత్రమూలము, వాయువిడంగము విత్తులు, మారేడుపండు, ఆవునెయ్యి, వస వీనిని దినమునకు 6 పలః గ్రహించి అందులో 6 పలములు గుగ్గిలమునుచేర్చి తేనెలోకలిపి సమస్తరోగములు నివర్తించును. 100 పలముల గుగ్గిలః

పథ్యాహారములను భుజించుచు స్త్రీసంభోగమును వర్జించియుండిన అకాలమరణము, రోగము, ముసలితనము, కలుగకుండును. శిలాజతుకల్పమునకుఁ జెప్పియుండు ప్రకారము గుగ్గిలమును రోగానుగుణముగ నౌషధములతోఁ జేర్చి ఇప్పించవలయును. ఇటుల గుగ్గులకల్పము అష్టాంగసంగ్రహమునందు చెప్పఁబడియున్నది.

## కుటీప్రవేశవాతాతపరసాయనయోగ్యులు.

శ్లో॥ కుటీప్రవేశః క్షణినాం పరిచ్ఛదవతాం హితః ।
అతోఽన్యథా తు యే తేషాం సూర్యమారుతికో విధిః ॥

తా॥ స్వతంత్రులుగ విశేషపరివారము కలవారుగనుండువారికి కుటీప్రవేశమును రసాయన ప్రయోగము హితకరముగనుండును. పరాధీనులును పరివార రహితులు నైనవారికి వాతాతపికమను రసాయనయోగము హితకరముగనుండును.

## వాతాతపరసాయనయోగము.

శ్లో॥ వాతాతపసహా యోగా వక్ష్యంతేఽతో విశేషతః ।
* సుఖోపచారా భ్రంశేఽపి యే న దేహస్య బాధకాః ॥ 145.

తా॥ వాతాతపికమను రసాయనయోగములు నికవిశేషముగ చెప్పఁబడుచున్నవి. ఈయోగములు అనాయాసముగ సేవింపఁదగినవిగనుండును. పథ్యాహారవిహారాదులయందేదైన భ్రంశముకలిగినను శరీరమునకుపద్రవములను కలుగఁజేయకుండును.

శ్లో॥ శీతోదకం పయః క్షౌద్రం ఘృతమేకైకశో ద్విశః ।
త్రిశ స్సమ స్తమథవా ప్రాక్పీతం స్థాపయే ద్వయః ॥ 146.

తా॥ శీతోదకము ఆవుపాలు, తేనె, నెయ్యి వీనిని ప్రత్యేక ప్రత్యేకముగగాని రెండేసిగా చేర్చిగాని మూఁడేసిగ చేర్చిగాని అన్నిటిని చేర్చిగాని భోజనాత్పూర్వము పానముచేసిన యౌవనము స్థిరముగ కలుగును.

## వాతాతపహరీతకీవిధానము.

గుడేన మధునా శుంఠ్యా కృష్ణయా లవణేన వా ।
ద్వే ద్వే ఖాదన్ సదా పథ్యే జీవేద్వర్షశతం సుఖీ ॥ 147.

*॥ వాతాతపవిధానేఽపి విశేషేణ వివర్జయేత్ ।
శుష్కదధిశుక్తాని తైలాభ్యంగనిషేవణమ్ ॥
వాతాతపిక రసాయనయోగములను సేవించువారు ఉలవలు, పెరుగు, వర్జింపవలయును.

తా॥ మనుజుఁడు ప్రతిదినము రెండేసి కరక్కాయలను బెల్లముతోఁగాని తేనెతోఁగాని సొంటితోఁగాని పిప్పళ్లతోఁగాని సైంధవలవణముతోఁగాని భక్షింపుచుండిన 100 సంవత్సరములు సుఖముగ జీవించును.

### హారితకీఘృతము.

శ్లో॥ హారీతకీం సర్పిషి సంప్రతాప్య సమశ్నత స్తత్పిబతో ఘృతం చ।
భవేచ్చిరస్థాయిబలం శరీరే సకృత్కృతం సాధు యథా కృతజ్ఞే॥

తా॥ కరక్కాయబెరడును నేతితో వేయించి భక్షించి యాఘృతమును పానము చేసిన శరీరమునం దెల్లపుడు స్థిరమైన బలము కలుగును.

### ధాత్రీరసాయనము.

శ్లో॥ ధాత్రీరసక్షౌద్రసితాఘృతాని హితాశనానాం లిహతాం
నరాణాం। ప్రణాశమాయాంతి జరావికారా గ్రంథా
విశాలా ఇవ దుర్గృహీతాః॥ 149.

తా॥ ఉసిరికపండురసము, తేనె, పంచదార, ఆవునెయ్యి వీనిని సమముగ చేర్చి సేవించి హితమైనయాహారములను భుజించువారికి ‘‘చక్కఁగ చదవబడక యుండు గొప్పగ్రంథములు శీఘ్రముగ నశించుచందంబున,, ముసలితనము వలన జనించిన వికారములు నశించును.

### ధాత్ర్యాదిచూర్ణము.

శ్లో॥ ధాత్రీక్రిమిఘ్నాసనసారచూర్ణం సతైలసర్పిర్మధులోహరేణు।
నిషేవమాణస్య భవేన్నరస్య తారుణ్యలావణ్య మవిప్రణష్టమ్॥

తా॥ ఉసిరికపండ్లు, వాయువిడంగములు, వేగిసగుజ్జు, వీనిచూర్ణము, నువ్వులనూనె, ఆవునెయ్యి, లోహచూర్ణము అనువాని నొకటిగ చేర్చి సేవింపుచుండు మనుజునికి యౌవనసౌందర్యములు నశించక నుండును.

### లోహాదిచూర్ణము.

శ్లో॥ లోహం రజో వేల్లభవం చ సర్పిః క్షౌద్రద్రుతం స్థాపితమబ్ద
మాత్రమ్। సాముద్గకే బీజకసారక్లప్తే లిహన్ బలీ జీవతి
కృష్ణకేశః॥ 151.

తా॥ లోహచూర్ణము వాయువిడంగముల చూర్ణము ఆవునెయ్యి, తేనె వీనిని సమముగ నొకటిగ చేర్చి కలియఁబెట్టి వేగిసగుజ్జుతోఁజేయబడిన సంపుటములో 1

సంవత్సరము వఱకునుంచి పిదప దానిని సేవించిన మనుజుఁడు మిక్కిలి బలము వల్లని తలవెంట్రుకలు వీనితోడ చిరకాలము జీవించును.

విడంగాదిచూర్ణము.

శ్లో॥ విడంగభల్లాతకనాగరాణి యేఽశ్నంతి సర్పిర్మధుసంయుతాని ।
జరానదీం రోగతరంగణీం తే లావణ్యయుక్తాః పురుషా స్తరంతి॥

తా॥ వాయువిడంగములు, జీడిగింజలు, సొంటి అనువానిని ఆవునెయ్యి, తేనె వీనితోడ ప్రతిదినము భుజించుచుండు పురుషులు రోగమనెడు అలలతోఁగూడియుండు ముసలితనమనెడు నదిని దాటి సౌందర్యముతోడ చిరకాలము జీవింతురు.

త్రిఫలవాతాతపవిధానము.

శ్లో॥ ఖదిరాసనయూషభావితాయా స్త్రిఫలాయా ఘృతమాక్షికప్లుతాయాః। నియమేన నరా నిషేవితారో యది జీవంత్యరుజః కిమత్ర చిత్రం॥ 153.

తా॥ త్రిఫలములను, చండ్ర వేగిస అనువానికషాయములలో భావనచేసి దానిని ఆవునెయ్యి, తేనె వీనితోడ ప్రతిదినము తప్పక భుజించువారు రోగరహితులై నిశ్చయముగ చిరకాలము జీవింతురు.

శ్లో॥ బీజకస్య రసమంగులిహార్యం శర్కరామధుఘృతం త్రిఫలాం చ।
శీలయత్సు పురుషేషు జరత్తా స్వాగతాపి వినివర్తత ఏవ॥ 154.

తా॥ చిక్కఁగనుండు వేగిసరసము, పంచదార, తేనె, నెయ్యి, త్రిఫలములు వీనిని సమముగసేవించిన పురుషులకు ముసలితనము వచ్చినను అదిచక్కఁగ నివర్తించును.

పునర్నవారసాయనము.

శ్లో॥ పునర్నవస్యార్ధపలం నవస్య పిష్టం పిబేద్యః పయసార్ధమాసమ్ । మాసద్వయం తత్త్రిగుణం సమాం వా జీర్ణోఽపి భూయ స్సపునర్నవ స్స్యాత్ ॥ 155.

తా॥ క్రొత్తగనుండు గలిజేరును ½ పలముగ్రహించి ఆవుపాలలో నూరి కలిపి 15 దినములు లేక 2 మాసములు లేక 6 మాసములు లేక 1 సంవత్సరము సేవించి పథ్యాహారములను భుజింపుచుండిన ముసలితనముగల మనుజుఁడుసహితము యౌవనముగలవాఁడగును.

## మూర్వాదిరసాయనము.

శ్లో॥ మూర్వాబృహత్యంశుమతీబలానా ముశీరపాఠాసనసారిబా
ణామ్ । కాలానుసార్యాగురుచందనానాం వదంతి పౌనర్నవ
మేవ కల్పమ్॥ 156.

తా॥ చాగ, వ్రాకుడు శేక, ములక ముయ్యాకుపొన్న, ము_త్తవపులగము, వట్టి వేరు, చిఱుబొద్ది, వేగిస, నల్లసుగంధిపాల యిరుగుడు, అగరు, చందనము అనువానిని పైగలిపేరుకు చెప్పియుండునటుల నూరి ఆవుపాలలో కలిపి సేవించిన రసాయనఫలము కలుగునని మహర్షులు వచింపుచున్నారు.

## శతావరీఘృతరసాయనము.

శ్లో॥ శతావరీకల్కకషాయసిద్ధం యే సర్పి రశ్నంతి సితాద్వితీయం।
తాన్ జీవితాధ్వానమభి ప్రపన్నా న్నవిప్రలుంపంతి వికా
రచౌరాః ॥ 157.

తా॥ పిల్లిపీచర కషాయకల్కములతోఁబక్వము చేయఁబడినఘృతమును పంచదారసహితముగ పానము చేయుమనుజులు ఆయుస్సు అనుమార్గమునందు సంచరించునపుడు వారిని రోగమనెడుచోరులు పీడింపజాలరు. అనఁగా నీరసాయనమును సేవింపుచుండుమనుజులకు జీవితకాలమువఱకు రోగములు కలుగవని భావము.

## అశ్వగంధారసాయనము.

శ్లో॥ పీతాశ్వగంధాపయసార్ధమాసం ఘృతేన తైలేన సుఖాంబునా వా।
కృశస్య పుష్టిం వపుషో విధత్తే బాలస్య సస్యస్య యథా సువృష్టిః॥

తా॥ పెన్నేరుగడ్డచూర్ణమును ఆవుపాలతోఁగాని ఆవునేతితోఁగాని నువ్వులనూనెతోఁగాని ఉష్ణోదకముతోఁగాని 15 దినములు పానముచేసి పథ్యముతోనుండిన "మంచివర్షముచే లేఁతసస్యములకు పుష్టికలుగుచందంబున" కృశించియుండువారికి శరీరపుష్టికలుగును.

## కృష్ణతిలరసాయనయోగము.

శ్లో॥ దినేదినే కృష్ణతిలప్రకుంచం సమశ్నతాం శీతజలానుపానమ్ ।
పోషః శరీరస్య భవత్యనల్పో దృఢీభవంత్యామరణాచ్చ దంతాః॥

తా॥ ప్రతిదినము నల్లనువ్వులను 1 పలముభక్షించి శీతోదకమును అనుపానముగ పానము చేయువారికి విశేషశరీరపుష్టికలుగుటయేగాక మరణమువఱకు దంతములు చలింపక దృఢములైయుండును.

## శ్వదంష్ట్రాదిరసాయనయోగము.

శ్లో॥ చూర్ణం శ్వదంష్ట్రామలకామృతానాం లిహన్ససర్పిర్మధుభాగ
మిశ్రమ్। వృషః స్థిరశ్శాంతవికారదుఃఖః సమాశ్శతం జీవతి
కృష్ణకేశః॥ 160.

తా॥ పల్లేరు, ఉసిరికవరుగు, తిప్పతీఁగె వీనిచూర్ణమును ఆవునెయ్యి, తేనె వీనితోడ ప్రతిదినము సేవించువారు ధాతుపుష్టి బలము నల్లనితలవెంట్రుకలు వీనితోఁ గూడి రోగరహితులై 100 సంవత్సరములు జీవింతురు.

## హారీతక్యామలకరసాయనయోగము.

శ్లో॥ సార్ధంతిలై రామలకాని కృష్ణై రక్షాణి సంక్షుద్య హారీత
కీర్వా। యే ఉద్వర్తయూరా ఇవ తే మనుష్యా రమ్యం పరీ
ణామ మవాప్నువంతి॥ 161.

తా॥ నల్లనువ్వులతోడ ఉసిరికవరుగును గాని తాడికాయ బెరడును గాని కరక్కాయ గాని చూర్ణముచేసి ప్రతిదినము భక్షించుచుండువారు నెమలివలె సుందరముగనుండు యౌవనమును బొందుదురు.

## శిలాజత్వాదిరసాయనయోగము.

శ్లో॥ శిలాజతుక్షౌద్రవిడంగసర్పి ర్లోహాభయాపారదతాప్యభక్షః।
ఆపూర్యతే దుర్బలదేహధాతు స్త్రిపంచరాత్రేణ యథా
శశాంకః॥ 162.

తా॥ శిలాజతువు, తేనె, వాయువిడంగములు, ఆవునెయ్యి, లోహచూర్ణము, కరక్కాయ, పాదరసము, ధాతుమాక్షికము వీనిని సమముగచేర్చి భుజించిన 5 దినములలోపల చంద్రుఁడు వృద్ధిఁబొందుచందంబున కృశించినవారికి శరీరబలధాతుపుష్టులు వృద్ధిఁబొందును.

## భృంగరసాయనయోగము.

శ్లో॥ యే మాసమేకం స్వరసం పిబంతి దినేదినే భృంగరజస్సముత్థమ్।
క్షీరాశిన స్తే బలవీర్యయుక్తా స్సమాశ్శతం జీవిత మాప్నువంతి॥

తా॥ గుంటగలగరాకు రసమును 1 మాసమువఱకు ప్రతిదినము పానముచేసి ఆవుపాలతోడ అన్నమును భుజించుచుండిన మనుజులు బలవీర్యయుక్తులై 100 సంవత్సరములు జీవింతురు.

### వచారసాయనవిధి.

శ్లో॥ మాసంవచామప్యుపసేవమానాః క్షీరేణ తైలేన ఘృతేన వాఽపి। భవంతి రక్షోభి రధృష్యరూపా మేధావినో నిర్మల మృష్టవాక్యాః॥ 164.

తా॥ వసను ఆవుపాలతోఁగాని ఆవునేతితోఁగాని నువ్వులనూనెతోఁగాని 1 మాసము భుజించిన మనుజులు రాక్షసభాధరహితులై ధారణశక్తిగలబుద్ధి, మేధ, స్పష్టముగ మధురముగనుండువాక్కు, వీనితోఁడ సుఖముగజీవింతురు.

### మండూకపర్ణీరసాయనవిధి.

శ్లో॥ మండూకపర్ణీమపి భక్షయంతో భృష్టాం ఘృతే మాసమనన్నభక్ష్యాః। జీవంతి కాలం విపులం ప్రగల్భా స్తారుణ్యలావణ్యగుణోదయస్థాః॥ 165.

తా॥ మండూకబ్రహ్మిని నేతిలోవేయించి 1 మాసమువఱకు భుజించుచు అన్నమును భక్షించకయుండిన మనుజులు యౌవనము సౌందర్యము సుగుణములు వీనితోఁడ చిరకాలము జీవించియుందురు.

### లాంగల్యాదిరసాయనగుటికలు.

శ్లో॥ లాంగలీత్రిఫలాలోహపలపంచాశతాకృతమ్ । మార్కవస్వరసే పష్ట్వా గుటికానాం శతత్రయమ్ ॥ 166 ॥ ఛాయావిశుష్కం గుటికార్ధమద్యాత్పూర్వం సమస్తామపి తాం క్రమేణ। పిబేద్విరిక్తః క్రమశశ్చ మండం పేయాం విలేపీం రసకౌదనంచ ॥ 167 ॥ సర్పిస్నిగ్ధం మాసమేకం యతాత్మా మాసాదూర్ధ్వం సర్వథాస్యై రవృత్తిః । వర్జ్యంయత్నాత్సర్వకాలం త్వజీర్ణం వస్త్రేణైవం యోగమేవోపయుంజ్యాత్ ॥ 168 ॥ భవతి వికతరోగో యోఽప్యసాధ్యామయార్తః ప్రబలపురుషకార శ్శోభతే యోఽపివృద్ధః। ఉపచితపృథుగాత్ర శ్శ్రోత్రనేత్రాదియుక్త స్తరుణ ఇవ సమానాం పంచజీవేచ్ఛతాని ॥ 169.

తా॥ చన్నచర్లగడ్డ, త్రిఫలములు, ఇనుము వీనిని దినుసుకు 10 పలముల చొప్పున 50 పలములను గుంటగలగరాకుస్వరసముతోనూరి 380 గుటికలుచేసి నీడ

నెండించి తొలుత నాగుటిక 1 లోనగము భుజింపవలయును. ఇటుల 1 మాసమువఱకు భుజింపుచు విరేచనంబైన పిదప క్రమముగ మండము, పేయ, విలేపి అనుగంజులను మాంసరసముతోడ నన్నమును విశేషముగ నేతితో భుజింపవలయును. పిదప పథ్యములేకనే యథేష్టముగ సర్వాన్నములను భుజింపనగును. అజీర్ణకర అన్నమును మాత్రము యత్నముతో వర్జింపవలయును. ఈ ప్రకారము అగుటికల నన్నిటిని 1 సంవత్సరములోపల భుజింపవలయును. ఇటులచేసిన మనుజుఁడు అసాధ్యరోగపీడితుఁడుగనుండినను మిక్కిలి వృద్ధుఁడుగ నుండినను శరీరపుష్టి బలము చక్షురాదీంద్రియపటుత్వము వీనితోడంగూడి యౌవనముగలవానివలె 500 సంవత్సరములు జీవించును.

## నారసింహఘృతము.

శ్లో॥ గాయత్రీత్రిశిఖశింశుపాసనశివావేల్లాతకీకారుష్కరాన్ । పిష్ట్వాష్టాదశసంగుణేఽంభసి ధృతాన్ ఖండైః స్నుహీయోమయైః। పాత్రే లోహమయే త్ర్యహం రవికరై రాలోడయన్పాచయే దగ్నౌ చానుమృదౌ సలోహశకలం పాదస్థితం తత్పచేత్ ॥ 170 ॥ పూతస్యాంశః క్షీరతోఽంశ స్తథాంశో భార్గ్గిన్నిర్యాసాద్ద్వావరాయా స్త్రయోఽంశాః । అంశాశ్చత్వారశ్చేహ హయ్యంగవీనా దేకీకృత్తై ర్ఘృతతాన్సాధయే త్కృష్ణలోహైః ॥ 171 ॥ విమలఖండసితామధుభిః పృథగ్ఘృతమయుక్తమిదం యదివా ఘృతమ్ । స్వరుచిభోజనపానవిచేష్టితో భవతి నా పలశః పరిశీలయన్ ॥ 172 ॥ శ్రీమాన్నిర్ధూతపాప్మా వనమహిషబలో వాజివేగః స్థిరాంగః కేశైర్భృంగాంగనీలై ర్మధుసురభిముఖో నైకయోషిన్నిషేవీ। వాఙ్మేధాధీసమృద్ధస్సుపటుహుతవహో మాసమాత్రోపయోగా ద్ధత్తేఽసౌ నారసింహం వపురనలశిఖాతప్తచామీకరాభం ॥ 173 ॥ అత్రారం నారసింహస్య వ్యాధయో న స్పృశంత్యపి। చక్రోజ్వలభుజం భీతా నారసింహ మివాసురాః ॥ 174.

తా॥ చంద్ర, చిత్రమూలము, యిరుగుడు, వేగిస, కరక్కాయ, వాయువిడంగములు, తానికాయ, జీడిగింజలు అనువానివి సమముగ గ్రహించి యినుపకుండలో వైచి 8 దింతలుదకము బోసి అందులో యినుపతునకలను చేర్చి 3 దినములు యెండలో నుంచి గరిటచే కలియబెట్టుచుండవలయును. పిదప దానిని పొయిమీఁద బెట్టి మృద్వగ్నిచే నాలవభాగము మిగులునటుల కషాయము కాచి వడియగట్టి యాకషాయము 1 భాగము ఆవుపాలు 1 భాగము గుంటగలగరాకురసము 2 భాగములు త్రిఫలకషాయము 8 భాగములు ఆవునెయ్యి 4 భాగములు ఇటుల వీనినన్నిటి నొకటిగ చేర్చి ఇనుపపాత్రలోఁ బోసి పైయినుపతునకలతోడ మరల ఘృతపాకవిధిగ పక్వము చేయవలయును. దీనిలో ఖండశర్కరను లేక తేనెను చేర్చిగాని చేర్చకగాని పానము చేయవలయును. ఇది నారసింహఘృతమనఁబడును. దీనిని ప్రతిదినము 1 పలప్రమాణము చొప్పున 1 మాసమువఱకు పానము చేసి యథేచ్ఛాహారవిహారముల సేయుచుండిన మనుజుఁడు మంచిబుద్ధిగలవాఁడుగ ఆడవిదున్నపోతువంటి బలము, గుఱ్ఱమువంటి వేగము, దృఢాంగత్వము, నల్లనివెంట్రుకలు, నోటియందు తేనెతో తుల్యమగువాసన, అనేక స్త్రీసంభోగశక్తి, వాక్కు, ధారణాశక్తి, మంచిబుద్ధి, జాఠరాగ్నిదీప్తి, కరిగించిన అపరంజివంటి శరీరవర్ణము, వీనిని జెందును. మఱియు చక్రధరుండగు నృసింహమూర్తి సమీపంబున నసురులు భయముచే రాకుండునటుల పైఘృతమును సేవించువారి సమీపంబున రోగములు రాకుండును.

## భృంగప్రవాళరసాయనము.

శ్లో॥ భృంగప్రవాళానమునైవ భృష్టాన్ ఘృతేన యః ఖాదతి
యంత్రితాత్మా । విశుద్ధకోష్ఠోఽసనసారసిద్ధదుగ్ధానుపస్త
త్కృతభోజనార్థః॥ 175॥ మాసోపయోగాత్సనుఖీ జీవత్యబ్ద
శతద్వయమ్ గృహ్ణాతి సకృదప్యుక్తమవిలుప్తస్మృతీంద్రియః॥

తా॥ మనుజుఁడు స్నేహ వమన విరేచనకర్మల చేయించికొని పరిశుద్ధమైన కోష్ఠముగలవాఁడై గుంటగలగరచిగుళ్లను పైనారసింహఘృతములో వేయించి భక్షించి వేగిసగుజ్జుతో కాచబడిన యావుపాలను అనుపానముగ పుచ్చుకొని పైపాలతోడనే సంబాదియ్యపు అన్నమును భుజింపవలయును. ఇటుల నొకమాసము సేవించిన సుఖముతోడ 200 సంవత్సరములు మనుజుఁడు జీవించును. చక్షురాదీంద్రియములు స్మృతి వీనికి హాని కలుగకుండును మఱియు వానికి ఒకపర్యాయము చెప్పినమాత్రము చేతనే గ్రహించునట్టి ధారణాశక్తి కలుగును.

## భృంగతైలకల్పము.

శ్లో॥ అనేనైవ చ కల్పేన యస్తైలముపయోజయేత్ ।
తానేవాప్నోతి సగుణాన్ కృష్ణకేశశ్చ జాయతే॥ 177.

తా॥ పైజెప్పిన సారసింహాభృతవిధిప్రకారము తైలమును సిద్ధముచేసి సేవించిన మనుజునికి పైచెప్పిన గుణములన్నియు కలుగుటయేగాక వెంట్రుకలు సహితము నల్లనగును.

## యుగానురూపరసాయనము.

శ్లో॥ ఉక్తాని శక్యాని ఫలాన్వితాని యుగానురూపాణి రసాయనాని ।
మహానుశంసాన్యపి చాపరాణి ప్రాప్త్యాదికష్టాని నకీర్తితాని ॥

తా॥ కలియుగమున కనుగుణమును మిక్కిలి సుఖాయురారోగ్యాది సుగుణంబులను కలుగజేయునవియు సేవించుటకు సులభంబుగ నుండునదియునగు రసాయన యోగములు చెప్పఁబడినవి. మిగులశ్రేష్ఠంబుగ విశేషగుణములతోఁగూడినవిగ నుండు ఇతరరసాయన యోగములుండినను అవి యీయుగంబున ననుష్టించుట కశక్యంబుగను వానిలోఁ జెప్పియుండు ఔషధంబులు లభించుట దుర్లభంబుగను నతికష్టావహంబులుగనుండుటవలన వానిని తంత్రకారుఁడిచట వచింపఁడయ్యె.

## రసాయనవిధిభ్రంశచికిత్స.

శ్లో॥ రసాయనవిధిభ్రంశాజ్జాయేరన్వ్యాధయో యది ।
యథా స్వమౌషధం తేషాం కార్యం ముక్త్వా రసాయనమ్ ॥

తా॥ రసాయనయోగమును సేవించునపుడు అపథ్యాదులచే రోగములు జనించినచో రసాయనసేవనను వదలి ఆయారోగములకు చెప్పియుండు ఔషధములను సేవింపవలయును.

## నిత్యరసాయనలక్షణము.

శ్లో॥ సత్యవాదిన మక్రోధమధ్యాత్మప్రవణేంద్రియమ్ ।
శాంతం సద్వృత్తనిరతం విద్యాన్నిత్యరసాయనమ్ ॥ 180.

తా॥ సత్యమును సంభాషించువాఁడును, కోపరహితుఁడును, యోగాభ్యాసము చేయువాఁడును, శాంతి, సదాచారము వీనితోఁగూడిన వాఁడునునగు మనుజుఁడు ప్రతిదినము రసాయన సేవనవలన కలుగు ఫలమును పొందును.

## రసాయనసేవనగుణము.

శ్లో॥ గుణై రేభి స్సముదిత స్సేవ తేయో రసాయనమ్ ।
స నివృత్తాత్మా దీర్ఘాయుః పరత్రేహ చ మోదతే॥ 181.

తా॥ మనుజుఁడు పైచెప్పిన సత్యాదిసుగుణ సమన్వితుండై పైరసాయనములను సేవించిన దీర్ఘాయువుతోఁగూడి యిహలోకమున మిక్కిలి సుఖముల ననుభవించి లోకాంతరంబున పరమానందమును పొందును.

## పరిపూర్ణరసాయనఫలము.

శ్లో॥ శాస్త్రానుసారిణీ చర్యా చిత్తజ్ఞాః పార్శ్వవర్తినః ।
బుద్ధిరస్ఖలితార్థేషు పరిపూర్ణం రసాయనమ్॥ 182.

తా॥ ధర్మశాస్త్రములలో విధించినప్రకారము ఆచారాభిప్రాయములను తెలిసిన పరిచారకుల విషయములయందు భ్రమించకనుండుబుద్ధి యెవరికి కలిగియుండునో అట్టి వారికి రసాయనఫలము పరిపూర్ణముగ కలుగును.

ఏకోనచత్వారింశాధ్యాయము — ముగిసెను.

---

శ్రీ ర స్తు.

# చత్వారింశాధ్యాయము.

---

రసాయనాధ్యాయ నిరూపణానంతరము రసాయనము వలె బలవీర్యాదులు కలుగుటకుపాయమును తెలియపఱచు నట్టి వాజీకరణాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

## వాజీకరణాధ్యాయ ప్రారంభము.

సూ॥ అథాతో వాజీకరణాధ్యాయం వ్యాఖ్యాస్యామః ।
ఇతి హ స్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ రసాయనాధ్యాయ నిరూపణానంతరము వాజీకరణరోగములను తెలియ పఱచునట్టి వాజీకరణమును నీయధ్యాయమును వివరించెదము.

## వాజీకరణౌషధగుణము.

శ్లో॥ వాజీకరణమన్విచ్ఛే త్సతతం విషయీ పుమాన్ ।
తుష్టిః పుష్టిరపత్యం చ గుణవ త్తత్ర సంశ్రితమ్ ॥ 1.
అపత్యసంతానకరం యత్సద్యః సంప్రహర్షణమ్ । 1½.

తా॥ స్త్రీసంభోగమునందాసక్తిగల పురుషుఁడు వాజీకరణౌషధముల నెల్లప్పుడు సేవించుచుండవలయును. దానిచేత సంతోషము శరీరపుష్టి మంచిగుణముగల పుత్రసంతానము గొప్పసంతోషము యివి తక్షణమున కలుగును.

## వాజీకరణలక్షణము.

శ్లో॥ వాజీవాతిబలో యేన యాత్యప్రతిహతోఽంగనాః॥ 2.
భవత్యతిప్రియః స్త్రీణాం యేన యే నోపచీయతే ।
తద్వాజీకరణం తద్ధి దేహస్యోర్జస్కరం పరమ్ ॥ 3.

తా॥ ఏయౌషధసేవనచే పురుషుఁడు గుఱ్ఱమువలె నధికబలముగలవాఁడై స్త్రీసంభోగమునందు మిక్కిలి సామర్థ్యముగలవాఁడుగ స్త్రీలకు మిక్కిలి ప్రియుఁడుగ నగునో, మఱియు నేయౌషధముచే శరీరము విశేషముగ వృద్ధిఁబొందునో, యదియు వాజీకరణమనఁబడును. ఇది విశేషబలమును కలుగఁజేయును.

## బ్రహ్మచర్యప్రాశస్త్యము.

శ్లో॥ ధర్మ్యం యశస్య మాయుష్యం లోకద్వయరసాయనమ్ ।
అనుమోదామహే బ్రహ్మచర్య మేకాంతనిర్మలమ్ ॥ 4.

తా॥ ధర్మము, యశస్సు, ఆయుస్సు వీనిని కలుగఁజేయునదియు, ఇహలోక పరలోకములకు రసాయనమువలె మిక్కిలి యుపకారియునగు బ్రహ్మచర్యము నెల్లప్పుడు నిర్మలముగ నుండును. కావున నది మిక్కిలి శ్రేష్ఠమైనది.

## వాజీకరణప్రయోజనము.

శ్లో॥ అల్పసత్త్వస్య తు క్లేశై ర్బాధ్యమానస్య రాగిణః ।
శరీరక్షయరక్షార్థం వాజీకరణముచ్యతే ॥ 5.

తా॥ స్వల్పశక్తిగలవాఁడును విషయానుభవమువలన జనించిన దుఃఖములచే పీడింపఁబడియుండువాఁడును స్త్రీసంభోగేచ్ఛగలవాఁడును నగుపురుషునికి శరీరరక్షణముకొఱకై తంత్రకారునిచే నీవాజీకరణము చెప్పఁబడుచున్నది. లోకమునందు నైశ్శ్రేయసికము, అభ్యుదయికము అని రెండుమార్గములుగలవు. వానిలో నైశ్శ్రేయసిక మార్గము ననుసరించి బ్రహ్మచర్యోపదేశము చేయఁబడును. అభ్యుదయిక మార్గము ననుసరించి స్త్రీసంభోగము మొదలగు విషయానుభవములకు సాధనమైన వాజీకరణాద్యుపదేశమిచట చెప్పఁబడుచున్నది. ఇతరతంత్రకారులును నీవాజీకరణమును చెప్పియున్నారు.

శ్లో॥ కల్పస్యోదగ్రవయసో వాజీకరణసేవినః ।
సర్వేష్వృతుష్వహరహర్వ్యవాయో న నివార్యతే ॥ 6.

తా॥ సమర్థుఁడును యౌవనవయస్సుగలవాఁడును వాజీకరణౌషధములను సేవించువాఁడును నగుపురుషునికి అన్నిఋతువులయందును ప్రతిదినమునందును స్త్రీసంభోగము చేయందగును.

## వాజీకరణసేవనక్రమము.

శ్లో॥ అథ స్నిగ్ధవిశుద్ధానాం నిరూహాన్ సానువాసనాన్ ।
ఘృతతైలరసక్షీరశర్కరాక్షౌద్రసంయుతాన్ ॥ 7.
యోగవిద్యోజయే త్పూర్వం క్షీరమాంసరసాశినామ్ ।
తతో వాజీకరాన్ యోగాన్ శుక్రాపత్యవివర్ధనాన్ ॥ 8.

తా॥ స్నేహకర్మను చేయించుకొని వమనవిరేచనంబులచే శుద్ధమైన శరీరము గలవాఁడును ఆవుపాలతోడను మాంసరసముతోడను అన్నమును భుజించువాఁడునునగు పురుషునికి సుఖ్వాలనూనె, ఆవునెయ్యి, ఆవుపాలు, మాంసరసము, పంచదార, తేనె అనువానితోఁగూడియుండు నిరూహానువాసన వస్తికర్మలను తొలుత జేయించి వాజీకరణ యోగముల నెఱింగినవైద్యుఁడు శుక్రవృద్ధిని పుత్రవృద్ధిని కలుగఁజేయునట్టి వాజీకరణ యోగములను ప్రయోగించవలయును.

## సంతానరహితపురుషనింద.

శ్లో॥ అచ్ఛాయః పూతికుసుమః ఫలేన రహితో ద్రుమః ।
యథైకశ్చైకశాఖశ్చ నిరపత్య స్తథా నరః ॥ 9.

తా॥ ఛాయావిహీనంబును దుర్గంధయుక్త పుష్పములతోఁగూడినదియు, ఫల రహితమైనదియు, ఒకటే కొమ్మగలదియు, ఒకటిగనుండునదియునగు వృక్షము మనుజులచే నెటులనిందింపఁబడునో అటులనే సంతానములేకుండు మనుజుఁడు నిందింపఁబడును.

## సంతానప్రశంస.

శ్లో॥ స్ఖలద్గమన మవ్యక్తవచనం ధూళిధూసరమ్ ।
అపిలాలావిలముఖం హృదయాహ్లాదకారకమ్ ॥ 10.
అపత్యం తుల్యతాకేన దర్శనస్పర్శనాదిషు ।
కింపునర్యద్యశోధర్మమాన శ్రీకులవర్ధనమ్ ॥ 11.

తా॥ తడబడుచుండునడక స్పష్టముగాని మాఁటలు దుమ్ముచే పూయఁబడిన శరీరము జొల్లుకారుచుండునోరు యీలాటి చిన్నములు గల శిశువు మనుజులనుజూచుట వలనను తాకుటవలనను, హృదయమునకు మిక్కిలి సంతోషముకలుగును. దీనికి సమానమైన సుఖ మీలోకమునందెద్దియు లేదు. కావున యశస్సు, ధర్మము, గౌరవము, సంపద, కులము వీనిని వృద్ధిజేయునట్టి సుగుణసంతానము మనుజుని మనస్సుకు మిక్కిలి సంతోషమును కలుగజేయునని వేరుగ చెప్పనేల? అట్టి సంతానమునకు వాజీకరణము ముఖ్యసాధనముగ నుండును.

## శుద్ధశరీరమున వాజీకరణౌషధప్రయోగము.

శ్లో॥ శుద్ధకాయే యథాశక్తి వృష్యయోగాన్ ప్రయోజయేత్ । $11\frac{1}{2}$.

తా॥ జాఠరాగ్ని బలానుగుణముగ శుద్ధశరీరముగల పురుషునికి నిఁక చెప్పఁబోయెడు వాజీకరణయోగములను ప్రయోగించవలయును.

## వృష్యలేహము.

శ్లో॥ శరేక్షుకుశకాశానాం విదార్యా వీరణస్య చ॥ 12॥ మూలాని
కంటకార్యాశ్చ జీవకర్షభకౌ బలామ్ । మేదే ద్వే ద్వే చ
కాకోల్యౌ శూర్పపర్ణ్యౌ శతావరీమ్ ॥ 13 ॥ అశ్వగంధా
మతిబలామాత్మగుప్తాం పునర్నవామ్ । వీరాం పయస్యాం
జీవంతీ మృద్ధిం రాస్నాం త్రికంటకమ్॥ 14॥ మధుకం శాలి
పర్ణీంచ భాగాం స్త్రిపలికాన్ పృథక్। మాషాణా మాఢకం
చైతద్ద్విద్రోణే సాధయే దపామ్ ॥ 15 ॥ రసేనాఢకశేషేణ
పచేత్తేన ఘృతాఢకమ్ । దత్వా విదారీధాత్రీక్షురసానా
మాఢకాఢకమ్ ॥ 16 ॥ ఘృతాచ్చతుర్గుణం క్షీరం పేష్యా
ణీమాని చావపేత్ । వీరాం స్వగుప్తాం కాకోల్యౌ యష్టీం
ఫల్గూని పిప్పలీమ్॥ 17॥ ద్రాక్షాం విదారీం ఖర్జూరం మధు
కాని శతావరీమ్। తత్సిద్ధపూతం చూర్ణస్య పృథక్ప్రస్థేన
యోజయేత్ ॥ 18 ॥ శర్కరాయా స్తుగాయాశ్చ పిప్పల్యాః
కుడవేన చ। మరిచస్య ప్రకుంచేన పృథగర్ధపలోన్మితైః॥19॥
త్వగేలాకేసరైః శ్లక్ష్ణైః క్షౌద్రాద్ద్వికుడవేన చ। పలమాత్రం
తతః ఖాదేత్ప్రత్యహం రసదుగ్ధభుక్ ॥ 20 ॥ తేనారోహతి
వాజీవ కులింగ ఇవ హృష్యతి । 20½.

తా॥ రెల్లు, చెఱుకు, కుశగడ్డి, కుందురెల్లు, నేలగుమ్మడు, వీరతృణము, (అఱుంగాఅవురుగడ్డి) వ్రాకుడు వీనివేళ్ళు; జీవకము, ఋషభకము, ముత్తవపులగము, మేద, మహామేద, కాకోళి, క్షీరకాకోళి, కారుమినుములు, పిల్లిపెసర, పిల్లిపీచర, పెన్నేరుగడ్డ, బలుసు, రేగటిదూలగోవిల, గలిజేరు, పెద్దచల్లపిల్లిగడ్డలు, పిన్నమనుబాల, పచ్చమనుబాల, ఋద్ధి, దుంపరాస్నము, పల్లేరు, యష్టిమధుకము, ముయ్యాకుపొన్న వీనిని దినుసుకు 3 పలముల చొప్పున గ్రహించి 2 ద్రోణములుదకములోవైచి అందులో 2 ఆఢకములు మినుములనుచేర్చి 1 ఆఢకము మిగులునటుల చక్కగకషాయముకాచి వడియగట్టి దానిలో ఆవునెయ్యి 1 ఆఢకము, నేలగుమ్మడు, ఉసిరిక, చెఱుకు వీనిరసములు దినుసుకు 1 ఆఢకము, ఆవుపాలు 4 ఆఢకములు యిటులవీనిని చేర్చి పెద్దపిల్లిపీచర, రేగటిదూలగోవిల, కాకోళి, క్షీరకాకోళి, యష్టిమధుకము, బ్రహ్మమేడి,

పిప్పళ్ళు, ద్రాక్ష, నేలగుమ్ముడు, ఖర్జూరము, యష్టిమధుకము, పిల్లిపీచర వీనిని సమముగ గ్రహించి కల్కముచేసి కలిపి ఘృతపాకవిధిగ పక్వముచేసి వడియగట్టి అందులో పంచదార, తవక్షీరి వీనిచూర్ణము 1 ప్రస్థము, పిప్పళ్ళు 4 పలములు, మిరియాలు 1 పలము, లవంగపుచెక్క, ఏలకులు, నాగకేసరములు అనువానిచూర్ణము $\frac{1}{2}$ పలము, తేనె 2 కుడవములు చేర్చి చక్కఁగ కలియఁబెట్టి దానిని ప్రతిదినము 1 పలము పానముచేసి మాంసరసము ఆవుపాలు వీనితోడ అన్నమును భుజింపవలయును. ఇటుల జేసినపుణ్ణిముపంటి సంభోగశక్తి చటకపక్షివంటి ఆనందముకలుగును.

## విదార్యాదిచూర్ణము.

శ్లో॥ విదారీపిప్పలీశాలి ప్రియాళేక్షురకాద్రజః ॥ 21.

పృథక్ స్వగుప్తామూలాచ్చ కుడవాంశం తథా మధు ।

తులార్ధం శర్కరాచూర్ణాత్ప్రస్థార్ధం నవసర్పిషః ॥ 22.

సోఽక్షమాత్రమతః ఖాదేద్యస్య రామాశతం గృహే । 22½.

తా॥ నేలగుమ్ముడుగడ్డ, పిప్పళ్లు, శాలి, మొరలి, గొలిమిడి, తీటకసిందవేళ్లు వీనిచూర్ణము దినుసుకు 1 కుడవము, తేనె 1 కుడవము, పంచదార 50 పలములు, క్రొత్తనెయ్యి 16 పలములు వీనినన్నిఁటినొకటిగ చేర్చిచక్కఁగ కలియఁబెట్టి దానిని ప్రతిదినము కర్షప్రమాణము భక్షించిన మనుజులకు 100 స్త్రీలనేకకాలమున సంభోగించునట్టి శక్తికలుగును.

## ఆత్మగుప్తాదియోగము.

శ్లో॥ సాత్మగుప్తాఫలాన్ క్షీరే గోధూమాన్ సాధితాన్ హిమాన్ ॥ 23.

మాషాన్వా సఘృతక్షౌద్రాన్ ఖాదన్ గృష్టిపయోనుపః ।

జాగర్తి రాత్రిం సకలామస్విన్నః స్వేదయేత్త్రియః॥ 24.

తా॥ తీటకసిందవిత్తులు, గోధుమలు వీనిని ఆవుపాలలోచేర్చివండి చల్లార్చి దానిని గాని ఆవుపాలలో మినుములనువండి దానిని ఆవునెయ్యి, తేనె వీనితోఁగాని భక్షించి తొలిచూరుదూడవేసిన యావుపాలను పానముచేసిన అనేకస్త్రీలను సంభోగించునట్టి శక్తిమనుజాలకు కలుగును.

## భావితతిలయోగము.

శ్లో॥ బస్తాండసిద్ధే పయసి భావితానసకృత్తిలాన్ ।

యః ఖాదేత్ససితాన్ గచ్ఛేత్స స్త్రీశతమపూర్వవత్ ॥ 25.

తా॥ గాడిదెగవపరిపెట్టును చేర్చి కాచఁబడిన యావుపాలలో నల్లనువ్వులను

పలుమారు భావనచేసి దానిని పంచదారతోడ భక్షించిన 100 స్త్రీలను సంభోగించునట్టి శక్తి మనుజాలకు కలుగును.

## విదారీచూర్ణయోగము.

శ్లో॥ చూర్ణం విదార్యా బహుశః స్వరసేనైవ భావితమ్।
క్షౌద్రసర్పిర్యుతం లీఢ్వా ప్రమదాశతమృచ్ఛతి॥ 26.

తా॥ నేలగుమ్ముడుగడ్డచూర్ణమును నేలగుమ్ముడుగడ్డరసములో పలుమారు భావనచేసి ఆవునెయ్యి, తేనె వీనిలో కలిపి సేవించిన పురుషుఁడు 100 స్త్రీలనేకకాలమున సంభోగించును.

## పిప్పల్యాదిచూర్ణయోగము.

శ్లో॥ కృష్ణాధాత్రీఫలరజ స్స్వరసేన సుభావితమ్।
శర్కరామధుసర్పిర్భి ర్లీఢ్వా యోఽనుపయః పిబేత్॥ 27.
సనరోఽశీతి వర్షోఽపి యువేవ పరిహృష్యతి। 27½.

తా॥ పిప్పళ్ళు ఉసిరికవరుగు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి దానిని యుసిరికపండ్లరసములో పలుమారు భావనచేసి పంచదార, తేనె, ఆవునెయ్యి వీనిలో కలిపి సేవించి పిదప నావుపాలను పానము చేసినపురుషుఁడు 80 సంవత్సరములవాఁడుగనుండినను యౌవనపురుషునివలె స్త్రీలను సంభోగించును.

## యష్టిమధుకచూర్ణయోగము.

శ్లో॥ కర్షం మధుకచూర్ణస్య ఘృతక్షౌద్రసమన్వితమ్॥ 28.
పయోఽనుపానం యో లిహ్యాన్నిత్యవేగస్స నా భవేత్। 28½.

తా॥ యష్టిమధుకచూర్ణము 1 కర్షమును, ఆవునెయ్యి, తేనె వీనిలో కలిపి భక్షించి తోడనే ఆవుపాలను పానము చేసిన పురుషునికి స్త్రీసంభోగమునందెల్లప్పుడును శక్తికలుగును.

## కర్కాటకశృంగియోగము.

శ్లో॥ కుళీరశృంగ్యా యః కల్కమాలోడ్య పయసా పిబేత్॥ 29.
సితాఘృతపయోన్నాశీ స నారీషు వృషాయతే। 29½.

తా॥ కర్కాటకశృంగిని నూరి కల్కముచేసి ఆవుపాలలో కలిపి పానముచేసి పంచదార, ఆవునెయ్యి, ఆవుపాలు వీనితోడ సంబాళియ్యబడ్డ అన్నమును భుజించిన పురుషుఁడు మదించినవృషభమువలె స్త్రీలను సంభోగించును.

## క్షీరకాకోళియోగము.

శ్లో॥ యః పయస్యాం పయస్సిద్ధాం ఖాదేన్మధు ఘృతాన్వితామ్॥ 30.
పిబేద్బాష్కయణం చాను క్షీరం న క్షయమేతి సః । 30½.

తా॥ క్షీరకాకోళిని ఆవుపాలలో చేర్చివండి ఆవునెయ్యి, తేనె వీనితోడ భక్షించి ముదిరిన దూడగలయావుపాలను పానముచేసిన మనుజునికి స్త్రీసంభోగమువలన శుక్రము క్షయింపకుండును.

## స్వయంగుప్తాదిచూర్ణయోగము.

శ్లో॥ స్వయం గుప్తేక్షురకయోర్బీజచూర్ణం సశర్కరమ్॥ 31.
ధారోష్ణేన నరః పీత్వా పయసా రాసభాయతే ।
ఉచ్చటాచూర్ణమప్యేవం శతావర్యాశ్చ యోజయేత్ ॥ 32.

తా॥ తీటకసిందవిత్తులు, గొలిమిడివిత్తులు వీనిని సమముగ గ్రహించి చూర్ణము చేసి దానికి సమముగ పంచదారను కలిపిభక్షించి ఆవుపాలను ధారోష్ణముగ పానము చేసిన స్త్రీసంభోగమునందు విశేషముగ శక్తికలుగును. గుండ్రమైన తుంగముస్తలు చూర్ణమును లేక పిల్లిపీచరచూర్ణమును శర్కరతోడ కలిపి భక్షించి ఆవుపాలను ధారోష్ణముగ పానముచేసిన పురుషునికి స్త్రీసంభోగమునందు విశేషశక్తికలుగును.

## దధిసరాదివృష్యయోగము.

శ్లో॥ చంద్రశుభ్రం దధిసరం ససితం షాష్టికోదనమ్ ।
పటే సుమార్జితం భుక్త్వా వృద్ధోఽపి తరుణాయతే॥ 33.

తా॥ చంద్రునివలె తెల్లగనుండు ఆవుపెరుగుమీఁదిమీఁగడను తెల్లనివస్త్రముపై నుంచి దానికి సమముగ శర్కరను కలిపి అందులో 60 దినములకు ఫలించెడు సంబా బియ్యపు అన్నమును చేర్చి చక్కఁగకలిపి భక్షించిన వృద్ధుఁడు సయితము వయస్సు గలవాఁడగును.

## శ్వదంష్ట్రాదియోగము.

శ్లో॥ శ్వదంష్ట్రేక్షురమాషాత్మగుప్తాబీజశతావరీః ।
పిబన్ క్షీరేణ జీర్ణోఽపి గచ్ఛతి ప్రమదాశతమ్॥ 34.

తా॥ పల్లేరు, గొలిమిడివిత్తులు, మినుములు, తీటకసిందవిత్తులు, పిల్లిపీచర వీనిని సమభాగములుగ గ్రహించి నూరి ఆవుపాలలో కలిపి పానముచేసిన వృద్ధునికి సయితము 100 స్త్రీలను సంభోగించునట్టిశక్తికలుగును.

### శుక్రవృద్ధికరవస్తువులు.

శ్లో॥ యత్కించిన్మధురం స్నిగ్ధం బృంహణం బలవర్ధనమ్ ।
మనసోహర్షణం యచ్చ తత్సర్వం వృష్యముచ్యతే॥ 35.

తా॥ మధురరసముగలదియును స్నిగ్ధమును శరీరపుష్టిని కలుగజేయునదియును బలమును వృద్ధిచేయునదియును మనస్సుకు సంతోషమును కలుగజేయునదియునైన వస్తువులన్నియు శుక్రమును వృద్ధిజేయునని మహర్షులువచింపుదురు.

శ్లో॥ ద్రవ్యైరేవం విధై స్తస్మా ద్దర్పితః ప్రమదాం వ్రజేత్ ।
ఆత్మవేగేన చోద్దీర్ణః స్త్రీగుణైశ్చ ప్రహర్షితః॥ 36.

తా॥ పురుషుడు పైచెప్పిన వాజీకరణయోగములను సేవించుటవలన శక్తిగలవాడై లావణ్య సౌందర్యాది గుణములచే సంతోషమును జెందినవాడై స్త్రీలతో సంభోగము చేయవలయును.

### శబ్దాదివిషయానుభవము.

శ్లో॥ సేవ్యాస్సర్వేంద్రియసుఖా ధర్మకల్పద్రుమాంకురాః ।
విషయాతిశయాః పంచశరాః కుసుమధన్వనః॥ 37.

తా॥ ధర్మమనెడు కల్పవృక్షముయొక్క చిగుళ్లవలెనుండునవియు మన్మథుని పంచబాణములవలె నుండునవియు మనోహరముగనుండునవియు సర్వేంద్రియములకు సుఖమును కలుగజేయునవియునైన శబ్దస్పర్శరూపరస గంధములు మనుజునిచే సేవింపవలయును.

### శబ్దాదివిషయములకు కామోద్దీపకత్వము.

శ్లో॥ ఇష్టా హ్యేకైకశోప్యర్థా హర్షప్రీతికరాః పరమ్ ।
కింపునః స్త్రీశరీరే యే సంఘాతేన ప్రతిష్ఠితాః॥ 38.

తా॥ శబ్దస్పర్శరూపరసగంధములలో నొక్కొక్కటియు మిక్కుటముగ మనుజునియొక్క మనస్సుకు సంతోషమును కలుగజేయును. కావున అట్టి శబ్దస్పర్శాదులన్నియు స్త్రీశరీరమునందు సముదాయముగ స్థాపింపబడియుండుటవలన స్త్రీలు విశేషముగ పురుషులయొక్క మనస్సునకు సంతోషమును కలుగజేయుదురు.

### కాంతాజనములకు కామోద్దీపకత్వము.

శ్లో॥ నామాపి యస్యాహృదయోత్సవాయ యాం పశ్యతాం
తృప్తిరనాప్తపూర్వా । సర్వేంద్రియాకర్షణపాశభూతా కాం

తానువృత్తివ్రతదీక్షితా యా॥ 39॥ కలావిలాసాంగవయో
విభూషా శుచిస్సలజ్జారహసి ప్రగల్భా। ప్రియంవదా
తుల్యమనశ్శయా యా సా స్త్రీ నృపతాన్వయపరం నరస్య॥ 40.

తా॥ నామోచ్చారణమాత్రంబున మనంబున కాహ్లాదము కలుగ జేయునదియు దర్శనమాత్రంబున విశేషతృప్తిని కలుగ జేయునదియు, సర్వేంద్రియముల నాకర్షించు స్వభావము కలదియు, యెల్లప్పుడు భర్తననుసరింపుచుండునదియు, కామతంత్ర కళలు, లీలలు, మనోహరమైన అవయవములు వయస్సు, ఆభరణములు, లజ్జ వీనిచే మనోహరముగ నుండునదియు, సురతమునందు విశేషచాతుర్యము గలదియు, ప్రియముగ మాటలాడునదియు, సమానమైన అనురాగముతోఁగూడినదియునగు స్త్రీ మనుజునికి విశేషశుక్రవృద్ధిని కలుగజేయుటయేగాక పురుషునియొక్క హృదయమును సయితమాకర్షించును.

## వైద్యతంత్రానుగుణసురతావశ్యకత్వము.

శ్లో॥ ఆచరేచ్చ సకలాం రతిచర్యాం కామశాస్త్రవిహితా మన
వద్యామ్। దేశకాలబలశక్త్యనురోధా ద్వైద్యతంత్రసమ
యోక్త్యవిరుద్ధామ్॥ 41.

తా॥ మనుజుఁడు కామశాస్త్రములో చెప్పఁబడినదియు శరీరమునకు రోగాదులను కలుగ జేయనిదియు ఆయుర్వేదతంత్రాచారములకు విరుద్ధము కాకుండునదియునగు సురతములనన్నిఁటిని దేశకాలబలశక్త్యనుసారముగ చేయవలయును.

## మనోవాజీకరణౌషధవస్తువులు.

శ్లో॥ అభ్యంజనోద్వర్తనసేకగంధస్రక్చిత్రవస్త్రాభరణప్రకారాః।
గాంధర్వకావ్యాదికథాప్రవీణా స్సమస్వభావావశగావయ
స్యాః॥ 42॥ దీర్ఘికాస్వభవనాంతనివిష్టా పద్మరేణుమధు
మత్తవిహంగా। నీలసానుగిరికూటనితంబే కాననాని పుర
కంఠగతాని॥ 43॥ దృష్టిసుఖా వివిధా తరుజాతిశ్శ్రోత్రసుఖః
కలకోకిలనాదః।అంగసుఖర్తువశేన విభూషా చిత్తసుఖ స్సకలః
పరివారః॥ 44॥ తాంబూలమచ్ఛమదిరా కాంతా కాంతా
నిశా శశాంకాంకా। యద్యచ్చ కించిదిష్టం మనసో వాజీకరం
తత్తత్॥ 45.

తా॥ అభ్యంజనము, ఉద్వర్తనము, సేకము, గంధద్రవ్యములు, పుష్పహారము, మంచివస్త్రములు, భూషణములు, సంగీతమునందును కావ్యనాటకాది రసవంతములైన గ్రంథములయందును పాండిత్యముగలవారుగ, మంచి స్వభావముగలవారుగ స్వాధీనులుగనుండు స్నేహితులు, తామరపుష్పములయందలి దుమ్ముచేతను మకరందముచేతను మదించిన పక్షులతోఁగూడినదియు తనగృహసమీపమునందు నిర్మింపఁబడినదియునగు నడబావులు, పచ్చనిపచ్చికచే మూసికొనియుండు పర్వతసమీప ప్రదేశమునందలి అడవులు చూచుటకు మిగులరమ్యముగనుండు నానావిధవృక్షజాతులు, చెవులకు సుఖమునిచ్చు కోకిలస్వరము ఆయా ఋతువులకనుగుణములును అవయవములకు కష్టమును కలుగఁజేయనిదియునైన భూషణములు, మనస్సునకు ప్రియకరములైన పరివారములు, తాంబూలము, నిర్మలముగనుండు మద్యములు, లావణ్యగుణములతోఁగూడియుండు ప్రియురాలు, పూర్ణచంద్రునితో ప్రకాశించు రాత్రులు యివియన్నియు మనస్సునకు హర్షమును కలుగఁజేయును. కావున వీనిని వాజీకరణమనఁబడును ఇంతియేగాక మనస్సునకు మిక్కిలి ప్రియమును కలుగఁజేయునదియైన వస్తువులన్నియు వాజీకరణమనియే చెప్పఁబడును.

## కామోద్దీపకరవస్తువులు.

శ్లో॥ మధుముఖమివ సోత్పలం ప్రియాయాః కళరణనాపరివాదినీ
ప్రియేవ । కుసుమచయమనోరమా చ శయ్యా కిసలయినీ
లతికేవ పుష్పితాగ్రా ॥ 46 ॥ దేశే శరీరే చ న కాచిదార్తి
రర్థేషు నాల్పోపి మనోవిఘాతః । వాజీకరా స్సన్నిహితాశ్చ
యోగాః కామస్య కామం పరిపూరయంతి ॥ 47.

తా॥ కలువపుష్పముతో నలంకరింపఁబడిన ద్రాక్షామద్యము, యిష్టురాలువలె మధురముగ శబ్దించునట్టి వీణాగానము, పుష్పములు, చిగుళ్లు వీనితో నిర్మింపఁబడిన శయ్య, శరీరమునందు రోగములులేకుండుట, తనకిష్టమైన పదార్థములు సులభముగ దొరుకుట, పైచెప్పియుండు వాజీకరణయోగములు దృష్టికిరమ్యముగ రోగాదులను కలుగఁజేయనిదిగనుండు ప్రదేశము యివియన్నియు మనుజునికి ప్రియురాలియొక్క ముఖమువలె కామోద్దీపనమును కలుగఁజేయును.

## జ్వరాదిరోగములకు ముఖ్యౌషధసంగ్రహము.

శ్లో॥ ముస్తాపర్పటకం జ్వరే తృషి జలం మృద్భ్రష్టలోష్టోద్భవం
లాజాశ్ఛర్దిషు వస్తిజేషు గిరిజం మేహేషు ధాత్రీనిశే ।

పాండౌ శ్లేష్మమయో౽భయానిలకఫే ప్లీహామయే పిప్పలీ
సంధానే క్రిమిజావిషే శుకతరుర్మేహో౽నిలే గుగ్గులుః ॥ 48 ॥
వృషో౽స్రపిత్తే కుటజో౽తిసారే భల్లాతకో౽ర్శస్సు గరేషు
హేమ । స్థూలేషు తార్క్ష్యం క్రిమిషు క్రిమిఘ్నం శోషే
సురాఛాగపయో౽నుమాంసమ్ ॥ 49 ॥ అక్ష్ణ్యామయేషు
త్రిఫలాగుడూచీ వాతాస్రరోగే మథితం గ్రహిణ్యామ్।
కుష్ఠేషు సేవ్యః ఖదిరస్య సారస్సర్వేషు రోగేషు శిలా
హ్వయం చ ॥ 50 ॥ ఉన్మాదం ఘృతమనవం శోకం మద్యం
విసంస్మృతిం బ్రాహ్మీ । నిద్రానాశం క్షీరం జయతి రసా
లా ప్రతిశ్యాయమ్॥51॥మాంసం కార్శ్యం లశునః ప్రభం
జనం స్తబ్ధగాత్రతాం స్వేదః।గుడమంజర్యాః ఖపురో౽స్యం
స్కంధాం సబాహురుజమ్॥52॥ నవనీతఖండమర్దితమాష్ట్రం
మూత్రం పయశ్చ హంత్యుదరం నస్యం మూర్ధవికారాన్
విద్రధిమచిరోత్థమస్రవిస్రావః ॥ 53 ॥ నస్యం కేవలముఖ
జాన్నస్యాంజనతర్పణాని నేత్రరుజః । వృద్ధత్వం క్షీరఘృతే
మూర్ఛాం శీతాంబుమారుతచ్ఛాయాః ॥ 54 ॥ సమశుక్తా
ర్ద్రికమాత్రామందే వహ్నౌ శ్రమే సురాస్నానమ్ । దుఃఖ
సహత్వే స్థైర్యే వ్యాయామో గోక్షురుర్మూత్రకృచ్ఛ్రే। 55 ॥
కాసే నిదిగ్ధికా పార్శ్వశూలే పుష్కరజా జటా । వయస్స్థాపనే
ధాత్రీ త్రిఫలా గుగ్గులుర్వ్రణే ॥ 56 ॥ వస్తిర్వాతవికారాన్
పైత్తాన్ రేకః కఫోద్భవాన్ వమనమ్ । క్షౌద్రం జయతి
బలాసం సర్పిః పిత్తం సమీరణం తైలమ్ ॥ 57 ॥ ఇత్యగ్ర్యం
యత్ప్రోక్తం రోగాణామౌషధం శమాయాలమ్ । తద్దేశ
కాలబలతో వికల్పనీయం యథాయోగమ్ ॥ 58.

తా॥ జ్వరమునందు తుంగముస్తలు, పర్పాటకము, దప్పియందు కుండ పెంకులు, యినుము మొదలగువానిని నిప్పులో కాల్చి ముంచిన యుదకము, వాంతియందు పేలాలు, పొత్తికడుపు నొప్పియందు శిలాజతువు, ప్రమేహరోగములయందు ఉసి

రిక, పసుపు, పాండురోగమునందు అయము, వాతకఫములయందు కరక్కాయ, ప్లీహరోగమునందు పిప్పళ్లు, ఉరఃక్షతమునందు లక్క, శోషోపద్రవమున దిరిశనము, మేదోరోగమున గుగ్గిలము, రక్తపిత్తరోగమున అడ్డసరము, అతిసారరోగమున కొడిసె, అర్శోరోగమున జీడి, కృత్రిమవిషమున బంగారు, క్రిమిరోగమున వాయువిడంగములు శోషయందు సురయనుమద్యము, మేకపాలు, మేకమాంసము, నేత్రరోగములయందు త్రిఫలములు, వాతరక్తరోగమున తిప్పతీఁగె, గ్రహణీరోగమున చిలికినమజ్జిగ, కుష్ఠరోగమున చంద్రసారము, సకలరోగములయందు శిలాజతువు మిక్కిలి శ్రేష్ఠముగనుండును. మఱియు పాతనెయ్యి ఉన్మాదరోగమును, మద్యము శోకమును, మండూకబ్రహ్మి అపస్మారరోగమును, ఆవుపాలు నిద్రాహానిని, రసాలాయనునది పీనసరోగమును, మాంసము కృశత్వమును, వెల్లుల్లి వాతరోగమును, స్వేదకర్మ శరీరస్తబ్ధత్వమును, నల్లబూరుగుబంక నస్యమువలన, కంఠము భుజశిరములు చేతులు తొడలు అనువానియందు జనించినరోగములను, వెన్నఖండశర్కర అనువానిని సమముగ చేర్చి చక్కఁగ మర్దించబడిన ఒంటెమూత్రము లేక ఒంటెపాలు ఉదరరోగమును, నస్యము శిరోరోగములను, రక్తమోక్షణము విద్రధిరోగములను, నస్యము కబళము అనునవి నోటిలో జనించు రోగములను, నస్యము అంజనము తర్పణము అనునీమూఁడును నేత్రరోగములను, ఆవుపాలు, ఆవునెయ్యి మసలితనమును, చల్లగనుండు నుదకము గాలి నీడ యివి మూర్ఛారోగమును పోఁగొట్టును. అల్లము అగ్నిమాంద్యమును, సురయనుమద్యము స్నానము అనునవి శ్రమమును, వ్యాయామము దుఃఖమును, స్థైర్యమును, పల్లేరు మూత్రకృచ్ఛ్రమును, వ్రాకుడు కాసరోగమును, పుష్కరమూలము పార్శ్వశూలను పోఁగొట్టును. ఉసిరిక, త్రిఫలములు అనునవి వయస్సును స్థిరపఱచును. గుగ్గిలము వ్రణము నార్చును. వస్తికర్మలు వాతరోగములను, విరేచనము పిత్తరోగములను, వమనకర్మ కఫరోగములను పోఁగొట్టును. మఱియు తేనె కఫమును, నెయ్యి పిత్తమును, నువ్వులనూనె వాతమును పోఁగొట్టును. ఇటులనాయారోగములను పోఁగొట్టునట్టి యౌషధములు చెప్పఁబడినవి. బుద్ధిమంతుఁడగు వైద్యుఁడు దేశకాలబలాదులను పర్యాలోచించి ఆయారోగములకుతగిన యోగములను ప్రయోగించవలయును. ఆయారోగచికిత్సా ప్రకరణములయం దౌషధములు విస్తారముగ చెప్పఁబడియుండినను తొలుత విస్తారముగ చెప్పి పిదప వానియర్థములనే సంగ్రహముగ చెప్పుట శాస్త్రకారుల యొక్క సంప్రదాయము కావున మరలనిచట యాయౌషధములనే సంగ్రహముగ నీగ్రంథకర్త వచించియున్నాఁడు.

## అగ్నివేశకృతాయుర్వేదవిషయప్రశ్నము.

శ్లో॥ ఇత్యాత్రేయా దాగమయ్యార్థసూత్రం తత్వాన్వేష్టానాం పేశ

లానామత్యస్తః । భేడాదీనాం సమ్మతో భక్తినమ్రః పప్ర
చ్ఛేదం సంశయానోఽగ్నివేశః ॥ 59 ॥ దృశ్యంతే భగవన్
కేచి దాత్మవంతో ఽపి రోగిణః । ద్రవ్యోపస్థాతృసంపన్నా
వృద్ధవైద్యమతానుగాః ॥ 60 ॥ క్షీయమాణామయ ప్రాణా
విపరీతా స్తథాపరే । హితాహితవిభాగస్య ఫలం తస్మా
దనిశ్చితమ్ ॥ 61 ॥ కింశాస్తి శాస్త్రమస్మిన్నితి కల్పయతోఽగ్ని
వేశముఖ్యస్య । శిష్యగణస్య పునర్వసురాచఖ్యౌ కార్త్స్న్యత
స్తత్త్వమ్ ॥ 62.

తా॥ అగ్నివేశముని ఆత్రేయమహర్షిచే పైచెప్పిన ప్రకారము ఆయుర్వేద సూత్రార్థములను చక్కఁగ గుర్తెఱిఁగి వానియందు మరల సంశయముగలవాఁడై మధురముగను యుక్తియుక్తంబునైన ఆత్రేయముని భాషితంబులనాకర్ణించి తనివి నొందక భేడాదిఋషుల సమ్మతిని పొంది భక్తివినయములతోడ ఆత్రేయమహర్షీ! కొన్ని మనుజులాయుర్వేదమున చెప్పియుండుప్రకారము హితాహారవిహారాదులను చేయుచుండియు రోగములచే బీడింపబడుచున్నారు. మఱియు వారు ఔషధము పరిచారకులు ద్రవ్యము వీనితోఁగూడి గొప్పవైద్యుల మతానుసారముగ నౌషధములను సేవించియు కొందఱు రోగనివృత్తిని కొందఱు మరణమును జెందుచున్నారు. మఱియు హితాహారవిహారములను పాటింపక ద్రవ్యౌషధపరిచారక సంపత్తిలేకుండువారును వృద్ధవైద్యమతముల ననుసరింపకుండువారునుగు యితరులు పైచెప్పినప్రకారము కొందఱు మరణమును కొందఱు రోగనివృత్తిని జెందుచున్నారు. కావున హితాహారవిహారాదులకు ఫలమునిశ్చయముగ కలుగుటలేదు. ఈశాస్త్రమునందేది యుపదేశింపబడుచున్నది? ఆయుర్వేద శాస్త్రముచే ఫలమేదియు కనుపడలేదు. దానంజేసి కాకదంత పరీక్షవలె యీశాస్త్రగ్రంథము నిష్ప్రయోజనంబుగజూపట్టెడిని అని ప్రశ్న జేసెను. యిటులసంశయముతోఁగూడియుండు అగ్నివేశాది శిష్యగణంబులకు ఆయుర్వేదతత్వార్థములన్నిటిని ఆత్రేయమహర్షి నిఁక చెప్పఁబోవుప్రకారము మరల నుపదేశించెను.

## ఆత్రేయమహర్షికృతోత్తరము.

శ్లో॥ నచికిత్సా చికిత్సా చ తుల్యా భవితు మర్హతి । వినాపి
క్రియయా స్వాస్థ్యం గచ్ఛతాం షోడశాంశయా ॥ 63 ॥ ఆతంక
పంకమగ్నానాం హస్తాలంబో భిషగ్జితమ్ । జీవితం మ్రియ
మాణానాం సర్వేషామేవ నౌషధాత్ ॥ 64 ॥ నహ్యుపాయ

తెందరాదు. ఈచికిత్సాశాస్త్రము మనుజులకు అకాలమున యమపాశమువలెనుండు జ్వరాదిరోగములను నిస్సంశయముగ ఛేదించుటయేగాక రోగభయము కలిగియుండు వారిని రక్షాసూత్రమువలె రక్షించును. కావున నిది సకలజనులచేతను అవశ్యముగ నభ్యసింపఁదగినది. మఱియు నీశాస్త్రము సముద్రమథనప్రయాసలేకనే లభించిన ప్రత్యక్షామృతమువలె నుండును. ఇటులుండినను దుష్టవైద్యహస్తగతమైనచో “చెడ్డ పాత్రలోనుంచిన అమృతము విషముగ పరిణమించుచందంబున” విషరూపముగ నగును.

## ఆయుర్వేదజ్ఞానశూన్యవైద్యనింద.

శ్లో॥ అజ్ఞాతశాస్త్రసద్భావాన్ శాస్త్రమాత్రపరాయణాన్ ।
త్యజేద్దూరాద్భిషక్పాశాన్ పాశాన్ వైవస్వతానివ ॥ 75.

తా॥ ఆయుర్వేద తంత్రములను పఠించినమాత్రముచేతనే, తాము వైద్యులని దురహంకారము నొందియుండువారును ఆయుర్వేద తత్త్వార్థములను దెలిసికొనక నుండువారును, నగు వైద్యాధములను యమపాశమువలె దూరమున వర్జింపవలయును.

## ఆయుర్వేదసంప్రదాయానుభవజ్ఞవైద్యప్రశంస.

శ్లో॥ భిషజాం సాధువృత్తానాం భద్రమాగమశాలినామ్ ।
అభ్యస్తకర్మణాం భద్రం భద్రం భద్రాభిలాషిణామ్ ॥ 76.

తా॥ మంచినడతలుగలవారును ఆయుర్వేదాగమంబులను జక్కఁగ బఠించి వానియందలి సారాంశములను నిస్సంశయముగ తెలిసికొని తైలలేహాదిపాకములు నిరూహానువాసనవస్తికర్మలు సిరావేధ యీమొదలగు వానియం దనుభవముగలవారును, సకలజనులకు సుఖమును గోరువారును నగు వైద్యోత్తములు మిక్కిలి శ్రేష్ఠులు. అటువంటివారికి యిహలోకపరలోకములయందు క్షేమము కలుగును.

## అష్టాంగహృదయగ్రంథనిర్మాణఫలము.

శ్లో॥ ఇతి తంత్రగుణైర్యుక్తం తంత్రదోషవివర్జితం । చికిత్సాశాస్త్రమఖిలం వ్యాపత్య పరితః స్థితమ్ ॥ 77 ॥ విపులామల విజ్ఞానమహామునిమతానుగమ్ । మహాసాగరగంభీరసంగ్రహార్థోపలక్షణమ్ ॥ 78 ॥ అష్టాంగవైద్యకమహోదధిమంథనేన యోఽష్టాంగసంగ్రహమహామృతరాశిరాప్తః । తస్మాదనల్పఫలమల్పసముద్యమానాం ప్రీత్యర్థమేతదుదితం పృథగేవ తంత్రమ్ ॥ 79

తా॥ "అలంకృతం యుక్తిపదైః స్వతన్త్రైరివ కాంచనమ్। పత్త్రం శతాఽర్థదుర్గేషు భిషజాం సంక్రమైరివ ॥ తత్రాధికరణం యోగో హేత్వర్థోఽర్థః పదస్య చ । ప్రదేశోద్దేశనిర్దేశవాక్యశేషాః ప్రయోజనమ్ ॥ ఉపదేశాపదేశాతిదేశార్థాపత్తినిర్ణయాః । ప్రసంగైకాంతనైకాంతాస్సాపవర్గో విపర్యయః ॥ పూర్వపక్షవిధానానుమతవ్యాఖ్యానసంశయాః। అతీతానాగతాపేక్షా స్వసంజ్ఞోహ్యసముచ్చయాః ॥ నిదర్శనం నిర్వచనం నియోఽగోర్థవికల్పనమ్ । ప్రత్యుత్సార స్తథోద్ధారః సంభవ స్తంత్రయుక్తయః ॥"

ఇత్యాదిశ్లోకములచే జెప్పఁబడియుండు 36 తంత్రలక్షణసమన్వితంబును అప్రసిద్ధశబ్దాది తంత్రదోషరహితంబును బ్రహ్మచే జెప్పఁబడినదియు శతసాహస్ర సంహితారూపమైనదియు నైన నీచికిత్సాశాస్త్రము చక్కఁగబఠించి వానియందలి తత్త్వార్థముల చక్కఁగ నెఱింగి నిర్మింపఁబడినదియు, సమస్తవస్తు జ్ఞానములు నిర్మలముగ కలిగియుండు ఆత్రేయాదిమహర్షుల మతము ననుసరించి యుండునదియు, సముద్రమువలె నతిగంభీరముగ నుండునదియు, ఆయుర్వేద తంత్రములన్నిఁటిలో నుండు, సకలసారార్థములను బోధించునదియు అష్టాంగవైద్యకమను గొప్పసముద్రమును మథించి గ్రహించిన అమృతరాశివలెనుండునదియు, స్వల్పప్రయాసగలవారికిని ఆయురారోగ్యైశ్వర్యాది గొప్పఫలముల నిచ్చునదియునగు నీయష్టాంగహృదయమను తంత్రము సకలలోకులకు ప్రీతికొఱకై ప్రత్యేకముగ నిర్మింపఁబడినది.

## బాహటచికిత్సితాశంకానిషేధము.

శ్లో॥ ఇదమాగమసిద్ధత్వాత్ప్రత్యక్షఫలదర్శనాత్ ।
మంత్రవత్సంప్రయోక్తవ్యం న మీమాంస్యం కథంచన ॥

తా॥ ఈతంత్రము ఆత్రేయాదిమహర్షులయొక్క ఆయుర్వేదాంగమంబుల ననుసరించి నిర్మింపఁబడియుండుట వలనను ప్రత్యక్షముగ ఫలములనిచ్చుట వలనను దీనిని మంత్రమువలె రక్షించుచు ప్రయోగించవలసినది. దీనిలో జెప్పియుండు విషయములు ఫలించునా ఫలించదాయని సందేహింపఁజనదు.

## అష్టాంగహృదయగ్రంథపఠనఫలము.

శ్లో॥ దీర్ఘజీవితమారోగ్యం ధర్మమర్థం సుఖం యశః । పాఠావబోధానుష్ఠానై రధిగచ్ఛత్యతో ధ్రువం ॥ 81 ॥ ఏతత్పఠ

సంగ్రహాబోధశక్తస్స్వభ్యస్తకర్మా భిషగప్రకంప్యః। అకం
పయత్యన్యవిశాలతంత్రకృతాభియోగాన్యది తన్న
చిత్రమ్ ॥ 82.

తా॥ అష్టాంగహృదయమను నీగ్రంథమును చక్కఁగ బఠించి యందలి యర్థములను నిస్సంశయముగ తెలిసికొని తద్విధిప్రకారము అనుష్ఠించిన మనుజుఁడు దీర్ఘాయువు, ఆరోగ్యము, ధర్మము, అర్థము, సుఖము, యశము, అనువానిని నిస్సంశయముగ పొందును. మఱియు అష్టాంగహృదయమను నీతంత్రమును బఠించి అర్థములను దెలిసికొని దీనిలో జెప్పఁబడియుండు ప్రకారము చికిత్సాదులను చేయువైద్యుఁడు వైద్యులందఱికన్న శ్రేష్ఠుఁడుగనుండుటయే గాక చరక సుశ్రుతాది మహర్షుల ప్రణీతంబులుగ నతివిస్తారముగనుండు వైద్యతంత్రములయందు విశేషపరిశ్రమగల వైద్యులను సులభముగ జయించును.

## అష్టాంగహృదయపఠనావశ్యకత్వము.

శ్లో॥ యది చరకమధీతే తద్ధ్రువం సుశ్రుతాదిప్రణిగదితగదానాం
నామమాత్రేఽపి బాహ్యః। అథ చరకవిహీనః ప్రక్రియా
యామఖిన్నః కిమివ ఖలు కరోతు వ్యాధితానాం వరాకః ॥ 83.

తా॥ చరకతంత్రమును మాత్రము పఠించి యుండువానికి సుశ్రుతతంత్రములో జెప్పియుండు వర్త్మసంధి సితాసితాది నేత్రరోగములయొక్క నామములు కూడ తెలియకపోవును. సుశ్రుతాదితంత్రములను మాత్రము పఠించి యుండువానికి చరకతంత్రములో జెప్పియుండు దోషదూష్యకాల శరీరసత్త్వసాత్మ్యాది లక్షణములు తెలియకుండును. అట్టివైద్యులు రోగులకెట్టుల చికిత్స జేయుటకు శక్తిగలవారగుదురు ? అష్టాంగహృదయమను నీగ్రంథమందు చరక సుశ్రుతతంత్రముల యందలి చికిత్సలన్నియు స్పష్టముగ చెప్పఁబడియుండుటవలన దీనిని పఠించువారు అన్నిరోగములకు చికిత్సలను జేయగలరు.

## అష్టాంగహృదయగ్రాహ్యత్వము.

శ్లో॥ అభినివేశవశాదభియుజ్యతే సుభ్రణితేఽపి న యోదృఢమూ
ఢకః। పఠతు యత్నపరః పురుషాయుషం స ఖలు వైద్యక
మాద్యమనిర్విదః ॥ 84.

తా॥ మిక్కిలి మూఢబుద్ధిగలమనుజుఁడు ఆత్రేయాది మహర్షిప్రణీత సకలాయుర్వేదసారాంశతత్త్వజ్ఞానములను అనాయాసముగ కలుగజేయు నీగ్రంథమును

వదలి పక్షపాతబుద్ధివలన ప్రాచీనగ్రంథములయందు విశ్వాసముచే వానిని అభ్యసింపుచుండిన నట్టివాఁడు 100 సంవత్సరములవఱకు మిక్కిలి ప్రయత్నముతో నాప్రాచీనగ్రంథములనే పరిశీలించుగాత. (అనఁగా కలియుగమున మనుజులకు ఆయువు బుద్ధి బలము జ్ఞానము ఇవి మిక్కిలి స్వల్పముగ నుండుటవలన పైచెప్పిన ప్రాచీనగ్రంథములను పఠించి వాని యర్థంబులను దెలిసికొనుటకు నీయాయువుచాలదని భావము.)

శ్లో॥ వాతే పిత్తే శ్లేష్మశాంతౌ చ పథ్యం తైలం సర్పిర్మాక్షికం చ క్రమేణ । ఏతద్బ్రహ్మా భాషతే బ్రహ్మజో వా కా నిర్మంత్రే వక్తృభేదోక్తిశక్తిః ॥ 85 ॥ అభిధాతృవశాత్కిం వా ద్రవ్యశక్తిర్విశిష్యతే । అతో మత్సరముత్సృజ్య మాధ్యస్థ్యమవలంబ్యతామ్ ॥ 86.

తా॥ వాతమునందు నువ్వులనూనె పిత్తమునందు నెయ్యి శ్లేష్మమునందు తేనె పథ్యకరము. అని సాక్షాద్బ్రహ్మచెప్పినను లేక బ్రహ్మపుత్రుఁడైన సనత్కుమారుఁడు చెప్పినను వాతపిత్తశ్లేష్మములను పోఁగొట్టుటయందు తైలాదులకు విశేషశక్తి కలుగదు. సామాన్యమైన మనుజుఁడు చెప్పినను వానికిశక్తితగ్గదు. అటుల వచించువారి మహిమవలన ద్రవ్యములకు శక్తి కలుగనేరదు. కాఁబట్టి బుద్ధిమంతుఁడగు మనుజుఁడు పక్షపాతము వదలి యేకాలమునందేది సులభముగను సఫలముగనుండునో అట్టి గ్రంథములను గ్రహించవలయును.

శ్లో॥ ఋషిప్రణీతే ప్రీతిశ్చేన్ముక్త్వా చరకసుశ్రుతౌ ।
భేడాద్యాః కిం న పఠ్యన్తే తస్మాద్గ్రాహ్యం సుభాషితమ్ ॥ 87.

తా॥ మహర్షులు రచించినవైద్యతంత్రములనే పఠించవలయునని ప్రీతిగలవారు చరకసుశ్రుతతంత్రములను వదలి భేడాదితంత్రములనేల పఠించగూడదు? కావున బుద్ధిమంతులగువారు సుభాషితము నవశ్యముగ గ్రహించవలయును. భేడాదితంత్రములను వదలి విశేషార్థప్రతిపాదకంబులును అనాయాసముగ పఠింపఁదగినవియును నగు చరకసుశ్రుత తంత్రములను వైద్యోత్తములందరు నెటులపఠించుచున్నారో అటులనే "యుక్తియుక్తం వచో గ్రాహ్యం" అను న్యాయమునను సరించి బుద్ధిమంతులు చరకసుశ్రుతాది సకలతంత్రములకంటె సులభముగ సకలాయుర్వేద తంత్రములయందలి సారార్థములను ప్రతిపాదించునదిగనుండు నీయష్టాంగహృదయ తంత్రమును మిక్కిలి శ్రద్ధతో పఠించవలయును.

## అష్టాంగహృదయ గ్రంథసంపూర్తి.

శ్లో॥ హృదయమివ హృదయమేతత్సర్వాయుర్వేదవాఙ్మయ పయోధేః । దృష్ట్వా యచ్ఛుభమాప్తం శుభమస్తు పరం తతో జగతః॥ 88.

తా॥ అష్టాంగహృదయమను నీవైద్యతంత్రము సకలాయుర్వేద తంత్రములనెడు సముద్రమునకు హృదయమువలె నుండును. – (అనఁగా మనుజులహృదయము శరీరములో నొకభాగముగనుండిన నది 10 ధమనులచే సకలశరీరమునెటుల వ్యాపించియుండునో అటులనే యీతంత్రము సూత్ర శారీర నిదాన చికిత్సా కల్పసిద్ధి ఉత్తర తంత్రమనెడు ఆఱుస్థానంబులచే నాయుర్వేద తంత్రములన్నిటిని వ్యాపించి వానిలోనుండు సారార్థములను సులభముగ ప్రతిపాదించుచు సర్వోత్కృష్టముగ నుండును. కావున బుద్ధిమంతులు యీయష్టాంగహృదయము నభ్యసించి యందలి సారాంశములను గ్రహించి శుభమంగళమును పొందవలయును. అందువలన సకలలోకమునకు అత్యుత్తమమైన మంగళము కలుగుగాక.

### చత్వారింశాధ్యాయము – ముగిసెను.

---

ఇతి శ్రీసింహగుప్తాచార్యపుత్రవాగ్భటాచార్యవిరచితాయాం అష్టాంగహృదయసంహితాయాం ఆంధ్రతాత్పర్యసహితాయాం షష్ఠముత్తరస్థానం సమాప్తమ్.

---

శ్రీమదష్టాంగహృదయమను బాహటగ్రంథము సంపూర్ణము.

---

# వైద్యగ్రంథములు.

| | రూ. | అ. |
|---|---|---|
| వైద్యచింతామణి 2 సంపుటములు | 8 | 0 |
| బసవరాజీయము | 7 | 0 |
| అష్టాంగహృదయమను వాహటము సూత్రస్థానము | 6 | 0 |
| ,, శారీరస్థానము | 1 | 8 |
| ,, నిదానస్థానము | 2 | 0 |
| ,, చికిత్సాస్థానము | 4 | 8 |
| ,, కల్పస్థానము | 0 | 12 |
| ,, ఉత్తరస్థానము | 6 | 0 |
| అనుపానమంజరి ప్రాచీనము | 0 | 8 |
| అనుపానరత్నాకరము | 0 | 12 |
| ,, మేలుప్రతి | 1 | 0 |
| అనుపానతరంగిణి | 0 | 12 |
| ,, మేలుప్రతి | 1 | 0 |
| సద్వైద్యజీవనము. లోలంబరాజీయము ప్రాచీనము | 0 | 8 |
| చికిత్సారత్నము | 1 | 4 |
| చికిత్సాసారము | 2 | 8 |
| సుశ్రుతము శారీరస్థానము ప్రాచీనము | 2 | 8 |
| శార్ఙ్గధరసంహిత ,, | 3 | 0 |
| వైద్యామృతము | 1 | 4 |
| సర్వౌషధి గుణకల్పము | 2 | 8 |
| వాజీకరణకల్పద్రుమము శరీరపుష్టివిధానము | 1 | 8 |
| వైద్యకాలజ్ఞానము ప్రాచీనము | 0 | 4 |
| ధన్వంతరి నిఘంటువు | 2 | 8 |
| వస్తుగుణపాఠము (గుణపాఠము) | 2 | 8 |
| ,, మేలుప్రతి | 3 | 0 |
| రసరత్నసముచ్చయము | 2 | 8 |
| నాడీనక్షత్రమాల ప్రాచీనము | 0 | 4 |
| నాడీజ్ఞానము ,, | 0 | 3 |
| నాడీవిజ్ఞానము తాత్పర్యము | 0 | 4 |

| | రూ. | అ. |
|---|---|---|
| నాడీనిదానము తాత్పర్యము | 0 | 4 |
| నాడీపరిజ్ఞానం తాత్పర్యము | 0 | 6 |
| చెట్లవైద్యము సటీకా | 0 | 2 |
| వృక్షాయుర్వేదము | 0 | 4 |
| ధన్వంతరివైద్యచికిత్సాసారము | 0 | 12 |
| యూనానివైద్యామృతము | 0 | 12 |
| వైద్యపదనిఘంటు గుణభూషణము | 0 | 4 |
| వైద్యానుకూల కుటుంబ జీవరక్షణి | 0 | 12 |
| వైద్యశతశ్లోకి తాత్పర్యము | 0 | 4 |
| ,, మేలుప్రతి | 0 | 6 |
| గురుశిష్య వైద్యచింతామణి | 1 | 12 |
| మాధవనిదానము తాత్పర్యము | 2 | 8 |
| రసప్రదీపిక తాత్పర్యము | 0 | 12 |
| ఇలాజుల్ గుర్భా | 3 | 0 |
| షర్బతుపాకావళి 96 షర్బతులు సులభముగా చేయుమార్గములు | 0 | 6 |
| మర్మశాస్త్రమను సిద్ధమూలికారహస్యము మంత్ర యంత్ర నిఘంటువు | 1 | 0 |
| విషవైద్యచింతామణి | 2 | 0 |
| గదనిగ్రహము | 2 | 8 |
| కుమారతంత్రము | 0 | 6 |
| అజీర్ణమంజరి | 0 | 4 |
| సహదేవ పశువైద్యము | 0 | 8 |
| సహదేవ పశువైద్యశాస్త్రము తాత్పర్యము | 0 | 6 |
| వ్రణచికిత్స | 0 | 8 |
| నేత్రదర్పణం తాత్పర్యము | 0 | 8 |
| మానవధర్మచంద్రిక | 2 | 8 |
| స్వరశాస్త్రము | 1 | 8 |
| స్త్రీధర్మరత్నభాండాగారము (పాకశాస్త్ర సహితము) | 2 | 8 |
| రాజమార్తాండము | 0 | 10 |
| వశిష్టప్రోక్త పులిప్పాణి వైద్యశాస్త్రము | 1 | 8 |
| అగస్త్యప్రోక్తము ,, | 1 | 8 |
| వ్యాసప్రోక్తము.... ,, | 1 | 8 |

| | రూ. | అ. |
|---|---|---|
| షడ్రసనిఘంటువు, అభిధానరత్నమాల, సటీక | 0 | 12 |
| మలయాళ మంత్రరాజీయము 2 భాగములు | 1 | 12 |
| శార్ఙ్గధరకృతత్రిశతి | 0 | 8 |
| వాజీకరణకల్పతరువు అను ధాతుపుష్టివిధానము | 0 | 8 |
| భేషజకల్పము | 0 | 6 |
| రసయోగరత్నాకరము | 0 | 12 |
| ఇంగ్లీషు వైద్యసారసంగ్రహము | 0 | 2 |
| ఏకమూలికా ప్రయోగరత్నావళి | 0 | 8 |

## జ్యోతిష గ్రంథములు.

| | | |
|---|---|---|
| జ్యోతిషార్ణవనవనీతము, పింగళి - వేంకటరామజోస్యులవారివిరచితము అట్టబైండు | 1 | 8 |
| ,, కలికోబైండుమీద ప్రింటుచేయబడినది | 2 | 0 |
| ఆరూఢరత్నసిద్ధాంజనము | 0 | 8 |
| యవనజాతకము | 0 | 8 |
| జాతకాలంకారము | 0 | 6 |
| స్త్రీజాతకము | 0 | 8 |

## వేదాంతగ్రంథములు.

| | | |
|---|---|---|
| శ్రీకృష్ణబోధామృతమను చంద్రడెందురాజులకథలు | 0 | 12 |
| పరమపదమార్గము | 0 | 8 |
| అచలగ్రంథము | 0 | 12 |
| ఆంధ్రపంచీకరణము | 0 | 2 |

* ఇతరగ్రంథములకు కేట్లాగుకోరిన పంపబడును.

పిడుగు - వేంకటకృష్ణారావు పంతులు,

ప్రింటర్ అండ్ పబ్లిషర్,

2/40, పెద్దినాయని వీధి, చెన్నపురి.

"హిందూరత్నాకర" ముద్రాక్షరశాల, చెన్నపురి :—1928.